యుర్వేదశిక్ష

3

వనౌషధివిజ్ఞానాంతర్గత

ఔషధయోగవిజ్ఞానము

సంపాదకుడు:

ఆయుర్వేదోద్ధారక

శ్రీపుగ్రీక్ష్మ, డా॥ ఆచంటలక్ష్మీపతి,

బి. ఏ. యం: బి. & సి. యం.

1947

యుర్వేదశిక్ష

3

వనౌషధివిజ్ఞానాంతర్గత

ఔషధయోగవిజ్ఞానము

సంపాదకుడు:

ఆయుర్వేదోద్ధారక

శ్రీమద్గిరత్న, డా॥ ఆచంటలక్ష్మీపతి,

బి. ఏ. యం: బి. & సి. యం.

1947

ముద్రకులు :

శ్రీ ధన్వంతరి ముద్రాక్షరశాల

భిషగ్రత్న డా॥ ఆచంట లక్ష్మీపతి,

బి. ఏ., యం. బి. & సి. యం.

గ్రంథములకు:

సంపాదకుల పేర - సర్క్యూసు మైదానము,

గవర్నరుపేట, బెజవాడకు వ్రాయవలెను.

భూమిక.

"బహుకల్పం బహుగుణం సంపన్నం యోగ్యమౌషధం॥"

అని ఆయుర్వేద శాస్త్రకారులు ద్రవ్యసంపత్తును గురించి తెలిపి యున్నారు. అనేక గుణములు కలిగి యుండునట్లు బహువిధములుగ కల్పించుటకు తగునట్టి ద్రవ్యమే యౌషధార్థముపయోగించుటకు యోగ్యమైనదని పై సూత్రమును బట్టి తెలియగలదు. ఈ సిద్ధాంతముతోనే మన తంత్రకర్తలు ద్రవ్యములను వ్యాధి సామాన్యమున తత్తదవస్థాప్రకారమున తగునట్లు చూర్ణ-ఆసవ-అరిష్ట తైల-ఘృత-లేహాది యోగకల్పనల ననేకముగా తెలిపి యుండిరి.

ఇట్టి కల్పనాత్మకమగు ద్రవ్యసాధనముతో వైద్యుడే వ్యాధిహరమైన యుక్తి యుక్తమగు చికిత్స సమర్థుడగును. ఇట్లుగాక వైద్యుని హస్తమున లేనప్పుడు ఆతడెంత బుద్ధికుశలత కలిగియున్నను చికిత్స నిష్ఫలమగును. ఇదియునుంగాక వ్యాధి నిర్మూలనమునకు ముఖ్యసాధనమగు నీ యౌషధమును ప్రతి వైద్యుడును స్వయముగ సిద్ధము జేసికొనినచో నట్టి కార్యకలాపమున నాతడెంత కీర్తి గడించునో వేరుగ జెప్పవలెనా?

వనౌషధివిజ్ఞానమున ప్రతి ద్రవ్యమును అందలి తత్త్వబోధకమును, తత్ప్రయోగ విజ్ఞానమునకును అనుగుణముగా ననేక విశేషాంశములతో నేను విపులముగ వివరించి యున్నాను. అయితే ఈ నావివరణములో ద్రవ్యముల యొక్క సమస్త (Compound) ప్రయోగవిజ్ఞానమునకై తెలుపబడిన ఔషధయోగములకు నిర్మాణ విధాన వివరణము నా గ్రంథమున గ్రంథబాహుళ్యభీతిచే గావింపక, కేవలము వాని ప్రయోగవిధానములను, మాత్రాప్రయోజనములను మాత్రమే వివరించి యుంటిని.

ఆ యోగములెల్ల ననేక యుద్గ్రంథములనుండి సేకరించి, యుందుదహరింపబడినది. ఈ గ్రంథములవెల్ల తన్నిర్మాణవిజ్ఞానమునకై పరిశీలించుట ఆయుర్వేద శిక్షాపాఠకులకు ప్రయాసకరమగును గాన తత్సౌకర్యార్థ

భూమిక.

"బహుకల్పం బహుగుణం సంపన్నం యోగ్యమౌషధం॥"

అని ఆయుర్వేద శాస్త్రకారులు ద్రవ్యసంపత్తును గురించి దెలిపి యున్నారు. అనేక గుణములు గలిగి యుండునట్లు పలువిధములుగ గల్పించుటకు వీలగు నట్టి ద్రవ్యమే యౌషధార్థముపయోగించుటకు యోగ్యమైనదని పై సూత్రమును బట్టి తెలియగలదు. ఈ సిద్ధాంతముతోనే మన తంత్రకర్తలు ద్రవ్యములను వ్యాధి సామాన్యమున తత్తదవస్థాప్రశమనమున కనువగునట్లు చూర్ణ-ఆసవ-అరిష్ట-తైల-ఘృత-లేహాది రూపకల్పనల ననేకముగా దెలిపి యుండిరి.

ఇట్టి కల్పనాత్మకమగు ద్రవ్యసాధనముతో వైద్యుడే వ్యాధికైన యుక్తాయుక్తముగ చికిత్స సేయ సమర్థుడగును. ఇట్టిది వైద్యుని హస్తమున లేనప్పుడు అతడెంత బుద్ధికుశలత గలిగియున్నను చికిత్స నిష్ఫలమగును. ఇదియుంగాక వ్యాధి నిర్మూలనమునకు ముఖ్యసాధనమగు నీ యౌషధమును ప్రతి వైద్యుడును స్వయముగ సిద్ధము జేసికొనినచో నట్టి కార్యకలాపమున నాతడెంత కీర్తి గడించునో వేరుగ జెప్పవలెనా?

వనౌషధివిజ్ఞానమున ప్రతి ద్రవ్యమును అంతరి తత్త్వబోధకమును, తత్ప్రయోగ విజ్ఞానమునకును అనువగునట్లు ననేక విశేషాంశములతో నేను విపులముగ వివరించి యున్నాను. అయితే ఈ నావివరణములో ద్రవ్యముల యొక్క సమస్త (Compound) ప్రయోగవిజ్ఞానమునకై తెలుపబడిన ఔషధయోగములకు నిర్మాణ విధాన వివరణము నా గ్రంథమున గ్రంథబాహుళ్యభీతిచే గావింపక, కేవలము వాని ప్రయోగవిధానములను, మాత్రాప్రయోజనములను మాత్రమే వివరించి యుంటిని.

ఆ యోగములెల్ల ననేక యుద్గ్రంథములనుండి సేకరించి, యుందుదహరింపబడినది. ఈ గ్రంథములవల్ల తన్నిర్మాణవిజ్ఞానమునకై పరిశీలించుట ఆయుర్వేద శిక్షాపాఠకులకు ప్రయాసకరమగును గాన తత్సౌకర్యార్థ

సంపాదకీయ పీఠిక

వనౌషధ విజ్ఞానమునందు ప్రతి ద్రవ్యముక్రిందను అనేక యోగములు ఆ యా గ్రంథములనుండి సంగ్రహింపబడి యున్నవి. ఆ యా ఔషధయోగములను సిద్ధముచేసుకొను విధానములు గ్రంథవిస్తరభీతిచే అక్కడ వివరించి యుండలేదు. కావున ప్రత్యేకగ్రంథముగా ప్రచురించి యున్నాము.

ఆంధ్ర ఆయుర్వేదఫార్మసీ ఔషధయోగములనియు, నూరు మూలికలనియు, ఔషధయోగశతకము అనియు, ఇదివరకు రచియింపబడిన గ్రంథములలోని యోగములందలి ముఖ్యవిషయములన్నిటిని ఈ గ్రంథమునందు చేర్చి యున్నాము.

ఇందలి యోగములను తయారుచేయు విధానము సాధ్యమైనంతవరకు స్వయముగ చేసి చూచినవాటినే వ్రాసి యున్నాము.

ఈ గ్రంథమును ప్రతి గ్రామవైద్యుడును ఉపయోగించుకొనునటు సులభశైలిని ప్రచురించి యున్నాము.

ఈ గ్రంథరచనయందు నాకు మిక్కిలి సహాయపడిన శ్రీ ఆయుర్వేదాచార్య ఇంద్రకంటి వేంకటేశ్వరశర్మగారికి నేను మిక్కిలి కృతజ్ఞుడను.

బెజవాడ,
6—2—47.

ఆచంట లక్ష్మీపతి,
సంపాదకుడు.

౫. అంకోలవటకము

శ్లో॥ అంకోల మూలస్య పాఠాం దార్వీం చ తత్సమాం।
పిష్ట్వా తండులతోయేన వటకాన్ అక్షసమ్మితాన్ ॥
ఛాయాశుష్కాంశ్చ తాన్ కుర్యాత్తేష్వేకం తండులాంబునా।
పేషయిత్వా ప్రదద్యాత్తే నాశాయ గదినే భిషక్......॥
(వై-మ-అతీసార.)

ఊడుగచెట్టు 1 పలము, చిరుబొద్ది 1 పలము, మానుపసుపు 1 పలము ప్రత్యేకముగ గ్రహించి, వీటిని మెత్తగా దంచి వస్త్రగాళితముజేసి, ఆ చూర్ణములను బియ్యపుకడుగుతో మూడు దినములు చక్కగా మర్దించవలెను. పిమ్మట నానబెట్టుచు ఒక్కొక్క తులము పరిమితి గలిగినట్టి వటకములుగా జేసి నీడ నారబెట్టవలెను. వీనిని బియ్యపుకడుగుతో గలిపి రోజుకొక్కొక్క వటకమునే సేవించవలెను. ఇందువలన రక్తాతిసారము శమించును.

పి. అగరు, అగరుకాష్ఠ.

౬. అగర్వాది తైలము

గ — అగరు కుష్ఠ తగర పత్ర నలద శైలేయ ధ్యామక హరేణుకా స్థౌణేయక క్షుద్రైలా ఏలా వరా వరాంగ దల పుర తమాలపత్ర భూతీక రోహిష సరళ సల్లకీ దేవదార్వగ్నిమంథ బిల్వ శ్యోనాక కాశ్మర్య పాటలా పునర్నవా వృశ్చీర కంటకారీ బృహతీ శాలిపర్ణీ పృశ్నిపర్ణీ మాషపర్ణీ ముద్గపర్ణీ గోక్షురైరండ శోభాంజనక వరుణార్క చిరిబిల్వ తిల్వక శటీ పుష్కరమూల గండీరోరుబూక పత్తూర అక్షీవాశ్మంతక శిగ్రు మాతులుంగ పీలుక మూలకపర్ణీ తిలపర్ణీ పీలుపర్ణీ మేషశృంగీ హింస్రా దంతశఠైరావతక భల్లాతకాస్ఫోత కాండీరాత్మ జకేశీ కాకాండ ధాన్యకాజమోద పృథ్వీకా సుముఖ సురస కుఠేరక కాలమాలక పర్ణాస క్షవక ఫణిజ్జక భూస్తృణ శృంగబేర పిప్పలీ సర్షపాశ్వగంధా రాస్నా రుహా రోహా వచా బలాతిబలా గుడూచీ శతపుష్పా శీతవల్లీ నాకులీ గంధనాకులీ శ్వేతా జ్యోతిష్మతీ చిత్రకాధ్యండామ్ల చాంగేరీ తిల బదర కులుత్థ మాషాణాం ఏవం ధానా మన్యేషాం చౌష పర్యాణాం ... కాథయేత్, తేన కల్కాయో

కషాయములు

గుటికలు - మాత్రలు - మోదకములు - వటకములు

ఘృతములు

చూర్ణములు

తైలములు

పానకము

లేపములు

లేహ్యములు-రసాయనములు

ఆయుర్వేద శిక్ష

(A Text-Book of Ayurveda)

ద్వితీయ సంపుటము

ఔషధస్థానము

ఔషధయోగవిజ్ఞానము

(1) అంకోలః, ఊడుగుచెట్టు.

1. అంకోలాదిచూర్ణము

శ్లో॥ అంకోలస్య పలాన్యష్టౌ త్రిగుణైర్మరిచైస్సహ।
తథా లిహ్యాచ్చ తచ్చూర్ణం మధునా.........

(బ-రా-శ్లేష్మ..

ఊడుగపట్ట 8 పలములు, మిరియాలు 24 పలములు ఇటుల గ్రహించి యీ రెండింటిని మెత్తగా దంచి, వస్త్రగాళితము చేయవలెను. ఇయ్యది అంకోలాది చూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున తేనెతో గలిపి సేవించవలెను. ఇందువలన శ్వాసరోగము శమించును.

N. B:—ఈ గ్రంథమున ప్రతి యోగమునకు సిద్ధము చేయు విధానము సాధ్యమైనంతవరకు సంపూర్ణముగానే వివరింపబడుచు. [illegible] మరి ఎక్కడైన అట్టి వివరణము విడువబడినచో నట్టిదానిని నాటితో సమానము నుండు ఇతరయోగములందలి వివరణమును బట్టి గ్రహింపవలెనని [illegible] గోరుచున్నాము.

2. అంకోలవటకము

శ్లో॥ ఫల మంకోల మూలస్య పాఠాం దార్వీం చ తత్సమాం।
పిష్ట్వా తండులతోయేన వటకా నక్ష సమ్మితాః॥
ఛాయాశుష్కాంశ్చ తాన్ కుర్యాత్ తేష్వేకం తండులాంబునా
పేషయిత్వా ప్రదద్యాత్తే పానాయ గదినే భిషక్......॥
(ప్ర-మ-అతీసా

ఊడుగపట్ట 1 పలము, చిరుబొద్ది 1 పలము, మానిపసుపు 1 ప ఇట్టుల గ్రహించి, వీటిని మెత్తగా దంచి వస్త్రగాళితము జేసి, ఆ చూ ములు ఖల్వమునందుంచి బియ్యపుకడుగుతో మూడు దినములు చక్క మర్దించవలెను. పిమ్మట నాకిష్టగును ఒక్కొక్క తులము పరిమితి గలిగి వటకములుగా జేసి నీడ నారబెట్టవలెను. వీనిని బియ్యపుకడుగుతో రోజుకొక్కొక్క వటకమునే సేవించవలెను. ఇందువలన రక్తాతిసారము శమింప

పి. అగరు, అగరుకర్ర.

3. అగర్వాదితైలము

గ—అగరు కుష్ఠ తగర పత్రి నలద శైలేయ ధ్యామక హరేణు స్థౌణేయక క్షేమిక ఏలా వరా వరాంగ దల పుర తమాలపత్రి భూతీక రోహి సరళ సల్లకీ దేవదార్వగ్నిమంథ బిల్వ శ్యోనాక కాశ్మర్య పాటలా పునర్న వృశ్చీర కంటకారీ బృహతీ శాలిపర్ణీ పృశ్నిపర్ణీ మాషపర్ణీ ముద్గపర్ణీ గోక్ష రైరండ శోభాంజనక వరుణార్క చిరిబిల్వ తిల్వక శటీ పుష్కరమూల గ డూచీ రుబూక పత్తూర అక్షీవాశ్మంతక శిగ్రు మాతులుంగ పీలుక మూలక పీలుపర్ణీ తిలపర్ణీ మేషశృంగీ హింస్రా దన్తశఠైరావతక భల్లాతకా స్ఫో టాండీరాక్షి జటేకేషీ కాకాండ ధాన్యకాజమోద పృథ్వీకా సుముఖ సు రస తరుణ కాలమాలక కుఠేరక క్షవక ఫణిజ్జక భూస్తృణ శృంగబేర పిప్ సర్షప అశ్వగంధా రాస్నా రుహా రోహా వచా బలాతిబలా గుడూచీ శతపుష్ప శీతవల్లీ నాకులీ గంధనాకులీ శ్వేతా జ్యోతిష్మతీ చిత్రకాధ్యండా చాంగేరీ తిల బదర కులత్థ మాషాణాం ఏవంవిధానాం చాన్యేషాం చ వీర్యోష్ణానాం యథాలాభం కాథయేత్, తేన సస్తాయే

తేషామేవచ కల్కేన సురా సౌవీరక తుషోదక మైరేయ మేదక దధిమండారనాల కల్వైరపి చతుర్గుణైః తేన తైలపాత్రం విపాచయేత్ తేన సప్రోక్షేన తైలేన ఉష్ణాభిప్రాయిణం జ్వరిత మభ్యంజ్యాత్॥

(శ-జ్వ.)

కృష్ణాగరు, చంగల్వకోష్టు, గ్రంథితగరము, పత్రము, వట్టివేరు, జాతిపువ్వు, కామంచివేరు, రేణుకలు, మాచిపత్రి, కచోరము, ఏలకులు, త్రిఫలములు, లవంగపట్ట, గుగ్గిలము, ఆకుపత్రి, జాయఫలచెక్క, సుగంధత్రృణము, (వట్టివేరుభేదము), సరళదేవదారు, అందుగుచెట్టు, దేవదారు, నెల్లిచెట్టు, మారేడు, పెద్దమాను, పెగ్గుమ్మడి, పాదిరి, బలిజేరు, దేవకాంచనచెట్టు, వాకుడు, పెద్దములక, ముయ్యాకుపొన్న, కోలపొన్న, అడవిమినుము, అడవిపెసర, పల్లేరు, ఆముదపుచెట్టు, మునగ, చలిమిరి, జల్లేరు, నక్కరు, ఎర్రలొద్దుగ, పెద్దకచోరము, పుష్కరమూలము, గండీరము, (స్నుహీభేదము), తెల్లఆముదపుచెట్టు, ఎర్రచందనము, గోరమిడి, ఆరెచెట్టు, తెల్లమునగ, మాదీఫలము, వరగోగు, మూలకపర్ణి, (ములంగివిశేషము), తెల్లచందనము, చార, దుష్పురీగ, జటామాంసి, వెలగ, త్రాయమాన, నల్లజీడి, విష్ణుక్రాంత, ఉస్తరేణు, పుత్రజీవము, చిరుబొద్ది, కాకనుగు, ధనియాలు, ఓమము, పెద్దజీలకర్ర, (సోపు), తెల్లతులసి, నల్లతులసి, గగ్గెర, నల్లగగ్గెర, భూతులసి, రుద్రజడ, మరువము, సౌగంధికామూలము, శుంఠి, పిప్పళ్లు, ఆవాలు, పెన్నేరుగడ్డ, సన్నరాష్ట్రము, గరిక, పెద్దగరిక, వస, చిట్టాముట్టి, అతిబల, తిప్పతీగ, సదాపవిత్తులు, శీతవల్లి, (దూర్వావిశేషము), దుంపరాష్ట్రము, గంధనాకులి, (రాస్నావిశేషము), తెగడ, మాల్కంగిని, చిత్రమూలము, మాలకొండివిత్తులు, పులిచింత, నువ్వులు, రేగు, ఉలవలు, మినుములు ఈ మొదలగు ఔషధద్రవ్యములలో లభించు నన్నింటిని సమాంశములుగా ఆయా ద్రవ్యములయొక్క గ్రాహ్యాంశ పరిభాషను బట్టి గ్రహించి, దంచి యీ మొత్తమునకు పదియారు భాగములు అనగా 16 ప్రస్థముల జలమును జేర్చి నాల్గవ భాగము మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునకు సమముగా తిలతైలమును, సుర యను మద్యమును, సౌవీరక మను మద్యమును, తుషోదకమును, మైరేయక మను మద్యమును, మేదకము (సురామద్యములో మిక్కిలి చిక్కని భాగము)ను, పెరుగుమీది తేటను, ఆరనాళమును, తిలకల్కమును గ్రహించి వీటి నన్నింటి నొక పాత్రయందు బోసి, అందు

కషాయమునకు చేర్చిన ద్రవ్యములను (వీని మొత్తములలో నాల్గవభాగము [illegible] పై విధముగనే గ్రహించి మెత్తగా చూర్ణించి, యీ చూర్ణమును [illegible]తో వెన్నవలె నూరి ముద్దచేసి కలుపవలెను. పిమ్మట నీ పాత్రను పొయ్యిమీద నుంచి కలియబెట్టుచు సన్నని మంటతో తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది అగర్వాది తైలమని చెప్పబడును. దీనిని గోరువెచ్చజేసి పక్షవాతముగల వ్యాధిపీడితులకు అభ్యంగనము జేయవలెను.

(3) అగ్నిమాంద్య, నెల్లిచెట్లు (తిక్కాల).

అగ్నిమాంద్య పిత్తమూలములలో చేరియున్నది.

(4) అజగంధా, వాయిం (వాం) టి.

4. అజగంధాది లేపము

శ్లో॥ లేపో౽జగంధాతివిషా విశల్యా నవిషాణికాః ।
గుంజాలాబు శుకాఖ్యాశ్చ పలాశక్షార కల్కితాః ॥
(వా-శా-ముఖరోగ.)

వాయింటి (సమూలము), అతివస, పొత్తిమప, మవిదవ, గురివెందవేరు, ఆనబవేరు, చిట్టినువ్వేరు, వీటిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి, యీచూర్ణమును మోదుగక్షార జలముతో * వెన్నవలె నూరి లేపనము జేయవలెను. ఇందువలన కఫజ గలగండ శమించును.

---

* మోదుగచెట్టును సమూలముగా గ్రహించి ముక్కలు ముక్కలుగా నరికి యెండబెట్టవలెను. పిటి నొక భాండములో వైచి దానిని పొయ్యిమీద నుంచి యా ముక్క లగ్నివర్ణము దాల్చువరకు గాఢాగ్నిచే పాకము జేయవలెను. స్వాంగశీతలమున నా బూడిదను గ్రహించి పదియారు భాగముల జలమునందు గలిపి యొకదిన ముంచినచో నందలి క్షారము జలమునందు కలియును. పైకి తేలిన జలమును నాల్గవ వంతు మిగులువరకు గాచిన నది క్షారజల మనబడును.

5. రెండవ అజగంధాది లేపము

శ్లో॥ అజాశ్వగంధా సరళాఽథకాళా సైకేశికా చాప్యథ వాజశృంగీ।
గోమూత్రపిష్టోపహితః ప్రదేహో హన్యాద్విసర్పం కఫజం సుశీఘ్రం॥
(గ-ని-విసర్ప.)

వాయింట (సమూలము), పెన్నేరుగడ్డ, దేవదారు, కృష్ణాగరు, చిరు[illegible], దుష్టపుఱీగ వీటిని సమాంశములుగ గ్రహించి, గోమూత్రముతో [illegible]గా నూరి లేపనము చేయవలెను. ఇందువలన కఫజవిసర్పము శమించును.

6. మూడవ అజగంధాది లేపము

శ్లో॥ అజగంధాశ్వగంధా చ కాలా సరళయా సహ।
కంపిల్లకాచ శృంగీచ ప్రలేపః శ్లేష్మశోథహా॥
(వై-చిం-వ్రణ.)

వాయింట (సమూలము), పెన్నేరుగడ్డ, కృష్ణాగరు, దేవదారు, కంపిల్లకము, కర్కాటకశృంగి యీ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి జలముతో ముద్దగ నూరి వ్రణశోథకు పట్టు వేయవలెను.

[illegible]) అతసీ, అవిశచెట్టు.

దీనిని గురించి ప్రత్యేకముగ యోగములు లేవు.

[illegible]) అతివిషా, అతివస.

7. అతివిషాది చూర్ణము

శ్లో॥ మధునాతివిషా శృంగీ పిప్పలీ లేహయేచ్ఛిశుం॥
(శా-శ-బాలరోగ.)

అతివస, కర్కాటకశృంగి, పిప్పళ్ళు వీటిని సమాంశములుగా గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాలితముజేసి 5 రత్తుల మోతాదు చొప్పున తేనెతో కలిపి సేవించవలెను. ఇందువలన బాలురకు దగ్గు, కాసము, జ్వరము, [illegible] ఇవి శమించును.

(7) అమ్లవేతస, వృక్షామ్లవృక్షాలు.

8. అమ్లవేతసాది చూర్ణము

శ్లో॥ చవ్యామ్ల వేతస కటుత్రయ తింతిడీకం ।
తాలీస జీరక తుగా దహనైః సమాంశైః ।
మార్ణః సుదపత్రముదితం త్రిసుగంధి యుక్తం ।
వైస్వర్య పీనస కఫారుచిషు ప్రశస్తం ॥

(వై-చిం-స్వర

చవ్యము, వృక్షామ్లము, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, చింత (గింజలు, తోలు తీసివేసి ఎండించినది), తాలిసపత్రి, జీలకర్ర, వెదురు చిత్రమూలము, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు వీటిని, సమాంశము గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితముజేసి, $\frac{1}{4}$ తులము మో-చొప్పున బెల్లముతో గలిపి సేవించవలెను. ఇది అమ్లవేతసాది చూర్ణమనబడును. ఇందువలన స్వరభేదము, పీనసము, అరుచి శమించును.

(8) అర్జున, మద్దిచెట్టు.

9. అర్జునఘృతము

శ్లో॥ పార్థస్య కల్కస్వరసేన సిద్ధం శస్తం ఘృతం సర్వహృదామయేషు

(శై, ర, హృదో

మద్దిచెక్క స్వరసము 4 భాగములు, మద్దిచెక్క కల్కము 1 భాగము, నెయ్యి 1 భాగము కలిపి గ్రహించి, మంధాగ్నితో ఘృతపాకమును పట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. హృద్రోగము శమించును.

10. కకుభాది చూర్ణము

శ్లో॥ కకుభత్వక్ వచా రాస్నా బలా నాగబలా భయా ।
శఠీ పుష్కరమూలంచ పిప్పలీ విశ్వభేషజం ॥
సర్వాణ్యేతాని సంచూర్ణ్య సర్పిషా శాణ మాత్రయా ।
సమేతాం త్రిరుత్థాయ సర్వహృద్రోగశాన్తయే ॥

(శై, ర, హృద

మద్దిచెక్క, పస, పన్నరాష్ట్రము, బల, నాగబల, కరక్కాయ, కచోరము, పుష్కరమూలము, పిప్పళ్లు, శొంఠి యీ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేసి [illegible] మోతాదు చొప్పున నేయితో జేర్చి సేవించవలెను. ఇందువలన హృద్రోగము శమించును.

11. అర్జునారిష్టము

శ్లో॥ పార్థత్వక్ [illegible] తులాం మృద్వీకార్ధతులాం తథా ।
[illegible] మధూకపుష్పస్య పలాని వింశతిం సుధీః ।
చతుర్ద్రోణే జలే పక్త్వా [illegible] ।
[illegible] ।
[illegible] ...... ॥

(భై. ర., హృద్రోగ.)

మద్దిచెక్క 100 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టవలెను. ద్రాక్ష 50 పలములు, ఇప్పపువ్వు 20 పలములు వీటి నన్నింటిని 64 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులు వరకు కాచవలెను. [illegible] నా కషాయమును వడియగట్టి అందు, 100 పలముల బెల్లమును కలిపి [illegible] బానలోనికి తిరిగి వడియగట్టవలెను. అందు [illegible] ఆరెపువ్వు 20 పలములు వేసి, యది తడియూనటుల శుద్ధమైన వస్త్రముతో బాగుగా [illegible], యా భాండము నొక శరావముచే గప్పి, దృఢముగ సంధిబంధనము జేసి గాలి తగులని ప్రదేశమున దాని నొక మాస [illegible] యుంచవలెను. పిమ్మట నా భాండమునందలి యార్ద్ర [illegible] ఆరెపువ్వు [illegible] వాటిని తొలుత పరిశుద్ధమైన వస్త్రముతో [illegible] పాత్రమునకు జాగ్రత్తగా వడియగట్టవలెను. [illegible] అర్జునారిష్ట మనబడును. * దీనిని 1 [illegible] మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన హృద్రోగము, [illegible] శమించును

---

* ఈ [illegible] ఈ గ్రంథమునందు [illegible] అనుసరింపవలెను.

12. అర్జునాదిఘృతము

శ్లో॥ అర్జున పటోల నింబైః సవచాదీప్యక రాస్నా సమజిష్ఠైః ।
భల్లాతకాగరుఘనైః సగజాలచందనోశీరైః ॥
గోక్షురక సోమవల్క్యైః నవపటోల హరిద్రప్రియా త్రిఫలాః ।
అశ్వంతకార్జునాభ్యాం దీప్యయుక్తేన చైవ లోధ్రేణ ॥
మంజిష్ఠాతివిషాభ్యాం కల్కకషాయైః......... ।
.........మేహా పిత్తకృతే సాధయేత్సర్పిః ॥
(భై, ర, ప్రమేహ.)

మద్దిచెక్క, చేదుపొట్ల, వేపపట్ట, వస, వాము, సన్నరాష్ట్రము, మంజిష్ఠ, పల్లజీడిగింజలు, కృష్ణాగరు, తుంగముస్తలు, చంగల్వకోష్టు, చిత్రమూలము, మంచిగంధము, వట్టివేరు, పల్లేరు, చంద్రసారము వీనిని సమాంశములుగ గ్రహించి, నలియగొట్టి 16 భాగముల జలమునందు వేసి, నాల్గవవంతు మిగులువరకు గాచి వడియకట్టవలెను. ఈ కషాయమునకు నాల్గవభాగ ముండునట్లు ఘృతము నందు చేర్చవలెను. మరియు, చేదుపొట్ల, పసపు, త్రిఫలములు, ఆరెచెక్క, మద్దిచెక్క, ఓమము, లొద్దుగపట్ట, మంజిష్ఠ, అతివస అను నీద్రవ్యముల మొత్తము ఘృతములో నాల్గవభాగ మొండునంత ప్రమాణమున గ్రహించి మెత్తగా జలముతో నెన్నుచుగా నూరి, పై దానియందు కల్కముగా జేర్చవలెను. పిమ్మట దర్వితో కలియబెట్టుచు మందాగ్నిని ఘృతపాకము చేసి వడియగట్టి 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను దీనిచే పిత్తజ ప్రమేహములు శమించును.

13. సాలసారాది లేహ్యము.

శ్లో॥ సాలసారాదిసర్వస్య క్వాథేతు ఘనతాం గతే ।
దత్త్వా ... కాంతలోహ తామ్రరజఃక్షిపేత్ ।
ఘనీభూతే సుశిద్ధేచ ప్రాశ్య మేహాన్ వ్యపోహతి ॥
(భై, ర, ప్రమేహ.)

సాలసారాదిగణ* ద్రవ్యములను నలియగొట్టి 16 భాగముల జలమునందు వేసి నాల్గవభాగము మిగులునట్లు గాచి వడియగట్టవలెను. ఈ కషాయ

* సాలసారాదిగణము— ఔషధవిజ్ఞానమను మొదటిభాగమున నాల్గవ అధ్యాయమునందలి సుశ్రుతోక్తగణములను చూడుము.

మును తిరిగి తేనెవలె చిక్కపడువరకు గాచి నిప్పుపైనుండి క్రిందకు దింపవలెను. నాగదంతీమూలము, లొద్దుగపట్ట, కరక్కాయ, కాంతలోహభస్మము, తామ్రభస్మము, వీనిని పై రసక్రియలో పదునారవభాగ ముండునట్లు ప్రత్యేక ప్రత్యేకముగ గ్రహించి, అందు భస్మములను విడిచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేసి, యీ చూర్ణమును, భస్మములను పై దానిలో గలిపి దర్వితో లేహ్యమును వలె బాగుగా గలియబెట్టవలెను. ఇట్లుల సిద్ధము జేయబడినది సాలసారాదిలేహ్యము (రసక్రియ) అని వ్యవహరింపబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే ప్రమేహములు శమించును.

14. సాలమజ్జాదివర్తి.

శ్లో॥ సాలరాజాదనైరండసారైంగుదమధూకజాః।
మజ్జానో గుగ్గులుధ్యామమాంసీ కాలానుసారిణః॥
శ్రీసర్జరసశైలేయమధూచ్ఛిష్టాని చాహరేత్।
తత్సర్వం సుకృతం చూర్ణం స్నేహేనాలోడ్య యుక్తితః॥
టింటూకవృన్తం సక్షౌద్రం మతిమాన్ తేన లేపయేత్।
ఏష సర్వపరో ధూమః పంశసః స్నైహికో మతః॥

(సు, తుండసంకోగ.)

నల్లమద్ది, సాలచెట్టు, తెల్లదప్పుచెట్టు, చండ్ర, గారచెట్టు, ఇప్పచెట్టు; వీటియొక్క గింజలలోని పప్పులు, గుగ్గిలము, కామంచిపేడు, జటామాంసి, కృష్ణాగరు, దేవదారునిర్యాసము, సాలనిర్యాసము (తెల్లగుగ్గులు అని వ్యవహరింపబడునది), రాతిపువ్వు, మైనము వీనిని సమాంశములుగా గ్రహించి, మైనము దప్ప మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము జేసి యీ చూర్ణమును, మైనమును గలిపి రాతిపై నుంచి అందు కొద్దిగ తైలము చేర్చి ముద్దగా నూరవలెను. పెద్దమ్రాను చెట్టుయొక్క పత్రనాళమును పచ్చిదిగా నుండు దానిని గ్రహించి, దానికి తొలుత తేనెపూసి, దానిపై పై పిష్టమును వర్తివలె దళసరిగా లేపనము చేసి నీడయందు దారబెట్టవలెను. ఆరిన పిమ్మట నామధ్య నుండు పత్రనాళమును తీసివేయవలెను. ఇదియ సాలమజ్జాదివర్తి యనబడును. ధూమపానవిధి ననుసరించి యీ వర్తితో ధూమపానమును జేయవలెను. ఇందువలన కఫమారుతజ ముఖరోగములు శమించును.

15. సాలసారాది క్వాథము.

(సు-సూ-అ 38)

సాలసారాదిగణమున జెప్పబడిన ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి, అందును పదియారు భాగము లుండు జలములో వేసి, యెనిమిదవ భాగము మిగులువరకు గాచి, వడియగట్టవలెను. ఈ కషాయమును 1 పలము మోతాదు చొప్పున దింపనగును. దీనిచే కుష్ఠము, ప్రమేహము, పాండు, కఫము, మేదస్సు శమించును.

9. అరిష్టకః, కుంకుడుచెట్టు

16. అరిష్టకఫలాదివర్తి.

(వై, చిం, విష.)

కుంకుడుపండు 1 భాగము, మ్రింగవిత్తులు 4 భాగములు, మిరియాలు 1½ భాగము, వీనిని నిమ్మపండ్లరసముతో మర్దించి కణికలుచేసి యారబెట్టవలెను. ఈ కణికను నిమ్మపండ్లరసముతో నరుగదీసి యా గంధమును యథోక్తవిధిని నేత్రముల కంజనము వేయవలెను. దీనిచె సర్పవిషము శమించును.

10. అలాబూః, ఆనపకాయ (లేక) సొరకాయ

17. తిక్తేక్ష్వాకు తైలము

శ్లో॥ తిక్తాలాబుకబీజం ద్వే తుత్థే రోచనా హరిద్రే ద్వే।
బృహతీఫల మేరండః సవిశాల శ్చిత్రకో మూర్వా ॥
కాసీస హింగు శిగ్రు త్ర్యూషణ సురదారు తుంబురు విడంగం।
లాంగలకం కుటజత్వక్ కటుకాఖ్యా రోహిణీ చైవ ॥
సర్షప తైలం కల్కై రేతైః మూత్రే చతు ర్గుణేసాధ్యం ॥

(చ, కుష్ఠ.)

చేదుఆనపగింజలు, మైలతుత్థము, పాలతుత్థము, గోరోచనము, పసపు మాని పసపు, పెద్దములకకాయలు, ఆముదపువేరు, చేదుపుచ్చకాయలు, చిత్రమూలము, చాగదుంప, అన్నభేది, ఇంగువ, మునగవేరు, త్రికటుకములు, దేవదారు, ధనియాలు, వాయువిడంగములు, పొత్తిదుంప, కొడిశపాలచెక్క,

కటుకరోహిణి అను నీ ద్రవ్యములను మొత్తము తైలములో నాల్గవభాగముండునంత పరిమాణమున గ్రహించి మెత్తగా కల్కమువలె గోమూత్రముతో నూరవలెను. ఆవనూనె 1 భాగము, గోమూత్రము 4 భాగములు ఒక పాత్రలో బోసి అందు పై కల్కమును జేర్చి తైలపాక విధానమున పాకము చేసి వడియగట్టవలెను ఇదియె తిక్తేక్ష్వాకు తైల మనబడును. దీనితో అభ్యంజనము చేయవలెను. ఇందువలన కండు, కుష్ఠము శమించును.

18. కటుతుంబీ తైలము

శ్లో॥ విడంగ క్షార సింధూత్థ రాస్నాగ్ని వ్యోష దారుభిః ।
కటు తుంబీఫలరసే కటుతైలం విపాచితం ॥

(భైషజ్య, ర, గలగండ.)

చేదుసొరకాయ స్వరసము 4 భాగములు, ఆవనూనె 1 భాగము, వాయువిడంగములు, యవక్షారము, సైంధవలవణము, సన్నరాష్ట్రము, చిత్రమూలము, త్రికటుకములు, దేవదారు ఈ ద్రవ్యముల కల్కము $\frac{1}{4}$ భాగము వీని నొకటిగా గలిపి, తైలపాకవిధానమున పాకము చేసి వడియగటవలెను. దీనితో నశ్యము చేసిన గలగండ శమించును

19. ఇక్ష్వాకుబీజాదివర్తి

శ్లో॥ ఇక్ష్వాకుబీజ దన్తీచ పలా గుడ మదనమూల యష్టాహ్వైః ।
సస్నుక్‌క్షీరై ర్వర్తి ర్యోనిగతా కుసుమసంజననీ ॥

(భైషజ్య, ర, యోనిరోగ.)

చేదుఆనపగింజలు, నాగదన్తీమూలము, కరక్కాయ, బెల్లము, మ్రంగ వేరు, మధుయష్టి, వీటిని సమాంశములుగ గ్రహించి, అందు గుడమును విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణమును ఖల్వములో నుంచి, యందు బెల్లమును జేర్చి బాగుగా కలియనూరవలెను. తిరిగి యీ పిష్టమును జెముడుపాలతో జక్కగా నూరి వర్తిగా జేయవలెను. దీనిని యోనియందు ధరించినచో నార్తవప్రవృత్తి యగును.

20. కటుతుంబ్యాద్యావర్తి

శ్లో॥ కటుతుంబ్యా స్తథా దన్త్యాః శకృతః కుక్కుటస్యచ ।
ముసల్యా శ్వేతగంధాయాః చిత్రకస్యచ యత్నతః ॥
మూలైః స్వల్పైః కృతం చూర్ణం అర్కక్షీరేణ భావయేత్ ।
స్నుహీక్షీరేణ వా సమ్యక్ వారిణా పరిపేషయేత్ ।
వస్త్రవర్తిం బుధస్తేన సమాలిప్య పమస్తతః ।
గుదే వినిక్షిపేత్ యత్నాత్ ప్రాతః సాయంచ బుద్ధిమాన్ ॥
(గ, ని, అర్శ.)

చేదుఆనపవేరు, నాగదన్తిమూలము, కోడిమలము, నేలతాడిగడ్డలు, పెన్నేరుగడ్డ, చిత్రమూలము వీనిని సమాంశములుగా గ్రహించి, మెత్తగా చూర్ణించి, ఖల్వమునందుంచి యందు కొంచెము కొంచెముగా జిల్లేడుపాలను గాని, జెముడుపాలను గాని, జలమును గాని చేర్చుచు జక్కగా నూరవలెను. పిమ్మట నా పిష్టము నొక వస్త్రఖండమునకు బూసి దానిని వర్తివలె జుట్టబెట్ట వలెను. ఈ వర్తిని గుదమునందు ధరించినచో అర్శోరోగము శమించును.

11. అశోకః, అశోకవృక్షము

21. అశోకఘృతము

శ్లో॥ అశోక వల్కలప్రస్థం తోయాఢక విపాచితం ।
పాదశేషేన ఘృతప్రస్థం జీరకక్వాథసంయుతం ॥
తండులాంబు త్వజాక్షీరం ఘృతతుల్యం ప్రదాపయేత్ ।
తథైవ కేశరాజస్య ప్రస్థమేకం భిషగ్వరః ॥
జీవనీయైః ప్రియాలైస్తు పరూషైః సరసాంజనైః ।
యష్ట్యాహ్వాశోకమూలంచ మృద్వీకాచ శతావరీ ॥
తండులీయకమూలంచ కల్కై రేభిః పలార్ధకైః ।
శర్కరాయాః పలాన్యష్టౌ సిద్ధశీతే ప్రదాపయేత్ ॥
..........దేయమేతత్ పరం సర్పిః విష్ణునా పరికీర్తితం ॥
(భైషజ్య, ర, ప్రదర.)

అశోకపట్ట నొక ప్రస్థ పరిమితిని గ్రహించి, చిన్న చిన్న ముక్కలుగా నరికి మెత్తగా నలియగొట్టవలెను. పిమ్మట దీనిని 4 ప్రస్థముల పరిమితిగల జలమునందు వేసి నాల్గవభాగము మిగులువరకు గాచి వడియగట్టి, అం దొక ప్రస్థ పరిమితిని ఘృతమును జేర్చవలెను. మరియు నిందు పై పరిమితిగ సిద్ధము చేయబడిన జీరక కషాయము నొకప్రస్థమును, బియ్యపుకడుగు నొకప్రస్థమును, మేకపాల నొక ప్రస్థమును, గుంటకలగరాకురసము నొకప్రస్థమును జేర్చవలెను. తరువాత నీ పాత్రను పొయ్యిమీద నుంచి అందు జీవనీయగణ ద్రవ్యములు * ½పలము (ప్రత్యేకముగ), చారపప్పు ½పలము, చిట్టీతపండ్లు ½పలము, రసాంజనము ½పలము, మధుయష్టి ½పలము, అశోకమూలము ½పలము, ద్రాక్ష ½ పలము, పిల్లిపీసరగడ్డ ½పలము, చిర్రికూర వేళ్లు ½పలము ఇటుల వీటినన్నింటిని గ్రహించి జలముతో వెన్నవలె మెత్తగా నూరి ముద్దచేసి కలుపవలెను. దీని నంతను దర్వితో మెల్లగా కలుపుచు సన్నని మంటతో ఘృతపాకమును జేసి వే రొక పాత్రిలోనికి వడియకట్టు కొనవలెను. ఈ ఘృతము చల్లబడిన పిమ్మట చక్కెర 8 పలములు గ్రహించి మెత్తగా చూర్ణించి అందు జేర్చి యీ రెంటును బాగుగా గలియునట్లు పరిశుభ్రమైన కవ్వముతో తగు రీతిని మధించి ఒక తులము మోతాదు చొప్పున సమస్త ప్రదరములందును సేవించవలెను. మరియు నిందువలన పక్షిశూల, కటిశూల, యోనిశూల, అగ్నిమాంద్యము, అరుచి, పాండు, కార్శ్యము, శ్వాస, కాస, కామిల అనునవి గూడ శమించును.

22. అశోకారిష్టము.

శ్లో॥ అశోకస్య తులా మేకాం చతుర్ద్రోణే జలేపచేత్ ।
పాదశేషే రసే పూతే శీతే పలశతద్వయం ॥
దద్యాత్ గుడస్య ధాతక్యాః పలషోడశకం మతం ।
అజాజీం ముస్తకం శుంఠీం దార్వ్యుత్పల ఫలత్రికం ॥
ఆమ్రాస్థి జీరకం వాసాం చందనంచ వినిక్షిపేత్ ।
చూర్ణయిత్వా పలాంశేన తతో భాండే నిధాపయేత్ ॥
మాసాదూర్ధ్వంచ పీత్వైన మసృగ్దరరుజాం జయేత్ ।
......................అశోకారిష్టసంజ్ఞకః ॥ (భై,ర,ప్రదర)

* జీవనీయగణము — ఔషధస్థానము యొక్క మొదటి భాగమగు ఔషధ విజ్ఞానమున 5వ అధ్యాయమును జూడుము.

అశోకపట్టను 100పలములు గ్రహించి, చిన్న చిన్న ముక్కలుగా నఱికి, మెత్తగా నలియగొట్టి 64 ప్రస్థముల జలమునందు వేసి, నాల్గవభాగము మిగులువఱకును గాచి వడియగట్టవలెను. ఈ కషాయము నొక భాండమునందు బోసి, అందు బెల్లము 200 పలములు చేర్చి బాగుగా కలుపవలెను. పిమ్మట నందు ఆరెపువ్వు 16 పలములును, నల్లజీలకఱ్ఱ 1 పలము, తుంగముస్తలు 1 పలము, శొంఠి 1 పలము, మ్రానుపసపు 1 పలము, నల్లకలువదుంప 1 పలము, త్రిఫలములు 1 పలము, (ప్రత్యేకముగ), మామిడిజీడి 1 పలము, జీలకఱ్ఱ 1 పలము, అడ్డసరపువేరు, 1 పలము, మంచిగంధపుచెక్క 1 పలము ఇటుల వీనిని గ్రహించి మెత్తగా చూర్ణించినట్టి చూర్ణమును జేర్చి, అన్నింటిని బాగుగా కలిపి, యీ భాండముయొక్క ముఖమును శరావముచే బంధించి, యొక మాసమటులనే యుంచవలెను. పిమ్మట యథోక్త విధానమున వడియగట్టి భద్రపఱచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది అశోకారిష్ట మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదున సమస్త ప్రదరములందు సేవించవలెను.

మఱియు, జ్వరము, రక్తపిత్తము, అర్శస్సు, అగ్నిమాంద్యము, అరుచి, ప్రమేహము, శోఫయు గూడ దీనివలన శమించును.

23. అశోక రస క్రియా వటి

(ఆం, అ, ఫా, ఔ, యో.)

అశోకపట్ట 16 పలములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి, దీనిని 256 పలముల జలమునందు వేసి, 8వ వంతు మిగులునట్లు గాచవలెను. పిమ్మట దానిని వడియగట్టి చిక్కపడునట్లు తిరిగీ కాచవలెను. అశోకపట్ట $1\frac{1}{2}$ పలము గ్రహించి, మెత్తగా దంచి, వస్త్రకాళితము చేసి ఈ చూర్ణమును పై దానిలో గలిపి, పొయ్యిమీదనుండి యా పాత్రను క్రిందకు దింపి యారబెట్టవలెను. కొంచెము వేడిగా నున్నప్పుడు చేతితో తాకినచో నయ్యది మృదువుగా తోచును. అట్టి సమయమున ఆ పిష్టమును 5 గ్రైనుల చొప్పున మాత్రలు చేసి యారబెట్టవలెను. ఇయ్యది అశోక రసక్రియావటి యని చెప్పబడును. దీనిని ఉదయ సాయంత్రములందు సమస్త ప్రదరములకును బియ్యపుకడుగుతో సేవించవలెను.

24. అశోకాదివటి

(అం, ఆ, ఫా, ఔ, యో.)

పై విధముగ సిద్ధము చేయబడిన అశోకరసక్రియ 40 భాగములు కాసీస సిందూరము 10 భాగములు ఇటుల గ్రహించి, వీటిని ఖల్వమునం దుంచి హంసోదకముతో గాని, ఆరెచెక్క స్వరసముతో గాని చక్కగా మర్దించి 5 గ్రైనుల చొప్పున మాత్రలుచేసి యారబెట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది యశోకావటి యనబడును. దీనిని గూడ పైని జెప్పిన వ్యాధులలో పై విధముగనే సేవించవలెను.

(12) అశ్వగంధా, పెన్నేరు (గడ్డ).

25. అశ్వగంధాది త్రయోదశాంగ గుగ్గులు

శ్లో॥ అథాఽశ్వగంధాహపుషా గుడూచీ శతావరీ గోక్షుర వృద్ధదారుకం।
రాస్నా శతాహ్వా స శఠీ యమానీ సనాగరా శ్చేతి సమైశ్చ చూర్ణం॥
తుల్యం భవేత్కౌశిక మత్ర మధ్యే దేయం తథా సర్పిరతోర్ధభాగం।
అస్యాక్షమాత్రం త్వథ సంప్రయోగాత్ కృత్వానుపానం సుకయాథ
యూషైః॥

మద్యేనవా కోష్ణజలేనవాఽథ క్షీరేణవా మాంసరసేనవాపి।
...............త్రయోదశాంగం ప్రవదన్తి తద్జ్ఞాః॥

(చ, ద, వాత.)

పెన్నేరు, బోడతరము, తిప్పతీగె, పిల్లిపీచరగడ్డ, పల్లేరుకాయలు, వృద్ధదారు, సన్నరాష్ట్రము, శతపుష్పి, కచోరాలు, ఓమము, శుంఠి ఈ ద్రవ్యములను సమాంశములుగా గ్రహించి, మెత్తగా దంచి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణమునకు సమముగా శుద్ధి చేయబడిన మహిషాక్షి గుగ్గిలము * ను, గుగ్గిలములో సగి భాగము ఘృతమును గ్రహించవలెను. గుగ్గిలమును ఖల్వమునం దుంచి కొంచెము కొంచెముగా ఘృతమును జేర్చుచు మర్దించవలెను. ఘృతసంయోగమును గుగ్గిలము బాగుగా విడిపోయినట్లు తెలిసికొని, అందుపై చూర్ణమును కొంచెము కొంచెముగా జేర్చుచు చక్కగా

---

* గుగ్గులు శోధనవిధానము—ఔషధస్థానముయొక్క మూడవ భాగముగు వనౌషధ విజ్ఞానమున 465 వ పుటను జూడుము.

కలియనూరవలెను. పిమ్మట దీని నొక ముద్దగా జేసి భద్రపరచవలెను. ఇయ్యది యశ్వగంధాది త్రయోదశాంగ గుగ్గు లనబడును. దీని నొక కర్షము చొప్పున ప్రతి నిత్యము సుర యను మద్య విశేషముతో గాని, యూషముతో గాని, మద్యముతో గాని, గోరువెచ్చని జలముతో గాని, పాలతో గాని, మాంస రసముతో గాని సేవించవలెను. దీనిచే కటీగ్రహము, గృధ్రసీవాతము, హనుస్తంభము, కుష్ఠము, హృద్రోగము, యోనిరోగమును శమించును. భగ్నాస్థి సంధానమగును.

26. అశ్వగంధారిష్టము

శ్లో॥ తులార్థం చాశ్వగంధాయాః ముసల్యాః పలవింశతిః ।
మంజిష్ఠాయా హరీతక్యా రజన్యో ర్మధుకస్యచ ।
రాస్నా విదారీ పార్థానాం ముస్తక త్రివృతో రపి ।
భాగాన్ దశ పలాన్ దద్యా దనన్తాశ్యామయో స్తథా ॥
చందనద్వితయస్యాపి వచాయా శ్చిత్రకస్యచ ।
భాగా నష్టపలాన్ క్షుణ్ణా నష్టద్రోణేఽంభసః పచేత్ ॥
ద్రోణశేషే కషాయేఽస్మిన్ పూతే శీతే ప్రదాపయేత్ ।
ధాతక్యాః షోడశపలం మాక్షికస్య తులాత్రయం ।
వ్యోషస్య ద్విపలం చాపి త్రిజాతక చతుఃపలం ।
చతుఃపలం ప్రియంగోశ్చ ద్విపలం నాగకేసరం ॥
మాసాదూర్ధ్వం పిబే దేనం పలార్థపరిమాణతః
.........అశ్వగంధాద్యరిష్టోఽయం పీతో హన్యా దసంశయః॥

(భై, ర, మూర్ఛ.)

పెన్నేరు 50పలములు, నేలతాడిగడ్డలు 20పలములు, మంజిష్ఠ 10పలములు, కరక్కాయలు 10పలములు, పసుపు 10పలములు, మ్రానుపసుపు 10 పలములు, యష్టిమధుకము 10పలములు, సన్నరాష్ట్రము 10పలములు, నేలగుమ్మిడి 10పలములు, మద్దిచెక్క 10పలములు, తుంగముస్తలు 10పలములు తెల్లతెగడ 10పలములు, అనంతమూలము (సుగంధపాలవిశేషము) 8 పలములు, నల్లతెగడ 8 పలములు, మంచిచందనము 8పలములు, ఎఱ్ఱచందనము 8పలములు, వస 8 పలములు, చిత్రమూలము 8 పలములు, ఇటుల గ్రహించి యా ద్రవ్యముల నన్నిం

టిని మెత్తగా నలియగొట్టి 128 ప్రస్థముల జలమునందు వేసి యెనిమిదవ భాగము మిగులువరకు (16 ప్రస్థములు) గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయము నొక భాండమునందు బోసి, అందు తేనె 300 పలములు చేర్చి బాగుగా కలుపవలెను. పిమ్మట త్రికటుకములు (ప్రత్యేకముగ) 2 పలములు, త్రిజాతకములు (లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి) 4 పలములు, ప్రేంఖిణప్రశ్న 4 పలములు, నాగకేసరము 2 పలములు ఇటుల నీ ద్రవ్యములను మెత్తగా దంచి యా భాండమునందు జేర్చవలెను. అటుపిమ్మట ఆరెపువ్వు 16 పలములు చేర్చి అన్నియు సమముగ కలియునట్లు పరిశుభ్రమైన హస్తముతో కలియగలిపి యథాశాస్త్ర విధానముగ భాండముఖమును బంధించి యొక మాస మటులనే యుంచవలెను. తరువాత దీనిని వేరొక పాత్రిలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇయ్యది యశ్వగంధారిష్ట మనబడును. దీనిని ఒక ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను దీని వలన మూర్ఛ, అపస్మారము, శోషి, ఉన్మాదము, కార్శ్యము, అర్శస్సు, అగ్నిమాంద్యము, వాతరోగము శమించును.

27. అశ్వగంధాఘృతము

శ్లో॥ అశ్వగంధాపలశతం శుభదేశే సముత్థితం ।
పుణ్యేఽహని సముద్ధృత్య సాధయేత్ శ్లక్ష్ణచూర్ణితం ॥
ద్రోణేఽంభసి పచేత్తావ ద్యావత్పాదావశేషితం ।
జలద్రోణద్వయే ఛాగమాంసా త్పలశతద్వయం ॥
పక్త్వా కాష్ఠేన కర్తవ్యః క్వాథః పాదావశేషితః ।
సర్పిః ప్రస్థం పచేత్తేన గవ్యం క్షీరం చతుర్గుణం ॥
కల్కాని శ్లక్ష్ణపిష్టాని కర్షమాత్రాణి యోజయేత్ ।
కాకోలీద్వయ మృద్వీకా ద్వేమేదే చాథజీవకం ॥
స్వయంగుప్తా ఋషభకా వీరా మధుకమేవచ ।
ఋద్ధి వృద్ధీ ముద్గపర్ణీ జీవన్తీ చపలా పలా
నారాయణీ విదారీచ దత్వా సమ్యక్ ప్రసాధయేత్ ।
సితా చతుష్పలం శీతే క్షిపే న్మధుఫలాష్టకం ॥
లీఢ్వా కర్షం పయస్పీతం శీతం వానుపిబే జ్జలం ।
.........ఏతన్నిశ్చిత మశ్విభ్యా మశ్వగంధాఘృతం మహాత్.

(భై, ర, ధ్వజభంగ.)

పెన్నేరు 10 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి నాల్గవవంతు మిగులువరకు కాచి వడియగట్టి ఆకషాయము నొక పాత్రలో బోసి యుంచవలెను. మేకమాంసము 200 పలములు గ్రహించి 32 ప్రస్థముల జలమునందు వేసి నాల్గవ భాగము మిగులువరకు కాచి వడియగట్టి యీ కషాయమును పై యశ్వగంధ కషాయములో జేర్చవలెను. పిమ్మట నందు ఒక ప్రస్థము ఘృతమును, నాలుగు ప్రస్థములు ఆవుపాలను జేర్చవలెను. కాకోలి, క్షీరకాకోలి, ద్రాక్ష, మేద, మహామేద, జీవకము, దూలగొండి విత్తులు, ఋషభకము, ఏలకులు, యష్టిమధుకము, ఋద్ధి, వృద్ధి, అడవిపెసర, (పమూ [illegible]), వాలగడ్డ, కరక్కాయలు, చిట్టాముట్టి, పిల్లిపీసరగడ్డ, నేలగుమ్మడి యీ ద్రవ్యముల నొక్కొక్క తులము చొప్పున గ్రహించి జలముతో మెత్తగా నూరి పై పాత్రలో జేర్చవలెను. పిమ్మట నా పాత్రను పొయ్యిమీదనుంచి గర్రితో కలియబెట్టుచు సన్నని మంటతో ఘృతపాకమును జేసి వేరొక పాత్రలోనికి వడియగట్టవలెను. ఇది బాగుగా చల్లబడిన పిమ్మట నందు నాలుగు పలములు చక్కెర చూర్ణమును, 8 పలములు తేనెను జేర్చి యివి యన్నియు బాగుగా కలియునట్లు కవ్వముతో చిలికి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది యశ్వగంధాఘృతమని వ్యవహరింపబడును. దీని నొక తులము చొప్పున కాచి చల్లార్చిన ఆవుపాలతో గాని, శీతలోదకముతో గాని ప్రతి నిత్యము సేవించవలెను. ఇందువలన ధాతువులకు పుష్టి, తేజస్సు, బలము, ఆయుర్వృద్ధి, శుక్రవృద్ధియు గలుగును. వంధ్యాత్వము నశించును.

28. బృహదశ్వగంధాఘృతము

(వై. ర. వాజీకరణము.)

Note :—ఈ యోగమునకును, పైని దెలిపిన అశ్వగంధాఘృతయోగమునకును, ద్రవ్యగ్రహణములో గాని, నిర్మాణవిధానములో గాని, సేవనవిధిలో గాని, ఫలశ్రుతిలో గాని యెట్టివిభేదమును గ్రంథమునందు గానరాదు. అందుచేత రెండింటి నొకే యోగముగా దెలియవలెను.

29. అశ్వగంధ రసాయనము

శ్లో॥ పలం వింశత్యశ్వగంధా సూక్ష్మచూర్ణంతు కారయేత్,
ద్రోణద్వయం గవాంక్షీరం గోఘృతం ప్రస్థమాత్రకం ॥

సర్వ మేకీకృతం పాత్రే శనై ర్మృద్వగ్నినా పచేత్ ।
చిక్కణం పక్వ మాయాతి సితా దశపలం తథా ।
చాతుర్జాతక ధాన్యాకం ద్రాక్షా ఖర్జూర చందనం ।
జాతీఫలం శఠీ గ్రంథి స్తగాక్షీరీ కటుత్రయం ।
హ్రీబేరం దేవకుసుమం గంధకంచ వ్యచిత్రకం ।
ప్రత్యేకం కర్ష మాత్రంతు ఘృతార్ధం మాక్షికం క్షిపేత్ ।
శీతీభూతం విధాతవ్యం ధాన్యే పక్షం తతైవచ ।
సాయం ప్రాతశ్చ సేవేత జ్ఞాత్వా చాగ్నిబలం నరః ।
.........భాషితం కామదేవేన హ్యశ్వగంధ రసాయనం ॥

(వై, చిం, కు.)

పెన్నేరు 20 పలములు గ్రహించి, మెత్తగా దంచి వస్త్రగాలితము చేయవలెను. ఒక పాత్రయందు 32 ప్రస్థములు ఆవుపాలు పోసి, అం దొక ప్రస్థము గోఘృతమును, పై చూర్ణమును జేర్చి దర్వితో బాగుగా కలుపుచు మృద్వగ్నితో నయ్యది చిక్కబడువరకును పాకము చేయవలెను. పిమ్మట 10 పలముల పంచదార నందు జేర్చవలెను. లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, ధనియాలు, ద్రాక్ష, ఖర్జూరపుకాయలు, మంచిగంధము, జాజికాయలు, కిచోరాలు, గంధితగరము, చెమురుప్ప, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు వట్టివేరు, లవంగము, మోడి, చవ్యము, చిత్రమూలము వీటి నొక్కొక్క తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి, వస్త్రగాలితము చేసి యీ చూర్ణమును గూడ పై దానిలో చేర్చవలెను. పిమ్మట యీటి నన్నింటిని చక్కగా కలియ గలుపుచు లేహ్యపాకము వచ్చువరకు పాకము చేసి యా పాత్రను పొయ్యిమీద నుండి క్రిందకు దింపి చల్లబరచవలెను. తగు మాత్రము వేడిగా నుండగా నప్పుడు 2 ప్రస్థము తేనెనుజేర్చి తిరిగి బాగుగా కలిపి యా లేహ్యమును వేరొక పాత్రలోనికి గ్రహించవలెను. పిమ్మట నీ పాత్రను బాగుగా మూసి, ధాన్యరాశియందు ఒక పక్షము దినములు కప్పి యుంచవలెను. ఈ విధముగా సిద్ధము చేయబడినట్టిది యశ్వగంధరసాయన మనబడును. దీని ఉదయ సాయంత్రములందు జాఠరాగ్ని బలము ననుసరించి యొక తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన క్షయము, రక్తపిత్తము, అమ్లపిత్తమును, కామిల, పాండు, అస్థిగతజ్వరము, జీర్ణజ్వరమును శమించును. పుంగుల రసాయనము.

30. అశ్వగంధాది ఘృతము

శ్లో॥ అశ్వగంధా శతపలం బలా గోక్షురకస్యచ ।
పునర్నవాయాః మూలానాం పలాని దశ కల్పయేత్ ॥
శతావర్యా విదార్యాశ్చ గుడూచ్యా యవమాషయోః ।
షట్పలానిచ పంచానాం పృథక్ తేషాం సమాహరేత్ ॥
షట్త్రింశ న్మానికే తోయే షడంశపరిశేషితే ।
పచే త్త్రిమానికా సర్పిః పయసా ద్విగుణేనచ ॥
పిష్ట్వా కల్కానిమాన్ దద్యా త్కార్షి కాంశ్చ పృథక్ పృథక్ ।
త్రిజాతకం త్రికటుకం రాస్నాయా మధుకస్యచ ॥
సమం గో క్షీరయోశ్చాపి క్షీరశుక్లాజమోదయోః ।
దీప్యకస్యచ మృద్వీకా మంజిష్ఠా రామఠస్యచ ॥
వనోత్పలై స్తథా సమ్యక్ శనై ర్మృద్వగ్నినా పచేత్ ।
ఘృతం గుడేన నిర్మథ్య ఘృతాధానేన నిధాపయేత్ ॥
మాసం ధాన్యే స్థితం పీత్వా మహావ్యాధి ర్విముచ్యతే ॥

(వై, చిం, క్షయ.)

పెన్నేరు 100 పలములు, చిట్టాముట్టి 10 పలములు, పల్లేరుకాయలు 10 పలములు, గలిజేరువేళ్లు 10 పలములు, పిల్లిపీచరగడ్డలు 6 పలములు, నేల గుమ్మడిగడ్డ 6 పలములు, తిప్పతీగె 6 పలములు, యవలు 6 పలములు, మినుములు 6 పలములు ఇటుల గ్రహించి, వీని నెల్ల మెత్తగా దంచి 18 ప్రస్థముల జలమునందు వేసి యారవవంతు మిగులునట్లు కషాయము గాచి వడియగట్టవలెను. అందు $1\frac{1}{2}$ ప్రస్థము ఘృతమును, 3 ప్రస్థములు పాలను జేర్చవలెను. పిమ్మట లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, సన్నరాష్ట్రము, యష్టిమధుకము, లజ్జాళు, వట్టివేరు, నేలగుమ్ముడు, ఓమము, శేలకర్ర, ద్రాక్ష, మంజిష్ఠ, పొంగించిన ఇంగువ వీటిని ఒక్కొక్క తులమును చొప్పున గ్రహించి జలముతో మెత్తగా నూరి పై బానలో జేర్చవలెను. తరువాత నీ పాత్రను పొయ్యిమీద నుంచి దర్వితో గలియబెట్టుచు పిదకనిప్పుచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. పిదప నా ఘృతమునందు $\frac{3}{4}$ ప్రస్థము గుడమును జేర్చి యది బాగుగా గలియునట్లు మథించి, దీనిని జాగ్రత్తగా

ధాన్యరాశియందు ఒక మాసము పాతిపెట్టి యుంచవలెను, ఇట్లు సిద్ధమైనది యశ్వగంధాది ఘృత మనబడును. దీని నొక తులము మోతాదు [illegible] సేవించవలెను. దీని వలన క్షయము, ఊరుస్తంభము, రక్తపిత్తము, జీర్ణ జ్వరము, దాహము, విసర్పము, వలీపలితములు, స్వరభంగము [illegible] హరించును.

81. అశ్వగంధాదిచూర్ణము

శ్లో॥ అశ్వగంధా దశపలా తదర్ధం నాగరాన్వితా,
తదర్ధం కణసంయుక్తం మరిచంచ తదర్ధకం ॥
చాతుర్జాతం వరాంగంచ భార్గీ తాళీసపత్రికః ।
కచోరా జాజి కైటర్యం మాంసీకం కోలముస్తకః ।
రాస్నా కటుకరోహిణ్యా జీవన్తీ పుష్కరం తథా ।
ప్రత్యేకార్ధ మితం చూర్ణం చూర్ణేన సమశర్కరా
ప్రాతఃకాలే త్విదం చూర్ణం జలేనోష్ణేన సేవయేత్ ।
వాతపిత్తక్షయే చైవ హ్యాజీర్ణే స్వృతసంయుతం ।
శ్లేష్మక్షయే క్షౌద్రయుక్తం నవనీతేన మేహజిత్ ।
శిరోభ్రమణ పిత్తార్తే గోక్షీరేణ సమన్వితం.........।
అనుపానవిశేషేణ సర్వరోగ హరం పరం ॥

(వై. చిం, [illegible])

పెన్నేరు 10 పలములు, శొంఠి 5 పలములు, పిప్పళ్లు [illegible] పలములు, మిరియాలు $1\frac{1}{4}$ పలము, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, లవంగము, గంటుభారంగి, తాళీసపత్రి, కచోరాలు, [illegible] పలచెక్క, జటామాంసి, తక్కోలము, తుంగముస్తలు, [illegible] కటుకరోహిణి, పాలగుణ్ణ, పుష్కరమూలము, ఇవి ప్రత్యేకము [illegible] యెట్లు గ్రహించి, మెత్తగా దంచి, వస్త్రగాళితము చే[illegible] సమముగా చక్కెరగ చూర్ణమును గ్రహించి ఈ రెంటిని [illegible] కలుపవలెను. ఇయ్యది యశ్వగంధాదిచూర్ణ [illegible] తులము మోతాదు [illegible] ప్రతి యుదయమున [illegible] యోడి నీళ్లతో సేవించవలెను. వాతపిత్త [illegible] నెయ్యితో గాని, ఆవునెయ్యితో గాని సేవించవ[illegible]

తేనెతో సేవించవలెను. ప్రమేహమునందు వెన్నతో సేవించవలెను. శిరోభ్రమ, పిత్తవికారము వీనియందు ఆవుపాలతో సేవించవలెను. ఇటుల అనుపాన భేదములతో దీనిని సేవించిన యెడల సమస్త వ్యాధులును శమించును.

32. అశ్వగంధా బలా లాక్షాది తైలము

శ్లో॥ అశ్వగంధా బలా లాక్షా ప్రస్థం ప్రస్థం పృథక్ పృథక్।
జలద్రోణే విపక్తవ్యం చతుర్భాగావశేషితం॥
తైలం త్రిమానకం దద్యాత్ తైలాన్మస్తు చతుర్గుణా॥
అశ్వగంధా బలా రాస్నా కాంతికుష్ఠ బచందనం॥
నిశా తిక్తా శతాహ్వాచ లాక్షా మూర్వా సమూలకం।
సురదారు స్సమంజిష్ఠా మధుకోశీర శారిబా॥
భార్గీ పుష్కరమూలంచ సరళాగ్రంధికం తథా।
సమభాగాని సర్వాణి కల్కీకృత్య ప్రదాపయేత్॥
.........ఏతదభ్యంజనే శ్రేష్ఠం క్షయవ్యాధి హరం పరం।
అశ్వగంధా బలా లాక్షా తైలం విశ్వహితాయచ॥
(వై, చిం, క్షయ.

పెన్నేరు 1 ప్రస్థము, చిట్టాముట్టి 1 ప్రస్థము, లక్క 1 ప్రస్థము ఇటుల గ్రహించి ప్రత్యేక ప్రత్యేకముగ 16 ప్రస్థముల. జలమునందు వేసి నాల్గవ భాగము మిగులువరకు కషాయము * లనుగాచి వడియగట్టవలెను. పిమ్మట వేరొక పాత్రయందు ఒకటిన్నర ప్రస్థము తిలతైలమును బోసి, అందు అశ్వగంధకషాయమును తొలుత గలిపి, యా పాత్రను పొయ్యిమీద నుంచి మృద్వగ్నితో నా కషాయము మిగిలిపోవు వరకును గాచవలెను. పిమ్మట బలాకషాయమును జేర్చి పై విధముగనే కాచవలెను. ఇదే విధముగ లాక్షాకషాయమును

* లాక్షాకషాయవిధానము__ప్రశస్తమైన లక్కను కొద్దిగా నలిచి గొట్టి దీని నొక గుడ్డలో మూటగట్టి డోలాయంత్ర విధానమున పాత్రలో నమర్చి, ఉక్తపరిమితిని జలము బోసి సరియగు పరిమితి కాలము పాకము చేసి అందుండి లాక్షారసము జలమున గలియును. దీనినే లాక్షాకషాయముగా నుపయోగించవలెను.

పాకము చేయవలెను. వీనికి పిమ్మట పెరుగుమీగడ తేట 6 ప్రస్థము లందు చెన్నేరు ఒకటిన్నర తులము, చిట్రాముట్టి ఒకటిన్నర తులము, సన్న ...ము ఒకటిన్నర తులము, రేణుకలు ఒకటిన్నర తులము, చంగల్వకోష్ఠు ఒకటిన్నర తులము, తుంగముస్తలు ఒకటిన్నర తులము, మంచిగంధము ఒకటిన్నర తులము, పంపు ఒకటిన్నర తులము, కటుకరోహిణి ఒకటిన్నర తులము, శతపుష్పి ఒకటిన్నర తులము, లక్క ఒకటిన్నర తులము, నాగ ...ంప ఒకటిన్నర తులము, ముళ్ళంగిదుంప ఒకటిన్నర తులము. ... ఒకటిన్నర తులము, మంజిష్ఠ ఒకటిన్నర తులము, యష్టిమధుకము ఒకటిన్నర తులము, వట్టివేరు ఒకటిన్నర తులము, సుగంధిపాల ఒకటిన్నర తులము, ...టుభారంగి ఒకటిన్నర తులము, పుష్కరమూలము ఒకటిన్నర తులము, ...దేవదారు ఒకటిన్నర తులము, మోడి ఒకటిన్నర తులము, ఇటుల ద్రవ్యము ...గ్రహించి, మెత్తగా దంచి జలముతో వెన్నవలె నూరి దీనిని ... దానిలో చేర్పవలెను. పిమ్మట దర్వితో మెల్ల మెల్లగా కలుపుచు తైల పాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది అశ్వగంధాబలాలాక్షాది తైల ...ని వ్యవహరింప బడును. దీనిని క్షయము, జ్వరము మున్నగు వ్యాధులందు ...భ్యంగము చేయవలెను. మరియు నిందువలన శోఫ, కాస, శ్వాస, ... అపస్మారము, దాహము గూడ శమించును.

33. అశ్వగంధా తైలము

శ్లో॥ శతం పక్త్వా శ్వగంధాయాః జలద్రోణేఽష్ట శేషితే।
విస్రావ్య వివచేత్ తైలం క్షీరం దత్వా ...।
కల్కై ర్మృణాల శాలూక బిస కింజల్క మాలతీ॥
పుష్పైః హ్రీబేర మధుక శారిబా పద్మకేసరైః॥
మేదా పునర్నవా ద్రాక్షా మంజిష్ఠా బృహతీ ద్వయైః।
ఏలైలవాలు త్రిఫలా ముస్త చందన పద్మకైః॥
పక్వం రక్తాశ్రయం వాతం రక్తపిత్త మసృగ్దరం।
....మహావ్యాధిగానుహాపైః॥

(చ, స, వాతిరోగ.)

పెన్నేరు 100 పలములు గ్రహించి మెత్తగా దంచి, 16 ప్రస్థముల జలమునందు వేసి, నాల్గవ భాగము మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిదప నా కషాయమున నొక ప్రస్థము తిలతైలమును, నాలుగు ప్రస్థము లావుపాలను చేర్చవలెను. పిమ్మట, తామరకాడ, తామరదుంప, తామరతూడు, తామర పుష్పాసి, మాలతీపుష్పము, కుసువేరు, యష్టిమధుకము, సుగంధిపాల, పద్మకేసరము, మేథి, తెల్లచిలకజీలకర, ద్రాక్ష, మంజిష్ఠ, పెద్దములక, వాకుడువేరు, ఏలకులు, కొత్తిమిరిబియ్యము, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికకాయలు, తుంగముస్తలు, మాంసిరోహిణి, పద్మకాష్ఠము వీటి నొక్కొక్క తులము చొప్పున గ్రహించి, జలముతో మెత్తగా నూరి పై వాటిలో చేర్చవలెను. అటుపిమ్మట నా పాత్రను పొయ్యిమీద నుంచి మృద్వగ్నితో తైలపాకముగా జేసి వడియగట్టవలెను, ఇయ్యది మహాశ్వగంధాతైలమని చెప్పబడును. దీనిని పాన, అభ్యంగ, అనువాసనవస్తి రూపముగ రక్తాశ్రితవాత, రక్తపిత్తాది వ్యాధులలో నుపయోగించవలెను.

24. రెండవ అశ్వగంధాది చూర్ణము

(అం, అ, భా, ఔ, యో.)

పెన్నేరు, నేలగుమ్మడి, సుగంధిపాల, తెల్లజీలకఱ్ఱ, ఫిరంగిచెక్క వీటిని సమభాగములుగ గ్రహించి మెత్తగా దంచి వస్త్రకాళితము చేయవలెను. ఈ చూర్ణమును, 15 మొదలు 30 గ్రేనులవరకు గోరువెచ్చగా నున్న ఆవుపాలతో (పంచదార చేర్చి) సేవించవలెను. ధాతువృద్ధి, బలము గలుగును. వాతము శమించును. క్షయ వ్యాధులలో హితమగును. ఫిరంగరోగమును బోగొట్టును.

25. అశ్వగంధాది లేహ్యము

(అం, అ, భా, ఔ, యో.)

అశ్వగంధాద్యచూర్ణము (పైని చెప్పిన విధముగా చేయబడినది) 2 కిలోలు, [illegible] 1 కిలో, [illegible] 4 కిలోలు, ద్రాక్షపండ్లు 40 తులములు, ఏలకులు 5 తులములు. [illegible] గ్రహించవలెను. తొలుత పంచదారను పాకము చేసి తంతుపాకములో దించి చల్లారనివ్వవలెను. పిమ్మట నా పాకము నందు తేనెను బాగుగా కలిపి, అందు అశ్వగంధాది చూర్ణమును,

ద్రాక్షపళ్ళలోని గింజలను తొలగించి మెత్తగా నూరిన ముద్దను, మెత్తగా దంచి వస్త్రగాళితము చేసిన ఎలకల చూర్ణమును, జేర్చి అన్నిటిని బాగుగా కలియగలుపవలయును. పిమ్మట తేనెను జేర్చి మరియొకసారి కలియగలి యుంచవలయును. ఇది తొలుత పలుచగా నున్నను గడచినను కొంతకాలమైన పిమ్మట గట్టిపడును. ఇట్లు సిద్ధము చేయబడినదానిని యీ ద్రాక్షాదిలేహ్య మనబడును. దీనిని అరతులము మొదలు ఒక తులము వరకు మోతాదు చొప్పున ప్రాతః సాయంకాలములందు సేవించి గోరువెచ్చని ఆవుపాలను తీసుకొనవలయును. ఫిరంగరోగములు శమించును. బలము గలుగును. వాతరోగములు, అజీర్ణము శమించును. రక్తపుష్టి గలుగును. చిన్న పిల్లలకు కూడ హితమగును.

(13) అశ్వత్థ, రావిచెట్టు.

36. అశ్వత్థాది లేపము

శ్లో॥ ....దహనజం లేపా న్నిహన్తి వ్రణాం ।
అశ్వత్థస్య విశుష్క వల్కలకృతం చూర్ణం తథాగుగ్గులోః ॥
(భై, ర, సద్యోవ్రణ.)

రావిపట్ట (ఎండినది)ను గ్రహించి, మెత్తగా దంచి వస్త్రగాళితము చేయవలయును. ఈ చూర్ణముతో సమానముగ గుగ్గులు చూర్ణమును గ్రహించి యీ రెండింటి నొకటిగా జేర్చి అందు కొద్దిగా ఘృతమును గలిపి చక్కగా మర్దించి ముద్దగా జేయవలయును. దీనిని అగ్నిదగ్ధ వ్రణములకు లేపనము చేయవలయును.

37. అశ్వత్థక్షారలేపము

శ్లో॥ అశ్వత్థ కాష్ఠం నిచులం గవాం దన్తంచ దాహయేత్ ।
వరాహ మజ్జ సంపృక్తం భస్మహ న్త్యపచీ వ్రణాన్ ॥
(భై, ర, గలగండాది.)

రావిచెక్క, నీటిప్రబ్బలిచెక్క, గోదన్తము వీటిని సమాంశములుగా గ్రహించి, యొక కుండలో వేసి, యా కుండ ముఖమును శరావముచే గప్పి,

ద్విగుణముగా లోహభస్మను గలిపి ఖల్వమునందు బాగుగా కలియనూరవలెను. ఇటుల సిద్ధము చేయబడినటువంటిది కాంతకాదిలోహ మనబడును. దీనిని 5 యవల మోతాదు చొప్పున తేనెతో సేవించవలెను. దీనివలన శోఫరోగము శమించును.

(35) కట్ఫలః, కాయఫలచెక్క.

141 కట్ఫలాది కషాయము

శ్లో॥ కట్ఫలం కత్తృణం భార్గీం ముస్తం ధాన్యం వచా భయే ।
శుంఠీం పర్పటకం శృంగీం సురాహ్వాంచ శృతం జలే ॥
మధు హింగు యుతం పేయం కాసే వాతే కఫాత్మకే ।
కంఠరోగే ముఖే శూనే శ్వాస హిక్కా జ్వరేషుచ ॥

(చ-కాస)

కాయఫలచెక్క, కామంచిగడ్డివేరు, గంటుభారంగి, తుంగముస్తలు, ధనియాలు, వస, కరక్కాయలు, శుంఠి, పర్పాటకము, కర్కాటకశృంగి, దేవదారు వీనిని సమాంశములుగ గ్రహించి, కషాయవిధి ననుసరించి కషాయము కాచవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున కొంచెము తేనెను, భర్జిత హింగు చూర్ణమును చేర్చుకొని సేవించవలెను. ఇందువలన వాత కఫజ కాస, కంఠరోగము, ముఖశోఫ, శ్వాస, హిక్క, జ్వరము ఇవి శమించును.

142. బృహత్కట్ఫలాది కషాయము

శ్లో॥ కట్ఫలాబ్ద వచా పాఠా పుష్కరా జాజి పర్పటైః ।
శృంగీ కళింగ ధాన్యాకం శఠీ శృంగ కణాహ్వాయం ॥
తిక్తా భయాంబు కైరాతం భార్గీ రామఠకం బలా ।
దశమూలీ కణామూలం నిఃక్వాథ్య క్వాథ ముత్తమం ॥
హింగ్వార్ద్రక గసోపేతం సన్నిపాత వినాశనం ॥
... ... ॥

(భై-ర-జ్వర.)

కాయఫలచెక్క, తుంగముస్తలు, వస, చిరుబొద్ది, పుష్కరమూలము, నల్లజీలకర్ర, పర్పాటకము, కర్కాటకశృంగి, కొడిశపాలవిత్తులు, ధనియాలు, కచోరాలు, గుంటకలగర, పిప్పళ్ళు, కటుకరోహిణి, కరక్కాయలు, కురువేస్లు

ద్విగుణముగా లోహభస్మను గలిపి ఖల్వమునందు బాగుగా కలియనూరవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కంకాదిలోహ మనబడును. దీనిని 5 యవల మోతాదు చొప్పున పాలతో సేవించవలెను. దీనివలన శోఫరోగము శమించును.

(35) కట్ఫలః, కాయఫలచెక్క.

141 కట్ఫలాది కషాయము

శ్లో॥ కట్ఫలం కత్తృణం భార్గీం ముస్తం ధాన్యం వచా భయే ।
శుంఠీం పర్పటకం శృంగీం సురాహ్వాంచ శృతం జలే ॥
మధు హింగు యుతం పేయం కాసే వాత కఫాత్మకే ।
కంఠరోగే ముఖే శూనే శ్వాస హిక్కా జ్వరేషుచ ॥

(చ-కాస)

కాయఫలచెక్క, కామంచిగడ్డి వేరు, గంటుభారంగి, తుంగముస్తలు, ధనియాలు, వస, కరక్కాయలు, శుంఠి, పర్పాటకము, కర్కాటకశృంగి, దేవదారు వీనిని సమాంశములుగ గ్రహించి, కషాయవిధి ననుసరించి కషాయము కాచవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున కొంచెము తేనెను, భర్జిత హింగు చూర్ణమును చేర్చుకొని సేవించవలెను. ఇందువలన వాత కఫజ కాస, కంఠరోగము, ముఖశోష, శ్వాస, హిక్క, జ్వరము ఇవి శమించును.

142. బృహత్కట్ఫలాది కషాయము

శ్లో॥ కట్ఫలాబ్ద వచా పాఠా పుష్కరా జాజి సర్షపైః ।
శృంగీ కళింగ ధాన్యాకం శఠీ శృంగ కణాహ్వయం ॥
తిక్తా భయాంబు కైరాతం భార్గీ రామఠకం బలా ।
దశమూలీ కణామూలం నిఃక్వాథ్య క్వాథ ముత్తమం ॥
హింగ్వార్ద్రక రసోపేతం సన్నిపాత వినాశనం ॥
... ... ॥

(భై-ర-జ్వర.)

కాయఫలచెక్క, తుంగముస్తలు, వస, చిరుబొద్ది, పుష్కరమూలము, నల్లజీలకర్ర, పర్పాటకము, కర్కాటకశృంగి, కొడిశపాలవిత్తులు, ధనియాలు, కచోరాలు, గుంటకలగర, పిప్పళ్ళు, కటుకరోహిణి, కరక్కాయలు, కురువేర్లు,

ద్విగుణముగా లోహభస్మము గలిపి ఖల్వమునందు బాగుగా కలియనూరవలెను. ఇటుల సిద్ధము చేయబడినటిది కంకుకాదిలోహ మనబడును. దీనిని 5 యవల మోతాదు చొప్పున పాలతో సేవించవలెను. దీనివలన శోఫరోగములు శమించును.

(35) కట్ఫలః, కాయఫలచెక్క.

141 కట్ఫలాది కషాయము

శ్లో॥ కట్ఫలం కత్తృణం భార్గీం ముస్తం ధాన్యం వచా భయే ।
శుంఠీం పర్పటకం శృంగీం సురాహ్వాంచ శృతం జలే ॥
మధు హింగు యుతం పేయం కాసే వాత కఫాత్మకే ।
కంఠరోగే ముఖే శూనే శ్వాస హిక్కా జ్వరేషుచ ॥

(చ-కాస)

కాయఫలచెక్క, కామంచిగడ్డివేరు, గంటుభారంగి, తుంగముస్తలు, ధనియాలు, వస, కరక్కాయలు, శుంఠి, పర్పాటకము, కర్కాటకశృంగి, దేవదారు వీనిని సమాంశములుగ గ్రహించి, కషాయవిధి ననుసరించి కషాయము కాచవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున కొంచెము తేనెను, భర్జిత హింగు చూర్ణమును చేర్చుకొని సేవించవలెను. ఇందువలన వాతకఫజ కాస, కంఠరోగము, ముఖశోఫ, శ్వాస, హిక్క, జ్వరము ఇవి శమించును.

142. బృహత్కట్ఫలాది కషాయము

శ్లో॥ కట్ఫలాబ్ద వచా పాఠా పుష్కరా జాజి సర్షపైః ।
శృంగీ కళింగ ధాన్యాకం శఠీ శృంగ కణాహ్వయం ॥
తిక్తా భయాంబు కైరాతం భార్గీ రామఠకం బలా ।
దశమూలీ కణామూలం నిఃక్వాథ్య క్వాథ ముత్తమం ॥
హింగ్వార్ద్రక గసోపేతం సన్నిపాత వినాశనం ॥
... ... ॥

(భై-ర-జ్వర.)

కాయఫలచెక్క, తుంగముస్తలు, వస, చిరుబొద్ది, పుష్కరమూలము, నల్లజీలకర్ర, పర్పాటకము, కర్కాటకశృంగి, కొడిశపాలవిత్తులు, ధనియాలు, కచోరాలు, గుంటకలగర, పిప్పళ్ళు, కటుకరోహిణి, కరక్కాయలు, కురువేర్లు,

యుంచుకొనవలెను. ఇట్లు సిద్ధము చేయబడినది శ్రీకాంక్షిష్ట మనబడును. దీనిని ఒక పౌను మోతాదు చొప్పున సేవించవలెను. దీని వలన గ్రహణి, పాండు, అర్శస్సు, శోష, గుల్మము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, ప్రమేహము, కామిల, సన్నిపాతము ఇవి శమించును.

44. అసనాది క్వాథము

(శా సూ-అ-15.)

అసనాదిగణోక్తములగు ద్రవ్యములను * సమభాగములుగ గ్రహించి మెత్తగా దంచి 16 భాగముల జలమునందు వేసి 8 వ భాగము మిగులు వరకు కషాయము గాచి వడియగట్టవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున కఫవృద్ధి, శ్విత్రము, ప్రమేహము మున్నగు వ్యాధులలో సేవించవలెను. మరియు, దీనిచే క్రిమిరోగము, పాండు, మేదోవృద్ధి గూడ శమించును.
(15) అపామార్గ, ఉత్తరేణి.

45. అపామార్గక్షార తైలము

శ్లో॥ మార్గ క్షార జలేన చ తత్ కృతకల్కేన సాధితం తైలం।
అపహరతి కర్ణనాదం బాధిర్యంచాపి పూరణాత్ ॥

(భై-ర-కర్ణరోగ.)

ఉత్తరేణిక్షారజలము ♦ 4 భాగములు, తిలతైలము (తేజ) సర్షప తైలము 1 భాగము, ఉత్తరేణి క్షారము (బాగుగా కాల్చబడిన ఉత్తరేణి యొక్క బూడిద) $\frac{1}{4}$ భాగము ఇట్లు గ్రహించి వీని నన్నిటిని ఏకముచేసి మృద్వగ్నితో తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇది అపామార్గక్షార తైలమనబడును. దీనిని కర్ణనాదము బాధిర్యము మున్నగు వ్యాధులలో కర్ణముల యందు పూరించవలెను.

---

* అసనాదిగణము - ఔషధ సంగ్రహము యొక్క మొదటిభాగమందు ఔషధ విజ్ఞానమున వాగ్భటోక్త గణములలో జూడుము.

♦ ఉత్తరేణి యొక్క క్షారజలవిధానము [illegible] చేయవలెనను [illegible] మాత్రము క్షార జలము వలనే యని తెలియవలెను.

46. శిఖరీ ఘృతము

శ్లో॥ శిఖరీ స్వరసేనైవ కల్కాన్ దత్వాథ దాడిమం ।
[illegible] మేలాద్వయం శృంగీం శిరీష మమృతం వచాం ॥
[illegible] పారిభద్రంచ చందనం తగరం మురాం ।
పచేత్ సర్పి స్త్వపలిలం మందమందేన వహ్నినా ॥
ఘృత మేతన్నిహన్త్యాశు నిఖిలాన్ విషజాన్ గదాన్......... ॥
(భై-ర-విష.)

ఉత్తరేణి సమూలముగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి యందుండు స్వరసమును గ్రహింపవలెను. దీనియందు నాల్గవవంతు ఘృతమును, దాడిమ [illegible], చిన్న యేలకులు, పెద్ద యేలకులు, కర్కాటకశృంగి, దిరిసెనబీజము, అతివస, వస, చిట్టేతపాడు, బాడిదచెక్క, మంచిగంధము, [illegible]ము, మురు యను సుగంధ ద్రవ్యము వీటి యన్నింటియొక్క మొత్తము ఘృతములో నాల్గవ భాగ ముండునట్లు గ్రహించి, ఉత్తరేణి స్వరసముతో మెత్తగా నూరి, యీ కల్కమును చేర్చి, మృద్వగ్నితో మెల్లమెల్లగ [illegible] కలిపి ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది శిఖరీఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవింపవలయును. దీనిచే [illegible] విషములు, సన్నిపాతజ్వరము, విషమజ్వరమును శమించును.

47. అపామార్గ తైలము

శ్లో॥ అపామార్గ ఫలవ్యోష నిశా క్షారక రామఠైః ।
సవిడంగై శ్శృతే మూత్రే తైలం నశ్యం క్రిమిం జయేత్ ॥
(చ-ద-శిరోరోగ.)

ఉత్తరేణిబీజములు రెండున్నర తులములు, శుంఠి రెండున్నర తులములు, పిప్పళ్లు రెండున్నర తులములు, మిరియాలు రెండున్నర తులములు, పసుపు రెండున్నర తులములు, యవక్షారము రెండున్నర తులములు, ఇంగువ రెండున్నర తులములు, వాయువిడంగాలు రెండున్నర తులములు ఇటుల గ్రహించి గోమూత్రముతో మెత్తగా నూరి ముద్ద చేయవలయును. ఒక పాత్రియందు గోమూత్రము 4 ప్రస్థములు, తిలతైలము 1 ప్రస్థమును చేర్చి పై ద్రవ్య ముద్దను కూడ అందు కలిపి మృద్వగ్నితో తైలపాకము చేసి వడియగట్ట

వలయును. ఈ తైలము అపామార్గతైల మనబడును. దీనిని క్రిమిజశిరోవ్యాధి యాదుల నస్యముకొరకై ఉపయోగించ వలయును.

(16) ఆకారకరభ, అక్కలకర్ర.

ఆకారకరభాది చూర్ణము

శ్లో॥ ఆకార కరభ శ్శుంఠీ కంకోలం కుంకుమం కణా ।
జాతీఫలం లవంగంచ చందనం చేతికార్షికాః ॥
చూర్ణా నిమాం స్తతః పర్యా దహిఫేనం పలోన్మితం ।
సర్వ మేకీకృతం చూర్ణం మాక్షికం మధునా లిహేత్ ॥
.......................సేవేత నిత్య కాముకః ॥

(శార్ఙ్గధర-మ-అ 6.)

అక్కలకర్ర 1 తులము, శొంఠి 1 తులము, తక్కోలాలు 1 తులము, కుంకుమపువ్వు 1 తులము, పిప్పళ్ళు 1 తులము, జాజికాయ 1 తులము, లవంగాలు 1 తులము, మంచిగంధము 1 తులము, నల్లమందు 1 పలము, ఇట్లు తీసికొని, వీటి నన్నింటిని నిమ్మళముగ దంచి వస్త్రగాలితము చేసుకొనవలయును. ఇట్లు సిద్ధము చేయబడిన దీని నాకారకరభాది చూర్ణమని వ్యవహరింపబడును. దీని ½ తులము మోతాదు చొప్పున తేనెతో గలిపి రాత్రికాలమున సేవింపవలయును. దీనిచే శుక్ర స్తంభనము, వాజీకరణమును అగును.

(17) ఆఖుకర్ణి, ఎలుక చెవికూర.

40. ఆఖుకర్ణ్యాది చూర్ణము

శ్లో॥ ఆఖుకర్ణీ [illegible] ।
[illegible] ॥

([illegible])

[illegible]

(18) [illegible]

50. వృషఘృతము

శ్లో॥ సమూలమస్తకం క్షుణ్ణం వృషమష్టగుణేఽంభసి ।
పక్త్వాష్టాంశావశేషేణ ఘృతం తేన విపాచయేత్ ॥
తత్పుష్పగర్భం చ తచ్ఛీతం సక్షౌద్రం పిత్తరోగనుత్ ।
.... [illegible] ॥

[illegible]

అడ్డసరపు చెట్టుయొక్క వేళ్ళను, చిగుళ్ళను, 1 తులము [illegible] గ్రహించి, మెత్తగా నలియగొట్టి 8 ప్రస్థముల జలములో వేసి 1 ప్రస్థము మిగులువరకు కషాయము గాచవలెను. పిమ్మట దీనిని వడపోసి [illegible] 1 ప్రస్థము ఘృతమును, అడ్డసరపు పుష్పములను 4 పలములు మెత్తగా నూరి ముద్దచేసి, యీ ముద్దను చేర్చి మందాగ్నితో ఘృతపాకము గావించి వడగట్టవలెను. ఇది చల్లబడిన పిమ్మట ఘృతమునకు నాల్గవభాగము మంచి తేనెను చేర్చి ఈ రెండింటిని బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇది వృషఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున రెండుపూటలా సేవించవలెను మరియు దీని వలన పిత్తజగుల్మము, జ్వరము, [illegible], హృద్రోగము, కామిల, తిమిరము, భ్రమ, విసర్పము, స్వరభంగము శమించును.

51. వాసాకూష్మాండ ఖండము

శ్లో॥ పంచాశచ్చ పలం గ్రాహ్యం కూష్మాండాత్ స్విన్న [illegible] ।
గ్రాహ్యం పలశతం ఖండం వాసా క్వాథాఢకే పచేత్ ॥
ముస్తా ధాత్రీ శుభా భార్గీ త్రిసుగంధైశ్చ కార్షికైః ।
ఏలేయ [illegible] మరిచైశ్చ పలాంశికైః ॥
పిప్పలీపాదపస్థైశ్చ మధునోఽపి ప్రదాపయేత్ .... [illegible]

([illegible])

బూడిదగుమ్మడికాయలోని కండను (పైనుండు తోలును, గింజలను బీజములతో కూడి మెత్తని భాగమును తొలగించగా మధ్యనుండు భాగము) 50 పలములు గ్రహించి దానిని సన్నముగా [illegible] జలాంశమును నిశ్శేషముగా తొలగించవలెను. పిమ్మట నావిష్టము [illegible]

దుంచి, అందు 1 ప్రస్థము ఘృతమును చేర్చి దోరగా భర్జన చేయవలెను. వేరొక పాత్రయందు అడ్డసరపు కషాయము (సమూలముగా గ్రహించి యథోక్త విధానమున సిద్ధము చేయబడినట్టిది) 4 ప్రస్థములు పోసి అందు 100 పలములు ఖండశర్కరను చేర్చి లేహ్యపాకవిధి ననుసరించి పాకము చేయవలెను. పాకము సిద్ధమైన పిమ్మట నందు భర్జిత కూష్మాండపిష్టమును, తుంగముస్తలు 1 తులము, ఉసిరికఒలుపు 1 తులము, వంశరోచన 1 తులము. గంటుభారంగి, 1 తులము, లవంగపట్ట 1 తులము, ఏలకులు 1 తులము, ఆకుపత్రి 1 తులము, కూతురుబుడమ (సమూలము) 1 పలము, శుంఠి 1 పలము, ధనియాలు 1 పలము, మిరియాలు 1 పలము, పిప్పళ్లు 4 పలములు వీని నెల్ల మెత్తగా దంచి వస్త్రగాలితము చేసి, ఈ చూర్ణమును చేర్చి, యా పాత్రను పొయ్యిమీదనుండి క్రిందికి దింపి దర్వితో నన్నింటిని చక్కగా కలియగలపవలెను. అది చల్లబడిన పిమ్మట నందు 4 పలములు తేనెను జేర్చి మరియొకసారి దర్వితో కలియగలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది వాసాకూష్మాండఖండమని వ్యవహరింపబడును. దీనిని 1తులము మోతాదు చొప్పున సేవించవలెను. దీనివలన కాసము, శ్వాస, క్షయము, హిక్క, రక్తపిత్తము, హాలీమకము, హృద్రోగము, అమ్లపిత్తము, పీనసము ఇవి శమించును.

52. వాసాఖండము

శ్లో॥ తులామాదాయ వాసాయాః పచేద్దష్టగుణే జలే ।
తేన పాదావశేషేణ పాచయేదాఢకం భిషక్ ॥
చూర్ణానామభయానాంచ ఖండాచ్ఛుద్ధశతం న్యసేత్ ।
ద్విపలం పిప్పలీచూర్ణాత్ సిద్ధే శీతేచ మాక్షికాత్ ॥
కుడవం పలమానంతు చాతుర్జాతం సుచూర్ణితం ।
క్షిప్త్వా విలోడితం ఖాదేత్ రక్తపిత్తీ........పరిపీడితః ॥
(భై-రక్త-పిత్త.)

అడ్డసరము (సమూలము) 100 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి, 8 భాగముల జలమునందు చేర్చి నాల్గవభాగము మిగులునటుల కషాయము గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమున 100 పలములు పరిశుద్ధమగు ఖండశర్కరను చేర్చి లేహ్యపాకవిధి ననుసరించి పాకము చేయవలెను.

[illegible] పిప్పుట నందు 4 ప్రస్థముల కరక్కాయల చూర్ణమును, [illegible] పిప్పళీమూర్ణమును జేర్చి బాగుగా కలిపి యా పాత్రను పొయ్యి [illegible] క్రిందకు దింపవలెను. అది చల్లబడిన పిమ్మట నందు 4 పలములు [illegible], [illegible] పట్ట 1 పలము, ఏలకులు, 1 పలము, ఆకుపత్రి 1 పలము, నాగ[illegible] 1 పలము, ఇట్టుల గ్రహించిన ద్రవ్యముల చూర్ణమును జేర్చి, మరి [illegible] తో నా లేహ్యమును చక్కగా కలిపి భద్రపరచవలెను. [illegible] మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున రక్త[illegible], శ్వాస, రాజయక్ష్మ, ఉరఃక్షతము మున్నగు వ్యాధులయందు [illegible].

53. బృహద్వాసావలేహ్యము

శ్లో॥ [illegible] జలద్రోణే విపాచయేత్ ।
[illegible] తస్మిన్ ఖండం శతపలం న్యసేత్ ।
[illegible] సమ్యక్ సిద్ధే తత్ర ప్రదాపయేత్ ।
[illegible] చ కట్ఫలం ముస్తమేవచ ।
[illegible] శ్వేతజీరంచ కృష్ణజీరకం ।
[illegible] పిప్పలీమూలం చవ్యం కటుకరోహిణీ ।
[illegible] తాళీసపత్రకం [illegible] కంచ ద్వికార్షికం ॥
[illegible] తత్ర శీతే మధుపలాష్టకం ।
[illegible] తతో లేహ్యా [illegible] ముష్ణం పిబేదను ॥
.........రాజయక్ష్మణి [illegible]
.........[illegible] లేహ ఉత్తమః ॥.

(భై-ర-రాజయక్ష్మ)

[illegible] 100 పలములు గ్రహించి మెత్తగా [illegible] [illegible], [illegible] భాగము మిగులువరకు కషాయము [illegible]. పిమ్మట కషాయమున 100 పలములు ఖండశర్కర [illegible] పాకము చేయవలెను. పాకము పిదమైనట్లు తెలిసి [illegible] క్రిందకు దింపి అందు శుంఠి 2 తులములు, [illegible], [illegible] 2 తు, లవంగపట్ట 2 తు, ఎలకులు 2 తు,

అనపత్రి 2తు, కాయపలచెక్క 2తు, తుంగముస్తములు, 2తు, చంగల్వకోష్ఠు 2 తు, కంపిల్లము 2 తు, తెల్లజీలకర్ర 2 తు, నల్లజీలకర్ర 2 తు, త్రివృత్తు 2తు, మోడి 2తు, చవ్యము 2తు, కటుకరోహిణి 2తు, కరక్కాయలు 2తు, తాలిసపత్రి 2తు, ధనియాలు, 2తు, వీనిని సెల్లమెత్తగాచూర్ణించి వస్త్రగాళితము చేసి చేర్చవలెను ఈ రెండిటిని బాగుగా కలిపి యది చల్లబడినపిమ్మట 8 పలములు తేనెను జేర్చి మరియొకసారి కలియగలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది బృహద్వాసావలేహ్యమనబడును. దీనిని 1 తు, మోతాదు చొప్పున రాజయక్ష్మ, ఆనాహము, స్వరభంగము, కాస, అగ్నిమాంద్యము, హృద్రోగము, క్షతక్షయము, మూత్రకృచ్ఛ్రము, రక్తపిత్తము, శ్వాస, జ్వరము, ప్లీహావృద్ధి, అమ్లపిత్తము, ఛర్ది, మున్నగు వ్యాధులలో సేవించవలెను.

54. సింహాస్యాదివటి

శ్లో॥ వాసాదళరసైర్జాతో ముద్రాలేహ్యః పలోన్మితః ।
కర్షోఽర్కమూలచూర్ణస్య ఫణిఫేనశ్చ తన్మితః ॥
తదర్ధం ఘనసారస్య సర్వం సమ్మిశ్య మర్దయేత్ ।
ద్విగుంజాం వా త్రిగుంజాం వా వటికాం కారయేత్ తతః ।
సింహాస్యాది వటీనామ సేవ్యాచ మధునా సహ ॥
.............॥   (భై, ర, కాస)

యథోక్తవిధానముగ కాచి వడియగట్టిన అడ్డసరపాకుల కషాయమును తిరిగి రసక్రియా పాకము చేసి చల్లారబెట్టవలెను. ఈ రసక్రియ 1 పలము, జిల్లేడువేరుపైనుండు త్వక్కుయొక్క చూర్ణము 1 తులము, నల్లమందు 1 తు, పచ్చకర్పూరము $\frac{1}{2}$ తులము, ఇటుల గ్రహించి వీటినన్నిటిని ఖల్వమునందుంచి బాగుగా కలియనూరవలెను. పిమ్మట నాపిష్టమును రెండుగుంజలపరిమితినిగాని, మూడుగుంజల పరిమితినిగాని, మాత్రలు చేయవలెను. ఇయ్యది సింహాస్యాదివటి యని వ్యవహరింపబడును. ఒక్కొక్కమాత్ర చొప్పున తేనెతో గలిపి సేవించవలెను. ఇందువలన ఉరఃక్షతము, శ్వాస, రక్తపిత్తము, గళరోగము, రక్తాతిసారము, యక్ష్మ, రక్తప్రదరము, శ్వాస, శోఫ, గ్రహణి ఇవి శమించును.

ఆకుపత్రి 2తు, కాయపలచెక్క 2తు, తుంగముస్తములు, 2తు, చంగల్వకోష్ఠు 2 తు, కంపిల్లము 2 తు, తెల్లజీలకర్ర 2 తు, నల్లజీలకర్ర 2 తు, త్రివృత్తు 2తు, మోడి 2తు, చవ్యము 2తు, కటుకరోహిణి 2తు, కరక్కాయలు 2తు, తాలిసపత్రి 2తు, ధనియాలు, 2తు, వీనిని నెల్లమెత్తగాచూర్ణించి వస్త్రగాళితము చేసి చేర్చవలెను ఈ రెండిటిని బాగుగా కలిపి యది చల్లబడినపిమ్మట 8 పలములు తేనెను జేర్చి మరియొకసారి కలియ గలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది బృహద్వాసావలేహ్యమనబడును. దీనిని 1 తు, మోతాదు చొప్పున రాజయక్ష్మ, ఆనాహము, స్వరభంగము, కాస, అగ్నిమాంద్యము, హృద్రోగము, క్షతక్షయము, మూత్రకృచ్ఛ్రము, రక్తపిత్తము, శ్వాస, జ్వరము, ప్లీహావృద్ధి, అమ్లపిత్తము, ఛర్ది, మున్నగు వ్యాధులలో సేవించవలెను.

54. సింహాస్యాదివటి

శ్లో॥ వాసాదళరసైర్జాతో ముదాత్రి లేహ్యః పలోన్మితః ।
కర్షోఽర్కమూలచూర్ణస్య ఫణిఫేనశ్చ తన్మితః ॥
తదర్ధం ఘనసారస్య సర్వం సమ్మిశ్రిత్య మర్దయేత్ ।
ద్విగుంజాం వా త్రిగుంజాం వా వటికాం కారయేత్ తతః ।
సింహాస్యాది వటీనామ సేవ్యాచ మధునా సహ ॥
..............॥　　　　(భై, ర, కాస)

యథోక్తవిధానముగ కాచి వడియగట్టిన అడ్డసరపాకుల కషాయమును తిరిగి రసక్రియా పాకము చేసి చల్లార బెట్టవలెను. ఈ రసక్రియ 1 పలము, జిల్లేడువేరుపై నుండు త్వక్కుయొక్క చూర్ణము 1 తులము, నల్లమందు 1 తు, పచ్చకర్పూరము ½ తులము, ఇటుల గ్రహించి వీటినన్నిటిని ఖల్వమునందుంచి బాగుగా కలియనూరవలెను. పిమ్మట నాపిష్టమును రెండుగుంజలపరిమితినిగాని, మూడుగుంజల పరిమితినిగాని, మాత్రలు చేయవలెను. ఇయ్యది సింహాస్యాదివటి యని వ్యవహరింపబడును. ఒక్కొక్కమాత్ర చొప్పున తేనెతోగలిపి సేవించవలెను. ఇందువలన ఉరఃక్షతము, శ్వాస, రక్తపిత్తము, గళరోగము, రక్తాతిసారము, యక్ష్మ, రక్తప్రదరము, శ్వాస, శోఫ, గ్రహణి ఇవి శమించును.

చేయబడినట్టిది వాసాచందనాది తైలము వలె వ్యవహరింపబడును దీనిని కాసము, జ్వరము, మున్నగు వ్యాధులలో పానాభ్యంగాది రూపముగ నుపయోగింప వలెను. ఇందువలన కాస,జ్వరము, రక్తపిత్తము,పాండు, హలీమకము,[illegible], క్షతక్షయము, రాజయక్ష్మ, శ్వాస, ఇవి శమించును.

56. వాసారిష్టము

శ్లో॥ వాసా స్వరస మాదాయ మృతసంజీవనీసురాం ।
సమ్మిశ్ర్య భిషగన్యోన్యం వాసకే సుదృఢాత్మకే ॥
మృద్భాండే కాచభాండే వా విబద్ధ్య తన్ముఖం సుధీః ।
సప్తాహం స్థాపయేత్ తస్మాత్ ప్రాతః పర్యుత్త [illegible]
వాసారిష్ట మిదం నామ సేవ్యాం చ మాషమాత్రికః ।
......కాసం శ్వాసం ...... జయే దాశు వసంశయః॥

అడ్డసరమును సమూలముగ గ్రహించి మెత్తగా నలియగొట్టి ఆకుపచ్చి స్వరసమును గాని, కషాయవిధి ననుసరించి కషాయమును గాని సిద్ధము చేయ వలెను. ఈ స్వరసమును (లేక) కషాయమును ఒక మృద్భాండమునందు గాని కాచభాండమునందు గాని పోసి అందు మృతసంజీవనీ సురను సమముగా చేర్చి ఈ రెండింటిని బాగుగా కలియబెట్టవలెను పిమ్మట నా భాండముఖ మును దృఢముగా బంధించి యేడు దినములైన పిమ్మట వేరొక పాత్రలోనికి వడియగట్టవలెను, ఇటుల సిద్ధము చేయబడినట్టిది వాసారిష్టమనబడును. దీనిని 1 మాషము మోతాదు చొప్పున కాసాదివ్యాధులలో సేవింపవలెను. దీనిచే కాస, శ్వాస, రక్తపిత్తము, కంఠరోగము, ఉరఃక్షతము శమించును.

---

* మృతసంజీవనీసురా నిర్మాణ విధానము

శ్లో॥ నవం గుడంచ సంగృహ్య శత మేకం పలం తథా ।
వారీ త్వచ మాదాయ బదరీ త్వచమేవచ ॥
ప్రసం ప్రసం ప్రదాతవ్యం పూగం దేయం [illegible] ।
లోధ్రంచ మదవం దత్వా చార్ద్రికస్య పలద్వయం ॥
తోయ మష్టగుణం దత్వా గుడం సంలోలయే త్సుధీః ।
ప్రథమే చార్ద్రికం దద్యా ద్ద్వితీయే వారవీ త్వచం ॥

57 వాసారిష్టము

ఈ యోగము సర్వసాధారణముగ కాసాది వ్యాధులలో నుపయో
గించుచున్నారు.)

శ్లో. వాసకస్య తులే ద్వేతు ద్విద్రోణేఽపాం విపాచయేత్ ।
ద్రోణశేషం తత్కృత్వా పూతే శీతే ప్రదాపయేత్ ॥
గుడస్య ద్వికాం తులాం తత్ర ధాతక్యాస్తు పలాష్టకం ।
ప్రక్షిప్య చూర్ణీకృత్య తస్మిన్ త్వగేలాపత్రకేసరం ॥
కంకోల నాగర పతోయాని పలికా న్యుపకల్పయేత్ ।
పక్షం స్థిత్వా తతో జ్ఞాత్వా పక్షాదూర్ధ్వం పిబేదముం ॥
వాసకాస వహత్యేషః.......................... ॥

(గ-ని-ఆసవాధికారం.)

త్వక్పిధాయ బదరీం దత్వా గోశయిత్వా భిషగ్వరః ।
ముఖే శరావకం దత్వా యత్నాత్ కృత్వాపబంధనం ।
ముఖసంబంధనం కృత్వా స్థాపయే ద్దినవింశతిం ।
స్థాప్యత్రయే మోచికాయంత్రే మయూరాఖ్యేఽపి యంత్రకే ॥
యథావిధిప్రకారేణ మందమందేన వహ్నినా ।
ఛల్లీ మధ్యే విధాతవ్యం మృత్తికా దృఢభాజనే ॥
తదౌషధంచ తన్మధ్యే సముద్ధృత్య వినిక్షిపేత్ ।
సలిలవ యుగళం దత్వా కుంభీచ గజకుంభవత్ ॥
తన్మధ్యే నిధాతవ్యం పూగంచ సైలవాలుకం ।
కంకోలం లవంగంచ పద్మ కోశీర చందనం ।
తేజపత్రం మాంసిచ మరిచం జీరకద్వయం ।
రక్తమాంసీ త్వగేలాచ జాతీఫలం సముస్తకం ।
గ్రంథిపర్ణీ తథాకుంకీ మేథీ మేషీ చ చందనం ॥
ఏతాని సమభాగాని పట్టయిత్వా వినిక్షిపేత్ ।
యథావిధిప్రకారేణ చాలనం దాపయేత్ సుధీః ॥
యథావిధి సౌజనం కృత్వా ఉద్ధరేత్ విధివత్ సురాం ।
పత్రికాస్థం పిబే న్నిత్యం యథాధాతు వయఃక్రమం ॥

అడ్డసరము (సమూలము) 200 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి 32 ప్రస్థముల జలమునందు వేసి నాల్గవ భాగము మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. దీని నొక భాండమున చేర్చి అందు 100 పలముల బెల్లమును గలిపి, పిమ్మట లవంగపట్ట 1 పలము, ఏలకులు 1 పలము, ఆకుపత్రి 1 పలము, నాగకేసరము 1 పలము, తక్కోలాలు 1 పలము, శుంఠి 1 పలము, పిప్పళ్ళు 1 పలము, మిరియాలు 1 పలము, కురువేరు 1 పలము ఇటుల గ్రహింపబడిన ద్రవ్యముల చూర్ణమును 8 పలములు ఆరెపువ్వును చేర్చి అరిష్టవిధానమున బంధించవలెను. పదునైదు దినములకు పిమ్మట దానిని వేరొక పాత్రలోనికి వడియగట్టుకొని భద్రపరచవలెను. ఇటుల సిద్ధమైనది వాసారిష్టమనబడును. 1 ఔన్సు మోతాదు చొప్పున కాసాదివ్యాధులలో సేవించవలెను.

ఆరోగ్యజననం దేహదార్ఢ్యకృత్ బలవర్ధనం ।
ధాత్వగ్నిస్మృతికృద్వీర్యశుక్రకృత్ వాతనాశనం ॥
బలపుష్టికరం చైవ కామసందీపనం పరం ।
దశస్త్రియో రమేన్నిత్యం అనంగ ఇవ జాయతే ॥
రణే తేజోమయస్సద్యో యథా భీమపరాక్రమః ।
నాతఃపరతరం కించిద్రసోత్సాహవర్ధనం మహత్ ॥
దేవాసురైర్యుద్ధకాలే శక్రేణ పరినిర్మితం ॥

(భై-ర-వాజీకర.)

కొత్తబెల్లము 100 పలములు, నల్లతుమ్మపట్ట 1 ప్రస్థము, రేగుపట్ట 1 ప్రస్థము, పచ్చిపోగకాయలు 1 ప్రస్థము, లొద్దుగపట్ట 4 పలములు, అల్లము 2 పలములు ఇటుల గ్రహించి, తుమ్మపట్ట మున్నగు ద్రవ్యములను ప్రత్యేక ప్రత్యేకముగా మెత్తగా నలియగొట్టవలెను. పిమ్మట నొక భాండమున పై ద్రవ్యోత్తముల పరిమితికి ఎనిమిదిరెట్లుండునట్లు (అనగా మొత్తము 68 ప్రస్థములు) జలమును బోసి తొలుత నందు బెల్లమును చేర్చి బాగుగా కలియనీయవలెను. పిమ్మట వరుసగా నందు అల్లమును, తుమ్మపట్టను, రేగుపట్టను, పోగకాయలను, లొద్దుగపట్టను చేర్చి యా భాండముఖమును శరావముచే గప్పి యుక్తిగా సంధిబంధనము చేయవలెను. పిమ్మట నీ భాండమును [illegible] పది దినములుంచి, తరువాత దానిని పొయ్యిమీద నుంచి మృద్వగ్నిచే నిర్ణయించిన కాలమువరకు పాకము చేయవలెను. స్వాంగశీతలమున నా భాండమునందలి

58. వాసాది క్వాథము

శ్లో॥ ఆటరూషా భయా నింబ ధాత్రీ [illegible]
రక్తస్రావం కఫం హన్తి చక్షుష్యం [illegible] ॥

[illegible]

అడ్డసరము, కరక్కాయలు, వేపచెక్క, [illegible] కాయలు, చేదుపొట్ల వీటిని సమాంశములుగ గ్రహించి [illegible] ముల జలమునందు వేసి నాలవ భాగము మిగులునట్లు [illegible] పిమ్మట నీ కషాయమును వడియగట్టి దీనితో [illegible] వేయవలెను.

59. బృహద్వాసాది క్వాథము

శ్లో॥ వాసా ఘనం నింబ పటోలపత్రం తిక్తా[illegible]
కలింగదార్వీ దహనాని శుంఠీ భూనింబ [illegible]
శ్యామా యవక్వాథ మథాష్టభాగం పిబే దయం [illegible]
త్రైమిత్ర్య కండూ ... ...
నిహన్తి సర్వాన్ శ్వయనామయాంశ్చ భృగుం ప్రగస్తం [illegible]

కేవలము ద్రవాంశమును గ్రహించి, దానిని అగ్నియం[illegible], పచ్చిపోగకాయలు, కూతురుబుడమ, దేవదారు, లవంగాలు, [illegible] వట్టివేరు, మంచిగంధము, శతపుష్పి, ఓమము, మిరియాలు, [illegible] నల్లజీలకర్ర, ఇచోరాలు, జటామాంసి, లవంగపట్ట, [illegible] తుంగముస్తలు, మాచిపత్రి, శుంఠి, మెంతులు, [illegible] ఇట్టి $\frac{1}{2}$ పలము చొప్పున గ్రహించిన ద్రవ్యములను [illegible] అందు చేర్చి, బాగుగా కలిపి, యా [illegible] పొయ్యిమీద నుంచవలెను. తిరిగి మృద్వగ్ని [illegible] సంకలి ద్రవమును వేరొక పాత్రలోనికి జాగ్రత్తగా గ్రహించ[illegible] సిద్ధము చేయబడిన యీది మృతసంజీవని సుర యని వ్యవహరింపబడును. [illegible] నిత్యము యుక్త బలాదుల ననుసరించి [illegible] బలవృద్ధికి, ధాత్వాదివృద్ధికి, కామవృద్ధికి, తేజోవృద్ధికి, [illegible] చేయవలెను.

అడ్డసరము (సమూలము) తుంగముస్తలు, వేపపట్ట, చేదుపొట్ల, కటుకరోహిణి, తిప్పతీగె, మంచిగంధము, కొడిశపాలపట్ట, కొడిశపాలవిత్తులు, మానుపసుపు, చిత్రమూలము, శుంఠి, నేలవేము, ఉశిరికపప్పు, కరక్కాయలు, తానికాయలు, తెగడ, యవలు వీనిని సమభాగములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 భాగములు జలమునందు వేసి యెనిమిదవభాగము మిగులువరకు కాచవలెను. ఈ కషాయమును చల్లబడిన పిమ్మట వడియగట్టి 1 పలము మోతాదు చొప్పున తిమిరము, కండు మున్నగు నేత్రవ్యాధులలో పానము చేయవలెను.

60. వాసాది తైలము

శ్లో॥ వాసా గుడూచీ చతురంగులాఖ్యై రేరండ తైలం విపచేత్ సమ్యక్ ।
క్రమేణ సర్వాంగ విమర్దనంచ కలాఖ్య వాతస్య వినాశకం స్యాత్ ॥
(బృ-రా-వాతరోగ.)

అడ్డసరము (సమూలము), తిప్పతీగె, ఆరుదపుచెట్టువేరు వీనిని సమభాగములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 భాగముల జలమునందు వేసి నాల్గవ భాగము మిగులువరకు కాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయము 4 భాగములు, ఏరండతైలము 1 భాగము, అడ్డసరము మున్నగు ద్రవ్యములకల్కము ¼ భాగము ఇటుల నీ మూడింటిని కలిపి తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది వాసాది తైల మనబడును. దీనిని కలాఖ్యవాతరోగమునందు ఖంజవాతమున అభ్యంగమునకై యుపయోగింపవలెను. దీనిని పానమునకు కూడ నుపయోగింపవచ్చును.

61. సింహాస్యాది కషాయము

శ్లో॥ సింహాస్యామృత భంటాకీ క్వాథం కృత్వా సమాక్షికం ।
పీత్వా శోథం జయే జ్జంతుః................ ॥
(వై.జీ.శోథ.)

అడ్డసరము (సమూలము), తిప్పతీగె, వాకుడు (సమూలము), వీనిని సమభాగములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 భాగములు జలమునందు

అడ్డసరము (సమూలము) తుంగముస్తలు, వేపపట్ట, చేదుపొట్ల, కటుకరోహిణి, తిప్పతీగె, మంచిగంధము, కొడిశపాలపట్ట, కొడిశపాలవిత్తులు, మానుపసుపు, చిత్రమూలము, శుంఠి, నేలవేము, ఉశీరకపప్పు, కరక్కాయలు, తానికాయలు, తెగడ, యవలు వీనిని సమభాగములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి 16 భాగములు జలమునందు వేసి యెనిమిదవభాగము మిగులువరకు కాచవలెను. ఈ కషాయమును చల్లబడిన పిమ్మట వడియగట్టి 1 పలము మోతాదు చొప్పున తిమిరము, కండు మున్నగు నేత్రవ్యాధులలో పానము చేయవలెను.

60. వాసాది తైలము

శ్లో॥ వాసా గుడూచీ చతురంగుళాఖ్యై రేరండతైలం విపచేచ్చ సమ్యక్ ।
క్రమేణ సర్వాంగ విమర్దనంచ కలాఖ్య వాతస్య వినాశకం స్యాత్ ।
(బ-రా-వాతరోగ.)

అడ్డసరము (సమూలము), తిప్పతీగె, ఆరుదపుచెట్టువేరు వీటిని సమభాగములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 భాగముల జలమునందు వేసి నాల్గవ భాగము మిగులువరకు కాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయము 4 భాగములు, ఏరండతైలము 1 భాగము, అడ్డసరము మున్నగు ద్రవ్యముల కల్కము ¼ భాగము ఇటుల నీ మూడింటిని కలిపి తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది వాసాదితైల మనబడును. దీనిని కలాఖ్యవాతరోగము నందు ఖంజవాతమున అభ్యంగమునకై యుపయోగింపవలెను. దీనిని పానమునకు గూడ నుపయోగింప వచ్చును.

61. సింహాస్యాది కషాయము

శ్లో॥ సింహాస్యామృత భంటాకీ క్వాథం కృత్వా సమాక్షికం ।
పీత్వా శోథం జయే జ్జంతుః................ ॥
(వై-మ-శోథ.)

అడ్డసరము (సమూలము), తిప్పతీగె, వాకుడు (సమూలము), వీనిని సమభాగములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 భాగములు జలమునందు

వస్త్రగాళితము చేసి చేర్చవలెను. పిమ్మట దర్వితో కలియగలిపి యా పాత్రను పొయ్యిమీద నుండి క్రిందకు దింపవలెను. అది చల్లబడు సమయమున అనగా కొంచెము గోరువెచ్చగా నుండునప్పుడు 3 యవల పరిమితిని మాత్రలను చేసి యారబెట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినది సహకారవటి యనబడును. ఒక్కొక్క మాత్రను ముఖమునందు ధరించి అందువలన వచ్చు ద్రవమును ఆస్వాదించు చుండవలెను దీనిచే గళరోగము, ఓష్ఠరోగము, జిహ్వారోగము, దంతరోగము, తాలురోగమును శమించును.

63. ఖండామ్రికము

శ్లో॥ పక్వ చూతరస ద్రోణః పాత్రం స్యాత్ శుద ఖండతః ।
ఘృత మర్ధం తతో గ్రాహ్యం చతుర్థాంశంచ నాగరం ॥
తదర్ధం మరిచం ప్రోక్తం తదర్ధా పిప్పలీ మతా ।
తోయం ఖండసమం దద్యాత్ సర్వ మేకత్ర సంస్థితం ॥
విపచే న్మృణ్మయే పాత్రే యదా దర్వీ ప్రలేపనం ।
చూర్ణా న్యేషాం తతో దద్యా త్పృథక్ పలచతుష్టయం ॥
గ్రంథికం చిత్రకం ముస్తం ధాన్యాకం జీరక ద్వయం ।
త్ర్యూషణం జాతి తాలీసం చూర్ణ మేషాం పలం పలం ॥
త్వగేలా కేసరాణాంచ ప్రత్యేకంచ పలం తథా ।
సిద్ధశీతేచ మధునః ప్రస్థం దత్వా నిఘట్టయేత్ ॥
తత్సర్వ మేకతః కృత్వా శుభే భాండే నిధాపయేత్ ।
భోజనా దాపతః ఖాదేత్ పలమాత్రం ప్రమాణతః ॥
.........ఖండామ్రిక మిదం ప్రోక్తం భార్గవేణ స్వయంభువా ॥
.... ॥

(హా-ర-వాజీకర)

బాగుగా పండిన మామిడిపండ్ల రసము 16 ప్రస్థములు, కలకండ 4 ప్రస్థములు, నెయ్యి 2ప్రస్థములు, శొంఠి ½ ప్రస్థము, మిరియాలు ¼ ప్రస్థము, పిప్పళ్లు 2 పలములు, జలము 4 ప్రస్థములు ఇటుల గ్రహించి ఇందలి శొంఠి మున్నగు ద్రవ్యములను మెత్తగా నలియగొట్టవలెను. పిమ్మట మామిడిపండ్ల రసము మున్నగు ద్రవ్యముల నన్నింటి నొక పాత్రలో (మృణ్మయపాత్రి)

పోసి లేహ్యపాకము చేయవలెను. పిప్పలి (ఆకుపత్రి) 4 పలములు సొంఠి 1 పలము, చిత్రమూలము, 1 పలము, తుంగముస్తలు, 1 పలము, ధనియాలు 1 పలము, జీలకర్ర 1 పలము, సోపు 1 పలము, త్రికటుకములు ప్రత్యేకముగా నొక్కొక్క పలము, జాజికాయలు 1 పలము, తాలిసపత్రి 1 పలము, వీనినెల్ల చూర్ణించి పై పాకములో చేర్చవలెను. చల్లబడిన పిమ్మట తేనె 1 ప్రస్థము చేర్చి అన్నిటిని బాగుగా కలియగలిపియుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది ఖండామ్రక మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన వాజీకరణ మగును. బలము, మేధాశక్తి, అజీర్ణము, అమ్లపిత్తము, తృష్ణ, ఛర్ది, మూర్ఛ, శూల, పాండు, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, అపస్మారము, ఇవి శమించును. వంధ్యాత్వము, కాస, శ్వాస, క్షయము, అర్శస్సు, శమించును.

64. చూతపల్లవాది క్వాథము

శ్లో॥ చూతాశ్వత్థ వట ప్లక్ష జంబూత్వక్పల్లవాదికం।
మధుజీరయుతః క్వాథో హ్యన్తర్దాహ నివారకః॥

(వై-చిం-జ్వర.)

మామిడి, రావి, మఱ్ఱి, జువ్వి, నేరేడు, ఈ చెట్లయొక్క చిగుళ్ళు, పట్టలు మున్నగునవి, యష్టిమధుకము, జీలకర్ర వీనిని సమాంశములుగా గ్రహించి కషాయవిధిని పాకము చేయవలెను. ఈ కషాయమును 1 పలము మోతాదు చొప్పున అన్తర్దాహజ్వరమున పానము చేయవలెను.

65. ఆమ్రమూలాది ఘృతము

శ్లో॥ రసాలమూలం సితనవ్యపత్రం సంక్షుద్య తోయార్మణశేషసిద్ధం।
తత్పాదభాగేన ఘృతం విపక్వం ప్రస్థంతు తత్కల్కపలాష్టకేన॥
[illegible]..............................॥

(వం, సే, శ్లో.)

మామిడి వేళ్ళు 2 ప్రస్థములు, తెల్లగలిజేరాకు 2 ప్రస్థములు వీటిని [illegible], 16 ప్రస్థముల జలమునందు వేసి నాల్గవ భాగము మిగులు

[illegible] గాచవలెను. ఈ కషాయమును వడియగట్టి అందు, [illegible] పై ద్రవ్యములయొక్క కల్కము $\frac{1}{4}$ ప్రస్థము చేర్చి [illegible] వడియగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున [illegible] [illegible], వాతశ్లేష్మజవ్యాధులు, గుల్మము, ఉదరము, [illegible] [illegible] మును. జాఠరాగ్ని వృద్ధిపొందును.

66. ఆమ్రసారాది లేపము

శ్లో॥ ముఖపాకేతు బాలానా మామ్రసార మహో [illegible]

గైరికం క్షౌద్రసంయుక్తం భేషజం [illegible]

([illegible])

మామిడిచెట్టుయొక్క బెరడు, [illegible], [illegible] [illegible] వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా [illegible]. [illegible] [illegible] తేనెతో గలిపి జిగురు వచ్చునట్లు మెత్తగా [illegible] [illegible] బాలుర ముఖపాకమునందు లేపనము చేయవలెను.

([illegible]) ఆమలకీ, పెద్ద యుసిరికచెట్టు.

67. చ్యవనప్రాశము

శ్లో॥ [illegible] అగ్నిమంథః శ్యోనాకః [illegible]

పర్ణ్యౌ శ్వతస్రః పిప్పల్యః [illegible] బృహతీద్వయం

శృంగీ తామలకీ ద్రాక్షా జీవంతీ [illegible]

అభయా చామృతా బుద్ధి [illegible]

ముస్తం పునర్నవా మేదా [illegible] చందన [illegible]

[illegible] వృషమూలాని కాకోళీ [illegible]

[illegible] [illegible]

[illegible] జలద్రోణే [illegible]

[illegible] గతరసా [illegible]

[illegible] ముద్ధృత్య [illegible]

పలద్వాదశకే భృష్ట్వా దత్వా చార్ధతులాం భిషక్ ।
మత్స్యండికాయాః పూతాయా లేహవ త్సాధు సాధయేత్ ॥
షట్పలం మధున శ్చాత్ర సిద్ధశీతే ప్రదాపయేత్ ।
చతుష్పలం తుగా క్షీర్యాః పిప్పలీ ద్విపలం తథా ॥
పలమేకం నిదధ్యాచ్చ త్వగేలాపత్ర కేసరాత్ ।
ఇత్యయం చ్యవనప్రాశః పరముక్తో రసాయనః ॥
.... ॥

(చ-రసాయన.)

మారేడువేరు, నల్లిగేవేరు, పెదమానుపేరు, పెద్దగుమ్మడివేరు, పాదిరివేరు, చిట్టాముట్టి, మాషపర్ణి, ముద్గపర్ణి, శాలిపర్ణి, పృశ్నిపర్ణి, పిప్పళ్లు, [illegible]కాయలు, వాకుడు (సమూలము), పెద్దములకవేరు, కర్కాటకశృంగి, నేలయూసిరిక (సమూలము), ద్రాక్ష, జీవన్తి, పుష్కరమూలము, కృష్ణాగరు, [illegible] కాయలు, తిప్పతీగె, ఋద్ధి, జీవకము, ఋషభకము, కచోరాలు, తుంగ[illegible], [illegible], తెల్లగలిజేరువేరు, మేద. ఏలకులు, మంచిగంధము, నల్లకలువదుంపలు, [illegible], [illegible], [illegible], కాకిదొండ (సమూలము), [illegible] ఈ ద్రవ్యములన్నింటిని మెత్తగా నలగ్గొట్టి 16 [illegible] జలము [illegible] చేయవలెను. బాగా [illegible] ఉసిరికకాయలు 500 [illegible] గట్టిగా [illegible] పై ద్రవ్యజలములు చేర్చిన పాత్రలో [illegible] సందుమూసి ఉంచవలెను. పిమ్మట నీ పాత్రను [illegible]మీద పెట్టి నాలుగవంతు మిగులువరకు కషాయము గాచి దానిని వేరొక పాత్రలోనికి వడిగట్టి యుంచవలెను. ఆ [illegible] మెత్తగా [illegible] యుసిరికకాయలను తీసికొని పరిశుద్ధమగు హస్తముతో గట్టిగా [illegible] పిమ్మట [illegible] [illegible] సన్నని [illegible] మెత్తని [illegible]. దాని [illegible] వేరొక పాత్రలో [illegible]. తరువాత వేరొక పాత్రలో [illegible] 6 [illegible], [illegible] 6 [illegible] చేర్చి దానిని పొయ్యిమీద పెట్టి, [illegible] [illegible] కషాయములో [illegible] క్షీరము [illegible] చేర్చి, దర్వితో కలుపుచు [illegible] [illegible]. అటుల [illegible] ఆమలక [illegible] వేరొక పాత్రలోనికి [illegible] [illegible]. అటుపిమ్మట పై కషాయమునందు కలకంచ

[illegible]లములు చేర్చి లేహ్యపాకము వచ్చువరకు పాకము చేసి యా పాత్రను [illegible] దింపి అందుపై యామలకపిష్టము (భర్జితము)ను చేర్చి [illegible]గా కలుపవలెను. పిమ్మట వెదురుప్పు 4 పలములు, పిప్పళ్లు 2 పలములు, [illegible] పట్ట 1 పలము, ఏలకులు 1 పలము, ఆకుపత్రి 1 పలము, నాగకే[illegible] 1 పలము వీనిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేసి [illegible] కొంచెము కొంచెముగా చేర్చుచు దర్వితో కలుపవలెను. [illegible] తేనె 6 పలములు చేర్చి మరియొక సారి బాగుగా [illegible] జాగ్రత్త పెట్టవలెను. ఇట్లు సిద్ధము చేయబడినది [illegible]ను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. [illegible] కాసము, శ్వాసము, [illegible]క్షతము, స్వరభంగము, [illegible], [illegible]గము, వాతరక్తము, తృష్ణ, మూత్రదోషము, [illegible] ము. మేధ, స్మృతి, కాంతియు కలుగును. [illegible] [illegible]యములకు బలము కలుగును. అగ్నివృద్ధి చేయును. [illegible] [illegible]నులోమనమును అగును. శరీరమునకు బలము కలుగును.

68. ఆమలకావలేహము

([illegible])

గ॥ ఆమలకసహస్రం పిప్పలీసహస్రం సంపూర్ణం [illegible] [illegible]దకోత్తరం తిష్ఠేత్, తదనుగత [illegible]దక [illegible] [illegible]తం చతుష్టయాభ్యాం మధుసర్పిర్భ్యాం సంనీయ [illegible] [illegible]యుక్తం ఘృతభాజనస్థం షణ్మాసాన్ [illegible] [illegible] [illegible]ంకాల మగ్నిబలసమం మాత్రాం ఖాదేత్ పౌర్వాహ్ణికః [illegible] [illegible]పరాహ్ణికః సాత్మ్యాపేక్ష శ్చాహారవిధిః అస్య ప్రయోగా [illegible] [illegible] వయస్తిష్ఠతీతి సమానం పూర్వేణ॥

బాగుగా పండిన యుసిరికపండ్లు 1000, పిప్పళ్లు 1000 [illegible] [illegible]హించి తరుణవయస్సు[illegible] మోదుగచెట్టుయొక్క [illegible] [illegible]బడిన క్షారోదకము [illegible] పాత్రలో [illegible] ద్రవ్యములు [illegible] [illegible] [illegible]సి యుం[illegible] పిప్పళ్లను చేర్చి, [illegible] [illegible]తో గలిసి బాగుగా [illegible] [illegible]ము చేసి, [illegible]

లను తొలగించి, మెత్తగా మర్దించి [illegible] రెట్లు ప్రమాణమున తేనెను, ఘృతమును [illegible] రను గ్రహించి వీనితో నా చూర్ణమును [illegible] పాత్రిలోనుంచి జాగ్రత్తగా మూసి సంధిబంధనము [illegible] నారుమాసములు పాతి యుంచవలెను. ఇటుల [illegible] పతేస్యా మనబడును. దీనిని నియమితకాల మెట్లు [illegible] బలము ననుసరించి యొక తులము మోతాదు [illegible] కాలమునందే సేవించుచు సాత్మ్యాహారమును [illegible]. రెండవపూట సేవింపగూడదు. దీని సేవించుటచే [illegible] తనము లేకయు, నెట్టి వ్యాధులును లేకయు స్పష్టమైన బలముతో [illegible] గలుగును.

69. ఆమలక్యాది గంధక్వాథము

(సు-సూ [illegible])

ఆమలక్యాది గణమునందు * చెప్పబడిన ద్రవ్యములను సమానభాగములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 రెట్లు నీళ్లను పోసి [illegible] భాగము మిగులు నటుల కషాయము గాచవలెను. [illegible] చల్లబడిన పిమ్మట $\frac{1}{4}$ ఔన్సు మొదలు 1 ఔన్సు వరకు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్త జ్వరములును, అరుచియు, కఫమును శమించును. అగ్ని దీపన మగును. వీర్యవృద్ధి గలుగును. నేత్రములకు [illegible] హితమైనది.

70. ఆమలక్యాది చూర్ణము

శ్లో॥ ఆమలం చిత్రకం పథ్యా పిప్పలీ సైంధవం తథా।
చూర్ణితోఽయం గణో [illegible] ॥
....॥

(భా-ప్ర-జ్వర)

* ఆమలక్యాదిగణము — ఔషధముల యొక్క [illegible] భాగమున ఔషధ విజ్ఞానమున నాల్గవ యధ్యాయమున చూపబడెను.

ఉసిరికబరుగు, చిత్రమూలము, కరక్కాయలు, పిప్పళ్ళు, సైంధవ లవణము ఈ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఇయ్యది యామలక్యాది చూర్ణ మనబడును. దీనిని 10 మొదలు 30 యవలవరకు మోతాదు చొప్పున తేనెతో గాని, నేతితో గాని, వేడినీళ్ళతో గాని సేవించవలెను. ఇందువలన సమస్త జ్వరము లును శమించును. మలభేదన మగును. రుచి పుట్టును. జాఠరాగ్ని వృద్ధియగును. ఆమము పాకమగును. కఫము శమించును.

71. ధాత్రీలోహము

శ్లో॥ ధాత్రీచూర్ణ స్యష్టౌపలాని చత్వారి లోహచూర్ణస్య।
యష్టీమధుకరజశ్చ ద్విపలం దద్యాత్ పటే ఘృష్టం॥
అమృతాక్వాథేన తచ్చూర్ణం భావ్యంచ సప్తసప్తాహం।
చండాతపేషు శుష్కం భూయః పిష్ట్వా నవే ఘటే స్థాప్యం॥
ఘృత మధునా సంయుక్తం భక్తాదౌ మధ్యత స్తథాన్తేచ।
త్రిఃపి వారాన్ ఖాదేత్ పథ్యం దోషానుబంధేన॥
భక్తస్యాదౌ శమయతి రోగాన్ పిత్తానిలోద్భూతాన్।
మధ్యేఽన్నే విష్టంభం జయతి నృణాం విదహ్యతే చాన్నం।
పానాన్నకృతాన్ దోషాన్ భక్తాన్తే శీలితం జయతి॥
... ...॥

(ర-సా-సం-శూల.)

ఉసిరికకాయల చూర్ణము 8 పలములు, లోహభస్మ 4 పలములు, మధుయష్టిచూర్ణము 2 పలములు ఇటుల వీనిని వస్త్రగాళితము చేయబడిన వానినిగా గ్రహించి, మూతి వెడల్పుగల పాత్రియందుంచి యిది మునుగునంత పర్యంతము ఉసిరికకాయల కషాయమును బోసి రాత్రి యూరబెట్టవలెను. మరు నాఁడు తీక్ష్ణమగు ఎండలో నా పాత్రనుంచి యా చూర్ణ మెండునట్లు చేయవలెను ఇటుల ఏడు రాత్రులును, ఏడు పగళ్లును ఆ చూర్ణము నుసిరిక కాయల కషాయముతో భావనచేసి కడపట తడి లేకుండునట్లు బాగుగా నెండించి, ఖల్వమునం దుంచి మృదుచూర్ణ మగునట్లు నూరవలెను. ఇయ్యది ధాత్రీలోహమని వ్యవహరింప బడును. ఈ చూర్ణమును 10 మొ॥ 20 యవల వరకు మోతాదు చొప్పున మధుఘృతములతో చేర్చి ప్రతిదినమున భోజనము

నకు ముందునను, భోజనమధ్యమునను, భోజనాన్తమునను సేవించవలెను. పథ్యము దోషభేదము ననుసరించి భుజించు చుండవలెను. భోజనాది సేవనచే పిత్తవాత సంబంధమగు వ్యాధులును, భోజనమధ్య సేవనచే విష్టంభము శమించును. అన్నము సరిగా జీర్ణమగును. భోజనాన్త సేవనచే పానాన్నకృతములగు దోషములు శమించును. వాత పిత్త కఫ జనితములగు సమస్త శూలలును శమించును. పలితము శమించును, నేత్రములకు బలము గలుగును.

72. ధాత్రీషట్ఫలక ఘృతము

శ్లో॥ ధాత్రీఫలానాం స్వరసైః షడంగం పాచయేత్ ఘృతం।
శర్కరా సైంధవోపేతం తద్ధితం సర్వగుల్మినాం॥

(భై-ర-గుల్మ.)

ఉసిరికకాయల స్వరసము (లేక) కషాయము 4 ప్రస్థములు, నెయ్యి 1 ప్రస్థము, షడంగ * ద్రవ్యముల కల్కము 6 పలములు, ఈ మూడింటి నొక పాత్రలో చేర్చి మెల్లమెల్లగ కలుపుచు మృద్వగ్నిచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. దీని నొక తులము మోతాదు చొప్పున కొద్దిగ శర్కరా సైంధవ లవణములతో చేర్చి సేవించవలెను. దీని వలన సమస్త గుల్మములును శమించును.

73. ధాత్ర్యరిష్టము

శ్లో॥ ధాత్రీఫల సహస్రే ద్వే పీడయిత్వా రసంతు తం।
క్షౌద్రాష్టాంశేన సంయుక్తం కృష్ణార్ధపడవేనచ॥
శర్కరార్ధతులోన్మిశ్రం పక్షం స్నిగ్ధఘటే స్థితం।
ప్రపిబే న్మాత్రయా ప్రాతః జీర్ణే హితమితాశనః॥
... ...॥ (చ-పాండు.)

---

* షడంగద్రవ్యములు

శ్లో॥ పిప్పలీ పిప్పలీమూలం చవ్యం చిత్రకనాగరే।
యవక్షారశ్చ విజ్ఞేయం షడంగం.........॥ (భై-ర.)

పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, యవక్షారము అను ఈ ద్రవ్యముల సముదాయము షడంగ మనబడును.

ఉశిరికపండ్లు 2000 గ్రహించి, మెత్తగా దంచి అందుండి స్వరసమును తీయవలెను. దీని నొక స్నిగ్ధభాండములోనికి వడియగట్టి అందు ఆ స్వరసమున కెనిమిదవభాగ ముండునంత పరిమితిని తేనెను, 2 పలములు, పిప్పళ్ల చూర్ణమును, 50 పలములు చక్కెరను చేర్చి వీటి నన్నింటిని బాగుగా కలియగలిపి యరిష్ట విధానమున సంధబంధనము చేసి పదునైదు దినము లుంచవలెను. పిమ్మట వడియగట్టి వేరొక పాత్రలో భద్రపరచవలెను. ఇటుల సిద్ధము చేయ బడినటిది ధాత్ర్యరిష్ట మనబడును. దీనిని ½ మొదలు 1 ఔన్సు వరకు మోతాదు చొప్పున ప్రతిదినము సేవింపవలెను. ఇది జీర్ణమైన పిమ్మట హిత మగు ఆహారమును మితముగా భుజించు చుండవలెను. ఇందువలన కామిల, పాండు, హృద్రోగము, వాతరక్తము, విషమజ్వరము, కాస, హిక్క, అరుచి, శ్వాస ఇయ్యవి శమించును.

74. ధాత్ర్యాది కషాయము

శ్లో॥ ధాత్రీ ముస్తామృతా క్షౌద్రం................ ।
పంచైతే సంతతాదీనాం పంచానాం శమనా మతాః ॥
(వా-జ్వర.)

ఉశిరికవరుగు, తుంగముస్తలు, తిప్పతీగె వీనిని సమభాగములుగ గ్రహించి, మెత్తగా దంచి 16 భాగముల జలమునందు చేర్చి, యెనిమిదవ భాగము మిగులువరకు కషాయము కాచవలెను. దీనిని వడియగట్టి 1 మొదలు 4 అవున్సుల వరకు మోతాదు చొప్పున తగు మాత్రము తేనె కలుపుకుని సేవించవలెను. దీనిచే చాతుర్థికజ్వరము శమించును.

75. ఖండామలకి

శ్లో॥ స్విన్న పీడిత కూష్మాండాత్ తులార్ధం భృష్ట మాజ్యతః ।
పంచాశ్రే ఖండతుల్యాం తు పచే దామలకీరసాత్ ॥
ప్రస్థే సుస్విన్న కూష్మాండ రసప్రస్థే విఘట్టయన్ ।
దర్వ్యా న్న పాకం గతే తస్మిన్ చూర్ణీకృత్య వినిక్షిపేత్ ।
ద్వే ద్వే పలే కణా జాజ శుంఠీనాం మరిచస్యచ ।
పలం తాలీస ధన్యాకి చాతుర్జాతక ముస్తకం ॥

త్రికటు ప్రమాణాం ప్రత్యేకం ప్రస్థార్థం మాక్షికస్యచ ।
పక్వశీతే విహా స్త్యేతత్ దోషత్రయకృతంచ యత్ ॥
.........రసాయన మిదం శ్రేష్ఠం ఖండామలక సంజ్ఞితం ॥
(భై-ర-శూలం)

బూడిదగుమ్మడికాయలోని గుజ్జును ఆవిరిపై నుడికించి గుడ్డ మొత్తని [illegible] పిమ్మట [illegible] జలాంశమునంతను గట్టిగా పిండి తీసివేయవలెను. [illegible] సిద్ధపరచబడిన కూష్మాండ ఖండము 50 పలములు ఇనుపబాణలిలో [illegible] ఆవు నెయ్యి 8 పలములు చేర్చి మృద్వగ్నితో దోరగా భర్జన చేయవలెను. పిమ్మట వేరొక పాత్రలో ఉసిరికపండ్లరసము 1 ప్రస్థమును, పైని [illegible] పిండగా వచ్చిన రసము 1 ప్రస్థమును, కలకండ 50 పలములు [illegible] చేర్చి లేహ్యపాకము చేసి అందుపై భర్జిత పిష్టమును చేర్చి బాగుగా [illegible], మిరియము, పిప్పళ్లు 2 పలములు, జీలకర్ర 2 పలములు, [illegible] 2 పలములు, [illegible]యాలు 1 పలము, తాలీసపత్రి 1 తులము, ధనియాలు 1 తు[illegible] 1 తులము ఏలకులు 1 తులము, ఆకుపత్రి 1 తులము, నాగకేసరాలు [illegible] తులము, [illegible]లు 1 తులము వీటిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళి[illegible] లేహ్యము నందు చేర్చవలెను. చల్లబడిన పిమ్మట అందు తేనె [illegible] చేర్చి యన్నింటిని బాగుగా కలియగలిపి యుంచవలెను. [illegible] చేయబడినట్టిది ఖండామలకి యనబడును. దీనిని 1 తులము [illegible] సేవించవలెను. ఇందువలన పరిణామశూల, త్రిదోషజశూల, [illegible] రక్తపిత్తము, మూర్ఛ, శ్వాస, కాస, అరుచి, హృదయశూల, పృష్ఠ [illegible] పిత్తము మొదలగు వ్యాధి శమించును. మిగుల రసాయనము.

76. బృహద్ధాత్రీ తైలము

[illegible] ధాత్రీఫల రస ప్రస్థం శతమూలీరసం తథా ।
[illegible] స్వరసప్రస్థం ప్రస్థం బస్తపయః పృథక్
[illegible] గంధాయాః కషాయం ప్రస్థ యవస్యచ ।
[illegible] మాషస్య తైలప్రస్థేన సంపచేత్ ॥
[illegible] మాంసీ మంజిష్ఠా చేందవారుణీ
[illegible] కైలేయ [illegible] పునర్నవాః ॥

చందనద్వయ మేలాత్వక్ కమలం కదళీఫలం ।
వచా గర్వ్యభయా ధాత్రి శ్యేతాక్ కల్కాన్ పచే త్తథా ॥
మర్దనా దస్య తైలస్య గదాః పానాత్యయాదయః ।
పలాయన్తే సుదూరంహి సింహాత్రస్తా మృగా ఇవ ॥
(వై-క-మదాత్యయ.)

ఉసిరికపండ్లరసము, పిల్లిపీచరవేళ్ళరసము, నేలగుమ్మడిరసము, మేక పాలు, చిట్టాముట్టి కషాయము, పెన్నేరుగడ్డ కషాయము, పాలవ కషాయము, యవల కషాయము, మినుముల కషాయము, తిలతైలము, ఒక్కొక్క ప్రస్థము చొప్పున గ్రహించి వీటి నన్నింటిని ఒక పాత్రయందు చేర్చి పొయ్యి మీద నుంచవలెను. జీవనీయ ద్రవ్యములు * జటామాంసి, మంజిష్ఠ, చేదు పుచ్చవేళ్లు, తెల్లసుగంధిపాల, నల్లసుగంధిపాల, రాతిపువ్వు, శతపుష్పి, తెల్ల గలిజేరు, సంచిగంధము, ఎఱ్ఱచందనము, ఏలకులు, లవంగపట్ట, తామరదుంప, అరటిపండు, వస, కృష్ణాగరు, కరక్కాయలు, ఉసిరికపప్పు వీటిని ఒక్కొక్క కర్షము చొప్పున గ్రహించి జలముతో మెత్తగా నూరి, ఈ కల్కమును గూడ పై పాత్రలో చేర్చి, జాగ్రత్తగా కలియబెట్టుచు మందాగ్నిచే పాకము చేసి తైలమును వడియకట్టవలెను. ఇట్లు సిద్ధము చేయబడిన బృహద్ధాత్రి తైల మనబడును. దీనితో నభ్యంగము చేసిన పానాత్యయాది వ్యాధులు శమించును.

77. భృంగామలక తైలము

శ్లో॥ భృంగం చామలకం ప్రస్థం తైలం ప్రస్థంచ పావకః ।
రోహిణీ మధుకం కుష్ఠం ఉశీరం చందనోత్పలాః ॥
ముస్తా జీరః కుమార్యేకం క్షాళితం మస్తునో ద్రవః ।
తైలం పక్వం కృతం సమ్యక్ సాంగశీతం సముద్ధరేత్ ॥
శిరోభ్యంజననస్యాభ్యాం శిరోరోగ నివారణం ।
... ... ॥
(వై-చిం-శిరోరోగ.)

---

* జీవనీయగణ ద్రవ్యములు — ఔషధ స్థానమునందలి మొదటి భాగ మగు ఔషధ విజ్ఞానమున నైదవ యధ్యాయమును జూడుడు.

గుంటకలగరాకు రసము 1 ప్రస్థము, ఉసిరికపండ్ల రసము 1 ప్రస్థము, తిలతైలము 1 ప్రస్థము, కలబందరసము 1 ప్రస్థము, పెరుగుమీది తేట 2 ప్రస్థములు ఇటుల వీని నన్నింటిని నొక పాత్రిలో చేర్చి, అందు కటుక రోహిణి 3 తులములు, అతిమధురము 3 తులములు, చంగల్వకోష్టు 3 తులములు, వట్టివేరు 3 తులములు, మంచిగంధము 3 తులములు, నల్లకలువదుంపలు 3 తులములు, తుంగముస్తలు 3 తులములు, తెల్లజీలకర్ర 3 తులములు, ఈ ద్రవ్యములను జలముతో ముద్దగా నూరి, ఈ కల్కమును గూడ చేర్చి మెల్ల మెల్లగ కలుపుచు మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది భృంగామలక తైలమని వ్యవహరింపబడును. దీనిని నశ్యము చేసినను, శిరస్నానాభ్యంగము చేసినను శిరోరోగము, అక్షిరోగము, అప రోగము, కర్ణశూల, ఉన్మాదమును శమించును. కఫము శమించును. కేశములకు మిక్కిలి కృష్ణవర్ణ మేర్పడును. శరీరమునకు కాంతి గలుగును.

78. ధాత్ర్యాది ఘృతము

శ్లో॥ ధాత్రీఫల విదారీక్షు జీవనీయ రసాత్ ఘృతాత్ ।
గవ్యాజయోశ్చ పయసోః ప్రస్థం ప్రస్థం విపాచయేత్ ॥
సిద్ధపూతే సితా క్షౌద్రం ద్విప్రస్థం వినయే త్తతః ।
... ...॥ (వా-కాస.)

ఉసిరికపండ్ల రసము 1 ప్రస్థము, నేలగుమ్మడి రసము 1 ప్రస్థము, చెరకురసము 1 ప్రస్థము, జీవనీయగణ ద్రవ్యముల కషాయము 1 ప్రస్థము, ఆవుపాలు 1 ప్రస్థము, మేకపాలు 1 ప్రస్థము, నెయ్యి 1 ప్రస్థము ఇటుల వీని నన్నింటిని ఒక పాత్రిలో చేర్చి, పొయ్యిమీద నుంచవలెను. పిమ్మట మెల్ల మెల్లగ కలుపుచు మందాగ్నితో ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇది శీతలమైన పిమ్మట నందు చక్కెర చూర్ణము 2 ప్రస్థములును, తేనె 2 ప్రస్థములును చేర్చి యివి యన్నియు బాగుగ కలియునట్లు కవ్వముతో మథించవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది దాత్ర్యాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన రాజయక్ష్మ, అపస్మారము, రక్తపిత్తము, కాస, ప్రమేహము, ధాతుక్షయము ఇవి శమించును. వయస్స్థాపనము, ఆయువును, మాంసమును, శుక్రమును వృద్ధి చేయును.

(21) ఆమ్రాతకః, అంబాళవు చెట్టు. (అడవిమామిడిచెట్టు).

79. ఆమ్రాతకాది క్వాథము

శ్లో॥ ఆమ్రాత భల్లాత బలాయుతాని పిబే త్కషాయా న్యథ దీపనాని ॥
(సు-ఉ. తృష్ణ.)

అంబాళవుపట్ట, నల్లజీడిగింజలు, చిట్టాముట్టి వీనిని సమభాగములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధని పాకము చేయవలెను. దీనిని వడియగట్టి 1 పలము మోతాదు చొప్పున పానము చేయవలెను. ఇందువలన ఆమజతృష్ణ శమించును.

80. ఆమ్రాతకాది చూర్ణము

శ్లో॥ ఆమ్రాత కామ్ర జంబూనాం త్వచ మాదాయ చూర్ణయేత్ ।
మధునా లేహయే ద్బాలం అతీసార వినాశనం ॥
(భై-ర-బాలరోగ.)

అంబాళవుపట్ట, మామిడిపట్ట, నేరేడుపట్ట, వీనిని సమభాగములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఈ చూర్ణమును 10 యవల మోతాదు చొప్పున తేనెతో గలిపి సేవించవలెను. దీనిచే బాలురకు గలుగు అతీసారము శమించును.

(22) ఆరగ్వధః, రేలచెట్టు.

81. ఆరగ్వధాది తైలము

శ్లో॥ ఆరగ్వధం ధవం కుష్ఠం హరితాలం మనశ్శిలా ।
రజనీద్వయ సంయుక్తం పచే త్తైలం విధానవిత్ ॥
ఏతే నాభ్యంజనా దేవ క్షిప్రం శ్విత్రం వినశ్యతి ॥
(భై-ర-కుష్ఠ.)

రేలపండు, ధవమను వృక్షముయొక్క పండు, చెంగల్వకోష్టు, తాళకము, మణిశిల, పసపు, మ్రానుపసపు, వీనిని సమ భాగములుగ గ్రహించి జలముతో మెత్తని కల్కముగా నూరవలెను. ఈ కల్కము 1 భాగము, తిలతైలము 4 భాగములు, జలము (పాకార్థము) 16 భాగములు వీని మూడింటి

నొకపాత్రలో చేర్చి మెల్ల మెల్లగ కలుపుచు మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది యారగ్వధాది తైల మనబడును. దీనిని అభ్యంగము చేసిన శ్విత్రకుష్ఠము (బొల్లి) శమించును. మరియు సమస్త కుష్ఠములును బోవును.

82. రెండవ ఆరగ్వధాది తైలము

శ్లో॥ ఆరగ్వధ మూలపలం కర్షద్వితయంచ శంఖచూర్ణస్య।
హరితాళస్యచ ఖరజే మూత్రప్రస్థే కటుతైలం పక్వం॥
తైలం తదిదం శంఖస్య హరితాలస్య చూర్ణితం లేపాత్।
నిర్మూలయతిచ రోమాణ్యాన్యేషాం సంభవో నైవ॥
(చ-ద-యోనిరోగ.)

రేలవేరు 1 పలము, శంఖచూర్ణము 2 తులములు, తాళకము 2 తు॥ ఈ ద్రవ్యములను జలముతో మెత్తగా నూరి 1 ప్రస్థము పరిమితిగల ఖర మూత్రమున చేర్చి, అందు ½ శరావము ఆవనూనెను గలిపి తైలపాకముచేసి వడియగట్టవలెను. కొద్దిగ శంఖచూర్ణమును, తాళకచూర్ణమును ఖల్వమునం దుంచి పై తైలముతో నూరించి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది యారగ్వధతైల మనబడును. దీనితో లేపనము చేసిన రోమము లూడిపోయి తిరిగి యా ప్రదేశమున రోమములు జనింప కుండును.

83. ఆరగ్వధాది కషాయము

(వా-సూ-అ 15.)

ఆరగ్వధాదిగణమున జెప్పబడిన ద్రవ్యము * లను సమభాగములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి కషాయము పాకము చేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను ఇందువలన కఫము, ఛర్ది, కుష్ఠము, విషమజ్వరము, కండువు, ప్రమేహము ఇవి శమించును. విశేషముగ కఫమును శమింపజేయును. దీనితో క్షాళనము చేసిన దుష్టవ్రణముల కెను శోధన మగును.

---

* ఆరగ్వధాదిగణద్రవ్యములు — ఔషధస్థానముయొక్క మొదటిభాగ మగు ఔషధ విజ్ఞానమున నైదవ యధ్యాయమును జూడుము.

84. ఆరగ్వధపంచక కషాయము

శ్లో॥ ఆరగ్వధ గ్రంథిక ముస్త తిక్తా హరీతకీభి క్వథితః కషాయః ।
సామే సశూలే కఫవాతయుక్తే జ్వరే హితో దీపన పాచనశ్చ ॥

రేలపండు, మోడి, తుంగముస్తలు, కటుకరోహిణి, కరక్కాయలు వీనిని సమభాగములుగ గ్రహించి, మెత్తగా దంచి కషాయవిధి ననుసరించి కషాయము గాచవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే శూలతో గూడి యామావస్థలోనుండు వాత కఫ జ్వరమున దీపన పాచన మేర్పడి యా జ్వరము శమించును.

(23) ఆర్ద్రకం, అల్లము.

85. ఆర్ద్రక రసాయనము

శ్లో॥ ఆర్ద్రకస్య రసే తుల్యం గుడం దత్వా చిరోషితం ।
విపచ్యావాప్నే సాంద్రే తు త్రిజాతం వ్యోష వారిదాన్ ॥
జీరకంచ వరాళంచ దీప్యకం ధనికామపి ।
సంభూయాష్టమభాగేన చూర్ణయిత్వాత్ర యోజయేత్ ॥
అవతార్య గుడాగ్రంచ మధునాపిచ యోజితం ॥
శోథఘ్నం పరమం హ్యేత దార్ద్రకస్య రసాయనం।
అగ్నిమాంద్యారుచి శ్వాస కాస పీనస శూలినాం।
గుల్మ ప్లీహాతిసారేషు సన్యాసేచ ప్రశస్యతే ॥

(ఆ-క-ద్రు-శోధ.)

అల్లపురసము 5½ ప్రస్థములు, ప్రాత బెల్లము 5½ ప్రస్థములు ఈ రెండింటిని గలిపి లేహ్యపాకము చేయవలెను. లవంగపట్ట 5 తులములు, ఏలకులు 2 తులములు, ఆకుపత్రి 5 తులములు, శుంఠి 5 తులములు, పిప్పళ్లు 5 తులములు, మిరియాలు 5 తులములు, తుంగముస్తలు 5 తులములు, జీలకర్ర 5 తులములు, లవంగాలు 5 తులములు, ఓమము 5 తులములు, ధనియాలు 5 తులములు వీటిని మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి పై లేహ్యపాకములో గలిపి యగ్నిపైనుండి క్రిందకు ఆ పాత్రను దింపవలెను. చల్లబడిన పిమ్మట

$2\frac{3}{4}$ ప్రస్థములు తేనె చేర్చి బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇట్టిది ఆర్ద్రకరసాయన మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే శోఫ, అగ్నిమాంద్యము, అరుచి, శ్వాస, కాస, పీనసము, శూల, గుల్మము, ప్లీహవృద్ధి, అతిసారము, సర్వాంగశూలము శమించును.

86. ఖండార్ద్రక లేహ్యము

శ్లో॥ విశ్వ గార్ద్రకఖండాంశ్చ సూక్ష్మాన్ పక్వాంశ్చ కారయేత్ ।
పలషోడశకం యావత్ గవ్యసర్పిషి భర్జయేత్ ॥
పలద్వాదశకే యావత్ గౌరవర్ణం భవేత్ తతః ।
చూర్ణ మావాప్య మారీచం నిష్కద్వాదశమానతః ।
కృష్ణాష్టనిష్కం తన్మూలం చతుర్నిష్కం సమావపేత్ ।
వంశాఖ్యజాతిఫలయోః త్రుటిశుంఠ్యోః పృథక్ పృథక్ ॥
చిత్రకం దశనిష్కం స్యాత్ పశ్చాత్ ఖండస్య షోడశ ।
పలాని సమ్యగాలోడ్య చుల్ల్యా ఉద్ధృత్య తత్పునః ।
ప్రాతఃకాలే చైకకర్షం.........ప్రశస్తం చామ్లపిత్తకే ॥
(బ-రా-పిత్తరోగ.)

అల్లము 16 పలములు గ్రహించి, పైనుండు త్వక్కును తొలగించి చిన్న చిన్న ముక్కలుగా నరికి, 12 పలముల నెయ్యిలో వేసి దోరగా వేయించవలెను. కలకండ 16 పలములు వేరొక పాత్రలో వేసి, అందు కొంచెము జలము (పాకార్థము) పోసి లేహ్యపాకము సిద్ధముచేసి, అందుపై భర్జితములైన యల్లపుముక్కలను చేర్చి కలుపవలెను. మిరియాలు 3 తులములు, పిప్పళ్ళు 2 తులములు, మోడి 1 తులము, వెదురుప్పు 1 తులము, జాజికాయలు 1 తులము, ఏలకులు 1 తులము, శుంఠి 1 తులము, చిత్రమూలము $2\frac{1}{2}$ తులములు ఈ ద్రవ్యములను మెత్తగా చూర్ణించి, వస్త్రగాలితము చేసి పై లేహ్యములో చేర్చవలెను. అల్లపుముక్కలను భర్జనచేయగా నడుగున మిగిలిన నేతిని గూడ నందు చేర్చి యన్నింటిని బాగుగా కలియగలుపవలెను. ఇటుల సిద్ధము చేయబడునది ఖండార్ద్రక మనబడును. దీనిని ప్రతిదినమునను ప్రాతఃకాలమున 1 కర్షము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన ఛర్ది, అరుచి, క్షయము ఇవి శమించును. అనుపాచనము గును. జాఠరాగ్ని వృద్ధి పొందును, ధాతుపుష్టి యగును.

87. ఆర్ద్రిక మాతులుంగాది లేహ్యము

శ్లో॥ ఆర్ద్రిక స్వరసం ప్రస్థం తదర్ధాంశం గుడం క్షిపేత్ ।
కుడవం బీజపూరామ్లం గాలయిత్వా విచక్షణః ।
సర్వం మందాగ్నినా పక్త్వా తత్రేమాని వినిక్షిపేత్ ।
త్రిజాతకం త్రికటుకం త్రిఫలా యానమేవచ ।
చిత్రకం గ్రంథికం ధాన్యం జీరకద్వయమేవచ ।
కర్షాంశం శ్లక్ష్ణచూర్ణంతు మేళయిత్వాతు భక్షయేత్ ॥
... ...॥

(వై-చిం-అరుచి.)

అల్లపురసము 1 ప్రస్థము, బెల్లము ½ ప్రస్థము, మాదీఫలరసము 1 కుడపము వీని నొక పాత్రలో చేర్చి మందాగ్నిచే లేహ్యపాకము చేయవలెను. లవంగపట్ట 1 తులము, ఏలకులు 1 తులము, ఆకుపత్రి 1 తులము, శుంఠి 1 తు॥ పిప్పళ్లు 1 తులము, మిరియాలు 1 తులము, కరక్కాయలు 1 తులము, తానికాయలు 1 తులము, ఉసిరికపరుగు 1 తులము, దురదగొండివేళ్లు 1 తులము, చిత్రమూలము 1 తులము, మోడి 1 తులము, ధనియాలు 1 తులము, జీలకర్ర 1 తులము, పెద్దజీలకర్ర 1 తులము వీటిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేసి పై లేహ్యములో చేర్పవలెను. పిమ్మట వీటి నన్నింటిని బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇట్లు సిద్ధము చేయబడినది ఆర్ద్రిక మాతులుంగావ లేహ్యమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అరుచి, క్షయ, కామిల, పాండు, కాస, శ్వాస, ఆధ్మానము, ఉదరము, గుల్మము, ప్లీహావృద్ధి, శూల, శోఫ ఇవి శమించును. విశేషముగ జాఠరాగ్ని వృద్ధిపొందును.

88. శుంఠ్యాది ఘృతము

శ్లో॥ శుంఠీ [illegible] లవణకాం[illegible] హింగు పౌష్కరైః ।
[illegible] చ ఘృతం.................[illegible] ॥

([illegible])

శుం[illegible] 3 తులములు, [illegible] [illegible]లములు, సైంధవలవణము 3 తు॥ [illegible] 3 తులములు, వేయించిన [illegible] 3 తులములు, పుష్కరమూలము 3 తులములు వీటిని జలముతో మెత్త[illegible] నూరి కల్కము చేయవలెను. ఈ [illegible], ఘృతము 1 ప్రస్థమును, జల[illegible] (పాకార్థము) 4 ప్రస్థములను [illegible] పాత్రలో చేర్చి మందాగ్ని చే ఘృతపాకము చేసి వడియకట్టవలెను. దీనిని [illegible] మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే పార్శ్వశూల, హృదయ [illegible], గుల్మము ఇవ్వన్నియు శమించును.

89. శుంఠ్యాది చూర్ణము

శ్లో॥ శుంఠ్యాః కర్షం గుడస్య ద్వౌ ధౌతాత్ కృష్ణతిలాత్ ఫలం।
[illegible] స్నేకత్ర సంచూర్ణ్య కోష్ణక్షీరానుయోజయేత్... ॥

(వ-గుల్మ.)

శుం[illegible] 1 తులము, బెల్లము 2 తులములు, కడిగి పొట్టుతీసిన నువ్వులు [illegible] తులములు [illegible] గ్రహించి అందు బెల్లమును తప్ప మిగిలిన ద్రవ్యములను [illegible] వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట బెల్లమును సన్నముగా [illegible] [illegible] లో బాగుగా కలియగలిసి యుంచవలెను. ఈ చూర్ణమును [illegible] మోతాదు చొప్పున గోరువెచ్చని ఆవుపాలతో సేవించవలెను. [illegible] వాతగుల్మము, వాతహృద్రోగము, అర్శస్సు, యోనిశూల, మల [illegible] ఇవ్వన్నియు శమించును.

90. నా గ ర ఘృ త ము

[illegible] [illegible] త్రిఫలా ప్రస్థం ఘృత తైలా త్తథాఢకం।
[illegible] పాకము [illegible]తత్ పిబే త్సర్వోదరాపహం॥
... ...॥

(చ-ఉదర.)

[illegible] 1 ప్రస్థము, త్రిఫలాకషాయము 1 ప్రస్థము, నెయ్యి [illegible] 1 ప్రస్థము, పెరుగుమీది జలము 4 ప్రస్థములు, పొంటి [illegible] తులములు, త్రిఫలములు 2 పలములు వీనియొక్క కల్కముచేసి,

ఇటుల నిద్రవ్యముల నన్నింటిని నేకముగా చేర్చి మంచాగ్నిచే స్నేహపాకముగా [illegible] వడియగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. [illegible] ముదరమును, కఫవాతజగుల్మమును శమించును.

91. మహౌషధాది గుటిక

శ్లో॥ మహౌషధ శివా జీర శతపుష్పా వచా త్వచాం:
త్రుటీ మధురికా హింగు [illegible] [illegible]।
యమాన్యాశ్చ లవణయోః [illegible] మరీచయోః,
పిప్పలీ టంకయోః శ్లక్ష్ణచూర్ణాని సమభాగతః॥
.........చతుర్గుణేనలి [illegible] [illegible]।
తదేవ భావయే చ్చూర్ణం [illegible] [illegible]:
గుడై ర్వరా తదాఖ్యాతా [illegible] గుటికా [illegible]।
...　　...　　...　　...　　...

([illegible])

శుంఠి, కరక్కాయలు, జీలకర్ర, శతపుష్పి, వస, [illegible], [illegible] [illegible]మధుకము, భర్జన చేయబడిన ఇంగువ, లవంగాలు, [illegible] [illegible]ము, సైంధవలవణము, బిడాలవణము, తుంగముస్తలు, [illegible], [illegible] [illegible]కణము ఈ ద్రవ్యములను సమభాగములుగ గ్రహించి, [illegible] చేయవలెను. ఈ చూర్ణమును ఖల్వమునం దుంచి, నాలుగు [illegible] [illegible] బోసి జాగ్రత్తగా నేడు దినములు మర్దించవలెను. [illegible] [illegible]ప్రమాణముగ మాత్రలను చేసి యారబెట్టవలెను. ఈ విధముగా [illegible] బడినట్టిది మహౌషధాది గుటిక యను పేర వ్యవహరింప [illegible]. [illegible] ఒక్కొక్క మాత్ర చొప్పున సేవించవలెను. ఇందువలన [illegible] [illegible] మాంద్యము, అతీసారము, అమ్లపిత్తము, విషూచిక, గ్రహణి, [illegible], [illegible] [illegible]రోగము, విలంబిక, ప్లీహావృద్ధి, జీర్ణజ్వరము, [illegible] శమించును.

92. నాగరాద్య చూర్ణము

శ్లో॥ నాగరాతివిషాముస్తం ధాతకీచ రసాంజనం ।
వత్సకత్వక్ ఫలం పాఠా బిల్వం కటుకరోహిణీ ॥
పిబేత్సమాంశం తచ్చూర్ణం సక్షౌద్రం తండులాంబునా ॥
.........నాగరాద్య మిదం చూర్ణం కృష్ణాత్రేయేణ పూజితం ॥
(భై-ర-గ్రహణీ.)

శుంఠి, అతివస, తుంగముస్తలు, ఆరెచెక్క, రసాంజనము, కొడిశపాల చెక్క, కొడిశపాల గింజలు, చిరుబొద్ది, మారేడుకాయలోని గుజ్జు, కటుక రోహిణి ఈ ద్రవ్యములను సమాంశములుగా గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఇయ్యది నాగరాద్యచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున తేనెతో కలిపి బియ్యపుకడుగు అనుపానమున సేవించవలెను. దీనిచే పిత్తజగ్రహణి, రక్తజగ్రహణియు శమించును.

93. శుంఠీఖండము

శ్లో॥ శుంఠీచూర్ణస్య కుడవం ఖండప్రస్థం సమావపేత్ ।
దత్వా ద్విపలం సర్పిః క్షీరప్రస్థద్వయే పచేత్ ॥
లేహ్యేఽవతారితే దద్యాత్ ధాత్రీ ధాన్యక ముస్తకం ।
అజాజీ పిప్పలీ వాంశీ త్రిజాతం కారవీ శివా ॥
త్రికార్షిక మరిచం నాగం షణ్మాషంతు పృథక్ పృథక్ ।
పలత్రయంచ మధునః శీతీభూతే ప్రదాపయేత్ ॥
తతో మాత్రాం ప్రయుంజీత ....॥
(భై-ర-అమ్లపిత్త.)

శుంఠిచూర్ణము 1 కుడుపము, కలకండ 1 ప్రస్థము, నెయ్యి 2 పలముల [illegible], పాలు 2 ప్రస్థములు [illegible] గ్రహించి, తొలుత [illegible] పాలను [illegible] లేహ్యపాకము [illegible] వలెను. ఉసిరికె వరుగు $\frac{3}{4}$ తులము, ధనియాలు $\frac{3}{4}$ [illegible] [illegible] $\frac{3}{4}$ [illegible] $\frac{3}{4}$ తు[illegible] పిప్పళ్ళు $\frac{3}{4}$ తులము, [illegible] చన $\frac{3}{4}$ [illegible] లవంగపట్ట, $\frac{3}{4}$ [illegible], ఏలకులు $\frac{3}{4}$ తులము, ఆకుపత్రి $\frac{3}{4}$ తులము, నల్లజీలకర్ర $\frac{3}{4}$ తులము, కరక్కాయలు $\frac{3}{4}$ తులము, మిరియాలు 6 మాషములు,

నాగకేసరాలు 6 మాషములు ఈ ద్రవ్యములను మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి, ఈ చూర్ణమును, పై శుంఠి చూర్ణమును అందు కలుపవలెను. పిమ్మట నెయ్యిని గూడా చేర్చి బాగుగా కలుపవలెను. ఇట్లు కలిపిన పిమ్మట నందు తేనె 3 పలములు చేర్చి, మారిమోక సారి కలియబెట్టవలెను. ఇయ్యది శుంఠీఖండమని చెప్పబడును. దీనిని 1 తులము మోతాదుగా సేవించవలెను. ఇందువలన ఆమ్లపిత్తము, శూల, హృల్లాసము, ఛర్ది, ఆమ వాతము ఇవి శమించును.

94. సౌ భా గ్య శుం ఠి

శ్లో॥ త్రికటు త్రిఫలా ధ్యాంక జీరకం ద్వయ జాఘ్నకం ।
కుష్ఠాజమోదా లోహాభ్రం వ్యాఘ్రీ కట్ఫల ముస్తకం ॥
ఏలా జాతీఫలం మాంసీ పత్రం తాలీస కేసరం ।
గంధమాత్రా శఠీ యష్టి లవంగం రక్తచందనం ॥
ఏతాని సమభాగాని శుంఠీ చూర్ణంతు తత్సమం ।
సితా ద్విగుణితా తత్ర గవ్యక్షీరం చతుర్గుణం ॥
తోలప్రమాణం దాతవ్యం దుగ్ధేనాపి జలేనవా ॥
...　...　...　...　... ॥

(వై-ర-ఆమ్లపిత్త.)

శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, కరక్కాయలు, తానికాయలు, ఉసిరిక కాయలు, గుంటకలగర, జీలకర్ర, నల్లజీలకర్ర, ధనియాలు, చంగల్వకోష్టు, ఓమము, లోహభస్మ, అభ్రకభస్మ, కర్కాటకశృంగి, కాయఫలచెక్క, తుంగముస్తలు, ఏలకులు, జాజికాయలు, జటామాంసి, ఆకుపత్రి, తాళిసపత్రి, నాగకేసరాలు, గంధమాత యను ద్రవ్యము, కచోరాలు, మధుయష్టి, లవంగాలు, రక్తచందనము, ఇవి అన్నియు ఒక్కొక్క తులము చొప్పున ఇటుల గ్రహించి, లోహ అభ్రకములు తప్ప మిగిలిన ద్రవ్యములను మెత్తగా దంచి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నా లోహాభ్రకములు నందు గలిపి మొత్తము చూర్ణమునకు సమముగ (అనగా, 28 తులముల శుంఠిచూర్ణము గ్రహించి ఈ రెండు చూర్ణముల నేకముగా కలిపి యుంచవలెను. 112 తుల ముల చక్కెరను 8½ ప్రస్థముల ఆవుపాలలో గలిపి లేహ్యపాకము చేసి

అందు పై చూర్ణమును బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది సౌభాగ్యశుంఠి యనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున ఆవుపాలతో గాని, జలముతో గాని సేవించవలెను. ఇందువలన అమ్లపిత్తము, అరుచి, శూల, హృద్రోగము, కంఠదాహము, హృదయదాహము, శిరశ్శూల, మందాగ్ని, హృచ్ఛూల, పార్శ్వశూల, కుక్షిశూల, వస్తిశూల, గుదశూల, ఇయ్యవి శమించును. విశేషముగ అమ్లపిత్తము శమించును. బలమును పుష్టిని గలిగించును.

95. శుంఠీఘృతము

శ్లో॥ విశ్వౌషధస్య గర్భేణ దశమూలజలే శృతం ।
ఘృతం నిహన్త్యా చ్ఛ్వయథుం గ్రహణీ సామతామయం ॥
... ... ॥

(చ, ద, గ్రహణీ.)

శుంఠీకల్కము 1 భాగము, దశమూలద్రవ్యముల * కషాయము 16 భాగములు, నెయ్యి 4 భాగములు ఇటుల నీ మూడింటిని ఒక పాత్రలో చేర్చి మందాగ్నిచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది శుంఠీఘృతమని వ్యవహరింపబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే ఆమసహితమైన గ్రహణి, శోథ, పాండు, ప్లీహవృద్ధి, కాసము, జ్వరము ఇవి శమించును.

96. నాగరాది కషాయము

శ్లో॥ నాగరాతివిషాముస్తైః.........
తృష్ణాతీసార శూలఘ్నం పాచనం దీపనం లఘు ॥

(చ, ద, అతీసా.)

శుంఠి, అతివస, తుంగముస్తములు వీటిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి కషాయము సిద్ధము చేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే అతీసారము తృష్ణ, శూల శమించును. ఆమపాచనము, అగ్నిదీపనమును అగును.

---

* దశమూలద్రవ్యములు—ఔషధ స్థానముయొక్క మొదటి భాగమున ఔషధవిజ్ఞానమున రెండవ యధ్యాయమున జూడుము.

(24) ఇంగుదీ, గారచెట్టు.

(దీనిని గురించి ప్రత్యేకముగ యోగములు లేవు.)

(25) ఇంద్రవారుణీ, చేదుపుచ్చ.

97. ఇంద్రవారుణ్యాది యోగము

శ్లో॥ ఇంద్రవారుణికా మూలం తైలపుష్కరజం తథా ।
సమ్మర్ద్య్యచ సగోదుగ్ధం పిబే జ్జన్తుః కరండకే ॥

(గ, ని, వృద్ధి).

చేదుపుచ్చవేళ్లు, పుష్కరమూలము వీనిని సమభాగములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణమును ఖల్వమునం దుంచి అందు తిలతైలమును (కావలసినంత) చేర్చి మెత్తగా నూరి 1 కర్ష ప్రమాణమున గుటికలను జేయవలెను. ఈ గుటికలను ఆవుపాలతో సేవింపవలెను. దీనిచే కరండకమను వృద్ధి రోగము శమించును.

98. ఇంద్రవారుణికాది చూర్ణము

శ్లో॥ ఇంద్రవారుణికా సూతం దేవదారు కటుత్రయం ।
శర్కరా సహితం ఖాదే చ్ఛ్వాస కాస హరం పరం ॥

(బృ, ర, శ్లేష్మరోగ.)

చేదుపుచ్చవేళ్లు, రసభస్మ, దేవదారు, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు ఈ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి, అందు రసభస్మ తప్ప మిగతా ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను, పిమ్మట నందు రసభస్మను చేర్చి, ఈ మొత్తము చూర్ణమునకు ద్విగుణముగా చక్కెరచూర్ణమును గలిపి యుంచవలెను. ఇయ్యది యింద్రవారుణకాది చూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున తేనె మున్నగు ననుపానములతో సేవించవలెను. దీనిచే శ్వాసయు, కాసయును శమించును.

99. ఇంద్రవారుణికాది గుటిక

శ్లో॥ ఇంద్రవారుణికామూలం మాగధీ గుడ సంయుతం।
భక్షయేత్కర్షమాత్రాంతు స్కంధవాతహరం భవేత్ ॥
(వై-చి-వాతరోగ.)

చేదుపుచ్చవేళ్లు, పిప్పళ్ళు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణమునకు ఖల్వమునం దుంచి అందుకు ద్విగుణముగా బెల్లమును చేర్చి మెత్తగా నూరించి 1 కర్ష ప్రమాణమున గుటికలను చేయవలెను. ఒక్కొక్క గుటిక చొప్పున సేవించవలెను. దీనిచే స్కంధవాతము శమించును.

100. ఇంద్రవారుణ్యాది చూర్ణము

శ్లో॥ ఇంద్రవారుణికా మూలం కటుత్రయ సమన్వితం।
నరోఽంబునా హరేత్పీతం శూల మత్యంతదుస్సహం॥
(వై-చిం-శూల.)

చేదుపుచ్చవేళ్ళు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా దంచి వస్త్రగాళితము చేయవలెను. ఈ చూర్ణమును తులమును మోతాదు చొప్పున గోరువెచ్చని జలముతో సేవించవలెను. దీనిచే నత్యంత కష్టసాధ్యమగు శూల గూడ శమించును.

(26) ఇక్షుః, చెఱకు.

101. గుడ కూష్మాండకము

శ్లో॥ కూష్మాండకాత్ పలశతం సుస్విన్నం నిష్కులీకృతం।
ప్రస్థంచ ఘృతతైలస్య తస్మిం స్తప్తే నిధాపయేత్ ॥
త్వక్పత్రే ధాన్యక వ్యోష జీరకైలాద్వయానలం।
గ్రంథికం చవ్య మాతంగ పిప్పలీ విశ్వభేషజం॥
శృంగాటకం కశేరుంచ ప్రలంబం తాలమస్తకం।
చూర్ణీకృతం పలాంశంచ గుడస్య తులయా పచేత్ ॥

శీతీభూతే పలాన్యష్టౌ మధునః సంప్రదాపయేత్ ॥
... ... ॥
గుడకూష్మాండకం ఖ్యాత మశ్విభ్యాం సముదాహృతం ।
ఖండ కూష్మాండవ త్ప్రోక్తం స్విన్నకూష్మాండకద్రవః ॥

బూడిదగుమ్మడికాయలోని గుజ్జు 100 పలములు గ్రహించి అందలి జల మంతయు బయటకు వచ్చునట్లు గట్టిగా పిండవలెను. పిమ్మట నొక యినుప బాణలిలో ½ ప్రస్థము నెయ్యిని, ½ ప్రస్థము తిలతైలమును జేర్చి యా పాత్రను పొయ్యిమీద నుంచి మందాగ్నిచే నెయ్యిని మరుగునట్లు పాకము చేయవలెను. తరువాత నా కూష్మాండ పిష్టమును నందు చేర్చి దర్వితో కలియబెట్టుచు నెర్రని వర్ణము వచ్చువరకు భర్జనచేసి యా పాత్రను క్రిందకు దింపవలెను. కూష్మాండము లోని గుజ్జును పిండగా వచ్చిన జలము 4 ప్రస్థములు వేరొక పాత్రలో బోసి యందు పరిశుభ్రమైన బెల్లము 100 పలములు చేర్చి లేహ్యపాకము చేసి అందు పై భర్జిత కూష్మాండపిష్టమును జేర్చి బాగుగా కలియబెట్టి నిప్పులమీద నుండి క్రిందకు పాత్రను దించి, అంగు లవంగపట్ట, ఆకుపత్రి, ధనియాలు, మిరియాలు తెల్లజీలకర్ర, నల్లజీలకర్ర చిన్నయేలకులు, పెద్దయేలకులు, చిత్రమూలము, మోడి, చవ్యము, గజపిప్పలి, శొంఠి, తుంగముస్తలు, భద్రముస్తలు, తాటిమొలకలు, తాటిమొవ్వు వీనిని ఒక్కొక్క పలము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాలితము చేసి పై లేహ్యములో కలుపవలెను. అది చల్లబడిన పిమ్మట తేనె 8 పలములు చేర్చి, అన్నింటిని మరియొకసారి బాగుగాకలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది గుడ కూష్మాండక మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన మిగుల వాజీకరణ మేర్పడును. వాతపిత్త కఫములు శమించును. జాఠరాగ్ని వృద్ధిపొందును. కృశులకు బృంహణమగును. క్షయము, కాసము, శ్వాస, జ్వరము, హిక్క, ఛర్ది, అరుచి మున్నగు వ్యాధులు శమించును.

102. గుడపిప్పలి

శ్లో॥ విడంగం త్ర్యూషణం కుష్ఠం హింగు లవణపంచకం ।
త్రికణ్టకం ఫేనకం వహ్నిః శ్రేయసీ చోపకుంచికా ॥
తాళప్రష్టోద్భవం క్షారం నాడ్యా కూష్మాండకస్యచ ।
అపామార్గస్య చించాయాః చూర్ణాని చిక్కణానిచ ॥

సర్వచూర్ణసమం దేయం చూర్ణ మత్ర కణోద్భవం।
ఏతస్మా ద్ద్విగుణా చ్చూర్ణాత్ పురాణో ద్విగుణో గుడః ॥
మర్దయిత్వా దృఢే పాత్రే మోదకా నుపకల్పయేత్ ।
భక్షయే దుష్ణతోయేన ప్లీహానం హన్తి దుస్తరం ॥
... ... ॥
అశ్విభ్యాం నిర్మితా శ్రేష్ఠా బాలానాం గుడపిప్పలీ ॥
(భై-ర-ప్లీహ-యకృత్తు.)

వాయువిడంగాలు, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, చంగల్వకోష్టు, పొంగించిన యింగువ, సాముద్రలవణము, సైంధవ లవణము, సౌవర్చలవణము, బిడాలవణము, కాచలవణము, యవక్షారము, సర్జక్షారము, టంకణక్షారము, సముద్రఫేనము, చిత్రమూలము, కరక్కాయలు, నల్లజీలకర్ర, తాటిపువ్వుల (తాటిగులకలు)క్షారము * బూడిదగుమ్మడితీగ క్షారము, ఉత్తరేణిక్షారము, చింతచెక్కక్షారము ఈ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి, అందు క్షారములు, లవణములు తప్ప మిగిలిన వానిని మెత్తగా దంచి, వస్త్రగాళితము చేసి యుంచవలెను. క్షారలవణసహితముగా నీ చూర్ణముయొక్క మొత్తమునకు సమముగా పిప్పళ్ళను చూర్ణించి యన్నింటి నేకముగా కలుపవలెను. పిమ్మట నీ చూర్ణ సముదాయమునకు ద్విగుణముగా పాతబెల్లమును గ్రహించి, వీటి నన్నింటి నొక రోటిలో వేసి బాగుగా కలిసియుండునట్లు కుమ్మవలెను తగినంత

* తాటిపువ్వులక్షారము—ఎండిన తాటి గులకలను గ్రహించి, చిన్న చిన్న ముక్కలుగా నరకవలెను. పిమ్మట నొక భాండమును పొయ్యిమీద నుంచి అందు కొద్దిగా నా ముక్కలను వేసి గాఢాగ్నిచే పాకము చేయవలెను. భాండములోని ముక్క లన్నియు నగ్నితో సమానమైన వర్ణము దాల్చిన వెంటనే తిరిగి మరికొన్ని ముక్కలను జేర్చవలెను ఇటులనే ఆ ముక్కల నన్నింటిని దగ్ధము చేసి, సాంగశీతలముగ నందలి బూడిదను తీసికొని, దీనిని మొత్తమునకు 16 రెట్లుండునట్లు జలమును గ్రహించి వేరొక పాత్రలో నీ రెంటిని కలిపి యొక రాత్రి యుంచవలెను. మరునాడు పైని తేరిన నీటిని వడియగట్టి దానిని ఇగరకాచవలెను. ఇటుల పాకము చేయగా చివరకు పాత్రలో భస్మ వంటి పదార్థము గానుపించును. ఇదియే తాళపుష్పక్షార మనబడును, ఇటులనే మిగిలిన క్షారముల నన్నింటిని సిద్ధము జేయవలెను.

నీ పిష్టమును ఖల్వమునం దుంచి మృదువుగా నూరి యుంచవలెను. ఇట్టుల సిద్ధము చేయబడినట్టిది గుడపిప్పలి యని చెప్పబడును దీనిని ½ తులము మోతాదు చొప్పున నుష్ణజలానుపానముతో సేవించవలెను. ఇందువలన ప్లీహవృద్ధి, యకృద్వృద్ధి, గుల్మము, జీర్ణజ్వరము, శోథ, కాస యివి శమించును.

103. గుడభల్లాతకము

శ్లో॥ భల్లాతక సహస్రే ద్వే జలద్రోణే విపాచయేత్ ।
పాదశేషే రసే తస్మిన్ పచేద్ గుడతులాం భిషక్ ॥
భల్లాతక సహస్రార్ధం ఛిత్వా తత్రైవ దాపయేత్ ।
సిద్ధేఽస్మిం స్త్రిఫలావ్యోష యమానీ ముస్త సైంధవం ॥
కర్షాంశ సమ్మితం దద్యా త్త్వగేలాపత్రకేసరం ।
ఖాదే దగ్నిబలాపేక్షీ ప్రాతరుత్థాయ మానవః ॥
...   . ॥
గుడభల్లాతకో హ్యేష శ్లేష్మ శ్వాసాన్యవికారిణాం ॥

(చ-వ-అర్శస్సు.)

శుద్ధిచేయబడిన నల్లజీడిగింజలను * 2000 గ్రహించి, అందు ఒక్కొక్క గింజను రెండు రెండు ముక్కలుగా నరికి 16 ప్రస్థముల జలము నందు వేసి నాలవ భాగము మిగులువరకు కషాయము గాచవలెను. పిమ్మట దీనిని వడియగట్టి అందు 100 పలములు బెల్లమును జేర్చి లేహ్యపాకము చేయవలెను. 500 శుద్ధిచేసిన నల్లజీడిగింజలను మెత్తగ వెన్నవలె నూరి, ఈ పిష్టమును పై పాకములో జేర్చవలెను. మరియు, కరక్కాయలు, తాని కాయలు, ఉసిరికకాయలు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, ఓమము, తుంగ

---

* నల్లజీడిగింజలను శుద్ధిచేయు విధానము — జీడిగింజల నొక వస్త్ర ఖండమున వదులుగా మూటగట్టి, నీటికి అత్యంతము సమీపముగా నుండు నేలలో పాతి మూడు దినము లుంచవలెను. పిమ్మట నా గింజలను దీసి ఇటుకరాయిని మెత్తగా చూర్ణించి, ఈ చూర్ణముతో వాటిని బాగుగా మర్ది శుద్ధోదకముచే కడిగి యారబెట్టవలెను. ఇట్టుల చేయుటచే నయ్యవి పరిశుద్ధము లగును.

ముస్తలు, సైంధవలవణము, లవంగపట్టి, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, ఈ ద్రవ్యముల నొక్కొక్క తులము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేసి దీనిని గూడ పై పాకములో చేర్చవలెను. పిమ్మట వీని నన్నింటిని బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టి గుడభల్లాతకమని చెప్పబడును. దీనిని తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అర్శోవ్యాధి, కుష్ఠము, కామిల, ప్రమేహము, గ్రహణి, గుల్మము, పాండువు, ప్లీహవృద్ధి, శోఫ, క్రిమిరోగము, భగందరము నశించును. విశేషముగ అర్శోవ్యాధియందు హితము.

104. న వ మం డూ ర ము

శ్లో॥ విడంగం చిత్రకం చవ్యం త్రిఫలా త్ర్యూషణానిచ ।
నవభాగాని చైతాని లోహ కిట్ట సమానిచ ॥
గోమూత్రేం ద్విగుణం దత్వా మూత్రాద్విక గుడాన్వితం ।
శనైః మృద్వగ్నినా పక్త్వా సుసిద్ధం పిండతాం గతం ।
స్నిగ్ధే భాండే వినిక్షిప్య భక్షయేత్ కోలమాత్రయా ।
ప్రాగ్భక్త మధ్యాంతః త్రిషు చైవ భోజనస్య ప్రయోజితం ॥
వినాశ ఉయం శమయ త్యాశు పక్తిశూలం సుదారుణం ।
... ... ॥
పక్తిశూలాంతకో హ్యేష గుడో మండూరసంజ్ఞకః ॥
(భై-ర-శూల.)

వాయువిడంగాలు, చిత్రమూలము, చవ్యము, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికకాయలు, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, ఇవి యన్నియు నొక్కొక్క పలము చొప్పున, శుద్ధిచేయబడిన మండూరము 9 పలములు తీసుకొని గ్రహించి, ఇందు మండూరము తప్ప మిగిలిన ద్రవ్యములను మెత్తగా దంచి, వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణమును ఖల్వమునందుంచి అందు మండూరమును చేర్చి బాగుగా కలియనూరవలెను. పిమ్మట నొక పాత్రయందు 36 పలముల గోమూత్రమును బోసి అందు 18 పలములు బెల్లమును చేర్చి మెల్లగానే పాకము చేయవలెను. బెల్లము కరిగి చక్కగా ద్రవీభావమును పొందినపుడు ఆ పాకములో పై చూర్ణమును చేర్చి దర్వితో కలియు

ట్టుచుండవలెను. పాకము గట్టిపడిన వెంటనే ఆ పాత్రను పొయ్యిమీద నుండి క్రిందకు దించి, కొంచెము వేడిగ నున్నప్పుడే చేతికి కొంచెము నెయ్యి పూసికొని త్వర త్వరగా రేగుగింజ పరిమాణమున గుటికలను జేయవలెను. ఈయుల విధము చేయబడినట్టిది గుడమండూరము (లేక) తారామండూరము అని చెప్పబడును. దీనిని ఒక్కొక్క మాత్ర చొప్పున భోజనముయొక్క ఆదియందు గాని, మధ్యయందు గాని, అంతమునందు గాని యుష్ణోదకాను పానముతో సేవించవలెను. ఇందువలన పరిణామశూల శమించును. మరియు, కామిల, పాండు, శోఫ, అగ్నిమాంద్యము, అర్శస్సు, గ్రహణి, కృమి, గుల్మము, ఉదరము, అమ్లపిత్తము, స్థౌల్యము గూడ శమించును. ఈ యౌషధ మును సేవించునప్పుడు శుష్కశాకములను, విదాహికరవస్తువులను, అమ్లరస మును, కటురసమును వర్జింపవలెను.

105. గుడాదివటిక

శ్లో॥ గుడాత్ఫలత్రితయం గ్రాహ్యం శృంగబేర పలత్రయం।
శృంగబేర సమా కృష్ణా లోహకిట్ట తిలత్రయః పలం॥
చూర్ణమేతత్సముద్దిష్టం సర్వశ్వయథు నాశనం॥ (భా-ప్ర-శోఫ.)

బెల్లము 3 పలములు, శొంఠి 3 పలములు, పిప్పళ్ళు 3 పలములు, శుద్ధి చేయబడిన మండూరము 1 పలము, నువ్వులు 1 పలము ఇవియల గ్రహించి, అందలి మండూరము, బెల్లము తప్ప మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి, వస్త్రగాలితము చేయునది. పిమ్మట నీ చూర్ణమును ఖల్వమునం దుంచి, అందు మండూరమును బెల్లమును జేర్చి చక్కగా మర్దించవలెను. పిమ్మట నా పిష్టమును 5 గురుల పరిమితిని మాత్రలు జేసి యుంచవలయును. ఇయ్యది గుడాదివటిక యనబడును. ఒక్కొక్క మాత్రచొప్పున దీనిని సేవింప వలయును. ఇందువలన సమస్త శోఫలును శమించును.

106. గుడాష్టకము

శ్లో॥ త్రివృత్ ప్రస్థ ... కణాపథ్యా పలం పలం।
... గుడేన సహ మోదకం॥
... ...॥ (...-శ-సిం.)

తెగడ 1 పలము, నాగదన్తీమూలము 1 పలము, పోడి 1 పలము, పిప్పళ్ళు 1 పలము, కరక్కాయలు 4 పలములు, శుంఠి 4 పలములు, బెల్లము 4 పలములు ఇటుల గ్రహించి, ఇందలి బెల్లము తప్ప మిగిలిన ద్రవ్యములను మెత్తగా దంచి వస్త్రగాళితము చేయవలయును. పిమ్మట నీ చూర్ణమును బెల్లమును గలిపి ఖల్వముునందు చక్కగా కలియమర్దించి చిన్న చిన్న మోదకములుగా చేయవలయును. ఇటుల సిద్ధము చేయబడినట్టిది గుడాష్టక మనబడును. దీనిని 20 యవలు మొదలు ½ తులమువరకు మోతాదు చొప్పున గోరువెచ్చగానుండు జలముతో సేవించవలయును. ఇందువలన అజీర్ణము, మలబంధము మున్నగునవి శమించును.

107. ఖండకాద్యవలేహము

శ్లో॥ శతావరీ ఛిన్నరుహా వృషముండి తికా బలాః ।
తాలమూలీచ గాయత్రీ త్రిఫలాయా స్త్వచ స్తథా ॥
భార్జీకా పుష్కరమూలంచ పృథక్ పంచ పలానిచ ।
జలద్రోణే విపక్తవ్యం అష్టభాగావశేషితం ।
పలద్వాదశకం దేయం కౌన్తలోహస్య చూర్ణితం ।
దివ్యౌషధ హతస్యాపి మాక్షికస్య హతస్యవా ॥
ఖండతుల్యం ఘృతం దేయం పలంషోడశకం బుధైః ॥
పచే త్తామ్రమయే పాత్రే గుడపాకో మతో యథా ।
ప్రస్థార్ధం మధునో దేయం శుభాశ్మజతుకం త్వచం ॥
శృంగీ విడంగం కృష్ణాచ శుంఠీ జాతీఫలం పలం ,
త్రిఫలాం ధాన్యకం పత్రం ద్వ్యక్షం మరిచ కేసరం ॥
చూర్ణం దత్వా సుమధితం స్నిగ్ధే భాండే నిధాపయేత్ ।
యథాకాలం ప్రయుంజీత బిడాలపదకం తతః ॥
గవ్యక్షీరానుపానంచ సేవ్యో మాంసరసః పయః ।
గుడవృష్యానుపానాని స్నిగ్ధమాంసాదిబృంహణం ॥
... ... ॥
త్రికరం లాఘవకరం ఖండకాద్యం ప్రకీర్తితం ॥

(భై-ర-రక్తపిత్తం)

పిల్లిపీచరగడ్డలు, తిప్పతీగె, అడ్డసరపువేళ్లు, పొడతెరము, చిట్టాముట్టి, నేలతాడిదుంపలు, చండ్రచేవ, కరక్కాయల బెరడు, తానికాయ బెరడు, ఉసిరికవలుపు, గంటు భారంగి, పుష్కరమూలము, ఇవన్నియు 5 పలముల చొప్పున ఇటుల గ్రహించి, వీటిని మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 2 ప్రస్థములు మిగులువరకు కషాయము కాచి వడియ గట్టవలెను. ఈ కషాయమును వేరొక పాత్రలో బోసి, అందు 12 పలములు కాన్తలోహభస్మము (మణిశిల సంయోగముచే మారితమైనట్టిది గాని, స్వర్ణమాక్షికము యొక్క సంయోగముచే మారితమైనట్టిది గాని); 16 పలములు కలకండను, 16 పలములు ఘృతమును జేర్చి, యీ పాత్రను పొయ్యిమీద నుంచి, మందాగ్నిచే లేహ్యపాకము చేయవలెను. పిమ్మట నందు, వెదురుప్పు 1 పలము, గోమూత్రశిలాజిత్తు 1 పలము, లవంగపట్ట 1 పలము, కర్కాటక శృంగి 1 పలము వాయువిడంగములు 1 పలము, పిప్పళ్లు 1 పలము, శుంఠి 1 పలము, జాజికాయలు 1 పలము, కరక్కాయలు $\frac{1}{2}$ పలము, తానికాయలు $\frac{1}{2}$ పలము, ఉసిరికకాయలు $\frac{1}{2}$ పలము, ధనియాలు 1 పలము, ఆకుపత్రి $\frac{1}{2}$ పలము, మిరియాలు $\frac{1}{2}$ పలము, నాగకేసరములు $\frac{1}{2}$ పలము ఇటుల గ్రహించి, ఈ ద్రవ్యములను మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి పై పాకములో చేర్చి బాగుగా కలుపవలెను. అది చల్లబడిన పిమ్మట నందు తేనె అరప్రస్థము చేర్చి మరియొకసారి యన్నింటిని బాగుగా కలియ గలిపి స్నిగ్ధభాండములోనికి దాని నంతను గ్రహించి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది ఖండకాద్యవలేహమని వ్యవహరింపబడును. ఇదియే ఖండకాద్యలేహమని కూడ జెప్పబడును. దీనిని దేశకాలబలాదుల ననుసరించి 1 తులమువరకు మోతాదు చొప్పున ఆవుపాలతో గాని, మాంసరసముతో గాని సేవించవలెను. మరియు దీని సేవనయందు గురువుగను, వృష్యముగను, స్నిగ్ధముగను, మాంససహితముగను, క్షీరసహితముగను నుండు ఆహారము భుజించుచుండవలెను. బృంహణముగనుండు పదార్థములెల్ల ఇందు హితములైనవి. ఇందువల్ల రక్తపిత్తము, క్షయము, కాసము, పరిణామశూల, వాతరక్తము, ప్రమేహము, శీతపిత్తము, వాన్తి, క్లమము, శోఫ, పాండు, కుష్ఠము, ప్లీహవృద్ధి, ఆనాహము, రక్తస్రావము, అమ్లపిత్తము ఇవి శమించును. మరియు నీ యౌషధము నేత్రములకు హితమైనది. బృంహణము, వృష్యము, అగ్నిదీప్తికరము, శరీరలాఘవకరమును అగును.

103. ఖండకూష్మాండావలేహము

శ్లో॥ పురాణం పీన మాదాయ కూష్మాండస్య ఫలం బృహత్ ।
తద్బీజాధార బీజత్వక్ శిరాశూన్యం సమాచరేత్ ॥
తత స్తస్య తులాం నీత్వా పచే జ్జలఘటాద్వయే ।
తస్మి న్నీరే ఉర్ధశిష్టేతు యత్నతః శీతలీకృతే ॥
తాని కూష్మాండఖండాని పీడయే ద్దృఢవాససా ।
యత్నత స్తజ్జలం నీత్వా పునఃపాకాయ ధారయేత్ ॥
కూష్మాండః శోషయే ద్ఘర్మే తామ్రపాత్రే వినిక్షిపేత్
క్షిప్త్వా తత్ర ఘృతప్రస్థం కూష్మాండం తేన భర్జయేత్ ॥
మధువర్ణం తదాలోక్య తజ్జలం తత్ర నిక్షిపేత్ ।
సితాయాశ్చ తులాం తత్ర క్షిప్త్వా తల్లేహవ త్పచేత్ ॥
సుపక్వే పిప్పలీ శుంఠీ జీరాణాం ద్విపలే పృథక్ ।
పృథక్ పలార్ధం ధాన్యాకం పత్రైలా మరిచ త్వచం ।
చూర్ణ మేషాం క్షిపే త్తత్ర ఘృతార్ధ క్షౌద్ర మావపేత్ ॥
ఏత త్పలమితం ఖాదే దథవాగ్నిబలం యథా ॥
ఖండకూష్మాండ లేహోఽయం రక్తపిత్తంచ నాశయేత్ ॥
... ... ॥

(భా-ప్ర-రక్తపిత్త.)

పాతదియు, పెద్దదియు నైన బూడిదగుమ్మడికాయను గ్రహించి, దానిని ముక్కలుగా గోసి యందుండు గింజల కాధారమైన గుజ్జును, గింజలను, ఈనెలను పైనుండు తోలును తొలగించి, మిగిలిన భాగమును తిరిగి చిన్న చిన్న ముక్కలుగా గోయవలెను. వీనిని 100 పలములు తీసి కాని, 200 పలముల జలమునందు వేసి 100 పలములు జలము మిగులు వరకు పాకము చేయవలెను. చల్లబడిన పిమ్మట నా ముక్కలను గుడ్డలో వేసి బలముగా పిండి, యందలి ద్రవమును వేరుపరచి యుంచవలెను. ఆ కూష్మాండ ఖండములను ఎండలో నారబెట్టి, యొక రాగిపాత్రయందు ఘృతము నొక ప్రస్థము చేర్చి, దానిని పొయ్యిమీదనుంచి కాంచె నని మగుచున్న ఘృతమందు ఆ యారిన ముక్కలను పోసి తేనెవర్ణము వచ్చువరకు భర్జన చేయవలెను. పిమ్మట వేరొక పాత్రలో పై కూష్మాండజలమును పోసి, అందు

కలకండ 100 పలములు చేర్చి లేహ్యపాకము చేసి అందుపై భర్జితకూష్మాండ మును జేర్చి బాగుగా కలియబెట్టవలెను. తరువాత, పిప్పళ్ళు 2 పలములు, శుంఠి 2 పలములు, జీలకర్ర 2 పలములు, ధనియాలు 2 తులములు, ఆకుపత్రి 2 తులములు, ఏలకులు 2 తులములు, మిరియాలు 2 తులములు, లవంగపట్ట 2 తులములు, ఇటుల గ్రహించి, వీనిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేసి, పై పాకము నందు జేర్చి బాగుగా కలియబెట్టి క్రిందకు ఆ పాత్రను దింపవలెను. చల్లబడిన పిమ్మట నందు తేనె అరప్రస్థము చేర్చి తిరిగి యా పాక మును మరియొకసారి కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది ఖండకూష్మాండావలేహమని చెప్పబడును. దీనిని 1 తులము మొదలు 4 తుల ముల వరకు మోతాదు చొప్పున గాని, అగ్నిబలము ననుసరించి మోతాదును కల్పించుకొని గాని సేవించవలెను. ఇందువలన రక్తపిత్తము, పిత్తజ్వరము, తృష్ణ, దాహము, ప్రదరము, కార్శ్యము, వాన్తి, కాసము, శ్వాసము, హృద్రోగము, స్వరభేదము, క్షతక్షయము ఇవి శమించును. మరియు బృంహ ణమును, బలవృద్ధియు నగును.

109. ఖండపిప్పలి

శ్లో॥ కణాచూర్ణస్య కుడవం షట్పలం హవిష స్తథా,
శతావరీ రసస్యాష్టౌ పలాన్యత్ర ప్రదాపయేత్ ॥
ఖండప్రస్థం సమాదాయ క్షీర ప్రస్థద్వయే పచేత్ ॥
త్రిజాత ముస్త ధాన్యాక శుంఠీ వాంశీ ద్విజీరకం ।
అభయామలకంచైవం చూర్ణం ద్వాదశ మాషకం ।
తదర్ధం మరిచం చూర్ణం సారం ఖదిర మేవచ ॥
పలత్రయంచ మధునః శీతీభూతే ప్రదాపయేత్ ।
తతో మాత్రాం ప్రయుంజీత అమ్లపిత్తనివృత్తయే ॥
........................ఖండపిప్పలికో మతః ॥

(భై-ర-అమ్లపిత్త.)

పిప్పళ్ళు 4 పలములు గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేసి యుంచవలెను. ఒక పాత్రలో పిల్లిపీచరవేళ్ళ స్వరసము 8 పలములు పోసి అందుపై పిప్పలిచూర్ణమును, 6 పలముల ఘృతమును, 1 ప్రస్థము కల

కండను, - భాగములు అవ్వపాలను జేర్చి మెల్లగా కలియబెట్టుచు మందాగ్నిచే లేహ్యపాకము చేయవలెను. పిమ్మట లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, తుంగముస్తలు, ధనియాలు, శొంఠి, వెదురుప్ప, తెల్లజీలకర్ర, పెద్ద జీలకర్ర, కరక్కాయలు, ఉసిరికపప్పు ఇవి యన్నియు ఒక్కొక్కటి ౧ తు॥ల చొప్పునను మిరియాలు 5 మాషములు, చండ్రిసారము 6 మాషములు ఇటుల గ్రహించి, వీనిని మెత్తగా నూరించి, వస్త్రగాళితము చేసి, ఈ చూర్ణమును పై పాకములో కలిపి, పాక చల్లబడిన పిమ్మట తేనె 8 పలములు చేర్చి మరియొకసారి బాగుగా కలియబెట్టి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టి ఖండపిప్పలీ యనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. దీనివలన అమ్లపిత్తము, శూల, అరుచి, హృల్లాసము (ఓకరింపు), వాంతి యివి నివారించును. జాఠరాగ్ని వృద్ధిపొందును. హృదయమునకు హితమగును.

110. ఖండశుంఠి

(భై-ర-అమ్లపి.)

Note:— ఈ యోగమునకును, శుంఠీఖండము యోగమునకును ద్రవ్యసంగ్రహణములో గాని, నిర్మాణవిధానములో గాని, సేవనవిధిలో గాని, ఫలశ్రుతిలో గాని భేదము గ్రహింపను వీలుపడదు. అందుచే నీ రెంటిని ఒకే యోగముగ తెలియవలెను.

111. ఖండామలకము

(సా-కౌ-పరిణామశూల.)

Note:— ఈ యోగమునకును, ఆమలకీఖండ మను యోగమునకును, ద్రవ్యసంగ్రహణాది విషయములలో నెట్టి వ్యత్యాసమును లేదుగాన ఈ రెండింటిని ఒకే యోగముగా తెలియవలెను.

112. ఖండామ్రకము

(భై-ని-వాజీకరణ.)

Note:— ఇదివరకు 88 అను సంఖ్యక్రింద తెలిపిన ఖండామ్రకమను యోగమునకును ఈ పై యోగమునకును ఎట్టి వ్యత్యాసమును లేదని తెలియవలెను.

113. శర్కరా లేహ్యము

(రస-రా-రసాయన.)

మేద 4 తులములు, మహామేద 4 తులములు, ఋద్ధి 4 తులములు, వృద్ధి 4 తులములు, జీవకము 4 తులములు, ఋషభకము 4 తులములు, కాకోలి 4 తులములు, క్షీరకాకోలి 4 తులములు, జీవన్తి 4 తులములు, మధుయష్టి ½ తులములు, మినుములు ¼ తులము, పశరపువేళ్లు 3 పలములు, కాకివెదురు వేళ్లు 3 పలములు, రెల్లువేళ్ళు 3 పలములు, దర్భవేళ్లు 3 పలములు, చెరకువేళ్లు 3 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థములు జలము నందువేసి, 4 ప్రస్థములు మిగులువరకు కషాయము గాచవలెను. పిమ్మట ఆ కషాయమును వేరొక పాత్రలోనికి వడియగట్టి అందు తెల్లగుమ్మడికాయ రసము 6 ప్రస్థములును, నెయ్యి 4 పలములును, చక్కెర 16 పలములును చేర్చి లేహ్యపాకము చేసి, అందు ఏలకులు 1 తులము, ఆవసత్రి 1 తులము, ధనియాలు 1 తులము, జీలకర్ర 1 తులము, లవంగపట్ట 1 తులము, నల్లజీలకర్ర 1 తులము, వెదురుప్పు 1 తులము, నాగకేసరములు 1 తులము ఇటుల గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేసి, చేర్పవలెను. పిమ్మట బాగుగా కలియబెట్టి యుంచవలెను. ఇట్లు సిద్ధము చేయబడినది శర్కరా లేహ్యమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇయ్యది మిగుల రసాయన మగును.

114 సితోపలాది లేహ్యము

శ్లో. శృంగాజమోదామలకాభయాక్ష గాయత్ర్యరిష్టాసన శాలసారాన్ ।
విడంగ భల్లాతక చిత్రకోగ్రాః కటుత్రికాంభోద సురాష్ట్రజాంశ్చ ॥
పక్త్వా జలే తేన పచేద్విడప్పి స్సర్పిస్సునిష్ఠ త్రివృతాదిశేచ ।
సిద్ధే త్ర్యంశా త్సితోపలాయా హత్వా తుగాక్షీరిపలాని షట్ చ ।
ప్రస్థే ఘృతస్య ద్విగుణంచ దద్యాత్ క్షౌద్రం తతో మంథహతం
పిబధ్యాత్ ।
...లంపలం ప్రాశ్య తతః ప్రలిహ్యా పశ్చాత్పిబేత్ క్షీర
మతంద్రితశ్చ ॥

... ... ॥
జాతాః కించి త్పరివర్జనీయం రసాయనం చైత దుపాస్యమానం ॥
(రస-ర-రాజయక్ష్మ.)

[illegible]పలు, ఓషము, ఉసిరికపప్పు, కరక్కాయలు, తానికాయలు, [illegible]చేవ, వేపచెక్క, వేగిసచేవ, [illegible]సారము, వాయువిడంగములు, నల్ల [illegible]జలు, చిత్రమూలము, వస, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, తుంగముస్తలు, [illegible], ఇవి యన్నియు ఒక్కొక్క పలము చొప్పున ఇటుల గ్రహించి. మెత్తగా దంచి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు కషాయము కాచవలెను. పిమ్మట దీనిని వేరొక పాత్రిలోనికి వడియగట్టి అందు 1 ప్రస్థము ఘృతము చేర్చి, మందాగ్ని చే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. అట్లు చల్లబడిన పిమ్మట కలకండ 30 పలములు మెత్తగా చూర్ణించి, యందు కలుపవలెను. మరియు, వెదురుప్పు చూర్ణము 6 పలములును, తేనె 2 ప్రస్థములను చేర్చి, పరిశుభ్రమగు కవ్వముతో నన్నియు చక్కగా కలియునట్లు చిలికి యుంచవలెను. ఇయ్యది లేహ్యమువలెసిద్ధమగును. దీనిని 1 తులము మొదలు 1 పలమువరకు మోతాదు చొప్పున సేవించిన వెంటనే గోరువెచ్చని ఆవుపాలను పానము చేయవలెను. ఇందువలన రాజయక్ష్మ, పాండు, భగందరము, శ్వాస, కాస, స్వరభేదము, ప్లీహవృద్ధి, గ్రహణి, గుల్మము ఇవి శమించును. మరియు బుద్ధి వికసించును. నేత్రములకు హితమగును. ఆయుర్వృద్ధి యగును. రసాయనమగును. ఈ లేహ్యము సేవించునప్పుడు ఆహార విహారములలో దేనిని వర్జింప నవసరము లేదు.

115. సితోపలాది చూర్ణము

శ్లో॥ సితోపలా షోడశ స్యాత్ అష్టౌ స్యా ద్వంశలోచనా ।
పిప్పలీ స్యా చ్చతుఃకర్షా స్యాదేలాచ ద్వికార్షికీ ॥
ఏకకర్ష స్త్వచః కార్యం చూర్ణయే త్సర్వ మేకతః ।
సితోపలాదికం చూర్ణం మధుసర్పి ర్యుతం లిహేత్ ॥
శ్వాస కాస క్షయహరం హస్తపాదాంగ దాహజిత్ ॥
... ...

(శార్ఙ్గ-మ-ఖం.)

కలకండ 16 తులములు, వెదురుప్పు 8 తులములు, పిప్పళ్ళు 4 తులములు, ఏలకులు 2 తులములు, లవంగపట్ట 1 తులము ఇటుల గ్రహించి, కలకండను, వెదురుప్పును తప్ప మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిదప కలకండను ప్రత్యేకముగను, వెదురుప్పును ప్రత్యేకముగను చూర్ణించి, వీటిని పై చూర్ణములో చక్కగా కలియగలుపవలెను. ఇటుల సిద్ధము చేయబడినది సితోపలాదిచూర్ణమని చెప్పబడును. దీని 15 యవల మోతాదు చొప్పున తేనెతోను, నెయ్యితోను, సేవించవలెను. దీనివలన శ్వాస, కాస, క్షయము, హస్తపాదాంగ దాహము, అగ్నిమాంద్యము, సుప్తజిహ్వ (నాలుక మొద్దుబారుట), పార్శ్వశూల, అరుచి, జ్వరము, ఊర్ధ్వగ రక్తపిత్తము ఇవి శమించును.

(27) ఈషద్గోలం, ఇసుపగోలువిత్తులు.

దీనిని గురించి ప్రత్యేకముగ రోగములు గానరావు.

(28) ఉదుంబరః, మేడిచెట్టు.

116. ఉదుంబర తైలము

శ్లో॥ ఉదుంబర శలాటూనాం ద్రోణం [illegible] ।
సమంచవల్క [illegible] మాలతీ నింబ పల్లవం ॥
[illegible] తైలప్రస్థం విపాచయేత్ ।
[illegible] ॥
[illegible] సిద్ధస్య తైలస్య పిదం రోగాన్ నివారయేత్ ॥
... ... ॥

(చ. [illegible])

[illegible] తైలము [illegible] మొదలగు [illegible] సమముగా తీసికొని [illegible] మెత్తగా [illegible] 16 [illegible] చేసి యుంచి [illegible] వలెను. [illegible]

వడియకట్టిన తిలతైలము 1 పడ్డను పోసి యీ పాత్రను పొయ్యిమీద నుంచవలెను. [illegible] చెక్కల [illegible], దేవదారు వృక్షముయొక్క చెక్క 5 తులములు, మోదుగబంక 5 తులములు, బూరుగబంక 5 తులములు ఇటుల [illegible]చి, మెత్తగా చూర్ణించి, దీనిని పై పాత్రలో చేర్చి మెల్లగా కలియుచుచు మందాగ్నిపై తైలపాకముచేసి వడియకట్టవలెను. ఇయ్యది యుదుంబర తైలమనబడును. ఈ తైలమునందు పిచువును తడిపి యోనియందు ధరించినచో యోనిరోగములు శమించును. గర్భధారణశక్తి కలుగును.

117. కాకోదుంబరాది కషాయము

శ్లో॥ [illegible] శతపుష్పాం చాంభసా సముత్క్వాథ్య।
.........[illegible] పిబేత్ పక్షం॥

(చ-కుష్ఠ.)

బొమ్మమేడివేళ్ళు, వేగిసపట్ట, [illegible], శతపుష్పి ఈ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి, వీనికి 16 భాగముల జలమునందు వేసి, నాలుగవభాగము మిగులునట్లు కషాయము గాచి వడియగట్టవలెను. దీని 1 పలము మోతాదు చొప్పున 15 దినములు ప్రాతఃకాలమునను పానము చేయవలెను. ఇందువలన శ్విత్రకుష్ఠము శమించును.

118. ఉదుంబరాది కషాయము

శ్లో॥ ఉదుంబరఫలం శైలా మరీచం సేవ్య తోయదాః।
[illegible] పక్వం [illegible] నాసరక్తజిత్॥

(బ-రా-పిత్తరోగ.)

మేడికాయలు, ఏలకులు, మిరియాలు, వట్టివేరు, తుంగముస్తలు, [illegible] వీటిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా దంచి కషాయవిధి ననుసరించి పాకము చేయవలెను. ఈ కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన నాసాగత రక్తపిత్తము శమించును.

(29.) ఉపోదకీ, బచ్చలి.

119 ఉపోదకాది లేపము

శ్లో॥ ఉపోదకా కాంజిక తక్రపిష్టా తయోపనాహో లవణేన మిశ్రః।
దృష్టోఽర్బుదానాం ప్రశమాయ................॥
(భై-ర-గలగండాది.)

బచ్చలాకును కాంజికముతోను, తక్రముతోను మెత్తని కల్కము వలె నూరి అందు సైంధవలవణమును చేర్చి, నిప్పుబొగ్గులపై యుడకబెట్టవలెను. పిమ్మట గోరువెచ్చగా నున్నప్పుడు దీనిని అర్బుదమునకు లేపనము చేయవలెను.

120. ఉపోదకాది తైలము

శ్లో॥ ఉపోదకా సర్షప నింబ మోచ కర్కారు కైర్వారుక భస్మతోయే।
తైలం విపక్వం లవణం సకల్కం యత్పాదదారీం వినిహన్తి శీఘ్రం॥
(భై-ర-క్షుద్రరోగ.)

బచ్చలికాడ, ఆవమొక్కలు, వేపచెక్క, అరటిదుంప, బుడమతీగె, నక్కదోసతీగె వీటిని గ్రహించి, ఎండబెట్టి కాల్చవలెను పిమ్మట నీ బూడిదతో సిద్ధము చేయబడిన క్షారజలము 4 భాగములును, తిలతైలము 1 భాగమును, సైంధవలవణము $\frac{1}{4}$ భాగమును గ్రహించి, వీటి నన్నింటి నొక పాత్రలో వేసి మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది ఉపోదకాదితైలమనబడును. దీనిని అభ్యంగము చేసిన పాదదారిక (కాళ్ళపగుళ్లు) శమించును.

(30) ఉశీరం, వట్టివేరు.

121. ఉశీరాసవము

శ్లో॥ ఉశీరం వాలకం పద్మం కాశ్మీరం నీల ముత్పలం।
ప్రియంగుం పద్మకం లోధ్రం మంజిష్ఠా ధన్వయాసకం॥
పాఠాం కిరాతతిక్తంచ న్యగ్రోధోదుంబరం శఠీం।
పర్పటం పుండరీకంచ పటోలం కాంచనారకం॥

11

జంబూ శాల్మలి నిర్యాసం ప్రత్యేకం పలసమ్మితం ।
సర్వం సుచూర్ణితం కృత్వా ద్రాక్షాయాః పలవింశతిం ।
ధాతకీం షోడశపలాం జలద్రోణద్వయే క్షిపేత్ ।
శర్కరాయా స్తులాం దత్వా క్షౌద్రస్యార్ధతులాం తథా
మాసం సంస్థాపయే ద్భాండే మాంసీ మరిచ ధూపితే ।
ఉశీరాసవ ఇత్యేష రక్త పిత్త వినాశనః ॥
... ...॥

(భై-ర-రక్తపిత్త.)

వట్టివేళ్ళు, కురువేరు, పద్మకేసరము, పెగ్గుమ్మిడివేరు, నల్లకలువదుంప, ప్రేంఖణపువ్వు, పద్మకాష్ఠము, లొద్దుగపట్ట, మంజిష్ఠ, నునకగొండివేళ్ళు, చిరుబొద్ది, నేలవేము, మర్రిపట్ట, మేడిపట్ట, కచోరాలు, పర్పాటకము, పుండరీకపుష్పము, చేదుపొట్ల, కాంచనాదపట్ట, నేరేడుపట్ట, బూరుగబంక, ఇవి యన్నియు ఒక్కొక్క పలము చొప్పున ఇటుల గ్రహించి వీనిని మెత్తగా దంచి యుంచవలెను. ద్రాక్ష 20 పలములు గ్రహించి, యొక్కొక్క పండులోనున్న గింజలను తొలగించి శుభ్రపరచవలెను. పిమ్మట నొక భాండము (జటామాంసి, మిరియాలు, వీని చూర్ణమును నిప్పులపై వేసి యందుండివచ్చు పొగచే లోభాగమున ధూపము వేయబడినట్టిది) నందు 32 ప్రస్థముల జలము పోసి, అందు 100 పలములు చక్కెరను చేర్చి బాగుగా కలుపవలెను. తరువాత పై ద్రాక్షపండ్లను, చూర్ణమును చేర్చి యా ద్రవముతో నివి బాగుగా తడియునట్లు పరిశుభ్రమగు హస్తముతో మధించవలెను. పిమ్మట నందు 16 పలములు ఆరెపువ్వును చేర్చి, దీనిని గూడ పై విధముగనే మథించి, యా భాండముఖము నొక శరావముచే కప్పి, దృఢముగ సంధిబంధనము చేసి, యొక మాసముకాల మా భాండము నటులనే యుంచవలెను. పిమ్మట నా సంధిబంధమును తొలగించి దానిని వేరొక పాత్రలోనికి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది యుశీరాసవమని చెప్పబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన రక్తపిత్తము, పాండు, కుష్ఠము, ప్రమేహము, అర్శస్సు, క్రిమి, శోష యుపశమించును.

122. ఉశీరాదితైలము

శ్లో॥ ఉశీరం తగరం కుష్ఠం యష్టీ మధుక చందనం ।
విభీతక్యభయా భీరుః పద్మ ముత్పల నాలికే ॥
బలా తురగ గంధాచ దశమూలం శతావరీ ।
విదారీచైవ కాకోళీ గుడూ చ్యతిబలా తథా ॥
శ్వదంష్ట్రా శతపుష్పాచ వాట్యాలక మధూరికే ।
ఏతైః కర్ణమితై ర్భాగై స్తైలప్రస్థం విపాచయేత్ ॥
సపత్ర ఫలమూలస్య గోక్షురస్య పలం శతం ।
జలద్రోణే విపక్తవ్యం పాదాంశే నావతారయేత్ ॥
తక్రం తైలసమం దేయం క్షీణక్వాథకౌథకం ।
మూత్రాఘాతం మూత్రకృచ్ఛ్రం అశ్మరీం హన్తి దారుణం ॥
... ... ॥
ఉశీరాద్య మిదం తైలం కాశీరాజేన నిర్మితం ॥

(భై-ర-మూత్రాఘాత.)

పట్టివేరు, గ్రంధితగరము, చెంగల్వకోష్ఠు, అతిమధురము, మంచి గంధము, తానికాయలు, కరక్కాయలు, పెద్ద పిల్లిపీచర, తామరదుంప, నల్లకలువదుంప, నల్లసుగంధిపాల, తెల్లసుగంధిపాల, చిట్టాముట్టి, పెన్నేరు, దశమూలములు, (ప్రత్యేకముగ), చిన్న పిల్లిపీసర, నేలగుమ్మడి, కాకోళి, తిప్పతీగె, అతిబల, పల్లేరు, శతపుష్పి, పచ్చపువ్వుల చిట్టాముట్టి, చాగదుంప, ఇవి యన్నియు ఒక్కొక్కటి ఒక్కొక్క తులము చొప్పున ఇటుల గ్రహించి, మెత్తగా దంచి, జలముతో నూరి కల్కము చేయవలెను. ఒక పాత్రలో తిలతైలము 1 ప్రస్థము పోసి, అందు పై కల్కమును చేర్పవలెను. మరియు సమూలముగ పల్లేరు 100 పలములు గ్రహించి, మెత్తగా దంచి, 16 ప్రస్థముల జలము నందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు కాచి, ఈకషాయమును పై పాత్రలో చేర్పవలెను. తక్రము 1 ప్రస్థమును, పెద్ద పట్టివేళ్ళ కషాయము 4 ప్రస్థములును చేర్చి, మెల్లగా కలియబెట్టుచు మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినది ఉశీరాది తైలమని చెప్పబడును. దీనిని పానాభ్యంగ వస్తిరూపమున నుపయోగించవలెను.

ఇందువలన మూత్రాఘాతము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, ఇవి శమించును. బలము, వర్ణము గలుగును. సద్యశ్శుక్రమును చేయును.

123. ఉశీరాది కషాయము

శ్లో॥ ఉశీరం చందనం ముస్తం గుడూచీ ధాన్యనాగరం।
అంభసా క్వథితం పేయం శర్కరా మధు యోజితం॥
జ్వరే తృతీయకే దేయం తృష్ణా దాహసమన్వితే॥

(భై-ర-జ్వర.)

వట్టివేళ్ళు, మంచిగంధము, తుంగముస్తలు, తిప్పతీగె, ధనియాలు, శొంఠి వీటిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి పాకము చేయవలెను. ఈ కషాయమును 1 పలము మోతాదు చొప్పున తేనె చక్కెరలతో చేర్చి సేవించవలెను. ఇందువలన తృష్ణాదాహము లతో గూడిన తృతీయక జ్వరము శమించును.

(31). ఋద్ధిః, వృద్ధిః ఋద్ధి వృద్ధి యను కందములు.
వీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(32) ఏలా ఏలకులు.

124. త్రుట్యాది చూర్ణము

శ్లో॥ త్రుటిం సురాహ్వం లవణాని పంచ యవాగ్రజం కుందురుకాశ్మభేదౌ।
కంపిల్లకం గోక్షురకస్య బీజం మేర్వారుబీజం త్రపుషస్య బీజం।
చూర్ణీకృతం చిత్రక హింగు మాంసీ యవాని తుల్యం
త్రిఫలాద్విభాగం।
అమ్లై రసుక్తై రసమద్యయూషైః పేయంహి గుల్మాశ్మరిభేదనార్థం॥

(చ-త్రిమర్మీయ.)

ఏలకులు, దేవదారు, సైంధవలవణము, సౌవర్చలవణము, సాముద్రలవణము, కాచలవణము, బిడాలవణము, యవక్షారము, సాంబ్రాణి, పాషాణభేది, కంపిల్లము, పల్లేరుకాయలు, నక్కదోసగింజలు, దోసగింజలు, చిత్రమూలము, పొంగించిన యింగువ, జటామాంసి, ఘృతపలబియ్యము వీటిని సమాంశములుగను,

కరక్కాయలు, తానికాయలు, ఉసిరికకాయలు, వీనిని రెండు రెండు భాగములుగను గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఈ విధముగా సిద్ధము చేయబడినట్టిది. తృట్యాదిచూర్ణ మనబడును. దీనిని 20 యవల మోతాదు చొప్పున కాంజికము మున్నగు సమగ్రివనములతోను, మాంస రసముతోను, మద్యముతోను, యూషయులతోను చేర్చి సేవించవలెను. ఇందువలన అశ్మరియు, గుల్మమును భేదించును. అనగా నవి కరిగి బయటకు వచ్చివేయునని భావము.

125. ఏలాదిగుటిక

ఏలాపత్ర త్వచో అర్ధాక్షాః పిప్పల్యర్ధపలం తథా।
సితా మధుక ఖర్జూర మృద్వీకాశ్చ పలోన్మితాః ॥
సంచూర్ణ్య మధునా యుక్తాః గుటికాః సంప్రకల్పయేత్ ॥
అక్షమాత్రాం తత శ్చైకాం భక్షయే న్నా దినే దినే ॥
... ... ॥
గుటికా తర్పణీ వృష్యా రక్తపిత్తంచ నాశయేత్ ॥

(చ-క్షతక్షీణ.)

ఏలకులు ½ తులము, ఆకుపత్రి ½ తులము, లవంగపట్ట ½ తులము, పిప్పళ్ళు 2 తులములు, చక్కెర 1 పలము, అతిమధురము 1 పలము, ఖర్జూరపు కాయలు 1 పలము, ద్రాక్ష 1 పలము ఇటుల గ్రహించి, వీని నెల్ల మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణమును ఖల్వమునం దుంచి తగు మాత్రము తేనె చేర్చి మెత్తగా నూరి యొక్కొక్క తులము పరిమితి గల గుటికలను చేయవలెను. ఇయ్యవి యేలాదిగుటిక లని చెప్పబడును. వీనిని ప్రతి రోజునను ఒక్కొక్క గుటిక చొప్పున సేవించవలెను. ఇందువలన కాసము, శ్వాసము, జ్వరము, హిక్క, ఛర్ది, మూర్ఛ, మదము, భ్రమ, రక్తనిష్ఠీవనము, తృష్ణ, పార్శ్వశూల, అరుచి, రాజయక్ష్మ, ప్లీహవృద్ధి, వాతరక్తము, స్వరభేదము, క్షతక్షయము, రక్తపిత్తము, ఇవి శమించును. మరియు ధాతువులకు తృప్తియు, వృష్యత్వకరమును నేర్పడును.

126. ఏ లా ది తై ల ము

శ్లో॥ రాత్రౌ రాత్రౌ తిలాన్ కృష్ణాన్ వాసయేత్ స్థిరే జలే ।
దివా దివా శోషయిత్వా గవాం క్షీరేణ భావయేత్ ॥
తృతీయం సప్తరాత్రిం తు భావయే న్మధుకాంబునా,
తతః క్షీరం పునః పీతాన్ సుశుష్కాన్ చూర్ణయే ద్భిషక్ ॥
కాకోల్యాదిం సయష్ట్యాహ్వం మంజిష్ఠాం శారిబాం తథా ।
పద్మం సర్జరసం మాంసీం సురదారు సచందనం ॥
శతపుష్పాంచ సంచూర్ణ్య తిలచూర్ణేన యోజయేత్ ।
పీడనార్థంచ కర్తవ్యం స్యాద్గంధశ్రుతం పయః ॥
చతుర్గుణేన పయసా తత్తైలం విపచే ద్భిషక్ ।
ఏలా మంశుమతీం పత్రం జీవకం తగరం తథా ॥
లోధ్రం ప్రపౌండరీకంచ తథా కాలానుసారిణం ।
శైలేయకం క్షీరశుక్లా మనన్తాం సమధూలికాం ॥
పిష్ట్వా శృంగాటకం చైవ పూర్వోక్తా న్యౌషధానిచ ।
ఏభి స్త ద్విపచే త్తైలం శాస్త్రవి న్మృదునాగ్నినా ॥
ఏతత్తైలం సదాపథ్యం, భగ్నానాం సర్వకర్మసు ॥
... ... ॥
పథ్యం పానే తథాభ్యంగే నస్యే వస్తిషు భోజనే,
... ... ॥
గంధతైల మిదం నామ్నా సర్వవాతవికారనుత్ ।
రాజార్హ మేత త్కర్తవ్యం రాజ్ఞామేవ విచక్షణైః ॥

(సు-భగ్న.)

నల్లనువ్వులను (రెండు పాసముల తైలము తీయతగినంత పరిమితిని) గ్రహించి యొక గుడ్డలో మూటగట్టి ప్రవహించు జలమున ఒక రాత్రి యుంచవలెను. మరునాడు దీనిని మూటవిప్పి యెండలో నెండించవలెను. తిరిగి రాత్రికాలమున పై విధముగనే మూటగట్టి యూరబెట్టవలెను. ఇటుల ఏడు దినములు చేయవలెను. పిమ్మట నేడు దినములు పై విధముగనే ఆవుపాలలో

పొగబెట్టుచు నెండించుచు నుండవలెను. మూడవసారి ఇటులనే మధుయష్టి కషాయమునందును, నాల్గవ సారి తిరిగి ఆవుపాలలోను ఏడు ఏడు దినముల చొప్పున భావన చేయవలెను. పిమ్మట వీటిని బాగుగా ఎండించి మెత్తగా చూర్ణించవలెను. కాకోల్యాది గణద్రవ్యములు, * మధుయష్టి, [illegible], సుగంధపాల, చంగల్వకోష్ఠు, సర్జరసము, జటామాంసి, దేవదారు, హరి-[illegible]గంధము, శతపుష్పి, ఈ ద్రవ్యముల పరిమితి మొత్తముమీద [illegible] నాల్గవవంతు నుండునట్లు గ్రహించి, మెత్తగా చూర్ణించి పై [illegible] కలుపవలెను. పిమ్మట నీ చూర్ణ సముదాయమును స్వగంధ ద్రవ్యములచే [illegible] పాకము చేయబడిన ఆవుపాలలో [illegible] తడిపి, ముద్దచేసి ఆ ముద్దను [illegible] [illegible] పెట్టి, పిండి తైలముగా గ్రహించవలెను. [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

నూరి చేర్చవలెను. పిమ్మట నీ పాత్రను పొయ్యిమీద నుంచి మెల్లగా కలియ బెట్టుచు మందాగ్నిని తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయ బడినట్టిది గంధతైల మనబడును. ఇది ఏలాదితైలమని గూడ తంత్రాంతరముల వ్యవహరింప బడుచున్నది. దీనిని పానాభ్యంగనస్యాది రూపముల నుపయోగింప వలెను. ఇందువలన ఆక్షేపకవాతము, పక్షవధ, తాలుశోష, అర్దితవాతము, మన్యాస్తంభము, శిరోరోగము, కర్ణశూల, హనుగ్రహము, బాధిర్యము, తిమిరము, క్షయము ఇవ్వాని శమించును. విశేషముగ సమస్తమైన అస్థిభగ్నము లందు ప్రశస్తమైనది. సమస్త వాతవికారములు శమించును. మరియు, కంఠము నకు, స్కంధమునకు, ఉరస్సునకును బలము గలుగును. ముఖమునకు మంచి కాంతి కలుగును.

126. ఏలాదిఘృతము

శ్లో॥ ఏలాజమోదా త్రిఫలా సౌరాష్ట్రీ వ్యోషచిత్రకాః ।
సారా నరిష్ట గాయత్రీ సాలబీజకసంభవాః ॥
భల్లాతకం విడంగంచ పృథగష్ట పలోన్మితం ।
సలిలే షోడశగుణే షోడశాంశస్థితే పచేత్ ॥
తేన స్తేన ఘృతప్రస్థం సిద్ధే చాస్మిన్ పలాని షట్ ।
తవక్షీర్యాః క్షిపేత్ త్రింశత్ సితాయా ద్విగుణం మధు ॥
ఘృతాత్ త్రిజాతా త్త్రిపలం తతో లీఢం ఖజాహతం ॥
పయోనుపానం తత్ప్రాహ్ణే రసాయన మయంత్రిణం ॥
... ... ॥

(వా-రాజయక్ష్మం.)

ఏలకులు, ఓమము, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికకాయలు, తువరిమున్న, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, చిత్రమూలము, వేపచెక్క, చంద్రసారము, నల్లమద్దిసారము, వేగిససారము, నల్లజీడిగింజలు, వాయువిడంగాలు ఇవి యన్నియు ఒక్కొక్కటి 8 పలములు చొప్పున ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి, 104 ప్రస్థముల జలమునందు వేసి, 6½ ప్రస్థముల కషాయము మిగులువరకు కాచవలెను. పిమ్మట నీ కషాయమును వేరొక పాత్రలోనికి వడియగట్టి, అందు 1 ప్రస్థము ఘృతమును చేర్చి, ఘృతపాకము

చేసి వడియగట్టవలెను. ఇది చల్లబడిన పిమ్మట, వెనుకప్పు 6 పలములు, చక్కెర 30 పలములు, లవంగపట్ట 3 పలములు, ఏలకులు 3 పలములు, ఆకుపత్రి 3 పలములు, వీని నెల్ల ప్రత్యేక ప్రత్యేకముగ మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి యా ఘృతమునందు గలుపవలెను. మరియు నందు తేనె 2 ప్రస్థములు చేర్చి యివి యన్నియు బాగుగా కలియునట్లు పరిశుభ్రమగు కవ్వముతో మథించి యుంచవలెను. ఇటుల సిద్ధమైంది యేలాదిఘృతమని చెప్పబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున ప్రతి యుదయమునను సేవింపుచు వనుపానముగ నావుపాలను వెంటనే త్రాగుచుండవలెను. ఇయ్యది మిగుల రసాయనము. బుద్ధిని వికసింపజేయును. నేత్రములకు హితమగును. జాఠరాగ్నిని వృద్ధిబొందించును. మరియు నీ ఘృతసేవనవలన క్షయము, ప్రమేహము, గుల్మము, పాండు, భగందరము ఇవి యచిరకాలముననే శమించును.

127, ఏలాద్యరిష్టము

శ్లో॥ పంచాశత్పల మేలాయా వాసాయాః పలవింశతిం।
మంజిష్టాం కుటజం దన్తీం గుడూచీం రజనీద్వయం॥
రాస్నా ముశీరం మధుకం శిరీషం ఖదిరార్జునౌ।
భూనింబ నింబచిత్రాంశ్చ కుష్ఠం మధురికాం తథా॥
గృహీత్వా దికపలోన్మిత్వా జలద్రోణాష్టకే పచేత్।
ద్రోణశేషే కషాయేచ పూతే శీతే వినిక్షిపేత్॥
ధాతక్యాః షోడశపలం మాక్షికస్య తులాత్రయం।
చాతుర్జాతం త్రికటుకం చందనం రక్తచందనం॥
మాంసీం మురాం ముస్తకంచ శైలేయం సారిబాద్వయం।
పలప్రమాణత శ్చాత్ర క్షిప్త్వా మాసం నిధాపయేత్॥
ఏలాద్యరిష్టో హన్త్యేష విసర్పాంశ్చ మసూరికాం॥
... ...॥

(భై-ర-మసూరిక.)

ఏలకులు 50 పలములు, అడ్డసరము (సమూలము), 20 పలములు, మంజిష్ట, కొడిశపాలచెక్క, నాగదన్తీమూలము, తిప్పతీగె, పసపు, మ్రానిపసపు, సన్నరాష్ట్రము, వట్టివేరు, అతిమధురము, దిరిశెనచెక్క, చండ్రచేవ, మద్దిచెక్క, నేలవేము, వేపచెక్క, చిత్రమూలము, చంగల్వకోష్టు, చా

దుంప ఇవి యన్నియు ఒక్కొక్కటి 8 పలములు చొప్పున ఇటుల గ్రహించి, వీటిని మెత్తగా కలియగొట్టి, 128 ప్రస్థముల జలమునందువేసి 16 ప్రస్థములు మిగులు వరకు కషాయము గాచవలెను. పిమ్మట నీ కషాయము నొక భాండములోనికి వడియగట్టి, అందు తేనె 300 పలములు చేర్చవలెను. లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, మంచిగంధము, రక్తచందనము, జటామాంసి, మురయను గ్రంధద్రవ్యము, తుంగముస్తలు, రాతిపువ్వు, నల్లసుగంధిపాల, తెల్లసుగంధిపాల, ఇవి యన్నియు ఒక్కొక్కటి 1 పలము చొప్పున ఈ ద్రవ్యముల నెల్ల మెత్తగా దంచి యా భాండమున చేర్చవలెను. ఆరెపువ్వు 16 పలములు గూడ నందు చేర్చి, పరిశుభ్రమగు వస్త్రముతో నన్నిటిని బాగుగా కలియగలిపి, శరావముచే నా భాండముఖమును గప్పి, దృఢముగ సంధిబంధనము చేసియొక మాస మటులనే యుంచవలెను. పిమ్మట నా సంధిబంధమును తొలగించి, వేరొక పాత్రిలోనికి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది యేలాద్యరిష్టమని వ్యవహరింపబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన విసర్పము, మసూరిక, రోమాన్తికము, శీతపిత్తము, విస్ఫోటము, విషమజ్వరము, నాడీవ్రణము, దుష్టవ్రణము, కాసము, శ్వాస, భగందరము, ఉపదంశము, ప్రమేహపిటిక యివి శమించును.

128. ఏలాదికషాయము

(వా సూ అ-15)

ఏలాదిగణద్రవ్యముల * ను సమాంశములుగ గ్రహించి, మెత్తగా కలియగొట్టి వీనితో కషాయవిధి ననుసరించి కషాయము కాచవలెను. దీని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన వాత కఫములు శమించును. వర్ణము కలుగును. విషము, కండూ, పిటిక, కోఠము ఇవి శమించును.

---

* ఏలాదిగణద్రవ్యములు—ఔషధ విజ్ఞానమున 5 వ అధ్యాయము నందలి వాగ్భటోక్త గణములలో జూడనగును.

129. ఏలాది చూర్ణము

శ్లో॥ ఏలా లవంగ గజ కేసర కోల మజ్జా లాజా ప్రియంగు ఘనచందన
పిప్పలీనాం।
చూర్ణాని మాక్షిక సితా సహితాని లీఢ్వా ఛర్దిం నిహన్తి కఫ
మారుత పిత్తజాంచ॥
(చ-ద-ఛర్ది.)

ఏలకులు, లవంగాలు, నాగకేసరాలు, రేగుపండ్లు, పేలాలు, కొర్రిలు, కుంగమ స్తలు, మంచిగంధము, పిప్పళ్ళు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేయవలెను. ఇయ్యది ఏలాదిచూర్ణమనబడును. దీనిని 10 యవలు మోతాదు చొప్పున తీసికొని యందు తగు మాత్రము చక్కెరచూర్ణమును, తేనెను గలిపి సేవించవలెను. ఇందువలన సర్వ ఛర్దులును శమించును.

130. ఏలాది మంథము

(చ-ద-రాజయక్ష్మ.)

ఏలాది ఘృతయోగమునకును, ఈ యోగమునకును ద్రవ్యగ్రహణములో గాని, నిర్మాణవిధానములో గాని, ఫలశ్రుతిలో గాని యెట్టి భేదము గ్రంథమునందు గానరాదు గాన ఈ రెండింటిని నొకే యోగముగ దెలియవలెను.

(33) ఏరండః, ఆముదపుచెట్టు.

131, గంధర్వహస్తాది తైలము

శ్లో॥ శత మేరండమూలస్య పలం కుంత్వా యవాఢకం।
జలద్రోణే విపక్తవ్యం యావత్పాదావశేషితం॥
తేన పాదావశేషేణ పయసా తత్సమేనచ।
ప్రస్థ మేరండతైలస్య తన్మూలంచ చతుఃపలం॥
త్రిపలం శృంగబేరంచ గర్భం దత్వా విపాచయేత్।
తత్పిబే త్ప్రియతః శుద్ధో నరః క్షీరాన్నభుక్సదా॥
అగ్నివృద్ధిం జయత్యాశు తైలం గంధర్వహస్తకం॥
(భై-ర-వృద్ధి.)

ఆముదపుచెట్టువేరు 100 పలములు, శొంఠి 1 పలము, యవలు 4 ప్రస్థములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి, నాల్గవ భాగము మిగులు వరకు కాచవలెను. పిమ్మట నీ కషాయమును వేరొక పాత్రలోనికి వడియగట్టి, అందు కషాయమునకు సమముగా అనగా 4 ప్రస్థముల ఆవుపాలను, 1 ప్రస్థము ఏరండతైలమును చేర్చవలెను. మరియు ఏరండమూలము 4 పలములు, అల్లము (లేక) శొంఠి 3 పలములు వీటిని నలియగొట్టి, మెత్తగా జలముతో కల్కమువలె నూరి, ఈ ముద్దను గూడ పైపాత్రలో చేర్చి మందాగ్నిచే తైలపాకము చేసి వడియకట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినది గంధర్వహస్తాదితైలము అనబడును. దీని యుక్తపరిమితిని సేవించవలెను. ఇందువలన అన్త్రవృద్ధి శమించును. ఈ తైలమును సేవించునప్పుడు పాలు అన్నమును గలిపి భుజించుచుండవలెను.

వాతారిగుగ్గులు

శ్లో॥ వాతారితైల సంయుక్తం గంధకం పురసంయుతం ।
ఫలత్రయ యుతం కృత్వా కుట్టయిత్వా చిరం రుజీ ॥
భక్షయేత్ ప్రత్యహం ప్రాతః ఉష్ణతోయానుపానతః ।
దినేదినే ప్రయోక్తవ్యం మాసమేకం నిరన్తరం ॥
సామవాతం.............................. ॥
శమయేద్బహుశో దృష్టమపి వైద్యైకవర్జితం ॥

(భై-ర-ఆమవాత.)

ఏరండతైలము 4 పలములు, శుద్ధిచేసిన గంధకము * 1 పలము, శుద్ధిచేసిన గుగ్గులు 1 పలము, త్రిఫలాచూర్ణము 3 పలములు ఇటుల గ్రహించి, యొక ఖల్వమునందు ఏరండతైలమును దప్ప మిగిలిన ద్రవ్యములను చేర్చి యన్నింటిని చక్కగా కలియనూరవలెను. పిమ్మట నేరండతైలమును కొంచెము కొంచెముగా నందు చేర్చుచు మర్దించుచుండవలెను. ఇటుల నా తైలము నంతను క్రమముగా చేర్చి బాగుగా మర్దించగా నది యొక ముద్దవలె నగును. ఈ విధముగ సిద్ధమైనట్టిని వాతారిగుగ్గులని చెప్పబడును. దీనిని 5 యవల మోతాదు చొప్పున ప్రతి యుదయమునను ఉష్ణోదకానుపానముతో నొక

* శుద్ధిచేసిన గంధకము - గంధకమును శుద్ధిచేయు విధానము రసౌషధవిజ్ఞాన గంధక ప్రసంగమునందు జూడనగును.

మాసము సేవించవలెను. ఇందువలన ఆమవాతము, కటిశూల, గృధ్రసీవాతము, భుజవాతము, పంగువాతము, వాతరక్తము, శోఫ, దాహము, క్రోష్టుకశీర్ష వాతము ఇత్యాది శమించును.

133. ఏరండాది క్వాథము

శ్లో॥ ఏరండమూల మమృతా మంజిష్ఠా రక్తచందనం ।
దారు పద్మ యుతః క్వాథః గర్భిణ్యా జ్వరనాశనః ॥

(వై-ర. గర్భిణి)

ఆముదపుచెట్టువేరు, తిప్పతీగ, మంజిష్ఠ, రక్తచందనము, దేవదారు, పద్మకాష్ఠము వీటిని సమభాగములుగ గ్రహించి, మొత్తముగా నలియగొట్టి 16 భాగముల జలమునందు వేసి 8 వ భాగము మిగులునట్లు కాచవలెను. పిమ్మట నీ కషాయమును వడియగట్టి 1 పలము మోతాదు చొప్పున సేవింపవలెను. ఇందువలన గర్భిణికి గలుగు జ్వరము శమించును.

134. శ్వేతైరండాది చూర్ణము

శ్లో॥ శుక్ల మేరండజం మూలం విశ్వం హింగు సువర్చలం ।
చూర్ణ మేషాం పిబే దుష్ణవారిణా నిలశూలజిత్ ॥

(వ.సే. శూల.)

తెల్ల ఆముదపుచెట్టువేరు, శుంఠి, వేయించిన ఇంగువ, సౌవర్చలవణము వీటిని సమభాగములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము చేయవలెను. దీని నొక తులము మోతాదు చొప్పున వేడినీళ్ళ యనుపానముతో సేవింపవలెను. ఇందువలన వాతజశూల శమించును.

135. ఏరండ సప్తక క్వాథము

శ్లో॥ ఏరండ ఫలమూలాని బృహతి ద్వయా గోక్షురం ।
పర్ణ్యా [illegible] ॥
[illegible] ॥
... ... ॥

(వ.సే. శూల.)

ఆముదపుగింజలు, ఆముదపువేళ్లు, పెద్దములకవేళ్లు, వాకుడు (సమూలము) పల్లేరుకాయలు, కోలపొన్న, ముయ్యాకుపొన్న, అడవిపెసర, అడవిమినుము, సహదేవి, కోలపొన్నభేదము, కాకివెదురు (లేక) రెల్లువేరు వీనిని సమాంశము లుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి, 16 భాగముల జలమునందు వేసి 8 వ భాగము మిగులువరకు కాచవలెను. పిమ్మట నీ కషాయమును వడియగట్టి 1 పలము మోతాదు చొప్పున కొద్దిగ యవక్షారచూర్ణమునందు చేర్చి సేవించ వలెను. దీని వలన సర్వ శూలలును శమించును.

136. గంధర్వహస్తక తైలము

(రస.ర-బ్రధ్న.)

గంధర్వహస్తాది తైలయోగమునకును, ఈ యోగమునకును ద్రవ్యగ్రహ ణము మున్నగు వానిలో నెట్టి భేదమును గ్రంథములందు గానరాదు. కావున వీనిని రెండింటి నొకే యోగముగ దెలియనగును.

(34) కటుకా, కటుకరోహిణి.

137. పంచతిక్త కషాయము

శ్లో॥ కిరాత తిక్తకం తిక్తా ముస్తం పర్పటకోఽమృతా ।
ఘ్నంతి పీతాని చాభ్యాసాత్ పునరావర్తకం జ్వరం ॥

(చ-జ్వర.)

నేలవేము, కటుకరోహిణి, తుంగముస్తలు, పర్పాటకము, తిప్పతీగె, వీటిని సమభాగములుగ గ్రహించి, కషాయవిధి ననుసరించి, వీటితో కషాయ మును సిద్ధము చేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. దీని వలన పునరావర్తక జ్వరము శమించును.

138. రోహిణ్యాది ఘృతము

శ్లో॥ రోహిణీ కటుకా నింబ మధుక త్రిఫలా త్వచః ।
కర్షాంశాం త్రాయమాణాచ పటోల త్రివృతోః పలే ॥
ద్వే పలేచ మసూరాణాం సాధ్య మష్టగుణేఽంభసి ।
శృతాచ్ఛేషం ఘృతసమం సర్పిషశ్చ చతుః పలం ॥
పిబేత్ సమూర్ఛితం తేన గుల్మః శామ్యతి పైత్తికః ॥
... ... ॥

(చ-గుల్మ.)

కటుకరోహిణి 1 తులము, వేపచెక్క 1 తులము, అతిమధురము 1 తులము, త్రిఫలములు 1 తులము, (ప్రత్యేకముగ), కలుకొట్టినుగ, 1 తులము, వేపుపొట్లు 1 పలము, తెగడ 1 పలము, చిరుసెనగలు 2 పలములు ఇట్టుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి, 48 పలముల జలమునందువేసి 4 పలములు మిగులువరకు కషాయము కాచవలెను. పిమ్మట దీనిని వడియగట్టి అందు 4 పలములు ఘృతమును చేర్చి సమ్మూర్ఛనము చేయవలెను అనగా నొక పొంగు వచ్చువరకు పాకము చేసి చల్లబడువరకు వాటి నట్లనే యుంచవలెను. ఇట్టుల పాకము చేయబడినట్టిది రోహిణీఘృతమనబడును. దీనిని 8 పలములు మోతాదు ప్రొద్దున సేవించవలెను. ఇందువలన పిత్తజగుల్మము, జ్వరము, తృష్ణ, శూల, భ్రమ, అరుచి యివి శమించును.

139. కటుకాది కషాయము

శ్లో॥ ...తిక్తా వృషః పటోల త్రాయన్తీ త్రిఫలామృతాః॥

(శా-జ్వర.)

కటుకరోహిణి, అడ్డసరపువేరు, పట్టివేరు, కలుకొట్టినుగ, త్రిఫలములు, తిప్పతీగె వీటిని సమభాగములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి 16 భాగముల జలమునందు వేసి, 8వ భాగము మిగులువరకు కషాయము గాచవలెను. దీనిని 1 పలము మోతాదు ప్రొద్దున సేవించవలెను. ఇందువలన జ్వరము శమించును.

140. కటుకాది లోహము

శ్లో॥ కటుకం శుణ్ఠిమరిచం దన్తి విడఙ్గం త్రిఫలా తథా ।
చిత్రకో దేవదారుశ్చ త్రివృద్ద్వ్యాఘ్రీ చ పిప్పలీ ॥
చూర్ణాన్యేతాని తుల్యాని ద్విగుణం స్యాదయోరజః ।
...గేణ తుల్యా సితా స్యా శ్రేష్ఠం శ్వయథునాశనం ॥

(భై-ర-శోథ.)

కటుకరోహిణి, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, నాగదంతి మూలము, వాయువిడంగములు, త్రికటులు, తానికాయలు, ఉసిరికకాయలు, చిత్రమూలము, దేవదారు, తెగడ, గజపిప్పలి వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము చేయవలెను. పిమ్మట ఈ చూర్ణమునకు

ద్విగుణముగా లోహభస్మము గలిపి ఖల్వమునందు బాగుగా కలియనూరవలెను. ఇటుల సిద్ధము చేయబడినటిది కటుకాదిలోహ మనబడును. దీనిని 5 యవల మోతాదు చొప్పున త్రాటితో సేవించవలెను. దీనివలన శోథరోగము శమించును.

(35) కట్ఫలః, కాయఫలచెక్క.

141. కట్ఫలాది కషాయము

శ్లో॥ కట్ఫలం కత్తృణం భార్గీం ముస్తం ధాన్యం వచా భయే।
శుంఠీం పర్పటకం శృంగీం సురాహ్వాంచ శృతం జలే॥
మధు హింగు యుతం పేయం కాసే వాత కఫాత్మకే।
కంఠరోగే ముఖే శూనే శ్వాస హిక్కా జ్వరేషుచ॥

(చ-కాస)

కాయఫలచెక్క, కామంచిగడ్డివేళ్ళు, గంటుభారంగి, తుంగముస్తలు, ధనియాలు, వస, కరక్కాయలు, శుంఠి, పర్పాటకము, కర్కాటకశృంగి, దేవదారు వీనిని సమాంశములుగ గ్రహించి, కషాయవిధి ననుసరించి కషాయము కాచవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున కొంచెము తేనెను, భర్జిత హింగు చూర్ణమును చేర్చుకొని సేవించవలెను. ఇందువలన వాత కఫజ కాస, కంఠరోగము, ముఖశోథ, శ్వాస, హిక్క, జ్వరము ఇవి శమించును.

142. బృహత్కట్ఫలాది కషాయము

శ్లో॥ కట్ఫలా బ్ద వచా పాఠా పుష్కరా జాజి సర్పపైః।
శృంగీ కళింగ ధాన్యాకం శఠీ భృంగ కణాహ్వయం॥
తిక్తా భయాంబు కైరాతం భార్గీ రామఠకం బలా।
దశమూలీ కణామూలం నిఃక్వాథ్య క్వాథ ముత్తమం॥
హింగ్వార్ద్రిక రసోపేతం సన్నిపాత వినాశనం॥
... ...॥

(భై-ర-జ్వర.)

కాయఫలచెక్క, తుంగముస్తలు, వస, చిరుబొద్ది, పుష్కరమూలము, నల్లజీలకర్ర, పర్పాటకము, కర్కాటకశృంగి, కొడిశపాలవిత్తులు, ధనియాలు, కచోరాలు, గుంటకలగర, పిప్పళ్ళు, కటుకరోహిణి, కరక్కాయలు, కురువేళ్ళు

నేలవేము, గంటుభారంగి, ఇంగువ, చిట్టాముట్టి, దశమూలములు, మోడి వీటిని సమభాగములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 భాగముల జలము నందు వేసి 8 భాగములు మిగులువరకు కాచి వడియగట్టవలెను. ఇయ్యది బృహత్కట్ఫలాదికషాయ మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున కొంచెము భర్జితహింగు చూర్ణమును, అల్లపురసమును చేర్చి సేవించవలెను. ఇందువలన సన్నిపాతజ్వరము, గలగండ, గండమాల, స్వరభేదము, గలరోగము, కర్ణమూలశోఫ, హనుగ్రహము, ముఖరోగము, కఫవాతజ్వరము, కాస, శిరోరోగము, శిరోభారము, బాధిర్యము ఇవి శమించును.

143. కట్ఫలాది పానము

శ్లో॥ కట్ఫలం త్రిఫలా దారు చందనం సపరూషకం ।
కటుకా పద్మకోశీరం విపచే త్క్వథకం జలే ॥
త్రిదోష దాహతృష్ణాఘ్నం పాన మాత్రే ప్రపూజితం ।
దీర్ఘకాల జ్వరార్తానా మేత త్స్యా దమృతోపమం ॥
(భా-ప్ర-జ్వర.)

కాయఫలచెక్క, త్రిఫలములు, దేవదారు, మంచిగంధము, చిట్టీత పండ్లు, కటుకరోహిణి, పద్మకాష్ఠము, వట్టివేగు వీటిని నన్నింటిని కలిపి రెండు తులము గ్రహించి, మెత్తగా నలియగొట్టి 1 ప్రస్థము జలము నందు వేసి ½ ప్రస్థము మిగులువరకు కాచవలెను. దీనిని వడియగట్టి 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన త్రిదోషజదాహము, తృష్ణ ఇవి శమించును. దీర్ఘకాలము అనుబంధించియుండు జ్వరముచే పీడింపబడు వారల కియ్యది యమృతమువలె హితమగును.

(36) కతక, ఇండుప చెట్టు.

144. కతకాదివర్తి

శ్లో॥ కతకస్య ఫలం శంఖః సైంధవం త్ర్యూషణం సితా ।
ఫేనో రసాంజనం క్షౌద్రం విడంగాని మనశ్శిలా ॥
కుక్కుటాండ కపాలాని వర్తి రేషా వ్యపోహతి ।
తిమిరం పటలం కాచం మలం చార్మ సుభూనతీ ॥
(చ-త్రిమర్మీయ.)

ఇంకుపగింజలు, శంఖనాభి, సైంధవలవణము, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, చక్కెర, సముద్రఫేనము, రసాంజనము, వాయువిడంగములు, మణిశిల, కోడిగుడ్డుపెంకులు వీటిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి, ఖల్వమునం దుంచి జలముతో మెత్తగా నూరవలెను. పిమ్మట నీ పిష్టమును చిన్న చిన్న కణికెలుగా చేసి, నీడ నారబెట్టవలెను. ఇటుల పిదపము చేయబడినట్టిది కతకాదివర్తి, లేక సుఖావతీవర్తి యని వ్యవహరింపబడును. దీనిని తేనెతో నరుగదీసి నేత్రమున కంజనము వేసిన తిమిరము, పటలము, కాచము, ఇతర నేత్రరోగములు శమించును.

(37) కదళీ, అరటిచెట్టు.

145. కదళ్యాది ఘృతము

శ్లో॥ కదళీ కంద నిర్యాసే తత్ప్రసూనా తులాం పచేత్ ॥
చతుర్భాగావశేషేఽస్మిన్ ఘృతప్రస్థం విపాచయేత్ ।
చందనం సాళ్మం మాంసీ కదళీమూలకం తథా ।
ఏలా లవంగ త్రిఫలా కపిత్థ ఫలమేవచ ॥
జీవకాదిచ కందాని న్యగ్రోధాది గణ స్తథా ।
కల్కేనానేన సంసిద్ధం పో...రోగ నికృన్తనం ॥
... ... ॥
కదళ్యాది ఘృతం నామ విష్ణునా పరికీర్తితం ॥

భై-ర-బహుమూత్ర.

...మంప స్వరసమును 16 ప్రస్థములు గ్రహించి అందు అరటిపువ్వు ...0 పలములు వేసి 4 ప్రస్థములు మిగులువరకు కాచవలెను. పిమ్మట దీనిని కలాయి పాత్రలోనికి వడియగట్టి అందు 1 ప్రస్థము ఘృతమును, మంచిగంధము, దేవదారు, జటామాంసి, అరటివేళ్లు, ఏలకులు, లవంగాలు, త్రిఫలములు, వెలగగుజ్జు, జీవకసంబంధమైన గడ్డలు (పద్మకందము కలువదుంప మున్నగునవి) న్యగ్రోధాది గణద్రవ్యములు (మర్రి, మేడి, రావి, చారచెట్టు, జువ్వి, నీటిప్రబ్బలి, మామిడి, పెద్దనేరేడు, చిన్ననేరేడు, రేగు, యష్టిమధుకము, లొద్దుగ, మద్ది, సెల్లచెట్టు, తుమికి, కడిమిచెట్టు, గంగరావి, మోదుగచెట్టు, చిటిపట్టు) ఏవి వచ్చినంటిని సమాంశములుగ ఘృతములో పాలుపంచుకు ...ంత పరిమితిని గ్రహించి మెత్తగా చూర్ణించి, జలముతో మెత్తగా నూరి

ఈ కల్కమును చేర్చి మందాగ్నిచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కదల్యాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సోమరోగము, మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, శుక్రరోగము, ప్రమేహము, బహుమూత్రము, అశ్మరి యివ్యాధి శమించును.

(38) కదంబః, కడిమిచెట్టు.

146. కదంబాది కషాయము

శ్లో॥ కదంబ మూల వల్కంచ ఖదిరాంగార మిశ్రితం ॥
మాసం నారీ పిబే త్క్వాథం యోని శూల నిపీడితా ।

(బ-ర-అసృగ్దర.)

కడిమివేరుమీదిపట్ట, చండ్రసారము, గుంటకలగర వీటిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయ మనుసరించి పాకము చేయవలెను. ఈ కషాయమును 1 పలము మోతాదు చొప్పున 1 మాసము సేవించవలెను. ఇందువలన యోనిశూల శమించును.

(39) కపిత్థః, వెలగచెట్టు.

147. కపిత్థాష్టక చూర్ణము

శ్లో॥ యవానీ పిప్పలీ మూల చాతుర్జాతక నాగరైః ।
మరిచాగ్ని జలా జాజీ ధాన్య సౌవర్చలైః సమైః ॥
వృక్షామ్ల ధాతకీ కృష్ణా బిల్వ దాడిమ దీప్యకైః ।
త్రిగుణైః షడ్గుణసితైః కపిత్థాష్టగుణైః కృతః ॥
చూర్ణోఽతీసార.....................జయేత్ ॥

(వా-అతీసార.)

ఓమము 1 తులము, మోడి 1 తులము, లవంగపట్ట 1 తులము, ఏలకులు 1 తులము, అనుపత్రి 1 తులము, నాగకేసరములు 1 తులము, శొంఠి 1 తులము, మిరియాలు 1 తులము, చిత్రమూలము 1 తులము, కురువేరు 1 తులము, నల్లజీలకర్ర 1 తులము, ధనియాలు 1 తులము, సౌవర్చలవణము 1 తులము, చింతపండు 3 తులములు, ఆరెపువ్వు 3 తులములు, పిప్పళ్ళు 3 తులములు, లేతమారేడుకాయలు (బిల్వశొంఠి) 3 తులములు, దానిమ్మబెరడు

3 తులములు, జీలకఱ్ఱ 3 తులములు, చక్కెర 6 తులములు, పచ్చివెలగ కాయలోనిగుజ్జు 8 తులములు, ఇట్లు గ్రహించి, ఇందలి చక్కెరను, మిగిలిన ద్రవ్యముల నన్నింటిని ప్రత్యేకముగ దంచి, వస్త్రగాళితము చేసి, యా చూర్ణముల రెంటిని ఒకటిగా చేర్చి బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇయ్యది కపిత్థాష్టచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున అనుపాన విశేషములతో సేవించవలెను. ఇందువలన అతీసారము, గ్రహణి, క్షయము, గుల్మము, ఉదరము, కాసము, శ్వాస, అగ్నిమాంద్యము, అర్శస్సు, పీనసము, అరుచి ఇవి శమించును.

148. కపిత్థ నిర్యాసాది కషాయము

శ్లో॥ కపిత్థ నిర్యాస వరాబ్దకం చ కార్పాస గుంజా కతకాస్థి దార్వి ॥
త్వక్కింశుకం తింత్రిణిబీజకంచ సిద్ధం జలం మేహహరం మధూక్తం ॥
(వై-చిం-ప్రమేహం.)

వెలగబంక, త్రిఫలములు, తుంగముస్తలు, ప్రత్తిగింజలు, గురుగింజవేరు, ఇండుప్రకాయ, మ్రానుపసపుమిాదిత్వక్కు, మోదుగచెక్క, చింతగింజలు, వీటిని సమాంశముగ గ్రహించి, మెత్తగా దంచి, కషాయవిధి ననుసరించి పాకము చేయవలెను. ఈ కషాయము 1 పలము మోతాదు చొప్పున కొద్దిగ తేనెతో చేర్చి సేవించవలెను. దీనిచే సమస్త ప్రమేహములును శమించును

(149) కపికచ్ఛూః, దురదగొండి.

149. దురాలభారిష్టము

శ్లో॥ పచే ద్దురాలభా ప్రస్థం ద్రోణేఽపాం ప్రస్థైః సహ।
దన్తీ పాఠాగ్నివిజయా వాసా మలక నాగరైః ॥
తస్మిన్ సితాశతం దద్యా త్పాదస్థేఽన్యచ్చ పూర్వవత్ ।
లింపే త్కుంభంతు ఫలినీ కృష్ణాచ వ్యాఘ్రమాక్షికైః ॥
(చ-అర్శ.)

దురదగొండివేళ్లు 1 ప్రస్థము గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేయవలెను. మరియు నాగదన్తిమూలము, విషగొద్ది, చిత్రి

మూలము, కరక్కాయలు, అడ్డసరపువేళ్ళు, ఉసిరికకాయలు, శుంఠి ఈద్రవ్యములను ప్రత్యేకముగ 2 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి దానిలో చేర్చవలెను. పిమ్మట 4 ప్రస్థములు మిగులువరకు కషాయము కాచి, చల్లబడిన పిమ్మట వేరొక పాత్రలోనికి వడియగట్టవలెను. తరువాత ఒక భాండమును గ్రహించి, ప్రియంగుపువ్వును, పిప్పళ్ళను, చవ్యమును తగు మాత్రముగా మెత్తగ చూర్ణించి, అందు కొద్దిగ ఘృతమును, తేనెను గలిపి ఆ పిండిని వెన్నవలె నూరి ఈ పిష్టమును భాండముయొక్క లోభాగమున బూసి పై కషాయము నిండు చేర్చవలెను. దీనిలో చక్కెర 100 పలములు కలిపి, 1 ప్రస్థము ఆరెపువ్వును గూడా చేర్చి, భాండముఖమును శరావముచే కప్పి, శరావపిధానమున సంధిబంధనము చేసి నియమితకాలమువరకు నటుల నే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రలోనికి వడియగట్టి, భద్రపరచవలెను. ఇది సిద్ధము చేయబడినట్టి దురాలభారిష్ట మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన జాఠరాగ్ని వృద్ధిపొందును. అర్శస్సు, గ్రహణి, పాండు, కుష్ఠము, ఉదరము, కృత్రిమవిషము, జ్వరము, శోష, ప్లీహ, హృద్రోగము, గుల్మము, రాజయక్ష్మ, ఛర్ది, కృమిరోగములు శమించును.

150. దురాలభాది క్వాథము

శ్లో॥ దురాలభా పర్పటక ప్రియంగు భూనింబ వాసా కటురోహిణీనాం॥
జలం పిబే చ్ఛర్కరయావగాఢం తృష్ణాస్రపిత్త జ్వరదాహయుక్తః॥
(గ-ని. జ్వర.)

దురదగొండివేళ్ళు, పర్పాటకము, ప్రియంగుపువ్వు, నేలవేము, అడ్డసరపు ఆకు, కటుకరోహిణి వీటిని సమాంశములుగ గ్రహించి, వీటితో కషాయవిధి ననుసరించి కషాయము కాచవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున చక్కెర బాగుగా చేర్చుకొని సేవించవలెను. ఇందువలన తృష్ణ, రక్తపిత్తము, జ్వరము దాహము వీటితో గూడిన జ్వరము శమించును.

(41) కమలం, పద్మము.

151. మహాపద్మ తైలము

శ్లో॥ పద్మ చేతస యష్ట్యాహ్వ ఫేనిలా పద్మకోత్పలైః।
పృథక్పంచపలై ర్ద్రవ్యై ర్బలా చందన కింశుకైః॥

జలే శృతైః పచే త్తైల ప్రస్థం సౌవీరసమ్మితం ।
లోధ్ర కాలీయ కోశీర జీవకర్షభ కేసరైః ॥
మదయన్తీ లతా పత్ర పద్మకేసర పద్మకైః ।
ప్రపౌండరీక కాశ్మర్య మాంసీ మేదా ప్రియంగుభిః ॥
కుంకుమస్య పలార్ధేన మంజిష్ఠాయాః ఫలేనచ ।
మహాపద్మ మిదం తైలం వాతాసృగ్జ్వరనాశనం ॥

(చ. వాతశో. శ్లో.)

తామరపువ్వులు, ప్రబ్బలిపట్ట, అతిమధురము, బచ్చలికాడ, పద్మకాష్ఠము, నల్లకలువదుంప, దర్భవేళ్లు, చిట్టాముట్టి, మంచిగంధము, మోదుగచెక్క వీనిని ప్రత్యేకముగ 5 పలముల చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి, 16 ప్రస్థముల జలమునందువేసి, 4 ప్రస్థములు మిగులునటుల కషాయము గాచవలెను. దానిని వేరొక పాత్రిలోనికి వడియగట్టి అందు తిల తైలము 1 ప్రస్థము, సౌవీరము * 1 ప్రస్థము చేర్చవలెను. మరియు లొద్దుగ పట్ట 1 తులము, మానుపసుపు 1 తులము, వట్టివేళ్ళు 1 తులము, జీవకము 1 తులము, ఋషభకము 1 తులము, నాగకేసరము 1 తులము, మాలతీపత్రములు 1 తులము, పద్మకేసరము 1 తులము, పద్మకాష్ఠ 1 తులము, ప్రపౌండరీక పుష్పము 1 తులము, పెద్ద గుమ్మడివేళ్ళు 1 తులము, జటామాంసి 1 తులము, మేద 1 తులము, ప్రేంఖణపువ్వు 1 తులము, కుంకుమపువ్వు 2 తులములు, మంజిష్ఠ 4 తులములు, వీని నెల్ల మెత్తగా దంచి, జలముతో కల్కముగా నూరి పైదానిలో చేర్చవలెను. పిమ్మట మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది మహాపద్మతైల మనబడును. దీనిని అభ్యంగము చేసిన వాతరక్తమును, జ్వరమును శమించును.

---

* సౌవీరము—

"యవైస్తు నిస్తుషైః పక్వైః సౌవీరం సాధితం భవేత్"

(శా. సం.)

బాగుగా పండిన యవలను దంచి పైనుండు పొట్టును తొలగించి అసవవిధానము ననుసరించి జలములో గలిపి పులియువరకు సంధానము చేసిన యట్టి ద్రవము సౌవీర మనబడును.

152. పంచారవింద ఘృతము

శ్లో॥ వేష్ట్యై ర్మృణాల బిస కేసర పత్ర బీజైః సిద్ధం సహేమశకలం పయసాధసర్పిః॥
పంచారవిందమితి తత్ప్రథితం పథి వ్యాధిం ప్రథాన్త పౌరుషబల ప్రీత్యై క్రి సేవ్యం॥
(వా-సూ-రసాయన.)

తామరతూండ్లు, తామరవేళ్ళు, తామరకింజల్కములు, తామరపత్రములు, తామరగింజలు, బంగారురేకులు వీటిని సమభాగములుగా గ్రహించి మెత్తగా నూరి కల్కము చేయవలెను. ఈ కల్కపరిమితికి 4 భాగము లుండు నట్లు ఘృతమును, ఘృతమునకు 4 భాగములు ఆంబోతు ఆవుపాలను గ్రహించి, ఈ మూడింటిని నొకపాత్రలో చేర్చి దర్వితో కలియబెట్టుచు మందాగ్నిచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది పంచారవింద ఘృతమని చెప్పబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన శుక్రక్షయము, బలక్షయము, ఓజఃక్షయము ఇయ్యవి శమించును.

153. అ ర విం దా స వ ము

శ్లో॥ అరవింద ముశీరంచ కాశ్మీరం నీల ముత్పలం।
మంజిష్ఠైలా బలా మాంసీ రంబుదం శారివాం శివాం॥
కఛీశక వచా ధాత్రీః శఠీం శ్యామాంస నీలినీం।
పటోలం పర్పటం పార్ధం మధూకం మధుకం మురాం॥
పలమానేన సంగృహ్య ద్రాక్షాయాం పలవింశతిం।
ధాతకీం షోడశపలాం జలద్రోణద్వయే క్షిపేత్॥
శర్కరాయా స్తులాం తత్ర గుడార్ధం మాక్షికస్యచ।
మాసం సంస్థాపయే ద్భాండే మృత్తికాపరిర్భిరే॥
బాలానాం సర్వరోగఘ్నో బలపుష్టాగ్ని వర్ధనః।
అరవిందాసవః ప్రోక్తః ఆయుష్యో గ్రహదోషహృత్॥
(భై-ర-బాలరోగ.)

పద్మకందము, వట్టివేరు, పెద్దగుమ్మడిపండు, నల్లకలువదుంప, మంజిష్ఠ, ఏలకులు, చిట్టాముట్టి, జటామాంసి, తుంగముస్తలు, సుగంధిపాల, కర

క్బ్రయాలు, తానికాయలు, వస, ఉసిరికకాయలు, కచోరాలు, తెగడ, ని
మ్మాలము, వేగిసాల్లు, సుగ్నాటసము, సుగ్దచెక్క, ఇప్పపువ్వు, ముస్త యా
లింద్రకొవ్వమము ఇవి యున్నియు ఒక్కొక్కటి పలము చొప్పునను, ద్రాక్ష 20 ప
లములు, ఆరెఫువ్వు 16 పలములు, చక్కెర 100 పలములు, తేనె 50 పలము
లను గ్రహించవలెను. వీనిలో చక్కెరను 32 సేరుల జలమునందు కలి
యుక భాండమునందు ఈ చక్కెరపాకమును చేర్చవలెను. పిమ్మట తేనె
గింజలు లేకుండునట్లు శుద్ధిపరచిన ద్రాక్షను చేర్చవలెను. అటుపిమ్మట ఆ
ఘధ్వమును విడిచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి, ఈ చూర్ణముని
ఆరెఫువ్వును అందు చేర్చి, పరిశుద్ధియగు హస్తముతో నన్నింటిని బాగు
కలియగలిపి, భాండముఖమును శరావముతో గప్పి, దృఢముగ సంధిబంధన
చేసి యొక మాస మటులనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రిలో
వడియగట్టి యుంచవలెను. ఇటుల సిద్ధమైనట్టిది యరవిందాసవమని వ్యవహారిం
చబడును. దీనిని ¼ తులము మోతాదు చొప్పున సేవించవలెను ఇందువల
బాలురకు గలుగు సకల గ్రహ దోషములను శమించును. బలము, పుష్టి,
వృద్ధి యగును. ఆయువు వృద్ధి పొందును. గ్రహదోషములు శమించును

154. ఉత్పలషట్కయోగము

శ్లో॥ ఉత్పలం ధాన్యకం శుంఠీ పృశ్నిపర్ణీ బలాయుతం ।
బాలబిల్వం గవాం తక్రే ణాత్యుక్ష్ణేనచ పేషయేత్ ॥
లేప ఆజకృతం మండం దేయ మానీయ శీతలం ।
జ్వరాతిసార శమనం బాలానాశనబలప్రదం ॥

(హా.జ్వరాతిసా

నల్లకలువదుంపలు, ధనియాలు, శుంఠి, కోలపొన్న, చిట్టాముట్టి,
వారేడుకాయలు (బిల్వఫలం) వీటిని సమాంశములుగా గ్రహించి మెత్త
గా మంగోటి మజ్జిగ సూరి ము చేయవలెను. పిమ్మట
లతో పిడుమ చేసి ... గలిపి, యది శీతలముగా నున్నప్పుడు దా
పానము చేయవలెను. ఇందువలన జ్వరాతిసారము శమించును. బాలురా
వృద్ధి పొందును.

(42) కరంజః, కానుగచెట్టు,

155. పూతీకరంజ చుక్రము

శ్లో॥ పచే త్తులాం పూతికరంజవల్కా-త్ ద్వే మూలత శ్చిత్రక కంటకార్యోః।
ద్రోణత్రయేఽపాం చరణావశేషే పూతే శతం తత్ర గుడస్య దద్యాత్ ।
పలికంచ సుచూర్ణితం త్రిజాత త్రికటూగంధిక దాడిమాశ్మభేదం।
పుర పుష్కర మూల ధాన్య చవ్యం హపుషా మార్ద్రిక మమ్లవేతసంచ ॥
శీతీభూతం క్షౌద్రవింశత్యుపేతం ఆర్ద్ర ద్రాక్షా బీజపూరార్ద్రకైశ్చ।
యుక్తం కామం గండికాభి స్తథేక్షోః పర్వైః పాత్రే మాసమాత్రేణ జాతం ।
చుక్రం....................................... ॥

(వా-అర్శ.)

పూతీకరంజత్వక్కు 100 పలములు, చిత్రమూలము 200 పలములు, వాకుడువేరు 200 పలములు ఇటుల గ్రహించి, వీటిని మెత్తగా నలియగొట్టి 48 ప్రస్థముల జలమున [illegible], 12 ప్రస్థములు మిగులువరకు కషాయము కాచవలెను. దీని నొక నెయ్యి పూసిన భాండములోనికి వడియగట్టి అందు 100 పలములు గుడమును కలపవలెను. పిమ్మట లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, మోడి, దానిమ్మకాయబెరడు, పాషాణభేది, గుగ్గిలము, పుష్కరమూలము, ధనియాలు, చవ్యము, బోడతరము, అల్లము, పుల్లప్రబ్బలి, ఇవి యన్నియు ఒక్కొక్క పలము చొప్పున మెత్తగా చూర్ణించి పై భాండములో చేర్చవలెను. తేనె 20 పలములును, పచ్చిద్రాక్షకాయల రసము 10 పలములును, మాదీఫలస్వరసము 10 పలములును, [illegible] చెరకుముక్కలను గూడ నందుచేర్చి బాగుగా కలియగలిపి భాండమును శరావముచేగప్పి, సంధిబంధనము చేసి యొక మాసమాటులనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రలోనికి వడియకట్టవలెను. ఇటుల సిద్ధమైనది పూతీకరంజచుక్ర (శుక్త) మనబడును. దీనిని

1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అర్శస్సు, పాండు, ఉదరము, గుల్మము, ప్లీహము, ఆనాహము, అశ్మరి, మూత్రకృచ్ఛ్రము ఇవి శమించును. జాఠరాగ్ని వృద్ధి పొందును.

156. పూతీకరంజ చూర్ణము

శ్లో॥ పూతీకపత్ర గజచిర్భట చవ్య వహ్ని
వ్యోషంచసంస్తరచితం లవణోపధానం।
దగ్ధ్వా విచూర్ణ్య దధిమస్తుయుతం ప్రయోజ్యం
గుల్మోదర శ్వయథు పాండుగదోద్భవేషు॥
(వా-గుల్మ.)

పూతీకరంజపత్రములు, ఏనుగు[illegible]ములు, చవ్యము, చిత్రమూలము, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, సైంధవలవణము వీటిని సమాంశములుగా గ్రహించవలెను. ఒక బానలో పూతీకరంజపత్రములను పేర్చి, వాటిపైని క్రమముగా నొకదానిపై నొకటి యుండునట్లు మిగిలిన ద్రవ్యముల నుంచి పైని శరావముతో మూసి, యా భాండమును పొయ్యిపై నుంచి యందలి ద్రవ్యము లన్నియు దగ్ధమై నల్లని మసి యగువరకు మధ్యమాగ్నిచే పాకము చేయవలెను. స్వాంగశీతలముగ గ్రహించి మెత్తగా చూర్ణించి యుంచవలెను. ఇయ్యది పూతీకరంజచూర్ణము, లేక పూతీకరంజాదిక్షారము అని వ్యవహరించ బడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున పెరుగుమీది తేటతో సేవింప వలెను. ఇందువలన గుల్మము, ఉదరము, శోఫ, పాండు, అర్శస్సు ఇవి శమించును.

157. పూతీకాది లేపము

శ్లో॥ పూతీ కార్క వ్యాధిఘాత స్నుహీనాం।
మూత్రే పిష్టాః పల్లవా జాతిజాశ్చ।
ఘ్నంత్యాలేపా చ్ఛిత్రదుర్నామ దద్రూః।
పామా వస్ఫోట దుష్టనాడీవ్రణాంశ్చ॥
(వా-శ్విత్ర.)

పూతీకరంజము, జిల్లేడు, రేల, జెముడు, జాజిమల్లి వీనియొక్క చిగుళ్ళను సమాంశములుగ గ్రహించి గోమూత్రముతో మెత్తగా వెన్నవలె నూరి

ముద్ద చేయవలెను. దీని [illegible] చేసిన [illegible] అగ్నిపుళ్ళు, తీట, గజ్జి, కుష్ఠము, దుష్టవ్రణ[illegible] శమించును.

158. కరంజాది లేపము

శ్లో॥ కరంజార్జున శేలూనాం కటభ్యాః కుటజస్యచ ।
శిరీషస్యచ పుష్పాణి మస్తునా దంశ లేపనం ॥

(వా-కీటలూతాదిచి.)

కానుగ, మద్ది, నక్కెర, మున్నెదిరిశెన, కొడిశపాల, దిరిశెన ఈ వృక్షములయొక్క పుష్పములను సమాంశములుగ గ్రహించి, పెరుగుమీది తేటతో మెత్తగా నూరి ముద్ద చేయవలెను. దీనిని తేలుకాటుపై లేపనము చేసిన తేలు విషము శమించును.

159. కరంజాది ఘృతము

శ్లో॥ కరంజ నింబార్జున తాల జంబూ ।
వటాదిభిః కల్క కషాయసిద్ధం ।
సర్పిర్నిహన్యాదుపదంశదోషం ।
సదాహపాకం స్రుతిరాగయుక్తం ॥

(భై-ర-ఉపదంశ.)

కానుగపట్ట, వేపచెక్క, మద్దిచెక్క, నల్లమద్దిచెక్క, నేరేడుచెక్క, మర్రిపట్ట, మేడిచెక్క, రావిచెక్క, జువ్విపట్ట, ప్రబ్బలిపట్ట వీటిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి, 16 భాగముల జలమునందువేసి నాలవ భాగము మిగులువరకు కషాయము కాచవలెను. పిమ్మట వీనిని వేరొక పాత్రలోనికి వడియగట్టి, అందు కషాయమునకు నాల్గవ భాగ ముండునట్లు ఘృతమును, ఘృతమునకు నాల్గవ భాగ ముండునట్లు పై కషాయ ద్రవ్యములయొక్క కల్కమును చేర్చి మృద్వగ్నిచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధమైనది కరంజాదిఘృతమనబడును. దీనిని బాహ్యముగా లేపనము చేసిన దాహము, పాకము, స్రావము, రాగము వీనితో గూడిన యుపదంశము శమించును.

160. కరంజఫలాద్యంజనము

శ్లో॥ కరంజస్య ఫలం శంఖం తిందుకం రూప్యమేవచ ॥
కాంస్యే నిఘృష్టం స్తన్యేన క్షతశుక్రి రాగజిత్ ॥

(భై-ర-నేత్ర.)

క్రానుగవిత్తులు, శంఖనాభి, విషముష్టిగింజలు, వెండిరజను, వీటిని సమాంశములుగ చూర్ణములు చేసి కాంస్యపాత్రలో వేసి అందు కొంచెము కొంచెముగా స్తన్యమును చేర్చుచు వెన్నవలె నూరి ముద్ద చేయవలెను. దీనిని నేత్రములందు అంజనమునకై యుపయోగించవలెను. ఇందువలన క్షతశుక్రము శమించును.

161. కరంజ లవణము

శ్లో॥ కరంజస్య త్వచం తూర్ణాం ద్వితులా పరిసమ్మితాం ।
ద్విద్రోణే కాంజికే పక్త్వా తస్మిన్నష్టావశేషితే ॥
లవణస్య చతుఃప్రస్థం ద్విప్రస్థం లశునస్యచ ।
ప్రత్యేక మాఢకం దద్యాత్ అజాక్షీరస్య మస్తునః ॥
దద్యాత్పృథ గ్ద్వికుడపం తైలస్యచ ఘృతస్యచ ।
సమ్యక్పాకేతు సకలే చూర్ణాన్యేతాని దాపయేత్ ॥
సచిత్రకం త్రికటుకం అజామోదా పునర్నవా ।
హింగు సౌవర్చలం చవ్యం యవక్షారం బిడం తథా ।
ముష్క- కారుష్క-క క్షారం తింత్రిణీ బ్రహ్మవృక్షయోః ।
బ్రాహ్మ్యా సోమార్గ్వధానాంచ స్నుహీక్షారం తథైవచ ॥
జీరకద్వయసంయుక్తం చూర్ణమేషాం పలద్వయం ।
కరంజ లవణం నామ సిద్ధభాండస్థితంచ తత్ ॥
గుల్మాష్ఠీల ప్లీహశూల రక్తగుల్మం వినాశయేత్ ॥

(బ-శా-గుల్మ.)

క్రానుగపట్ట 200 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి 32 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు కాచి వడియగట్టవలెను. ఈ కషాయమును వేఱొక పాత్రలో బోసి అందు సైంధవలవణచూర్ణము 4 ప్రస్థములును, వెల్లుల్లికల్కము (లేక) స్వరసము 2 ప్రస్థములును, మేకపాలు

2 ప్రస్థములును, పెరుగుమీఁది తేట 4 ప్రస్థములును, తిలతైలము 2 కుడపములును, ఘృతము 2 కుడపములును చేర్చి మందాగ్నిచే పాకము చేసి, యవసానమునందు చిత్రమూలము, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, ఓమము, గజ్జరవేళ్ళు, వేయించిన యింగువ, సౌవర్చలవణము, చవ్యము, యవక్షారము, బిడాలవణము, నెంకీపుచెట్టుక్షారము, నల్లజీడిచెట్టుక్షారము, చింతక్షారము, మోదుగక్షారము, బ్రాహ్మీక్షారము, సోమాక్షారము, కేలక్షారము, జెముడుక్షారము, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ ఇవి యన్నియు ఒక్కొక్కటి రెండేసి పలములచొప్పున గల యీ ద్రవ్యములను గ్రహించి, మెత్తగా దంచి వస్త్రగాలితము చేసి, ఈ మిశ్రమమును పైపాకమున చేర్చి బాగుగా కలియబెట్టి ఘృతము వ్రాసిన పాత్రయందు గ్రహించి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కరంజఘృతమనబడును. దీనిని ½ తులము మోతాదు చొప్పున సేవించవలెను. దీనివలన గుల్మములు, అష్ఠీల, ప్లీహావృద్ధి, శూల, రక్తగుల్మము ఇవి శమించును.

162. కరంజాది తైలము

(చ-ద-ఉపదంశ.)

ఈ యోగమున కరంజాదిఘృతమునకు చెప్పబడిన ద్రవ్యములతో ... తిలతైలమును చేర్చి సిద్ధము చేయవలెను. ఈ తైలమును ... శమించును.

(43) కరంజ, ఏనుగుపంగ్రపు చెట్టు.

దీనిని గురించి ప్రత్యేకముగ యోగములు కానరావు.

(44) కర్పూరః, పచ్చకర్పూరము.

163. సింహాస్యాది వటి

(భై-ర-కాస.)

ఆటరూషక మను ద్రవ్యముక్రింద నీ రోగమును జేయు విధానమును జూడుము.

164. కర్పూరాసవము

శ్లో॥ గులాం ప్రస్థానాం పరిగృహ్య శుద్ధాం,
పలాష్టకం చోదకమేకతశ్చ ।
విలాప నూనాస్త్ర ప్రసన్నాంగ జే కే ॥
... ॥

పలప్రమాణం పిహితేన భాండే ।
మాసం నిదధ్యాత్ భిషగత్ర యత్నాత్ ।
విషూచికాయాం హి మహౌషధం తత్ ।
స్నిహన్ని చాన్యాన్ వివిధాన్ వికారాన్ ॥

(భై-ర-అగ్నిమాంద్య.)

ఒక భాండమునందు పరిశుద్ధమగు సురను 100 పలములు పోసి, అందు హారతికర్పూరము 8 పలములును, చిన్నయేలకులు, తుంగముస్తలు, శుంఠి, ఓమము, మిరియాలు వీని చూర్ణము 1 పలమును చేర్చి యన్నింటిని బాగుగా కలిపి ఆసవవిధానమున సంధానముచేసి యొక మాస మట్టులనే యుంచవలెను. పిమ్మట దీనిని వేరొక పాత్రలోనికి వడియగట్టి యుంచవలెను. ఇయ్యది కర్పూరాసవ మనబడును. దీనిని ¼ ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే విషూచిక, అతిసారము మున్నగు అగ్నిమాంద్యముచే గలుగు వ్యాధులెల్ల శమించును. ఇది విషూచికకు ఉత్తమౌషధము.

165. కర్పూరాదిరసము

(భై-ర-అతీసార.)

ఈ యోగముయొక్క నిర్మాణవిధానము మున్నగు వానికి రసౌషధవిజ్ఞానమును జూడుము.

166. జాతీఫలాది చూర్ణము

శ్లో॥ జాతీఫలం విడంగాని చిత్రకం తగరం తథా ।
తాలీసం చందనం శుంఠీ లవంగం చోపకుంచికా ॥
కర్పూరం చాభయా ధాత్రీ మరిచం పిప్పలీ తుగా ।
ఏషాం అక్షసమాన్ భాగాన్ చాతుర్జాతకసంహితాన్ ॥
పలాని సప్తభంగస్య సితా సర్వసమా తథా ॥
ఏతచ్చూర్ణం........ప్రతిశ్యాయాంశ్చ దుస్సహాన్ ॥

(భై-ర-గ్రహణీ.)

జాజికాయలు, వాయువిడంగములు, చిత్రమూలము, గ్రంథితగరము, తాళీసపత్రి, చందనము, శుంఠి, లవంగాలు, నల్లజీలకర్ర, పచ్చకర్పూరము,

[illegible]కాయలు, ఉసిరికపప్పు, మిరియాలు, పిప్పళ్ళు, వెదురుప్పు, లవంగపట్ట, ఏలకులు, అవపత్రి, నాగకేసరాలు, శుద్ధిచేసిన గంజాయి యాకు ఇవియన్నియు ఒక్కొక్క తులము చొప్పున * 7 పలములు, చక్కెర 47 తులములు (అన్నిటికి సమము) ఇటుల గ్రహించవలెను. ఇందు కర్పూరమును, చక్కెరను విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా దంచి వస్త్రగాలితము చేయవలెను. పిమ్మట ఆ రెండు ద్రవ్యములను ప్రత్యేకముగా చూర్ణించి, వీటిని ఆ చూర్ణములో చేర్చి బాగుగా కలియబెట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది జాతీఫలాదిచూర్ణమనబడును. (ఇందు గంజాయియాకును విడచి మిగిలిన ద్రవ్యములతో నీ చూర్ణమును సిద్ధము చేసి ఉపయోగించుట గూడ వైద్యవ్యవహారము గలదు.) దీని 10 గురుగింజల మోతాదు చొప్పున నుపయోగించవలెను. ఇది గుణములు: కాసము, క్షయము, శ్వాస, అరుచి, అతిసారము, గ్రహణి, అగ్నిమాంద్యము, పీనసము, ప్రతిశ్యాయమును ఇవి తగ్గును.

167. జీరకాది మోదకము

శ్లో॥ శుద్ధచూర్ణీకృతం జీరం సంశుష్కమితం శుభం
తదర్ధం విజయాబీజం భర్జితం వస్త్రగాలితం ॥
[illegible] శుణ్ఠీ [illegible] నాగకేసరం ।
[illegible] తాలీసం జాతీకోశఫలే తథా ॥
[illegible] చైవ నాగకేసరకం లవంగకం ॥
[illegible] దాడిమం శఠీ తథా ॥
టంకణం పునర్నవం స్వర్జికా కంకోల వాలుకం ।
నాగకేసరం త్రికటుశ్చైవ ధాతకీ బిల్వ మజ్జకం ।
అశ్వగంధా దేవదారు కర్పూరం సప్రియంగుకం ॥
జీరకం శాల్మలీ చైవ కంకోలం పద్మవాలుకే ॥
ఏతేషాం సమం చూర్ణం గృహ్ణీయాత్ తు కుశలో భిషక్ ।
శర్కరా మధుసాజ్యేన మోదకంచ వినిర్మితం ।
ఖాదేత్ కర్షసమం తస్య ప్రత్యహం ప్రాతరుత్థితః ।

---

* గంజాయియొక్క శోధనవిధానము రసౌషధ విజ్ఞానమందలి విషవర్గ ప్రకరణమునుండి గ్రహించవలెను.

శీతతోయానుపానేన సర్వగ్రహణికాం జయేత్ ॥
.........భాషితం వృష్ణినాథేన జంతూనాం హితకారణం ॥

(భై-ర-గ్రహణి.)

జీలకర్రచూర్ణము 8 పలములు, వేయించిన గంజాయివిత్తులచూర్ణము 4 పలములు, లోహభస్మ, వంగభస్మ, అభ్రకభస్మ, చాగదుంప, తాలిసపత్రి, జాజికాయలు, జాపత్రి, ధనియాలు, త్రిఫలములు (ప్రత్యేకముగ), 1 తులం, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, లవంగాలు, రాతిపువ్వు, సుంచిగంధము, ఎఱ్ఱచందనము, జటామాంసి, ద్రాక్ష, కచ్చోరాలు, పొంగించిన వెలిగారము, సాంబ్రాణి, మధుయష్టి, వెనుపుష్ప, తక్కోలాలు, కురువేరు, చిట్టాముట్టి, త్రికటుకములు (ప్రత్యేకముగ) 1 తులము, ఆరెపువ్వు, మారేడు వేరు (లేక) కాయ, మద్దిచెక్క, శతపుష్పి, దేవదారు, పచ్చకర్పూరము, పేంకుణపువ్వు, పెద్దజీలకర్ర, బూరుగబంక, కటుకరోహిణి, సర్జకాష్ఠము, వాలుకయను గంధద్రవ్యము (లేక) బోలము, ఇవి యన్నియు ఒక్కొక్క తులము చొప్పున ఇటుల గ్రహించి, యిందలి చాగదుంప మొదలు వాలుక యను ద్రవ్యమువరకు గల ద్రవ్యములను గూడ మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేసి యిందు జీరకచూర్ణము మొదలు అభ్రకభస్మము వరకు గల ద్రవ్యములను చేర్చి యన్నింటిని చక్కగా కలియగలిపి యుంచవలెను. పిమ్మట నీ చూర్ణ సముదాయమునకు ద్విగుణముగా చక్కెరను గ్రహించి, మెత్తగా చూర్ణించి పై దానిలో గలపవలెను. పిమ్మట నీ చూర్ణము ముద్ద యగుటకు తగినంత ఘృతమును, తేనెను నందు గలిపి బాగుగా మర్దించి యొక్కొక్క తులము చొప్పున మోదకములను చేయవలెను. ఇటుల సిద్ధము చేయబడినది జీరకాదిమోదక మనబడును. దీనిని ఒక్కొక్క మోదకము మోతాదు చొప్పున ప్రతి రోజున ఉదయకాలమునందు శీతలజలానుపానముతో సేవించవలెను. ఇందువలన సమస్త గ్రహణులు, అగ్నిమాంద్యము, రక్తాతిసారము, అతిసారము, విషమజ్వరము, ఉదరము, అమ్లపిత్తము, శూల, అరుచి యివ్వన్నియు శమించును.

165. బృహజ్జీరకాది మోదకము

శ్లో॥ జీరకం కృష్ణజీరంచ షష్ఠం శుంఠీచ పిప్పలీ ।
మరిచా త్రిఫలా త్వక్చ పత్రి మేలాచ కేసరం ॥

శుభా లవంగం శైలేయం చందనం శ్వేతచందనం ।
కాకోలీ క్షీరకాకోలీ జాతీ కోశఫలే తథా ॥
యష్టి మధురికా మాంసీ ముస్తం సచగకం శఠీ ।
ధాన్యాకం దేవతాడంచ గురా దాడిమత్వక్ తథా ॥
శతపుష్పా పద్మకంచ మేథీచ సురదారుచ ।
సజలం నాళికాచైవ సైంధవం గజపిప్పలీ ॥
కర్పూరం వనితాచైవ కుంద కోటీ సమాంశకం ।
లోహా మభ్రక వంగానాం ద్విభాగం తత్ర దాపయేత్ ॥
ఏతాని సమభాగాని శ్లక్ష్ణచూర్ణాని కారయేత్ ।
సర్వచూర్ణ సమం దేయం భ్రష్టజీరక చూర్ణకం ॥
సితా ద్విగుణితా దేయా మోదకం పరికల్పయేత్ ।
ఘృతేన మధునా మిశ్రం మోదకంచ భిషగ్వరః ॥
భక్షయేత్ ప్రాత రుత్థాయ యథాదోషం యథాబలం ।
గవ్యం సశర్కరం చైవ చానుపానం ప్రయోజయేత్ ॥
... ...
అయం సర్వగదచ్ఛేదీ జీరకాద్యోహి మోదకః ॥

(భై-ర-గ్రహణి.

జీలకర్ర, నల్లజీలకర్ర, చంగల్వకోష్టు, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, త్రిఫలములు (ప్రత్యేకముగ) 1 తులము, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, నాగకేసరములు, వెదురుప్పు, లవంగాలు, జాతిపువ్వు, రక్తచందనము, మంచిగంధము, కాకోలి, క్షీరకాకోలి, జాతిపత్రి, జాజికాయలు, అతిమధురము, నాగముంప, జటామాంసి, తుంగముస్తలు, పర్పాటకము, కచోరాలు, ధనియాలు, వాయువిడంగవిత్తులు, ముగయను గంధద్రవ్యము, దాక్ష, వ్యాఘ్రనఖము, శతపుష్పి, పద్మకాష్ఠము, మెంతులు, దేవదారు, వట్టివేరు, బోలము, సైంధవలవణము, గజపిప్పళ్ళు, పచ్చకర్పూరము, కలఖండ, సాంబ్రాణి. ఇవి యన్నియు ఒక్కొక్క తులము చొప్పున లోహభస్మ 2 తులములు, అభ్రక భస్మ 2 తులములు, వంగభస్మ 2 తులములు, వేయించిన జీలకర్ర చూర్ణము 50 తులములు, చక్కెర 200 తులములు ఇటుల గ్రహించి జీరకాది మోదకము వలెనే మధుఘృతముల కలయికతో నొక్కొక్క తులము పరిమితిగల మోదకములను సిద్ధము చేయవలెను. వీటిని ప్రతి దినమునను ఉదయము కాలమున

ఉత్కర్కర మోదకము మోతాదు చొప్పున చక్కెర చేర్చిన ఆవుపాలతో సేవింపవలెను. ఇందువలన ఎనుబది వాతవ్యాధులు, నలుబది పిత్తవ్యాధులు, అతిసారము, శూల, అగ్నిమాంద్యము, జీర్ణజ్వరము, విషమజ్వరములు, వంధ్యాత్వము, శుక్రక్షయము, సూతికారోగము, ప్రదరము, సర్వాంగదాహము ఇత్యాదులు శమించును. బలము, వర్ణము కలుగును.

169 అగ్నికుమార మోదకము

శ్లో॥ ఉశీరం వాలకం ముస్తం త్వక్పత్రం నాగకేసరం ।
జీరకద్వయంచ శృంగీచ కట్ఫలం పుష్కరం శటీ ॥
త్రికటుం బిల్వకం ధాన్యం జాతీఫల లవంగకం ।
కర్పూరం కాంతలోహంచ శైలజం వంశలోచనా ॥
ఏలాబీజం జటామాంసీ రాస్నా తగర పాదుకం ।
సమంగాతిబలా నాభ్రం మురా వంగం తథైవచ ॥
అమీషాం చూర్ణ సమా మేథీ చూర్ణార్ధం విజయా రజః ॥
శర్కరా మధుసంయుక్తం మోదకం పరికల్పయేత్ ।
కర్ష మేకం ప్రమాణం తు భక్షయేత్ప్రాత రుత్థితః ।
శీతతోయానుపానేన అజేన పయసాథవా ।
గ్రహణీం దుస్తరం హంతి.............. .... ॥

(భై-ర-గ్రహణి.)

వట్టివేరు, కురువేరు, తుంగముస్తలు, లవంగపట్ట, ఆకుపత్రి, నాగకేసరము, జీలకర్ర, నల్లజీలకర్ర, కర్కాటకశృంగి, కాయఫలచెక్క, పుష్కరమూలము, కచోరాలు, త్రికటుకములు (ప్రత్యేకముగ) 1 తులము, బిల్వ, ధనియాలు, జాజికాయ, లవంగాలు, పచ్చకర్పూరము, కాంతలోహ భస్మము, గోమూత్రశిలాజిత్తు, వెదురుప్పు, ఏలకులు, జటామాంసి, సన్నరాష్ట్రము, గంధతగరము, మంజిష్ట, అతిబల, అభ్రకభస్మము, మురయను గంధద్రవ్యము, వంగభస్మము ఇవి ఒక్కొక్కటి తులము చొప్పునను, మెంతులు 32 తులములు, గంజాయాకు తులములు, చక్కెర 192 తులములు, ఇటుల గ్రహించి, యిందలి భస్మములు విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము చేసి ఆ పైభస్మములను చేర్చవలెను. చక్కెరనుగూడ ప్రత్యేకముగ చూర్ణించి

పై చూర్ణములో కలుపవలెను. పిమ్మట కావలసినంత తేనెను చేర్చి ఒక్కొక్క కర్షము చొప్పున మోదకములను సిద్ధము చేయవలెను. ఇటుల సిద్ధముచేయబడి నట్టివి అగ్నికుమార మోదకములని చెప్పబడును. వీటిని ఒక్కొక్క మోదకము మోతాదు చొ॥న ప్రతిరోజూ ఉదయమున శీతలజలానుపానముతో గాని, మేక పాలతో గాని, సేవించవలెను. ఇందువలన తీవ్రమగు గ్రహణి, శ్వాస, కాస, అమవాతము, అగ్నిమాంద్యము, జీర్ణజ్వరము, విషమజ్వరము, విబంధము, ఆనాహము, శూల, యకృద్వృద్ధి, ప్లీహావృద్ధి, క్షయము, ఉదావర్తము, గుల్మము, ఉదరము ఇవి శమించును.

170. కర్పూరాది చూర్ణము

శ్లో॥ కర్పూర కోచకం కోల జాతీఫల దళైః సమైః।
లవంగ మాంసీ మరిచైః కృష్ణా శుంఠీ వివర్ధితైః॥
చూర్ణం సితాసమం ప్రాహ్యం ......।
ప్రయుక్తం చానుపానైర్వా భేషజాన్వేషిణాం హితం॥

(వై-చిం-క్షయ)

పచ్చకర్పూరము, లవంగపట్ట, తక్కోలములు, జాజికాయ, జాపత్రి, లవంగాలు, ఇవన్నియు తులము చొ॥న, జటామాంసి 2 తులాలు, మిరియాలు 3 తులాలు, పిప్పళ్లు 4తులాలు, శొంఠి 5తులాలు, ఇటుల గ్రహించి ఇందు కర్పూరమును విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము చేయవలెను. పిమ్మట కర్పూరమును ప్రత్యేకముగా చూర్ణించి పై చూర్ణములో కలుపవలెను. ఈ చూర్ణ సముదాయమునకు సమముగా 20 తులములు చక్కెరను గ్రహించి మెత్తగా చూర్ణించి దీనినిగూడ పై చూర్ణములో చేర్చి యన్నింటిని బాగుగా కలియ గలపవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కర్పూరాది చూర్ణమనబడును. దీనిని 20 యవల మోతాదు చొ॥న సేవించవలెను. ఇందువలన దాహము, క్షయ, కాసము, వైవర్ణ్యము, పీనసము, శ్వాస, ఛర్ది, గళరోగము, ఇయ్యవి శమించును. హృదయమునకు హితమగును.

171. కర్పూరాది తైలము

పచ్చకర్పూరము, ఆవాలు, తులసియాకు, శుంఠి, మిరియాలు, వెల్లుల్లి, ఎండుమిరపకాయలు, మునగచెక్క, ఇటుల తులము చొ॥న గ్రహించి ఇందలి

కర్పూరమును విడచి మిగిలిన ద్రవ్యములను జలముతో మెత్తగా నూరి ముద్ద చేయవలెను. ఒక పాత్రయందు 8 పలములు తిలతైలమును, 32 పలములు జలమును బోసి అందు పై ద్రవ్య పిష్టమును చేర్చి మృద్వగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇటుల వడియగట్టుటకు ముందు ఒకపాత్రలో హారతికర్పూరమును చూర్ణము చేసి యుంచి, పిమ్మట నా తైలము నందు వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినది కర్పూరాది తైలమని వ్యవహరింపబడును. దీనిని పైకి అభ్యంగరూపమున నుపయోగించవలెను. ఇందువలన గలగండ, గండమాల, అపచి, గ్రంథి యివ్యాధి శమించును. మరియు సన్నిపాత జ్వరములలోను, కలరాలోను, శరీరము మర్దించినయెడల మిక్కిలి ప్రయోజనకారియగును.

(అం. ఆ. ఫా. ఔ. యో)

172. కర్పూరాది లేపము

మధూచ్ఛిష్టము 16 భా. హారతికర్పూరము 2 భా. మెంథాల్ 4 భా. ఆయిల్ ఆఫ్ వింటర్‌గ్రీన్ 1 భా. లవంగతైలము 1 భా. మిథిలేటెడ్ స్పిరిటు 1 భా. ఇటుల గ్రహించవలెను. మెథిలేటెడ్ స్పిరిటులో కర్పూరమును బాగుగా కలిపి యుంచవలెను. మధూచ్ఛిష్టము నగ్నిసంయోగముచే బాగుగా కరిగించి పై స్పిరిటును అందు జేర్చవలెను. పిమ్మట మెంథాలును గూడా అందు జేర్చి తిరిగి వెచ్చబెట్టవలెను. అటుపిమ్మట మిగిలిన ద్రవ్యములను గూడా నందు చేర్చి బాగుగా కలియగలిపి, నిప్పులమీదనుండి క్రిందకు దింపి, మూత మూసి చల్లారబెట్టవలెను. ఇది చల్లబడినప్పుడు చూచినచో గడ్డకట్టి వెన్నవలె నుండును. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కర్పూరాదిలేప మనబడును. ఇందు తెల్లమైనమును చేర్చవలెనని తెలియవలెను. దీనిని బాహ్యముగా శరీరముపై రుద్దినచో తలనొప్పి, పార్శ్వశూల, వాతనొప్పులు, కీళ్లనొప్పులు, దురదలు, గ్రంథులు, సెగగడ్డలు, ఇవి శమించును. ఈ లేపనమును రుద్దుటకు ముందుగా నా యా శరీరభాగములందు వేడినీళ్లతో కాపడము చేయవలెను.

(అం. ఆ. ఫా. ఔ. యో.)

45. కంగుః - కొర్రలు.

దీనిని గురించి ప్రత్యేకముగా నౌషధయోగములు గానరావు.

46. కంపిల్లః - కంపిల్లకము.

173 కంపిల్లకాది చూర్ణము

శ్లో॥ కంపిల్ల సప్తచ్ఛద శాలజాని విభీతకా రోహితక కుటజాని।
కపిత్థపుష్పాణి చ చూర్ణితాని క్షౌద్రేణ లిహ్యాత్ కఫపిత్త మేహీ॥
(చ-ప్రమేహ)

కంపిల్లము, ఏడాకులపొన్న, నల్లమద్ది, శానికాయచెట్టు, ములుమోదుగ కొడిశపాల, వెలగచెట్టు, వీనియొక్క పుష్పములను సమాంశములుగా గ్రహించి చెండబెట్టి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఈ చూర్ణమును 10 యవల మోతాదు చొ॥న తేనెతో గలిపి సేవించవలెను. ఇందువలన కఫపిత్తజ ప్రమేహములు శమించును.

174. రెండవ కంపిల్లకాది చూర్ణము

శ్లో॥ కంపిల్లకం హరీతక్యో విడం త్రిఫలాని చ।
శ్యామాం వచాం ......విడంగా న్యమ్లవేతసం॥
యవక్షారం యవానీం చ వీజే దుగ్ధేన వారిణా।
ఏతద్ధి గుల్మనిచయం స శూలం సపరిగ్రహం।
భినత్తి సప్తరాత్రేణ వాయు ర్వ్రాభ్రో యథా ఘనాన్।
(గ-ని-గుల్మ)

కంపిల్లము, కరక్కాయలు, బిడాలవణము, మాదీఫలబీజములు, తెగడ వేసు, వస, వాయువిడంగాలు, పుల్లప్రబ్బలి, యవక్షారము, ఓమము, వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఈ చూర్ణమును క్షైతులము మోతాదు చొ॥న వేడినీళ్లతో సేవించవలెను. ఇందువలన శూలాదులతో గూడిన గుల్మము అతిశీఘ్రముగ శమించును.

175. కంపిల్లకాది ఘృతము

శ్లో॥ స్నుహీ క్షీరపలే ద్వే చ ప్రస్థార్ధం చైవ సర్పిషః।
కంపిల్లక పలంచైవ పలార్ధం సైంధవస్యచ॥
త్రివృతాయాః పలంచైవ కుడవం ధాత్రీజాత్ రసాత్।
తో యప్రస్థేన సంయుక్తం శనై ర్మృద్వగ్నినా పచేత్।
శక్తి ప్రమాణం పాతవ్యం జఠరే ప్లీహగుల్మయోః॥
(గ-ని-ఉదర.)

కంపిల్లము 1 పలము, సైంధవలవణము ½ పలము, తెగడవేరు 1 పలము వీనిని మెత్తగా జలముతో నూరి ముద్ద చేయవలెను. ఒక పాత్రయందు, ½ ప్రస్థము ఉశిరికపండ్ల స్వరసమును, జలము 1 ప్రస్థమును, ఆవుపాలు 2 పలములును, నెయ్యి ½ ప్రస్థమును పోసి అంగుపై ద్రవ్యపిష్టమును చేర్చి మందాగ్నిచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది కంపిల్లకాది ఘృతము (లేక) మహాబిందుఘృతము అనిపేర్కొనబడును. దీనిని ½ తులము మొదలు 1 తులము వరకు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన ఉదరము, ప్లీహవృద్ధి, గుల్మము శమించును.

(47) కాకజంఘా- వెలమసంధి.

176. కాకజంఘాది చూర్ణము

శ్లో॥ స్యాత్కాకజంఘా లవణాని పంచ పాఠా యవక్షారక చిత్రకాద।
కర్చూరకం పిప్పలికా బృహత్యౌ సాధ్మాన వాతగ్రహణీషు చూర్ణం॥
(గ-ని-గ్రహణి)

వెలమసంధి, సాముద్రలవణము, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, కాచలవణము, చిరుబొద్ది, యవక్షారము, చిత్రమూలము, కచూరాలు, పిప్పళ్లు, పెద్దములకవేరు, వాకుడు(సమూలము) వీనినిసమాంశములుగగ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఈ చూర్ణమును ¼ తులం మోతాదు చొప్పున వేడినీళ్ళతో సేవించవలెను. ఇందువలన ఆధ్మానముతో కూడిన వాతజగ్రహణి శమించును.

177. కాకజంఘాది లేపము

శ్లో॥ కాకజంఘా శిరీషస్య పుష్పం శ్లేష్మాతకత్వచః।
కృతమాలస్య పత్రాణి, వాజిగంధా ప్రియంగవః॥
ప్రదేహం కఫవీసర్పే కదుష్ణంచ ప్రయోజయేత్॥
(గ-ని-విసర్ప.)

వెలమసంధి, దిరిసెనపువ్వు, నక్కెరపట్ట, రేలఆకులు, పెన్నేరుగడ్డ, ప్రేంఖణపువ్వు వీనిని సమాంశములుగ గ్రహించి, జలముతో మెత్తగా నూరి, ఉడకబెట్టి గోరువెచ్చగా లేపనము చేయవలెను. ఇందువలన కఫజవిసర్పము శమించును.

178. కాకజంఘాది క్వాథము

శ్లో॥ కాకజంఘా చాతిబలా హ్రీబేరాంబుద నాగరం।
ధాత్రీ కుస్తుంబురుః క్వాథః పిత్తజ్వర వినాశనః॥

(వై-చి-జ్వర.)

వెలమసంధి, అతిబల, వట్టివేరు, తుంగముస్తలు, శుంఠి, ఉశిరికపప్పు, కొత్తిమెర్లు, వీనిని సమాంశములుగ గ్రహించి కషాయవిధి ననుసరించి కషాయము కాచవలెను. దీనిని 1పలము మోతాదుచొప్పున సేవించవలెను. ఇందువలన జ్వరము శమించును.

కాకమాచీ - కామంచిచెట్టు.

179. వాయస్యాది ఘృతము

శ్లో॥ వాయసీ ఫల్గు తిక్తానాం శతం దత్వా పృథక్ పృథక్।
ద్వే లోహరజసః ప్రస్థే త్రిఫలాక్వాథకం తథా॥
త్రిద్రోణేఽపాం పచేద్యావద్భాగో ద్వావసనాదపి।
శిష్టౌచ విపచేద్ధీమాన్ ఏభిః శ్లక్ష్ణప్రపేషితైః॥
కైరీయరిందగ్రియవ వ్యోష త్వగ్దారు చతురంగులైః।
పారావతపదీ దన్తీ వాకుచీ కేసరాహ్వయైః॥
కటుకాఖ్యా చ తత్పక్వం ఘృతం కుష్ఠేషు యోజయేత్।
దోషధాత్వాశ్రితం పానాదభ్యంగాత్ త్వగ్గతం తథా॥
అప్యసాధ్యం నృణాం కుష్ఠం నామ్నా నీలం నియచ్ఛతి॥

(సు-కుష్ఠ)

కామంచి (సమూలము) 100పలములు, బ్రహ్మమేడిపట్ట 100పలములు, కటుకరోహిణి 100 పలములు, ఇనుపరజను 2 ప్రస్థములు, త్రిఫలములు 12లు, వేగిసచేవ 2 ప్రస్థములు, ఇట్టుల గ్రహించి మెత్తగా నలియగొట్టి ద్రోణముల జలమునందు వేసి 2 ప్రస్థములు మిగులునటుల కషాయము గాచి వడపోవలెను. ఇందు అరప్రస్థము ఘృతమును, కొడిశపాలగింజలు, త్రికటులు, లవంగపట్ట, దేవదారు, శేలపట్ట (లేక) గుజ్జు, పాంసపాది, నాగదంతి, బావంచాలు, నాగడపట్ట, వీటిని ఒక్కొక్క తులము చొప్పున జలముతో మెత్తగా నూరిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృత

పాకముచేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముచేయబడినట్టిది వాయస్యాది ఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు ప్రా॥న సేవించవలెను. అభ్యంగమునకు గూడ నుపయోగింపవలెను. ఇందువలన కుష్ఠరోగము శమించును.

180. వాయస్యాది లేపము

శ్లో॥ వాయస్యేడ గజా కుష్ఠ కృష్ణాభి ర్గుటికా కృతా ।
బస్తమూత్రేణ సంపిష్టా ప్రలేపా చ్ఛ్విత్రనాశనీ ॥

(శార్ఙ్గధర-ఉ-అ-11.)

కాకమంచి (సమూలము), తగిరిశ గింజలు, చెంగల్వకోష్టు, పిప్పళ్లు, వీటిని సమాంశములుగ గ్రహించి మేకమూత్రముతో నూరి గుటికలను జేసి ఛాయాశుష్కము చేయవలెను. ఒక్కొక్క గుటికను మేకమూత్రములో నరుగదీసి లేపనము చేయవలెను. ఇందువలన శ్విత్రకుష్ఠము శమించును.

181. కాకమాచ్యాది తైలము

శ్లో॥ కాకమాచీ రసే సిద్ధం కటుతైలం చతుష్పలం ।
మనశ్శిలా సోమరాజీబీజ సిందూర గంధకైః ॥
కాణమాత్రైః క్రమాదభ్యంగా ద్ధంత్యవశ్య మరూంషికాన్ ॥

(ర-ర-అరూంషిక)

కాకమంచి సమూలముగా గ్రహించి మెత్తగా దంచి అందుండి స్వరసమును దీయవలెను. ఈ స్వరసము 16పలములు, ఆవనూనె 4పలములు, మణిశిల $\frac{1}{4}$ తులము, బావంచిగింజలచూర్ణము $\frac{1}{4}$ తులము, గంగసిందూరము $\frac{1}{4}$ తులము, గంధకము $\frac{1}{4}$ తులము వీటినన్నింటి నొక పాత్రయందు జేర్చి మెల్ల మెల్లగ కలుపుచు మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. దీనిని బాహ్యముగా నభ్యంగము జేసిన అరూంషికములు (శిరస్సునందుబుట్టు కురుపులు) శమించును.

182. కాకమాచ్యాది ఘృతము

శ్లో॥ కాకమాచీదళరసే యష్టీకల్కం ప్రసాధితం ।
తైలం ఘృతం వా పానేన స్వరసాదహరం పరం॥

(స-యో.

కావంచియాకు స్వరసము 4 ప్రస్థములు, ఘృతము 1 ప్రస్థము, మధుయష్టికల్కము $\frac{1}{8}$ ప్రస్థము, వీని నన్నింటి నేకముగా నొకపాత్రయందు జేర్చి

మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది కాకమాచ్యాది ఘృతమని చెప్పబడును. దీనిని ఒకతులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన స్వరభంగము శమించును. ఇందు ఘృతమునకు బదులుగా తైలమును జేర్చి తైలపాకముగూడా జేయవచ్చును. ఈ తైలమును గూడ పానము జేసిన స్వరభంగము శమించును.

(49) కాకోళి – కాకోళియను కందము

183. కాకోళ్యాది క్వాథము.

శ్లో॥ కాకోళీ బృహతీ ముస్తా కుష్ఠం దారు విషాఽమృతా ।
శుంఠీ క్వాథః సితా పీతో హంతి వాతజ్వరం పరం ॥

(గ–ని–జ్వర)

కాకోళి, పెద్దములక వేరు, తుంగముస్తలు, చంగల్వకోష్టు, దేవదారు అతివస, తిప్పతీగె, శుంఠి, వీటిని సమాంశములుగ గ్రహించి మెత్తగా నలియ గొట్టి కషాయవిధి ననుసరించి పాకము చేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున చక్కెరతో జేర్చి సేవించవలెను. ఇందువలన వాతికజ్వరము శమించును.

184. కాకోళ్యాది గణక్వాథము

కాకోళ్యాది గణము * నందు జెప్పబడిన ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి మెత్తగా నలియ గొట్టి కషాయవిధి ననుసరించి కషాయము గాచవలెను. దీనిని 1పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన జీవనము, బృంహణము, వృష్యము, స్తన్యవృద్ధియు నగును. కఫము వృద్ధిపొందును. పిత్త వాతములు, రక్తదోషమును శమించును.

(సు–సూ–38–అ)

* కాకోళ్యాదిగణము– ఔషధవిజ్ఞానమున 4వ, అధ్యాయమున దెలుపబడిన సుశ్రుతోక్త గణములను జూడనగును.

185. కాకోళ్యాది ఘృతము

శ్లో॥ అమృతాయాః శతం ప్రాస్య జలద్రోణే విపాచయేత్ ।
చతుర్భాగావశిష్టం తు ఘృతప్రస్థం విపాచయేత్ ॥
క్షీరం చతుర్గుణం తత్ర దాపయే న్మతిమాన్ భిషక్ ।
కల్కం చాత్ర ప్రవక్ష్యామి యథావ దనుపూర్వశః ।
కాకోళీ క్షీరకాకోళీ జీవకర్షభకౌచ యత్ ।

శీతతోయానుపానేన సర్వగ్రహణికాం జయేత్ ॥
.........భాషితం వృష్ణినాథేన జంతూనాం హితకారకం ॥
(శ్లో-గ్రహణీ [illegible])

జీలకర్రచూర్ణము 8 పలములు, వేయించిన గంజాయి [illegible] 4 పలములు, లోహభస్మ, వంగభస్మ, అభ్రకభస్మ, చాగ [illegible], [illegible] జాజికాయలు, జాపత్రి, ధనియాలు, త్రిఫలములు (ప్రత్యేకముగ), 1 [illegible], లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, [illegible], [illegible] గంధిగంధము, ఎర్రచందనము, జటామాంసి, ద్రాక్ష, [illegible], [illegible] పాలిగారము, సాంబ్రాణి, మధుయష్టి, వెగుబస్పు, [illegible], [illegible] చిట్లాముట్టి, త్రికటుకములు (ప్రత్యేకముగ) 1 [illegible], [illegible] వేరు (లేక) కాయ, మద్దిచెక్క, శతపుష్పి, [illegible], [illegible], [illegible] పెద్దజీలకర్ర, బూరుగబంక, కటుక [illegible], [illegible] వాలుకయను గంధద్రవ్యము (లేక) బోలము, ఇవి [illegible] తులము చొప్పున ఇటుల గ్రహించి, యిందలి చాగ [illegible] యను ద్రవ్యమువరకు గల ద్రవ్యములను గూర్చి మెత్తగా [illegible] గాలితము చేసి యిందు జీరకచూర్ణము మొదలు [illegible] ద్రవ్యములను చేర్చి యన్నింటిని చక్కగా కలియబెట్టి [illegible]. పిమ్మట నీ చూర్ణ సముదాయమునకు [illegible] మెత్తగా చూర్ణించి పై దానిలో గలపవలెను. పిమ్మట నీ చూర్ణ [illegible] యగుటకు తగినంత ఘృతమును, తేనెను నందు గలిపి బాగుగా [illegible] రెండేసి తులము చొప్పున మోదకములను చేయవలెను. ఇటుల [illegible] చేయుబడినది జీరకాది మోదక మనబడును. దీనిని [illegible] మోతాదు చొప్పున ప్రతి రోజున [illegible] [illegible] తో సేవించవలెను. ఇందువలన సమస్త గ్రహణీ [illegible] [illegible] సారము, అతిసారము, విషమజ్వరము, [illegible] ఆరుచి యిత్యాది శమించును.

168. [illegible] కాది మోదకము

శ్లో॥ జీరకం కృష్ణజీరంచ వస్త్రం శుంఠీచ పిప్పలీ ।
మరిచం త్రిఫలా త్వక్చ పత్రి [illegible] ॥

సర్వాసు గండమాలాసు గలగండే తథైవ చ ।
నాడీవ్రణేషు గండేషు గుటికేయం ప్రశస్యతే ॥

(భై- ర- గలగండాది)

త్రిఫలాచూర్ణము 3 తులములు, త్రికటుచూర్ణము 6 తులములు, దేవకాంచనపుపట్టచూర్ణము 12 తులములు, శోధితగుగ్గులు 21 తులములు, ఇటుల గ్రహించి ఇందలి గుగ్గులును గుడమునకువలె పాకముజేసి అందు పై చూర్ణములనుచేర్చి బాగుగాకలిపి ఈపాత్రను నిప్పులమీదనుండి క్రిందకుదింపవలెను. ఇది కొంచెము చల్లబడినప్పుడు అందు తేనె 30 తులములు చేర్చి బాగుగా కలియగలిపి 5 యవల పరిమితిని గుటికలను జేయవలెను. ఇటుల సిద్ధముచేయబడినట్టిది కాంచనారగుగ్గులని చెప్పబడును. ఒక్కొక్కగుటిక మోతాదుచొప్పున సేవించవలెను. ఇందువలన గండమాల, గలగండ, నాడీవ్రణము ఇవి శమించును.

187. కాంచనగుటిక

కాంచనారగుగ్గులు యోగమునకును, ఈయోగమునకును, ద్రవ్యగ్రహణాదులందెట్టి భేదమును గ్రంథమునందు గానరాదు. కావున దీనిని పైయోగముతో సమమైనదిగనే దెలియనగును.

(ర-ర-గలగండాది)

(51) కారవేల్లం - కాకర.

188 వంధ్యా కర్కోటకాది లేపము

శ్లో॥ వంధ్యా కర్కోటకీ మూలం గోమయేన సుసంశృతం ।
అర్కదుగ్ధేన సమ్మిశ్ర్య మాతపే శోషయే త్రిధా ॥
క్షారార్క దుగ్ధ సహితం శోషయే ద్గంధ లేపనం ।
కపోల దంత వ్రణకం నాశయే న్నాత్ర సంశయః ॥

(బ-రా-దంతరోగ)

గొడ్డుఆగాకరగడ్డను గోమయముకలిపిన జలముతో నుడకబెట్టి పిమ్మట శుద్ధోదకముచె కడిగి యెండబెట్టవలెను. తరువాత నీగడ్డను చిన్న చిన్న ముక్కలుగా గోసి జిల్లేడుపాలలో వేసి యెండించవలెను. ఇటుల మూడుమారులు భావనజేసి ఆముక్కలను తిరిగి జిల్లేడుపాలలో వేసి అందు కొద్దిగ యవక్షారము జేర్చి బాగుగా కలిపి యెండించవలెను. పిమ్మట నీ ద్రవ్య సముదాయమును

జలముతో మెత్తగా నూరి దంతములకు లేపనము చేయవలెను. ఇందువలన దంతజవ్రణములు శమించును.

(52) కార్పాసీ- ప్రత్తిచెట్టు.

189. కార్పాసాస్థ్యాది తైలము

శ్లో॥ కార్పాసాస్థి కులత్థానాం రసే సిద్ధంచ వాతనుత్ ॥

(చ-వాతరోగ)

ప్రత్తిగింజలు 1 ప్రస్థము, ఉలవలు 1 ప్రస్థము, వీటిని నలియగొట్టి 8 ప్రస్థముల జలమునందువేసి నాల్గవవంతు మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. ఇందు $\frac{1}{2}$ ప్రస్థము తిలతైలమును, 2 ప్రస్థములు ఆవుపాలను, చిత్రమూలము, సైంధవలవణము, చిట్టాముట్టి, సన్నరాష్ట్రము మున్నగు వాతహరద్రవ్యముల కల్కము 3 పలములును (మూలమున కల్కమును, పాలును చెప్పబడక పోయినను ,చిత్రమూలాది ద్రవ్యముల కల్కమును, పాలును వాతహర తైలపాకములందు చేర్చుకొనుట సాంప్రదాయము) చేర్చి మందాగ్నిచే తైలపాకముచేసి వడియగట్టవలెను. దీనిని అభ్యంగము చేసిన సమస్తవాతవ్యాధులును శమించును.

190. కార్పాసపత్రాది లేపము

శ్లో॥ కార్పాసికా పత్ర విమిశ్ర కాకజంఘా కృతో మూలక బీజయుక్తః

తక్రేణ లేపః క్షితిపుత్రవారే సిధ్మాని సద్యో నయతి ప్రణాశం ॥

(గ-ని-కుష్ఠ)

ప్రత్తియాకులు, వెలుమసందియాకులు, ముల్లంగివిత్తులు వీటిని సమాంశములుగ గ్రహించి, మజ్జిగతో మెత్తగా నూరి ముద్ద చేయవలెను. దీనిని మంగళవారమునాడు శరీరమునకు లేపనము చేసుకొనవలెను. ఇందువలన సిధ్మకుష్ఠము వెంటనే శమించును.

191. కార్పాస తైలము

శ్లో॥ కార్పాసమూల రజనీకల్కం దత్వా జలే శృతం తైలం ।

పూరణమాత్రాచ్చిరజం నాడీవ్రణ మాశు నాశయతి ॥

(ర-ర-నాడీవ్రణ.)

ప్రత్తివేరు, చనవు వీటిని ప్రత్యేకముగ 10 తులముల చొప్పున గ్రహించి మెత్తగా దంచి, జలముతో నూరి ముద్ద చేయవలెను. ఒక పాత్ర యందు 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు జలమును, పై ద్రవ్యపిష్ట మును చేర్చి, మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. దీనిని పూరణము చేసిన నాడీవ్రణము శమించును.

(53) కాశ్మరీ - గుమ్మడిచెట్టు.

192. కాశ్మర్యాది ఘృతము

శ్లో॥ కాశ్మర్య సటజ క్వాథసిద్ధ ముత్తరవస్తినా ।
రక్తయోన్యస్రజస్త్రీణాం పుత్రఘ్న్యాశ్చ హితం ఘృతం॥

(చ. యోనిరోగ.)

పెద్దగుమ్మడి వేళ్ళు, కొడిశపాలపట్ట వీటిని సమాన భాగములుగ గ్రహించి, మెత్తగా నలగగొట్టి 16 భాగముల జలమునందు వేసి నాల్గవభాగము మిగులు వరకు కాచి వడియగట్టవలెను ఇందు నాల్గవభాగము ఘృతమును, ఘృతములో నాల్గవభాగము పై కషాయద్రవ్యముల కల్కమును చేర్చి ఘృతపాకము చేసి వడియగట్టవలెను. దీనిని ఉత్తరవస్తిచేసిన సమస్తయోనివ్యాధులను శమింపును. గర్భధారణశక్తిని గలిగించును.

193 శ్రీపర్ణీ తైలము

శ్లో॥ శ్రీపర్ణీ రసకల్కాభ్యాం తైలం సిద్ధం పయోఽధికం ।
తత్తైలం తూలకం దత్వా స్తనయోపరి ధారయేత్ ॥
పతితౌ వుత్థితౌ స్త్రీణాం భవేతాం చ పయోధరౌ॥

(భై.ర. స్త్రీరోగ.)

పెద్దగుమ్మడిచెట్టుయొక్క పత్రముల కల్కమును, స్వరసమును, తిల తైలమును తైలమునకు నాలుగంతలు పాలను, పాలు సమముగా చేసి, తైలపాకము చేసి వడియగట్టవలెను. దీనిలో దూదిని తడిపి స్తనముల పై ఉంచవలెను. ఇందుచేత జారిన స్తనములకు దృఢత్వము కలుగును.

(54) కాసమర్దః - కసివిందచెట్టు.

194. కాసమర్ధాది ఘృతము

శ్లో॥ కాసమర్దోఽభయా ముస్తా పాఠా కట్ఫల నాగరైః
పిప్పల్యా కటురోహిణ్యా కాశ్మర్యా స్వరసేనచ ॥
అక్షమాత్రైః ఘృతప్రస్థం క్షీరద్రాక్షారసాఢకే ।
పచే చ్ఛోషజ్వర ప్లీహా సర్వకాస హరం శివం ॥

(వా-కాస.)

కసివింద 1 తులము, కరక్కాయలు 1 తులము, తుంగముస్తలు 1 తు, చిరుబొద్ది 1 తులము, కాయఫలచెక్క 1 తులము, శుంఠి 1 తులము ఇటుల వీటిని గ్రహించి, మెత్తగా నలియగొట్టి, జలముతో నూరి ముద్ద చేయవలెను. ఒక పాత్రయందు పిప్పళ్ళ కషాయము 1 ప్రస్థమును, కటుకరోహిణికషాయము 1 ప్రస్థమును, పెద్దగుమ్మిడివేళ్ళ కషాయము 1 ప్రస్థమును, నెయ్యి 1 ప్రస్థమును, ఆవుపాలు 4 ప్రస్థములును, ద్రాక్షపండ్లకషాయము 4 ప్రస్థములును, పైని సిద్ధముచేసి యుంచిన ద్రవ్యపిష్టమును చేర్చి, మందాగ్నిచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కాసమర్దాది ఘృతమని చెప్పబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్త కాసములు, శోష, జ్వరము, ప్లీహావృద్ధి ఇవి శమించును.

195. కాసమర్దాది కషాయము

శ్లో॥ కాస మర్దక వార్తాక వృష బిల్వై ర్వశ్చ తద్గుణః (శ్వాసకాసహరః)॥
(స-యో-కషాయప్రకరణం.)

కసివింద (సమూలము), వాకుడు (సమూలము), అడ్డసరము, మారేడువేరు వీనిని సమూలముగా గ్రహించి కషాయవిధి ననుసరించి కషాయము గాచవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. శ్వాస, కాస శమించును.

(55) కిరాతతిక్తః - నేలవేము.

196. పంచతిక్త కషాయము

(చ-జ్వర.)

ఈ యోగమును గురించిన వివరములకు కటుకరోహిణి యను ద్రవ్యము క్రింద వ్రాసిన పంచతిక్త కషాయయోగ వివరణమును జూడనగును.

197. భూనింబాది చూర్ణము

శ్లో|| భూనింబ కటుకా ముస్తా త్ర్యూషణేంద్ర యవాః సమాః|
ద్వౌ చిత్రికా ద్వత్సక త్వగ్భాగాః షోడశ చూర్ణయేత్ ||
గుడ శీతాంబునా పీతం గ్రహణీదోష గుల్మనుత్ |
కామలా జ్వర పాండుత్వ మేహా రుచ్యతిసారజిత్ ||

(వా-గ్రహణి.)

నేలవేము 1 తులము, కటుకరోహిణి 1 తులము, తుంగముస్తలు 1 తు|| త్రికటుకములు (ప్రత్యేకముగ) 1 తులము, కొడిశపాలగింజలు 1 తులము, చిత్రమూలము 2 తులములు, కొడిశపాలపట్ట 16 తులములు ఇటుల గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఇటుల సిద్ధము చేయబడి నట్టిది భూనింబాది చూర్ణ మనబడును. దీనిని 1/4 తు మోతాదు చొప్పున బెల్లము గలిపిన శీతలోదకముతో సేవించవలెను. ఇందువలన గ్రహణీదోషము, గుల్మము, కామిల, జ్వరము, పాండు, ప్రమేహము, అరుచి, అతిసారము ఇవి శమించును.

198. కిరాతాది తైలము

శ్లో|| మూర్వా లాక్షా హరిద్రే ద్వే మంజిష్ఠా సేంద్రవారుణీ |
హ్రీబేరం పుష్కరం రాస్నా కపివల్లీ కటుత్రయం ||
పాఠా చేంద్ర యవశ్చైవ లవణత్రయ సంయుతం |
వాస కౌష్ఠ శ్యామ దారు మహాకాలఫలం తథా ||
దధి మస్త్వార నాళేన కైరాతేన చ సంపచేత్ |
ప్రస్థం ప్రస్థం సమాదాయ తైలప్రస్థే విపాచయేత్ ||

(భై-ర-జ్వర.)

చాగదుంప, లక్క, పసపు, మానిపసపు, మంజిష్ఠ, చేదుపుచ్చవేరు, కురువేరు, పుష్కరమూలము, సన్నరాష్ట్రము, గజపిప్పలి, త్రికటుకములు, (ప్రత్యేకముగ) 2 తులములు, చిరుబొద్ది, కొడిశపాలవిత్తులు, సాముద్రలవణము, సైంధవలవణము, సౌవర్చలవణము, అడ్డసరము, జిల్లేడువేరు, తెగడ, దేవదారు, చేదుపుచ్చకాయ, ఇవి యన్నియు ఒక్కొక్కటి 2 తులముల చొప్పున||గ్రహించి, మెత్తగా దంచి జలముతో నూరి ముద్ద చేయవలెను.

నేలవేము 100 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులునట్లు కషాయము గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు ఆవనూనె 2 ప్రస్థములు, చాగదుంపల కషాయము 2 ప్రస్థములు, లాక్షారసము 2 ప్రస్థములు, పులినీరు 2 ప్రస్థములు, పెరుగుమీఁదనీళ్లు 2 ప్రస్థములును చేర్చి పొయ్యిమీఁద నుంచవలెను. మరియు, నేలవేము, కరక్కాయలు, సన్నరాష్ట్రము, చంగల్వకోష్టు, లక్క, చేదుపుచ్చవేరు, మంజిష్ఠ, పసుపు, మ్రానిపసుపు, చాగదుంప, అతిమధురము, తుంగముస్తలు, తెల్లగలిజేరువేరు, సైంధవలవణము, జటామాంసి, పెద్దములకవేరు, బిడాలవణము, కురువేరు, పిల్లిపీచరగడ్డలు, మంచిగంధము, కటుకరోహిణి, పెన్నేరుగడ్డ, శతపుష్పి, రేణుకలు, దేవదారు, వట్టివేరు, పద్మకాష్ఠము, ధనియాలు, పిప్పళ్లు, వస, కచోరాలు, త్రిఫలములు, ఓమము, అడవియోమము, కర్కాటకశృంగి, పల్లేరుకాయలు, కోలపొన్న, ముయ్యాకుపొన్న, చేమంతివేరు, వాయువిడంగములు, తెల్లజీలకర్ర, నల్లజీలకర్ర, పెద్దవేపచెక్క, బోడశరగము, యవక్షారము, శొంఠి, ఇవి యన్నియు ఒక్కొక్కటి 2 తులములు చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, జలముతో వెన్నవలె నూరి, యీ ముద్దను గూడ పై పాత్రలో చేర్చి, మృద్వగ్నితో తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇట్లు సిద్ధము చేయబడినట్టిది బృహత్కిరాతాది తైలమని చెప్పబడును. దీనిని అభ్యంగమునకై యుపయోగించవలెను. ఇందువలన సంతత సతతాది విషమజ్వరము లెల్ల శమించును మరియు, ప్లీహవృద్ధి, శోథ, ప్రమేహము, పాండు మున్నగు వ్యాధులు శమించును. జఠరాగ్ని వృద్ధి బొందును. బలము, వర్ణమును కలుగును.

200. సుదర్శన చూర్ణము

శ్లో॥ కాలీయకంతు రజనీ దేవదారు వచా ఘనం।
అభయా ధన్వయాసశ్చ శృంగీ క్షుద్రా మహౌషధం॥
త్రాయన్తీ పర్పటం నింబం గ్రంథికం వాలకం శటీ॥
పౌష్కరం మాగధీ మూర్వా పటోలం మధుయష్టికా।
శిగ్రూత్పలం శక్రయవం వరీ దార్వీ కుచందనం॥
పద్మకం సరళోశీరం త్వచం సౌరాష్ట్రికా స్థిరా।
యమానీ త్వతివిషా బిల్వం మరిచం గంధపత్రికం॥

ధాత్రీ గుడూచీ కటుకం స చిత్రక పటోలకం।
కలశీ చైవ సర్వాణి సమభాగాని కారయేత్॥
సర్వద్రవ్యస్య చార్ధం తు కైరాతం సంప్రకల్పయేత్।
పృథగ్దోషాంశ్చ వివిధాన్ సమస్తాన్ విషమజ్వరాన్।
... ...॥
యథా సుదర్శనం చక్రం దానవానాం నిషూదనం।
తథా జ్వరాణాం సర్వేషా మిదమేవ నిగద్యతే॥

(భై-ర-జ్వర.)

కృష్ణాగరు, పసుపు, దేవదారు, వస, తుంగముస్తలు, కరక్కాయలు, ముదదగొండివేళ్లు, కర్కాటకశృంగి, వాకుడు(సమూలము), శుంఠి, కలుగోనుగ, పర్పాటకము, వేపచెక్క, మోడి, వట్టివేరు, కచోరాలు, పుష్కరమూలము, పిప్పళ్లు, చాగదుంప, కొడిశపాలపట్ట, అతిమధురం, మునగవిత్తులు, నల్లకలువ దుంపలు, కొడిశపాలవిత్తులు, పిల్లిపీచరవేళ్లు, మానుపసుపు, రక్తచందనము, పద్మకాష్టము, సరళదారు, వట్టివేరు, లవంగపట్ట, పటిక (పొంగించినది), కోలపొన్న, ఓమము, అతివస, మారేడువేరు, మిరియాలు, ఆకుపత్రి, ఉసిరికపప్పు, తిప్పతీగె, కటుకరోహిణి, చిత్రమూలము, చేదుపొట్ల, ముయ్యాకుపొన్న, [illegible]వ న్నియు ఒక్కొక్క పలము చొప్పునను, నేలవేము 22 పలములును గ్రహించి వీటిని మెత్తగాదంచి వస్త్రగాళితము చేయవలెను. ఇటుల సిద్ధము చేయబడి నట్టిది సుదర్శనచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్త జ్వరములు, విశేషముగ విషమ జ్వరములును శమించును. మరియు ప్లీహవృద్ధి, యకృద్వృద్ధి, గుల్మమును శమింపచేయును.

201. భూనింబాద్యష్టాదశాంగ క్వాథము

శ్లో॥ భూనింబ దారు దశమూల మహౌషధాబ్ద తిక్తేంద్రబీజ ధనికేభ కణా కషాయః। తంద్రా ప్రలాపకసనారుచి దాహ మోహ శ్వాసాది యుక్త మఖిలం జ్వర మాశు హంతి॥

(భై-ర-జ్వర.)

నేలవేము, దేవదారు, దశమూలములు, శుంఠి, తుంగముస్తలు. కటుక రోహిణి, కొడిశపాలగింజలు, ధనియాలు, గజపిప్పలి, ఈ ద్రవ్యములను సమభాగములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 భాగముల జలమునందువేసి, 4 వ, భాగము మిగులువరకు కషాయము కాచి వడియగట్టవలెను. దీనిని ఒక పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన తంద్రి, ప్రలాపము, కాస అరుచి, దాహము, మోహము, శ్వాస మున్నగువానితో గూడిన జ్వరము, అతిశీఘ్రముగ శమించును.

202. భూనింబాది ఘృతము

శ్లో॥ భూనింబ నింబ త్రిఫలా పటోల కరంజ జాతీ ఖదిరాసనానాం ।
సతోయకల్కైర్ఘృతమాశుపక్వం సర్వోపదంశాపహరం ప్రదిష్టం ।
(భై-ర-ఉపదంశ)

నేలవేము, వేపాకు, త్రిఫలములు (ప్రత్యేకముగ) చేదుపొట్ల, గానుగ గింజలు, జాజిమల్లియాకు, చండ్రిచెక్క, వేగిసచెక్క, ఇవన్నియు ఒక్కొక్కటి 10 పలములచొప్పున సమముగ గ్రహించి వీటిని మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు కషాయము కాచి వడియగట్టవలెను. ఈ కషాయమునందు 1 ప్రస్థము ఘృతమును, పై కషాయ ద్రవ్యములను ½ పలము చొప్పున ప్రత్యేక ప్రత్యేకముగా గ్రహించి నలియగొట్టి జలముతో కల్కముగానూరి ఈముద్దను చేర్చి మృద్వగ్నితో ఘృతపాకము చేసి వడియగట్టవలెను ఇటులసిద్ధముచేయబడినట్టిది భూనింబాదిఘృతమని చెప్పబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. బాహ్యమునను నభ్యంగమునకు కూడ నుపయోగింపవచ్చును. ఇందువలన సమస్త ఉపదంశములు శమించును.

203. కిరాతారిష్టము

(ఆం. ఆ. ఫా. డి. యో.)

నేలవేము 12½ శరావములను గ్రహించి, మెత్తగా నలియగొట్టి 128 శరావముల జలమునందువేసి 32 శరావములు మిగులువరకు కషాయము గాచి యొక భాండము లోనికి వడియగట్టవలెను. పిమ్మట నందు 12½ శరావ ములు బెల్లమును చేర్చి బాగుగా కలుపవలెను. మరియు, నందు 6 శరావములు

తేనెను గూడా చేర్చవలెను. పిప్పళ్ళు 12 తులములు, శొంఠి 12 తులములు, చవ్యము 12 తులములు, చిత్రమూలము 12 తులములు, [illegible] 12 తులములు, నేలవేము 12 తులములు, ఈ ద్రవ్యములను మెత్తగాదంచి ఈ ప్రత్యేక [illegible] మును గూడా పై భాండమునందు జేర్చి యన్నింటిని బాగుగా కలియ గలిపి అరిష్టవిధానమున సంధానముచేసి యొకనెల మూతలనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రలోనికి వడియగట్టి యుంచవలెను. ఇది కిరాతారిష్ట మనబడును. దీని ½ ఔన్సు మొదలు 1 ఔన్సు వరకు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన విషమ జ్వరములు, పురాణ జ్వరములు, సన్నిపాత జ్వరములు, ప్లీహావృద్ధి, యకృద్వృద్ధి, త్వగ్రోగములు, ఇవన్నియు శమించును. రక్తశోధనమగును. జాఠరాగ్ని వృద్ధిబొందును.

(56) కుటజః కొడిశపాలచెట్టు.

204. కుటజావలేహ్యము

శ్లో॥ కుటజస్య తులాం ద్రోణే పచే దష్టాంశ శేషితాం ।
కల్కీకృత్య క్షిపేత్తత్ర తార్క్ష్యశైలం కటుత్రయం ॥
రోధ్రద్వయం మోచరసం బలాం దాడిమజాం త్వచం ।
బిల్వ కర్కటికా ముస్తం సమంగాం ధాతకీఫలం ॥
పలోన్మితం దశ పలం కుటజస్త్వైవ చ త్వచః ।
త్రింశత్పలాని గుడతః గుడా త్పూతే చ వింశతిః ॥
తత్పక్వం లేహతాం యాతం ధాన్యే పక్షస్థితం లిహేత్ ।
సర్వార్శో గ్రహణీదోష శ్వాస కాసా న్నియచ్ఛతి ॥

([illegible])

కొడిశపాలపట్ట 100 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 2 ప్రస్థములు మిగులువరకు కాచి కషాయము వడి ప గట్టవలెను. పిమ్మట నందు బెల్లము 30 పలములు చేర్చి లేహ్యపాకము వచ్చి, యందు రసాంజనము 1 పలము, త్రికటుకములు (ప్రత్యేకముగ) 1 పలము, తెల్లలొద్దుగపట్ట 1 పలము, ఎర్రలొద్దుగపట్ట 1 పలము, బూరుగబంక 1 పలము, చిట్టామట్టి 1 పలము, దానిమ్మకాయబెరడు 1 పలము, మారేడుపిందె 1 పలము, తుంగముస్తలు 1పలము, మంజిష్ఠ 1పలము, అరెపంటు 1పలము, [illegible]

పాలపట్ట 10 పలములు ఇటుల గ్రహించి, వీటిని మెత్తగా దంచి, వస్త్రగాళితము చేసి ఈ చూర్ణమును, ఘృతము 20 పలములును చేర్చి యన్నింటిని బాగుగా కలియగలిపి పాత్రను పొయ్యిమీదనుండి క్రిందకు దింపి, చల్లారిన పిమ్మట వేరొక పాత్రలోనికి దీసికొని దానిపై దృఢముగ మూసి యా పాత్రను ధాన్యరాసియందు పదునైదు దినములు కప్పి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కుటజావలేహ్యమని చెప్పబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్తార్శస్సులు, గ్రహణి, శ్వాస, కాస యివ్యాధి శమించును.

205. కు ట జా ది గు టి క

శ్లో॥ కౌటజ త్రిఫలా నింబ పటోల ఘన నాగరైః।
భావితాని దశాహాని రసై ర్ద్వి త్రిగుణానివా॥
శిలాజతు పలాన్యష్టౌ తావతీ సిత శర్కరా
త్వక్ క్షీరీ పిప్పలీ ధాత్రీ కర్కటాఖ్యాః పలోన్మితాః॥
నిదిగ్ధ్యాః ఫలమూలాభ్యాం పలం యుక్త్వా త్రిజాతకం।
మధు త్రిపల సంయుక్తం కుర్యా దక్షసమాన్ గుడాన్।
దాడిమాంబుపయః పక్షిరసతోయ సురాసవాన్॥
తాన్ భక్షయిత్వానుపిబేత్ నిరన్నో భుక్త ఏవవా।
పాండుకుష్ఠ జ్వరప్లీహ తమకార్శో భగందరం॥
.........................సర్వదోషహారా శ్శివాః॥

(సా-పాం సం.)

కొడిశపాలపట్ట, త్రిఫలములు, వేపపట్ట, చేదుపొట్ల, తుంగముస్తలు, శుంఠి ఈ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి యెనిమిది భాగముల జలమునందు వేసి యెనిమిదవవంతు మిగులునట్లు కషాయము గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు పరిశుద్ధమైన గోమూత్ర శిలాజతు 8 పలములు వేసి పది దినములు గాని, యిరువది దినములు గాని, ముప్పది దినములు గాని భావన చేయవలెను. పిమ్మట నందు తెల్లచక్కెర 8 పలములు, వంశరోచన 1 పలము, పిప్పళ్లు 1 పలము, ఉశిరికపప్పు 1 పలము, కర్కాటకశృంగి 1 పలము, కంటకారీ మూలఫలములు (రెండును కలసి)1 పలము, ఇటుల గ్రహించి, అందు త్రిజాతకములను (లవంగపట్ట,

విలసలు, అరుపత్రి) సుగంధమునకు కావలసినంత పరిమాణమున వేసి, [illegible] టిని మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి ఈ చూర్ణమునకు [illegible] శిలాజితువుతో చేర్చవలెను. పిమ్మట నాగు 3 పలములు [illegible] యన్నింటిని కలియునూరి ఒక్కొక్క [illegible] ము పరిమితిని గుటికలను [illegible] ఇటుల సిద్ధము చేయుండినట్టిని పటజాదిగుటిక యని చెప్పుదురు. ఒక్కొక్క గుటిక మోతాదు చొప్పున ప్రతిదినము సేవింపుచు దాడిమ ఫలరసముగా గాని, పక్షిమాంసరసమును గాని, కేవలము జలమును గాని, [illegible] గాని, [illegible] గాని అనుపానముగా తీసికొనవలెను. ఇందువలన పాండువు, [illegible], ప్లీహావృద్ధి, తమకశ్వాస, అర్శస్సు, భగందరము, హృద్రోగము, [illegible], శుక్రదోషము, అగ్నిమాంద్యము, శోష, గరవిషము, [illegible], [illegible], అసృగ్దరము, రక్తపిత్తము, శోఫ, గుల్మము, కంఠరోగము, [illegible], అంత్రవృద్ధి, భ్రమ యిత్యాది శమించును.

206. బృహత్కుటజావలేహ్యము

శ్లో॥ కుటజత్వక్పలశతం జలద్రోణే విపాచయేత్ ।
తేన పాదావశేషేణ శర్కరాపల వింశతిం ॥
దత్వా పక్త్వా లేహపాకే చూర్ణానీమాని నిక్షిపేత్ ।
పాఠాసమంగా బిల్వంచ ధాతకీ ముస్తకం తథా ॥
దాడిమాతివిషా లోధ్రం శాల్మలీవేష్టకం [illegible] ।
రసాంజనం ధాన్యకం చ ఉశీరం వాలకం తథా ।
ప్రత్యేక మేషాం కర్షాంశం నిక్షిపేత్ [illegible] ।
శీతే చ మధునస్తత్ర కుడవార్ధం వినిక్షిపేత్ ॥
[illegible] మతిసారం గ్రహణీం సర్వరూపిణీం ।
రక్తస్రుతిం జ్వరం శోథం వమి [illegible] ।
అమ్లపిత్తం తథా శూల మగ్నిమాంద్యం నియచ్ఛతి ॥

([illegible])

కొడిశపాలపట్ట 100 పలములు గ్రహించి, మెత్తగా [illegible] [illegible] జలము నందువేసి, 4 ప్రస్థములు మిగులు[illegible] [illegible] పాత్రలోనికి వడియగట్టవలెను. పిమ్మట నందు 20 [illegible]

చేర్చి లేహ్యాపాకము చేయవలెను. చిరుబొద్ది, మంజిష్ఠ, మూలేచుక్కింతెలు, ఆరెపువ్వు, తుంగముస్తలు, దానిమ్మబెరడు, అతివస, లొద్దుగపట్ట, బూరుగ బంక, సర్జక్షారము, రసాంజనము, ధనియాలు, వట్టివేరు, కురువేరు వీనిని ప్రత్యేకముగా నొక్కొక్క తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి ఈ చూర్ణమును పై పాకములో గలిపి, పాత్రను నిప్పుల మీద నుండి క్రిందకు దింపి చల్లారబెట్టవలెను. పిమ్మట 2 పలములు తేనె నందు చేర్చి, యన్నింటిని బాగుగ మరియొకసారి కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది బృహత్కుటజావలేహ్యమని చెప్పబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అతీసారము, గ్రహణి, రక్తస్రావము, జ్వరము, శోఫ, ఛర్ది, అర్శస్సు, తృష్ణ, అమ్లపిత్తము, శూల, అగ్నిమాంద్యము ఇయ్యవి శమించును.

207. కు ట జా రి ష్ట ము

శ్లో॥ తులాం కుటజ మూలస్య మృద్వీకార్థ తులాం తథా ।
మధూకపుష్ప కాశ్మర్యోః భాగాన్ దశపలోన్మితాన్ ॥
చతుర్ద్రోణేంభసః పక్త్వా ద్రోణం చైవావశేషితం ।
ధాతక్యా వింశతి పలం గుడస్య చ తులాంక్షిపేత్ ॥
మాసమాత్రం స్థితో భాండే కుటజారిష్ట సంజ్ఞితః ।
...................హంతి రక్తాతిసార ముల్బణాం ॥

(భై-ర-అతీసా.)

కొండకసాలవేరు 100 పలములు (కొండకసాలపట్టనే గ్రహించుట సాంప్రదాయము) గ్రహించి, మెత్తగా నలియగొట్టి 64 ప్రస్థముల జలము నందు చేర్చవలెను. మరియు నందు 50 పలములు ద్రాక్షపండ్లను, 10 పలములు ఇప్పపువ్వును, 10 పలములు పెద్దగుమ్మిడివేళ్ల క్వాథచూర్ణమును చేర్చి 16 ప్రస్థములు మిగులువరకు కాచి యొక భాండములోనికి వడియగట్టవలెను. పిమ్మట నందు 100 పలములు బెల్లమును గలిపి, 20 పలములు ఆరెపువ్వును గూడ చేర్చి, అరిష్టవిధానమున సంధానము చేసి యొక మాస మటులనే యుంచవలెను. పిమ్మట దానిని వేరొక పాత్రలోనికి వడియగట్టి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినది కుటజారిష్ట మనబడును. దీనిని 1 ఔన్సు

మొలలకు చోష్యన సేవింపవలెను. ఇందువలన [illegible]
జ్వరమును శమించును. జాఠరాగ్ని వృద్ధిపొందును.

208. కుటజపుటపాకము

శ్లో॥ తత్కాలాకృష్ట కుటజ త్వచం తండుల [illegible] ।
పిష్ట్వా చతుః పలమితాం జ [illegible]
జీర్ణాంచ ఘనపంకేన [illegible]
అంగారవర్ణాం చ కృతం [illegible]
తతో రసం సమాదాయ [illegible]
ఉక్తః కృష్ణాత్రిపుటకోయం ఘటజః [illegible] ।
జయేత్సర్వానతీసారాన్ [illegible]

([illegible]

పచ్చిగనుండు కొడిశపాలపట్ట 4 పలములు [illegible] బియ్యపుకడుగుతో మెత్తనగా నూరి [illegible] నీ ముద్దను నేరేడాకులచే కప్పి, పైని సన్నని దారముతో [illegible] ముగు గోధుమపిష్టముచే గప్పి, దీనికి పైని బంకమన్ను [illegible] పెట్టవలెను. పిమ్మట దీనిని గోమయాగ్నిచే [illegible] ([illegible] పుటపాకము చేయవలెను. పైన బూసిన మన్ను [illegible] బయటకు దీసి చల్లారబెట్టవలెను. అటుపిమ్మట పైనున్న [illegible] ంచి, పక్వమై యున్న కుటజకల్కమును వస్త్రమునందుంచి [illegible] రసము నొక పాత్రిలోనికి పిండి, అందు [illegible] మైన [illegible] చేర్చవలెను. ఇత్యాది కుటజ పుటపాకము [illegible]. [illegible] మొలలకు చోష్యన సేవింపవలెను. ఇందువలన [illegible] విరేచనముగ నెత్తుటిపాకమును శమించును

209, కుటజాది రసక్రియా

శ్లో॥ కుటజత్వచో విపాచ్యం శతపలమార్ద్రం [illegible] ।
యావత్స్యాద్గతరసం తద్ద్రవ్యం స్వాంసస్తతో [illegible]

మోచారసః సమంగా ధలినీచ పలాంశికైః త్రిభిస్తైశ్చ ।
వత్సక బీజం తుల్యం చూర్ణీకృత మత్రదాతవ్యం ॥
పూతోత్క్వథితః సాంద్రః సరసోదర్వీ ప్రలేపనో గ్రాహ్యః ।
మాత్రాకాలోపహితా రసక్రియైషా జయత్యసృక్స్రావం ॥

(వై-శ-సిం-అర్శోరోగ.)

పచ్చిగనుండు కొడిశపాలపట్ట 100 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి 2 ప్రస్థములు మిగులువరకు, ఆ పిప్పిలో రసము లేక చప్పబడు వరకును కషాయము గాచి వడియగట్టవలెను. ఈ కషాయమును వేరొక పాత్రిలో చేర్చి, అందు బూరుగబంక, మంజిష్ట, పేంఖణాపువ్వు వీని నొక్కొక్క పలము చొప్పునను, కొడిశపాలగింజలను 3 పలములను గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితముచేసి, ఈ చూర్ణమును చేర్చి తిరిగి ఆ కషాయము గట్టిపడువరకు (అనగా గరిటకంటు కొనునంత చిక్కదనము వచ్చువరకు) పాకము చేసి అగ్నిపైనుండి క్రిందకు దింపి చల్లారబెట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కుటజాదిరసక్రియ యనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన రక్తస్రావముతో గూడిన యర్శస్సు శమించును.

210. కుటజ క్షీరము

శ్లో॥ నిష్క్వాథ్య మూలమమలం గిరిమల్లికాయాః ।
సమ్యక్పల ద్వితయమంబు చతుశ్శరావే ॥
తత్పాదశేష సలిలే ఖలు శోషణీయం ।
క్షీరే పలద్వయ మితే కుశలై రజాయాః ॥
ప్రక్షిప్య మాషకానష్టౌ మధున స్త్రి శీతలే ।
రక్తాతిసారీ తత్పీత్వా నైరుజ్యం క్షిప్రమాప్నుయాత్ ॥

(శా-ప్ర-అతీసార.)

కొడిశపాలపట్ట 2 పలములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 32 పలముల జలమునందువేసి, 8 పలములు మిగులువరకు కషాయము గాచి వడి

గట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 2 పలములు మేకపాలు చేర్చి, పాలు మిగులువరకు తిరిగి పాకము చేయవలెను. ఇది చల్లారిన పిమ్మట నందు ½ తులము తేనెను గలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినది కుటజ క్షీర మనబడును. దీనిని 2 పలములు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన రక్తాతిసారము శమించును.

211. కుటజాది క్వాథము

శ్లో॥ కుటజాతివిషా ముస్తా వాలకం లోధ్రచందనం।
ధాతకీ దాడిమం పాఠా క్వాథమేషాం సమాక్షికం॥
పిబేద్రక్తాతిసారే తు దాహశూల ప్రశాన్తయే।
కుటజాదికషాయో ఽయం సర్వాతీసార నాశనః॥

(భా-ప్ర-అతీసార.)

కొడిశపాలవిత్తులు, అతివస, తుంగముస్తలు, కురువేరు, లొద్దుగపట్ట, రక్తచందనము, ఆరెపువ్వు, దానిమ్మకాయబెరడు, చిరుబొద్ది వీటిని సమాంశములుగ గ్రహించి, కషాయవిధి ననుసరించి వీనితో కషాయము గాచవలెను. ఇది చల్లారిన పిమ్మట నందు తగు మాత్రము తేనెను గలిపి యుంచవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన రక్తాతిసారము శమించును.

212. కుటజాది ఘృతము

శ్లో॥ కుటజ ఫలవల్కల కేసర నీలోత్పలలోధ్ర ధాతకీ కల్కైః।
సిద్ధం ఘృతం విధేయం శూలే రక్తార్శసాం భిషజా॥

(చ-ద-అర్శోవ్యాధి.)

కొడిశపాలగింజలు, కొడిశపాలపట్ట, నాగకేసరములు, నల్లకలువపువ్వు, లొద్దుగపట్ట, ఆరెపువ్వు వీనిని ప్రత్యేకముగ 3 తులములు చొప్పున గ్రహించి, జలముతో నూరి కల్కముగా చేసి, 1 ప్రస్థము ఘృతమునందు గలిపి ఘృతపాకము చేసి వడియగట్టవలెను. (ఇందు పాకార్థము కషాయము గాని, జలము

గట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 2 పలములు మేకపాలుచేర్చి, పాలు మిగులువరకు తిరిగి పాకము చేయవలెను. ఇది చల్లారిన పిమ్మట నందు ½ తులము తేనెను గలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినది కుటజ క్షీర మనబడును. దీనిని 2 పలములు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన రక్తాతిసారము శమించును.

211. కుటజాది క్వాథము

శ్లో॥ కుటజాతివిషా ముస్తా వాలకం లోధ్రచందనం ।
ధాతకీ దాడిమం పాఠా క్వాథమేషాం సమాక్షికం ॥
పిబేద్రక్తాతిసారే తు దాహశూల ప్రశాన్తయే ।
కుటజాదికషాయో ఽయం సర్వాతీసార నాశనః ॥

(భా-ప్ర-అతీసార.)

కొడిశపాలవిత్తులు, అతివస, తుంగముస్తలు, కురువేరు, లొద్దుగపట్ట, రక్తచందనము, ఆరెపువ్వు, దానిమ్మకాయబెరడు, చిరుబొద్ది వీటిని సమాంశములుగ గ్రహించి, కషాయవిధి ననుసరించి వీనితో కషాయము గాచవలెను. ఇది చల్లారిన పిమ్మట నందు తగు మాత్రము తేనెను గలిపి యుంచవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన రక్తాతిసారము శమించును.

212. కుటజాది ఘృతము

శ్లో॥ కుటజ ఫలవల్కల కేసర నీలోత్పలలోధ్ర ధాతకీ కల్కైః ।
సిద్ధం ఘృతం విధేయం శూలే రక్తార్శసాం భిషజా ॥

(చ-ద-అర్శోవ్యాధి.)

కొడిశపాలగింజలు, కొడిశపాలపట్ట, నాగకేసరములు, నల్లకలువదుంపలు, లొద్దుగపట్ట, ఆరెపువ్వు వీనిని ప్రత్యేకముగ 3 తులములు చొప్పున గ్రహించి, జలముతో నూరి కల్కముగా చేసి, 1 ప్రస్థము ఘృతమునందు గలిపి ఘృతత పాకము చేసి వడియగట్టవలెను. (ఇందు పాకార్థము కషాయము గాని, జలము

వలెను దీనిని వేరొక పాత్రిలోనికి వడియగట్టి, అందు లజ్జాలు మూలము 1 పలము, ఆరెపువ్వు 1 పలము, మారేడు పిందెలు 1 పలము, చిరుబొద్ది 1 పలము, బూరుగబంక 1 పలము, తుంగముస్తలు 1 పలము, అతివస 1 పలము ఇటుల గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి ఈ చూర్ణమును చేర్చి తిరిగి పాకము చేయవలెను. గరిటెకు యంటుకొనునంతటి చిక్కదనము కలుగగనే పొయ్యిమీదనుండి దింపి చల్లారబెట్టవలెను ఇటుల సిద్ధము చేయబడినది కుటజాష్టకావలేహ్యమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున కేవల హంసోదకముతో గాని, మేకపాలతో గాని, మండముతో గాని సేవించవలెను. ఇందువలన సమస్తాతిసారములు, అర్శస్సు, ప్రవాహిక, ప్రదరము ఇయ్యవి శమించును.

215. కళింగాది కషాయము

శ్లో॥ కళింగాతి విషా శుంఠీ కిరాతాంబు యవాసకం।
జ్వరాతిసారం సంతాపం నాశయే దవికల్పతః॥

(చ-ద-జ్వరాతిసార.)

కొడిశపాలవిత్తులు, అతివస, శుంఠి, నేలవేము, కురువేరు, దూలగొండి వేళ్ళు వీనిని సమాంశములుగ గ్రహించి కషాయవిధి ననుసరించి [redacted] గాచి వడియగట్టవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన జ్వరాతిసారము శమించును.

216. కళింగాది గుటికలు

శ్లో॥ కళింగబిల్వ జంబ్వామ్రకపిత్థం సరసాంజనం।
లాక్షా హరిద్రే హ్రీబేరం కట్ఫలం శుకనాసికాం॥
లోధ్రం మోచరసం శంఖం ధాతకీ వటశృంగకం।
పిష్ట్వా తండులతోయేన వటకా నక్షసమ్మితాన్॥
ఛాయాశుష్కాన్ పిబేచ్ఛీఘ్రం జ్వరాతీసార శాంతయే॥

(చ-స-జ్వరాతిసార.)

కొడిశపాలగింజలు, మారేడుపిందెలు, నేరేడుపట్ట, మామిడిజీడి, వెలగకాయలోనిగుజ్జు, రసాంజనము, లక్క, పసుపు, కురువేరు, కాయఫల

చెక్క, దొండవేరు, లొద్దుగపట్ట, బూరుగబంక, శంఖభస్మ, ఆరెపువ్వు, పురిప్రియాకులు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి బియ్యపుకడుగుతో ఖల్వమున మూడు దినములు చక్కగా నూరి 1 తులము పరిమితిని గుటికలను చేసి ఛాయాశుష్కము చేయవలెను. వానిని ఒక్కొక్క గుటిక చొప్పున తండులోదకముతో సేవించవలెను. ఇందువలన జ్వరాతిసారము శమించును.

(57) కుబ్జకః – గులాబి.

దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(58) కుమారీ – కలుబంద.

217. కు మా రీ వ టి

శ్లో॥ సువర్ణాద్భి హేమరౌప్యం హరితాలంచ మాక్షికం।
శతశో భావయిత్వాథో గుంజామాత్రాం వటీం చరేత్॥
ధాత్ర్యంభసా వటీ సేయం కుమారీ యోజితా హరేత్॥
స్నాయుజాన్ నిఖిలాన్ రోగాన్ అగ్నిమాంద్యమరోచకం॥
(భై-ర-స్నాయు.)

స్వర్ణభస్మ, రజతభస్మ, శుద్ధతాళకచూర్ణము, స్వర్ణమాక్షికభస్మ వీనిని సమభాగములుగ గ్రహించి కలుబందరసముతో నూరుమార్లు భావనచేసి గుంజా ప్రమాణమున మాత్రలు చేయవలెను. దీనిని ఒక్కొక్క మాత్ర చొప్పున ఉసిరికకాయల రసముతో సేవించవలెను. ఇందువలన సమస్త స్నాయురోగములు, అగ్నిమాంద్యము, అరుచి ఇయ్యవి శమించును.

218. మహాకుమార్యాది తైలము

శ్లో॥ కుమారీ స్వరస ప్రస్థం మత్స్యాక్షీ చ శతావరీ।
ధాత్రీ బిల్వీరసం చాపి కదళీ కంద కేతకీ॥
సహాదేవీ మేఘనాద నాగకేళింగికం తథా।
చందనం కేతకీపుష్పం మధుకం వకుళం తథా॥

శారిబోశీర కేశాంబు చోచం చోరక చంపకం ।
మృణాళం వృద్ధముస్తాచ గిరివాలుక మేవచ ॥
ప్రత్యేకం ప్రస్థ పలికం జలద్రోణే విపాచయేత్ ॥
తత్రిక ల్కం ప్రయుంజీత తైలప్రస్థం పయస్సమం ।
మంజిష్ఠా వాలుకోశీరం శారిబా జీరకద్వయం ।
ఏలా లవంగపత్రం చ జటామాంసీ తపస్వినీ ।
పౌష్కరం యష్టిమధుకం గిరివాలుక చంపకం ॥
జాతీఫలం చ తక్కోలం చక్రాంగి నాగకేసరం॥
సుగంధబీజ తగరం మృగనాభి శ్శతావరీ ॥
చోచ చోరక ముస్తంచ కేతకీ లఘుచందనం ॥
జాతీపుష్పంచ కర్పూరం పుష్పవల్లీ మృణాలకం ।
మధూక పుష్ప మృద్వీకా నీలోత్పల సురద్రుమం ।
కుంకుమం త్రిఫలాచైవ గుడూచీ గంధబీజకం ।
ఏతత్తైలం మహాప్యగ్య మభ్యంగా త్సర్వపైత్యజిత్ ॥
........మహాకుమారికా తైలా దేవదేవేన భాషితా ॥

(వై-చిం-పిత్తరోగ)

కలబందరసము 1 ప్రస్థము, పొన్నగంటియాకురసము, 1 ప్రస్థము, పిల్లిపీచరగడ్డలరసము 1 ప్రస్థము, ఉసిరికపండ్లరసము 1 ప్రస్థము, దొండాకు రసము 1 ప్రస్థము, అరటిదుంపరసము 1 ప్రస్థము, మొగలిచండ్రసము 1 ప్రస్థము, సహదేవిరసము 1 ప్రస్థము, చిర్రికూరరసము 1 ప్రస్థము, కొబ్బరికాయలలోని నీరు 1 ప్రస్థము ఇటుల గ్రహించి వీటినన్నింటిని నొక పాత్రలో పోసి యందు 1 ప్రస్థము తిలతైలమును, 1 ప్రస్థము ఆవుపాలను చేర్చవలెను. మరియు, మంచిగంధము, మొగలిపువ్వు, అతిమధురము, పొగడపువ్వులు, సుగంధిపాల, వట్టివేళ్ళు, కురువేరు, లవంగపట్ట, కచూరాలు, సంపెంగమొగ్గలు, తామరతూండ్లు, పెద్దతుంగముస్తెలు, కొండకురువేరు వీనిని ప్రత్యేకముగా 2 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టి ఈ కషాయమును పూర్వపు పై పాత్రలో చేర్చవలెను. పిప్పళ్ళు, మంజిష్ఠ, కురువేరు, వట్టివేళ్ళు, సుగంధిపాల, తెల్లజీలకర్ర, నల్లజీలకర్ర, ఏలకులు, ఆకుపత్రి, జటామాంసి,

పతరము, పుష్కరమూలము, అతిమధురము, కొండకసరువేరు, సంపెంగ మొగ్గలు, జాజికాయి, తక్కోలము, కటుకరోహిణి, నాగకేసరములు, మంచి గంధము, పద్మబీజములు, గ్రంథితగరము, కస్తూరి, పిల్లిపీచరగడ్డలు, లవంగపట్ట, కచోరములు, తుంగముస్తలు, వెలగలిపువ్వు, రక్తచందనము, జాజిపువ్వులు, పచ్చకర్పూరము, మల్లిపువ్వులు, తామరతూండ్లు, ఇప్పపువ్వు, దాల్చిన, నల్ల కలువదుంప, దేవదారు, కుంకుమపువ్వు, త్రిఫలములు (ప్రత్యేకముగ), తిప్పతీగె, మెంతులు, ఈ ద్రవ్యములను ప్రత్యేకముగ ½ తులము చొప్పున గ్రహించి ఇందలి కస్తూరి, పచ్చకర్పూరము, కుంకుమపువ్వు, వీనిని తప్ప మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి, జలముతో నూరి, ముద్దచేసి, ఈ కల్కమును గూడ పై పాత్రలో జేర్చి మృద్వగ్నిచే తైలపాకముచేసి వడియగట్టవలెను. తైలము కొంచెము గోరువెచ్చగ నున్నప్పుడు కస్తూరి మున్నగు ద్రవ్యములను ఖల్వములో మెత్తని చూర్ణమువలె నూరి, ఈ తైలమునందు జేర్చి బాగుగా కలియబెట్టి బలముగా మూసి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది మహాకుమార్యాది తైలమనబడును. దీనిని నస్యాభ్యంగముల నుపయోగించవలెను. ఇందువలన అంగదాహము, శిరోదాహము, నేత్రదాహము, ఊర్ధ్వజత్రుగత వ్యాధులు ఇవి యెల్ల శమించును.

(59) కులుత్థః—ఉలవలు.

213. కులుత్థాది ఘృతము

శ్లో॥ కులుత్థరస యుక్తం వా పంచకోల శృతం ఘృతం।
పాయయేత్ కఫజే కాసే హిక్కా శ్వాసే చ శస్యతే॥ (చ-కాస)

ఉలవల కషాయము 4 ప్రస్థములు, ఘృతము 1 ప్రస్థము, ఇటుల గ్రహించి ఈ రెండింటి నొక పాత్రలో బోసి, అందు పంచకోలద్రవ్యము (పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి,) ల కల్కము ¼ ప్రస్థము నందు జేర్చి మందాగ్నిచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన కఫజకాస, హిక్క, శ్వాస ఇయ్యవి శమించును.

220. కులుత్థాది ఘృతము (రెండవది)

శ్లో॥ కులుత్థ సింధూత్థ విడంగసారం స శర్కరం శీతశివ యావశూకం ।
బీజాని కూష్మాండక గోక్షురాభ్యాం ఘృతం పచేత్తత్ వరుణస్య తోయే ॥
దుస్సాధ్య సర్వాశ్మరి మూత్రకృచ్ఛ్రం మూత్రాభిఘాతాం చ సమూత్రబంధం ।
... ...॥ (భై. ర.-అశ్మరీ)

ఉలవలు, సైంధవలవణము, వాయువిడంగబీజములు, చక్కెర, యవక్షారము, బూడిదగుమ్మడిగింజలు, పల్లేరుకాయలు, వీనిని ప్రత్యేకముగా 3 తులముల చొప్పున గ్రహించి మెత్తగాదంచి జలముతో నూరి ముద్దచేయవలెను. ఒక పాత్రయందు ఉలిమిరిపట్ట కషాయము 4 ప్రస్థములు పోసి అందు 1 ప్రస్థము ఘృతమును పైన సిద్ధముచేసిన ద్రవ్యకల్కమును జేర్చి మందాగ్నితో ఘృతపాకముచేసి వడియగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, ఇయ్యవి శమించును.

221. కులుత్థాది లేపము

శ్లో॥ కులుత్థం కట్ఫలం శుంఠీ కారవీ చ సమాంశకం ।
సుఖోష్ణం లేపనం కార్యం కర్ణమూలే ముహుర్ముహుః॥

(గ-ని-జ్వరం)

ఉలవలు, కాయఫలచెక్క, శుంఠి, నల్లజీలకర్ర, వీటిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి ఉష్ణజలముతో మెత్తగా నూరి ముద్ద చేయవలెను. దీనిని సన్నిపాతజ్వరమున బుట్టు కర్ణమూలశోఫము లేపనము చేసిన న వ్యాధి శమించును.

222. కులుత్థగుడము

శ్లో॥ కులుత్థం దశమూలం చ తథైవ గ్రజయష్టికా ।
శతం శతం చ సంగృహ్య జలద్రోణే విపాచయేత్ ॥
పాదావశేషే తస్మింస్తు గుడం సార్ధతులాం క్షిపేత్ ।

శతీభూతాశ్చే చ పక్వే చ మధునోఽష్టౌ పలాని చ ॥
షట్పలాని తుగాక్షీర్యాః పిప్పల్యాశ్చ పలద్వయం ।
త్రిసుగంధక యుక్తం తత్ఖాదే దగ్నిబలం ప్రతి ।
శ్వాసం కాసం జ్వరం హిక్కాం నాశయేత్తమకం తథా ॥

(చ-ద-హిక్క-శ్వాస.)

ఉలవలు 100 పలములు, దశమూలములు 100 పలములు, గంటుభారంగి 100 పలములు, ఇట్టుల గ్రహించి వీటిని మెత్తగా దంచి 16 ప్రస్థముల జలము నందు వేసి నాల్గవభాగము మిగులువరకు కాచి వడియగట్టవలెను. ఈ కషాయము నందు 50 పలములు బెల్లమును వేసి లేహ్యపాకము చేయవలెను. ఈ పాకము చల్లబడిన పిమ్మట దానికి 8 పలముల తేనెను, 6 పలములు వెదురుప్పు చూర్ణమును, 2 పలములు పిప్పళ్ల చూర్ణమును, 3 పలముల త్రిసుగంధి చూర్ణము (లవంగ పట్ట, ఏలకులు, [illegible]) ను వేసి బాగుగా [illegible] ఉంచవలెను. [illegible] 1 [illegible] చొప్పున [illegible] వలెను. ఇందువలన హిక్కయు, శ్వాసయు, కాసయు, జ్వరమును [illegible].

(30) [illegible]

[illegible]. కుశావ లేహ్యము

[illegible] ।
[illegible] ॥
[illegible] ॥
[illegible] ।
[illegible] ॥
[illegible] ॥
[illegible] ।
[illegible] ॥
[illegible] ॥
[illegible] ॥

([illegible])

దర్భవేళ్ళు, రెల్లువేళ్ళు, పెద్దబఱ్ఱివేళ్ళు, నల్లచెరకువేళ్ళు, ఘగ్గదంజను లేక విశేషముకొక్క వేళ్ళు వీటిని ప్రత్యేకముగ 2 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 2 ప్రస్థములు మిగులు వరకు కాచి వడియగట్టవలెను. ఈ కషాయమునందు 1 ప్రస్థము కలకండ చేర్చి లేహ్యపాకము చేసి, నిప్పుమీదనుండి క్రిందకు దింపి, అందు అతిమధురము, వక్కపోసగింజలు, ఖర్జూరపుకాయగింజలు, వంశలోచన, ఉసిరికపప్పు, లవంగపత్రి, లవంగపట్ట, ఏలకులు, నాగకేసరములు, ఉలిమిరికట్ట, త్రికటుకము, పిప్పలిఘనము వీటిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి ఈ చూర్ణమును చేర్చి, బాగుగా కలియబెట్టి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కుశావలేహ్యమని చెప్పబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన ప్రమేహములు, మూత్రాఘాతము, అశ్మరి, అరుచి ఇవి శమించును. బలమును, పుష్టియు కలుగును.

224. కుశాదిఘృతము

శ్లో॥ కుశం కాశం శరాన్ మూలం ఇక్షు [illegible] ఉశ్మభిత్ |
దర్భో విదారీ వారాహీ శాలిమూలం త్రికంటకం ||
[illegible] ఉత్పలం [illegible] |
[illegible] సాధితం ||
ఘృతం శిలాహ్వ మధుకబీజై [illegible] చ |
త్రపుషైర్వారుకాణాం చ బీజైశ్చ సాధితం శుభం |
పీతం [illegible] సంభూతాం [illegible] క్షిపతి [illegible] ||

([illegible])

దర్భవేళ్ళు, రెల్లువేళ్ళు, పెద్దబఱ్ఱిమొగ్గవేళ్ళు, చిన్నబఱ్ఱిమొగ్గవేళ్ళు, [illegible] దర్భవేళ్ళు, చాగదుంప, పాషాణభేదవేళ్ళు, పెద్దదర్భవేళ్ళు, నేలగుమ్మడి [illegible], నేలతాడిదుంపలు, వరివేళ్ళు, పల్లేరువేళ్ళు, పెద్దమాఱిపువేళ్ళు, పొడపత్రివేళ్ళు, చిరుబొద్ది, నీటిపిప్పలి, గోరింటవేళ్ళు, తెల్లగలిజేరువేళ్ళు, ఎఱ్ఱగలిజేరువేళ్ళు, దిరిసెనచెక్క వీటిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 భాగముల జలమునందువేసి యెనిమిదవ భాగము మిగులువరకు కాచవలెను.

ఇట్లు సిద్ధముచేసి వడియగట్టిన కషాయము 4 భాగములు, ఘృతము 1 భాగము, గోమూత్రశిలాజిత్తు, అతిమధురము, పద్మబీజములు, దోసగింజలు, నక్కదోస గింజలు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నంచి జలముతో నూరి సిద్ధము జేసిన కల్కము $\frac{1}{4}$ భాగము ఇట్లు వీనినన్నిటి నొక పాత్రలో చేర్చి యథావిధిగ ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది కుశాది ఘృతమని చెప్పబడును దీని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన పిత్తజమగు అశ్మరి శీఘ్రముగ శమించును.

225. కుశాది తైలము

శ్లో॥ కుశాదిశాలిపర్ణిభిః జీవకాద్యేన సాధితం ।
తైలం.......వా దాహఘ్నం వాతపిత్తవినాశనం ॥

(ర-గ-దాహ

దర్భ, రెల్లు, బర్హిస్సు, చెఱకు, పెద్దదర్భ వీని మూలములును, కోలపొన్న, ముయ్యాకుపొన్న, అడవిపెసర, అడవిమినుము, జీవకాదివర్గద్రవ్యములు * వీనియొక్క కషాయ కల్కములతో నువ్వులతైలమును చేర్చి పరిభాషానుసారముగ తైలపాకము చేసి వడియగట్టవలెను. దీని నభ్యంగమునకై యుపయోగించవలెను. ఇందువలన దాహము, వాతపిత్తములు శమించును.

226. శరమూలాది బృంహణగుటిక

శ్లో॥ శరమూలేక్షుమూలాని కాండేక్షుః సేక్షువాలికా ।
శతావరీ పయస్యా చ విదారీ కంటకారికా ॥
జీవన్తీ జీవకో మేదా వీరా చర్షభకో బలా ।
ఋద్ధిర్గోక్షురకం రాస్నా సాత్మగుప్తా పునర్నవా ॥
ఏషాం త్రిపలికాన్ భాగాన్ మాషాణామాఢకం నవం ।
విపాచయేజ్జలద్రోణే చతుర్భాగం చ శేషయేత్ ॥
తత్ర పేష్యాణి మధుకం ద్రాక్షా ఫల్గూని పిప్పలీ ।

---

* జీవకాదివర్గద్రవ్యములు - ఔషధవిజ్ఞానమున, 3-వ అధ్యాయము నందలి చరకోక్త గణములను జూడనగును.

[illegible]

[illegible]

[illegible]

227. నళాది క్వాథము

[illegible]

([illegible])

[illegible]

228. [illegible]

[illegible]

([illegible])

[illegible]

[illegible]

[illegible]

[illegible] ।
[illegible] ॥

(సు-ఉ-శిరోరోగ.)

[illegible] వేళ్ళు, ఎఱ్ఱ కలువదుంపలు, రక్తచందనము, నల్ల కలువదుంపలు, పద్మకాష్ఠము, వెదురాకులు, గరిక వేళ్ళు, అతిమధురము, తుంగ ముస్తలు, తామర దుంపలు వీటిని సమభాగములుగ గ్రహించి, మెత్తగా దంచి, జలముతో వెన్నవలె నూరి, అందు నెయ్యి గలిపి ముద్దచేసి యుంచవలెను. దీనిని నొప్పులకు లేపనము చేయవలెను. ఇందువలన పిత్తజ రక్తజ శిరోరోగములు శమించును.

61.) కుష్ఠం - చంగల్వకోష్టు.

230. కుష్ఠాది తైలము

శ్లో॥ కుష్ఠోశీర [illegible] కట్ఫల [illegible] బీజాని రోహిణీకటుకా ।
కులజఘ్నోత్పలముస్తం బృహతీ కరవీరకాసీసం ॥
ఏడగజనింబపాఠా దురాలభా చిత్రకో విడంగశ్చ ।
తిక్తాలాబుకబీజం కంపిల్లకసర్షపౌ వచా దార్వీ ॥
ఏతైస్తైలం సిద్ధం కుష్ఠఘ్నం ॥

(చ-కుష్ఠ.)

చంగల్వకోష్టు, [illegible] వేళ్ళు, మైలతుత్తము, కానుగఫల [illegible] గింజలు, కటుకరోహిణి, కొడిశపాలగింజలు, నల్లకలువదుంపలు, తుంగముస్తలు, పెద్దములక వేళ్ళు, గన్నేరు వేళ్ళు, అన్నభేది, బ్రహ్మమేడి వేళ్ళు, [illegible] చిత్రమూలము, వాయువిడంగములు, చేదుసొరకాయ గింజలు, కాంపిల్లము, ఆవాలు, వస, మ్రానుపసుపు వీనిని సమభాగములుగ గ్రహించి, మెత్తగా దంచి జలముతో నూరి ముద్ద చేయబడిన కల్కము 1 భాగము, తిలతైలము 4 భాగములు, జలము 16 భాగములు. ఇటుల నీ మూడింటిని నొక పాత్రలో చేర్చి మందాగ్నిచే తైలపాకము చేసి

వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడిన కుష్ఠాది తైలము వాడబడుచున్న. దీనిని అభ్యంగము చేసిన కుష్ఠరోగము శమించును.

231 కుష్ఠాది చూర్ణము

శ్లో॥ కుష్ఠం దార్వీ లోధ్రప్రియంగు సమంగా తిక్తా పాఠా కేసరీ పీతికాచ।
చూర్ణం శస్తం ఘర్షణం తద్ద్విజానాం రక్తస్రావం హన్తి కండూం
రుజాంచ ॥　　　　(భై-ర-ముఖరోగ.)

చెంగల్వకోష్టు, మానిపసుపు, లొద్దుగపట్ట, తుంగముస్తలు, మంజిష్ఠ, కటుకరోహిణి, చిరుబొద్ది, పెద్దకేసరము, పసుపు వీనిని సమభాగములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము చేయవలెను. దీనిని తేనెతో కలిపి దంతములకు పట్టించుచుండవలెను. ఇందువలన దంతములందు కలుగు రక్తస్రావము, కండూ, రుజ ఇవి శమించును.

232. కుష్ఠాది తైలము. (రెండవది)

శ్లో॥ కుష్ఠం హింగు వచా దారు శతాహ్వా విశ్వ సైంధవైః।
పూతికర్ణాపహం తైలం బస్తమూత్రేణ సాధితం ॥

(భై-ర-కర్ణరోగ.)

చెంగల్వకోష్టు, ఇంగువ, వస, దేవదారు, శతపుష్పం, శుంఠి, సైంధవలవణము వీనిని సమాంశములుగ గ్రహించి, జలముతో మెత్తగా నూరి సిద్ధము చేసిన కల్కము 1 భాగము, తిలతైలము 4 భాగములు, మేకమూత్రము 16 భాగములు ఇటుల వీ మూడింటిని ఒక పాత్రయందు చేర్చి, మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. దీనితో కర్ణపూరణము చేయవలెను. ఇందువలన పూతికర్ణము (దుర్గంధముగల స్రావముతో కూడిన కర్ణము) శమించును.

(పా) దుర్గంధం - దుర్గంధ్యస్రావా.

ఈ దర్పణమును గురించిన రోగములు పర్యాయములుగా వాడబడును.

(పా) కుంకుమం - కుంకుమపుష్పం.

233. కుంకుమాది తైలము

శ్లో॥ కుంకుమోశీర కాలీయ లాక్షా యష్ట్యాహ్వా చందనం ।
న్యగ్రోధపాదాం స్తమణాః పద్మకం పద్మకేసరం ॥
నీలోత్పలమంజిష్ఠం పాలికం సలిలాఢకే ।
పక్త్వా పాదావశేషేణ తేన పిష్టైశ్చ కార్షికైః ॥
లాక్షా పతంగ మంజిష్ఠా యష్టీమధుక కుంకుమైః ।
అజాక్షీరద్విగుణితం తైలస్య కుడవం పచేత్ ॥
[illegible] దూషికాః ।
[illegible] ముఖోపచయవర్ణకృత్ ॥

(వా-ప-[illegible]

కుంకుమపువ్వు, వట్టివేరు, కృష్ణాగరు, లక్క, పప్పు [illegible] [illegible] కొన్ని [illegible] 1 తులము చొప్పున [illegible] 1 తులము చొప్పున [illegible] 8 పలములు [illegible] [illegible] చేసి [illegible] [illegible] [illegible] [illegible].

234. [illegible]

[illegible] ।
[illegible] ॥
[illegible] కుంకుమాద్యం [illegible] ।
[illegible] చాజం క్షీరేణ దత్వా విపాచయేత్ ॥

ద్రవ్యాణి యాని పేష్యాణి తానివక్ష్యామ్యతః పరం ॥
జీవనీయగణో ముస్తం లవంగం కుంకుమం వచా ॥
నీలోత్పలం బలా వ్యోషం పృశ్నిపర్ణీ హరేణుకా ।
చర్మకారాలుకశ్ఛిన్నా ప్రియంగు శ్శైలువాలుకం ॥
ఏలాద్వయం తుగా ధాత్రీ ప్రసూనం మాలతీభవం ।
హపుషా చవికా పత్రం తాలీసం నాగకేసరం ॥
వరదా జీరకౌ దీప్యా ప్రత్యేకం కర్షసమ్మితం ।
సర్వాణ్యేతాని సంహృత్య శనైర్మృద్వగ్నినా పచేత్ ॥
హన్తి యక్ష్మాణమత్యుగ్రం కాసం శ్వాసం క్షయం జ్వరం ।
రక్తపిత్తం ప్రమేహం చ కుంకుమాదిఘృతం శుభం ॥

(భై-ర-రాజయక్ష్మ.)

అతిమధురము 100 పలములు, క్షీరకాకోళి 100 పలములు, దురదగొండి వేళ్ళు 100 పలములు, దశమూలములు 100 పలములు, ఇటుల గ్రహించి, వీటిని మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి 4 ప్రస్థములు మిగులువరకు కాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము కుంకుమమూర్ఛితఘృతము (1 ప్రస్థము పరిమితిగల ఘృతము నొకపాత్రలో బోసి అందు 1 పలము కుంకుమపువ్వును జలముతో మెత్తగా నూరి ముద్దజేసి చేర్చవలెను. పిమ్మట నీ పాత్రను పొయ్యిమీదనుంచి మృద్వగ్నిచే నందలి నురుగు నశించువరకు గాచి పొయ్యిమీదనుండి యా పాత్రను క్రిందకు దింపవలెను. అది చల్లబడిన పిమ్మట నా ఘృతమును వడియగట్టవలెను. ఇటుల చేయబడినట్టిది కుంకుమమూర్ఛితఘృత మనబడును.)ను, 4 ప్రస్థముల మేకపాలను జేర్చవలెను. మరియు నందు జీవనీయగణద్రవ్యములు (ప్రత్యేకముగ), తుంగముస్తలు, లవంగము, కుంకుమపువ్వు, వస, నల్లకలువదుంప, చిట్టాముట్టి, త్రికటుకములు (ప్రత్యేకముగ), కోలపొన్న, రేణుకలు, నేలతాడిగడ్డలు, తిప్పతీగె, ప్రేంఖణము, కూతురుబుడమ, పెద్దయేలకులు, చిన్నయేలకులు, వెదురుప్పు, ఉసిరికపప్పు, మాలతీపువ్వులు, బోడతరము, చవ్యము, ఆకుపత్రి, తాళీసపత్రి, నాగకేసరములు, పెన్నేరుగడ్డ, జీలకర్ర, పెద్దజీలకర్ర, వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, జలముతో నూరి యీ కల్కమును గూడ చేర్చి మందాగ్నిచే ఘృతపాకము చేసి వడియ

గట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినది కుంకుమాదిఘృత మనబడును. దీనిని $\frac{1}{4}$ మొదలు 1 తులమువరకు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన రాజయక్ష్మ, కాసము, శ్వాసము, క్షయము, జ్వరము, రక్తపిత్తము, ప్రమేహము ఇవ్వాపి శమించును.

235. రెండవ కుంకుమాది ఘృతము

శ్లో॥ కుంకుమం శారిబాం ద్రాక్షాం జీవన్తీ మభయాం బిడం।
పత్రిం పటోలమూలం చ సర్పిషా పాచయే ద్భిషక్ ।
అస్య మాత్రాం ప్రయుంజీత వీక్ష్య వ్యాధే ర్బలాబలం ।
సర్వశీర్షగదాన్ హన్తి కుంకుమాద్య మిదం ఘృతం ॥

(భై-ర-శిరోరోగ.)

కుంకుమపువ్వు, సుగంధిపాల, ద్రాక్ష, జీవన్తీమూలము, కరక్కాయలు, బిడాలవణము, ఆకుపత్రి, చేదుపొట్లవేరు వీటిని సమాంశములుగ గ్రహించి, జలముతో మెత్తగా నూరినట్టి కల్కము 1 భాగము, ఘృతము 4 భాగములు, జలము 16 భాగములు ఇటుల నీ మూడింటిని కలిపి, మందాగ్నిచే ఘృత పాకముచేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కుంకుమాది ఘృతమని చెప్పబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున సేవించవలెను. అభ్యంగమునకు గూడ దీని నుపయోగింపవచ్చును. ఇందువలన సమస్త శిరో రోగములును శమించును.

236. కుంకుమాదివటి

శ్లో॥ కీటనిష్ఠీవనే ఘృష్టం నాగఫేనం సకుంకుమం।
తండులప్రమితం దత్తం అతిసారనిషూదనం॥

(వై-చిం-అతిసార.)

కుంకుమపువ్వు, నల్లమందు వీటిని సమాంశములుగ గ్రహించి, ఖర్వమునం దీ రెంటిని తేనెతో మెత్తగా నూరి బియ్యపుగింజ ప్రమాణముగ మాత్రలుచేసి ఆరబెట్టవలెను. ఒక్కొక్క మాత్ర మోతాదు చొప్పున సేవించవలెను. దీనివలన అతిసారము వెంటనే శమించును.

(64) కూష్మాండం - బూడిదగుమ్మడి.

237. కూష్మాండక రసాయనము

శ్లో॥ పీతత్వగస్థికూష్మాండతులాం స్విన్నాం పునః పచేత్ ।
ఘట్టయన్ సర్పిషః ప్రస్థే క్షౌద్రవర్ణేఽత్ర చ క్షిపేత్ ॥
ఖండాచ్ఛతం కణాశుంఠ్యోః ద్విపలం జీరకాదపి ।
త్రిజాతధాన్యమరిచం పృథగర్ధం పలాంశకం ॥
అవతారితశీతేచ దత్వా క్షౌద్రం ఘృతార్ధకం ।
ఖజేనామథ్యచ స్థాప్య తన్నిహంత్యుపయోజితం ॥
కాసహిధ్మా...............మేధాస్మృతి బలప్రదం ॥

(వా-కాస.)

బూడిదగుమ్మడికాయలోని మజ్జ (పైనుండు తోలును, గింజలను తొలగించగా మిగిలినట్టి భాగము) 100 పలములు గ్రహించి, చిన్న చిన్న ముక్కలుగా కోసి, తగుమాత్రము జలమునందు ఆవిరిచే నుడకబెట్టవలెను. పిమ్మట నా గుజ్జు నంతను దళసరిగనుండు గుడ్డలోవేసి బలముగ పిండి యందలి ద్రవాంశమంతను తొలగించవలెను. తరువాత నా పిష్టము నొక విశాలమైన పాత్రయందుంచి అందు 1 ప్రస్థము ఘృతమునందుచేర్చి దర్విచే కలియబెట్టుచు మృద్వగ్నిచే క్షౌద్రవర్ణము వచ్చువరకు పాకము చేయవలెను. అనగా భర్జన చేయవలెనని భావము. వేరొక పాత్రయందు 100 పలములు కలకండచేర్చి అందు తగుమాత్రము జలమును బోసి లేహ్యపాకము చేయవలెను. ఈ పాకమునందు పైని భర్జితమైన కూష్మాండపిష్టమును, పిప్పళ్ళు 2 పలములు, శుంఠి 2 పలములు, జీలకర్ర 2 పలములు, లవంగపట్ట ½ పలము, ఏలకులు ½ పలము, ఆకుపత్రి ½ పలము, ధనియాలు అర పలము, మిరియాలు అర పలము, ఈ ద్రవ్యముల నిటుల గ్రహించి, మెత్తగా దంచి వస్త్రగాళితము చేసి, ఈ చూర్ణమును చేర్చి కలియబెట్టి పాత్రను పొయ్యిమీదనుండి క్రిందకు దింపవలెను. ఇది చల్లబడిన పిమ్మట అర ప్రస్థము తేనెను చేర్చి తిరిగి మరియొకసారి బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కూష్మాండకరసాయన మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన కాస, హిధ్మ, జ్వరము, శ్వాస, రక్తపిత్తము, క్షతక్షయము ఇవి శమించును. ఉరస్సునకు సంధానము చేయును. హృదయమునకు హితమైనది. స్మరణశక్తిని గలిగించును.

238. కూష్మాండ ఘృతము

శ్లో॥ కూష్మాండస్వరసే సర్పి రష్టాదశగుణే శృతం।
యష్టీకల్కం మపస్మారహారం ధీవాక్స్వరప్రదం॥

(వా-అపస్మా.)

బూడిదగుమ్మిడికాయస్వరసము 18 భాగములు, ఘృతము 1 భాగము, అతిమధురకల్కము $\frac{1}{4}$ భాగము ఇటుల గలిపి మందాగ్నిచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే అపస్మారము శమించును. స్వరమును, స్మరణశక్తిని గలిగించును.

239. కూష్మాండగుడకళ్యాణకము

శ్లో॥ కూష్మాండకానాం రూఢానాం సుస్విన్నం నిష్కులత్వచాం।
సర్పిఃప్రస్థే పలశతం తామ్రపాత్రే శనైః పచేత్॥
పిప్పలీ పిప్పలీమూలం చిత్రకో హస్తిపిప్పలీ।
ధాన్యకాని విడంగాని యవానీ మరిచానిచ॥
త్రిఫలా చాజమోదాచ కలింగా జాజిసైంధవం।
ఏకైకస్య పలంచైవ త్రివృదష్టపలం భవేత్॥
తైలస్యచ పలాన్యష్టౌ గుడపంచాశదేవతు।
ప్రస్థై స్త్రిభిస్సమేతంతు రసస్యామలకస్యచ॥
యదా దర్వీప్రలేపస్తు తదైన మవతారయేత్।
యథాశక్తి గుటీం కుర్యాత్ కర్షకర్షార్ధమానతః॥
అనేన విధినాచైవ ప్రయుక్తస్తు జయేదిమాన్।
దుర్నామాన్ గ్రహణీరోగాన్...............।
గుడకూష్మాండకోనామ వంధ్యానాం గర్భదః పరం॥

(భై-ర-గ్రహణి.)

బూడిదగుమ్మిడికాయ పైనుండు తోలును తొలగించి, లోపలనుండు మజ్జను సన్నముగా గీరి తగుమాత్రము జలమునందు ఆవిరిచే ఉడకబెట్టవలెను. పిమ్మట దీనిని దళసరిగానుండు వస్త్రములో మూటగట్టి యందలి జలముతు

బలముగా పిండి బయటకు తొలగించవలెను. ఇటుల సిద్ధము చేయబడిన ఈ పిష్టమును 100 పలములు గ్రహించి, తామ్రపాత్రలో వేసి, అందు 1 ప్రస్థము ఘృతమును చేర్చి మందాగ్నిచే దోరగా వేయించవలెను. ఈ కూష్మాండభర్జిత పిష్టమునందు తిలతైలము 8 పలములును, బెల్లము 50 పలములును, ఉసిరికపండ్లరసము 3 ప్రస్థములును చేర్చవలెను. మరియు నిందు పిప్పళ్లు, మోడి, చిత్రమూలము, గజపిప్పలి, ధనియాలు, వాయువిడంగాలు, ఓమము, మిరియాలు, కరక్కాయ, తానికాయ, ఉసిరికపప్పు, అడవియోమము, కొడిశపాలవిత్తులు, నల్లజీలకర్ర, సైంధవలవణము ఇవి ప్రత్యేకముగ 1 పలము చొప్పునను, తెగడవేరు 8 పలములును గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి ఈ చూర్ణమునుచేర్చి మందాగ్నిచే పాకము చేయవలెను. పాకము దర్వికి చిక్కగా నంటుకొను సమయమున ఆ పాత్రను పొయ్యిమీద నుండి క్రిందకు దింపవలెను. వెంటనే 1 తులము పరిమితినిగాని, అర తులము పరిమితినిగాని గుటికలను చేయవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కూష్మాండగుడకళ్యాణక మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన గ్రహణి, కుష్ఠము, అర్శస్సు, భగందరము, జ్వరము, హృద్రోగము, గుల్మము, ఉదరము, విషూచిక, కామిల, పాండు, ప్రమేహము, ప్లీహవృద్ధి, వాతరక్తము, దద్రు, చర్మదళము, హలీమకము, వంధ్యాత్వము ఇవిశమించును.

(65) కృష్ణశారిబా - నల్లసుగంధిపాల.

240. శారిబాది లోహము

శ్లో॥ శారిబా నీలినీ రాస్నా గుడూచ్యేలాచ చిత్రకః ।
మాణకూరణశంఖిన్య స్త్రివృత్ భల్లాతకాభయాః ॥
ఏభిర్యుత మయో హన్తి ప్రమేహపిటికా దశ ।
వాతరక్తం షడర్శాంసి త్వగ్గదాన్ నిఖిలానపి ॥
(భై-ర-ప్రమేహపిటిక.)

సుగంధిపాల, నీలిమూలము, సన్నరాష్ట్రము, తిప్పతీగె, ఏలకులు, చిత్రమూలము, మానకంద, శంఖిని, తెగడవేరు, నల్లజీడిగింజలు, కరక్కాయలు, లోహభస్మ వీనిని సమాంశములుగ గ్రహించి, అందు లోహభస్మను విడిచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేసి యిందు

లోహభస్మము గలిపి యుంచవలెను. దీనిని 5 మొదలు 10యవల వరకు మోతాదు చొప్పున తేనెతో సేవించవలెను. ఇందువలన ప్రమేహపిటికలు, వాతరక్తము, అర్శస్సు, త్వగ్రోగములును శమించును.

241. శారిబాద్యాసవము

శ్లో॥ శారిబాం ముస్తకం లోధ్రం న్యగ్రోధం పిప్పలీం శఠీం ।
అనంతాం పద్మకం వాలం పాఠాం ధాత్రీం గుడూచికాం ॥
ఉశీరం చందనద్వంద్వం యమానీం కటురోహిణీం ।
పత్రమేలాద్వయం కుష్ఠం స్వర్ణపత్రీం హరీతకీం ।
ఏషాం చతుః పలాన్ భాగాన్ సూక్ష్మచూర్ణీకృతాన్ శుభాన్ ॥
జలద్రోణద్వయే క్షిప్త్వా దద్యాద్గుడతులాత్రయం ॥
పలాని దశ ధాతక్యాః ద్రాక్షాం షష్టిపలాం తథా ।
మాసం సంధాపయేద్భాండే సంవృతే మృణ్మయే శుభే ।
శారిబాద్యాసవస్యాస్య పానాన్మేహాంశ్చ వింశతిః ।
... ...
సర్వ ఏతే శమం యాన్తి వ్యాధయో నాత్రసంశయః ॥

(భై-ర-ప్రమేహపిటికా)

సుగంధిపాల, తుంగముస్తలు, లొద్దుగపట్ట, మఱ్ఱిపట్ట, రావిపట్ట, కచోరాలు, నల్లసుగంధిపాల, పద్మకాష్ఠము, కురువేరు, చిరుబొద్ది, ఊసిరిక పప్పు, తిప్పతీగె, వట్టివేరు, మంచిగంధము, రక్తచందనము, ఓమము, కటుకరోహిణి, ఆకుపత్రి, పెద్దయేలకులు, చిన్నయేలకులు, చంగల్వకోష్టు, సునాముఖి, కరక్కాయలు వీనిని ప్రత్యేకముగ 4 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించవలెను. ఒక భాండమునందు 32 ప్రస్థములు జలమునుబోసి అందు 300 పలములు గుడమును గలిపి పైచూర్ణమును చేర్చవలెను. మరియు బీజములను తొలగించిన ద్రాక్షపండ్లు 60 పలములును, ఆరెపువ్వు 10 పలములను అందు చేర్చి అన్నింటి పరిశుద్ధమగు హస్తముతో కలియగలిపి ఆసవ విధానమున సంధానముచేసి యొకమాసము మటులనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రలోనికి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది శారిబాద్యాసవ మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను.

ఇందువలన ప్రమేహము, ప్రమేహపిటిక, ఔపదంశికరోగము, వాతరక్తము, భగందరను ఇవి శమించును.

242. శారిబాదివటి

శ్లో॥ శారిబాం మధుకం కుష్ఠం చాతుర్జాతం ప్రియంగుకం।
నీలోత్పలం గుడూచీం చ దేవపుష్పం ఫలత్రికం॥
అభ్రం సర్వసమం చాభ్రసమం లోహం విభావయేత్।
కేశరాజాంబునా పార్థక్వాథేన యావజాంభసా॥
కాకమాచీరసేనాపి గుంజామూలద్రవేణచ।
ద్విగుంజాప్రమితాఃపశ్చాత్ విదధ్యాద్వటికా భిషక్॥
ధారోష్ణేనాపి పయసా శతమూలీరసేన వా।
ఏకైకాం యోజయేత్ ప్రాతః శ్రీఖండసలిలేన వా॥
నిఖిలాన్ కర్ణజాన్ రోగాన్................।
శారివాదివటీ హన్యాత్ స్త్రీగదా నఖిలానపి॥

(భై-ర-కర్ణరోగ.)

సుగంధిపాల, అతిమధురము, చంగల్వకోష్టు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, ప్రేంఖణము, నల్లకలువదుంపలు, తిప్పతీగె, లవంగములు, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికపప్పు, ఇవన్నియు ఒక్కొక్క తులము చొప్పునను అభ్రకభస్మ 14 తులములు, లోహభస్మ 14 తులములు ఇటుల గ్రహించి, యిందలి భస్మలను విడచి మిగిలిన ద్రవ్యము లను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణ మును, పైభస్మలను ఒకటిగా కలిపి, ఖల్వమునందుంచి భృంగరాజ స్వరసము తోను, మద్దిచెక్క కషాయముతోను, యవల కషాయముతోను, కాకమంచాకు రసముతోను, గురివెందమూల రసముతోను ప్రత్యేకముగ మర్దించి యారు గుంజల పరిమితిని మాత్రలు చేసి ఛాయాశుష్కము చేయవలెను. ఇయ్యాగి శారి బాదివటి యనబడును. ప్రతిరోజున ఒక్కొక్క మాత్రచొప్పున . ధారోష్ణ క్షీరముతో గాని. పిల్లిపీచగడ్డల స్వరసముతో గాని, మంచిగంధపుకషాయముతో గాని సేవించవలెను. ఇందువలన కర్ణరోగములు, ప్రమేహము, రక్తపిత్తము;

క్షయము, శ్వాస, క్లైబ్యము, జీర్ణజ్వరము, అపస్మారము, అర్శస్సు, హృద్రోగము, మదాత్యయము, స్త్రీరోగములు ఇత్యాది శమించును.

243. శారిబాది లేపము

శ్లో॥ శారిబోత్పలకుష్ఠాని మధుకం చామ్లపేషితం।
సర్పిస్తైలయుతో లేపః సూర్యావర్తార్ధభేదయోః॥

(భై-ర-శిరోరోగ.)

సుగంధిపాల, నల్లకలువదుంపలు, చంగల్వకోష్టు, అతిమధురము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి కాంజికముతో వెన్నపలె నూరి ముద్ద జేయవలెను. దీనిని శిరస్సునకు లేపనము చేసిన సూర్యావర్తము, అర్ధావభేదకము అను శిరోరోగములు శమించును.

(66) కేతకీ - మొగలిచెట్టు

244. కేతకాది తైలము

శ్లో॥ కేతకనాగబలాతిబలానాం యద్బహుశేన రసేన విపక్వం।
తైల మనల్పతుషోదకసిద్ధం మారుత మస్థిగతం వినిహన్తి॥

(వై-చిం-వాతరోగ.)

మొగలియూడలు, నాగబల, అతిబల, వీటిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి యిందుకు 16 భాగములు జలముచేర్చి నాల్గవభాగము మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. ఇట్టి కషాయము 4 భాగములు, తుషోదకము * 4 భాగములు, తిలతైలము 1 భాగము ఇటుల ఈ మూడింటి నొక పాత్రిలో చేర్చి మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది కేతకాదితైల మనబడును. దీనిని అభ్యంగము చేసిన అస్థిగత వాతరోగము శమించును.

---

* తుషోదకము—"తుషోదకం యవైరామైః సతుషైః శకలీకృతైః" భా-ప్ర-సన్ధియవలను పైపొట్టుతో గూడ దంచి జలములో గలిపి పులియు వరకు సంధానము చేసిన యయ్యది తుషోదకమని వ్యవహరింపబడును. దీనిని వడియగట్టి పై తైలపాకమునందు చేర్చుకొనవలెను.

245. కేతకీ తైలము

శ్లో॥ కేతకీమూలసారే తు తైలం క్షీరం సమాంశకం ।
చందనం మధుకం కుష్ఠం అశ్వగంధా సురద్రుమః ॥
ఉశీర ముత్పలం మాంసీ పత్రాంగరు నతా జలా ।
హ్రీబేరం నాగపుష్పం చ స్పృక్కా మంజిష్ఠ శారిబా ॥
అగరు ర్మృగనాభిశ్చ శతపుష్పా హరేణుకం ।
సూక్ష్మైలా త్వగ్లవంగా చోచం సమభాగైశ్చ కల్కితైః ॥
తైలాభ్యంజనమాత్రేణ వాతశోణితనాశనం ।
పిత్తశోణితనాశం చ శ్లేష్మశోణితనాశనం ॥
అంగదాహం శిరోదాహం అంతర్దాహం వినాశయేత్ ।
జ్వరం చ విషమం శీతం పూర్వాశ్విభ్యాం వినిర్మితం ॥

(వై-చిం-పిత్తరోగ.)

మొగలియూడలరసము 2 ప్రస్థములు, ఆవుపాలు 2 ప్రస్థములు, తిలతైలము 2 ప్రస్థములు ఇటుల గ్రహించి ఈ మూడింటి నొక పాత్రయందు చేర్చవలెను. మంచిగంధము, అతిమధురము, చెంగల్వకోష్ఠు, పెన్నేరుగడ్డ, దేవదారు, వట్టివేళ్ళు, నల్లకలువదుంపలు, జటామాంసి, ఆకుపత్రి, కృష్ణాగరు, గ్రంథితగరము, చిట్టాముట్టి, కురువేరు, నాగకేసరాలు, స్పృక్కయను గంధద్రవ్యము, మంజిష్ఠ, సుగంధిపాల, కాష్ఠాగరు, కస్తూరి, శతపుష్పి, రేణుకలు, చిన్నయేలకులు, లవంగపట్ట, పస, కచూరాలు వీటిని ఒక్కొక్క తులము చొప్పున గ్రహించి, యిందలి కస్తూరిని విడచి, మిగిలిన దానిని మెత్తగా చూర్ణించి జలముతో నూరి కల్కముచేసి దీనిని గూడ నందు చేర్చవలెను. పిమ్మట మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. కొంచెము గోరు వెచ్చగా నున్నప్పుడు కస్తూరి నిందు చేర్చి దృఢముగా మూసి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కేతకీతైలమని వ్యవహరింపబడును. దీనిని అభ్యంగము చేసిన వాతరక్తము రక్తపిత్తము, అంగదాహము, శిరోదాహము, అంతర్దాహము, జ్వరము, శీతజ్వరము ఇయ్యవి శమించును.

(67) కోకిలాక్షః - గొబ్బి.

దీనిని గురించిన ప్రత్యేకయోగములు గానరావు.

(68) కోశాతకీ - బీర.

246. తిక్తకోశాతక్యాది తైలము

శ్లో॥ తిక్తకోశాతకీ ప్రస్థ మజాక్షీరంచ తత్సమం।
భృంగరాజరసం ప్రస్థం ఘృతం కుడవసమ్మితం॥
ఏరండతైలం కుడవం ప్రస్థార్థం తిలతైలకం।
త్రిజాత త్రిఫలా కుష్ఠ మధుకోశీర శారిబాః॥
చందనద్వయ మంజిష్ఠా శతాహ్వా రజనీత్రయం।
ఏభిః కర్షప్రమాణైశ్చ శనైర్మృద్వగ్నినా పచేత్॥
తిక్తకోశాతకీ నామ తైల మభ్యంజనాదిభిః।
అక్షిరోగ శ్శిరశ్శూలం శిరోవాతాన్ హరేత్పరం॥
శిరోవస్తికరం చైవ హ్యక్షిరోగే విశేషతః॥

(వై-చిం-శిరోరోగ.)

చేదుబీరాకురసము 1 ప్రస్థము, మేకపాలు 1 ప్రస్థము, గుంటకలగరాకురసము 1 ప్రస్థము, ఘృతము 4 పలములు, ఏరండతైలము 4 పలములు, తిలతైలము అర ప్రస్థము ఇటుల గ్రహించి, వీటి నన్నింటి నొక పాత్రలో చేర్చవలెను. లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికపప్పు, చంగల్వకోష్టు, అతిమధురము, వట్టివేరు, సుగంధిపాల, మంచిగంధము, రక్తచందనము, మంజిష్ఠ, శతపుష్పి, పసపు, మ్రానుపసపు, కస్తూరిపసవు వీనిని ప్రత్యేకముగ $\frac{1}{4}$ తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, జలముతో కల్కముగా నూరి దీనిని గూడ నందు చేర్చవలెను, పిమ్మట మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను ఇయ్యది తిక్తకోశాతక్యాది తైల మనబడును. దీనిని అభ్యంజనాది రూపమున నుపయోగించిన నేత్రరోగములు, శిరశ్శూల, శిరోవాతము ఇయ్యవి శమించును. నేత్రరోగములలో దీనిని విశేషముగ శిరోవస్తికై ఉపయోగించవలెను.

(69) ఖదిరః - చండ్రచెట్టు.

247. ఖదిరాది కనకబింద్వరిష్టము

శ్లో॥ ఖదిర కషాయద్రోణం కుంభే ఘృతభావితే సమావాప్య।
ద్రవ్యాణి చూర్ణితాని చ షట్పలికాన్యత్ర దేయాని॥

త్రిఫలా వ్యోష విడంగ రజనీ ముస్తాటరూషకేంద్రయవాః ।
సౌవర్ణీ చ తథా త్వక్ ఛిన్నరుహా చేతి తన్మాత్రా ॥
నిదధీత ధాన్యమధ్యే పాత్రః పాత్రః పిబేత్ తతో యుక్త్యా ।
మాసేన మహాకుష్ఠం హన్తి.................. ।
నాభవతి కనకవర్ణః పీత్వారిష్టం కనకబిందుం ॥

(చ-కుష్ఠ.)

చండ్రచేవక షాయము 16 ప్రస్థములు గ్రహించి, దీనిని ఘృతము బూసిన భాండములో బోయవలెను. పిమ్మట నందు 100 పలములు చక్కెరను గలియ గలిపి, 200 పలములు తేనెను చేర్చవలెను. (మూలములో చక్కెర, తేనె చెప్పబడక పోయినను అరిష్ట కల్పనాసాంప్రదాయము ననుసరించి పైవిధముగ నా రెండింటి నందు చేర్చుకొనవలెనని గ్రహించవలెను.) మరియు, త్రిఫల ములు, (ప్రత్యేకముగ), త్రికటుకములు. (ప్రత్యేకముగ) వాయువిడంగములు, పసపు, తుంగముస్తలు, అడ్డసరపువేళ్లు, కొడిశపాలగింజలు, మ్రానుపసపు వీనిని ప్రత్యేకముగ 6 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి ఈ చూర్ణమును గూడ నా భాండమునందు చేర్చి, పరిశుద్ధమగు హస్తముతో నొకసారి యన్నింటిని కలియగలిపి అరిష్టవిధానమున సంధానముచేసి, ధాన్య రాసియం దొకమాస మా భాండమును గప్పియుంచవలెను. పిమ్మట వేరొక పాత్రలోనికి వడియగట్టుకొనవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది ఖదిరాగ్రి కనకబింద్వరిష్ట మనబడును. దీనిని ప్రతినిత్యము 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే కుష్ఠము, అగ్నిమాంద్య, శ్వాస, కాస, భగందరము, కిలా సము, ప్రమేహము, శోష యివి శమించును.

248. మహాఖదిర ఘృతము

శ్లో॥ ఖదిరస్య తులాః పంచ శింశపాసనయో స్తులే ।
తులార్ధా స్సర్వ ఏవైతే కరంజారిష్టవేతసాః ॥
పర్పటః కుటజశ్చైవ వృషః కృమిహర స్తథా ।
హారిద్రే కృతమాలశ్చ గుడూచీ త్రిఫలా త్రివృత్ ॥
సప్తపర్ణశ్చ సంక్షుణ్ణా దశద్రోణేషు వారిణః ।
అష్టభాగావశేషం తు కషాయ మవతారయేత్ ॥
ధాత్రీరసం చ తుల్యాంశం సర్పిష శ్చాఢకం పచేత్ ।

మహాతిక్తకకల్కైస్తు యథోక్తైః పలసమ్మితైః
నిహన్తి సర్వకుష్ఠాని పానాభ్యంగనిషేవణాత్
మహాఖదిరమిత్యేతత్ పరం కుష్ఠవినాశనుత్

చండ్రసారము 500 పలములు, ఇరుగుడుచేవ 1[illegible]
చేవ 100 పలములు, కానుగచెక్క 50 పలములు, వేప[illegible]
ప్రబ్బలిచెక్క 50 పలములు, పర్పాటకము 50 పలము[illegible]
50 పలములు, అడ్డసరపువేళ్లు 50 పలములు, వాయువిడం[illegible]
పసుపు50 పలములు, మానుపసుపు 50 పలములు, నేలవే[illegible]
తిప్పతీగె 50 పలములు, త్రిఫలములు 50 పలములు, తె[illegible]
ఏడాకులపొన్నచెక్క 50 పలములు ఇటుల గ్రహించి, [illegible]
160 ప్రస్థముల జలమునందు వేసి, 20 ప్రస్థములు మి[illegible]
గాచి వడియగట్టవలెను. ఇందు ఉసిరికపండ్లరసము 20 [illegible]
4 ప్రస్థములును చేర్చవలెను. మరియు ఏడాకులపొన్న[illegible]
చెక్క, కటుకరోహిణి, చిరుబొద్ది, తుంగముస్తలు, [illegible]
చేదుపొట్ల, వేపచెక్క, పర్పాటకము, దుగదగొండి[illegible]
నాగదన్తీమూలము, పద్మకాష్ఠము, పసుపు, మానుపసు[illegible]
పిల్లిపీచగడ్డలు, తెల్లసుగంధిపాల, నల్లసుగంధిపాల, కొ[illegible]
[illegible]పువేళ్ళు, చాగదుంప, తిప్పతీగె, నేలవేము, అతిమధుర[illegible]
వీనిని ప్రత్యేకము 4 తులములు చొప్పున గ్రహించి, [illegible]
ముతో కల్కముగా నూరి ఈ ముద్దను గూడ పైదా[illegible]
గ్నిచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇటుల సి[illegible]
మహాఖదిరఘృతమని చెప్పబడును. దీని 1 తులము మోతా[illegible]
వలెను. దీనిచే సమస్త కుష్ఠములును శమించును. దీనిని [illegible]
నుపయోగింపవచ్చును.

249. ఖదిరాది గుటిక

శ్లో॥ తులాం ఖదిరసారస్య ద్విగుణామరిమేదసః ।
ప్రక్షాల్య జర్జరీకృత్య చతుర్ద్రోణేఽంభసః పచే[illegible]

ద్రోణశేషం కషాయం తం పూత్వా భూయః పచేచ్ఛనైః ।
తత స్తస్మిన్ ఘనీభూతే చూర్ణీకృత్యార్ధభాగికం ॥
చందనం పద్మకోశీరం మంజిష్ఠా ధాతకీ ఘనం ।
ప్రపౌండరీకం యష్ట్యాహ్వం త్వగేలా పద్మకేసరం ॥
లాక్షాం రసాంజనం మాంసీ త్రిఫలా లోధ్రవాలకం ।
రజన్యౌ ఫలినీ మేలాం సమంగాం కట్ఫలం వచాం ॥
యవాసా గరుపత్తంగ గైరికాంజన మావపేత్ ।
లవంగ నఖ కక్కోల జాతీకోశాన్ పలోన్మితాన్ ॥
కర్పూరకుడపం చాపి క్షిపే చ్ఛీతేఽవతారితే ।
తతస్తు గుళికాః కార్యాః శుష్కా శ్చాస్యేన ధారయేత్ ॥
దన్తానాం చలన భ్రంశ సౌషిర్య క్రిమిరోగనుత్ ।
.........దన్తాస్యగలరోగేషు సర్వేష్వేతత్ పరాయణం ॥

(చ-త్రిమర్మీయ.)

చండ్రచేవ 100 పలములు, నల్లతుమ్మచెక్క 200 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 64 మానికల జలమునందు వేసి 16 ప్రస్థములు మిగులునట్లు కషాయము గాచవలెను. ఈ కషాయమును వడియగట్టి తిరిగి మందాగ్నిచే నది చిక్కబడువరకు గాచవలెను. మంచిగంధము, పద్మకాష్ఠము, వట్టివేళ్ళు, మంజిష్ఠ, ఆరెచెక్క, తుంగముస్తలు, పుండరీకపుష్పము, అతిమధురము, లవంగపట్ట, ఏలకులు, పద్మకింజల్కములు, లక్క, రసాంజనము, జటామాంసి, త్రిఫలములు, (ప్రత్యేకముగ), లొద్దుగపట్ట, కురువేరు, పసుపు, మ్రానుపసుపు, ప్రేంఖణము, పెద్దయేలకులు, లజ్జాళు, కాయఫలచెక్క, వస, దురదగొండివేళ్ళు, కృష్ణాగరు, రక్తచందనము, కావిరాయి, సౌవీరాంజనము వీనిని ప్రత్యేకముగ ఒక్కొక్క తులము చొప్పునను, లవంగములు, నఖంచిప్పలు, తక్కోలములు, జాజికాయలు, జాపత్రి వీనిని ప్రత్యేకముగ నొక్కొక్క పలము చొప్పునను, పచ్చకర్పూరము 4 పలములును గ్రహించి వీనిని వేరువేరుగ చూర్ణించి వస్త్రగాలితముచేసి, ఇందలి మంచిగంధము మొదలు అంజనమువరకు గల ద్రవ్యచూర్ణమును ఆ పాకములో కలియగలిపి పాత్రను క్రిందకు దింపవలెను. అది కొంచెము చల్లబడుచున్నప్పుడు మిగిలిన ద్రవ్యముల చూర్ణమును, పచ్చకర్పూరచూర్ణమును అందుచేర్చి బాగుగా

కలియగలిపి ముద్దచేయవలెను. పిమ్మట దీనిని 5 యవల పరిమితిని గుటికలుజేసి యుంచుకొనవలెను ఇటుల సిద్ధము చేయబడినట్టిది ఖదిరాదిగుటిక యనబడును. దీనిని ముఖమునందు ధరించిన యెడల చలదంతము, దంతభ్రంశము, సౌషిర్యము, క్రిమిదంతము, ముఖపాకము, ఆస్యదౌర్గంధ్యము, అరోచకము, గలశోష ఇటు శమించును.

250. ఖదిరారిష్టము

శ్లో॥ ఖదిరస్య తులార్ధం తు దేవదారుచ తత్సమం ।
వాకుచీ ద్వాదశపలా దార్వీ స్యాత్పలవింశతి: ॥
త్రిఫలా వింశతిఫలాన్ అష్టద్రోణేఽంభసః పచేత్ ।
కషాయే ద్రోణశేషే చ పూతే శీతే వినిక్షిపేత్ ॥
తులాద్వయం మాక్షికస్య తులైకా శర్కరా మతా ।
ధాతక్యా వింశతిపలం కక్కోలం నాగకేసరం ॥
జాతీఫలం లవంగైలాత్వక్పత్రాణి పృథక్ పృథక్ ।
పలోన్మితాని కృష్ణాయా దద్యాత్ పలచతుష్టయం ॥
ఘృతభాండే వినిక్షిప్య మాసాదూర్ధ్వం పిబేత్తతః ।
మహాకుష్ఠాని హృద్రోగం...................... ॥
ఏష వై ఖదిరారిష్టః సర్వకుష్ఠనివారణః ॥

(భై-ర-కుష్ఠ.)

చండ్రచేవ 50 పలములు, దేవదారు 50 పలములు, బావంచాలు 12 పలములు, మ్రానుపసుపు 20 పలములు, త్రిఫలములు 20 పలములు, (ప్రత్యేకముగ), ఇటుల గ్రహించి మెత్తగా నలియగొట్టి 128 ప్రస్థముల జలమునందువేసి 16 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయము నొక భాండమునునందుబోసి యందు 100 పలములు చక్కెరను గలుపవలెను. మరియు నందు తేనె 200 పలములును, ఆరెపువ్వు 200 పలములును, తక్కోలములు 1 పలము, నాగకేసరాలు 1 పలము, జాజికాయలు 1 పలము, లవంగము 1 పలము, ఏలకులు 1 పలము, లవంగపట్ట 1 పలము, ఆకుపత్రి 1 పలము, పిప్పళ్ళు 4 పలములు వీనిని మెత్తగా చూర్ణించి, ఈ చూర్ణమును చేర్చి బాగుగా నన్నింటిని కలియగలిపి అరిష్టవిధానమున సంధా

నముచేసి యొక మాస మటులనే యుంచవలెను. పిమ్మట దీనిని వేరొక పాత్రలోనికి వడియగట్టుకొనవలెను. ఇటుల సిద్ధము చేయబడినటిది ఖదిరారిష్ట మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన కుష్ఠము, వ్రణరోగము, పాండు, అర్బుదము గుల్మము, గ్రంథి, క్రిమి, కాసము, ప్లీహోదరము ఇయ్యవి శమించును. ఇది కుష్ఠురోగములలో మిగుల శ్రేష్ఠమైనది.

251. ఖదిరసారాది చూర్ణము

శ్లో॥ సపంచనింబ త్రిఫలా శతాహ్వాః సలోహచూర్ణః సవిడంగసారః ।
సబీజసారః ఖదిరస్యసారః కుష్ఠాపహః శ్విత్రగదాపహశ్చ ॥

(గ.ని.కుష్ఠ.)

పంచనింబము (వేపచెక్క, వేపవేరు, వేపాకు, వేపపువ్వు వేపగింజలు), కరక్కాయలు, తానికాయలు, ఉసిరికపప్పు, శతపుష్పి, లోహభస్మ, వాయువిడంగాలు, వేగిసచేవ, చండ్రచేవ వీనిని సమాంశములుగ గ్రహించి, ఇందలి లోహభస్మను విడచి మిగిలినవానిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితముచేసి లోహభస్మ నిందు గలిపి యుంచవలెను. ఇయ్యది ఖదిరసారాదిచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున సేవించిన యెడల శ్విత్రకుష్ఠము, ఇతర కుష్ఠురోగములు శమించును.

252. ఖదిరాష్టక కషాయము

శ్లో॥ ఖదిర త్రిఫలారిష్ట పటోలామృత వాసకైః ।
క్వాథోఽష్టకాంగో జయతి రోమాంతిక మసూరికాః ॥
కుష్ఠ వీసర్ప విస్ఫోట కండ్వాదీనపి తానతః ॥

(చ.ద.మసూరి.)

చండ్రచేవ, త్రిఫలములు (ప్రత్యేకముగ), వేపచెక్క, చేదుపొట్ల తిప్పతీగె, అడ్డసరపువేళ్ళు వీనిని సమాంశములుగ గ్రహించి, కషాయవిధి ననుసరించి కషాయము సిద్ధము చేయవలెను. వీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన మసూరిక, కుష్ఠము, విసర్పము, విస్ఫోటము, కండు మున్నగునవి శమించును.

2ే3. ఇరిమేదాది తైలము

శ్లో॥ క్వాథౌషధవ్యత్యయయోజనేన తైలంపచేత్కల్పనయాఽనయైవ।
సర్వాస్యరోగోద్ధృతయే తదాహుర్దన్తస్థిరత్వే త్విదమేవ ముఖ్యం॥
(వా-ఉ-ముఖరోగ.)

తుమ్మపట్ట 200 పలములు, చండ్రచెక్క 100 పలములు * ఇటుల గ్రహించి, వీటిని మెత్తగా నలియగొట్టి 64 ప్రస్థముల జలమునందు వేసి 16 ప్రస్థములు మిగులువరకు కషాయముగాచి వడియగట్టవలెను. పిమ్మట నిందు 4 ప్రస్థములు తిలతైలమును, వటివేరు, కురువేరు, రక్తచందనము, కాపరాయి, మంచిగంధము, పీతచందనము, లొద్దుగపట్ట, ప్రపౌండరీకము, అతిమధురము, లక్క, రసాంజనము, సౌవీరాంజనము, ఆరెపువ్వు, కాయఫలచెక్క, పసపు, మ్రానుపసుపు, కరక్కాయలు, తానికాయలు, ఉసిరిగపప్పు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, కృష్ణాగరు, తుంగముస్తలు, మంజిష్ఠ, మర్రియూడలు, జటామాంసి, ముగదగొండివేళ్ళు, పద్మకాష్ఠము, కూతురుబుడము, లజ్జాలు వీనిని ఒక్కొక్క తులము చొప్పునను, జాపత్రి, జాజికాయలు, లవంగాలు, కక్కోలాలు వీనిని ఒక్కొక్క పలము చొప్పునను గ్రహించి మెత్తగా నలియగొట్టి జలముతో కల్కముగా నూరి ఈ ముద్దనుజేర్చి మృద్వగ్నితో తైలపాకము చేసి వడియగట్టవలెను. కొంచెము గోరువెచ్చగా నున్నప్పుడందు 4 పలములు పచ్చకర్పూరమును చూర్ణించి కలిపి దృఢముగా మూసి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది ఇరిమేదాది తైలమనబడును. దీనిని గండూషమునకై యుపయోగించవలెను. ఇందువలన సమస్త ముఖరోగములు, దన్తరోగములు శమించును. దన్తములకు దృఢత్వమేర్పడును.

---

* శ్లో॥ ఖదిరసారాత్ క్వథితే పచేద్వల్కలాత్ తుంగాంశ్చాపి మేదసః। ఘటచతుష్కే హ్యదశేషేఽస్మిన్ పూతే..................ఆక్షికం క్షిపేత్, సుసూక్ష్మం రజః సేవ్యాంబుపత్త్రంగగైరికం। చందనద్వయరోధ్రపుండ్రాహ్వయష్టాహ్వాంలాక్షాంజనద్వయం॥ ధాతకీ కట్ఫల ద్విరిత్రా త్రిఫలా. చతుర్జాత జోంగకం। ముస్త మంజిష్ఠా న్యగ్రోధప్రరోహ మాంసీ యవాసకం॥ పద్మకైలేయ సమంగాశ్చ.........పాలికాంపృథక్। జాతిపత్రికాం సజాతీఫలాం సహలవంగకంకోల్లకాం। స్ఫటికశుభ్రసురభికర్పూరకుడవం చ తత్రాప్తే త్రత॥
(వా-ఉ-ముఖరోగ.)

254. ఇరిమేదాది ఘృతము

శ్లో॥ అంజలి శ్చార్మేదత్వక్ సాధ్యాప్యష్టగుణేఽంభసి ।
కుడవం తత్రాస్నై ధాత్రీ స్వరసః ప్రస్థకం ఘృతం ॥
కర్షాంశం కల్కితా తిక్తా త్రాయన్తీ ధన్వయాసకః ।
ముస్తా చామలకీ చైవ జీవన్తీ చాన్దనోత్పలం ॥
పచేదేకత్ర సంయోజ్య తద్ఘృతం పాయయేత్ జయేత్ ।
విద్రధిం పంచగుల్మాంచ........ పిత్తరక్తం సకామలం ॥

(బ-రా-ఉదరరోగ.)

తుమ్మపట్ట 4 పలములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 32 పలములు జలమునందువేసి, 4 పలములు మిగులునటుల కషాయము గాచి వడియగట్టవలెను. అందు 4 పలములు ఉసిరికపండ్ల రసమును, 4 పలములు ఆవుపాలను, 4 పలములు ఘృతమును జేర్చి కటుకరోహిణి, కలుకా్రిమగ, దుసరగొండివేళ్లు, తుంగముస్తలు, ఉసిరికపప్పు, జీవన్తీమూలము, మంచిగంధము, నల్లకలువ దుంపలు వీనిని ప్రత్యేకముగ నొక్కొక్క తులము చొప్పున గ్రహించి, కల్కముగా జేసి, దీనిని గూడ పైఘృతములో చేర్చి, మందాగ్నిచే ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది ఇరిమేదాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవింపవలెను. దీనిచే విద్రధి, ఉదరము, గుల్మము, దాహము, మోహము, జ్వరము, తృష్ణ, మూర్ఛ, ఛర్ది, హృద్రోగము, రక్తపిత్తము, కామిల ఇయ్యవి శమించును

255. బబ్బూలారిష్టము

శ్లో॥ తులాద్వయం తు బబ్బూల్యాశ్చతుర్ద్రోణే జలే పచేత్ ।
ద్రోణశేషే రసే శీతే గుడస్య త్రితులాం క్షిపేత్ ॥
ధాతకీం షోడశపలాం కృష్ణాం చ ద్విపలాంశికాం ।
జాతీఫలాని కక్కోలం త్వగేలా పత్రకేసరం ॥
లవంగం మరిచం చైవ పలికాన్యుపకల్పయేత్ ।
మాసం భాండే స్థితస్త్వేష బబ్బూలారిష్టకో జయేత్ ॥
క్షయం కుష్ఠ మతీసారం ప్రమేహశ్వాసకాసకాన్ ॥

(శా-సం-అతిసార)

తుమ్మపట్ట 200 పలములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 64 ప్రస్థముల జలమునందు వేసి, 16 ప్రస్థములు మిగులువరకు కషాయము గాచి యొక భాండములోనికి వడియగట్టవలెను పిమ్మట నందు 300 పలములు బెల్లమును కలిపి, 16 పలములు ఆరెపువ్వును, పిప్పళ్ళు 2 పలములు, జాజికాయలు 1 పలము, తక్కోలము 1 పలము, లవంగపట్ట 1 పలము, ఏలకులు 1 పలము, ఆకుపత్రి 1 పలము, నాగకేసరాలు 1 పలము, లవంగాలు 1 పలము, మిరియాలు 1 పలము ఈ ద్రవ్యములయొక్క మెత్తని చూర్ణమును అందు చేర్చి బాగుగా కలియగలిపి అరిష్టవిధానమున సంధానము చేసి యొక మాసమట్లనే యుంచవలెను. పిమ్మట దీనిని వేరొక పాత్రలోనికి వడియగట్టుకొనవలెను. ఇట్లు సిద్ధము చేయబడినటిది బబ్బూలారిష్ట మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన క్షయము, కుష్ఠము, అతిసారము, ప్రమేహము, శ్వాస, కాస, గ్రహణి మున్నగునవి శమించును.

256. ఆభా గుగ్గులు

శ్లో॥ ఆభాఫలత్రికావ్యోషైః సర్వైరేభిః సమీకృతైః ।
తుల్యో గుగ్గులురాయోజ్యో భగ్నసంధిప్రసాధకః ॥

భై-ర. భగ్న (అస్థి).

తుమ్మపట్ట, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికపప్పు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు వీనిని సమాంశములుగ గ్రహించి, మృదుచూర్ణము చేయవలెను. పిమ్మట నీ చూర్ణమునకు సమముగ శోధితగుగ్గులును గ్రహించి, గుగ్గులుపాకము చేసి అందు పైచూర్ణమును చేర్చి, బాగుగా కలియగలిపి, 5 యవల పరిమితిని గుటికలను చేయవలెను. ఇట్లు సిద్ధము చేయబడినటిది ఆభాగుగ్గు లనబడును. దీనిని నొక్కొక్క గుటిక మోతాదు చొప్పున సేవించిన యెడల అస్థిభగ్నము శమించును.

257. బబ్బూల్యాది లేహ్యము

శ్లో॥ బబ్బూల వాసా బృహతీ కురంట ।
నిర్గుండి తర్కారి శతాంఘ్రిమూలం ।
ప్రత్యేక మేషాం పలికాని వింశ ।

ద్రోణోదకే చాష్టగుణావశిష్టే ॥
పక్త్వే చ భృంగశ్చ కురంటబృహ్న్యౌ ।
పునర్నవా చాపి సకారవల్లీ ।
ఆద్యేన పక్త్వేన రసాని వైద్యో ।
క్వాథేన యోజ్యాన్ ద్విగుణపరిమాణాన్ ॥
ప్రస్థద్వయం చైవ గుడం చ యోజ్యం ।
లేహ్యం చ పాకం మదు చాల్పవహ్నౌ ।
త్రిక్షారకం చ త్రికటు త్రిజాతం ।
రాస్నా ఫలత్రిణి సుపుష్కరాఖ్యం ।
చిత్రం నిశా భార్గి వచా సరాజ ।
భృంగీ హరిద్రాత్రి విషా గజాఖ్యం ।
గ్రంధిశ్చ దాడింబఫలం పటూనాం ।
సుచూర్ణితం కర్ష యుగపరిమాణం ॥
శీతే మధావష్టపలపరిమాణం ।
లేహ్యం దినే కర్షమితపరిమాణం ।
ప్రభాతకాలే విధివద్భిషగ్వరైః ।
మహాక్షయం పంచవిధం చ కాసం ॥
... ...
బబ్బూలకాఖ్యాం పరిబలం చ లేహ్యాం ।
సద్యో నిహంతి పరిబలాంశ్చ రోగాన్ ॥

(వై-చిం-క్షయ.)

తుమ్మపట్ట, అడ్డసరపువేళ్ళు, పెద్దములకవేళ్ళు, ములుగోరింటవేళ్ళు, గాలిలాడు, నెల్లివేళ్ళు, పిల్లిపీచ గడ్డలు. వీనిని ప్రత్యేకముగా 20 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థములు జలమునందు వేసి 2 ప్రస్థములు మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. పిమ్మట గుంటకలగరాకురసము 4 ప్రస్థములు, ములుగోరింటవేళ్ళరసము 4 ప్రస్థములు, సరస్వతీ ఆకురసము 4 ప్రస్థములు, గలిజేరువేళ్ళరసము 4 ప్రస్థములు, కాకరాకు రసము 4 ప్రస్థములు వీనితో పైకషాయమును చేర్చి అందు 2 ప్రస్థముల బెల్లమును గలిపి లేహ్యపాకమును చేయవలెను. అందు, యవక్షారము, సర్జ

క్షారము, టంకణక్షారము, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, సన్నరాష్ట్రము, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికపప్పు, పుష్కరమూలము, చిత్రమూలము, పసుపు, గంటుభారంగి, వస, గుంటకలగరాకు, మానిపసుపు, అతివస, గజపిప్పలి, మోడి, దానిమ్మబెరడు, సైంధవలవణము, సౌవర్చలవణము, సాముద్రలవణము, కాచలవణము, బిడాలవణము వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేసి ఈ చూర్ణమును గలుపవలెను అది చల్లబడిన పిమ్మట 8 పలములు తేనెచేర్చి బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది ఒబ్బ్యాలాదిలేహ్య మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన క్షయము, కాస, శ్వాస, దాహము, హిక్క, ప్రసేకము, తృష్ణ, ఛర్ది, పాండు, ప్రమేహము, ఉదరము, నాభిశూల, మూర్ఛ, కంపవాతము ఇవ్యన్నియు శమించును.

(70) గుగ్గులుః - గుగ్గిలము.

258. స్వాయంభువ గుగ్గులు

శ్లో॥ గుగ్గులు పంచపలం పలికాంశా మాగధికా త్రిఫలా చ
పృథక్ స్యాత్ ।
త్వక్ త్రుటి కర్షయుతం మధులీఢం కుష్ఠభగందరగుల్మగతిఘ్నం ॥
(వా-ఉ-భగందర.)

శుద్ధిచేయబడినగుగ్గులు 5 పలములు, పిప్పలీచూర్ణము 1 పలము, కరక్కాయలచూర్ణము 1 పలము, తానికాయలచూర్ణము 1 పలము, ఉసిరికకాయలచూర్ణము 1 పలము, లవంగపట్టచూర్ణము 1 తులము, ఏలకులచూర్ణము 1 తులము, ఇటుల గ్రహించి ఇందలి గుగ్గులును పాకముచేసి యందు ముసలిన చూర్ణముల నన్నింటిని కలిపి, యది చల్లబడుచున్నప్పుడు తగుమాత్రము తేనె నందు చేర్చి, దృఢముగ నూరించి ముద్ద చేయవలెను. ఈ పిష్టమును 5 యవల పరిమితిని గుటికలు చేసి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది స్వాయంభువ గుగ్గులు అని వ్యవహరింపబడును. దీని నొక్కొక్క గుటిక మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే కుష్ఠము, భగందరము, గుల్మము, నాడీవ్రణము ఇవ్యావి శమించును.

259. కైశోరగుగ్గులు

శ్లో॥ వరమహిషలోచనోదర సన్నిభవర్ణస్య గుగ్గులోః ప్రస్థం।
త్రిఫలాచూర్ణార్ధపలం త్రికటోశ్చూర్ణం షడక్షపరిమాణం।
క్రిమిరిపుచూర్ణార్ధపలం కర్షం కర్షం త్రివృద్దన్త్యోః॥
అమృతాయాః పలమేకం సర్పిషశ్చ పలాష్టకం క్షిపేదముం।
ఉపయుజ్య చానుపానం యూషం క్షీరం సుగంధి సలిలం చ॥
ఇచ్ఛాహారవిహారీ భేషజ ముపయుజ్య సర్వకాల మిదం।
తనురోధి వాతశోణిత మేకజ మథ ద్వంద్వజం చిరోత్థం చ॥
..........................కశోత్తి కైశోరకం రూపం॥

(భై-ర-వాతరక్త.)

శోధితమహిషాక్షిగుగ్గులు 1 ప్రస్థము, త్రిఫలాచూర్ణము అర పలము (ప్రత్యేకముగ), త్రికటుచూర్ణము 6 తులములు (ప్రత్యేకముగ), విడంగచూర్ణము అర పలము, తెగడచూర్ణము 1 తులము, నాగదన్తీమూలచూర్ణము 1 తులము, తిప్పతీగెచూర్ణము 1 పలము ఇటుల గ్రహించి, శోధిత గుగ్గులును పాకముచేసి అందు త్రిఫలాదిచూర్ణములను చేర్చి బాగుగా కలియగలుపవలెను. పై మిశ్రమమునందు 8 పలములు ఘృతమును చేర్చి క్రిందకు దింపవలెను. ఇది చల్లబడిన పిమ్మట నన్నియు నేకముగా కలిపి మృదువుగ నగునట్లు బాగుగా మర్దించి, ముద్దయగునట్లు చేసి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కైశోరగుగ్గులని వ్యవహరింపబడును. దీనిని 5 యవల మోతాదు చొప్పున పెసరకట్టు, పాలు, సుగంధజలము మున్నగు ననుపానములతో సేవించవలెను. దీనికి ఆహార విహారములలో నెట్టి నియమములును పాటింపనవసరము లేదు. దీనివలన వాతరక్తము, వ్రణము, కాసము, కుష్ఠము, గుల్మము, శోథము, ఉదరము, పాండు, ప్రమేహము, అగ్నిమాంద్యము, విబంధము, ప్రమేహపిటిక లివి శమించును.

260. రసాభ్రగుగ్గులు

శ్లో॥ కర్షద్వయం పారదస్య లోహం గంధం చ తత్సమం।
లోహగంధసమం చాభ్రం గుగ్గులుం తదుపష్టమం॥

అమృతాయా రసప్రస్థే రసప్రస్థే ఫలత్రికే ।
సాంద్రీభూతే రసే తస్మిన్ గన్ధం దత్వా విచక్షణః ॥
త్రికటు త్రిఫలా దన్తీ గుడూచీ చేన్ద్రవారుణీ ।
విడంగం నాగపుష్పం చ త్రివృతా చ సుచూర్ణితం ॥
ప్రత్యేకం కర్షమాదాయ సర్వమేకత్ర కారయేత్ ।
భక్షయేత్ కోలమాత్రం తు ఛిన్నాక్వాథానుపానతః ॥
వాతరక్తం మహాఘోరం........................ ।
వాతరక్తవినాశాయ ధన్వన్తరికృతః పురా ।
రసాభ్రగుగ్గులుః ఖ్యాతో వాతరక్తేఽమృతోపమః ॥

(భై-ర-వాతరక్త.)

శోధితపాదరసము 2 తులములు, లోహభస్మ 2 తులములు, శోధితగంధకము 2 తులములు, అభ్రకభస్మ 4 తులములు, శోధితగుగ్గులు 8 పలములు ఇట్లు గ్రహించి, తొలుత రసగంధకములను కజ్జలిగా నూరి, యందు భస్మలను చేర్చి కలియనూరవలెను. పిమ్మట నొకపాత్రలో తిప్పతీగె కషాయమును 1 ప్రస్థమును, త్రిఫలా కషాయము 1 ప్రస్థమును, గుగ్గులును, కజ్జలీచూర్ణమును చేర్చి మృద్వగ్నిచే బాగుగా చిక్కబడునట్లు పాకము చేయవలెను. అనగా గుగ్గులు పాకము చేయవలెను. పిమ్మట త్రికటుకములు (ప్రత్యేకముగ), త్రిఫలములు (ప్రత్యేకముగ), నాగదన్తీమూలము, తిప్పతీగె, చేదుపుచ్చవేళ్లు, వాయువిడంగాలు, నాగకేసరాలు, తెగడవేరిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి, ఈ చూర్ణమును పై పాకములోచేర్చి, బాగుగా కలియగలిపి క్రిందకు దింపవలెను. ఇది చల్లబడు సమయము 3 యవల ప్రమాణమున గుటికలు చేయవలెను. ఈ విధముగ సిద్ధము చేయబడినట్టిది రసాభ్రగుగ్గులనబడును. దీనిని గుటిక మోతాదు చొప్పున తిప్పతీగె కషాయముతో సేవించవలెను. ఇందువలన వాతరక్తము, కుష్ఠము, క్రిమి, అశ్మరి, భగందరము, గుదభ్రంశము, శ్విత్రము, కామిల, అపచి, గండమాల, పామ, కండు, విచర్చిక, చర్మకీలము, దద్రుకుష్ఠము ఇవి శమించును. ఇది వాతరక్తమునందు మిక్కిలి శ్రేష్ఠమైనది.

261. అమృతా గుగ్గులు

శ్లో॥ అమృతాయాః పలశతం దశమూల్యాస్తథా శతం।
పాఠా మూర్వా బలా తిక్తా దార్వీగంధర్వహస్తకాః।
ఏషాం దశపలాన్ భాగాన్ విభీతక్యాః శతం హరేత్।
ద్వే శతే చ హరీతక్యా ఆమలక్యాస్తథా శతం।
జలద్రోణత్రయే పక్త్వా అష్టభాగావశేషితం।
ప్రస్థం గుగ్గులుమాహృత్య ప్రస్థార్ధం చ ఘృతం పచేత్।
పాకసిద్ధా ప్రదాతవ్యం గుడూచ్యాః సత్వమేవ చ।
పలద్వయం తథా శుంఠ్యాః పిప్పల్యాశ్చ పలద్వయం॥
తతో మాత్రాం ప్రయుంజీత జ్ఞాత్వాదోష బలాబలం।
అష్టాదశసు కుష్ఠేషు..........................।
ఏతాన్ రోగాన్ నిహన్త్యాశు భాస్కరస్తిమిరం యథా॥

(భై-ర-కుష్ఠ)

తిప్పతీగె 100 పలములు, దశమూలములు 100 పలములు, చిరుబొద్ది 10 పలములు, చాగదుంప 10 పలములు, చిట్టాముట్టి 10 పలములు, కటుకరోహిణి 10 పలములు, మానుపసుపు 10 పలములు, ఆముదపువేరు 10 పలములు, తానికాయలు 100, కరక్కాయలు 200, ఉసిరికకాయలు 200 ఇటుల గ్రహించి, యిందలి తిప్పతీగె మొదలు ఆముదపు వేరువరకు గల ద్రవ్యములను మెత్తగా నలియగొట్టి 48 ప్రస్థముల జలమునందు వేయవలెను. కరక్కాయలను, తానికాయలను, ఉసిరిక కాయలను ఒక గుడ్డయందు వదులుగా మూటగట్టి పై పాత్రలో నీ మూటను వ్రేలాడ గట్టి 6 ప్రస్థములు మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. ఈ కషాయమునందు మెత్తగా నుడికియున్న కరక్కాయలు మున్నగు వానిని ఆ మూటనుండి దీసికొని అందలి బీజములను తొలగించి మిగిలిన మజ్జాభాగమును మెత్తగా పిసికి వేరొక పాత్రలో వేసి అందు అర ప్రస్థము ఘృతమును చేర్చి మందాగ్నిచే పాకము చేసి భర్జన చేయవలెను. ఆ పిష్టము దోరగా వేగినప్పుడు క్రిందకుదించి యుంచవలెను. వేరొక పాత్రయందు పై కషాయమును బోసి అందు 1 ప్రస్థము శోధితగుగ్గులును చేర్చి గుగ్గులు పాకము చేయవలెను. ఈ పాకము సిద్ధమైనప్పుడందు పై భర్జితపిష్టమును, గుడూచీసత్వము

2 పలములును, శుంఠీచూర్ణము 2 పలములు, పిప్పలీచూర్ణము 2 పలములును చేర్చి బాగుగా కలియగలిపి క్రిందకుదించి చల్లారబెట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది అమృతాగుగ్గులు లనబడును. దీనిని 5 యవల మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన కుష్ఠము, వాతరక్తము, కామిల, ఆమవాతము, అగ్నిమాంద్యము, భగందరము, పీనసము, ప్రతిశ్యాయము, ప్లీహోదరము ఇత్యాది శమించును.

262. పంచతిక్తఘృత గుగ్గులు

శ్లో॥ నింబామృతా వృషపటోల నిదిగ్ధికానాం ।
భాగాన్ పృథగ్దశపలాన్ విపచేద్ఘటేఽపాం ॥
అష్టాంశశేషితరసేన సునిశ్చితేన ।
ప్రస్థం ఘృతస్య విపచేత్ పిచుభాగకల్కైః ॥
పాఠావిడంగసురదారుగజోపకుల్యా ।
ద్విక్షారనాగర నిశా మిశి చవ్యకుష్ఠైః ।
తేజోవతీ మరిచ వత్సక దీప్యకాగ్ని ।
రోహిణ్యరుష్కరవచా కణమూలయుక్తైః ॥
మంజిష్ఠయాతివిషయా వరయా యమాన్యా ।
సంశుద్ధగుగ్గులుపలైరపి పంచసంఖ్యైః ॥
తత్సేవితం విధమతి ప్రబలం సమీరం ।
సంధ్యస్థిమజ్జగతమప్యథ కుష్ఠమీదృక్ ॥
... ... ॥

(భైర-కుష్ఠ)

వేపచెక్క, తిప్పతీగ, అడ్డసరవేళ్ళు, చేదుపొట్ల, వాకుడు (సమూలము) వీనిని ప్రత్యేకముగ 10 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి 2 ప్రస్థములు మిగులువరకు కాచి వడియగట్టవలెను. ఈ కషాయము కాగునప్పుడు 5 పలములు శుద్ధగుగ్గులు నొక గుడ్డయందు మూటగట్టి దానిలో వ్రేలాడగట్టవలెను. కషాయము సిద్ధమైనప్పుడా మూటను దీసి వేరొకచో భద్రపరచవలెను. వేరొక పాత్రలో నా కషాయమును పోసి

ఆ ను, 1 - సధము ఘృతమును, చిరుబొద్ది, వాయువిడంగములు, దేవదారు, గజపిప్పలి, యవక్షారము, సర్జక్షారము, శుంఠి, పసపు, సోపు (స్థూలజీరకము), చవ్యము, చంగల్వకోష్టు, మాల్కాంగినీవిత్తులు, మిరియాలు, కొండిశపాలగింజలు, జీలకర్ర, చిత్రమూలము, కటుకరోహిణి, నల్లజీడిగింజలు, వస, మోడి, మంజిష్ఠ, అతివస, త్రిఫలములు (ప్రత్యేకము), ఓసుయు వీనిని ప్రత్యేకముగ, తులము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి జలముతో నూరి, యీ కల్కమును జేర్చి మందాగ్నితో ఘృతపాకము జేయవలెను. ఈ పాకము సిద్ధమైనట్లు దెలిసికొని, పైని జాగ్రత్తపరచిన గుగ్గులునూటను విప్పి యందలి గుగ్గులు నీపాకమునందు జేర్చి యొకసారి కలియగలిపి యీ ఘృతమును వేరొకపాత్రలోనికి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది పంచతిక్త ఘృతగుగ్గులనబడును. దీనిని, 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్తవాతరోగములు, కుష్ఠము, నాడీవ్రణము, అర్బుదము, భగందరము, గండమాల, జత్రూర్ధ్వగతవ్యాధులు, గుల్మము, అర్శస్సు, ప్రమేహము, రాజయక్ష్మ, అరుచి, శ్వాస, పీనసము, కాస, శోష, హృద్రోగము, పాండు, విద్రధి, వాతరక్తము ఇయ్యవి శమించును.

263. సప్తవింశతిక గుగ్గులు

శ్లో॥ త్రికటు త్రిఫలా ముస్త విడంగామృతచిత్రకం।
శఠ్యేలా పిప్పలీమూలం హపుషా సురదారు చ॥
తుంబుర్వరుష్కరం చవ్యం విశాలా రజనీద్వయం।
బిడసౌవర్చలే క్షారౌ సైంధవం గజపిప్పలీ॥
యావన్త్యేతాని చూర్ణాని తావద్ద్విగుణగుగ్గులుః।
కోలప్రమాణాం గుటికాం భక్షయేన్మధునా సహ।
కాసం శ్వాసం తథా శోథమర్శాంసి చ భగందరం।
.............సప్తవింశతికో హన్తి సర్వరోగనిషూదనః॥

(భై - ర - భగందర.)

త్రికటుకములు (ప్రత్యేకముగ) 1 తులము, త్రిఫలములు (ప్రత్యేకముగ) 1 తులము, తుంగముస్తలు 1 తులము, వాయువిడంగములు, 1 తులము. తిప్పతీగె 1 తులము, చిత్రమూలము 1 తులము, కచూరాలు 1 తులము, ఏలకులు 1 తు॥

మోడి 1 తులము, బోడతరము 1 తులము, దేవదారు 1 తు॥ ధనియాలు 1 తులము, నల్లజీడిగింజలు 1 తులము, చవ్యము 1 తులము, చేదుపుచ్చవేళ్లు 1 తులము, పసపు 1 తులము, మాన్రుపసపు 1 తులము, బిడాలవణము 1 తులము, సౌవర్చ లవణము 1 తులము, యవక్షారము 1 తులము, సర్జక్షారము 1 తులము, సైంధవ లవణము 1 తులము, గజపిప్పలి 1 తులము ఇటుల గ్రహించి, వీనిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. శోధిత గుగ్గులును 54 తులములు గ్రహించి గుగ్గులు పాకముజేసి ఇందు పైచూర్ణమును గలిపి చల్లార బెట్ట వలెను. ఇట్టిది కొంచెము గోరువెచ్చగా నున్నప్పుడు తగుమాత్రము తేనె నందు జేర్చి బాగుగా మర్దించి 5 యవలపరిమితిని గుటికలను జేయవలెను. ఈవిధముగ సిద్ధముజేయబడినట్టిది సప్తవింశతిక గుగ్గులనబడును. దీనిని ఒక్కొక్క గుటిక మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన కాస, శ్వాస, అర్శస్సు, భగందరము, హృచ్ఛూల, పార్శ్వశూల, వస్తిశూల, గుద శూల, అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, అంత్రవృద్ధి, క్రిమిరోగము, జీర్ణజ్వరము, క్షయ, ఆనాహము, కుష్ఠము, ఉదరము, నాడీవ్రణము, దుష్టవ్రణము, ప్రమే హము, శ్లీపదము ఇత్యాది శమించును.

264. సప్తాంగ గుగ్గులు

శ్లో॥ విడంగ త్రిఫలా వ్యోషచూర్ణం గుగ్గులునా సమం।
సర్పిషా వటికాం కృత్వా ఖాదేద్వా హితభోజనః॥
దుష్టవ్రణాపచీ మేహకుష్ఠనాడీ విశోధనః॥

(భై-ర-వ్రణ.)

వాయువిడంగములు, త్రిఫలములు (ప్రత్యేకముగ), త్రికటుకములు (ప్రత్యేకముగ) వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్ర గాళితము చేయవలెను. పిదప నీ చూర్ణసముదాయమునకు సమముగ శోధిత గుగ్గులును గ్రహించి, గుగ్గులు పాకము చేసి అందు పైచూర్ణమును గలిపి యార బెట్టవలెను. పిమ్మట నా పిష్టమును తగుమాత్రము ఘృతముతో చేర్చి ఈ రెంటిని బాగుగా కలియమర్దించి 5 యవల పరిమితిని గుటికలు చేయవలెను. ఇట్టిది సప్తాంగగుగ్గులనబడును. దీనిని ఒక్కొక్క గుటిక మోతాదు

చొప్పున సేవించవలెను దీనిచే దుష్టవ్రణము, నాడీవ్రణము, అపచి, ప్రమేహము, కుష్ఠము ఇయ్యవి శమించును.

265. త్రయోదశాంగ గుగ్గులు

శ్లో॥ ఆభాఽశ్వగంధా హపుషా గుడూచీ శతావరీ గోక్షుర వృద్ధదారు
రాస్నా శతాహ్వా సశటీ యమానీ సనాగరా చేతిసమైశ్చ చూర్ణం॥
తుల్యం భవేత్ కౌశికమత్ర మధ్యే దేయం తథా సర్పిరథార్ధభాగం।
పార్థాక్షమాత్రం తు గతః ప్రయోగాత్ కృత్వానుపానం సురయాథ
యూషైః ॥
మద్యేన వా కోష్ణజలేన వాథ క్షీరేణ వా మాంసరసేన వాపి।
కటీగ్రహే గృధ్రసి బాహుపృష్ఠే............త్రయోదశాంగం
ప్రవదన్తి సంతః ॥ (భై-ర-వాతవ్యాధి.)

తుమ్మపట్ట, పెన్నేరు, బోడతరము, తిప్పతీగె, పిల్లిపీచరగడ్డలు, పల్లేరుకాయలు, వృద్ధదారుబీజములు, సన్నరాష్ట్రము, శతపుష్పి, కచోరాలు, ఓమము, శుంఠి వీటిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణ సముదాయమునకు సమముగా శోధిత గుగ్గులును గ్రహించి, గుగ్గులు పాకముచేసి యందు పై చూర్ణము ను గలుపవలెను. అటుపిమ్మట గుగ్గులు పరిమితిలో సగభాగము గాని, కావలసినంత భాగము గాని ఘృతమునందుచేర్చి మెత్తగా మర్దించి ముద్ద చేయవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది త్రయోదశాంగగుగ్గు లనబడును. దీనిని ఒకటిన్నర తులము మోతాదు చొప్పున సుర, యూషము, మద్యము, కోష్ణజలము, క్షీరము, మాంసరసము మున్నగు ననుపానభేదములతో సేవించవలెను. ఇందువలన కటీగ్రహము, గృధ్రసీవాతము, హనుగ్రహము, కుష్ఠము, హృద్రోగము, యోనిరోగము, అస్థిభగ్నము ఇయ్యవి శమించును.

266. యోగరాజగుగ్గులు

శ్లో॥ చిత్రకం పిప్పలీమూలం యమానీ కారవీ తథా।
విడంగాన్యజమోదా చ జీరకం సురదారు చ ॥

చవ్యైలా సైంధవం కుష్ఠం రాస్నా గోక్షుర ధాన్యకం।
త్రిఫలా ముస్తకం వ్యోషం త్వగుశీరం యవాగ్రజం॥
తాలీసపత్రం పత్రం చ శక్ష్ణచూర్ణాని కారయేత్ ।
యావన్త్యేతాని చూర్ణాని తావన్మాత్రం తు గుగ్గులుం॥
సమ్మర్ద్య సర్పిషా గాఢం స్నిగ్ధే భాండే నిధాపయేత్ ।
అతో మాత్రాం ప్రయుంజీత యథేష్టాహారవానపి॥
యోగరాజ ఇతి ఖ్యాతో యోగోఽయ మమృతోపమః।
ఆమవాతాఢ్యవాతాదీన్............
వాతరోగాన్ జయత్యేష స్సంధిమజ్జగతానపి॥

(భై-ర-ఆమవాత.)

చిత్రమూలము, మోడి, ఓమము, నల్లజీలకర్ర, వాయువిడంగములు, అడవి ఓమము, జీలకర్ర, దేవదారు, చవ్యము, ఏలకులు, సైంధవలవణము, చంగల్వకోష్ఠు, సన్నరాష్ట్రము, పల్లేరుకాయలు, ధనియాలు, త్రిఫలములు (ప్రత్యేకముగ), తుంగముస్తలు, త్రికటుకములు (ప్రత్యేకముగ), లవంగపట్ట, వట్టివేరు, యవక్షారము, తాళిసపత్రి, ఆకుపత్రి వీటిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఈ చూర్ణసముదాయమునకు సమముగా శోధిత గుగ్గులును గ్రహించి యీ రెండింటి నేకముగా జేర్చి, అందు కావలసినంత ఘృతమును గలిపి మెత్తగా మర్దించి యుంచవలెను. ఇయ్యది యోగరాజ గుగ్గులనబడును. దీనిని ఓ యవల మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన ఆమవాతము, వాతరక్తము, క్రిమిరోగము, దుష్టవ్రణము, ప్లీహావృద్ధి, గుల్మము, ఉదరము, ఆనాహము, అర్శస్సు, సంధివాతము, మజ్జాగతవాతము మున్నగు వ్యాధులు శమించును. మరియు, జాఠరాగ్ని వృద్ధి బొందును. బలము కలుగును.

2·7. బృహద్యోగ రాజగుగ్గులు

శ్లో॥ త్రికటు త్రిఫలా పాఠా శతాహ్వా రజనీద్వయం।
అజమోదా వచా హింగు హపుషా హస్తిపిప్పలీ।
ఉపకుంచికా శఠీ ధాన్యం బిడం సౌవర్చలం తథా।
సైంధవం పిప్పలీమూలం త్వగేలా పత్రకేసరం॥

ఫణిజ్జకం చ లౌహం చ సర్జకం చ త్రికంటకం
రాస్నా చాతివిషా శుంఠీ యవక్షారామ్లవేతసం ॥
చిత్రకం పుష్కరం చవ్యం వృక్షామ్లం దాడిమం గుణు
అశ్వగంధా త్రివృద్దన్తీ బదరం దేవదారు చ ॥
హరిద్రా కటుకా మూర్వా త్రాయమాణాదురాలభా ।
విడంగం మృతవంగం చ యమానీ వాసకాభ్రకం ॥
ఏతాని సమభాగాని శ్లక్ష్ణచూర్ణాని కారయేత్ ।
శోధితం గుగ్గులుం చైవ సర్వచూర్ణసమం నయేత్ ।
ఘృతేన పిష్టయిత్వా చ స్నిగ్ధే భాండే నిధాపయేత్ ।
............అయం బృహద్యోగ రాజగుగ్గులుః సర్వవాతహా ॥

(భై. ర-ఆమవాత)

త్రికటుకములు (ప్రత్యేకముగ), త్రిఫలములు (ప్రత్యేకముగ), చిరుబొద్ది, శతపుష్ప, పసపు, మ్రానుపసపు, అడవియోమము, వస, ఇంగువ (భర్జితము), బోడతరము, గజపిప్పలి, చిన్నయేలకులు, కచూరాలు, ధనియాలు, బిడ్డాలవణము, సౌవర్చలవణము, సైంధవలవణము, మోడి, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, సముద్రఫేనము, లోహభస్మ, సర్జక్షారము, పల్లేరుకాయలు, సన్నరాష్ట్రము, అతివస, శుంఠి, యవక్షారము, పుల్లప్రబ్బలి, చిత్రమూలము, పుష్కరమూలము, చవ్యము, చింతపండు, దానిమ్మబెరడు, ఆముదపువేరు, పెన్నేరు- తెగడ, నాగదన్తిమూలము, రేగుపండ్లు, దేవదారు, పసపు, కటుకరోహిణి, చాగదుంప, కలుకాప్రనుగ, దుసదగొండివేళ్లు, వాయువిడంగములు, వంగభస్మ, ఓమము, అడ్డసరపువేళ్లు, అభ్రకభస్మ వీనిని సమాంశములుగ గ్రహించి, యిందలి భస్మలను విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితముజేసి పైభస్మల నిందు కలుపవలెను. పిమ్మట నీచూర్ణ సముదాయమునకు సమముగా శోధితగుగ్గులును గ్రహించి యీరెండింటి నేకముగా కలిపి యిందుకావలసినంత ఘృతమును జేర్చి మెత్తగా మర్దించి ముద్దజేసి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది బృహద్యోగ రాజగుగ్గు లనబడును. దీనిని 5 చుపల మోతాదు చొప్పున సేవించవలెను.

ఇందువలన కటీవాతము, ఏకాంగవాతము, పక్షము, ఊరఃక్షతము, గృధ్రసీ వాతము, సంధివాతము, క్రోష్టుకశీర్షకము, సర్వాంగ వాతము, పిత్తజవ్యాధులు, శ్లేష్మజవ్యాధులు ఇత్యాది శమించును. సమస్త వాతరోగములందు నిది మిగుల శ్రేష్ఠమైనది.

268. సింహానాద గుగ్గులు

శ్లో॥ పిష్టితాం గుగ్గులోర్మాణీం కటుతైలపలాష్టకం ।
ప్రత్యేకం త్రిఫలాప్రస్థే సార్ధద్రోణే జలే పచేత్ ॥
పాదశేషం చ పూతం చ పునరేత ద్విమిశ్రయేత్ ।
త్రికటు త్రిఫలా ముస్తవిడంగామలకాని చ ॥
గుడూచ్యగ్ని త్రివృద్దన్తీ చవ్య సూరణమాణకం ।
పారదం గంధకం చైవ ప్రత్యేకం శుక్తిసమ్మితం ॥
సహాస్రిం కానకఫలం సిద్ధే సంచూర్ణ్య నిక్షిపేత్ ।
తతో మాషద్వయం జగ్ధ్వా పిబేత్తప్తజలాదికం ॥
అగ్నిం చ కురుతే దీప్తం బడబానలసన్నిభం ।
ధాతువృద్ధిం వయోవృద్ధిం బలం సువిపులం తథా ॥
ఆమవాతం.............................. ॥
సింహానాద ఇతి ఖ్యాతో యోగోఽయమమృతోపమః ॥

(భై-ర-ఆమవాత.)

కరక్కాయలు 2 ప్రస్థములు, తానికాయలు 2 ప్రస్థములు, ఉసిరిక పప్పు 2 ప్రస్థములు వీటిని నలియగొట్టి 24 ప్రస్థముల జలమునందు వేసి 6 ప్రస్థములు మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. శోధితగుగ్గులు 8 పలములు, ఆవనూనె 8 పలములు, ఈ రెండింటిని నేకముచేసి మెత్తగా మర్దించి, పై కషాయముతో చేర్చి మృద్వగ్నితో గుగ్గులుపాకము చేయవలెను. త్రికటుకములు (ప్రత్యేకముగ), త్రిఫలములు (ప్రత్యేకముగ), తుంగముస్తలు, వాయువిడంగములు, ఉసిరికపప్పు, తిప్పతీగ, చిత్రమూలము, తెగడ, నాగదన్తీమూలము, చవ్యము, అడవికంద, మానకంద, శుద్ధపాదరసము, శుద్ధగంధ

శము, వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి, యిందలి రస గంధములను విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేసి పై గుగ్గులుపాకములో కలుపవలెను. మరియు, శోధితదంతీబీజములను 1000 ని మెత్తగా చూర్ణించి ఈ చూర్ణమును గూడ పై పాకములో చేర్చి పాత్రను క్రిందకు దింపవలెను. చల్లబడిన పిమ్మట రసగంధకములను కజ్జలిచేసి దీని యందు చేర్చి బాగుగా కలియగలిపి, రెండు మాషముల పరిమితిని గుటికలు చేసి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది సింహనాదగుగ్గు లనబడును. దీనిని ఒక్కొక్క గుటిక మోతాదు చొప్పున కాచిన జలముతో సేవించ వలెను. ఇందువలన అగ్నిదీప్తి, ధాతువృద్ధి, వయోవృద్ధి, బలవృద్ధియు గలు గును. ఆమవాతము, శిరోవాతము, సంధివాతము, జానుజంఘాశ్రితవాతము, కటీగ్రహము, అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, అస్థిభగ్నము, తిమిరము, ఉదరము, అమ్లపిత్తము, వమనము, ప్రమేహము, గుదభ్రంశము, కాస, శ్వాస, క్షయము, విషమజ్వరము, ప్లీహవృద్ధి, శ్లీపదము, గుల్మము, పాండు, కామిల, శోథ, అంత్రవృద్ధి, శూల, అర్శస్సు ఇవి శమించును.

269. నవక గుగ్గులు

శ్లో॥ వ్యోషాగ్నిత్రిఫలా ముస్త విడంగై ర్గుగ్గులుం సమం ।
ఖాదన్ సర్వాన్ జయే ద్వ్యాధీన్ మేదశ్శ్లేష్మామ వాతజాన్ ॥
(భై-ర-మేదోరోగ.)

త్రికటుకములు (ప్రత్యేకముగ), చిత్రమూలము, త్రిఫలములు (ప్రత్యే కముగ), తుంగముస్తలు, వాయువిడంగములు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఈ చూర్ణమునకు సమ ముగా శోధితగుగ్గులును గ్రహించి, గుగ్గులుపాకము జేసి ఇందు పైచూర్ణమును గలిపి చల్లబడుసమయమున 5 యవలపరిమితిని గుటికలు జేయవలెను. ఇయ్యది నవకగుగ్గులనబడును. దీనిని ఒక్కొక్క గుటిక మోతాదు చొప్పున సేవించ వలెను. ఇందువలన మేదోరోగము, శ్లేష్మజరోగము, ఆమవాతము ఇయ్యవి శమించును.

270. పలంకషాది తైలము.

శ్లో॥ పలంకషా వచా పథ్యా వృశ్చికాళ్యర్కసర్షపైః ।
జటిలా పూతనా కేశీ లాంగలీ హింగు చోరకైః ॥

లశునాతివిషా చిత్రా కుష్ఠైర్విడ్భిశ్చ పక్షిణాం।
మాంసాశినాం యథాలాభం బస్తమూత్రే చతుర్గుణే।
సిద్ధమభ్యంజనాత్తైల మపస్మార వినాశనం॥

(భై-గ-అపస్మార)

గుగ్గులు, వస, కరక్కాయలు, తేలుకొండి చెట్టు, జిల్లేడాకులు, ఆవాలు, జటామాంసి, సుగంధజటామాంసి, పొత్తిదుంప, ఇంగువ, కచోరములు, వెల్లుల్లి, అతివస, నాగదస్తీమూలము, చంగల్వకోష్ఠు, మాంసమును భుజించు గ్రద్దమున్నగు పక్షులయొక్క మలములు (యథాలాభము) వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి, జలముతో నూరిన కల్కము, 1 భాగమును, తిలతైలము 4 భాగములును, మేకమూత్రము 16 భాగములును ఒకటిగా కలిపి తైలపాకము జేసి వడియగట్టవలెను ఇటుల సిద్ధముజేయబడినది పలంక పాది తైలమనబడును. దీనిని అభ్యంగము జేసిన అపస్మారరోగము శమించును.

271. గుగ్గులు వటకము. (ఆదిత్యపాక)

శ్లో॥ పృథక్ పలాంశా త్రిఫలా పిప్పలీ చేతి చూర్ణితం
దశమూలాంబునా భావ్యం త్వగేలార్థపలాన్వితం॥
దత్వా పలాని పంచైవ గుగ్గులోర్వటకీకృతః।
ఏవ మాంసరసాభ్యాసాద్వాతరోగా న్విశేషతః॥
హన్తి సంధ్యస్థిమధ్యస్థాన్ వృక్షమింద్రాశనిర్యథా॥

(చ-ద-వాతరోగ.)

కరక్కాయలు 3 పలములు, తానికాయలు 3 పలములు, ఉసిరికపప్పు 3 పలములు, పిప్పళ్లు 3 పలములు, లవంగపట్ట అర్ధ పలము, ఏలకులు అర్ధ పలము ఈ ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను.- పిమ్మట నొక పాత్రయందు శోధితగుగ్గులు 5 పలములును పై చూర్ణమును వేసి, అందు దశమూలక షాయమును బోసి బాగుగా కలియగలిపి యాపాత్రనెండలో నుంచవలెను. అందలి తడియారిపోవువరకును అటుల నెండలో భావనజేయా

వలెను. పిమ్మట మెత్తగా నూరి 5 యవలపరిమితిని గుటికలు చేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది ఆదిత్యపాక గుగ్గులు వటకమనబడును. దీని నొక్కొక్క గుటిక మోతాదు చొప్పున సేవించుచు మాంసరసమును భుజించుచున్నచో సమస్తవాత రోగములను శమించును.

272. గుగ్గుల్వాది లేపచూర్ణము.

శ్లో॥ గుగ్గులుమరిచవిడంగైః సర్షపకాసీససర్జరసముస్తైః ।
శ్రీవేష్టకాలగంధైః మనశ్శిలాకుష్ఠకంపిల్లైః ॥
ఉభయ హరిద్రాసహితైః చాక్రికతైలేన మిశ్రితైరేభిః ।
దినకరకరాభితప్తైః కుష్ఠం ఘృష్టం చ నష్టం చ ॥

(వా - కుష్ఠ.)

గుగ్గులు, మిరియాలు, వాయువిడంగాలు, ఆవాలు, అన్నభేది, సర్జరసము, తుంగముస్తలు, దేవదారునిర్యాసము, తాళకము, గంధకము, మణిశిల, చంగల్వకోష్ఠు, కంపిల్లము, పసపు, మ్రానుపసపు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇయ్యది గుగ్గుల్వాదిలేపచూర్ణమనబడును. దీనిని కొంచెముగా దీసికొని చక్రతైలమునందు గలిపి యెండలో బెట్టి యంతయు బాగుగా కలిసిన పిమ్మట కుష్ఠురోగి శరీరమునకు దీనితో నుద్వర్తనముజేసినచో కుష్ఠము శమించును.

273. పునర్నవా గుగ్గులు.

శ్లో॥ పునర్నవామూలశతం విశుద్ధం రుబూకమూలం చ తథా ప్రయోజ్యం।
దత్వా పలం షోడశకం చ శుంఠ్యాః సంకుట్య సమ్యగ్విపచే
ద్ఘటేఽపాం ॥
పలాని చాష్టావథ కౌశికస్య తేనాష్టశేషేణ పునః పచేత్తత్ ।
ఏరండతైలం కుడవం చ దద్యాత్ దత్వా త్రివృచ్చూర్ణపలానిపంచ॥
నికుంభచూర్ణస్య పలంగుడూచ్యాః పలద్వయం చార్ధపలం పలంప్రతి।
ఫలత్రయ త్ర్యూషణ చిత్రకాణి సింధూత్థ భల్లాత విడంగకాని ॥
కర్షం తథా మాక్షికధాతుచూర్ణం పునర్నవాయాః పలమేవ చూర్ణం।

చూర్ణాని దత్వావ్యవతార్య శీతే ఖాదేన్నరః కర్షసమప్రమాణం ॥
వాతాసృజం వృద్ధిగదం చ ....ప్రబలం చ హన్తి ॥
(భా - ప్ర - వాతరక్త)

తెల్లగలిజేరవేళ్లు 100 పలములు, ఆముదపు వేళ్లు 100 పలములు, శొంఠి 16 పలములు వీటిని మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 2 ప్రస్థములు మిగులు వరకు కషాయము గాచి వడియగట్టవలెను ఈకషాయమునందు 8 పలములు శుద్ధగుగ్గులును జేర్చి గుగ్గులుపాకము జేయవలెను- పాకము సిద్ధమగునప్పుడు 4 పలముల ఏరండతైలమును, 5 పలములు తెగడ చూర్ణమును, 1 పలము నాగదన్తీమూల చూర్ణమును, 2½ పలములు తిప్పతీగె చూర్ణమును, 1 పలము త్రిఫలాచూర్ణము (ప్రత్యేకముగ)ను, 1 పలము త్రికటుకచూర్ణము (ప్రత్యేకము)ను, 1 పలము చిత్రమూల చూర్ణమును, 1 పలము సైంధవలవణమును, 1 పలము నల్లజీడిగింజల చూర్ణమును, 1 పలము వాయువిడంగాల చూర్ణమును, 1 తులము స్వర్ణమాక్షిక భస్మమును, 1 పలము తెల్లగలిజేరువేళ్ల చూర్ణమును అందుజేర్చి బాగుగా కలియగలిపి క్రిందకు దింపి చల్లార బెట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది పునర్నవాగుగ్గులునబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన వాతరక్తము, అండవృద్ధి, గృధ్రసీవాతము, జంఘావాతము, ఊరువాతము, పృష్ఠవాతము, త్రికవాతము, వస్తివాతము, ఆమవాతము ఇవ్వుపశమించును.

274. సమశర్కరా గుగ్గులు.

శ్లో॥ యవశూకసురదారుసైంధవం ముస్తకత్రుటివచా యవానికా ।
వ్యోషదీప్యకనిశాఫలత్రికం జీరకద్వయ విడంగ చిత్రకం ॥
కార్షికం సుమసృణం సుయోజితం సంయుతం పురపలైశ్చ పంచభిః ।
శర్కరాం పురసమాం సుపేషయేత్ప్రసర్పిషి వినిక్షిపేత్తతః ॥
వాతరక్తముదరం భగందరం శ్లీహమాక్ష్మాకాసపుజ్వరం గదం ।
...... సేవ్యమానమిద మశ్విభిర్మితం గుగ్గులోప్యటికా రసాయనం ॥
(భా - ప్ర - వాతరక్త)

యవక్షారము, దేవదారు, సైంధవలవణము, తుంగముస్తలు, ఏలకులు, వస, కురాసానివాము, త్రికటుకములు (ప్రత్యేకముగ) వాము,

పసపు, త్రిఫలములు (ప్రత్యేకముగ), తెల్లజీలకర్ర, నల్లజీలకర్ర వాయువిడంగాలు, చిత్రమూలము వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేయవలెను. శోధితగుగ్గులు 5 పలములును, చక్కెర చూర్ణము, 5 పలములును, పై చూర్ణమును ఒకటిగా గలిపి యిందు వెచ్చబెట్టిన ఘృతమును కావలసినంత చేర్చి, అన్నింటిని కలియగలిపి మెత్తగా మర్దించవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది సముశర్కరా గుగ్గులనబడును. దీనిని 5 యవలు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన వాతరక్తము, ఉదరము, భగందరము, ప్లీహము, రాజయక్ష్మ, విషమజ్వరము, కృమివిషము, శ్వేతకుష్ఠము, వ్రణము, భ్రమ, మదము, గృధ్రసీవాతము, అర్శస్సు, అగ్నిమాంద్యము ఇయ్యవి శమించును.

275. త్రిఫలా గుగ్గులు.

శ్లో॥ త్రిఫలా త్రివిషా దారు దార్వీ ముస్తా పరూషకైః।
ఖదిరాసననక్తాహ్వ గుడూచీ నృపపాదపైః॥
భూనింబ నింబ కటుకా కళింగ కులకైః సమైః।
క్వాథం కృత్వా శతః పూతం శృతమష్టగుణే ఽంభసి॥
గుడూచ్యాస్తత్ర సుకృతం చూర్ణమర్ధం తు వారిణి।
క్షిప్త్వా సునూతనే భాండే వాసయేద్రజనీగతం॥
సోమాపేతేన పూతేన కౌశికం పరిభావయేత్।
షడ్గుణేన తు సహాహం శిలాజతు సమన్వితం॥
శుక్త్య తు పంచాన్యష్టౌ సమవాప్య విచక్షణః।
తాప్యచూర్ణం పలం చైకం ద్వే పలే మధుసర్పిషోః॥
ఏకీకృత్య సమం సర్వం లిహ్యాత్త్రిఫలాంబునా।
తనునా ముద్గయూషేణ జాంగలానాం రసేన వా॥
.........త్రిసప్తాహప్రయోగేణ వాతరక్తం సుదారుణం।
హన్తి నిస్స్వతః క్షిప్రం కుష్ఠరోగాన్ వ్రణానపి॥
ఛిన్నం భిన్నం చ సంధత్తే త్రిఫలాఖ్యో హి గుగ్గులుః॥
(భా - ప్ర - వాతరక్త)

త్రిఫలములు (ప్రత్యేకముగ), అతివస, దేవదారు, మ్రానుపసపు, తుంగముస్తలు, చిట్టీతపండ్లు, చండ్రచేవ, వేగిసచెక్క, గానుగచెక్క, తిప్పతీగె, కలపట్ల, నేలవేము, వేపచెక్క, కటుకరోహిణి, కొడిశపాలవిత్తులు, చేదుపొట్ల వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి దీని మొత్తమునకు ఎనిమిదిరెట్ల జలములో వేసి నాల్గవభాగము మిగులువరకు కషాయముగాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయము నొక నూతన భాండమునందుబోసి అందు కషాయమునకు సమపరిమాణముగ నుండునట్లు తిప్పతీగెచూర్ణమును గలిపి యా భాండము నొకరాత్రి వెన్నెలలో నుంచవలెను. మరునాడా కషాయమును వడియగట్టి, శోధితగుగ్గులును, గోమూత్రశిలాజిత్తును కషాయములో నాల్గవభాగము నుండునట్లు గ్రహించి, అందువేసి ఏడుదినములు భావన చేయవలెను. అనగా నీ పాత్రి ఎండలో నాకషాయము మిగిలిపోవునంతకు నుంచవలెను. పిమ్మట నా పాత్రిలో శుక్తమైన అమ్లద్రవమును 8 పలములను, స్వర్ణమాక్షికచూర్ణమును 1 పలమును, తేనె 1 పలమును, నెయ్యి 1 పలమును చేర్చి బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది త్రిఫలాగుగ్గులనబడును దీనిని 5 యవల మోతాదు చొప్పున త్రిఫలాకషాయముతో గాని, పలుచని పెసరకట్టుతో గాని, జాంగలమాంసరసముతో గాని సేవించవలెను. దీనిచే వాతరక్తము, కుష్ఠము, వ్రణము, అస్థిభగ్నము ఇయ్యవి శమించును.

277. త్ర్యూషణాది గుగ్గులు

శ్లో॥ త్ర్యూషణాగ్ని వనవేల్లవచాభిర్భక్షయేత్ సమఘృతం మహిషాక్షం।
ఆశుహన్తి కఫమారుత మేదోదోషజాన్ బలవతోఽపి వికారాన్ ॥
(భా-ప్ర-మేదోరోగ.)

త్రికటుకములు (ప్రత్యేకముగ), చిత్రమూలము, అడవివాయువిడంగములు, వస వీటిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి. దీనికి సమముగా శోధితగుగ్గులును, నెయ్యిని చేర్చి అన్నింటిని బాగుగా కలిపి, మెత్తగా మర్దించి యుంచవలెను. ఇయ్యది త్ర్యూషణాదిగుగ్గులు అనబడును. దీనిని 5 యవల మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే కఫవాతజవికారములు, మేదోరోగమును శమించును.

277. దశాంగ గుగ్గులు

శ్లో॥ వ్యోష త్రిఫలా ముస్తా విడంగై ర్గుగ్గులుం సమం ।
ఖాదన్ సర్వాన్ జయేద్వ్యాధీన్ మేదశ్శ్లేష్మామవాతజాన్ ॥
(భా-ప్ర-మేదోరోగ.)

త్రికటుకములు (ప్రత్యేకముగ), త్రిఫలములు (ప్రత్యేకముగ), తుంగ ముస్తలు, వాయువిడంగములు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఈ చూర్ణ సముదాయమునకు సమముగా శోధితగుగ్గులును గ్రహించి, గుగ్గులుపాకమును చేసి అందు పైచూర్ణమును గలిపి, కొంచెము చల్లబడిన పిమ్మట 5 యవల పరిమితిని గుటికలు చేయవలెను. ఇది దశాంగగుగ్గు లనబడును. దీనిని ఒకొక్కొక్క గుటిక మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన మేదోవ్యాధులు, ఆమవాతము, కఫజ వ్యాధులును శమించును.

278. లాక్షాది గుగ్గులు

శ్లో॥ లాక్షాస్థిసంహృత్కకుభోఽశ్వగంధా చూర్ణీకృతా నాగబలా పురశ్చ ।
సంభగ్నముక్తాస్థిరుజం నిహన్యాత్ అంగాని కుర్యాత్కులిశోపమాని॥
(భా-ప్ర-అస్థిభగ్న.)

లక్కపువ్వు, నల్లేరు, మద్దిచెక్క, పెన్నేరుగడ్డ, నాగబలామూలము వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఈ చూర్ణసముదాయమునకు సమముగా శోధిత గుగ్గులును గ్రహించి, గుగ్గులుపాకము జేసి ఇందుపై చూర్ణమును కలుపవలెను. కొంచెము చల్లబడిన పిమ్మట 5 యవలపరిమితిని గుటికలు జేయవలెను. ఇటుల జేయబడి నట్టిది లాక్షాగుగ్గులనబడును. దీని నొకొక్కొక్క గుటిక మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అస్థిభగ్నములెల్ల శమించును.

279. నవకార్షిక గుగ్గులు.

శ్లో॥ త్రిఫలా పురకృష్ణానాం త్రిపంచైకాంశయోజితా ।
గుటికా శోథగుల్మార్శో భగందరవతాం హితా ॥
(భా - ప్ర - భగందర)

త్రిఫలములు 3 భాగములు, శోధిత గుగ్గులు 5 భాగములు, పిప్పళ్లు 1 భాగము ఇటులగ్రహించి, యిందలి గుగ్గులును పాకముజేసి మిగిలిన ద్రవ్యముల యొక్క చూర్ణము నిందుగలిపి 5 యవలపరిమితిని గుటికలను జేయవలెను ఇయ్యది నవకార్షికి గుగ్గులనబడును. దీని నొక్కొక్క గుటిక మోతాదు చొప్పున సేవించవలెను. దీనివలన శోథ, గుల్మము, అర్శస్సు, భగందరము ఇవి శమించును.

(71) గుడూచీ - తిప్పతీగె.

280. గుడూచ్యాది ఘృతము.

శ్లో॥ గుడూచీం పిప్పలీం మూర్వాం హారిద్రాం శ్రేయసీం వచాం ।
నిదిగ్ధికాం కాసమర్దం పాఠాం చిత్రక నాగరం ॥
జలే చతుర్గుణే పక్త్వా, పాదశేషేణ తత్సమం ।
సిద్ధం సర్పిః పిబేద్గుల్మశ్వాసార్తిక్షయకాసనుత్ ॥

(చ - కా.)

తిప్పతీగె, పిప్పళ్లు, చాగదుంప, పసపు, కరక్కాయలు, వస, వాకుడు (సమూలము), కసివింద, చిరుబొద్ది, చిత్రమూలము, శుంఠి ఈ ద్రవ్యములను సమాంశములును గ్రహించి, మెత్తగా నలియగొట్టి నాలుగురెట్లు జలమునందు వేసి నాల్గవభాగము మిగులునట్లు కషాయముగాచవలెను. వేరొక పాత్రలోనికి వడియగట్టి అందు కషాయమునకు సమముగా ఘృతమును జేర్చి, మందాగ్నిచే ఘృతపాకముజేసి, వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది గుడూచ్యాది ఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే గుల్మము, శ్వాస, క్షయ, కాస యియ్యవి శమించును.

281. అమృతాదివర్తి.

శ్లో॥ అమృతావ్యాఘ్రీ బిసం బిల్వం పటోలం ఛాగలం శకృత్ ।
ప్రపౌండరీకం యష్ట్యాహ్వం దార్వీ కాలానుసారివా॥
ఏషామష్టపలాన్ భాగాన్ సుధౌతాన్ జర్జరీకృతాన్ ।
తోయే పక్త్వా రసే పూతే భూయః పక్త్వే రసే ఘనే ॥

కర్షం చ శ్వేతమరిచాజ్జాతీపుష్పాన్నవాత్పలం।
చూర్ణం క్షిప్త్వా కృతావర్తిః సర్వఘ్నీ దృక్ప్రసాదనీ ॥

(చ - త్రిమర్మీయ)

తిప్పతీగె, తామరతూడు, మారేడువేరు, చేదుపొట్ల, మేకమలము, ప్రపౌండరీకము, అతిమధురము, మ్రానుపసపు, కృష్ణాగరు వీనివి 8 పలములు చొప్పున గ్రహించి, శుభ్రపరచి, మెత్తగా నలియగొట్టి 16 భాగముల జలమునందు వేసి 8 భాగములు మిగులువరకు కషాయము గాచవలెను. ఈ కషాయమును వడియగట్టి తిరిగి రసక్రియగా పాకము చేయవలెను. ఈ పాకమునందు తెల్లమిరియాలచూర్ణము 1 తులమును, జాజిపువ్వులచూర్ణమును 1 పలమును చేర్చి బాగుగా కలియగలిపి క్రిందకు దింపవలెను. చల్లబడిన పిమ్మట చిన్న చిన్న కణికెలుగా చేసి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది అమృతాదివర్తి యనబడును. దీనిని అరుగదీసి నేత్రముల కంజనము వేసిన త్రిదోషజ నేత్రరోగములు శమించును. దృష్టిప్రసాదనమగును.

282. అమృతాది తైలము

శ్లో॥ అమృతాయాస్తులాః పంచ ద్రోణేష్వష్టస్వపాం పచేత్ ।
పాదశేషే సమక్షీరం తైలస్య ద్వ్యాఢకం పచేత్ ॥
ఏలా మాంసీ నతోశీర సారివా కుష్ఠచందనైః ।
బలా తామలకీ మేదా శతపుష్పర్ధి జీవకైః ॥
కాకోలీ క్షీరకాకోలీ శ్రావణ్యతిబలా నఖైః ।
మహాశ్రావణి జీవన్తీ విదారీ కపికచ్ఛుభిః ॥
వచా గోక్షురకైరండ రాస్నా కాలా సహాచరైః ।
వీరా శల్లకిముస్తత్వక్పత్రర్షభకవాలకైః ॥
సహైలా కుంకుమస్పృక్కా త్రిదశాహ్వాశ్చ కార్షికైః ।
మంజిష్ఠాయాస్త్రికర్షేణ మధుకాష్టపలేన ॥
కల్కైస్తత్ క్షీణవీర్యాగ్నిబలసంమూఢచేతసః ।
ఉన్మాదారత్యపస్మారైరార్తాంశ్చ ప్రకృతిం నయేత్ ॥
వాతవ్యాధిహరం శ్రేష్ఠం తైలాగ్ర్యమమృతాహ్వయం ।
కృష్ణాత్రేయేణ గురుణా భాషితం వైద్యపూజితం ॥

(చ - వాతరోగ.)

త్రిఫలతీగె 500 పలములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 128 ప్రస్థముల జలమునందు వేసి 32 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. దీనియందు పాలు 32 ప్రస్థములును, తిలతైలము 8 ప్రస్థములును చేర్చవలెను. మరియు, ఏలకులు, జటామాంసి, గ్రంథితగరము, వట్టివేరు, సుగంధిపాల, చెంగల్వకోష్టు, చందనము, చిట్టాముట్టి, నేలయుసిరిక, మేక, శతపుష్పి, బుద్ధి, జీవకము, కాకోలి, క్షీరకాకోలి, బోడతరము, అతిబల, నఖించిప్పలు, పెద్దబోడతరము, జీవన్తి, నేలగుమ్మడి, దురదగొండివిత్తులు, పిల్లిపీచర, మహామేద, కర్కాటకశృంగి, రేణుకలు, వస, పల్లేరుకాయలు, ఆముదపువేరు, సన్నరాష్ట్రము, అగరు, ములుగోరింట, చిన్నపిల్లిపీచర, అందుగుచెక్క, తుంగముస్తలు, లవంగపట్ట, ఆకుపత్రి, బుడభకము, కురువేరు, అడవిమినుము, పెద్దయేలకులు, కుంకుమపువ్వు, స్పృక్కయను గంధద్రవ్యము, దేవదారు, ఇవియన్నియు ఒక్కొక్క తులము చొప్పునను మంజిష్ఠ 3 తులములు, అతిమధురము 8 పలములు ఇటుల గ్రహించి వీనిని మెత్తగా చూర్ణించి జలముతో నూరిన కల్కమును గూడా చేర్చి, మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది అమృతాదితైల మనబడును. దీనిని నస్యాభ్యంజన రూపముగ నుపయోగించిన ఉన్మాదము, అరతి, అపస్మారము, వాతరోగములు శమించును. క్షయము, మందాగ్ని, బలక్షీణ్యము, మనోదౌర్బల్యము గూడ శమించును. ఇయ్యది వాతవ్యాధులలో మిక్కిలి శ్రేష్ఠమైనది.

283. గుడూచ్యాది కషాయము.

(వా - సూ - అ 15.)

గుడూచ్యాది గణమున * జెప్పబడిన ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి కషాయము పాకముజేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన జాఠరాగ్ని వృద్ధిబొందును. వాతశ్లేష్మములు శమించును. జ్వరము, ఛర్ది, దాహము, తృష్ణ యియ్యవి శమించును.

---

* గుడూచ్యాదిగణము — ఔషధ విజ్ఞానమున 5-వ అధ్యాయమునందు చెప్పబడిన గణములను జూడదగును.

284. గుడూచ్యాది లోహము.

శ్లో॥ గుడూచీసారసంయుక్తం త్రికత్రయసమాయుతం ।
వాతరక్తం నిహన్త్యాశు సర్వరోగహరం హ్యయః ॥

(ర-ర-వాతరక్త.)

తిప్పసత్తు, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, కరక్కాయలు, తాండ్రకాయలు, ఉసిరికపప్పు, వాయువిడంగములు, తుంగముస్తలు, చిత్రమూలము ఈ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము చేయవలెను. ఈ చూర్ణసమూహమునకు సమముగా లోహభస్మము గ్రహించి పైదానితో గలుపవలెను. ఇయ్యది గుడూచ్యాది లోహమనబడును. దీనిని 5 యవలు మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే వాతరక్తము మున్నగు సమస్తవ్యాధులును శమించును.

285. స్వల్పగుడూచీ తైలము.

శ్లో॥ గుడూచీక్వాథకల్కాభ్యాం సిద్ధం తైలం ప్రయత్నతః ।
వాతరక్తం నిహన్త్యాశు నాత్ర కార్యా విచారణా ॥

(క్షే - ర - వాతరక్త.)

తిప్పతీగె 4 ప్రస్థములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థములు జలమునందువేసి 4 ప్రస్థములు మిగులునటుల కషాయము గాచి వడియగట్టవలెను. 1 ప్రస్థము తిలతైలమును, ¼ ప్రస్థము తిప్పతీగె కల్కమును చేర్చి, మందాగ్నిచే తైలపాకముచేసి వడియగట్టవలెను. ఇయ్యది స్వల్పగుడూచీ తైలమనబడును. దీనిని అభ్యంగము జేసిన వాతరక్తము శమించును.

286. మధ్యమగుడూచీ తైలము

శ్లో॥ గుడూచీక్వాథకల్కాభ్యాం సిద్ధం తైలం పయస్సమం ।
వాతరక్తం నిహన్త్యాశు సాధ్యాసాధ్యమథాపి వా ॥

(క్షే-ర-వాతరక్త.)

తిప్పతీగె 4 ప్రస్థములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందుచేర్చి 4 ప్రస్థములు మిగులువరకు కషాయముగాచి వడియగట్టవలెను. ఇందు 1 ప్రస్థము తిలతైలమును, 1 ప్రస్థము పాలును, 1/4 ప్రస్థము తిప్పతీగెకల్కమును చేర్చి మందాగ్నిచే తైలపాకముచేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది మధ్యగుడూచీతైల మనబడును. దీనిని అభ్యంగము చేసిన వాతరక్తము నిశ్చితముగా శమించును.

287. బృహద్గుడూచీ తైలము

శ్లో॥ శతం ఛిన్నరుహాయాశ్చ జలద్రోణే విపాచయేత్ ।
తేన పాదావశేషేణ తైలప్రస్థం విపాచయేత్ ॥
క్షీరం చతుర్గుణం దద్యాత్ కల్కానేతాన్ ప్రయత్నతః ।
అశ్వగంధావిదారీచ కాకోళ్యౌ హరిచందనం ॥
శతావరీ చాతిబలా శ్వదంష్ట్రా బృహతీద్వయం ।
క్రిమిఘ్నం త్రిఫలా రాస్నా త్రాయమాణా చ శారిబా ॥
జీవన్తీ గ్రంథికం వ్యోషం వాకుచీ భేకపర్ణికా ।
విశాలా గ్రంథిపర్ణంచ మంజిష్ఠా చందనం నిశా ॥
శతాహ్వా సప్తపర్ణీ చ కార్షికాణ్యుపకల్పయేత్ ।
పానాభ్యంజన నస్యేషు వాతరక్తే ప్రశస్యతే ॥
.........ఏతత్ తైలవరం శ్రేష్ఠం వలీపలితనాశనం ।
ఆత్రేయనిర్మితం చైవ బలవర్ణకరం స్మృతం ॥

(భై-ర-వాతరక్త.)

తిప్పతీగె 100 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. ఈ కషాయమునందు 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు ఆవుపాలను చేర్చవలెను. పిమ్మట పెన్నేరుగడ్డ, నేలగుమ్మడి, కాకోళి, క్షీరకాకోళి, ఎర్రచందనము, పిల్లిపీచర, అతిబల, పల్లేరుకాయలు, వాకుడు, పెద్దములకవేరు, వాయువిడంగాలు, త్రిఫలములు (ప్రత్యేకముగ), సన్నరాష్ట్రము, కలుకాసినుగ, సుగంధిపాల, జీవన్తి, మోడి, త్రికటుకములు (ప్రత్యేకముగ),

బావంచాలు, సరస్వతీయాకు, పాపరవేళ్లు, కచోరాలు, మంజిష్ఠ, మంచి గంధము, పసుపు, శతపుష్పి, ఏడాకులపొన్న వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, జలముతో నూరి సిద్ధముజేయబడిన కల్కమునుకూడ పైతైలములో జేర్చి, మందాగ్నిచే తైలపాకముజేసి వడియ గట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది బృహద్గుడూచీ తైలమనబడును. దీనిని పానమునకు, అభ్యంజనమునకు, నస్యమునకు నుపయోగింపవలెను. ఇందు వలన వాతరక్తము, తిమిరము, శిరావర్తము, కుష్ఠము, హనుస్తంభము, ప్రమేహము, కామిల, పాండు, విస్ఫోటము, విసర్పము, నాడీవ్రణము, భగందరము, విచర్చిక, కండు ఇత్యాదివిశమించును. వలీపలితములు గలుగకుండును. బలము, వర్ణముగలుగును.

289. మహారుద్రగుడూచీ తైలము.

శ్లో॥ అమృతాయాస్తులాం సమ్యక్ జలద్రోణే విపాచయేత్ ।
పిచుమర్దస్య చ క్షుణ్ణాం భాజనప్రమితాం తథా ॥
జలద్రోణే విపక్తవ్యా గ్రాహ్యం పాదావశేషితం ।
ప్రస్థం చ కటుతైలస్య గోమూత్రం చాపి తత్సమం ॥
అమృతా వాకుచీ కుంభీ కరవీరం ఫలత్రికం ।
దాడిమం నింబబీజం చ రజన్యౌ బృహతీద్వయం ॥
నాగబలా త్రికటుకం పత్రిం మాంసీ పునర్నవా ।
గ్రంథికం వికసాశాహ్వా శతపుష్పా చ చందనం ॥
శారివే ద్వే సప్తపర్ణో గోమయస్య రసస్తథా ।
ఏషాం కర్షమితైర్భాగైః సాధయేన్మృదునాగ్నినా ॥
వాతరక్తం నిహన్త్యాశు సర్వోపద్రవసంయుతం ।
కుష్ఠం చాష్టాదశవిధం విసర్పం చ పామానుమం ।
మహారుద్రగుడూచ్యాఖ్యం తైలం భువిదుర్లభం ॥

(భై - ర - వాతరక్త)

తిప్పతీగె 100 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. వేపచెక్క 4 ప్రస్థములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల

జలమునందువేసి 4 పాళ్లు మిగులువరకు గాచి వడియగట్టవలెను. ఈరెండు కషాయముల నొకపాత్రలో బోసి, అందు 1 ప్రస్థము ఆవనూనెను, 1 ప్రస్థము గోమూత్రమును, తిప్పతీగె, బావంచాలు, నాగదన్తి మూలము, గన్నేరువేరు, త్రిఫలములు (ప్రత్యేకముగ), దానిమ్మ బెరడు, వేపగింజలు, పసుపు, మానిపసుపు, వాకుడా, పెద్దములకవేరు, నాగబల, త్రికటుకములు (ప్రత్యేకముగ), అడవి పత్తి, జటామాంసి, తెల్లగలిజేరు, మోడి, మంజిష్ఠ, పెన్నేరుగడ్డ, చిత్రమూలపుప్పి, మంచిగంధము, తెల్లసుగంధిపాల, నల్లసుగంధిపాల, ఏడాకుల పొన్న వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి ఇందు 1 తులము గోమయాసమును గలిపి అన్నింటిని జలముతో నూరి సిద్ధము జేసినట్టికల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముచేయబడినట్టిది మహారుద్రగుడూచీ తైలమనబడును. దీనిని అభ్యంగము జేసిన వాతరక్తము, కుష్ఠము, విసర్పము, వ్రణము ఇయ్యవి శమించును.

289. అమృతాది మండూరము.

శ్లో॥ అమృతా నింబభూనింబా బృహతీ విశ్వభేషజం।
రజన్యౌ మధుకం మూర్వా మూఞ్జషా మరిభంజనీ॥
తోయాధివాసినీ తోయపిప్పలీ తోయధిప్రియః।
ఏతాని సమభాగాని మండూరం ద్విగుణం తతః॥
కిట్టాదష్టగుణే మూత్రే పక్త్వామాని యథావిధి।
ఉదుంబరప్రమాణేన ప్రయుంజ్యాన్మధునా సహ॥
మస్తిష్కరోగానఖిలాన్ వాతపిత్తకఫైః కృతాన్।
వినిహన్యాన్నసందేహో మండూరమమృతాదికం॥

(భై - ర - మస్తిష్కరోగ)

తిప్పతీగె, వేపచెక్క, నేలవేము, పెద్దములక, శుంఠి, పసుపు, మానిపసుపు, యష్టిమధుకము, చాగమంప, మంజిష్ఠ, పిల్లిపీచర, పాదిరి, నీటిపిప్పలి, లవంగాలు ఈ ద్రవ్యములను సమభాగములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణసముదాయమునకు ద్విగుణముగా శుద్ధియుండూర చూర్ణమును గ్రహించి, ఈ రెండుచూర్ణముల నేకముగా గలిపి యొకపాత్రలో నుంచి అందు మండూర భాగమున కెనిమిది రెట్లుండునట్లు గోమూత్రమును బోసి మందాగ్నిచే నా మూత్రము యింగిలి

పోవునట్లుగను పాకము జేయవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టిది అమృతాది తైలమనబడును. దీనిని అర తులము మొదలు 1 తులము వరకు మోతాదుగా తేనెతో సేవించవలెను. దీనిచే వాతపిత్తకఫసంబంధములగు మూత్రకృచ్ఛ్రరోగము లన్నియు శమించును.

290. అమృతామలక తైలము.

శ్లో॥ అమృతామలకీ చైవేయం భృంగరాజస్తథైవ కేతకీ।
కుమారీస్వరసశ్చైవ తైలప్రస్థం విపాచయేత్॥
క్షీరప్రస్థం సమాయుక్తం మధుయష్టి ప్రియంగుకం।
కుష్ఠం జాతీఫలం ద్రాక్షా శతాహ్వా చందనద్వయం
మాలతీముకులోశీర వాలుకం చాక్షకీటకం।
ఏభిర్ద్విపలప్రమాణైశ్చ శనైర్మృద్వగ్నినా పచేత్॥
అనేనాభ్యంజనం శ్రేష్ఠం శిరోభ్రమణకంపనే।
శిరశ్శూలే నేత్రశూలే హృద్భేదే శిరోరుజి।
శిరోవస్తౌ హితో వర్ణ్యః అక్షిరోగే విశేషతః॥

(వై - చిం. శిరోరోగ.)

తిప్పతీగ స్వరసము, 1 ప్రస్థము, ఉసిరికాయల స్వరసము, 1 ప్రస్థము, గుంటగలగర స్వరసము, 1 ప్రస్థము, గుంటకలగర స్వరసము, 1 ప్రస్థము, మొగలిచన్నుల స్వరసము 1 ప్రస్థము, కలబందరసము 1 ప్రస్థము, తిలతైలము 1 ప్రస్థము, ఆవుపాలు 1 ప్రస్థము ఇట్లుల గ్రహించి వీటినన్నింటిని నొక పాత్రలో జేర్చవలెను. మరియు, అతిమధురము, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, రంగిల్వకోష్ఠు, జాజికాయలు, ద్రాక్ష, శతపుష్పి, మంచిగంధము, ఎర్రగంధము, మాలతీమొగ్గలు, వట్టివేరు, వరువేరు, నాసికా పత్రములు వీనిని ప్రత్యేకముగా 1/4 తులము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి, జలముతో నూరి సిద్ధముజేసిన కల్కమునుగూడా జేర్చి, మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది. అమృతామలక తైలమనబడును. దీనిని శిరస్సున కభ్యంజనము జేసిన శిరోభ్రమణము, శిరఃకంప

మును శమించును. శిరోవస్తిచేసిన శిరశ్శూలలు, నేత్రశూలలు, అర్ధావభేదకము ఇత్యాది శమించును. మంచివర్ణము గలుగును. నేత్రరోగములకు హితమగును.

291. అమృతారిష్ట

శ్లో॥ అమృతాయాః పలశతం దశమూలీశతం తథా।
చతుర్ద్రోణే జలే పక్త్వా కుర్యాత్పాదావశేషితం॥
శీతే తస్మిన్ రసే పూతే గుడస్య త్రితులాః క్షిపేత్।
అజాజీ షోడశపలం పర్పటస్య పలద్వయం॥
సప్తపర్ణం త్రికటుకం ముస్తకం నాగకేసరం।
కటుకాతివిషేంద్రయవం చ పలసమ్మితం॥
ఏకీకృత్య క్షిపేద్భాండే నిదధ్యాన్మాసమాత్రకం।
అమృతారిష్ట ఇత్యేష స్సర్వజ్వరకులాంతకృత్॥

(భై.ర.జ్వ.)

తిప్పతీగె 100 పలములు, దశమూలములు 100 పలములు ఇటుల గ్రహించి మెత్తగా నలియగొట్టి వీటిని 64 శరావముల జలమునందువేసి 16 శరావములు మిగులువరకు కషాయముగాచి యొక భాండములోనికి వడియగట్టవలెను. అందు 300 పలముల బెల్లమును గలుపవలెను. జీలకర్ర 16 పలములు, పర్పాటకము 2 పలములు, ఏడాకులపొన్న 1 పలము త్రికటుకములు (ప్రత్యేకముగ) 1 పలము, తుంగముస్తలు 1 పలము, నాగకేసరాలు 1 పలము, కటుకరోహిణి 1 పలము, అతివస 1 పలము, కొడిశపాలగింజలు 1 పలము ఇటుల గ్రహించి వీటిని మెత్తగా దంచి యీ చూర్ణమునుగూడ నాభాండమునందు జేర్చి బాగుగా కలియగలిపి అరిష్ట సంధానవిధానమున బంధించి యొక మాసముటులనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రిలోనికి వడియగట్టుకొనవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది అమృతారిష్టమనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. దీనివలన సమస్తజ్వరములును శమించును.

(72) గోజిహ్వా - ఎద్దునాలుక చెట్టు.

292. గోజిహ్వాది తైలము.

శ్లో॥ గోజీ విడంగ యష్టీభిః సర్వగంధైశ్చ సంయుతైః ।
ఏతత్సర్వోపదంశేషు తైలం రోపణమిష్యతే॥

(భా - ప్ర. ఉపదంశ)

ఎద్దునాలుక చెట్టువేరు, వాయువిడంగములు, అతిమధురము, గంధవర్గ ద్రవ్యములు (ప్రత్యేకముగ) వీటిని సమాంశములుగ గ్రహించి సిద్ధముజేసి కల్కము 1 భాగము, తిలతైలము 4 భాగములు, జలము 16 భాగములు ఇటుల నొక పాత్రయందు జేర్చి మందాగ్నిని తైలపాకముజేసి వడియగట్టవలెను. దీనిని ఉపదంశవ్రణముల కభ్యంగముజేసిన రోపణమగును.

293. గోజిహ్వాది చూర్ణము

శ్లో॥ గోజిహ్వా చ జయామూలం పిష్ట్వా తండులవారిణా ।
పీతం శీతజ్వరం హన్తి ॥

(వై-చిం-జ్వర.)

ఎద్దునాలుక చెట్టువేరు, కరక్కాయవేరు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఈ చూర్ణమును తులము మోతాదు చొప్పున బియ్యపుకడుగుతో సేవించిన శీతజ్వరము శమించును.

(73) గోధూమః - గోధుమలు.

293. గోధూమాది ఘృతము

శ్లో॥ గోధూమాత్తు పలశతం నిఃక్వాథ్య సలిలాఢకే ।
పాదశేషే చ పూతే చ ద్రవ్యాణీమాని దాపయేత్ ॥
గోధూమం ముంజాతఫలం మాషం ద్రాక్షా పరూషకం ।
కాకోళీ క్షీరకాకోళీ జీవన్తీం స శతావరీ ॥
అశ్వగంధా సఖర్జూరా మధుకం త్ర్యూషణం సితా ।

భల్లాతకమాత్మగుప్తా సమభాగాని కారయేత్ ॥
ఘృతప్రస్థం పచేదేవం క్షీరం దత్వా చతుర్గుణం ।
మృద్వగ్నినా చ సిద్ధేతు ద్రవ్యాణ్యేతాని నిక్షిపేత్ ॥
త్వగేలా పిప్పలీ ధాన్యా కర్పూరం నాగకేసరం ।
యథాలాభం వినిక్షిప్య సితాక్షౌద్రం పలాష్టకం ॥
దత్వోత్తారదదే నాలోడ్య విధివద్వినియోజయేత్ ।
శాల్యోదనేన భుంజీత పిబేన్మాంసరసేన వా ॥
కేవలస్య పిబేదస్య పలమాత్రం ప్రమాణతః ।
న చాస్యలింగ శైథిల్యం న చ శుక్రక్షయో భవేత్ ॥
బల్యం పరం వాతహరం.....................॥
అశ్విభ్యాం నిర్మితం చైవ గోధూమాద్యం రసాయనం ॥

(భై-ర-వాజీకరణ.)

గోధుమలు 100 పలములు గ్రహించి, 4 ప్రస్థముల జలమునందు వేసి 1 ప్రస్థము మిగులువరకు కాచవలెను. (ఇది జలము 16 ప్రస్థములను గ్రహించి 4 ప్రస్థములు మిగులువరకు కాచవలెనని వ్యాఖ్యానమునందు గలదు. ఇదియే యుక్తముగా దోచుచున్నది.) పిమ్మట దీనిని వడియగట్టి అందు 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు పాలను, గోధుమలు, ముంజాతఫలము (దీని యభావమున తాటిటెంకలోని బుజ్జుబుర్రగుంజు), మినుములు, ద్రాక్ష, చిట్టికపండు, కాకోళి, క్షీరకాకోళి, జీవంతి, పిల్లపీచర, పెన్నేరు, ఖర్జూరపుకాయలు, అతిమధురము, ఆరికెలుయిప్పలు (ప్రత్యేకముగ), చక్కెర, నల్లతీగెగింజలు, దురదగొండిగింజలు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా దంచి జలముతో నూరి సిద్ధము చేయబడినట్టి కల్కమును చేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇది చల్లబడిన పిమ్మట లవంగపట్టచూర్ణము 1 తులము, ఏలకులచూర్ణము 1 తులము, పిప్పలీచూర్ణము 1 తులము, ధనియాలచూర్ణము 1 తులమును, పచ్చకర్పూరచూర్ణము 1 తులమును, నాగకేసరాలచూర్ణము 1 తులమును, చక్కెరచూర్ణము 4 పలములును, తేనె 4 పలములును ఆఘృతమునందు జేర్చి ఇక్షుదండముతో వీటి నన్నింటిని బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది గోధూ

మాదిఘృత మనబడును. దీనిని 1 తులము మొదలు 1 పలమువరకు మోతాదు చొప్పున శాలిధాన్యపు అన్నముతో జేర్చిగాని, మాంసరసముతో గాని సేవించవలెను. ఇందువలన శుక్రము, బలము వృద్ధియై అధిక సంభోగశక్తి గలుగును. వాతమును, మూత్రకృచ్ఛ్రమును శమించును.

(74) గోక్షురః - పల్లేరు

295. గోక్షురాది ఘృతము

శ్లో॥ ఘృతం శ్వదంష్ట్రాస్వరసేన సిద్ధం క్షీరేణ చైవాష్టగుణేన పేయం ॥
(చ-మూత్రాఘాత.)

పల్లేరుకాయలు, మూలము వీనియొక్క స్వరసము 1 భాగము, ఘృతము 1 భాగము, పాలు 8 భాగములు ఇటుల నీ మూడింటిని నేకముజేసి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇయ్యది గోక్షురాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించినచో మూత్రాఘాతము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరియు శమించును.

296. త్రికంటకాది తైలము

శ్లో॥ త్రికంటకనిశా లోధ్రసోమవల్కవచార్జునైః ।
పద్మకాశ్మంతకారిష్ట చందనాగరు దీప్యకైః ।
పటోల ముస్తమంజిష్ఠా మాద్రీభల్లాతకైః పచేత్ ।
తైలంవాతకఫే...................॥ (వా. ప్రమేహ.)

పల్లేరుకాయలు, పసుపు, లొద్దుగపట్ట, చండ్రచేవ, వస, మద్దిచెక్క, పద్మకాష్ఠము, పాషాణభేది, వేపచెక్క, మంచిగంధము, అగరుకట్టె, జీలకర్ర, చేదుపొట్ల, తుంగముస్తలు, మంజిష్ఠ, పిప్పళ్ళు, జీడిగింజలు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా దంచి జలముతో నూరి సిద్ధము చేయబడిన కల్కము 1 భాగము, తిలతైలము 4 భాగములు, జలము 16 భాగములు ఇటుల నీ మూడింటిని నొక పాత్రలో జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది త్రికంటకాదితైల మనబడును. దీనిని మాత్రాయుక్తముగ పానము జేసిన వాతకఫజప్రమేహము శమించును.

297. శ్వదంష్ట్రాది ఘృతము

శ్లో॥ శ్వదంష్ట్రోశీరమంజిష్ఠా బలా కాశ్మర్య కట్ఫలం ।
దర్భమూలం పృథక్పర్ణీ పలాశర్షభకౌ స్థిరా ॥
పాలికాని పచేత్తేషాం రసే క్షీరచతుర్గుణే ।
కల్కైః స్వగుప్తా జీవంతీ మేదకర్షభజీవకైః ॥
శతావర్యృద్ధి మృద్వీకా శర్కరా శ్రావణీ బిసైః ।
ప్రస్థః సిద్ధః ఘృతాద్వాతపిత్తహృద్రోగశూలనుత్ ॥
మూత్రకృచ్ఛ్రప్రమేహార్శః...............బలమాంసదః ॥

(నా. కా. స.)

పల్లేరుకాయలు, వట్టివేరు, మంజిష్ఠ, చిట్టాముట్టి, పెద్దకుమ్మిడి, కామంచిగడ్డివేరు, దర్భవేరు, కోలపొన్న, మోదుగచెక్క, ఋషభకము, ముయ్యాకుపొన్న వీటిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు కాచి వడియగట్టవలెను ఇందు 1 ప్రస్థము ఘృతమును, పాలు 4 ప్రస్థములును, దూదగొండివేళ్ళు, జీవంతి, మేద, ఋషభకము, జీవకము, పిల్లిపీచర, ఋద్ధి, ద్రాక్ష, చక్కెర, బోడతరము, తామరతూండ్లు వీనిని ప్రత్యేకముగ ½ పలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి జలముతో నూరి ఈ కల్కమును చేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇయ్యది శ్వదంష్ట్రాఘృతమనిబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన హృద్రోగము, శూల, మూత్రకృచ్ఛ్రము, ప్రమేహము, అర్శస్సు, కాస, శోష, క్షయము, ఇయ్యవి శమించును. ధను-స్త్రీ మద్య-భార-అధ్వఖిన్నులకు హితము.

298. గోక్షురాది గుగ్గులు

శ్లో॥ త్రికటు త్రిఫలాచూర్ణం తుల్యం శుద్ధం చ గుగ్గులుం ।
గోక్షురక్వాథసంయుక్తం గుటికాం కారయేద్బుధః ।
.........ప్రమేహాన్ వాతరోగాంశ్చ మూత్రాఘాతోదరం
జయేత్ ॥

(గ-ని-ప్రమేహ)

త్రికటుచూర్ణము 1 పలము, త్రిఫలాచూర్ణము 1 పలము, శోధిత గుగ్గులు చూర్ణము 2 పలములు వీటిని ఖల్వమునందుంచి పల్లేరుకాయల కషాయముతో జక్కగా మర్దించిగాని, గుగ్గులు చూర్ణమునందు పల్లెరుకాయల కషాయముపోసి గుగ్గులు పాకముజేసి యందు పైచూర్ణములను జేర్చిగాని 5 యవల పరిమితిని మాత్రలు జేయవలెను ఇయ్యది గోక్షురాదిగుగ్గులన బడును. దీనిని ఒక్కొక్క మాత్రను మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన ప్రమేహములు, వాతరోగములు, మూత్రాఘాతము, ఉదరమును శమించును.

299. బృహద్గోక్షురాది లేహ్యము.

శ్లో॥ గోకంటకం పలశతం కుశమూలం తథైవచ।
పాషాణభేదేఽష్టపలం గుడూచీ పలపంచకం॥
ఏరండోఽష్టావాభీరుమూలం దశపలం పృథక్।
పద్మమూలం చాశ్వగంధా ప్రత్యేకం పలవింశతిః॥
సర్వమేకత్ర సంకుట్య జలద్రోణే విపాచయేత్।
పాదశేషం తు సంగ్రాహ్య వస్త్రపూతం సమాక్షిపేత్॥
గవ్యాజ్యం ప్రస్థమేకం తు శిలాజం చ తథా స్మృతం।
ఘనీభూతే తు సంజాతే ద్రవ్యాణీమాని దాపయేత్॥
తాలమూలీ శతావర్యౌ చ త్రికటు త్రిఫలా తథా।
సూక్ష్మైలా భూతకేశీ చ హ్రీబేరం నాగకేసరం॥
పద్మకం జాతిపత్రి త్వజ్మధుయష్టి స్వరోచనా।
జాతీఫల ముశీరం చ త్రివృతా గ్రక్తచందనం॥
ధాన్యకం కటుకా క్షారా నాగవల్లీ చ శృంగికా।
పుష్కరాహ్వం శఠీ దారు సీసం లోహం చ వంగకం॥
ద్రవ్యాణీమాని సంగృహ్య ప్రత్యేకం పలమాత్రికం।
ఖాదే ద్వహ్నిం సంప్రేక్ష్య పథ్యం సేవేత మానవః॥
స్నిగ్ధభాండే నిధాయాథ నిత్యం లిహ్యాత్పలోన్మితం।

అశ్మరీ మూత్రకృచ్ఛ్రే చ ....తే సర్వేప్రశమం
యాన్తి భాస్కరేణ తమో యథా।
నాతః పరతరం కించి త్కృష్ణాత్రేయేణపూజితః ॥
(వై-చిం.మూత్రకృచ్ఛ్ర)

పల్లేరుకాయలు 100 పలములు, కుశదర్భవేరు 100 పలములు, పాషాణభేది 8 పలములు, తిప్పతీగె 5 పలములు, ఆముదపువేరు 8 పలములు, పిల్లిపీచరవేళ్లు 10 పలములు, తామరదుంపలు 20 పలములు, పెన్నేరు 20 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులునటుల కషాయముగాచి వడియగట్టవలెను. ఈ కషాయమునందు ఘృతము 1 ప్రస్థమును, గోమూత్రశిలాజతు 1 ప్రస్థమును జేర్చి ఘనీభవించువరకు మందాగ్నిచే పాకముజేయవలెను. పిమ్మట నందు, నేలతాడిగడ్డలు, శతపుష్పి, త్రికటుకములు (ప్రత్యేకముగ), త్రిఫలములు (ప్రత్యేకముగ), చిన్నయేలకులు, జటామాంసి, కురువేరు, నాగకేసరాలు, పద్మకాష్ఠము, జాపత్రి, లవంగపట్ట, అతిమధురము, వెదురుప్పు, జాజికాయలు, పట్టివేళ్లు, తెగడ, ఎర్రచందనము, ధనియాలు, కటుకరోహిణి, యవక్షారము, సర్జక్షారము, తమలపాకువేళ్లు, కర్కాటకశృంగి, పుష్కరమూలము, కచూరాలు, దేవదారు, నాగభస్మ, లోహభస్మ, వంగభస్మ వీనిని ప్రత్యేకముగ, పలము చొప్పున గ్రహించి, ఇందు భస్మలను విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేసి యీ చూర్ణమును, భస్మలను జేర్చి బాగుగా కలియగలిపి యొక స్నిగ్ధభాండమున నుంచవలెను. ఇటుల సిద్ధమైనట్టిది బృహద్గోక్షురాదిలేహ్యమనబడును. దీనిని 1 తులము మొదలు 1 పలమువరకు మోతాదు చొప్పున సేవించవలెను. దీనివలన అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, ప్రమేహము, శుక్రదోషము, అమ్లపిత్తము, ధాతుక్షయము, ఉష్ణవాతము, వాతకుండలిక యివ్యాధి శమించును.

300. త్రికంటకాది ఘృతము.

శ్లో॥ త్రికంటకైరండ కుశాద్యభీరు కర్కారుకేక్షుస్వరసేన సిద్ధం
సర్పి ర్గుడార్ధాంశయుతం ప్రపేయం కృచ్ఛ్రాశ్మరీ మూత్ర
విఘాతహేతోః ॥

పల్లేరుకాయలు, ఆముదపువేరు, కుశదర్భవేళ్ళు, కాకివెదురువేళ్ళు, రెల్లువేరు, దర్భవేరు, చెరుకువేళ్ళు, పిల్లిపీచరవేళ్ళు, బూడిదగుమ్మడికాయ, చెరుకు పిసరయొక్క ద్రవ్యముల మొత్తము 4 ప్రస్థములు, ఘృతము 1 ప్రస్థము ఈ రెండింటి నేకము జేసి ఘృతపాకము జేసి వడియగట్టి అందు ¼ ప్రస్థము గుడమును చూర్ణించి గలుపవలెను. ఇత్యాది త్రికంటకాది ఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, అశ్మరియు శమించును.

301. గోక్షురాది చూర్ణము.

(శాం_అ ఖా.ఔ.యో.)

పల్లేరుకాయలు, సర్జక్షారము, యవక్షారము, చలవమిరియాలు, నాగకేసరాలు, రేవల్ చిన్ని, సురాక్షారము, వెలిగారము, మడ్డివెలిగారము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినది గోక్షురాది చూర్ణమనబడును. దీనిని 8 యవలు మొదలు 30 యవల వరకు మోతాదు చొప్పున వేడినీళ్లతో సేవించవలెను. దీనిచే ప్రమేహము, పూయమేహము, మూత్రాఘాతము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి యియ్యవి శమించును.

(75) చక్రమర్దః - తగిరిశ చెట్టు.

302. చక్రమర్దాది లేపము

శ్లో॥ చక్రాహ్వాబీజం స్నుక్క్షీరభావితం మూత్రేణ సుపేషితం ।
రవితప్తం సకిణ్వం చ లేపనం కిటిభాపహం ॥

(గ_ని_కుష్ఠ)

తగిరిశవిత్తులను జెముడుపాలలో నేడుదినములు ఎండలో భావనజేసి అందు కల్లులోని మడ్డిని తగుమాత్రముగా జేర్చి గోమూత్రముతో మెత్తగా నూరి ముద్ద జేయవలెను. దీనిని లేపనము జేసిన కిటిభ కుష్ఠము శమించును.

(76) చందనం - మంచిగంధపుచెట్టు.

33. మహాచందనాది తైలము

గ॥ చందన భద్రశ్రీ కాలానుసార్య కాలీయక పద్మా పద్మకోశీర సారివా మధుక ప్రపౌండరీక నాగపుష్పోదీచ్య వన్యపద్మోత్పల నలిన కుముద సౌగంధిక పుండరీక శతపత్ర బిస మృణాల శాలూక శైవాల కశేరుకానంతా కుశ కాశేక్షు దర్భ శర నల శాలిమూల జంబు వేత్ర వేతస వానీర గుంద్రా కకుభాసనాశ్వకర్ణ స్యందన వాతపోథ శాల తాల ధవ తినిశ ఖదిర కదర కదంబ కాశ్మర్యఫల సర్జ ప్లక్ష వట కపీతనోదుంబరాశ్వత్థ న్యగ్రోధ ధాతకీ దూర్వేత్కట శృంగాటక మంజిష్ఠా జ్యోతిష్మతీ పుష్కరబీజ క్రౌంచాదన బదరీ కోవిదార కదలీ సంవర్తకారిష్ట శతపర్వా శతకుంభికా శతావరీ శ్రీపర్ణీ శ్రావణీ మహాశ్రావణీ రోహిణీ శీతపాక్యోదనపాకీ కాలా బలా పయస్యా విదారీ జీవకర్షభక మేదా మహామేదా మధురరర్షప్రోక్తా తృణశూన్య మోచరస ఆటరూషక వకుళ కుటజ పటోల నింబ శాల్మలీ నారికేళ ఖర్జూర మృద్వీకా ప్రియాల ప్రియంగు ధన్వనాత్మగుప్తా మధూకానామన్యేషాం చ శీతవీర్యాణాం యథాలాభమౌషధానాం కషాయం కారయేత్ । తేన కషాయేణ ద్విగుణితపయసా తేషామేవ చ కల్కేన కషాయార్ధమాత్రం మృద్వగ్నినా సాధయేత్తైలం ఏతత్తైలమభ్యంగాత్ సద్యోదాహజ్వరమపనయతి॥

(చ-జ్వర.)

రక్తచందనము, మంచిగంధము, కృష్ణచందనము (ఇరుగుడుచెక్క), మ్రానుపసపు, పద్మకందము, పద్మకాష్ఠము, వట్టివేరు, తెల్లసుగంధిపాల, అతిమధురము, ప్రపౌండరీకము, నాగకేసరములు, కురువేరు, అడవిగంధపుచెక్క (శబరచందనము), పద్మకేసరము, నల్లకలువదుంప, తామరపత్రము, తెల్లకలువదుంప, ఎర్రకలువదుంప, తామరపువ్వు, చామంతిపువ్వు, తామరమూలము, తామరనాళము, తామరబొత్తు, నాచు, తుంగముస్తలు, నల్లసుగంధిపాల, కుశదర్భవేళ్లు, రెల్లువేళ్లు, చెరకువేళ్లు, దర్భవేళ్లు, బర్హిసస్సవేళ్లు, కిక్కిసవేళ్లు, శాలిధాన్యపువేళ్లు, నేరేడుపట్ట, పేమువేళ్లు, ప్రబ్బలివేళ్లు, నీటిప్రబ్బలివేళ్లు, కాకవెదురువేళ్లు, మద్దిచెక్క, వేగిసచెక్క, నల్లమద్దిచెక్క, నెమ్మిచెక్క,

మోదుగచెక్క, ఎఱ్ఱమద్దిచెక్క, తాటివేళ్లు, ధన్వవృక్షముయొక్క పట్ట, నెమ్మిచెట్టు భేదముయొక్క పట్ట, చండ్రపట్ట, తుమ్మపట్ట, కడిమిపట్ట, చెట్టుగుమ్మడికాయలు, సర్జరసము, జువ్విపట్ట, మర్రిపట్ట, అంగారవల్లిచెక్క, మేడిచెక్క, రావిపట్ట, మర్రియూడలు, ఆరెచెక్క, గరికవేళ్ళు, గరికభేదపువేళ్ళు, తుంగముస్తభేదము, మంజిష్ఠ, మాలకంగినీకత్తులు, పద్మబీజములు, నీటిపిప్పలి, రేగుపండు, తెల్లదేవకాంచనపుచెక్క, అగటిమంప, తానికాయలు, కుంకుమవేరు, తెల్లగరికవేళ్ళు, పాదిరివేళ్లు, పిల్లిపీచర, పెద్దుమ్మడివేళ్ళు, చిన్నబోడతరము, పెద్దబోడతరము, కటుకరోహిణి, కాకోళి, నీలగోరింటవేళ్లు, క్షీరకాకోళి, చిట్టాముట్టి, జీవన్తి, నేలగుమ్మడి, జీవకము, ఋషభకము, మేద, మహామేద, చాగదుంప, ఋద్ధి, మొగలియూడలు, బూరుగబంక, అడ్డసరపువేళ్లు, బొగడపువ్వులు, కొండపాలచెక్క, చేనుపాట్ల, వేపచెక్క, బూరుగచెక్క, బొబ్బరిపువ్వు, ఖర్జూరపుకాయలు, ద్రాక్షపండు, చారపప్పు, ప్రేంఖణపువ్వు, ధన్వనవృక్షముయొక్క పట్ట, దుగసనగొండివేళ్లు, ఇప్పపువ్వు మున్నగు శీతవీర్యములగు ద్రవ్యములను [illegible] సమానభాగములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 భాగముల జలమునందువేసి నాల్గవభాగము మిగులు వరకు కాచి వడియాగట్టవలెను [illegible] 2 ప్రస్థములు, తైలము 1 ప్రస్థము, పాలు 4 ప్రస్థములు, [illegible] గ్రహింపబడిన ద్రవ్యములయొక్క [illegible] 1 ప్రస్థము [illegible] నన్నింటిని [illegible] మందాగ్నితో తైలపాకము [illegible]. ఇయ్యది మహాచందనాది తైలమని చెప్పబడెను. దీనిని [illegible] దాహజ్వరము శమించును.

304. చందనాది ఘృతము

శ్లో॥ చందనం పద్మకోశీరం [illegible] ।
[illegible] ॥
[illegible] ।
[illegible] ॥
[illegible] ।
[illegible] ॥
[illegible]................ ॥

([illegible])

మంచిగంధము, పద్మకాష్ఠము, వట్టివేరు, చిరుబొద్ది, చాగదుంప, పెద్ద మాంసిను, వస, సుగంధిపాల, విష్ణుక్రాంత, ఏడాకులపొన్న, అడ్డసరపువేళ్లు, చేదుపొట్ల, మేడిచెక్క, రావిపట్ట, మర్రిపట్ట, జువ్విపట్ట, అంబాళపుచెక్క, కటుకరోహిణి, తుంగముస్తలు, వేపపట్ట ఈ ద్రవ్యములను ప్రత్యేకముగా 2 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా వలియగొట్టి 16 ప్రస్థముల జలము నందువేసి 4 ప్రస్థములు మిగులునట్లు కాచి వడియగట్టవలెను. ఇందు 1 ప్రస్థము ఘృతమును, ఒక్కొక్కటి తులము చొప్పున గ్రహింపబడిన నేలవేము, కొడిశపాలవిత్తులు, పిల్లిపీచర, పిప్పళ్లు, తెల్లకలువదుంపలు వీనియొక్క కల్కమును జేర్చి మృద్వగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయ బడినట్టిది చందనాది ఘృతమని చెప్పబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన పిత్తజగ్రహణి శమించును.

305. శ్రీఖండాసవము

శ్లో॥ శ్రీఖండం మరిచం మాంసీం రజన్యౌ చిత్రకం ఘనం।
ఉశీరం తగరం ద్రాక్షాం చందనం నాగకేసరం॥
పాఠాం ధాత్రీం కణాం చవ్యం లవంగం శైలవాలుకం।
లోధ్రం చాఙ్గపలోన్మానం జలద్రోణద్వయే క్షిపేత్॥
ద్రాక్షాం షష్టిపలాం చాత్ర గుడస్య చ తులాత్రయం।
ధాతకీం ద్వాదశపలాం చైత్ర పరియోజయేత్॥
మాసం సంస్థాప్య మృద్భాండే వస్త్రపూతం రసం నయేత్॥
పాయయేత్ మాత్రయా వైద్యః......................।
పానాత్యయం పరమదం......................శ్రీఖండాసవ ఆశు చ॥

(భై-ర.మదాత్యయ)

మంచిగంధము, మిరియాలు, జటామాంసి, పసుపు, మ్రానుపసుపు, చిత్రమూలము, తుంగముస్తలు, వట్టివేళ్ళు, గ్రంధితగరము, ద్రాక్ష, ఎర్ర చందనము, నాగకేసరాలు, చిరుబొద్ది, ఉసిరికపప్పు, పిప్పళ్ళు, చవ్యము, లవంగాలు, కూతురుబుడసు, లొద్దుగపట్ట వీటిని ప్రత్యేకము 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించవలెను. ఒక భాండమునందు వేసి ప్రస్థముల జలమునుబోసి అందు 300 పలముల బెల్లమును గలుపవలెను. పిమ్మట

గింజలుదీసి శుభ్రపరచిన ద్రాక్ష 60 పలములును, పై చూర్ణమును, ఆరెపువ్వు 12 పలములును చేర్చి బాగుగా నన్నింటిని కలియగలిపి ఆసవసంధానవిధాన మున బంధించి యొక మాసమటుల నే యుంచవలెను. పిమ్మట, వేరొక పాత్రి లోనికి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది శ్రీ ఖండాసవ మన బడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన పానాత్యయము, పరమదము, పానాజీర్ణము, పానవిభ్రమము ఇవి శమించును.

306. శ్రీఖండాది చూర్ణము.

శ్లో॥ శ్రీఖండం శారిబాం శ్యామాం ముసలీం మధుకం బిడం।
ఫలత్రియం నిశాద్వంద్వ ముత్పలం నాగకేసరం ॥
మాంసీ మిక్షుగకం వాల ముశీరం గిరిమృత్తికాం।
బలాం నాగబలాం చైవ భిషగేకత్ర చూర్ణయేత్ ॥
ధారోష్ణేనైవ పయసా శాణమస్య ప్రదాపయేత్ ।
అనేన నాశమాయాన్తి తర్ష్యోన్మాదాదయో గదాః ।

(భై-ర.తర్ష్యోన్మాద.)

మంచిగంధము, సుగంధిపాల, తెగడ, నేలతాటిగడ్డలు, అతిమధురము, బిడాలవణము,కరక్కాయలు, తానికాయలు, ఉసిరికపప్పు, పసపు, మ్రానుపసపు, నల్లకలువదుంపలు, నాగకేసరాలు, జటామాంసి, గొబ్బివేళ్లు, కురువేరు, వట్టివేరు, గైరికము, చిట్టాముట్టి, నాగబల వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేయవలెను. ఇయ్యది చందనాది చూర్ణమన బడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున ధారోష్ణముగుపాలతో సేవించ వలెను. దీనిచే తర్ష్యోన్మాదము మున్నగు వ్యాధులు శమించును.

307. చందనాది చూర్ణము

శ్లో॥ చందనం శాల్మలీపుష్పం త్రిజాతం రజనీద్వయం ।
అనన్తాం శారిబాం ముస్త ముశీరం యష్టికామలే ॥

స్వర్ణపత్రీం శుభాం భార్ఙ్గీం దేవదారు హరీతకీ ।
సర్వం ద్విగుణితం లోహం చైకత్ర పరిమర్దయేత్ ॥
ప్రమేహా వింశతిః శ్వాసః............ ॥

(భై-ర. శుక్రమేహ.)

మంచిగంధము, బూరుగపువ్వు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, కసపు, మానుపసుపు, నల్లసుగంధిపాల, తెల్లసుగంధిపాల, తుంగముస్తలు, వట్టివేరు, అతిమధురము, ఉసిరికపప్పు, సునాముఖి ఆకు, వెదురుప్పు, గంటుభారంగి, దేవదారు, కరక్కాయలు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఈ చూర్ణము మొత్తమునకు సగభాగము లోహభస్మము గ్రహించి యీ రెండింటి నేకముగా కలిపియుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది చందనాది చూర్ణమనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే శుక్రమేహము, ప్రమేహము, శ్వాస, కాస, జీర్ణజ్వరము, అర్శస్సు, కామిల ఇత్యాదివి శమించును.

308 చందనాసవము

శ్లో॥ చందనం వాలకం ముస్తం గంభారీం నీలముత్పలం ।
ప్రియంగుం పద్మకం లోధ్రం మంజిష్ఠాం రక్తచందనం ॥
పాఠాం కిరాతతిక్తం చ న్యగ్రోధం పిప్పలం శఠీం ।
పర్పటం మధుకం రాస్నాం పటోలం కాంచనారకం ॥
ఆమ్రత్వచం మోచరసం ప్రత్యేకం పలమాత్రికం ।
ధాతకీం షోడశపలాం ద్రాక్షాయాః పలవింశతిం ॥
జలద్రోణద్వయే క్షిప్త్వా శర్కరాయా స్తులాం తథా ।
గుడస్యార్ధతులాంచాపి మాసం భాండే నిధాపయేత్ ॥
చందనాసవ ఇత్యేవ శుక్రమేహవినాశకృత్ ।
బలపుష్టికరో హృద్యో వహ్నిసందీపనః పరః ॥

(భై-ర. శుక్రమేహా)

మంచిగంధము, కురువేరు, తుంగముస్తలు, పెగ్గుమ్మడువేరు, నల్లకలువ దుంప, ప్రేంఖణము, పద్మకాష్ఠము, లొద్దుగపట్ట, మంజిష్ఠ, ఎర్రచందనము,

చిరుబొద్ది, నేలవేము, మరిపట్టు, రావిచెక్క, కచోరాలు, పర్పాటకము, అతిమధురము, సన్నరాష్ట్రము, చేదుపొట్ల, దేవకాంచనపుచెక్క, మామిడిచెక్క, బూరుగుబంక వీటిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించవలెను. ఒకభాండమునందు 32 ప్రస్థముల జలమును బోసి అందు 100 పలములు చక్కెరను, 50 పలములు బెల్లమును గలిపి అందు పైచూర్ణమును, గింజలు తొలగించి శుభ్రపరచిన ద్రాక్ష 20 పలములను, ఆరెపువ్వు 16 పలములను జేర్చి అన్నింటిని బాగుగా కలియగలిపి ఆసవసంధానవిధానము ననుసరించి బంధించి యొకమాసమటులనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది చందనాసవమనబడును. దీనిని, ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన శుక్రమేహము శమించును. అగ్నిదీపనము, బలము, పుష్టియు గలుగును. హృద్యము.

309. చందనాది తైలము

శ్లో॥ ద్రవ్యాణి చందనాదిస్తు చందనం రక్తచందనం।
పత్తంగ మథ కాలీయాగురు కృష్ణాగురూణి చ ॥
దేవద్రుమః ససరళః పద్మకం తూణికోఽపిచ।
కర్పూరో మృగనాభిశ్చ లతాకస్తూరికాపిచ ॥
సిల్హాకః కుంకుమం నవ్యం జాతీఫలక ముత్రచ।
జాతీపత్రం లవంగం చ సూక్ష్మైలా మహతీ చ సా ॥
కక్కోలఫలకం త్వక్చ పత్రకం నాగకేసరం।
వాలకంచ తథోశీరం మాంసీ దారుసితాపి వా ॥
మురా కర్పూరకం చాపి శైలేయం భద్రముస్తకం।
రేణుకా చ ప్రియంగుశ్చ శ్రీవాసో గుగ్గులు స్తథా ॥
లాక్షా నఖశ్చ రాలశ్చ ధాతకీకుసుమం తథా।
గ్రంథిపర్ణం చ మంజిష్ఠా తగరం సిక్థకం తథా ॥
ఏతాని శాణమానాని కల్కీకృత్య శనైః పచేత్ ।
తైలం ప్రస్థమితం సమ్యగేత స్మాత్రే శుభే క్షిపేత్ ॥
అనేనాభ్యంగగాత్రస్తు వృద్ధోఽశీతిసమోఽపి యః।

శుభ్రో భవతి శుక్రాఢ్యః స్త్రీణాం మత్యన్తదుర్లభః ॥
... ... ॥

(భై-ర-ధ్వజభంగ)

మంచిగంధము, ఎఱ్ఱచందనము, పీతచందనము, మ్రానుపసపు, అగరు కట్టె, కృష్ణాగరు, దేవదారు, సరళదారు, వందిపర్ధనపు పువ్వులు, పచ్చ కర్పూరము, కస్తూరి, కస్తూరిపసపు, శిలాజతు, కుంకుమపువ్వు, జాజికాయలు, జాపత్రి, లవంగాలు, చిన్నయేలకులు, పెద్దయేలకులు, తక్కోలాలు, లవంగ పట్ట, ఆకుపత్రి, నాగకేసరాలు, కురువేరు, వట్టివేరు, జటామాంసి, లవంగపట్ట భేదము, మురయను గంధద్రవ్యము, కర్పూరశిలాజతు, భద్రముస్తలు (తుంగ ముస్తలభేదము), రేణుకలు, ప్రేంఖిణపువ్వు, దేవదారునిర్యాసము (బంక), గుగ్గిలము, లక్క, నఖించిప్పలు, సర్జరసము, ఆరెపువ్వు, కచూరాలు, మంజిష్ట, గ్రంథితగరము, మైనము వీనిని ప్రత్యేకముగ $\frac{1}{4}$ తులము చొప్పున గ్రహించి ఇందలి పచ్చకర్పూరమును, కస్తూరిని, కుంకుమపువ్వును మైనమును విడిచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి జలముతో నూరి కల్కముగా సిద్దము జేయవలెను. పిమ్మట నొకపాత్రలో 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు జలమును, పైకల్కమును జేర్చి మృద్వగ్నితో తైలపాకము జేసి వడియగట్టవలెను. అటుల వడియగట్టగనే మైనమునందు జేర్చి యుంచవలెను. ఇది కొంచెము గోరువెచ్చగా నున్నప్పుడు పచ్చకర్పూరమును, కస్తూరిని, కుంకుమపువ్వును ఖల్వమునందు మెత్తగా నూరి యీ చూర్ణము నా తైలము నందు గలిపి దృఢముగ పైని మూసియుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడి నట్టిది చందనాది తైలమని వ్యవహరింపబడును. దీని నభ్యంగమునకై యుప యోగించవలెను. ఇందువలన వాజీకరణమగును. వంధ్యాత్వమునశించును. రక్త పిత్తము, క్షయ, జ్వరము, దాహము, అతిస్వేదము, దౌర్గంధ్యము, కుష్ఠము. కండు ఇయ్యవి శమించును.

310. చందనాదివర్తి

శ్లో॥ చందన త్రిఫలా పూగ పలాశతరు కోజితైః ।
జలపిష్టైరియం వర్తి రశేషతిమిరాపహా ॥

(భై-ర-నేత్రరోగ)

మంచిగంధము, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికపప్పు, పచ్చి పోకకాయ, మోదుగపువ్వు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి, జలముతో చక్కగా మూడుదినములు మర్దించి చిన్నచిన్న వర్తుల వలె జేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇట్టుల సిద్ధము జేయబడినట్టిది చందనాదివర్తి యనబడును. దీనిని జలముతో సరుగదీసి నేత్రముల కంజనము వేసిన తిమిరరోగము లెల్లశమించును.

311. రెండవ చందనాదిచూర్ణము

శ్లో॥ చందనం నలదం లోధ్రముశీరం పద్మకేసరం ।
నాగపుష్పం చ బిల్వం చ భద్రముస్తం చ శర్కరా ॥
హ్రీబేరం చైవ పాఠా చ కుటజస్య ఫలత్వచం ।
శృంగిబేరం సాతివిషా ధాతకీ చ రసాంజనం ॥
ఆమ్రాస్థి జంబూసారాస్థి తథా మోచరసోద్భవః ।
నీలోత్పలం సమంగా చ సూక్ష్మైలా దాడిమోద్భవం ॥
చతుర్వింశతి మేతాని సమభాగాని కారయేత్ ।
తండులోదకసంయుక్తం మధునా సహయోజయేత్ ॥
చతుష్ప్రకారం ప్రదరం...................... ।
అశ్వినోః సమ్మతో యోగో రక్తపిత్తనిబర్హణః ॥
(భై-ర-ప్రదర.)

మంచిగంధము, తెల్లవట్టివేరు, లొద్దుగపట్ట, వట్టివేగు, పద్మకేసరము, నాగకేసరము, మారేడుగుజ్జు, భద్రముస్తలు, చక్కెర, కురువేరు, చిరుబొద్ది, కొడిశపాలగింజలు, కొడిశపాలపట్ట, శుంఠి, అతివస, ఆరెపువ్వు, రసాంజనము, మామిడిజీడి, నేరేడుగింజలలోనిపప్పు, బూరుగబంక, నల్లకలువదుంపలు, మంజిష్ఠ, చిన్నయేలకులు, దానిమ్మకాయబెరడు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము జేయవలెను. ఇయ్యది చందనాదిచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున తేనెతో గలిపి బియ్యపుకడుగు అనుపానముతో సేవించవలెను. ఇందువలన ప్రదరము, రక్తాతిసారము, రక్తార్శస్సు, రక్తపిత్తము ఇయ్యవి శమించును.

312 పత్రాంగాసవము

శ్లో॥ పత్రాంగం ఖదిరం వాసా శాల్మలీకుసుమం బలా।
భల్లాతకం సారిబే ద్వే జపాకుసుమ మస్ఫుటం॥
ఆమ్రాస్థి దార్వీ భూనింబ అహిఫేనఫల జీరకం।
లోధ్రం రసాంజనం బిల్వం కేశరాజం త్వచం తథా।
కుంకుమం దేవకుసుమం ప్రత్యేకం పలసమ్మితం॥
సర్వం సుచూర్ణితం కృత్వా ద్రాక్షాయాః పలవింశతిం॥
ధాతకీం షోడశ పలాం జలద్రోణద్వయే క్షిపేత్।
శర్కరాయా స్తులాం దత్వా క్షౌద్రస్యార్ధతులాం తథా॥
ఏకీకృత్య క్షిపే ద్భాండే నిదధ్యా న్మాసమాత్రకం।
హన్త్యుగ్రం ప్రదరం........................॥

(భై-ర-ప్రదర.)

ఎఱ్ఱచందనము, చంద్రసారము, అడ్డసరపు వేళ్లు, బూరుగపువ్వు, నల్ల జీడిగింజలు, తెల్లసుగంధిపాల, నల్లసుగంధిపాల, మందార మొగ్గలు, మామిడి జీడి, గ్రమానుపసపు, నేలవేము, గసగసాలు, జీలకఱ్ఱ, శుద్ధిజేయబడిన లోహారజను, రసాంజనము, మాకేశుచేరు, గుంటకలగర, లవంగపట్ట, కుంకుమపువ్వు, లవంగాలు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించవలెను. ఒక భాండమునందు 32 ప్రసముల జలమును బోసి అందు 100 పలములు చక్కెరను గలుపవలెను. పిమ్మట నందు 50 పలములు తేనెను, 20 పలములు గింజలు దీసి శుభ్రపరచిన ద్రాక్షపండ్లను, పైచూర్ణమును, 16 పలములు ఆరెపువ్వును జేర్చిఅన్నింటిని బాగుగా కలియఁగలిపి ఆసవసంధానవిధానమున బంధించి యొకమాస మటులనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రిలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయుబడినట్టిది పత్రాంగాసవమన బడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే తీవ్రమగు ప్రదరము, జ్వరము, పాండువు, శోఫ, అగ్నిమాంద్యము, అరుచి యియ్యవి శమించును.

314. రక్తచందనాదివర్తి

శ్లో॥ అరుణ చందన మాగధికా నిశాః కతకబీజయుతా గగనాంభసా।
సమభిపేష్య కృతా నయనామయా హరతి వర్తి రుదీర్ణతరానపి।

(గ-ని-నేత్రరోగ)

ఎఱ్ఱచందనము, పిప్పళ్లు, పసపు, ఇండుపుకాయ వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి హంసోదకముతో ఖల్వమునందు మూడుదినములు చక్కగా మర్దించి చిన్నచిన్న వర్తులుగా జేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది రక్తచందనాదివర్తి యనబడును. దీనిని జలముతో నరుగదీసి నేత్రముల కంజనము వేసిన నేత్రరోగములన్నియు శమించును.

314. చందనాది లోహము

శ్లో॥ రక్తచందన హ్రీంబేర పాఠోశీర కణా శివా।
నాగరోత్పల ధాత్రీభి స్త్రిముదేన సమన్వితం॥
లోహం నిహన్తి వివిధాన్ సమస్తాన్ విషమజ్వరాన్॥
(ర-సా-సం-జీర్ణ జ్వర)

ఎఱ్ఱచందనము, మురువేరు, చిరుబొద్ది, వట్టివేరు, పిప్పళ్లు, కరక్కాయలు, శుంఠి, నల్లకలువదుంపలు, వాయువిడంగములు, తుంగముస్తలు, చిత్రమూలము వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణసముదాయమునకు సమముగా లోహభస్మను గ్రహించి యీ రెండింటిని గలిపి ఖల్వమునందు మెత్తగా కలియనూరియుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది చందనాది లోహమనబడును. దీనిని 10 యవలయెత్తు ప్రాతఃకాలమున సేవించవలెను. ఇందువలన జీర్ణజ్వరమును, సమస్తవిషమజ్వరములును శమించును.

(77) చంపకః - సంపెంగ.

దీనిని గురించి ప్రత్యేకయోగములు గానరావు,

(78) చాంగేరీ - పులిచెంచలి.

315. చాంగేరీ ఘృతము

శ్లో॥ మధుకోత్పల రోధ్రాంబు సమంగా బిల్వ చందనం।
చవికాతివిషా ముస్తం పాఠా క్షారో యవాగ్రజః॥

దార్వీ త్వజ్నాగరం మాంసీ చిత్రకో దేవదారు చ ॥
చాంగేరీస్వరసే సర్పిః శోధితం తై స్త్రిదోషజిత్ ॥
అర్శోతిసార గ్రహణీ పాండురోగ జ్వరారుచౌ ।
... ... దేయం తత్పరమౌషధం ॥ (వా-అర్శ.)

అతిమధురము, నల్లకలువదుంపలు, లొద్దుగపట్ట, వరువేరు, మంజిష్ఠ, మారేడువేరు, మంచిగంధము, చవ్యము, అతివస, తుంగముస్తలు, చిరుబొద్ది, యవక్షారము, మానుపసపు, శుంఠి, జటామాంసి, చిత్రమూలము, దేవదారు, ఇవన్నియు ఒక్కొక్కటి తులము చొప్పున గ్రహించి వీనిని మెత్తగా దంచి జలముతో నూరి కల్కము చేయవలెను. పిమ్మట నొక పాత్రలో 4 ప్రస్థముల పులిచెంచలి స్వరసమును, 1 ప్రస్థము ఘృతమును, పైకల్కమును జేర్చి మృద్వగ్నితో ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది చాంగేరీఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే అర్శస్సు, అతిసారము, గ్రహణి, పాండురోగము, జ్వరము, అరుచి, మూత్రకృచ్ఛ్రము, గుదభ్రంశము, ఆనాహము, ప్రవాహిక యిత్యాది శమించును.

316. రెండవ చాంగేరీఘృతము

శ్లో॥ చాంగేరీ కోల దధ్యమ్ల నాగర క్షారసంయుతం।
ఘృత ముత్క్వథితం పేయం గుదభ్రంశరుజాపహం।
శుంఠీక్షారా వత్రకల్కే శిష్టం తు ద్రవ మిష్యతే ॥

(చ-ద-తృపరోగ.)

పులిచెంచలిస్వరసము 1 ప్రస్థము, రేగుపండరసము 1 ప్రస్థము, పుల్లని పెరుగు 1 ప్రస్థము, ఘృతము 1 ప్రస్థము ఇటుల వీని నన్నింటిని నొక పాత్ర యందు బోసి, శుంఠి 10 తులములును, యవక్షారము 10 తులములును మెత్తగా చూర్ణించి పైఘృతములో గలిపి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది చాంగేరీఘృత మనబడును. దీని నొక తులము మోతాదు చొప్పున సేవించినచో గుదభ్రంశము శమించును.

(79) చిచిండః - పొట్ల.

317. పటోలాది చూర్ణము

శ్లో॥ పటోల నింబ త్రాయంతీ తిక్తా తిక్తక పర్పటం।
కుటజత్వక్ఫలం మూర్వా మధుశిగ్రుఫలం వచా॥
దార్వీ త్వక్పద్మకోశీర యవానీ ముస్తచందనం।
సౌరాష్ట్ర్యతివిషా వ్యోష త్వగేలా పత్ర దారు చ॥
చూర్ణితం మధునా లేహ్యం పేయం మద్యైర్జలేన వా।
హృత్పాండు గ్రహణీరోగ...............నాశయేత్॥

(వా-గ్రహణి.)

చేదుపొట్ల, వేపచెక్క, కలుకాగ్రినుగ, కటుకరోహిణి, నేలవేము, పర్పాటకము, కొడిశపాలపట్ట, కొడిశపాలగింజలు, చాగదుంప, ఎర్రమునగ గింజలు, వస, మ్రానుపసపు, పద్మకాష్ఠము, వట్టివేరు, ఓమము, తుంగముస్తలు, మంచిగంధము, పటిక, అతివస, త్రికటుకములు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, దేవదారు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఇయ్యది పటోలాదిచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున తేనెతో గలిపి మద్యానుపానముతో గాని, జలానుపానముతో గాని సేవించవలెను. ఇందువలన హృద్రోగము, పాండు, గ్రహణి, గుల్మము, శూల, అరుచి, జ్వరము, కామిల, ముఖరోగము ఇత్యాది శమించును.

318. పటోలాది కషాయము

గ॥ పటోల చందన రక్తచందన మూర్వా గుడూచీ పాఠాః కటురోహిణీ చేతి। పటోలాది ర్గణః పిత్తకఫారోచక నాశనః జ్వరోపశమనో వ్రణ్యః ఛర్దికండూవిషాపహః॥

(సు-సూ.)

చేదుపొట్ల, మంచిగంధము, ఎర్రచందనము, చాగదుంప, తిప్పతీగె, చిరుబొద్ది, కటుకరోహిణి ఈ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి

మెత్తగా నలియగొట్టి 16 భాగముల జలమునందు వేసి 2 భాగములు మిగులు వరకు గాచి వడియగట్టవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన పిత్తకఫములు, అరుచి, జ్వరము, వ్రణము, ఛర్ది, కండు, విషము ఇత్యాది శమించును.

319. పటోలాది ఘృతము

శ్లో॥ పటోలం కటుకాం దార్వీం నింబం వాసా ఫలత్రికం।
దురాలభాం పర్పటకం త్రాయంతీం చ పలోన్మితాం॥
ప్రస్థ మామలకానాం చ క్వాథయేన్నల్వణేఽంభసి।
పాదశేషే రసే తస్మిన్ ఘృతప్రసం విపాచయేత్॥
కల్కై ర్భూనింబ కుటజ ముస్త యష్ట్యాహ్వ చందనైః।
సపిప్పలీకై స్తత్సిద్ధం చక్షుష్యం శుక్రియోర్హితం॥
... ...॥

(భై-ర-నేత్రరోగ.)

చేదుపొట్ల, కటుకరోహిణి, మానుపసపు, వేపచెక్క, అడ్డసరపువేళ్లు, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికపప్పు, దూదగొండిచెట్లు, పర్పాటకము, కలుకాత్రుగ వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించవలెను. ఉసిరికపప్పును ప్రత్యేకముగ 1 ప్రస్థమును గ్రహించవలెను. పిమ్మట వీటి నన్నింటిని మెత్తగా నలియగొట్టి 16 ప్రసముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు కాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రసము ఘృతమును, నేలవేము, కొడిశపాలపట్ట, తుంగముస్తలు, అతిమధురము, మంచిగంధము, పిప్పళ్లు, వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా నలియగొట్టి జలముతో నూరిన కల్కమును జేర్చి మృదువగ్నితో ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినది పటోలాది ఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన నేత్రములకు మిగుల హితమగును. శుక్రరోగము, ఘ్రాణరోగము, కర్ణరోగము, నేత్రవర్త్మగతరోగము, ముఖరోగము, కామిల, పాండు, కుష్ఠము విసర్పము, గండమాల, వ్రణము ఇత్యాది శమించును.

(౬౦) చిత్రకః - చిత్రమూలము.

320. చిత్రకాది ఘృతము

శ్లో॥ క్షీరం ఘటే చిత్రకకల్కలిప్తే దధ్యాగతం సాధు విమథ్య తేన।
తజ్జం ఘృతం చిత్రకమూలగర్భం తక్రేణ సిద్ధం శ్వయథుఘ్న మగ్ర్యం॥
... ...॥

(చ-శ్వయథు.)

చిత్రమూలము 1 పలము గ్రహించి జలముతో మెత్తగా కల్కమువలె నూరి దీనితో నొక ఘటముయొక్క లోభాగ మంతయు బూయవలెను. పిమ్మట నందు కాచిన పాలను బోసి తోడుబెట్టవలెను. ఇయ్యది పెరుగుగా పరిణమించిన పిమ్మట కవ్వముతో దృఢముగా చిలికి అందుండి వెన్నను గ్రహించి నెయ్యిగా కాచవలెను. పిమ్మట నీ ఘృతము 1 భాగమును, పైవిధముగా చిలికిన పిమ్మట పరిణమించిన తక్రము 4 భాగములును, చిత్రమూల కల్కమును $\frac{1}{4}$ భాగమును ఒక పాత్రలో చేర్చి మృద్వగ్నితో ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది చిత్రకాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన శ్వయథు, అర్శస్సు, అతిసారము, వాతజ గుల్మము, ప్రమేహమును శమించును. జాఠరాగ్ని వృద్ధిబొందును.

321. చిత్రకాది గుటిక

శ్లో॥ చిత్రకం పిప్పలీమూలం ద్వౌక్షారౌ లవణాని చ।
వ్యోషం హింగ్వజమోదాం చ చవ్యం చైకత్ర చూర్ణయేత్॥
గుటికా మాతులుంగస్య దాడిమస్య రసేన వా।
కృతా విపాచయత్యామం దీపయత్యాశు చానలం॥

(చ-గ్రహణి.)

చిత్రమూలము, మోడి, యవక్షారము, సర్జక్షారము, బిడాలవణము, సైంధవలవణము, సౌవర్చలవణము, సాముద్రలవణము, కాచలవణము, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, వేయించిన యింగువ, ఓమము, చవ్యము వీటిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను.

శ చూర్ణము [illegible] దుంచి అందు మాదీఫలరసమును గాని, దానిమ్మ పం[illegible]మును గాని బోసి మూడుదినములు చక్కగా మర్దించి 5 యవలపరి మి[illegible] గుటికలు జేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇయ్యవి చిత్రకాది గుటికల[illegible] నిని 1 గుటిక చొప్పున సేవించవలెను. ఇందువలన ఆమపాచనము, జఠరాగ్ని వృద్ధిబొందును.

322. చిత్రకాది లేహ్యము

శ్లో॥ చిత్రకం పిప్పలీమూలం వ్యోషం హింగు దురాలభాం ।
శటీం పుష్కరమూలం చ శ్రేయసీం సురసాం వచాం ॥
భార్గీం ఛిన్నరుహాం రాస్నాం శృంగీం ద్రాక్షాం చ కార్షికాన్ ।
కల్కాన్నిర్దగ్ధరతులాం నిష్క్వాథ్య పలవింశతిం ॥
దద్యాత్ మత్స్యండికాయాశ్చ ఘృతాచ్చ కుడవం పచేత్ ।
సిద్ధశీతం పృథక్ క్షౌద్రపిప్పలీకుడవాన్వితం ॥
చతుష్పలం తుగాక్షీర్యాః చూర్ణితం తత్రదాపయేత్ ।
లేహాయం కాసహృద్రోగ శ్వాస గుల్మ నివారణం ॥

(చ-కాస.)

చిత్రమూలము, మోడి, త్రికటుకములు (ప్రత్యేకముగ), ఇంగువ, దురద గొండివేళ్లు, కచూరాలు, పుష్కరమూలము, కరక్కాయలు, తులసి, వస, గంటుభారంగి, తిప్పతీగె, సన్నరాష్ట్రము, కర్కాటకశృంగి, ద్రాక్ష వీటి నొక్కొక్కతులము చొప్పున గ్రహించి మెత్తగాదంచి 16 ప్రస్థముల జలము నందు వేయవలెను. ఇందు వాకుడు (సమూలము) 50 పలములు మెత్తగా దంచి దీనిని గూడ జేర్చి 4 ప్రస్థములు మిగులువరకు కషాయముగాచి వడియగట్ట వలెను. ఈ కషాయమునందు 20 పలములు కలకండను జేర్చి లేహ్యపాకము జేయవలెను. పిమ్మట నందు 4 పలములు ఘృతమును, 4 పలములు పిప్పళ్ల చూర్ణమును, 4 పలములు వశరోచనచూర్ణమును జేర్చి బాగుగా కలియబెట్టి చల్లారబెట్టవలెను. తరువాత నందు 4 పలములు తేనెను గలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినది చిత్రకాదిలేహ్యమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన కాసము, హృద్రోగము, శ్వాస, గుల్మము ఇయ్యవి శమించును.

323. చిత్రమూలాది లేహ్యము

శ్లో॥ తోయద్రోణే చిత్రకమూలతులార్ధం ।
సాధ్యం యావత్పాదజలస్థ మపీదం ॥
అష్టౌ దత్వా జీర్ణ గుడస్య పలాని క్వాథ్యం ।
భూయః సాంద్రతయా సమ మేతత్ ॥
త్రికటుక మిసి పథ్యా కుష్ఠ ముస్తా వరాంగ।
కృమిరిపు దహనైలా చూర్ణ కీర్ణోఽవలేహః ॥
జయతి గుదజ కుష్ఠ ప్లీహగుల్మోదరాదిణే ।
ప్రబలయతి హుతాశం శశ్వదభ్యస్యమానః ॥

(వా-అర్శ.)

చిత్రమూలము 50 పలములు గ్రహించి మెత్తగా దంచి 16 ప్రస్థముల జలమునందువేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. ఆకషాయమున 8 పలములు పాతబెల్లమును చేర్చి లేహ్యపాకము జేసి త్రికటుకములు (ప్రత్యేకముగా), సోపు, కరక్కాయలు, చెంగల్వకోష్ఠు, తుంగముస్తలు, లవంగాలు, వాయువిడంగాలు, చిత్రమూలము, ఏలకులు వీనిని ప్రత్యేకముగా 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేసి ఈ చూర్ణమునందు గలిపి చల్లారబెట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది చిత్రమూలాదిలేహ మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అర్శస్సు, కుష్ఠము, ప్లీహవృద్ధి, గుల్మము, ఉదరము ఇయ్యవి శమించును. జాఠరాగ్ని వృద్ధిబొందును.

324. చిత్రక హరీతకి

శ్లో॥ చిత్రకస్యామలక్యాశ్చ గుడూచ్యా దశమూలకం।
శతం శతం గసందత్వా పథ్యా చూర్ణార్ధకం గుడాత్ ॥
శతం పచేత్ ఘనీభూతే పలద్వాదశకం క్షిపేత్ ।
వ్యోష త్రిజాతయోః క్షారాత్ పంచార్థ ముంచేఽహని ॥
ప్రస్థార్ధం మధునో దత్వా యథాగ్న్యద్యా దయంత్రిణః।

వృద్ధయేఽగ్నేః క్షయం కాసం పీనసం దుస్తరం కృమీన్ ॥
గుల్మోదావర్త దుర్నామ శ్వాసాన్ హన్తి సుదారుణాన్ ॥
(భై-ర-నాసారోగ.)

చిత్రమూలకషాయము 100 పలములు, ఉసిరికపండ్ల కషాయము 100 పలములు, తిప్పతీగెకషాయము 100 పలములు, దశమూలకషాయము 100 పలములు ఇటుల నొక పాత్రలోపోసి అందు కరక్కాయచూర్ణము 4 ప్రస్థములును, బెల్లము 100 పలములును జేర్చి లేహ్యపాకము జేయవలెను. ఈ పాకమునందు త్రికటుకచూర్ణము 6 పలములును, త్రిజాతక (లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి) చూర్ణము 6 పలములును, యవక్షారచూర్ణము ½ పలమును జేర్చి బాగుగా కలియగలిపి చల్లారబెట్టవలెను. చల్లబడిన పిమ్మటనందు ½ ప్రస్థము తేనెగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినటిది చిత్రకహరీతకి యనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవింపగలెను. ఇందువలన పీనసము, క్షయము, కాసము, క్రిమి, గుల్మము, ఉదావర్తము, అర్శస్సు, శ్వాస యివ్యాధి శమించును. జాఠరాగ్ని వృద్ధిబొందును.

325. చిత్రకాద్యరిష్టము

శ్లో॥ చిత్రక త్రిఫలా పాఠా చవ్యానాం గ్రంథికస్య చ।
విడంగ దేవకాష్ఠస్య భాగాన్ కుర్యాచ్చతుష్పలాన్ ॥
కుష్ఠ భల్లాతకేల్వాలు వచానాం మరిచస్య చ।
పిప్పలీ కటుకేంద్రాహ్వ ముస్తానాం స్యుస్త్రయస్త్రయః ॥
పక్వావశేషితాష్టాంశే రసే తస్మిన్ స్రుతే పునః,
పూతే దద్యాత్ మధుప్రసం గుడస్యార్ధతులామపి ॥
పంచకోలం సమరిచం త్రిఫలాం చ పలార్ధకం ।
సంచూర్ణ్య దద్యాత్ పత్రైలా త్వక్ నాగానాం తథా పలం ॥
మాసార్ధం ఘృతకుంభేఽయం జాతోఽరిష్టః ప్రయోజితః।
చిత్రకాద్య ఇతి ఖ్యాతో గ్రహణీదోషహా పరం ॥
... ... ॥
(గ-ని-గ్రహణి)

చిత్రమూలము 4 పలములు, త్రిఫలములు (ప్రత్యేకముగ) 4 పలములు, చిరుబొద్ది 4 పలములు, చవ్యము 4 పలములు, మోడి 4 పలములు, వాయువిడంగాలు 4 పలములు, దేవదారు 4 పలములు, చంగల్వకోష్టు 3 పలములు, నల్లజీడిగింజలు 3 పలములు, కూతురుబుడమ 3 పలములు, వస 3 పలములు, మిరియాలు 3 పలములు, పిప్పళ్ళు 3 పలములు, కటుకరోహిణి 3 పలములు, కొడిశపాలగింజలు 3 పలములు, తుంగముస్తలు 3 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా దంచి 32 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు కషాయము గాచి యొక భాండములోనికి వడియగట్టవలెను. ఇందు 50 పలములు బెల్లమును గలిపి, 1 ప్రస్థము తేనెను, పిప్పళ్ళు అరపలము, మోడి అరపలము, చవ్యము అరపలము, చిత్రమూలము అరపలము, శుంఠి అరపలము, ఆకుపత్రి 1 పలము, ఏలకులు 1 పలము, లవంగపట్ట 1 పలము, నాగకేసరములు 1 పలము వీనిని మెత్తగా దంచి ఈ చూర్ణమును జేర్చి యన్నింటిని బాగుగా కలిపి అరిష్టసంధానవిధానమున బంధించి అరమాస మటులనే యుంచవలెను. పిమ్మట వడియకట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది చిత్రకాద్యరిష్ట మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన గ్రహణి, పాండువు, ఉదరము, ప్లీహాభివృద్ధి, గుల్మము, శోఫ, అర్శస్సు ఇవి శమించును. జాఠరాగ్ని వృద్ధిబొందును. రుచి గలుగును. స్రోతశ్శోధనమగును.

(81) చుక్రికా - చుక్కకూర.

దీనిని గురించి ప్రత్యేకముగ యోగములు గానరావు.

(82) జటామాంసీ - జటామాంసి.

326. జటిలాది మహాపైశాచిక ఘృతము

శ్లో॥ జటిలాం పూతనాం కేశీం చారటీం మర్కటీం వచాం ।
త్రాయమాణాం జయాం వీరాం చోరకం కటురోహిణీం ।
వయస్థాం శూకరీం ఛత్రా మతిఛత్రాం పలంకషాం ॥
మహాపురుషదన్తాం చ కాయస్థాం నాకులీద్వయం ।
కటంభరాం వృశ్చికాలీం స్థిరాం చాహృత్య తైర్ఘృతం ।
సిద్ధం చాతుర్థకోన్మాద గ్రహాపస్మార నాశనం ॥

మహాపైశాచికం నామ ఘృతమేత ద్యథామృతం ।
బుద్ధిస్మృతికరం చైవ బాలనాం చాంగవర్ధనం ॥

(చ-ఉన్మాద)

జటామాంసి, కరక్కాయలు, క్షుద్రజటామాంసి, గురువెందవేరు, దురద గొండివేళ్లు, వస, కలుకాప్రుగ, తక్కాలవేళ్ళు, పిల్లిపీచరవేళ్ళు, కచోరాలు, కటుక రోహిణి, ఉసిరికపప్పు, నేలతాడిగడ్డలు, చాగదుంప, శతపుష్పం, గుగ్గిలు, పెద్ద పిల్లిపీచరవేళ్ళు, చిన్నయేలకులు, సన్నరాష్ట్రము, దు-పరాష్ట్రము, మండ్లతిరిశెన పట్ట, తేలుకొండిచెట్టు, కోలపొన్న వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా దంచి జలముతో కల్కముగా నూరవలెను. పిమ్మట నొక పాత్రయందు 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు జలమును, పైకల్కమును - జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయ బడినట్టిది జటిలాదిమహాపైశాచికఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన చాతుర్థికజ్వరము, ఉన్మాదము, గ్రహ దోషము, అపస్మారము ఇయ్యవి శమించును. బుద్ధి, స్మృతియు గలుగును.

327. మాంస్యాది ఘృతము

శ్లో॥ మాంసీ కుష్ఠం పత్రకైలా రాస్నా శృంగీ చ చిత్రకం ।
కృమిఘ్న వాశ్వగంధా చ శైలేయం కటురోహిణీ ॥
సైంధవం తగరం చైవ కుటజాతీవిషై స్సమైః ।
ఏతైశ్చ కార్షికైః కల్కైః ఘృతప్రస్థం విపాచయేత్ ॥
వృషముండీ నలైరండ నింబపత్రనవం రసం ।
కంటకార్యా శ్చాపి దుగ్ధం ప్రస్థం తస్మిన్ వినిక్షిపేత్ ॥
సిద్ధమేతత్ ఘృతం పీతం అంత్రవృద్ధిం వ్యపోహతి ।
... ... ॥

(వై-చి -అ ంత్రవృద్ధి.)

జటామాంసి, చంగల్వకోష్టు, ఆకుపత్రి, ఏలకులు, సన్నరాష్ట్రము, కర్కాటకశృంగి, చిత్రమూలము, వాయువిడంగాలు, పెన్నేరుగడ్డ, శిలా జితు, కటుకరోహిణి, సైంధవలవణము, గ్రంథితగరము, కొడిశపాలకట్ట,

అతివస వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా దంచి జలముతో నూరి కల్కము జేయవలెను పిమ్మట నొక పాత్రలో నా కల్కమును, 1 ప్రస్థము ఘృతమును, 1 ప్రస్థము ఆవుపాలును, 1 ప్రస్థము అడ్డసరపాకుల రసమును, 1 ప్రస్థము బోడతరపురసమును, 1 ప్రస్థము ఆముదపు చిగుళ్ల స్వరసమును, 1 ప్రస్థము శేవచిగుళ్ల రసమును, 1 ప్రస్థము వావిలి స్వరసమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇట్లు సిద్ధము జేయబడినది మాంస్యాది ఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అన్త్రవృద్ధి, వాతజాండవృద్ధి, పిత్తజాండవృద్ధి, మేదోజాండవృద్ధి, మూత్రజాండవృద్ధియు శమించును,
(రిక్షే, జపా - మందారము (దాసాని)

328. బృహన్మందార తైలము

శ్లో॥ యన్మధ్యనారాయణనామ తైలం తస్యాంగసంఖ్యై స్తిలజం హి తైలం
మందారపుష్పస్వరసేన సార్ధం పచే ద్విధిజ్ఞః కమలాంభసా చ ।
మందారతైలం బృహదేత దాహు బలం చ శుక్రం పరివర్ధయేద్ధి ।
ఆన్త్రోద్ధరోగాన్ నిఖిలాన్ నిహన్తి పిత్తోత్థ వాతోత్థ కఫోత్థితాంశ్చ
(భై-ర-వృద్ధి.)

మందారపుష్పస్వరసము 4 ప్రస్థములు, తామరపువ్వుల స్వరసము 4 ప్రస్థములు, మారేడువేరు, తక్కలివేరు, పెద్దమానువేరు, పాదిరివేరు, గానుగచెట్టువేరు, గొంతెమగోరు (సమూలము), పెన్నేరు, పెద్దములగవేరు, వాకుడు (సమూలము), చిట్టాముట్టి, అతిబలామూలము, పల్లేరుకాయలు, తెల్లగలిజేరువేరు, వీటిని ప్రత్యేకముగ 10 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టిన కషాయమును, తిలతైలమును 4 ప్రస్థములును, మేకపాలు (లేక) ఆవుపాలు 16 ప్రస్థములును, పిల్లిపీచరగడ్డల రసము 4 ప్రస్థములును ఒకపాత్రలో బోసి, అందు శతపుష్ప, దేవదారు, జటామాంసి, శిలాజతు, వస, మంచి గంధము, గ్రంథితగరము, చెంగల్వకోష్ఠు, ఏలకులు, కోలపొన్న, మయూర్యాకు పొన్న, అడవిమినుము, అడవి పెసర, సన్నరాష్ట్రము, పెన్నేరు, సైంధవలవణము, తెల్లగలిజేరువేరు వీటిని ప్రత్యేకముగ 2 పలములు చొప్పున గ్రహించి,

... ... గా ఉంచి జలముతో నూరి సిద్ధము జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే ... పాకము జేసి వడిసుగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది బృహన్మ... తైలమనబడును. దీనిని నానావిధరూపములఁ నుపయోగించిన ఆస్త్రి... ... వాతపిత్తకఫజాండవృద్ధులను శమించును. బలము, శుక్రమును ... పొందును.

(31) జంబీరః - నిమ్మ.

329. జంబీరాదిపానకము (అనుభూతము)

నిమ్మపండ్లరసము 4 ప్రస్థములు, అల్లపురసము 1 ప్రస్థము, జలము ... ప్రస్థములు, చక్కెర 15 ప్రస్థములు వీటి నన్నింటి నేకముజేసి మందాగ్నిచే ... పాకముజేసి చల్లారబెట్టవలెను. ఇటుల సిద్ధమైనది జంబీరాది పానక ... ము. దీనిని ½ ఔన్సు మొదలు 1 ఔన్సువరకు మోతాదు చొప్పున ... వలెను. ఇందువలన అరుచి, అగ్నిమాంద్యము, ఛర్ది, జ్వరము, శూల, ... వ్యాధులు శమించును.

(32) జంబూః (మహా) - పెద్దనేరేడుచెట్టు.

330. జంబ్వాది కషాయము

శ్లో॥ జంబ్వామ్రపల్లవోశీర వటశృంగావరోహజః ।
క్వాథః క్షౌద్రయుతః పీతః శీతో వా వినియచ్ఛతి ।
ఛర్దిం జ్వర మతీసారం మూర్ఛాం తృష్ణాం చ దుర్జయాం ॥
(వా॰ఛర్ది.)

నేరేడుచిగుళ్లు, మామిడిచిగుళ్లు, వట్టివేరు, లేతమర్రియూడలు వీనిని ... భాగములుగ గ్రహించి, నలియగొట్టి శీతకషాయవిధి ననుసరించి అనగా ... ద్రవ్యముల మొత్తమునకు 6 భాగముల జలమును గ్రహించి అందు ద్రవ్య... ... ముసు జేసి యొకరాత్రి యటులనే యుంచి మరునాడు వడియ ... వలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున కొంచెము తేనెతో గలిపి ... ంచవలెను. దీనిచే అసాధ్యమగు ఛర్ది, జ్వరము, అతిసారము, మూర్ఛ, తృష్ణ ... మొదలగునవి శమించును.

331. జంబ్వాది తైలము

శ్లో॥ జంబ్వామ్రపత్రం తరుణం సమాంశం ।
కపిత్థ కార్పాసఫలం చ సార్ద్రం ॥
ఏతైః శృతం నింబ కరంజ తైలం ।
ససాగ్ష వం పొత్రిణాం ప్రదిష్టం ॥

(భై-ర-కర్ణరోగ.)

నేరేడుచిగుళ్లు, మామిడిచిగుళ్లు, పచ్చివెలగకాయలోనిగుజ్జు, పచ్చిప్రత్తికాయ వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా కల్కము నూరవలెను. పిమ్మట నీ కల్కము 1 భాగమును, జలము 16 భాగములును, వేపనూనె, గానుగవిత్తులనూనె, ఆవనూనె ఈ మూడిటియొక్క సముదాయము 4 భాగములును ఏకముగా గలిపి మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది జంబ్వాదితైల మనబడును. దీనిని కర్ణపూరణము జేసిన కర్ణస్రావము వెంటనే శమించును.

332. జంబ్వాది ఘృతము

శ్లో॥ ఆదాయ శుష్కంజంబూనా మాఢకం సాధుసంచితం ।
వల్కలస్య జలే ద్రోణే పక్త్వా పాదావశేషితే ॥
దధిమస్తు గుడం చైవ ఘృతం పాత్రాశ్చ గారుడం ।
ప్రస్థం ప్రస్థం ప్రదాతవ్యం కల్కం కుడవ మావపేత్ ॥
బిల్వం సమధుకం రోధ్రం మోచం పద్మం సకేసరం ।
ద్రాక్షా కుటజబీజాని ధాతకీకుసుమం తథా ॥
ఖర్జూరం నాగపుష్పం చ సమంగా దాడిమీఫలం ।
పాఠా ముస్తాజమోదం చ మాత జంబూఫలం తథా ॥
కశేరుక కపిత్థం చ కాంభిః పృశ్నిపర్ణికా ।
ఏతైః పక్వం శుభే భాండే యోజ్యం తద్భిషగుత్తమం ॥
రక్తపిత్త మతీసారం సరక్తం చాప్యసృగ్దరం ।
యోనిదోషం స్తన్యదోషం రక్తార్శశ్చ వినాశయేత్ ॥

(సు.-చి. అతిసార.)

బాగుగా నెండిన నేరేడుపట్ట 4 ప్రస్థములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి 4 ప్రస్థములు మిగులువరకు గాంచి వడియగట్టవలెను. అందు నెయ్యి 1 ప్రస్థమును, పెరుగుమీదినీళ్ళు 1 ప్రస్థమును బెల్లము 1 ప్రస్థమును, దూసరతీగెరసము 1 ప్రస్థమును, బిల్వశొంఠి, అతిమధురము, లొద్దుగపట్ట, బూరుగబంక, తామరపువ్వు, పద్మకేసరములు, ద్రాక్షపండ్లు, కొడిశపాలగింజలు, ఆరెపువ్వు, ఖర్జూరపుకాయలు, నాగకేసరాలు, మంజిష్ఠ, జానిమ్మబెరడు, చిరుబొద్ది, తుంగముస్తలు, ఓమము, మామిడిజీడి, నేరేడుగింజలలోనిపప్పు, పెద్దతుంగముస్తలు, వెలగగుజ్జు, నల్లజీలకర్ర వీనిని ప్రత్యేకముగ 3/4 తులము చొప్పున గ్రహించి మెత్తగా దంచి జలముతో నూరిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది జంబ్వాది ఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన రక్తపిత్తము, రక్తాతిసారము, అసృగ్దరము, యోనిదోషము, రక్తార్శస్సు ఇవ్వియవి శమించును.

(86) జాతిః - జాజిమల్లి.

333. జాత్యాదిఘృతము

శ్లో॥ జాతీ నింబ పటోలపత్ర కటుకా దార్వీ నిశా శారిబా ।
మంజిష్ఠాభయ సిక్థ తుత్థ మధుకై ర్నక్తాహ్వబీజాన్వితైః ॥
సర్పి స్సాధ్య మనేన సూక్ష్మ వదనా మర్మాశ్రితాః క్లేదినః ।
గంభీరాః సరుజః వ్రణాః సగతయః శుధ్యంతి రోహంతి చ ॥

(వా-ఉ-వ్రణ)

జాజియాకులు, వేపాకులు, చేదుపొట్లాకు, కటుకరోహిణి, మ్రానుపసపు, పసపు, సుగంధిపాల, మంజిష్ఠ, కరక్కాయలు, మైనము, మైలతుత్తము, అతిమధురము, గానుగవిత్తులు వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి, యిందలి మైనమును, మైలతుత్తమును విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా నలియగొట్టి జలముతోనూరి కల్కము జేయవలెను. పిమ్మట నొకపాత్రియందు 1 ప్రస్థముఘృతమును, 4 ప్రస్థములు జలమును, పైని సిద్ధపరచిన కల్కమును జేర్చి మందాగ్నితో తైలపాకముజేయవలెను. వేరొకపాత్రిలో మైనమును, చూర్ణించిన మైలతుత్థమును వేసి అందు పైఘృతమును

వడియగట్టవలెను. పిమ్మట దానిని బాగుగా కలియఁగలిపి యుంచవలెను. ఈటుల సిద్ధము చేయబడినట్టిది జాత్యాదిఘృతమనబడును. దీనిని అభ్యంగము చేసిన దుష్టవ్రణము, నాడీవ్రణమును శమించును. వ్రణమునకు శోధనమును, రోపణమును అగును.

334. మాలత్యాది గంధరాజ తైలము

శ్లో॥ మాలతీ మల్లికా జాతీ కేతకీ యూథికా శమీ।
కదంబః సహకారశ్చ చంపకాశోక పాటలాః॥
పుష్పాణ్యేషాం యథాలాభం తులామానాని చాహరేత్।
ద్రోణాంబునా వినిఃక్వాథ్య పాదశేషేఽవతారయేత్॥
క్వాథమేతం రసంచాపి పుండరీకస్య తత్సమం॥
పరిస్రమానేన తైలేన పచేత్కల్కాన్యమూని తథా॥
వచా శైలేయ కుష్ఠైలా మురా మాంసీ శతావరీ।
దేవదారు బలా రాస్నా శతాహ్వా చందనద్వయం।
కుంకుమాగురు కస్తూర్యః కంకోలోశీర సారికాః।
గ్రంథిపర్ణ్యంబుభృచ్ఛాఖ్యనఖా శ్చాంపేయహింకా ఇతి॥
సాధు సిద్ధం పరిజ్ఞాయ తైలం సమవతారయేత్।
శీతీభూతే క్షిపేచ్చాత్ర శీతశిల్హక మోహినీః॥
గంధరాజాభిధం తైలం ఏతద్వ్యాధ్యభికంటకం।
వాతామయాన్ ఘోరరూపాన్ కార్శ్యమస్థిక్షయం తథా॥
క్లైబ్యం చ శుక్రమేహం చ స్నాయురోగాంశ్చ నాశయేత్।
బాలానాం పుష్టికృచ్చేదం గర్భసంస్థాపనం పరం॥

(భై-

మాలతీపుష్పములు, మల్లిపుష్పములు, జాజిపుష్పములు, మొగలిపుష్పములు, అడవిమల్లిపుష్పములు, జమ్మిపుష్పములు, కడిమిపుష్పములు, మామిడిపుష్పములు, సంపెంగపుష్పములు, అశోకపుష్పములు, పాదిరిపుష్పములు వీనిని యథాలాభముగ గ్రహించి అనగా మొత్తము 100 పలములుండునట్లు తీసుకొని గ్రహించి 16 పాళ్ల జలమునందువేసి, 4 వ భాగము మిగులువరకు కషాయము కాచవలెను. వడియగట్టిన ఈ కషాయమును నొక పాత్రలో పోసి,

అందు తామరపువ్వుల కషాయము 4 ప్రస్థములను, తిలతైలము 1 ప్రస్థమును
చేర్చవలెను. మరియు వస, శిలాజతు, చెంగల్వకోష్టు, ఏలకులు, మురయను
గంధద్రవ్యము, జటామాంసి, పిల్లిపీచర, దేవదారు, దిట్టామట్టి, సన్నరాష్ట్రకు,
శతపుష్పి, మంచిగంధము, కుంకుమపువ్వు, అగరు, కచూరాలు, తక్కోలములు,
వట్టివేరు, సుగంధిపాల, పెద్దకచోరాలు, తుంగముస్తలు, తెగడ, నాగకేస
రాలు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి,
జలముతోనూరి సిద్ధము జేసిన కల్కమును గూడ జేర్చి మందాగ్నిచే తైల
పాకముచేసి వడియగట్టవలెను ఈ తైలము చల్లబడిన పిమ్మట నందు ఒక్కొక్క
తులము చొప్పున పచ్చకర్పూరచూర్ణమును, శిల్హకమును గంధద్రవ్యమును,
కస్తూరిని జేర్చి దృఢముగ మూసి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినదియే
మాలత్యాదిగంధరాజతైల మనబడును. దీనిని పానాభ్యంగన రూపము
నుపయోగించిన వాతరోగము, కార్శ్యము, అగ్నిమాంద్యము, క్లైబ్యము, శుక్ర
మేహము, స్నాయురోగము ఇత్యాది శమించును. గర్భస్థాపనమగును. బాలు
రకు పుష్టి కలుగును.

335. మాలత్యాది ఘృతము

శ్లో॥ మాలత్యా ద్రోణపుష్ప్యాశ్చ నింబ బబ్బూలయో స్తథా।
సహాచరస్య సర్జస్య స్వరసేన పృథక్ పృథక్ ॥
కల్కై ర్మలయజోశీర రక్తచందన చంపకైః।
అశ్వత్థ వట నీలీభి ర్జనీ దారు సైంధవైః॥
దార్వ్యశ్వ విశ్వావ్యాకుష్ఠాభ్యాం కణయా చ పచేద్ఘృతం।
శస్తై స్తామ్రమయే పాత్రే కృతవంగవిలేపనే॥
మాలత్యాద్య మిదం సర్పిః గదాన్ ముఖసముద్భవాన్।
నిహన్యా న్నాత్రసందేహో భాస్కర స్తిమిరం యథా॥

(భై-ర-ముఖరోగ.)

మాలతీపుష్పములు, తుమ్మిపుష్పములు, వేపపువ్వు, తుమ్మపువ్వు,
గోరింటపువ్వు, సాలవృక్షపుపువ్వులు వీటియొక్క స్వరసములను ప్రత్యేకముగ
నొక్కొక్క ప్రస్థము చొప్పున గ్రహించి అందు 1 ప్రస్థము ఘృతమును,
మంచిగంధము, వట్టివేళ్ళు, సంపెగమొగ్గలు, రావిపట్ట, మర్రిపట్ట, నీలివేళ్లు,

దేవదారు, సైంధవలవణము, మాదీఫలపుపప్పు, శుంఠి, చంగల్వకోష్ఠు, వీనిని ప్రత్యేకముగ ఒకటిన్నర తులము చొప్పున గ్రహించి, ... గా చూర్ణించి జలముతో నూరి సిద్ధము జేసిన కల్కమును జేర్చి, మందాగ్ని ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినది మాల ఘృత మనబడును. దీనిని ముఖమున కభ్యంగము జేసిన ముఖరోగములెల్ల మనును.

336. మాలత్యాది తైలము

శ్లో॥ మాలతీ కరవీరాగ్ని నక్తమాల విపాచితం ।
తైల మభ్యంజనే శస్తం ఇంద్రలుప్తాపహం పరం ॥
(భై - ర - క్షుద్రరోగ)

మాలతీపత్రము, గన్నేరువేరు, చిత్రమూలపు ఆకులు, గానుగాకులు ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా నూరి కల్కమును జేయవలెను. ఒక పాత్రయందు 1 ప్రస్థము తిలతైలమును, పైకల్క 4 ప్రస్థములు జలమును (లేక) గోమూత్రమును జేర్చి మందాగ్నిచే పాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది మాలత్యాది తైల మనబడును. శిరస్సున కభ్యంగము జేసిన ఇంద్రలుప్తము శమించును.
జాతీఫలం - జాజికాయ.

337. జాతీఫలరసము

శ్లో॥ పారదాభ్రక సింధూరం గంధం జాతీఫలం సమం ।
కుటజస్య ఫలం చైవ ధూర్తబీజాని టంకణం ॥
వ్యోషం ముస్తాభయా చైవ చూతబీజం తథైవ చ ।
బిల్వకం సగబీజం చ దాడిమీవల్క జీరకం ॥
ఏతాని సమభాగాని నిక్షిపేత్ ఖల్వమధ్యతః ।
విజయాస్వరసేనైవ మర్దయేత్ శ్లక్ష్ణచూర్ణితం ॥
గుంజాఫలప్రమాణాం తు వటికాం కారయేద్భిషక్ ।
ఏకాం కుటజమూలత్వక్కషాయేణ ప్రయోజయేత్ ॥

ఆమాతిసారం హరతి కురుతే వహ్నిదీపనం।
మధునా బిల్వశుంఠేన రక్తగ్రహణికాం జయేత్ ।
శుంఠీ ధాన్యకయోగేన చాతిసారం నిహన్త్యసౌ।
జాతీఫలరసో హ్యేష గ్రహణీగదహారకః ॥

(భై-ర-అతీసార)

శుద్ధిజేసినపాదరసము, అభ్రికభస్మము, రససిందూరము, శుద్ధిజేసినగంధకము, జాజికాయలు, కొడిశపాలగింజలు, శుద్ధిజేసిన ఉమ్మెత్తగింజలు, శుద్ధిజేసిన టంకణము, త్రికటుకములు (ప్రత్యేకముగ), లవంగముస్తలు, కరక్కాయలు, మామిడిజీడి, ఎండిన మారేడుపిందెలు, సర్జవృక్షము యొక్క బీజములు, జానిమ్మబెరడు, జీలకర్ర వీనిని సమభాగములుగ గ్రహించవలెను. ఖల్వము నందు రసగంధకములను కజ్జలిగా నూరి అందు భస్మసిందూరములను, మిగిలిన ద్రవ్యముల చూర్ణములను జేర్చి గంజాయియాకు కషాయముతో మూడుదినములు చక్కగా నూరి గుంజాప్రమాణము మాత్రలుజేసి యారబెట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినది జాతీఫలరసమనబడును. దీనిని 1 మాత్ర మోతాదు చొప్పున కొడిశపాలవేరు పట్టకషాయముతో సేవించిన ఆమాతిసారము శమించును. అగ్నిదీప్తి కలుగును. బిల్వశుంఠీచూర్ణము, తేనె వీటి యనుపానముతో సేవించిన రక్తజగ్రహణి శమించును. శుంఠి, ధనియాలు వీని యనుపానముతో సేవించిన అతీసారము శమించును.

338. జాతీఫలాదిచూర్ణము (లఘు)

(ఆ-ఆం-ఫా-ఔ-యో)

జాజికాయలు 1 పాను, శోధితటంకణము 1 పాను, లవంగాలు 1 పాను జీలకర్ర 1 పాను ఈ ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేయవలెను. ఇయ్యదిలఘు జాతీఫలాదిచూర్ణమనబడును. దీనిని 15 మొదలు 30 యవల వరకు మోతాదు చొప్పున తేనెతో సేవించిన అతీసారము, ప్రవాహిక, అజీర్ణము ఇయ్యవి శమించును. ఇది స్తంభనము జేయును. అగ్నిదీప్తి కలిగించును.

339. బృహజ్జాతీఫలాదిచూర్ణము

శ్లో॥ జాతీఫలం విడంగాని చిత్రకం తగరం తథా।
తాలీసం చందనం శుంఠీ లవంగం చోపకుంచికా॥
కర్పూరం చాభయా ధాత్రీ మరిచం పిప్పలీ తుగా।
ఏషా మక్షసమాన్ భాగాన్ చాతుర్జాతకసంహితాన్ ॥
పలాని సప్త భంగస్య సితా సర్వసమా తథా।
ఏతచ్చూర్ణం జయేత్ కాసం క్షయం శ్వాస మరోచకం ॥
అతీసారం చ గ్రహణీ మగ్నిమాంద్యం సపీనసం।
వాతశ్లేష్మభవాన్ రోగాన్ ప్రతిశ్యాయాంశ్చ దుస్సహాన్ ॥
(భై-ర-గ్రహణీ)

జాజికాయలు, 1 తులము, వాయువిడంగములు 1 తులము, చిత్రమూలము 1 తులము, గ్రంథితగరము 1 తులము, తాలిసపత్రి 1 తులము, మంచిగంధము 1 తులము, శుంఠి 1 తులము, లవంగాలు 1 తులము, నల్లజీలకర్ర 1 తులము, పచ్చకర్పూరము 1 తులము, కరక్కాయలు 1 తులము, ఉసిరికపప్పు 1 తులము, మిరియాలు 1 తులము, పిప్పళ్లు 1 తులము, వెదురుప్పు 1 తులము, లవంగపట్ట 1 తులము, ఏలకులు 1 తులము, ఆకుపత్రి 1 తులము, నాగకేసరాలు 1 తులము, గంజాయాకు 8 పలములు, చక్కెర 51 తులములు ఇటుల గ్రహించి, యిందలి పచ్చకర్పూరమును, గంజాయాకును, చక్కెరను విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. కర్పూరము మున్నగు ద్రవ్యములను ప్రత్యేకముగా చూర్ణించి వీటిని పైచూర్ణములో కలియగలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధమైనట్టిది బృహజ్జాతీఫలాదిచూర్ణమనబడును. దీనిని 10 యవల పరిమితిని సేవించవలెను. ఇందువలన గ్రహణి, అతిసారము, కాస, శ్వాస, క్షయము, అగ్నిమాంద్యము, పీనసము, ప్రతిశ్యాయము ఇవి శమించును.

340. జాతీఫలాదివటి

శ్లో॥ జాతీఫలం టంకణ మభ్రకం చ ధుత్తూరబీజం సమభాగచూర్ణం।
భాగద్వయం స్యా దహిఫేనకస్య గంధాలికా పత్రరసేన మర్ద్యం ।

చణప్రమాణా వటికా విధేయా యత్నాద్విదద్యాత్ గ్రహణీగదేషు
సామేషు రక్తేషు సశూలకేషు పక్వేష్వపక్వేషు గుదామయేషు ॥
(ర-సా-సం-గ్రహణి.)

జాజికాయలు 1 భాగము, శోధితటంకణము 1 భాగము, శోధిత ధత్తూరబీజము 1 భాగము, శోధిత అహిఫేనము 2 భాగములు ఇటుల గ్రహించి జాజికాయలను, ధత్తూర బీజములను మెత్తగా చూర్ణించవలెను. పిమ్మట నీ ద్రవ్యముల నన్నింటిని ఖల్వమునందుంచి గొంతెమగోరు స్వరసముతో మూడుదినములు చక్కగా నూరి చణకప్రమాణమున మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది జాతీఫలాది వటి యనబడును. వీనిని ఒక్కొక్క మాత్ర మోతాదు చొప్పున తేనెతో సేవించిన సమస్త గ్రహణులు, అర్శస్సులును శమించును.

341. జాతీఫలాది వటిక (రెండవది)

శ్లో॥ అభ్రస్య సూతస్య చ గంధకస్య ప్రత్యేకశో మాషచతుష్టయం చ ।
విధాయ శుద్ధోపలపాత్రమధ్యే ఏకజ్జలీం వైద్యవరః ప్రయత్నాత్ ॥
జాతీఫలం శాల్మలివేష్టముస్తం సటంకణం సాతివిషం సజీరం ।
ప్రత్యేక మేషాం మరిచస్య శాణప్రమాణ మేకం విషమాషకం చ ॥
విచూర్ణ్య సర్వాణ్యవలోడ్య పశ్చాత్ విభావయేత్ పత్రరసై
రమీషాం ।
ఇంద్రాశనికేంద్రాశనకశ్చ జంబూ జయన్తికా దాడిమ కేశరాజీ॥
అవిదకర్ణాపిచ భృంగరాజీ విభావ్య సమ్యక్ వటికా విధేయా ।
శోలాస్థిమానాథ బహుప్రకారం సామం నిహన్యా దనిలాన్
గదాశ్చ ।
కుర్యా ద్విశేషా దనలప్రవృద్ధిం కాసంచ పంచాత్మక మమ్లపిత్తం ।
ఇయం నిహన్యా ద్గ్రహణీ మసాధ్యాం ।
మర్త్యస్య జీర్ణగ్రహణీం ప్రవృద్ధాం ॥
... ...

(ర-సా-సం-గ్రహణి.)

అభ్రకభస్మ 4 మాషములు, శోధితపాదరసము 4 మాషములు, శోధిత గంధకము 4 మాషములు, జాజికాయలచూర్ణము 1 శాణము, బూరుగబంక చూర్ణము 1 శాణము, తుంగముస్తలచూర్ణము 1 శాణము, శోధితటంకణ చూర్ణము 1 శాణము, అతివసచూర్ణము 1 శాణము, జీలకర్రచూర్ణము 1 శాణము, మిరియాలచూర్ణము 1 శాణము, శోధితవత్సనాభిచూర్ణము 1 మాషము ఇటుల గ్రహించి రసగంధకములను ఖల్వమునందుంచి కజ్జలిగా నూరి అందు మిగిలిన వానినెల్ల జేర్చి, వావిలాకురసము, గంజాయాకుకషాయము, నేరేడుపట్టకషాయము, సోమింతాకురసము, దానిమ్మబెరడుకషాయము, నాగకేసరములకషాయము, విషబొద్దికషాయము, తెల్లపువ్వుల గుంటకలగరాకురసము, పచ్చపువ్వుల గుంటకలగరాకురసము వీనితో ప్రత్యేకప్రత్యేకముగా మూడు మూడు దినములు చొప్పున మర్దించి 5 యవల పరిమితిని మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినది జాతీఫలాద్యవటిక యనబడును. దీనిని ఒక్కొక్కమాత్ర మోతాదు చొప్పున సేవించవలెను. దీనిచే నసాధ్యమగు గ్రహణి, అతీసారము, కాసము, అమ్లపిత్తము, శ్వాస, పాండు, అరుచి యియ్యవి శమించును. జాఠరాగ్ని వృద్ధిబొందును.

342. జాతీఫలాది లేపము

శ్లో॥ జాతీఫలస్య లేపస్తు హాకే వ్యంగం చ నీలికాం।
ఆర్కక్షీరహారిద్రాభ్యాం మర్దయిత్వా ప్రలేపనాత్ ॥
ముఖకార్ష్ణ్యం శమం యాతి చిరకాలోద్భవం ధ్రువం ॥

(వై-చిం-క్షుద్రరోగ.

జాజికాయలు, పసపు వీనిని సమాంశములుగ గ్రహించి జిల్లేడుపాలతో మెత్తగా నూరి ముద్దజేయవలెను. దీనిని ముఖమునకు లేపనముజేసిన ముఖ కార్ష్ణ్యము, వ్యంగము, నీలిక యియ్యవి శమించును.

(88) జీరకం - తెల్లజీలకర్ర.

343. జీరకాద్యచూర్ణము

శ్లో॥ జీరకం టంకణం ముస్తం పాఠా బిల్వం సధాన్యకం।
వాలకం శతపుష్పా చ దాడిమం కుటజం తథా ॥

సమంగా ధాతకీపుష్పం శోకసం చైవ త్రిజాతకం ।
మోచారసః కలింగం చ శోధ్యౌ గంధకపారదౌ ॥

యావన్త్యేతాని చూర్ణాని తావ జ్జాతీఫలాని చ ।
ఏతత్ప్రాశితమాత్రేణ గ్రహణీం దుస్తరాం జయేత్ ॥

... ...

జీరకాద్య మిదం చూర్ణ మగస్త్యేన ప్రకాశితం ॥

జీలకర్ర, శోధితటంకణము, తుంగముస్తలు, చిరుబొద్ది, ఓల్యశొంఠి, ధనియాలు, కురువేరు, శతపుష్పి, దానిమ్మబెరడు, కొడిశపాలచెక్క, మంజిష్ఠ, ఆరెపువ్వు, త్రికటుకములు (ప్రత్యేకము) 1తులము, త్రిజాతకములు (ప్రత్యేకముగ) 1 తులము, బూరుగబంక, కొడిశపాలగింజలు, అభ్రకభస్మ, శోధిత గంధకము, శోధితపాదరసము, ఇవన్నియు ఒక్కొక్కటి 1తులముచొప్పునను జాజికాయలు 23 తులములును ఇటుల గ్రహించి తొలుత రసగంధకములను కజ్జలిగా మార్చి అందు అభ్రకభస్మను, మిగిలిన ద్రవ్యములయొక్క మృదు చూర్ణమును జేర్చి బాగుగా కలియనూరి యుంచవలెను. ఇటుల సిద్ధముజేయ బడినది జీరకాద్యచూర్ణ మనబడును. దీని 20 యవల పరిమితిని సేవించవలెను. ఇందువలన అసాధ్యమగు గ్రహణి అతిసారము, కామిల, పాండు, అగ్ని మాంద్యము ఇయ్యవి శమించును.

344. జీరకాది మోదకము

345. బృహజ్జీరకాది మోదకము

(శై-ర-గ్రహణి)

ఈ యోగముల యొక్క నిర్మాణవిధానము మున్నగు వివరములను కర్పూరము అనే ద్రవ్యము క్రింద వ్రాయబడిన ఈరోగములను జూడవలెను.

346. జీరక ఘృతము

శ్లో॥ జీరకపక్వం పశ్చాత్ సిద్ధకసర్జరసమిశ్రితం హరతి ।
ఘృత మభ్యంగాత్ పావకదగ్ధదుఃఖం క్షణాద్దేహః ॥

జీలకఱ్ఱ కల్కము ¼ ప్రస్థము, ఘృతము 1 ప్రస్థము, జలము 4 ప్రస్థములు ఇటుల గలిపి మందాగ్నిచే ఘృతపాకము జేయవలెను. వేరొక పాత్రలో మైనము 2 పలములు, సర్జరసచూర్ణము 2 పలములను వేసి అందుపై ఘృతమును పాకావసానమున వడియగట్టి బాగుగా కలియగలుపవలెను. ఇయ్యది జీరకఘృతమనబడును. దీనిని అభ్యంగము జేసిన అగ్నిదగ్ధవ్రణములు వెంటనే శమించును.

347. జీరకాద్యరిష్టము

శ్లో॥ జీరకస్య తులాద్వంద్వం చతుర్ద్రోణజలే పచేత్ ॥
ద్రోణశేషే క్షిపేత్తత్ర తులాత్రయమితం గుడం ॥
ధాతకీం షోడశపలాం శుంఠీం చ ద్విపలోన్మితాం ।
జాతీఫలం ముస్తకం చ చాతుర్జాతం యమానికాం ॥
కక్కోలం దేవపుష్పం చ పలమానేన నిక్షిపేత్ ॥
మాసం సంస్థాపయేద్భాండే మృత్తికాపరిలిప్తకే ॥
తతః కల్యాణ్ వినిర్వాహ్య పాయయేత్కర్షమాత్రయా ।
అరిష్టో జీరకాద్యోఽయం నిహన్యాత్ సూతికామయాన్ ॥
గ్రహణీ మతిసారం చ తథావహ్నేశ్చ వైకృతం ॥

(భై-ర.సూతికారోగ.)

జీలకఱ్ఱ 200 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి 64 ప్రస్థముల జలమునందు వేసి 16ప్రస్థములు మిగులువరకు కషాయముగా గాచి యొక భాండములోనికి వడియగట్టవలెను. పిమ్మట నందు 300 పలములు బెల్లమును గలిపి అందు శుంఠి 2 పలములు, జాజికాయలు 1 పలము, తుంగముస్తలు 1 పలము, లవంగపట్ట 1 పలము, ఏలకులు 1 పలము, ఆకుపత్రి 1 పలము, నాగకేసరాలు 1 పలము, ఓమము 1 పలము, తక్కోలాలు 1 పలము, లవంగాలు 1 పలము ఇటుల గ్రహించి వీనినెల్ల మెత్తగా చూర్ణించి, యీ చూర్ణమును, 16 పలములు ఆరెపువ్వును జేర్చి, అన్నింటిని బాగుగా కలియగలిపి అరిష్ట విధానమున సంధానముజేసి యొకమాసముటులనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది జీరకాద్యరిష్టమనబడును. దీనిని 1 తులము మొదలు 1 ఔన్సువరకు మోతాదు

చొప్పున సేవించవలెను. ఇందువలన సూతికావ్యాధులు, గ్రహణి, అతిసారము అగ్నిమాంద్యము ఇత్యాది శమించును. గర్భాశయమును శోధించును.

348. కారవ్యాదికషాయము

శ్లో॥ కారవీ పుష్కరైరండ త్రాయన్తీ నాగరామృతాః।
దశమూలీ శఠీ శృంగీ యాస భార్జీ పునర్నవాః॥
తుల్యా మూత్రేణ నిఃక్వాథ్య పీతాః స్రోతోవిశోధనాః।
అభిన్యాసజ్వరం ఘోరం ఆశు ఘ్నంతి సముద్ధతం॥

(భై-ర-జ్వర.)

నల్లజీలకర్ర, పుష్కరమూలము, ఆముదపువేరు, కలుకొర్తునగ, శుంఠి, తిప్పతీగె, దశమూలములు, కచోరములు, కర్కాటకశృంగి, దురదగొండివేర్లు, గంటుభారంగి, తెల్లగలిజేరువేరు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా దంచి గోమూత్రములో జేర్చి కషాయవిధి ననుసరించి కషాయము పాకము జేయవలెను. ఇయ్యది కారవ్యాది కషాయ మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన దారుణమగు అభిన్యాసజ్వరము వెంటనే శమించును. స్రోతశ్శోధనమగును.

(89) జీవకః - జీవకము.

349. జీవకాదిగణము

(చ-సూ-అ-4.)

జీవకాదిగణ * ద్రవ్యములను కషాయ-క్షీర-చూర్ణ-లేహ్యాదిరూపమున కల్పించి సేవించిన శుక్రవృద్ధియు, బలమును, గర్భస్థాపనమును అగును.

350. జీవకాది ఘృతము

శ్లో॥ శర్కరాం జీవకం ముద్గమాషపర్ణ్యౌ దురాలభాం।
కల్కీకృత్య పచే త్సర్పిః క్షీరే జాష్టగుణేన తత్॥
పానభోజనలేహేషు ప్రయుక్తం పిత్తకాసజిత్॥

(వా-కాస.)

---

* జీవకాదిగణము - ఈ గణమునందలి ద్రవ్యములను ఔషధవిజ్ఞానమున 3-వ అధ్యాయమును జూడనగును.

జీవకము, అడవిపెసర, అడవిమినుము, దురదగొండివేళ్లు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి కల్కముగాజేసి, దీంతో 1 పడపము ఘృతమును, 8 పడపములు క్షీరమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇది చల్లబడినపిమ్మట నిందొక తులము చక్కెరచూర్ణమును గలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది జీవకాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన పిత్తకాస శమించును.

351. జీవకర్షభకాది వృష్యఘృతము

శ్లో॥ జీవకర్షభకౌ మేదాం జీవన్తీం శ్రావణీద్వయం ।
ఖర్జూరం మధుకం ద్రాక్షాం పిప్పలీం విశ్వభేషజం ॥
శృంగాటకం విదారీం చ నవం సర్పిః పయో జలం।
సిద్ధం ఘృతావశేషం తచ్ఛర్కరా క్షౌద్ర పాదికం ॥
...   .
వృష్యం బల్యం చ వర్ణ్యం చ కంఠ్యం బృంహణ ముత్తమం ॥
(చ-వాజీకర.)

జీవకము, ఋషభకము, మేద, జీవన్తి, పెద్దబోడతరము, చిన్నబోడతరము, ఖర్జూరపుకాయలు, అతిమధురము, ద్రాక్ష, పిప్పళ్లు, శుంఠి, తుంగగడ్డలు, నేలగుమ్మిడి వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి మెత్తగా నలియగొట్టి జలముతో నూరి కల్కము సిద్ధము జేయవలెను. పిమ్మట నొకపాత్రిలో నీ కల్కమును, 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు పాలును, 4 ప్రస్థములు జలమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇది చల్లబడిన పిమ్మట నిందు $\frac{1}{4}$ ప్రస్థము చక్కెరచూర్ణమును, $\frac{1}{4}$ ప్రస్థము తేనెను జేర్చి బాగుగా మథించి యుంచవలెను. ఇయ్యది జీవకర్షభకాదివృష్యఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందు వలన సద్యశ్శుక్రమేర్పడును. బలము గలుగును. వర్ణము గలుగును. కంఠమునకు హితమగును. బృంహణము.

352. జీవకర్షభక ఘృతము

శ్లో॥ జీవకర్షభకౌ మేదా ద్రాక్షాంశుమతీ నిదిగ్ధికా బృహతీ।
మధుకం బలా విడంగ మంజిష్ఠా శర్కరా రాస్నా ॥

నీలోత్పలం శ్వదంష్ట్రా పుండరీకం పునర్నవా లవణం।
పిప్పల్యః సర్వేషాం భాగై రక్షాంశికైః పిష్టైః॥
..........సర్పి ర్దత్త్వా క్షీరం చతుర్గుణం పక్వం॥
ఆ తేనానిర్మిత మిదం సిద్ధం ఘృతం నృపవల్లభం॥
తిమిరం పటలం...రోగా నక్షోర్ధ్వజత్రోః సర్వా నచిరేణ నాశయతి॥
(శా-గ. నేత్రరోగ.)

జీవకము, ఋషభకము, మేగ, ద్రాక్ష, ముయ్యాకుపొన్న, వాకుడు, పెద్దములక వేరు, అతిమధురము, చిట్టాముట్టి, వాయువిడంగాలు, మంజిష్ఠ, చక్కెర, సన్నరాష్ట్రము, నల్లకలువదుంపలు, పల్లేరుకాయలు, పుండరీకము, తెల్లగలిజేరువేరు, సైంధవలవణము, పిప్పళ్లు వీనిని ప్రత్యేకముగ 1 తులముచొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి జలముతో నూరి కల్కముజేయవలెను. ఒకపాత్రలో నీ కల్కమును, 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు పాలును జేర్చి ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది జీవకర్షభకఘృతమనబడును. ఇదియే నృపవల్లభఘృతమనికూడ వ్యవహరింపబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన తిమిరము, పటలము, కాచము, నక్తాంధ్యము, అర్బుదము, దివాంధ్యము, శుక్రము, లింగనాశము మున్నగు సమస్త నేత్రరోగములును, ముఖమునందు, నాసికయందు, శిరస్సునందు గలుగు వ్యాధులును శమించును.

353. బృహజ్జీవకాది తైలము

శ్లో॥ జీవకర్షభకౌ చాపి ద్రాక్షా చ మధుకం బలా।
నీలోత్పలం చందనం చ విదారీ శర్కరా తథా॥
తైలప్రస్థం పచే దేభిః శనైః పయసి షడ్గుణే।
జాంగలస్య తు మాంసస్య తులార్ధం స్వరసేన తు॥
సిద్ధ మేతద్భవే న్నస్యం తైల మర్ధావభేదకం।
................బృహజ్జీవం నియచ్ఛతి॥ (వై-చిం.శిరోరోగ.)

జీవకము, ఋషభకము, ద్రాక్ష, అతిమధురము, చిట్టాముట్టి, నల్లకలువదుంపలు, మంచిగంధము, నేలగుమ్ముడు, చక్కెర వీనిని ప్రత్యేకముగ 2 తులములచొప్పున గ్రహించి మెత్తగా దంచి, కల్కముజేసి దానితో

1 ప్రస్థము తిలతైలమును, 6 ప్రస్థములు పాలును, 50 పలములు జాంగలజంతు మాంస కషాయమును, జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది బృహజ్జీవకాది తైలమనబడును. దీనిని నస్యముజేసిన అర్ధావభేదకము, ఘ్రాణగ్లానము, కర్ణశూల, శిరోరోగము, తిమిరము, గలగండ, దంతశూల, శిరఃకంపము ఇత్యాది శమించును.

(90) జీవన్తి - పాలకూర.

354. జీవన్త్యాది ఘృతము

శ్లో॥ జీవన్తీ మధుకం ద్రాక్షాం ఫలాని కుటజస్య చ ।
పుష్కరాహ్వం శఠీం కృష్ణాం వ్యాఘ్రీం గోక్షురకం బలాం ॥
నీలోత్పలం తామలకీం త్రాయమాణాం దురాలభాం ।
కల్కీకృత్య ఘృతం పక్వం రోగరాజహరం పరం ॥

(వా-రాజయక్ష్మ.

పాలకూరగడ్డలు, అతిమధురము, ద్రాక్ష, కొడిశపాలగింజలు, పుష్కరమూలము, కచోరాలు, పిప్పళ్ళు, వాముడు, పల్లేరుకాయలు, చిట్టాముట్టి, నల్లకలువదుంపలు, నేలయుసిరిక, కలుకొరుగు, దురదగొండివేళ్ళు వీనిని ప్రత్యేకముగ 1½ తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి జలముతో నూరి కల్కము జేయవలెను. పిమ్మట నొక పాత్రలో నీ కల్కమును, 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు జలమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది జీవన్త్యాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన రాజయక్ష్మ శమించును.

355. జీవన్త్యాది చూర్ణము

శ్లో॥ జీవన్తీ ముస్త మరిచ త్వగేలాద్వయపౌష్కరం ।
చండా తామలకీ లోహ భార్గీ నాగర వాలకం ॥
కర్కటాఖ్యా శఠీ కృష్ణా నాగకేసర చోరకం ।
ఉపయుక్తం యథాకామం చూర్ణం ద్విగుణశర్కరం ॥
పార్శ్వరుగ్జ్వరకాసఘ్నం హిక్కాశ్వాసహరం పరం ॥

(వా-శ్వాసహిక్కా.

పాలకూరగడ్డలు, తుంగముస్తలు, తులసి, లవంగపట్ట, ఏలకులు, తోలకులు, పుష్కరమూలము, శోధితగుగ్గులు, నేలయుసిరిక, లోహభ -గంటుభారంగి, శుంఠి, మదుపేళ్లు, కర్కాటకశృంగి, కచోరాలు, పిప్పళ్లు నాగకేసరాలు, చిన్నకచోరాలు వీనిని సమాంశములుగ గ్రహించి వాని లోహభస్మను విడచి మిగిలినవానిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జే వలెను. పిమ్మట నీచూర్ణమునందు లోహభస్మను, చూర్ణము మొత్తమునకుద్విగు ముగ చక్కెరచూర్ణమును గలిపి యుంచవలెను. ఇయ్యది జీవన్త్యాదిచూ ర్ణమనబడును. దీనిని ½ తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువ పార్శ్వశూల, జ్వరము, కాసము, హిక్క, శ్వాస ఇయ్యవి శమించును.

356. జీవన్త్యాది చూర్ణము (రెండవది)

శ్లో॥ జీవన్తీం శతవీర్యాం చ వికసాం స పునర్నవాం।
అశ్వగంధా మపామార్గం తర్కారీం మధుకం బలాం॥
విదారీం సర్షపాకా కుష్ఠం తండులా నతిసీఫలం।
మాషాం స్త్రీలా సకిణ్వం చ సర్వమేకత్ర చూర్ణయేత్॥
యవచూర్ణం ద్విగుణితం దధ్నా యుక్తం సమాక్షికం।
ఏతదుత్పాదనం కార్యం పుష్టివర్ణబలప్రదం॥

(గ-ని. రాజయక్ష్మ

పాలకూర, పిల్లిపీచర, మంజిష్ఠ, తెల్లగలిజేరుక్షీరు, పెన్నేరుగడ్డ, ఉ రేణు, నెల్లియాకు, అతిమధురము, చిట్టాముట్టి, నేలగుమ్మడి, తెల్లావాల చెంగల్వకోష్ఠు, బియ్యము, అవిశిగింజలు, మినుములు, మవ్వ్యాలు, కల్లుమ వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయ వలెను. పిమ్మటనీచూర్ణము మొత్తమునకు ద్విగుణముగా యవబియ్యపు చూర్ణము గ్రహించి ఈ రెండింటి నేకముగా కలిపి యుంచవలెను. ఇటుల నిదము జేయ బడినది జీవంత్యాది చూర్ణమనబడును. దీనిని పెరుగుతోను, తేనెతోను గలి శరీరమును రుద్దుకొనినచో పుష్టియు, వర్ణమును బలమును గలుగును.

(91) జ్యోతిష్మతీ- మాల్కాంగుని.

357. జ్యోతిష్మత్యాది తైలము.

శ్లో॥ జ్యోతిష్మతీ మలయు లాంగలీ శేలు పాఠా।
కుంభాగ్ని సర్జ కరవీర వచా సుధాస్రైః।

అభ్యంజనాయ విహితేత భగందరాణాం ।
తైలం వదంతి పరమం హితమేత దేషాం ॥

(వా-ఉ-భగందర.)

మాల్కంగునివిత్తులు, బ్రహ్మమేడిచెక్క, పొత్తిదుంప, నక్కెరపట్ట, చిరుబొద్ది, తెగడవేరు, చిత్రమూలము, వటవృక్షత్వక్కు, గన్నేరువేరుపట్ట, వస, జెముడువేరు, జిల్లేడువేరు వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి మెత్తగా దంచి, జలముతో నూరి కల్కము సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కమును, 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు జలమును ఒక పాత్రలో జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇత్యాది జ్యోతిష్మత్యాది తైలమనబడును. దీనిని అభ్యంగము జేసిన భగందరవ్రణము శీఘ్రముగా శమించును.

(92) తగరః - గ్రంథితగరము.

358. తగరాది తైలము

శ్లో॥ నత వార్తాకినీ కుష్ఠ సైంధవామరదారుభిః ।
తైలా త్ప్రసాధితో ధార్యః పిచు ర్యోని రుజాపహః ॥

(గ-ని-యోనిరోగ.)

గ్రంథితగరము, పెద్దములకవేరు, చంగల్వకోష్టు, సైంధవలవణము, దేవదారు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి జలముతో నూరి కల్కము జేయవలెను. పిమ్మట నీకల్కమును, 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు జలమును ఒకటిగాజేర్చి మందాగ్నిచే తైలపాకము చేసి వడియగట్టవలెను. ఇత్యాది తగరాది తైల మనబడును. దీనియందు మెత్తని గుడ్డను తడిపి యోనియందు పిచుధారణము జేసిన యోనిశూల శమించును.

(93) తాలః - తాటిచెట్టు.

359. తాలజటాద్యంజనము

శ్లో॥ తాలస్య నారికేళస్య తక్షైవామ్లవకస్య చ ।
కరీరస్య తు వంశానాం కృత్వా క్షారం పరిస్రుతం॥

కరభాస్థికృతం చూర్ణం క్షారేణ పరిభావితం ।
సస్త్రీకృతో ఽ ఉష్ణకృతో వా శక్త్యా చూర్ణం తు కారయేత్ ॥
ఏతచ్ఛుక్రేషు సాధ్యేషు కృష్ణీకరణముత్తమం ॥
యాని శుక్రాణ్యసాధ్యాని తేషాం పరమమంజనం ॥

(భై-ర. నేత్రరోగ)

తాటిగులకలు, కొబ్బరిపెంకు, నల్లజీడిగింజలు, వెదురుమొలకలు వీటి నన్నింటిని తిలనాళముల మధ్యనుంచి దహింపజేయవలెను. పిమ్మట నీకాలిన బూడిదనంతను గ్రహించి దీని మొత్తమునకు 16 భాగములుండునంత జలములో కలిపి యొకరాత్రియుంచి, మరునాడు పైకితేరిన నీటిని సగము మిగులు వరకు గాచవలెను. పిమ్మట నీ క్షారద్రవమునందు ఒంటె యొక్క యెముకను చూర్ణించి యీ చూర్ణమును ఏడు సారులుగాని, తొమ్మిది సారులుగాని భావనజేసి యెండించి మెత్తగా చూర్ణించవలెను. ఇటుల సిద్ధము జేయబడినది తాలజటాద్యంజన మనబడును. దీనిని నేత్రములకంజనము వేసిన సాధ్యములగు శుక్రములను నేత్రరోగములకు కృష్ణీకరణమగును. అసాధ్యములగు శుక్రరోగములు శమించును.

(94) తాలీసపత్రం - తాలిసపత్రి.

360. తాలీసాది చూర్ణము

శ్లో॥ తాలీసపత్రం మరిచం నాగరం పిప్పలీ తుగా ।
యథోత్తరం భాగవృద్ధ్యా త్వగేలే చార్ధభాగికే ॥
తద్ద్రవ్యం దీపనం చూర్ణం కణాష్టగుణశర్కరం ।
... ... ॥

(వా - రాజయక్ష్మ)

తాలిసపత్రి 1 పలము, మిరియాలు 2 పలములు, శొంఠి 3 పలములు, పిప్పళ్లు 4 పలములు, వెదురుప్పు 5 పలములు, లవంగపట్ట అరపలము, ఏలకులు అరపలము, చక్కెర 32 పలములు, ఇటుల గ్రహించి ఇందు చక్కెరను విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. చక్కె-

గను ప్రత్యేకముగా చూర్ణించి ఈ రెండింటిని ఏకముగా గలిపి యుంచవలెను. ఇట్టుల సిద్ధము జేయబడినట్టిది తాళీసాదిచూర్ణ మనబడును. దీని 10 నుండి 20 యవల వరకు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన క్షయము, కాస, శ్వాస, అరుచి, ఛర్ది, ప్లీహావృద్ధి, పార్శ్వశూలలు, పాండు, జ్వరము. అతీసారము ఇవ్యాధి శమించును. మాఘవాతమున కనులోమన మేర్పడును.

361. తాళీసాది వటకము.

శ్లో॥ తాళీసపత్రి చవికా మరిచానాం పలం పలం।
కృష్ణా తన్మూలయో ర్ద్వే ద్వే పలే శుంఠీ పలత్రయం॥
చతుర్జాత ముశీరం చ కర్షాంశం శ్లక్ష్ణచూర్ణితం।
గుడేన వటకాన్ కృత్వా త్రిగుణేన సదా భజేత్॥
మద్య యూష రసారిష్ట మస్తు పేయా పయోనుపః।
... ...॥

(వా-గ్రిహణి).

తాళీసపత్రి 1 పలము, చవ్యము 1 పలము, మిరియాలు 1 పలము, పిప్పళ్ళు 2 పలములు, మోడి 2 పలములు, శుంఠి 3 పలములు, లవంగపట్ట 1 తులము, ఏలకులు 1తులము, ఆకుపత్రి 1 తులము, నాగకేసరాలు 1తులము, వట్టివేళ్ళు 1 తులము ఇట్టుల గ్రహించి వీనిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళిత ము చేయవలెను. పిమ్మట 33 పలములు బెల్లమును గ్రహించి పాకముగానుండు నట్లుపాకమును జేసి అందు పై చూర్ణమును గలిపి పాత్రను క్రిందకు దింపి చల్లారబెట్టవలెను. ఇయ్యది కొంచె ముష్ణముగ నున్నపుడు 6 యవల పరిమితిని గుటికలు జేయవలెను. ఇయ్యది తాళీసాది వటక మనబడును. దీనిని ఒక్కొక్క గుటిక మోతాదు చొప్పున మద్యముతో గాని, యూషముతో గాని, మాంస రసముతో గాని, అరిష్టముతో గాని, పెరుగుమీదినీళ్లతో గాని, పేయతో గాని, పాలతో గాని సేవించవలెను. ఇందువలన ఛర్ది, గ్రిహణి, పార్శ్వశూలలు, హృచ్ఛూలలు, జ్వరము, శ్వయథువు, పాండు, గుల్మము, మదాత్యయము, ప్రసే కము, పీనసము, శ్వాస, కాస, యు వ్యాధి శమించును.

362. తాలీసాది ఘృతము

శ్లో॥ తాలీసపత్రం త్రాయంతీ జీవంతీ పథ్య సైంధవం ।
కణా కరంజ క్షీరిణ్యౌ పుష్కరం భీషణాగ్నిభిః ॥
పథ్యా జ్యోతిష్మతీ యుక్తైః సర్పిర్జలచతుర్గుణం ।
హింగు పాదయుతం సిద్ధం సర్వశ్వాసాపహరం పరం ॥

(వై-చిం-శ్వాస)

తాలిసపత్రి, కలుకొ్రనుగ, జీవంతి, చంగల్వకోష్ఠు, సైంధవలవణము, పిప్పళ్లు, గానుగచెక్క, మనుబాల, పుష్కరమూలము, చిత్రమూలము, కర క్కాయలు, వాలుకొంగుసివిత్తులు వీటిని ప్రత్యేకముగ 2 తులముల చొప్పున పొంగించిన యింగువను ½ తులమును గ్రహించి వీనినన్నిటిని మెత్తగాచూర్ణించి జలముతో నూరి కల్కము జేయవలెను. పిమ్మట నీ కల్కమును, 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు జలమును ఒకటిగా జేర్చి మందాగ్నిచే ఘృత పాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినది తాలీసాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన సమస్త శ్వాస లును శమించును.

363. తాలీసాది తైలము

శ్లో॥ తాలీసం పద్మకం మాంసీ హరేణ్వగురు చందనం ।
హరిద్రే పద్మబీజాని సోశీరం మధుకం చ తైః ॥
పక్వం సద్యోవ్రణేష్వక్తం తైలం రోపణ ముత్తమం ॥

(సు-సద్యోవ్రణ.)

తాలిసపత్రి, పద్మకాష్ఠము, జటామాంసి, రేణుకలు, కృష్ణాగరు, మంచి గంధము, పసపు, మ్రానుపసుపు, పద్మబీజములు, వట్టివేరు, అతిమధురము వీటిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి మెత్తగా దంచి జలముతో నూరి కల్కము జేయవలెను. పిమ్మట నీకల్కమును, 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు జలమును కలిపి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది తాలీసాదితైల మనబడును. దీనిని సద్యోవ్రణము లకు అభ్యంగము జేసిన యవ్వి శీఘ్రముగా మానును.

364. తాలీసాది మోదకము

శ్లో॥ కల్పయేద్గుటికాం చైతత్ చూర్ణం పక్త్వా సితోపలం।
గుటికా హ్యగ్నిసంయోగా చ్చూర్ణా ల్లఘుతరా స్మృతా॥
(చ-ద-యక్ష్మరోగ.)

360 వ నెంబరు యోగములో చెప్పబడిన తాలీసాది ద్రవ్యముల చూర్ణమును, అందలి చక్కెరకు బదులుగా కలకండను గ్రహించి దీనిని ఖరముగ గుడపాకమును జేసి అందు పైచూర్ణమును కలిపి 5 యవల పరిమితిని గుటికలు చేయవలెను. ఇవ్వి యగ్ని సంతప్తములైనవి యగుటచే తాలీసాది చూర్ణముకంటె మిక్కిలి లఘుగుణమును గలిగియుండును. ఆ చెప్పబడిన వ్యాధులలోనే దీనిని యుపయోగించవలెను.

(95) తాంబూలవల్లీ - తమలపాకులతీగె.

365. నాగవల్ల్యాది చూర్ణము

శ్లో॥ నాగవల్లీ బలా దూర్వా జాతీకోశఫలే మురా।
అపామార్గస్య బీజం చ కాకోళీ యుగళం తథా॥
కంకోలోశీర యష్ట్యాహ్వా వచా శ్చైతాని వర్ధయేత్।
వీర్యస్తంభకరం వృష్యం చూర్ణమేత ద్రసాయనం॥
(వై-ర-వీర్యస్తంభ.)

తమలపాకుతీగవేళ్లు, చిట్టాముట్టి, చాగదుంప, జాపత్రి, జాజికాయలు, మురయను గంధద్రవ్యము, ఉత్తరేణువిత్తులు, కాకోళి, క్షీరకాకోళి, తక్కోలాలు, వట్టివేరు, అతిమధురము, వస ఈ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది నాగవల్ల్యాదిచూర్ణ మనబడును. దీనిని ½ తులము మోతాదు చొప్పున పాలతో సేవించిన వీర్యస్తంభన మగును.

(96) త్రిపుసం - దోస.

366. త్రిపుసాది తైలము

శ్లో॥ త్రిపుసాక్షప్రియాళానాం తైలాని మధురైః సహ।
వసాం దత్వా యథా లాభం క్షీరే దశగుణే పచేత్।

స్నేహోత్తమ మిదం చాశు పర్యాగ్ధ్భగ్నప్రసాధనం ॥
పానాభ్యంజనవస్త్యేషు వస్తికర్మణి సేచనే ॥

(సు-భగ్న.)

దోసగింజలనుండి తీసిన తైలము $\frac{1}{4}$ ప్రస్థము, తాటికాయగింజలనుండి తీసిన తైలము $\frac{1}{4}$ ప్రస్థము, చారపప్పునుండి తీసిన తైలము $\frac{1}{4}$ ప్రస్థము, మాంసమునుండి గ్రహించిన తైలము $\frac{1}{4}$ ప్రస్థము, పాలు 10 ప్రస్థములు ఇటుల నొక పాత్రలో బోసి, అందు కాకోల్యాది గణ * ద్రవ్యములను ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా దంచి జలముతో నూరి సిద్ధముజేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్ట వలెను. ఇయ్యది త్రిపుసాది తైల మనబడును. దీనిని పాన నస్య అభ్యంజనవస్తి సేచనరూపముగ నుపయోగించిన విరిగిన యెముకలకు సంధానమగును.

367. త్రపుసబీజాది చూర్ణము

శ్లో॥ త్రపుసైర్వారుబీజాని కుముదం వృషకం బలా ।
పుష్కరాగస్య తు బీజాని పిబేద్ద్రాక్షారసేన తు ॥
ఏతేన మూత్రకృచ్ఛ్రాణి పైత్తికానితరాణి చ ।
అశ్మరీ శర్కరాం చైవ వస్తిశూలం చ శామ్యతి ॥

(గ-ని-మూత్రఘాత.)

దోసగింజలు, నక్కదోసగింజలు, తెల్లకలువదుంప, అడ్డసరపుచెక్క, పద్మబీజములు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇయ్యది త్రపుసబీజాదిచూర్ణ మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున ద్రాక్షపండ్లకషాయముతో సేవించవలెను. ఇందువలన పిత్తజమూత్రకృచ్ఛ్రములు, వాతకఫజ మూత్రకృచ్ఛ్రములు, అశ్మరి, శర్కర, వస్తిశూల ఇయ్యవి శమించును.
(97) త్రాయమాణా - కలుకారిగ.

---

* కాకోల్యాదిగణము - ఔషధవిజ్ఞానమున 4 వ అధ్యాయమున జూడనగును.

368. త్రాయమాణాది ఘృతము

శ్లో॥ జలే దశగుణే సాధ్యం త్రాయమాణా చతుష్పలం।
పంచభాగస్థితం పూతం కల్కైః సంయోజ్య కార్షికైః ॥
రోహిణీ కటుకా ముస్తా త్రాయమాణా దురాలభా।
కల్కైస్తామలకీ వీరా జీవన్తీ చందనోత్పలైః ॥
రసస్యామలకానాం చ క్షీరస్య చ ఘృతస్య చ।
పలాని పృథగష్టాష్టౌ దత్త్వా సమ్యగ్విపాచయేత్ ॥
పిత్తరక్తభవం గుల్మం వీసర్పం పైత్తికం జ్వరం।
హృద్రోగం కామలాం కుష్ఠం హన్యాదేతత్ ఘృతోత్తమం ॥

(చ-గుల్మ)

కలుకొరుగుపట్ట 4పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి40పలముల జలమునందువేసి 8 పలములు మిగులు వరకు కషాయముగాచివడియగట్టవలెను. పిమ్మట నీకషాయమునందు ఉసిరికపండ్ల రసము 8 పలములును, పాలు 8పలములును, ఘృతము 8 పలములును, కటుకరోహిణి, తుంగముస్తలు, కలుకొరుగుపట్ట, దురదగోండి వేళ్ళు, నేలయుసిరిక, పిల్లిపీచరవేళ్లు, జీవన్తి, మంచిగంధము, నల్లకలువదుంపలు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా దంచి జలముతోనూరి సిద్ధముజేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది త్రాయమాణాది ఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన పిత్తజ గుల్మము, రక్తజగుల్మము, విసర్పము, పిత్తజ జ్వరము, హృద్రోగము, కామిల, కుష్ఠము ఇయ్యవి శమించును.

369. త్రాయన్త్యాది కషాయము

శ్లో॥ త్రాయన్తీ త్రిఫలా నింబ కటుకా మధుకం సమం।
త్రివృత్పటోల మూలాభ్యాం చత్వారోంశాః పృథక్ పృథక్ ॥
మసూరా న్నిస్తుషా దష్టౌ తత్క్వాథః సఘృతో జయేత్।
... ... ॥

(వా-విసర్పచి)

కలుకాౢినుగ 1 భాగము, కరక్కాయలు 1 భాగము, తానికాయలు 1 భాగము, ఉసిరికపప్పు 1 భాగము, వేపచెక్క 1 భాగము, కటుకరోహిణి 1 భాగము, అతిమధురము 1 భాగము, తెగడవేరు 4 భాగములు, చేదుపొట్ల వేరు 4 భాగములు, పొట్టులేని చిరుసెనగలు 8 భాగములు ఇటుల గ్రహించి వీనిని మెత్తగా నలియగొట్టి యీ మొత్తమునకు 16 భాగముల జలమునందు ఆ చూర్ణమును జేర్చి 2 భాగములు మిగులువరకు కషాయముగాచి వడియగట్ట వలెను. ఇయ్యది త్రాయన్త్యాది కషాయమనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున కొంచెము ఘృతముజేర్చి పానము జేయవలెను. ఇందువలన విద్రధి, గుల్మము, విసర్పము, దాహము, మోహము, మదము, జ్వరము, తృష్ణ, మూర్ఛ ఛర్ది, హృద్రోగము, రక్తపిత్తము, కుష్ఠము, కామిల ఇయ్యవి శమించును.

370. త్రాయమాణాదిగణ క్వాథము

శ్లో॥ త్రాయమాణా చ మధుకం పిప్పలీమూల మేవచ ।
కిరాతతిక్తకం ముస్తం మధూకం సవిభీతకం ॥
సశర్కరం పీత మేత త్పిత్తజ్వరనిబర్హణం ॥

(చ-ద.జ్వర.)

కలుకాౢినుగపట్ట, అతిమధురము, మోడి, నేలవేము, తుంగముస్తలు, ఇప్పపువ్వు, తానికాయలు వీనిని సమాంశములుగ గ్రహించి కషాయవిధి ననుసరించి కషాయము గాచవలెను. పిమ్మట దీనిని వడియగట్టి అందు చక్కెర గలిపి 1 పలము మోతాదు చొప్పున సేవించిన పిత్తజ్వరము శమించును.

(98) తినిశః - నెమ్మిచెట్టు.

371. తినిశాది చూర్ణము

శ్లో॥ తినిశస్య చ బీజాని కర్కటాఖ్యా చ చూర్ణితా ।
... ...
సర్పి ర్మధుభ్యాం తే లేహ్యే కాసశ్వాసార్దితై ర్నరైః ॥

(సు-ఉ-శ్వాస.)

నెమ్మిబీజములు, కర్కాటకశృంగి వీటిని సమాంశములుగ గ్రహించి సిద్ధముజేసిన వీనిని మృదుచూర్ణమును $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున మధు ఘృతములతో జేర్చి సేవించిన కాసయు, శ్వాసయు శమించును,

(99) తిలః - నువ్వుచెట్టు.

372. తిలాదియోగము

శ్లో॥ ఐకధ్యం పలలం తైలం రూషికాయాః పయో గుడః ॥
ఛినత్తి విషమూలర్కం ఘనబృందమివానిలః ।

(వా-ఉ-మూషికాదివిష)

వేయించిన నువ్వులచూర్ణము, తిలతైలము, జిల్లేడుపాలు, బెల్లము వీనిని సమాంశములుగ గ్రహించి ఖల్వములో నూరి ముద్ద జేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున జలముతో సేవించిన పిచ్చికుక్క విషమువలన గలిగిన వికారము శమించును. విషదోషశోధనమగును.

373. తిలాష్టక లేపము

శ్లో॥ తిలకల్కః స లవణః ద్వే హరిద్రే త్రివృద్ఘృతం ।
మధుకం నింబపత్రం చ లేపః స్యాద్వ్రణశోధనః ॥

(భై-ర-వ్రణ)

నువ్వులకల్కము, సైంధవలవణము, పసపు, మ్రానుపసుపు, తెగడవేరు, అతిమధురము, వేపాకులు వీనిని సమాంశములుగ గ్రహించి, సైంధవాది ద్రవ్యములను మెత్తగా చూర్ణించి ఈ చూర్ణమును తిలకల్కమును నొకటిగా జేర్చి అందు ఘృతమును గలిపి వ్రణములకు లేపనముజేసిన వ్రణశోధనమగును.

374. తిలాదిలేహ్యము

శ్లో॥ తిలా భల్లాతకం పథ్యా గుడంచేతి సమాంశకం ।
దుర్నామ శ్వాస కాసఘ్నం ప్లీహ పాండు రుజాపహం ॥

(బ-రా-శ్లేష్మరోగ.)

నువ్వులు, శుద్ధిజేసిన నల్లజీడిగింజలు, కరక్కాయలు, వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించవలెను. పిమ్మట నీ చూర్ణమునకు ద్విగుణముగా బెల్లమును గ్రహించి లేహ్యపాకము జేసి యిందు పైచూర్ణమును గలిపి యుంచవలెను. ఇయ్యది తిలాదిలేహ్యమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన అర్శస్సు, శ్వాస, కాస, ప్లీహవృద్ధి, పాండు ఇయ్యవి శమించును.

375. తిలమూలాది చూర్ణము

శ్లో॥ తిలమూలం చ శిగ్రుం చ బ్రహ్మదండీయమూలకం ।
మధుయష్టీ త్రికటుకై ర్యుతం చూర్ణ ముపాసతే ॥
పుష్పరోధే వాతగుల్మే స్త్రీణాం సద్యస్సుఖావహం ॥
(వై-చిం-గుల్మ)

నువ్వుచెట్టువేరు, మునగవేరు, బ్రహ్మదండివేరు, అతిమధురము, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, వీటిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇయ్యది తిలమూలాదిచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున సేవించిన ఆర్తవరోధము, వాతగుల్మమును శమించును.

100. తింతిడీ - చింతచెట్టు.

376. ఆమ్లాది చూర్ణము

శ్లో॥ చతుర్ణాం ప్రస్థ మమ్లానాం త్ర్యూషణస్య పలత్రయం ।
లవణానాంచ చత్వారి శర్కరాయాః పలాష్టకం॥
సంచూర్ణ్య శాకసూపాన్న రాగాది ష్వవచారయేత్ ।
కాసాజీర్ణారుచి శ్వాస హృత్పాండ్వామయ శూలనుత్ ॥
(చ-గ్రహణి.)

చింతపండు, మాదీఫలపుకేసరములు, రేగుపండ్లు, పుల్లప్రబ్బలి, వీటిని ప్రత్యేకముగ $\frac{1}{4}$ ప్రస్థము చొప్పునను, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, వీటిని ప్రత్యేకముగ 1 పలము చొప్పునను, సాముద్రలవణము, సౌవర్చలవణము, సైంధవలవణము, బిడాలవణము వీటిని ప్రత్యేకముగ 1 పలము చొప్పునను, గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట 8 పలములు చక్కెరను గ్రహించి మెత్తగా చూర్ణించి పైచూర్ణముతో గలిపి యుంచవలెను. యియ్యది యమ్లాదిచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పునను శాకములందును, సూపములందును, అన్నమునందును, రాగాదులందును జేర్చుకొని సేవించవలెను. ఇందువలన కాసము, అజీర్ణము, అరుచి, శ్వాసము, హృద్రోగము, పాండు, శూల ఇయ్యవి శమించును.

377. తింతిడీ పానకము

శ్లో॥ భాగాస్తు పంచ చించాయాః ఖండస్యాపి చతుర్గుణాః ।
ధాన్యకార్ద్రకయో ర్భాగం చాతుర్జాతాగ్ధ భాగికం ॥
ద్విగుణం జల మేతేషాం ఏకపాత్రే విలోడితం।
పిహితం త ద్ధుగేన తతో వస్త్రపరిప్లుతం ।
విధినా ధూపితే పాత్రే కృత్వా కర్పూరవాసితం ।
నృపయోగ్య మిదం పానం భవే ద్వ్యక్త్యా సుయోజితం ॥

(భై-ర-అరోచక.)

చింతపండు 5 పలములు, కలకండ 20 పలములు, ధనియాలు ½ పలము, అల్లము ½ పలము, లవంగపట్ట ½ తులము, ఏలకులు ½ తులము, ఆకుపత్రి అర తులము, నాగకేసరములు అర తులము, జలము 53 పలములు ఇటుల గ్రహించి యందు చింతపండును జలములో పిసికి పిప్పిని తీసివేసి, అందు కలకండ చూర్ణమును గలిపి, ధనియాలు మున్నగు ద్రవ్యములను కొద్దిపాటి పెద్రవముతో మెత్తగా నూరి కల్కముజేసి దీని నందు జేర్చవలెను. పాలను వేరొకపాత్రలో గాచి వేడి వేడిగ నుండు ఆ పాలపాత్రతో నీద్రవపాత్రపై గప్పి కొంచెము కాలమటులనే యుంచవలెను. అనగా నీ ద్రవమునకు కొంచె ముష్ణత్వము గలుగు వరకటుల నుంచవలెను. అనగా నా ద్రవమునంతను బాగుగా మథించి దీనిని సుగంధద్రవ్యములచే ధూపితమైన వేరొక పాత్రలోనికి వస్త్రగాళితము జేసి అందు తగు మాత్రముగా పచ్చకర్పూర చూర్ణమును జేర్చి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది తింతిడీపానక మనబడును. దీనిని యథాయోగముగ సేవించిన అరుచి శమించును.

378. చించాది కషాయము

శ్లో॥ కాలలోహాశకలేన వాథవా తన్మలేన సహ తింత్రిణీదలైః।
క్వాథితాంబు సకలా వినాశయే ద్వృద్ధపాండుగద శోఫ కామిలాః ॥

(బ-రా-పాండు)

చింతాకు, లోహచూర్ణము (లేక) మండూరము వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా దంచి కషాయవిధి ననుసరించి పాకముజేసి వడియగట్టి

వలెను. ఇయ్యది చించాది కషాయమనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన దీర్ఘకాలజపాండువు, శోఫ, కామిల ఇయ్యవిశమించును.

379. లఘుచించాది లేహ్యము

శ్లో॥ చించాపత్రి తులా మర్ధతులాం కృష్ణలోహశకలానాం।
ద్విద్రోణేఽబుని విపచేత్ వసుభాగశిష్టే చ గుడపలాన్యత్రి॥
ప్రక్షిప్య పంచవింశతి మార్ద్రికశకలాని షోడశపలాని।
వృశ్చికవరదకరసం ప్రస్థం విపచ్యాం సాంద్రతరం తత్రి॥
త్రికటుక జీరకచూర్ణం చతుష్పలం చతుష్పలం తత్సమంచ మండూరం।
దత్వావతార్య ధాన్యే నిధాయ పక్షం యథానలం లీఢం॥
వినిహన్తి పాండు శోఫ గ్రహణీ మేహాన ప్లీహానాహాక్షా।
అయ మశ్విభ్యాం దిష్టో హ్యస్వ శ్చించాదిలేహ్యక స్సమ్యక్॥

(బ-రా-పాండు)

చింతాకు 100 పలములు, లోహచూర్ణము 50 పలములు వీనిని మెత్తగా దంచి 32 ప్రస్థముల జలమునందుజేసి 4 ప్రస్థములు మిగులువరకు కషాయముగాచి వడియగట్టవలెను. పిమ్మట నీకషాయమున 25 పలములు బెల్లమును, 16 పలములు అల్లపుముక్కలను (పైపొట్టు దీసి చిన్నచిన్నవిగా తరుగబడినవి), తేలుకొండియాకురసము 1 ప్రస్థమును జేర్చి లేహ్యపాకము జేయవలెను. శుంఠి 1 పలము, పిప్పళ్లు 1 పలము, మిరియాలు 1 పలము, జీలకర్ర 1 పలము, శుద్ధిజేసిన మండూరము 4 పలములు వీనిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితముజేసి యీ చూర్ణమును పైపాకములో జేర్చి, బాగుగా కలియగలిపి చల్లారబెట్టవలెను. పిమ్మట దీనిని వేరొకపాత్రలోనికి గ్రహించి దానిని దృఢముగా మూసి ధాన్యరాశియందు 15 దినములు కప్పియుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది లఘుచించాది లేహ్యమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన పాండు, శోఫ, గ్రహణి, ప్రమేహము, ప్లీహావృద్ధి, అనాహము ఇయ్యవి శమించును.

380. మహాచించాదిలేహ్యము

శ్లో॥ చించాపత్రతులార్ధ మాయసరజో వహ్నిస్తథే వార్ధ్రకం ।
తస్యార్ధం పృథగేత దర్ధముదితం దేవం చ పౌనర్నవం ॥
పాఠా సాయకపుంఖి ధాన్య కుటజ ద్రాక్షాః పృథక్ ప్రస్థకాః ।
చవ్య గ్రంథి దశాంఘ్రయశ్చ కుడవః క్వాథే తులాస్మిన్ గుడం ॥
చాంగేరీదళ మాతులుంగ రసయోః ప్రస్థం తథా పాచయేత్ ।
వేల్ల త్ర్యూషణ జీరకం త్రుటి శటీ త్వక్పత్రకం పాలికం ।
మండూరద్విపలాయసత్రిపలికే క్షౌద్రేణ యోజ్యాం తథా ॥
సేవ్యోయం చిరపాండుశోఫశమన శ్చించాదిలేహ్యో మహాన్ ॥

(బృ-రా-పాండు.)

చింతాకు 100 పలములు, లోహచూర్ణము 50 పలములు, చిత్రమూలము 50 పలములు, అల్లము 25 పలములు, దేవదారు 25 పలములు, తెల్లగలిజేరు వేళ్లు 25 పలములు, చిరుబొద్ది 1 ప్రస్థము, ములువెంపలి 1 ప్రస్థము, ధనియాలు 1 ప్రస్థము, కొండిశపాలపట్ట 1 ప్రస్థము, ద్రాక్ష 1 ప్రస్థము, చవ్యము 4 పలములు, మోడి 4 పలములు, దశమూలములు (ప్రత్యేకముగ) 4 పలములు ఇటుల గ్రహించి మెత్తగా దంచి 64 ప్రస్థముల జలమునందువేసి 16 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 100 పలములు బెల్లమును, 1 ప్రస్థము పులిచెంచలి స్వరసమును, 1 ప్రస్థము మాదీఫలరసమును జేర్చి లేహ్యపాకము జేయవలెను. వాయువిడంగాలు 1 పలము, శుంఠి 1 పలము, పిప్పళ్లు 1 పలము, మిరియాలు 1 పలము, జీలకఱ్ఱ 1 పలము, ఏలకులు 1 పలము, కచూరాలు 1 పలము, లవంగపట్ట 1 పలము, ఆకుపత్రి 1 పలము, శుద్ధిజేసిన మండూరము 2 పలములు వీనిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేసి ఈ చూర్ణమును, 3 పలములు లోహభస్మను ఆ పాకమునందు జేర్చి కలుపవలెను. అది చల్లబడిన పిమ్మట తగుమాత్రమందు తేనెగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది మహాచించాదిలేహ్య మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన చిరకాలజమగు పాండువు, శోఫయు శమించును.

381. తింత్రిణీ మండూరము

శ్లో॥ తింత్రిణీకణసంయుక్తం మండూరం యోజయేత్తతః।
పీత్వా చ హరతే శీఘ్రం శోథపాండుక్షయాదికం ॥

(బ-రా-శోథ.)

పిప్పలిచూర్ణము, శుద్ధమండూరచూర్ణము వీనిని సమాంశములుగ గ్రహించి, ఈ చూర్ణము మొత్తమునకు 16 భాగములు చింతాకురసమును అందు గలిపి ద్రవ మిగిరిపోవువరకు పక్వము జేయవలెను. ఇత్యాది తింత్రిణీమండూర మనబడును. దీనిని 10 యవలు మోతాదు చొప్పున చింతాకురసముతో సేవించిన శోథ, పాండు, క్షయము మున్నగునవి శీఘ్రముగా శమించును.

(101) త్రివృత్ - తెగడ.

382. త్రివృతాది తైలము

శ్లో॥ త్రివృద్దన్తీ హరిద్రార్కమూలం లోహాశ్వమారకౌ ।
విడంగసారం త్రిఫలా స్నుహ్యర్కపయసీ మధు ॥
మధూచ్ఛిష్టసమాయుక్తై స్తైల మేత ద్విపాచయేత్ ।
భగందరవినాశార్థ మేత ద్యోజ్యం విశేషతః ॥

(సు-భగందర.)

తెగడవేరు, నాగదన్తిమూలము, పసపు, జిల్లేడువేరు, లోహచూర్ణము, గన్నేరువేరు, వాయువిడంగములు, త్రిఫలములు, జెముడుపాలు, జిల్లేడుపాలు, తేనె, మైనము వీనిని ప్రత్యేకముగ అర పలము చొప్పున గ్రహించి యందలి తెగడవేరు మొదలు త్రిఫలములు వరకు గల ద్రవ్యములను మెత్తగా దంచి జలముతో నూరి కల్కము సిద్ధము జేయవలెను. పిమ్మట నొక పాత్రలో 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు జలమును, పైకల్కమును, జెముడు పాలను, జిల్లేడుపాలను, తేనెను జేర్చి మందాగ్నిచే తైలపాకము జేయవలెను. వేరొక పాత్రలో మైనమునుంచి అందు ఆ తైలమును వడియగట్టి బాగుగా కలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది త్రివృతాది తైల మన బడును. దీనిని అభ్యంగము జేసిన భగందరవ్రణములు శీఘ్రముగా శమించును.

383. త్రివృతాది మోదకము

శ్లో॥ త్రివృతా త్రిఫలా శ్యామా పిప్పలీ శర్కరా మధు।
మోదకః సన్నిపాతోర్ధ్వగరక్త శోఫ జ్వరాపహః॥
త్రివృత్సమసితా తద్వత్ పిప్పలీపాదసంయుతా॥

(వా-రక్తపిత్త.)

తెగడచూర్ణము 1 పలము, త్రిఫలాచూర్ణము 1 పలము, నల్లతెగడ చూర్ణము 1 పలము, పిప్పలీ చూర్ణము 1 తులము, చక్కెర చూర్ణము 1 పలము ఇటుల గ్రహించి ఖల్వమునందుంచి తగుమాత్రము తేనె జేర్చి మెత్తగా నూరవలెను. పిమ్మట నీ పిష్టమును 1 తులము పరిమితిని మోదకములు జేసి యుంచవలెను ఇటుల సిద్ధము జేయుబడినట్టిది త్రివృతాది మోదకమనబడును. ఒక్కొక్క మోదకము చొప్పున ప్రతినిత్యము సేవించుచుండిన సన్నిపాతజమగు ఊర్ధ్వగ రక్తపిత్తము, శోఫ, జ్వరమును శమించును.

384. త్రివృతాది ఘృతము

శ్లో॥ త్రివృతా మధుయష్ట్యంబు పయోధర యమానికాః।
శ్యామా విశాల మిశ్రేయా పిప్పలీ గిరిమల్లికాః॥
ఘృతప్రస్థం పయఃప్రస్థం దధ్యాఢక సమన్వితం।
శతావరీరసప్రస్థం సర్వైరేకత్ర సంపచేత్॥
త్రివృతాదిఘృతం చైతత్ అన్త్రజాన్ నిఖిలాన్ గదాన్।
... ... హన్తి నాస్త్యత్ర సంశయః॥

(భై-ర.వృద్ధి)

తెగడవేరు, అతిమధురము, కురువేరు, తుంగముస్తలు, ఓమము, నల్ల తెగడవేరు, నేలగుమ్ముడు, సోపు, పిప్పళ్లు, కొడిశపాలచెక్క వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి మెత్తగాదంచి జలముతో నూరి కల్కము జేయవలెను. పిమ్మట నొకపాత్రయందు 1 ప్రస్థము ఘృతమును, 1 ప్రస్థము పాలును, 4 ప్రస్థములు పెరుగును, 1 ప్రస్థము పిల్లిపీచరగడ్డల రసమును, పైని సిద్ధపరచిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది త్రివృతాఘృతమనబడును దీనిని

1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అన్త్రవృద్ధి, ప్రమేహము, శ్వాస, కుష్ఠము, అర్శస్సు, కామిల, హలీమకము, పాండువు, గలగండము, అర్బుదము, విద్రధి, వ్రణశోథ యిత్యాది శమించును.

385. బృహత్ శ్యామాఘృతము

శ్లో॥ శ్యామా వరా బలా పద్మం విదారీ నీలముత్పలం ।
అష్టవర్గశ్చ మధుక మశ్వగంధా శతావరీ ॥
అజమోదా హరిద్రే ద్వే మంజిష్ఠా చందనద్వయం ।
ద్రాక్షా ప్రసారిణీమూలం సవిశ్వా కటురోహిణీ ॥
ఏషాం కర్షమితై ర్భాగైః ఘృతప్రస్థం పచే ద్భిషక్ ।
శ్యామా శతావరీక్షూణాం విదార్యాః స్వరసం తథా ॥
ఛాగీపయశ్చ తత్తుల్యం దత్వా మందేన వహ్నినా ।
సిద్ధమేత ద్ఘృతం పాత్రే స్థాపయే దథ మృణ్మయే ॥
ప్రమేహాన్ తత్కృతాన్ వ్యాధీన్ .... ॥
నాశయే న్నాత్రసందేహః శ్యామాఘృత మిదం బృహత్ ।
బాలానాం పుష్టిజననం గర్భదోషహరం పరం ॥

(భై-ర. ప్రమేహపిటక)

నల్లతెగడవేరు, పిల్లిపీచరవేళ్లు, చిట్టాముట్టి, తామరదుంపలు, నేలగుమ్మిడి, నల్లకలువదుంపలు, అష్టవర్గద్రవ్యములు (ప్రత్యేకముగ), అతిమధురము, పెన్నేరు, పెద్దపిల్లిపీచరవేళ్లు, ఓమము, పసపు, మ్రానుపసపు, మంజిష్ఠ, మంచిగంధము, ఎర్రచందనము, ద్రాక్షపండ్లు, గొంతెమగోరువేళ్లు, శుంఠి, కటుకరోహిణి వీటిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి జలముతో నూరి కల్కము జేయవలెను. పిమ్మట నొకపాత్రయందు ఈ కల్కమును, 1 ప్రస్థము ఘృతమును, 1 ప్రస్థము నల్లతెగడ కషాయమును, 1 ప్రస్థము పిల్లిపీచరవేళ్ల రసమును, 1 ప్రస్థము చెరకురసమును, 1 ప్రస్థము నేలగుమ్మిడి స్వరసమును, 1 ప్రస్థము మేకపాలును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియకట్టవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టిది బృహచ్ఛ్యామాఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందు

వలన ప్రమేహము, ప్రమేహపిటిక, క్లైబ్యము, వాతరక్తము, శుక్రక్షయము, రక్తపిత్తము, హృద్రోగము, ధాతుశోష, గర్భదోషము, ఇయ్యవి శమించును. బాలురకు పుష్టిని గలిగించును.

386. అవిపత్తికర చూర్ణము

శ్లో॥ త్రికటు త్రిఫలా ముస్తం బిడంచైవ విడంగకం।
ఏలాపత్రం చ చూర్ణాని సమభాగాని కారయేత్ ॥
సర్వమేకీకృతం యావ ల్లవంగం తత్సమం భవేత్ ।
సర్వచూర్ణ ద్విగుణితం త్రివృచ్చూర్ణం ప్రదాపయేత్ ॥
సర్వమేకీకృతం యావ త్తావ చ్ఛర్కరయాన్వితం।
భోజనాదౌ తథా మధ్యే ఖాదే న్మాషాష్టకం శుభం ॥
అమ్లపిత్తం నిహన్త్యాశు ... ...
అవిపత్తికరం చూర్ణం అగస్త్యవిహితం శుభం ॥

(భై-ర.అమ్లపిత్త.)

శొంఠి 1 తులము, పిప్పళ్ళు 1 తులము, మిరియాలు 1 తులము, కరక్కాయలు 1 తులము, తానికాయలు 1 తులము, ఉసిరిక పప్పు 1 తులము, తుంగముస్తలు 1 తులము, బిడాలవణము 1 తులము, వాయువిడంగములు 1 తులము, ఏలకులు 1 తులము, ఆకుపత్రి 1 తులము, లవంగాలు 11 తులములు, నల్లతెగడ 44 తులములు, చక్కెర 66 తులములు, ఇటుల గ్రహించి, ఇందు చక్కెరను విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట చక్కెరను ప్రత్యేకముగా చూర్ణించి యీ రెండు చూర్ణముల నేకముగా గలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినదానిని "యవిపత్తికర చూర్ణ" మనబడును. దీనిని ½ తులము మోతాదు చొప్పున వేడినీళ్లతో సేవించవలెను. దీనిని భోజనమునకు ఆదిమధ్యములందు గూడా సేవింపవచ్చును. ఇందువలన అమ్లపిత్తము, మలమూత్రవిబంధము, అగ్నిమాంద్యముచే గలుగు వికారములు, ప్రమేహము, అర్శస్సు ఇయ్యవి శమించును.

387. త్రివృల్లేహ్యము

(ఆం-ఆ-ఫా-డా-రా.)

తెగడ చూర్ణము 6 పౌనులు, కరక్కాయ చూర్ణము 6 పౌనులు, శొంఠిచూర్ణము 6 పౌనులు, ద్రాక్ష 6 పౌనులు, రేలగుజ్జు 1 పౌను, కలకండ

50 పౌనులు, తేనె 25 పౌనులు, నెయ్యి 12 పౌనులు, ఏలకుల చూర్ణము 5 తులములు, పచ్చకర్పూర చూర్ణము 1½ తులము ఇటుల గ్రహించవలెను. తొలుత రేలగుజ్జును కొంచెము జలమునందు జేర్చి బాగుగా పిసికి వడియగట్టి ద్రవమును రసక్రియగా పాకముజేసి యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రయందు కలకండను వేసి అందు కొంచెము జలము జేర్చి లేహ్యపాకము జేసి అందు తెగడచూర్ణమును, శొంఠి చూర్ణమును, కరక్కాయల చూర్ణమును, ఘృతమును జేర్చి కలియబెట్టి యా పాత్రను పొయ్యిమీదనుండి క్రిందకు దింపవలెను. చల్లబడిన పిమ్మట నందు తేనెను, గింజలు దీసి శుభ్రపరచిన ద్రాక్షపండ్లను, రేలగుజ్జు రసక్రియను, ఏలకుల చూర్ణమును, పచ్చకర్పూర చూర్ణమును జేర్చి బాగుగా నన్నింటిని కలియగలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినది త్రివృల్లేహ్య మనబడును. అర తులము మొదలు 1 తులము వరకు మోతాదు చొప్పున ఉదయ సాయంత్రములందు వేడి పాలతో సేవించవలెను. దీనిచే అర్శస్సు, మలబంధము శమించును. సుకుమారులకు మృదువిరేచనకారిగ నుండును.

(102) తులసీ - తులసిచెట్టు.

388. సురసాది ఘృతము

శ్లో॥ సురసా దేవకాష్ఠం చ త్రికటుత్రిఫలే తథా ।
లవణా న్యథ సర్వాణి విడంగా న్యథ చిత్రకం ॥
చవికా పిప్పలీమూలం గుగ్గులు ర్హపుషా వచా ।
యవాగ్రజం చ పాఠా చ శట్యేలా వృద్ధదారుకం ॥
కల్కైశ్చ కార్షికై రేభిః ఘృతప్రస్థం విపాచయేత్ ।
దశమూలకషాయేణ ధాన్యయూషద్రవేణ చ ॥
దధిమస్తుసమాయుక్తం ప్రస్థం ప్రస్థం పృథక్ పృథక్ ।
పక్వం స్యా దుద్ధృతం కల్కాత్ పిబేత్కర్షత్రయం హవిః ॥
శ్లీపదం కఫవాతోత్థం హన్యా దేవ న సంశయః ।
... ... ॥

(భై.ర.శ్లీపద.)

తులసి (సమూలము), దేవదారు, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, కర క్కాయలు, తానికాయలు, ఉసిరికపప్పు, సాముద్రలవణము, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, కాచలవణము, వాయువిడంగములు, చిత్రమూలము, చవ్యము, మోడి, శోధితగుగ్గులు, బోడతరము, వస, యవక్షారము, చిరుబొద్ది, కచోరాలు, ఏలకులు, వృద్ధదారుకబీజములు, వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా నలచి జలముతో నూరి కల్కము సిద్ధము జేయవలెను. పిమ్మట నొకపాత్రలో పైకల్కమును, 1 ప్రస్థము ఘృతమును, 1 ప్రస్థము దశమూలకషాయమును, 1 ప్రస్థము కాంజికమును, 1 ప్రస్థము పెరుగుమీది తేటను జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియ గట్టవలెను ఇటుల సిద్ధము జేయబడినట్టిది మరిసాది ఘృతము లేక, సౌకేశ్వర ఘృతము అని చెప్పబడును. దీనిని 1 తులము మొదలు 3 తులములవరకు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్త శ్లీపదములును, అపచి, గండమాల, అన్త్రవృద్ధి, అర్బుదము, గ్రహణి, శోఫ, అర్శస్సు, క్రిమి ఇత్యాది శమించును. జాతరాగ్ని వృద్ధిపొందును. హృదయమునకు హితమగును.

389. అర్జకాదివటి

శ్లో॥ మూల మర్జకశంఖిన్యోః నిర్గుండీ కేశరాజయోః ।
జాతీఫలం దేవపుష్పం విడంగం గజపిప్పలీం ॥
చాతుర్జాతం తుగాక్షీరీం అనన్తాం ముశలీం వరీం ।
విదారీం గోక్షురం బీజం చాభ్రాతోయేన మర్దయేత్ ॥
మాషమాణాం వటీం కృత్వా సురామండేన యోజయేత్ ।
వీర్య స్తంభకరీ వృష్యా వటికేయం ప్రకీర్తితా ॥

(భై-ర-వీర్య స్తంభ.)

అడవితులసివేరు, రుద్రజటవేరు, వావిలివేరు, గుంటకలగరవేరు, జాజికాయలు, లవంగాలు, వాయువిడంగాలు, గజపిప్పలి, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, వెదురుప్పు, నల్లసుగంధిపాల, నేలతాడిగడ్డలు, పిల్లిపీచరగడ్డలు, నేలగుమ్మడి, పల్లేరుకాయలు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా మార్దించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణమును

ఖల్వముననుంచి తుమ్మపట్ట కషాయముతో మూడు దినములు మర్దించి మాష ప్రమాణమున మాత్రిలజేసి ఛాయాశుష్కము చేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది అగకాదివటి యనబడును. దీనిని ఒక్కొక్కవటిచే మోతాదు చొప్పున కల్లుతేటతో సేవింపవలెను. ఇందువలన వీర్యస్తంభనమగును. సద్యః శుక్రము గలుగును.

390. ఆరణ్యతులస్యాది క్వాథము

శ్లో॥ ఆరణ్యతులసీ శుంఠీ విష్ణుక్రాంతా చ పద్మకీ ।
బలాక్వాథః కణాయుక్తః శీతజ్వరనివారకః ॥

(వై-చిం-జ్వ.)

అడవితులసి, శుంఠి, విష్ణుక్రాంత, తామరగడ్డలు, చిట్టాముట్టి వీని సమభాగములుగ గ్రహించి కషాయవిధి ననుసరించి కషాయమును పాకము చేయవలెను. ఇయ్యది యారణ్యతులస్యాది క్వాథ మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున కొద్దిగ పిప్పలి చూర్ణమును జేర్చి సేవించిన శీతజ్వరము శమించును.

391. సురసాదిక్వాథము

(వా-సూ-అ.15)

సురసాదిగణద్రవ్యములను * సమాంశములుగ గ్రహించి కషాయవిధి ననుసరించి కషాయమును పాకము జేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన కఫము, మేదస్సు, క్రిమి, ప్రతిశ్యాయము, అరుచి, శ్వాస, కాస ఇయ్యవి శమించును. క్షాళనము జేసిన వ్రణశోధనమగును.

(103) తువరకః - నీరుడు చెట్టు.

392. తువరాస్థివటకము

శ్లో॥ పథ్యా సేంద్రియవా సకింశుకఫలా పాకం తథా౽వ రక్తికీ
వ్యాధిఘ్నేన తు యోజితా హుతభుజా సారుష్కరా వాకుచీ ।

* సురసాదిగణద్రవ్యములు - ఔషధవిజ్ఞానమున 5 వ అధ్యాయమును జూడవలెను.

తద్వచ్చ కృమిశత్రుశ్చాభ్యుపగతా హ్యేకైకవృద్ధా నిమాః ।
గోమూత్రేణ విమర్ద్య తుల్యతువరాన్ కుష్ఠే వటాన్ భక్షయేత్ ॥
... ...

(గ-ని-కుష్ఠ.)

కరక్కాయలు 1 భాగము, కొడిశపాలగింజలు 2 భాగములు, మోదుగ విత్తులు 3 భాగములు, నలిదడ 4 భాగములు, రేలగుజ్జు 5 భాగములు, చిత్రిమూలము 6 భాగములు, బావంచాలు 7 భాగములు, వాయువిడంగాలు 8 భాగములు, నీరుడువిత్తులు 39 భాగములు ఇటుల గ్రహించి, వీనిని మెత్తగా చూర్ణించి, యీ చూర్ణమును ఖల్వమునందు గోమూత్రముతో నేడు దినములు మర్దించి 5 యవల పరిమితిని వటకములను జేసి ఛాయాశుష్కము చేయవలెను. ఇటుల జేయబడినట్టిది తువరాదివటక మనబడును. వీనిని ఒక్కొక్క వటికనే మోతాదు చొప్పున సేవింపవలెను. ఇందువలన సమస్త కుష్ఠములును శమించును. వర్ణము గలుగును.

393. తువరకాది లేపము

(అం-అ-ఫా-ఔ-యో.)

బావంచాలు 1 భాగము, నీరుడువిత్తులు 1 భాగము, రాక్షసిబొగ్గు 1 భాగము, హారతికర్పూరము ¼ భాగము, వస 1 భాగము, మైనము 2 భాగములు ఇటుల గ్రహించి తొలుత వసను, నీరుడు విత్తులను ప్రత్యేకముగా భర్జనజేసి వానిని మెత్తగా చూర్ణించి యుంచవలెను. రాక్షసి బొగ్గును, బావంచాలనుగూడా ప్రత్యేకముగా చూర్ణించి యుంచవలెను. పిమ్మట మైనమును కరగించి అందు ఒక్కొక్క చూర్ణమునే గలుపుచు నూరుచుండవలెను. కడపట హారతికర్పూరమునుగూడ చూర్ణించి, అందుజేర్చి బాగుగా నూరి యుంచవలెను. దీనిని బాహ్యముగ లేపనముజేసిన శ్విత్రకుష్ఠము వ్యంగము, దద్రుకుష్ఠము, పామాకుష్ఠము, కండు మున్నగునవి శమించును.

(104) దాడిమః - దానిమ్మచెట్టు.

394. దాడిమాష్టకచూర్ణము

శ్లో॥ కర్షోన్మితా తవక్షీరీ చాతుర్జాతం ద్వికార్షికం ।
యవానీ ధాన్యకాజాజీ గ్రంథి వ్యోషం పలాంశకం ॥

ఫలాని దాడిమా దష్టౌ సితాయాః శైచ్ఛికతః కృతః ।
చూర్ణః కపిత్థాష్టకవ చ్చాగ్న్యో ఽయం దాడిమాష్టకః ॥
(వా. అతీసా.)

దాల్చినచెక్క 1 తులము, లవంగపట్ట 2 తులములు, ఏలకులు 2 తులములు, ఆకుపత్రి 2 తులములు, నాగకేసరములు 2 తులములు, ఓమము 1 పలము, ధనియాలు 1 పలము, జీలకఱ్ఱ 1 పలము, మోడి 1 పలము, శుంఠి 1 పలము, పిప్పళ్లు 1 పలము, మిరియాలు 1 పలము, దానిమ్మకాయ బెరడు 8 పలములు, పంచదార 3 పలములు ఇట్టుల గ్రహించి వీనిని మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేయవలెను. ఇయ్యది దాడిమాష్టక చూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అతీసారము, గ్రహణి, క్షయము, గుల్మము, ఉదరము, కాస, శ్వాస, అగ్నిమాంద్యము, అర్శస్సు, పీనసము, అరుచి యివి శమించును.

395. దాడిమాది ఘృతము

శ్లో॥ దాడిమాత్ కుడబో ధాన్యాత్ కుడవార్ధం పలం పలం ।
చిత్రకాత్ శృంగబేరాచ్చ పిప్పల్యర్ధపలం చ తైః ॥
కల్కైస్తైః వింశతిపలం ఘృతస్య సలిలాఢకే।
సిద్ధం హృత్పాండుగుల్మార్శః.............. ॥
(వా. పాండు.)

దానిమ్మకాయ బెరడు 4 పలములు, ధనియాలు 2 పలములు, చిత్రమూలము 1 పలము, శుంఠి 1 పలము, పిప్పళ్ళు అర పలము ఇట్టుల గ్రహించి, వీనిని కల్కముగా జేయవలెను. పిమ్మట నొక పాత్రలో నీ కల్కమును, 20 పలములు ఘృతమును, 4 ప్రస్థములు జలమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇట్టుల సిద్ధము జేయబడినట్టిది దాడిమాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన పాండువ్యాధి, గుల్మము, అర్శస్సు, ప్లీహావృద్ధి, శ్వాస, కాస శమించును. జాఠరాగ్ని వృద్ధి నొందును. మూత్రకోశమున కనులోమనము గలుగును. సుఖప్రసవ మగును. వంధ్యాత్వము బోవును.

396. దాడిమాది తైలము

శ్లో॥ దాడిమత్వ గ్జలం ధాన్యం వత్సకస్య త్వచ స్తథా ।
ప్రత్యేక మాఢకం గ్రాహ్యం జలద్రోణే పచేత్ పృథక్ ॥
చతుర్భాగావశిష్టం తు తక్ర మాఢకసమ్మితం ।
పచే త్తైలాఢకే ధీమాన్ గర్భం దత్వా భిషగ్వరః ॥
త్రికటు త్రిఫలా ముస్తం చవ్య జీరక సైంధవం ।
చాతుర్జాతం మధురికా మాంసీ చ దేవపుష్పకం ॥
జాతీకోశఫలే ధాన్యం యమాన్యౌ వాలకం తథా ।
కంచటాతివిషా ఛేకీ శృంగాటం బృహతీద్వయం ॥
ఆమ్రజంబూత్వచః పర్ణ్యౌ సమంగేంద్రయవం వరీ ।
ధాతకీ ఓల్వమోచం చ ముశలీ వత్సకం బలా ॥
శ్వదంష్ట్రా లోధ్ర పాఠాశ్చ కాష్ఠం ఖాదిరమేవ చ ।
అమృతా శాల్మలీత్వక్చ సర్వ మర్ధపలాన్వితం ॥
పిష్ట్వా తండులతోయేన సాధయేన్మృదునాగ్నినా ।
గ్రహణీం హన్తి దుర్వారాం ప్రమేహానపి వింశతిం ॥
అర్శాంసి షడ్విధాన్యేవ నాశయే న్నాత్ర సంశయః ॥

(భై-ర-గ్రహణీ.)

దానిమ్మకాయబెరడు 4 ప్రస్థములు, కురువేరు 4 ప్రస్థములు, ధనియాలు 4 ప్రస్థములు, కొడిశపాలపట్ట 4 ప్రస్థములు ఇటుల గ్రహించి వీనిని నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి నాల్గవభాగము మిగులునట్లు గాచి వేరొక పాత్రలోనికి వడియగట్టవలెను. అందు 4 ప్రస్థములు తక్రమును, 4 ప్రస్థములు తిలతైలమును జేర్చవలెను. మరియు, త్రికటుకములు (ప్రత్యేకముగ), త్రిఫలములు (ప్రత్యేకముగ), తుంగముస్తలు, చవ్యము, జీలకర్ర్ర, సైంధవలవణము, చాతుర్జాతకములు (ప్రత్యేకముగ), చాగదుంప, జటామాంసి, లవంగము, జాజికాయలు, జాపత్రి, ధనియాలు, ఓమము, అడవియోమము, కురువేరు, గజపిప్పలి, అతివస, సవృతియాకు, పెద్దతుంగముస్తలు, వాకుడు, పెద్దములకవేరు, మామిడిచెక్క, నేరేడుచెక్క, కోలపొన్న, ముయ్యాకుపొన్న, మంజిష్ఠ, కొడిశపాలవిత్తులు, పిల్లిపీచరవేళ్లు, ఆరెప్రువ్వు,

మాకేడుపిండెలు, బూరుగబంక, నేలతాడిగడ్డలు, కొడిశపాలపట్ట, చిట్టాముట్టి, పల్లేరుకాయలు, లొద్దుగపట్ట, చిరుబొద్ది, గుండ్రిచెక్క, తిప్పతీగె, బూరుగపట్ట, వీనిని ప్రత్యేకముగా అరపలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి పెయ్యాప్రకడుగుతో నూరి కల్కముజేసి దీనిని గూడ పై తైలముతో జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది దాడిమాది తైల మనబడును. దీనిని యథామాత్రగ సేవించిన గ్రహణి, ప్రమేహము, అర్శస్సును శమించును.

397. దాడిమాది ఘృతము (రెండవది)

శ్లో॥ దాడిమస్య తు బీజాని క్రిమిఘ్నస్యచ తండులాః ।
రజనీ చవికాజాజీ త్రిఫలా నాగరం కణా ॥

త్రికంటకస్య బీజాని యవానీ ధాన్యకం తథా ।
వృక్షామ్లం చపలా కోలం సింధూద్భవసమాయుతం ॥

కల్కైరక్షసమై రేభి ర్ఘృతప్రస్థం విపాచయేత్ ।
పానే భోజ్యే చ దాతవ్యం సర్వర్తుషు చ మాత్రయా ॥

ప్రమేహాన్ వింశతివిధాన్................ ॥
దాడిమాద్యం ఘృతం నామ్నా అశ్విభ్యాం నిర్మితం పురా ॥

(భై-ర-ప్రమేహ.)

దానిమ్మగింజలు, వాయువిడంగాలు, పసుపు, చవ్యము, జీలకర్ర, త్రిఫలములు (ప్రత్యేకముగ), శుంఠి, పిప్పళ్లు, పల్లేరుకాయలు, ఓమము, ధనియాలు, చింతపండు, కరక్కాయలు, రేగుపండ్లు, సైంధవలవణము వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కముగా నూరవలెను పిమ్మట నీ కల్కమును, 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు జలమును గలిపి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది దాడిమాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన ప్రమేహములు, విబంధము, ఆనాహము, శూల, కామిల, గుల్మము ఇయ్యవి శమించును.

౩౬౪. బృహద్దాడిమాది ఘృతము

శ్లో॥ చతుష్షష్టిపలం పక్వదాడిమస్య సుకుట్టితం ।
చతుర్గుణాం జలం దత్వా చతుర్భాగావశేషితం ॥
క్వాథేన వస్త్రపూతేన ఘృతప్రస్థం విపాచయేత్ ।
దాడిమం చవికాజాజ్యౌ క్రిమిఘ్నం రజనీద్వయం ॥
ద్రాక్షా ఖర్జూర ముంజాత ముత్పలం గజపిప్పలీ ।
అజమోదా మహాదేవికా కాకోలీ నాగరం వచా ॥
దేవాహ్వా చవికా కుష్ఠం కాశ్మరీ మధుయష్టికా ।
శ్యామేంద్రవారుణీ మూర్వా శుభా శృంగీ ధనీయకం ॥
కులుత్థం చ మహామేదా నింబంచ బృహతీద్వయం ।
దండోత్పలం వరా వాసా సప్తలా సింధువారకం ॥
కల్కై రేషాం యుక్తియోగాత్ గ్రాహ్యో హి పరిభాషయా ।
ప్రమేహం వాతికం హన్తి పైత్తికం శ్లైష్మికం తథా ॥

... ...

దాడిమాద్య మిదం సర్వప్రమేహాణాం నిషూదనం ।
అశ్విభ్యాం నిర్మితం హ్యేతత్ ప్రమేహకరికేసరీ ॥

(భై-ర-ప్రమేహ.)

బాగుగాపండిన దానిమ్మపండ్లు 64 పలములు గ్రహించి, వీనిని మెత్తగ నలియగొట్టి 256 పలముల జలమునందువేసి 64 పలములు మిగులునటుల గాచి వడియగట్టవలెను. పిమ్మట నిందు 1 ప్రస్థము ఘృతమును, దానిమ్మగింజలు, చవ్యము, జీలకర్ర, వాయువిడంగాలు, పసుపు, మ్రానుపసుపు, ద్రాక్ష, ఖర్జూరపుకాయలు, తాటిగుజ్జు, నల్లకలువదుంప, గజపిప్పలి, ఓమము, పెద్దవేపచెక్క, కాకోలి. శుంఠి, దేవదారు, మోడి, చంగల్వకోష్ఠు, పెద్ద గుమ్మిడివేరు, అతిమధురము, నల్లతెగడవేరు, చేదుపుచ్చవేరు, చాగదుంప, వెదురుప్పు, కర్కాటకశృంగి, ధనియాలు, ఉలవలు, మహామేద, వేపచెక్క, వాకుడు, పెద్దములకవేరు, సహదేవివేరు, త్రిఫలములు (ప్రత్యేకముగ), అడ్డసరపువేరు, సప్తల (స్నుహీభేదము), వావిలి వీనిని ప్రత్యేకముగ అర తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి, జలముతో నూరి సిద్ధము జేసిన

కల్కములను జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టిది బృహద్దాడిమాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్త ప్రమేహములు, హృదయశూల, వస్తిశూల, మూత్రాఘాతము, హిక్క, శ్వాస, కాస, రాజయక్ష్మ, స్వరక్షయము, ఉరోరోగము, రక్తపిత్తము, అరుచి, మున్నగు వ్యాధులు శమించును.

399. మహాదాడిమాది ఘృతము

శ్లో॥ దాడిమస్య ఫలం ప్రస్థం ప్రస్థం చ యవతండులం ।
కులుత్థప్రస్థ మాదాయ ఘృతప్రస్థం విపాచయేత్ ॥
శతావరీరసప్రస్థం గవ్యదుగ్ధం చ తత్సమం ।
కల్కైః సార్ధం పిప ద్రాక్షా ఖర్జూరం త్రిఫలా తథా ॥
రేణుకా చాష్టవర్గశ్చ దేవదారు నిశాద్వయం ।
జింగీ కుష్ఠక మేలాచ విదార్యతిబలా తథా ॥
శిలా త్వచ ముశీరంచ శుద్ధం కృష్ణాభ్రచూర్ణకం ॥
ప్రమేహా న్వింశతిం హన్తి శ్లేష్మజాన్ సన్నిపాతజాన్ ॥
బృంహణం చ విశేషేణ సర్వమేహహరం పరం ।
అశ్విభ్యాం నిర్మితం సిద్ధం దాడిమాద్య మిదం మహత్ ॥
(భై-ర. ప్రమేహ.)

బాగుగా పండిన దానిమ్మపండ్లు 1 ప్రస్థము, యవధాన్యములోని బియ్యము 1 ప్రస్థము, ఉలవలు 1 ప్రస్థము, వీనిని ప్రత్యేక ప్రత్యేకముగ గ్రహించి, నలియగొట్టి ప్రత్యేక ప్రత్యేకముగ 8 ప్రస్థముల జలమునందు వేసి రెండు రెండు ప్రస్థములు మిగులునట్లు కషాయములను సిద్ధము జేయవలెను. పిమ్మట వీని నొక పాత్రలో బోసి అందు 1 ప్రస్థము ఘృతమును, 1 ప్రస్థము పిల్లిపీచరవేళ్ళ రసమును, 1 ప్రస్థము ఆవుపాలను జేర్చవలెను. మరియు, ద్రాక్ష, ఖర్జూరపుకాయలు, త్రిఫలములు (ప్రత్యేకముగ), రేణుకలు, అష్టవర్గద్రవ్యములు, * దేవదారు, పసుపు, మానుపసపు, మంజిష్ఠ, చంగల్వకోష్ఠు, ఏలకులు, నేలగుమ్మిడి, అతిబల, శుద్ధగోమూత్రశిలాజిత్తు, లవంగపట్ట,

* అష్టవర్గద్రవ్యములు - ఔషధవిజ్ఞానమున 2-వ అధ్యాయమున జూడనగును.

వట్టివేరు, శుద్ధకృష్ణాభ్రకచూర్ణము వీనిని ప్రత్యేకముగ ఒకటిన్నర తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి జలముతో నూరి సిద్ధము చేయబడిన కల్కమును గూడ పైవానిలో జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియ గట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది మహాదాడిమాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవింపవలెను. ఇందువలన సమస్త ప్రమేహములను శమించును. బృంహణమగును.

400. దాడిమాది వటిక

శ్లో॥ శుంఠీ జాతీఫలం చాహి ఫేనకం ద్విగుణం భవేత్ ।
అపక్వం దాడిమీబీజం సర్వతుల్యం ప్రదాపయేత్ ॥
అపక్వదాడిమీబీజకోశే క్షిప్త్వా మృదం లిపేత్ ।
పుటపాకవిధానేన పక్త్వా కోశసమన్వితం ॥
పిష్ట్వా కల్కం విధాయాథ గుటికాః సంప్రకల్పయేత్ ।
బదరాపిప్రమాణేన తక్రేణ సహ పాయయేత్ ॥
పక్వాతీసారశమనీ దాడిమీవటికా మతా ॥

(వై-చిం-అతీసార.)

శుంఠి 1 భాగము, జాజికాయలు 1 భాగము, నల్లమందు 4 భాగములు, లేతదానిమ్మకాయగింజలు 6 భాగములు ఇటుల గ్రహించి, వీనిని మెత్తగానూరి ముద్ద జేయవలెను. పిమ్మట నొక లేతదానిమ్మకాయకు రంధ్రము జేసి, అందుండి గింజలను యుక్తిగా పైకి తొలగించి, అందుపైని సిద్ధపరచిన ద్రవ్యకల్కమును పూరించి, ఆ కాయకుపైన మన్నుబూసిన గుడ్డను దళసరిగ చుట్టబెట్టి పుటపాకవిధానమున పాకము జేయవలెను. అటుపిమ్మట పైనుండు కాలిన మన్నును తొలగించి పక్వమైయున్న ఆ దానిమ్మకాయను కల్కముతో గూడ ఖల్వమునందుంచి మెత్తగా నూరి రేగుగింజ ప్రమాణముప వటకములను జేయవలెను. ఒక్కొక్క వటకమునే మోతాదు చొప్పున తక్రానుపానముతో సేవించిన పక్వాతిసారము శమించును.

401. దాడిమాది పానకము

(ఆం-ఆ ఫా-ఔ-

బాగుగా పండిన దానిమ్మపండులోని గింజలను గ్రహించి వీనిని గ గ్రహించుటకు కావలసినంత జలముతో జేర్చి, బాగుగా పిసకవలెను. పి నీ ద్రవమును వేరొక పాత్రలోనికి వడియగట్టి అందు ఆ ద్రవముయొక్క తికి సగభాగ ముండునంత చక్కెర జేర్చి తీగెపాకముగా పాకము జేసి పరచవలెను. ఇయ్యది దాడిమాదిపానక మనబడును. దీనిని ½ ఔన్సు మో చొప్పున రెట్టింపు జలముతో చేర్చి సేవించిన తృష్ణ, దాహము, అతిసార పిత్తవికారములు, మున్నగునవి శమించును. హృదయమునకు మిగుల ముగా నుండును.

(105) ద్రాక్షా - ద్రాక్షపండు.

402. మృద్వీకాది చూర్ణము

శ్లో॥ మృద్వీక కటుకా వ్యోషం దార్వీ త్వక్ త్రిఫలా ఘనం ।
మూర్ఛితం ఘృతమండేన కంఠరోగేషు ధారయేత్ ॥

(చ-త్రిమర్మీయ

ద్రాక్షపండ్లు, కటుకరోహిణి, త్రికటుకములు (ప్రత్యేకముగ), మ్రానుపసుపు, త్రిఫలములు (ప్రత్యేకముగ), తుంగముస్తలు వీనిని సమాంశములు గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేయవలెను. ఇయ్యది మృద్వీకాదిచూర్ణ మనబడును. దీనిని ¼ తులము మోతాదు చొప్పున నెయ్యిమీది తేటతో జేర్చి గుటికవలె జేసి ముఖమునందు ధరించినచో కంఠరోగములు శమించును.

403. ద్రాక్షాది ఘృతము

శ్లో॥ ద్రాక్షా మధూకం ఖర్జూరం విదారీ సశతావరీ ।
పరూషకాణి త్రిఫలా తత్క్వాథే పాచయేత్ ఘృతం ॥
క్షీరేక్షుధాత్రీనిర్యాసే ప్రాణదాకల్కసంయుతం ।
తచ్ఛీతం శర్కరాక్షౌద్రపాదికం పూర్వవద్గుణైః ॥

(వా-విద్రధి.

ద్రాక్షపండ్లు, ఇప్పపువ్వు, ఖర్జూరపుకాయలు, నేలగుమ్మిడి, పిల్లిపీచర వేళ్ళు, చిట్టీతపండ్లు, త్రిఫలములు వీనిని సమాంశముగ గ్రహించి, మెత్తగా దంచి నాలుగురెట్లు జలములో వేసి నాల్గవభాగము మిగులునట్లు గాచవలెను. ఇటుల సిద్ధము జేయబడిన కషాయము 1 భాగము, ఘృతము 1 భాగము, పాలు 1 భాగము, చెరకురసము 1 భాగము, ఉసిరికపండ్లరసము 1 భాగము, కాకోల్యాదులకల్కము 1/4 భాగము ఇటుల వీనినన్నింటిని ఏకముజేసి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇది చల్లబడిన పిమ్మట నిందు 1/4 చక్కెరచూర్ణమును, 1/4 తేనెను జేర్చి మథించి యుంచవలెను. ఇయ్యది ద్రాక్షాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన విద్రధి, గుల్మము, విసర్పము, దాహము, మోహము, మదము, జ్వరము, తృష్ణ, మూర్ఛ, ఛర్ది, హృద్రోగము, రక్తపిత్తము, కుష్ఠము, కామిల ఇత్యాది శమించును.

404. ద్రాక్షాదిలేహము

శ్లో॥ ద్రాక్షాప్రస్థం కణాప్రస్థం శర్కరార్ధతులాం తథా।
ద్విపలం మధుకం శుంఠీ త్వక్క్షీరీం చ విచూర్ణితం॥
ధాత్రీఫలరసే ద్రోణే తత్ క్షిప్త్వా లేహవత్పచేత్।
శీతాన్మధుప్రస్థయుతాత్ లిహ్యాత్ పాణితలం తతః॥
హలీమకం పాండురోగం కామలాం చ నియచ్ఛతి॥

(వా-పాండు.)

ద్రాక్షపండ్లు (గింజలు దీసి శుభ్రపరచబడినవి) 1 ప్రస్థము, పిప్పలిచూర్ణము 1 ప్రస్థము, చక్కెర 50 పలములు, అతిమధురచూర్ణము 2 పలములు, శుంఠిచూర్ణము 2 పలములు, వెదురుప్పుచూర్ణము 2 పలములు ఇటుల గ్రహించి వీనిని 16 ప్రస్థముల ఉసిరికపండ్ల రసమున జేర్చి మందాగ్నిచే లేహ్యపాకము జేయవలెను. ఇది చల్లబడిన పిమ్మట నిందు 1 ప్రస్థము తేనె జేర్చి బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది ద్రాక్షాదిలేహ మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన హలీమకము, పాండురోగము, కామిలయు శమించును.

405. దాడిమాదిఫాంట కషాయము

శ్లో॥ దాడిమం మధూక మధుకం లోధ్ర కాశ్మర్య సారిబాః।
ముస్తామలక హ్రీబేర పద్మకేసర పద్మకం॥
మృణాల చందనోశీర నీలోత్పల పరూషకం,
ఫాంటో (హిమోవా) దాడిమాది ర్జాతీకుసుమవాసితః॥
యుక్తో మధుసితాలాజైః జయత్యనిలపిత్తజం।
జ్వరం మదాత్యయం.....................॥

(వా_జ్వ.)

దానిమ్మపండ్లు, ఇప్పపువ్వు, అతిమధురము, లొద్దుగపట్ట, పెద్దగుమ్ముడి వేరు, సుగంధిపాల, తుంగముస్తలు, ఉసిరికపప్పు, కురువేరు, పద్మకేసరములు, పద్మకాష్ఠము, తామరతూండ్లు, మంచిగంధము, వట్టివేళ్ళు, నల్లకలువదుంపలు, చిట్టీతపండ్లు వీనిని సమభాగములుగ గ్రహించి మెత్తగా దంచి, ఒకపాత్రలో వేసి అందు ఈ ద్రవ్య సముదాయముయొక్క పరిమితికి నాలుగురెట్లుండు నట్లు బాగుగా మరిగిన జలమును పోసి, పైని మూసి యది చల్లబడువరకు నటులనే యుంచవలెను. పిమ్మటదానిని వేరొక పాత్రలోనికి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది దాడిమాదిఫాంటకషాయ మనబడును. ఇందు తగుమాత్రముగ తేనెను, చక్కెరను, పేలాలపిండిని జేర్చి బాగుగా కలియ గలిపి అందు జాజిమల్లిపువ్వులను కొద్దిగా జేర్చి కొంచెము కాలము మూసి యుంచవలెను. పిమ్మట 2 పలముల మోతాదు చొప్పున సేవించవలెను. ఇందు వలన వాతపిత్తజ జ్వరములు, మదాత్యయము, ఛర్ది, మూర్ఛ, దాహము, శ్రమ, భ్రమ, ఊర్ధ్వగరక్తపిత్తము, తృష్ణ, కామిల ఇయ్యవి శమించును.

406. దాడిమాష్టకము

శ్లో॥ దాడిమాత్తులార్ధం ద్వేద్రోణే జలస్య విపచేత్ సుధీః।
పాదశేషే కషాయే చ పూతే శీతే వినిక్షిపేత్॥
గుడస్య ద్వితులాం తత్ర త్వగేలా పత్రకేసరం।
ప్రియంగు మరిచం కృష్ణా విడంగం చేతి చూర్ణయేత్॥

పృథక్ పలోన్మితైర్ద్రవ్యైః స్నిగ్ధభాండే నిధాపయేత్ ।
సమంతతో ఘట్టయిత్వా పిబేజ్జాతరసం తతః ॥
ఉరఃక్షతం క్షయం హన్తి కాసశ్వాసగలామయాన్ ॥
ద్రాక్షారిష్టాహ్వయః ప్రోక్తో బలకృన్మలశోధనః ॥

(భై-ర-రాజయక్ష్మ)

పరిశుద్ధమైన ఎండుద్రాక్షపండ్లు 50 పలములు గ్రహించి 32 ప్రస్థముల జలమునందువేసి 8 ప్రస్థములు మిగులువరకు కషాయము గాచి ఒక భాండము లోనికి వడియగట్టవలెను. పిమ్మట నందు 200 పలములు గుడమును జేర్చి బాగుగా కలిపి యుంచవలెను. అటుపిమ్మట లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, నాగకేసరములు, ప్రియంగుపువ్వు, మిరియాలు, పిప్పళ్లు, వాయువిడంగాలు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా నలియగొట్టి ఈ చూర్ణమును పై భాండములో జేర్చి పరిశుభ్రమగు హస్తముతో బాగుగా కలియగలిపి ఆసవారిష్ట విధానమున దృఢముగ బంధించి యొక మాసములనే యుంచవలెను. పిమ్మట దీనిని వేరొక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది ద్రాక్షారిష్ట మనబడును. దీని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన ఉరఃక్షతము, రాజయక్ష్మ, కాసము, శ్వాస, గళరోగము ఇయ్యవి శమించును. బలము కలుగును. మలబంధము పోవును.

407 మృద్వీకాది కషాయము

శ్లో॥ మృద్వీకా మధుకం నింబం కటుకా రోహిణీ సమా ।
అవశ్యాయస్థితం పాక్యం ఏత త్పిత్తజ్వరాపహం ॥

(చ-ద-జ్వర.)

ద్రాక్షపండ్లు, అతిమధురము, వేపచేక్క, కటుకరోహిణి వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి వీటి మొత్తమునకు ఆరురెట్లుండునంత జలములో నా చూర్ణమును జేర్చి యొక రాత్రి మంచులో నుంచి పెట్టి మరునాడు వడియగట్టవలెను. ఇయ్యది మృద్వీకాదిహిమకషాయము మ

బడును. దీనిని 2 పలములు మోతాదు చొప్పున సేవించిన పిత్తజ్వరము శమించును.

408. ద్రాక్షాది కషాయము.

శ్లో॥ ద్రాక్షా గుడూచీ కాశ్మర్యం త్రాయమాణా స్సశారిబాః।
నిష్క్వాథ్య సగుడం క్వాథం పిబే ద్వాతజ్వరాపహం॥

(చ-ద-జ్వ.)

ద్రాక్షపండ్లు, తిప్పతీగె, పెద్దగుమ్ముడివేళ్లు, కలుకొరినుగపట్ట, సుగంధపాల వీనిని సమాంశములుగ గ్రహించి కషాయపాకవిధానమున గాచి వడియగట్టవలెను. ఇయ్యది ద్రాక్షాదికషాయ మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున కొంచెము బెల్లమును గలిపి సేవించిన వాతజ్వరము శమించును.

409. ద్రాక్షాది గుటిక

శ్లో॥ ద్రాక్షా యష్టిక ఖర్జూర మేలాత్వక్పత్రకేసరం।
మధుపలీ చందనం చ ముసలీకంద మేవచ ॥
ప్రియాళుమజ్జా సంతుల్యం సర్వాంశం జాతికాఫలం ।
సిందూర మష్టభాగం చ నవనీతేన మిశ్రితం ॥
మహావీర్యకరో వృద్ధిం వనితాశతసంగమం ॥

(బ-రా-వాతరోగ.)

ద్రాక్షపళ్లు 1 తులము, అతిమధురము 1 తులము, ఖర్జూరపుకాయలు 1 తులము, ఏలకులు 1 తులము, లవంగపట్ట 1 తులము, ఆకుపత్రి 1 తులము, నాగకేసరములు 1 తులము, తంగేడువిత్తులు 1 తులము, మంచిగంధము, 1 తులము, నేలతాడిగడ్డలు 1 తులము, చారపప్పు 1 తులము, జాజికాయలు, 11 తులములు, రససిందూరము $2\frac{3}{4}$ తులము ఇటుల గ్రహించి, ఇందలి సిందూరమును విడచి మిగిలిన ద్రవ్యములు నన్నింటిని మెత్తగా చూర్ణించి అందు సిందూరమును జేర్చి వెన్నతో జక్కగా నూరి 5 యవల పరిమితిని గుటికలు

జేయవలెను. ఇవ్వియే ద్రాక్షాదిగుటిక లనబడును. వీనిని ఒక్కొక్క గుటికనే మోతాదు చొప్పున సేవింపవలెను. ఇందువలన శుక్రము విశేషముగ వృద్ధి బొంది కామోద్దీపనమగును.

410. ద్రాక్షాదిపాకము

శ్లో॥ ద్రాక్షా దుగ్ధ సితా పృథక్ పరిమితా ప్రస్థేన సంపాచితా ।
యుక్త్వా వైద్యవరేణ చూర్ణ మధునా దేయం పలార్ధం పృథక్ ॥
చాతుర్జాత కటుత్రయం మృగమదం లోహాభ్రకం కేసరం ।
పత్రీ జాతిఫలం మృగాంక రజతం కుస్తుంబరీ చందనం ॥
సమ్యగ్జాతరసం ప్రభాతసమయే సేవ్యం ద్వికర్షోన్మితం ॥
స్నిగ్ధం శుక్రకరం ప్రమేహశమనం పిత్తామయధ్వంసనం ॥
... ...

(వై-చిం-ప్రమేహ)

ద్రాక్షపండ్లు 1 ప్రస్థము, పాలు 1 ప్రస్థము, చక్కెర 1 ప్రస్థము, ఇట్లుల గ్రహించి వీని నొక పాత్రలో జేర్చి మందాగ్నిచే లేహ్యపాకము చేయవలెను. పిమ్మట నందు లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, కస్తూరి, లోహభస్మ, అభ్రకభస్మ, కుంకుమపువ్వు, జాపత్రి, జాజికాయలు, పచ్చకర్పూరము, రజతభస్మ, ధనియాలు, మంచి గంధము వీనిని ప్రత్యేకముగ ½ పలము చొప్పున గ్రహించి ఇందలి భస్మము లను, కస్తూరిని, కుంకుమపువ్వును, పచ్చకర్పూరమును విడచి, మిగిలిన ద్రవ్యము లను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితముజేసి ఈ చూర్ణమును, భస్మలను, మిగి లిన కస్తూర్యాది ద్రవ్యములను జేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టిది ద్రాక్షాదిపాక మనబడును. దీనిని 1 తులము 2 తులముల వరకు సేవింపవలెను. ఇందువలన ప్రమేహములు, పిత్తవ్యాధులు, మూత్ర ఘాతము, మలబంధము, మూత్రకృచ్ఛ్రము, రక్తదోషము, నేత్రరోగము, హృదయపీడ, పాదదాహము, హస్తదాహము, ఇవి యెల్ల శమించును. మిక్కిలిగ శుక్రము వృద్ధి బొందును.

411. ద్రాక్షాది తైలము

శ్లో॥ ద్రాక్షా శుంఠీ విడంగాని పిప్పలీ కుష్ఠచూర్ణితం।
తతో దశగుణై స్తోయైః క్వాథయే త్పాదశేషితం॥
......చూర్ణసమం క్షిప్త్వా......తిలతైలకం।
స్నేహావశేషం తత్పాచ్యం నస్యే న్నాసామయం జయేత్॥

(వై-చిం-నాసారోగ.)

ద్రాక్ష 2 పలములు, శుంఠి 2 పలములు, వాయువిడంగాలు 2 పలములు, పిప్పళ్లు 2 పలములు, చెంగల్వకోష్ఠు 2 పలములు ఇటుల గ్రహించి, వీనిని మెత్తగా నలియగొట్టి 100 పలముల జలమునందు వేసి 25 పలములు మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. పిమ్మట నందు 10 పలములు తిలతైలమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినది ద్రాక్షాది తైలమనబడును. దీనిని నస్యము జేసిన నాసారోగములు శమించును.

(106) దేవదారు - దేవదారుచెట్టు.

412. దేవదార్వ్యాది లేహ్యము

శ్లో॥ దేవదారు శఠీ రాస్నా కర్కటాఖ్యా దురాలభా।
... ...॥
మధుతైలయుతా వేతా లేహా వాతానుగే కఫే॥

(చ-కాస.)

దేవదారు, కచోరాలు, సన్నరాష్ట్రము, కర్కాటకశృంగి, దురదగొండివేళ్లు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణమునందు తగుమాత్రముగా తేనెను, తిలతైలమును జేర్చి రసక్రియవలె మర్దించి యుంచవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన కఫవాతజకాస శమించును.

411. ద్రాక్షాది తైలము

శ్లో॥ ద్రాక్షా శుంఠీ విడంగాని పిప్పలీ కుష్ఠచూర్ణితం ।
తతో దశగుణై స్తోయైః క్వాథయే త్పాదశేషితం ॥
......చూర్ణసమం క్షిప్త్వా......తిలతైలకం ।
స్నేహావశేషం తత్పాచ్యం నస్యే న్నాసామయం జయేత్ ॥

(వై-చిం-నాసారోగ.)

ద్రాక్ష 2 పలములు, శుంఠి 2 పలములు, వాయువిడంగాలు 2 పలములు, పిప్పళ్లు 2 పలములు, చంగల్వకోష్టు 2 పలములు ఇటుల గ్రహించి, వీనిని మెత్తగా నలియగొట్టి 100 పలముల జలమునందు వేసి 25 పలములు మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. పిమ్మట నందు 10 పలములు తిలతైలమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినది ద్రాక్షాది తైల మనబడును. దీనిని నస్యము జేసిన నాసారోగములు శమించును.

(106) దేవదారు - దేవదారుచెట్టు.

412. దేవదార్వ్యాది లేహ్యము

శ్లో॥ దేవదారు శఠీ రాస్నా కర్కటాఖ్యా దురాలభా ।
... ... ॥
మధుతైలయుతా వేతా లేహా వాతానుగే కఫే ॥

(చ-కాస.)

దేవదారు, కచోరాలు, సన్నరాష్ట్రము, కర్కాటకశృంగి, దురదగొండి వేళ్లు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణమునందు తగుమాత్రముగా తేనెను, తిలతైలమును జేర్చి రసక్రియవలె మర్దించి యుంచవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన కఫవాతజకాస శమించును.

411. దార్వ్యాది తైలము

శ్లో॥ దార్వీత్వక్ శుంఠీ విడంగాని పిప్పలీ కుష్ఠచూర్ణితం ।
తతో దశగుణై స్తోయైః క్వాథయే త్పాదశేషితం ॥
......చూర్ణసమం క్షిప్త్వా......తిలతైలకం ।
స్నేహావశేషం తత్పాచ్యం నస్యే న్నాసామయం జయేత్ ॥

(వై-చిం-నాసారోగ.)

దార్వి 2 పలములు, శుంఠి 2 పలములు, వాయువిడంగాలు 2 పలములు, పిప్పళ్లు 2 పలములు, చెంగల్వకోష్టు 2 పలములు ఇటుల గ్రహించి, వీనిని మెత్తగా నలియగొట్టి 100 పలముల జలమునందు వేసి 25 పలములు మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. పిమ్మట నందు 10 పలములు తిలతైలమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినది దార్వ్యాదితైలమనబడును. దీనిని నస్యముజేసిన నాసారోగములు శమించును.

(106) దేవదారు - దేవదారుచెట్టు.

412. దేవదార్వాది లేహ్యము

శ్లో॥ దేవదారు శఠీ రాస్నా కర్కటాఖ్యా దురాలభా।
... ... ॥
మధుతైలయుతా వేతా లేహా వాతానుగే కఫే ॥

(చ-కాస.)

దేవదారు, కచోరాలు, సన్నరాష్ట్రము, కర్కాటకశృంగి, దురదగొండి వేళ్లు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణమునందు తగుమాత్రముగా తేనెను, తిలతైలమును జేర్చి రసక్రియవలె మర్దించి యుంచవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన కఫవాతజకాస శమించును.

ఈ చూర్ణమును జేర్చి, యన్నింటిని బాగుగా కలియగలిపి ఆముదపు పాత్రయందు బంధించి యొక మాస మట్లనే యుంచవలెను. పిమ్మట శోధించి కాగితములోనికి వడియగట్టి భద్రపరచవలెను ఇటుల సిద్ధము జేయబడినది దేవదార్వ్యరిష్ట మన బడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించిన ప్రమేహము, వాత రోగము, గ్రహణి, మూత్రకృచ్ఛ్రము, దద్రుకుష్ఠము ఇవ్యాధి శమించును.

415. దేవదార్వ్యాది కషాయము

శ్లో॥ దేవదారు బలా విశ్వా సైరేయైర్వ్యాధితం జలం।
పాయయేత్ తైలమిశ్రం తు సిరావాతవికారనుత్॥

(బ. రా. వాతరోగ.)

దేవదారు, చిట్టాముట్టి, శుంఠి, ముల్లుగోరింటవేరు ఇవి సమభాగము లుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి యందుకు 16 రెట్లు జలములో జేర్చి 5 వ భాగము మిగులునట్లు గాచి వడియగట్టవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున కొద్దిగ నేరండతైలమును జేర్చి పానము జేసిన సిరావాతము శమించును

416. శ్రీవేష్టకాది చూర్ణము

శ్లో॥ శ్రీవేష్టకం సర్జరసం గుగ్గులుం సురదారు చ।
యష్టీమధుకచూర్ణం చ విదధ్యాత్ ఘ్రాతిసారణం॥

(వై. ప. శిరోరోగ.)

సరళదారునిర్యాసము, సర్జరసము, గుగ్గులము, దేవదారు, అతిమధురము వీనిని సమభాగములుగ గ్రహించి మెత్తగా చూర్ణించవలెను. ఈ చూర్ణమును తేనెతో రసక్రియవలె గలిపి వానికి పెట్టి ప్రకోపమునందు [illegible] ము (అనగా పెదవులపైనుంచి వ్రేలితో రుద్దుట జేసిన అట్టి వికారము శమించును.

417. సరళాది లేపము

శ్లో॥ సరళాగరుకుష్ఠాని దేవదారు మహౌషధం ।
మూత్రారనాళసంపిష్టం శోథఘ్నం కఫవాతజిత్ ॥

(గ-ని-వృద్ధి)

సరళదేవదారు, కృష్ణాగరు, చంగల్వకోష్టు, దేవదారు, శుంఠి వీనిని సమభాగములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి గోమూత్రముతో గాని, ఆరనాళముతో గాని నూరి ముద్దజేయవలెను దీనిని లేపనము జేసిన కఫవాతజమగు అండవృద్ధి శమించును,

418. శ్రీవాసాదిచూర్ణము

శ్లో॥ శ్రీవాసాతివిషా లోధ్రై శ్చూర్ణితై రల్పసైంధవైః ।
అవ్యక్తేఽక్షిగదే కార్యం పోత్రస్థై ర్గుండనం బహిః

(భై-ర-నేత్రరోగ.)

దేవదారు, అతివస, లొద్దుగపట్ట వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి అందు $\frac{1}{4}$ తులము సైంధవలవణమును జేర్చి అన్నింటిని మృదుచూర్ణము జేయవలెను. పిమ్మట నీ చూర్ణము పలుచని వస్త్రఖండమునందు వదులుగా బంధించి, అవగా మూటగట్టి ఈ మూటతో నేత్రములపై నద్దవలెను. ఇందువలన పూర్వరూపమునందుండు నేత్రరోగములు శమించును.

419. సురదారులేప చూర్ణము

(ఆం-ఆ ఫా-ఔ-యో.)

దేవదారు, శుంఠి, సనాసారము వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగ చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. దీనిని గోమూత్రముతో గాని, వేడినీళ్లతో గాని వెన్నవలె నూరి లేపనము జేయవలెను. ఇందువలన సమస్త శోథలును, గ్రంధులును, వ్రణశోథలును, యకృత్ప్లీహాభివృద్ధులును, శ్లీపదమును, అండవృద్ధియు శమించును.

107) దేవదాళి - డావరడంగి.

420. జీమూతకాది ఘృతము

శ్లో॥ జీమూతకైః కోశవతీఫలైశ్చ దన్తీ ద్రవన్తీ త్రివృతాను చైవ।
సర్పిః కృతం హన్త్యపచీం ప్రవృద్ధాం ద్విధా ప్రవృత్తం తదుదారవీర్యం॥
(గ-ని-గ్రంధ్యాది.)

డావరడంగివిత్తులు, చేదుబీరగింజలు, నాగదన్తీమూలము, ద్రవన్తి మూలము, తెగడవేరు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి జలముతో నూరి కల్కము సిద్ధము జేయవలెను. ఈ కల్క మొత్తమునకు నాలుగింతలు ఘృతమును జేర్చి అందు నాలుగురెట్లు జలమును గలిపి మందాగ్నిచే ఘృతపాకమును జేసి వడియగట్టవలెను. దీనిని ½ తులము మోతాదు చొప్పున సేవించిన వమనవిరేచనరూపమున దోషమును శోధించి అపచీ వ్యాధిని శమింపజేయును.

421 దేవదాళ్యాది లేపము

శ్లో॥ దేవదాళ్యాశ్చ బీజాని సైంధవేన సుచూర్ణితం,
ఆరనాళేన లేపోఽయం మూలరోగనివృత్తయే॥
(బ-రా.అర్శ.)

డావరడంగివిత్తులు, సైంధవలవణము వీనిని సమాంశములుగ గ్రహించి ఆరనాళముతో మెత్తగా నూరి ముద్దజేసి దీనితో అర్శమ్సులకు లేపనము జేయవలెను. ఈ ప్రయోగమువలన అర్శోంకురములు శమించును.

(108) ద్రోణపుష్పి - తుమ్మిచెట్టు.

దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(109) ధవః - ధవమను వృక్షము.

422. ధవాది తైలము

శ్లో॥ ధవత్వక్ త్రిఫలా శ్యామా శ్రీపర్ణీ యష్టిబిల్వకైః।
క్షీరే దశగుణే తైలం నావనం సనిశైః పచేత్॥
(వా-శా.నాసారోగ)

ధవవృక్షముయొక్క పట్ట, త్రిఫలములు (ప్రత్యేకములుగ), తెగడవేరు పెద్ద గన్నేరుడివేరు, అతిమధురము, మారేడువేరు, వసపు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా దంచి జలముతో నూరి కల్కము జేయవలెను. ఇటుల సిద్ధము జేసిన కల్కము 1 భాగము, తిలతైలము 4 భాగములు పాలు 40 భాగములు ఇటుల నొకపాత్రిలో జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. దీనిని యుక్తిగా నస్యము జేసిన నానారోగములు శమించును.

423. ధవాదిచూర్ణము

శ్లో॥ ధవప్రియంగ్వశోకానాం రోహిణ్యాశ్చ త్వచస్తథా।
త్రిఫలా ధాతకీ పుష్పరోధ్రసర్జరసాన్ సమాన్॥
కృత్వా సూక్ష్మాణి చూర్ణాని వ్రణం తైరవచూర్ణయేత్॥
(సు-వ్రణ.)

ధవవృక్షముయొక్క పట్ట, ప్రేంఖణపువ్వు, అశోకపట్ట, కాయఫల చెక్క, త్రిఫలములు (ప్రత్యేకముగ), ఆరెపువ్వు, లొద్దుగపట్ట, సర్జరసము వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇయ్యది ధవాది చూర్ణమనబడును. దీనిని వ్రణములపై అవచూర్ణనము జేయుటకుపయోగింపవలెను. దీనిచే వ్రణములందు మృదుత్వము బోయి దారుణత్వము గలుగును. అనగా రోపణయోగ్యత ఏర్పడును.

424. ధవాది ఘృతము

గద్య॥ ధవాశ్వకర్ణ కకుభ పలాశపిచుమర్ద పర్పటక మధుక
రోధ్ర సమంగా సిద్ధం సర్పిః పిత్తకుష్ఠినాం॥ (సు-కుష్ఠ.)

ధవవృక్షముయొక్క పట్ట, నల్లమద్దిపట్ట, మద్దిపట్ట, మోదుగపట్ట, వేపపట్ట, పర్పాటకము, అతిమధురము, లొద్దుగపట్ట, మంజిష్ఠ వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి కషాయవిధి ననుసరించి కషాయమును గాచవలెను ఇటుల సిద్ధమైన కషాయము 4 భాగములు, ఘృతము 1 భాగము, ఈ కషాయ ద్రవ్యములతో సిద్ధము జేయబడిన కల్కము $\frac{1}{4}$ భాగము

ఇటుల నేకముజేసి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన పిత్తజకష్టము శమించును.

(110) ధాతకీ - ఆరెపువ్వు.

425. ధాతక్యాది తైలము

శ్లో॥ ధాతక్యామలకీపత్ర స్రోతోజ మధుకోత్పలైః ।
జంబ్వామ్రమధ్య కాసీస లోధ్రకట్ఫల తిందుకైః ॥
సౌరాష్ట్రికా దాడిమత్వక్ ఉదుంబర శలాటుభిః ।
అక్షమాత్రై రజామూత్రే క్షీరే చ ద్విగుణే పచేత్ ॥
తైలప్రస్థం పిచుం దద్యాత్ యోనౌ చ ప్రణయే త్తతః॥
(చ-యోనిరోగ.)

ఆరెపువ్వు, ఉసిరికయాకులు, స్రోతోంజనము, అతిమధురము, నల్లకలువదుంపలు, నేరేడుగింజలు, మామిడిజీడి, అన్నభేది, లొద్దుగపట్ట, కాయపలచెక్క, విషముష్టిబీజములు, పటిక, దానిమ్మకాయబెరడు, మేడికాయలు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి, జలముతో నూరి కల్కము జేయవలెను. ఇటుల సిద్ధమైన కల్కమును తిలతైలము 1 ప్రస్థమును, మేకమూత్రము 2 ప్రస్థములును పాలు 2 ప్రస్థములు, ఇటుల గలిపి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఈ తైలమును వస్త్యభ్యంగాది రూపమునను, పిచుధారణ రూపమునను ఉపయోగించిన యోనివ్యాపత్తులు శమించును.

426. ధాతక్యాది చూర్ణము

శ్లో॥ ధాతకీ బిల్వధాన్యాక లోధ్రేంద్రయవవాలకైః ।
లేహః క్షౌద్రేణ బాలానాం జ్వరాతీసారవాంతిజిత్ ॥
(భై-ర-బాలరోగ.)

ఆరెపువ్వు, మారేడుపిందెలు, ధనియాలు, లొద్దుగపట్ట, కొడిశపాల గింజలు, కురువేరు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి

వస్త్రగాళితము జేయవలెను. ఇయ్యది ధాతక్యాదిచూర్ణ మనబడును. దీనిని 5 యవల మోతాదు చొప్పున తేనెతో సేవించిన బాలుర జ్వరము, అతీసారము ఛర్ది యియ్యవి శమించును.

427. ధాతక్యాద్యవలేహము

శ్లో॥ ధాతకీబిల్వలోధ్రాణి పాఠాలజ్జాలు వత్సకైః ।
ధాన్యకాతివిషా ముస్తా వాలకం గజపిప్పలీ ॥
ఏభిః కృతం (శృతంశీతం) శిశుభ్యః క్షౌద్రసంయుతం ।
ప్రదద్యాదవలేహం వా సర్వాతీసారశాన్తయే ॥

(శార్ఙ్గ-మ-అ-2)

ఆరెపువ్వు, మారేడుపిందెలు, లొద్దుగపట్ట, లజ్జాలు (అత్తిపత్తివేరు) కొడిశపాలచెక్క, ధనియాలు, అతివస, తుంగముస్తలు, కురువేరు, గజపిప్పళ్లు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము జేసి తేనెతో గలిపి అవలేహముగా సిద్ధము జేయవలెను. దీనిని $\frac{1}{8}$ తులము మోతాదు చొప్పున సేవించిన బాలుర అతీసారము శమించును.

(111) ధాన్యకం - ధనియాలు.

428. ధాన్యపంచకకషాయము

శ్లో॥ ధాన్యకం నాగరం ముస్తం వాలకం బిల్వమేవ చ ।
ఆమశూలవిబంధఘ్నం పాచనం వహ్నిదీపనం ॥

(భై-ర. అతీసార)

ధనియాలు, శొంఠి, తుంగముస్తలు, కురువేరు, మారేడు పిందెలు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి కషాయమును పాకము జేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన ఆమశూల, విబంధము ఇవి శమించును. ఆమమును పచింపజేయును, జాఠరాగ్నిని వృద్ధిబొందించును.

429. ధాన్యపటోల క్వాథము

శ్లో॥ దీపనం కఫవిచ్ఛేది వాతపిత్తానులోమనం।
జ్వరఘ్నం పాచనం భేది శృతం ధాన్యపటోలయోః॥

(వై_శా_సిం.)

ధనియాలు, చేదుపొట్ల వీనిని సమాంశములుగ గ్రహించి, నలియగొట్టి కషాయవిధి ననుసరించి, పాకముజేసి 1 పలము మోతాదు ప్రొద్దున సేవించిన పిత్తశ్లేష్మజ్వరము శమించును. మరియు, జాఠరాగ్ని వృద్ధిపొందును. కఫమునకు విచ్ఛేదమగును. వాతపిత్తముల కనులోమనమగును. ఆమమునుపచింప జేయును. మలభేదనమగును.

430. ధాన్యకలేహ్యము

శ్లో॥ ధాన్యకం జీరకసితా ఘృతమగ్నివిపాచితం।
అరుచేర్దోషశమనం వాన్తిపిత్తవినాశనం॥

(బ_రా.పిత్తరోగ.)

ధనియాలు 2 పలములు, జీలకర్ర 2 పలములు ఇటుల గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నొకపాత్రలో 1. ప్రస్థము చక్కెరను జేర్చి అందు తగుమాత్రముగ జలమును బోసి లేహ్యపాకముజేసి పై చూర్ణమును, 6 పలములు ఘృతమును గలిపి చల్లార బెట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది ధాన్యక లేహ్యమనబడును. దీనిని 1 తులము మోతాదు ప్రొద్దున సేవించిన పిత్తము, అరుచి, వాన్తి ఇయ్యవి శమించును.
(112) నాగకేసరః _ నాగకేసరము.

431. కేసరాది కషాయము

శ్లో॥ తద్వత్కేసర యష్ట్యాహ్వా పిప్పలీ సురసాహ్వయోః॥

(వై_చిం.పాండు)

నాగకేసరములు, అతిమధురము, పిప్పళ్లు, సన్నరాష్ట్రము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి పాకము

జేసి, యీ కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన మృత్తికా పాండువు శమించును.

(113) నారికేలః - కొబ్బరిచెట్టు.

432. నారికేలఖండము

శ్లో॥ కుడవమితమిహాస్యా న్నారికేలం సుపిష్టం ।
పలపరిమితసర్పిః పాచితం ఖండతుల్యం ।
నిజపయసి తదేతత్ ప్రస్థమాత్రే విపక్వం ।
గుడవదథ సుశీతే శాణమానం క్షిపేచ్చ ॥
ధాన్యాకపిప్పలి పయోదతుగాద్విజీరా ।
శాణం త్రిజాతమితకేసర వహ్నిచూర్ణైః ।
హన్త్యమ్లపిత్తమరుచిం క్షయమస్రపిత్తం ।
శూలం వమిం సకలపౌరుషకారి హారి ॥

(భై-ర-శూల.)

ముదిరిన కొబ్బరి 4 పలములు గ్రహించి, దీనిని రాతిపై మెత్తగా నూరి యందలి ద్రవమును గుడ్డలోవేసి గట్టిగా పిండి తొలగించవలెను. పిమ్మట నీ పిష్టమును ఒక పాత్రిలో వేసి అందు 1 పలము ఘృతము జేర్చి దోరగా భర్జన జేయవలెను. అటుపిమ్మట అందు 4 పలములు కలకండను, 1 ప్రస్థము కొబ్బరికాయలోని జలమును జేర్చి లేహ్యపాకము జేయవలెను. ఇది చల్లబడిన పిమ్మట ధనియాలు, పిప్పళ్లు, తుంగముస్తలు, వెదురుప్పు, జీలకర్ర, నల్లజీలకర్ర, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు వీనిని ప్రత్యేకముగ $\frac{1}{4}$ తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితముజేసి ఈ చూర్ణము నందుజేర్చి, బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడి నట్టిది నారికేలఖండ మనబడును. దీనిని $\frac{1}{2}$ తులము మోతాదు చొప్పున సేవించిన ఆమ్లపిత్తము, అరుచి, క్షయము, రక్తపిత్తము, శూల, ఛర్ది, ఇయ్యవి శమించును. బలమును గలిగించును.

433. బృహన్నారికేల ఖండము

శ్లో॥ నారికేలపలాన్యష్టౌ శర్కరాప్రస్థసమ్మితా ।
తజ్జలం పాత్రమేకం తు సర్పిః పంచపలాని చ ॥

శుంఠీచూర్ణస్య కుడవం ప్రస్థార్థం క్షీరమేవ చ।
సర్వమేకీకృతం పాత్రే శనైర్మృద్వగ్నినా పచేత్॥
తుగా త్రికటుకం ముస్తం చాతుర్జాతం సధాన్యకం।
ద్వికణా జీరకం చైవ కర్షయుగ్మం పృథక్ పృథక్॥
శ్లక్ష్ణచూర్ణం వినిక్షిప్య స్థాపయేద్భాజనే మృదః।
ఖాదేత్ ప్రతిదినం శాణం యథేష్టాహారవానపి॥
సర్వదోషభవం శూలం ఏకజం ద్వంద్వజం తథా।
పరిణామభవం శూలం అమ్లపిత్తం చ నాశయేత్॥
...   .
ధన్వంతరికృతం చైతత్ నారికేలరసాయనం॥

(వై-ర-శూల.)

ముదిరిన కొబ్బరి 8 పలములు గ్రహించి దీనిని రాతిపై నూరి, ఆందలి రసమును పిండి బయటకు తొలగించవలెను. పిమ్మట నా పిష్టము నొక పాత్రిలో వేసి అందు 5 పలములు ఘృతమును జేర్చి దోరగా భర్జనజేయవలెను. అటుపిమ్మట నందు కొబ్బరికాయలోని జలము 4 ప్రస్థములును, చక్కెర 1 ప్రస్థమును, పాలు ½ ప్రస్థమును, శుంఠిచూర్ణము 4 పలములును జేర్చి మందాగ్నిచే లేహ్యపాకము జేయవలెను. వెదురుప్పు, త్రికటుకములు (ప్రత్యేకముగ), తుంగముస్తలు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, ధనియాలు, పిప్పళ్ళు, గజపిప్పలి, జీలకర్ర, నల్లజీలకర్ర వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము జేసి ఈ చూర్ణమును పైపాకములో జేర్చి, బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది బృహన్నారికేలఖండ మనబడును. దీనిని అర తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్త శూలలును, పరిణామశూలయు, అమ్లపిత్తమును శమించును. మరియు రక్తపిత్తము, ఛర్ది, హృద్రోగము, ఇవికూడ శమించును. బలము, పుష్టియు కలుగును. హృదయమునకు హితమగును. వాజీకరణమగును.

434. నారికేలామృతము

శ్లో॥ నారికేలఫలప్రస్థం సుపిష్టం భర్జితం ఘృతే।
ప్రస్థే ప్రస్థం సమాదాయ శుంఠీచూర్ణం తు తత్సమం ॥
ద్విపాత్రం నారికేలాంబు తత్సమం క్షీరమేవ చ।
ధాత్ర్యాశ్చ స్వరసప్రస్థం ఖండస్యాపి తులాం న్యసేత్ ॥
ఏకీకృత్య పచేత్సర్వం శనైర్మృద్వగ్నినా భిషక్ ।
సిద్ధశీతే ప్రదాతవ్యం చూర్ణమేషాం సుశోభనం ॥
కటుత్రయం చతుర్జాతం ప్రత్యేకం చ పలోన్మితం।
ధాత్రీజీరకయుగ్మం చ ధన్యాకం గ్రంథిపర్ణకం ॥
తుగా పయోదమూలాని త్రికర్షాణి పృథక్ పృథక్ ।
చతుః పలాని మధునః స్నిగ్ధభాండే నిధాపయేత్ ॥
శివం ప్రణమ్య సగణం ధన్వన్తరి మథాపరం।
కర్షప్రమాణం కర్తవ్యం ముద్గయూషం పిబేదను ॥
అమ్లపిత్తం నిహన్త్యగ్రం శూలంచైవ సుదారుణం।
పరిణామభవం శూలం పార్శ్వశూలం సుదుస్తరం।
.........అశ్విభ్యాం నిర్మితః శ్రేష్ఠం నారికేలామృతం శుభం॥

(భై-ర.శూల)

ముదిరిన కొబ్బరిని 1 ప్రస్థము గ్రహించి, మెత్తగా నూరి యందలి ద్రవమును పిండి తొలగించవలెను. పిమ్మట నాపిష్టమును 1 ప్రస్థము ఘృతము నందు వేసి దోరగా భర్జనజేసి, అందు 8 ప్రస్థములు నారికేళజలమును, 8 ప్రస్థములు పాలును, 1 ప్రస్థము ఉసిరిక పండ్ల స్వరసమును, 100 పలములు కలకండను, 1 ప్రస్థము శుంఠిచూర్ణమును జేర్చి లేహ్యపాకము జేయవలెను. ఇది చల్లబడిన పిమ్మటనందు, త్రికటుకములు (ప్రత్యేకముగ), చాతుర్జాతకములు (ప్రత్యేకముగ) వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పునను, ఉసిరికపప్పు, జీలకర్ర, నల్లజీలకర్ర, ధనియాలు, మాచిపత్రి, వెదురుప్పు, తుంగముస్తలు. వీనిని ప్రత్యేకముగ 3 తులములు చొప్పునను, గ్రహించి మెత్తగా

చూర్ణించి వస్త్రగాళితము జేసి యీ చూర్ణమును, 4 పలములు తేనెను జేర్చి బాగుగా గలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది నారికేలామృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించుచు పలుచని పెసరకట్టును పానము జేయుచుండవలెను. ఇందువలన అమ్లపిత్తము, శూల, పరిణామశూల, పృష్ఠశూల, అన్నద్రవశూల, పార్శ్వశూల, మూత్రాఘాతము, రక్తపిత్తము, పీనసము, ప్రతిశ్యాయము ఇయ్యవి శమించును. జాఠరాగ్ని వృద్ధి బొందును. రసాయనమగును.

435. నారికేలాంజనము

శ్లో॥ దార్వీ వరా మధుకమంభసి నారికేళే
పక్త్వాష్టభాగపరిశిష్టరసం పునస్తత్ ।
సాంద్రం విపాచ్య శశిసైంధవమాక్షికాఢ్యం
హన్త్యర్మకాచ తిమిరార్బుదవర్త్మరోగాన్॥ (బ-రా. నేత్రరోగ)

మ్రానుపసుపు, రెండుతులములు, త్రిఫలములు (ప్రత్యేకముగ) 2 తులములు, అతిమధురము 2 తులములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 రెట్లు నారికేళజలము (లేతకొబ్బరికాయలోని నీళ్లు లో వేసి 8వ భాగము మిగులు వరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 6 తులముల తేనె జేర్చి రసక్రియవలె పాకముజేసి అందు $\frac{1}{4}$ తులము పచ్చకర్పూర చూర్ణమును, $\frac{1}{4}$ తులము సైంధవలవణమును జేర్చి, వీని నన్నింటిని బాగుగా కలియనూరి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిని నారికేళాంజనమనబడును. దీనిని నేత్రములలో అంజనము వేయుట కుపయోగింపవలెను. ఇందువలన నేత్రమునందు జనించు అర్మరోగము, కాచరోగము, తిమిరరోగము, అర్బుదరోగము, వర్త్మరోగములు ఇయ్యవి శమించును.

436. మహానారికేలాంజనము

శ్లో॥ మధుకవరాదార్వీణాం పృథక్పలానాం నారికేళసలిలస్య ।
ప్రస్థే విపచేదతుర్యాంశం తత్పునః పచేత్పాత్రే॥
తుత్థం శశిఫేనగైరికసింధూత్థసాంజనాని మరీచం చ ।

పృథక్ పృథక్ పాదనిష్కం క్షిపేదాలోడ్య మాక్షికవిప్లుతం ॥
అంజనమఖిలే నేత్రవ్యాధికనవతిం నిహన్త్యాశు ॥
(లు-ర-నేత్రరోగ.)

అతిమధురము 1 పలము, కరక్కాయలు 1 పలము, తానికాయలు, 1 పలము, ఉసిరికపప్పు 1 పలము, మానుపసపు 1 పలము ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 1 ప్రస్థము లేత కొబ్బరికాయనీళ్లలో వేసి 1/8 ప్రస్థము మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీకషాయమును మందాగ్నిచే రసక్రియవలె పాకముజేసి చల్లారబెట్టవలెను అటుపిమ్మట నొకఖల్వమునందు మైలుతుత్థచూర్ణము, పచ్చకర్పూరచూర్ణము, సముద్రఫేనచూర్ణము, కావిరాయిచూర్ణము, సైంధవలవణచూర్ణము, రసాంజనచూర్ణము తెల్లమిరియాల చూర్ణము వీనిని ప్రత్యేకముగ 12 యవల పరిమితి చొప్పున గ్రహించి అరిదు 1½ తులము తేనె జేర్చి చక్కగా నూరి పై రసక్రియలో దీనినంతను జేర్చి, తిరిగి దీనినంతను బాగుగా కలియనూరి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది మహానారికేళాంజన మనబడును. దీనిని నేత్రమందంజనము వేయుట కుపయోగించవలెను. ఇందువలన నేత్రమునందు గలుగు సమస్త వ్యాధులును శమించును.

437. నారికేళరసాయనము

శ్లో॥ నారికేళజలం క్షీరం కూష్మాండం చ శతావరీ ।
మత్స్యాక్ష్యామలకీచైవ కృష్ణరంభా చ మూసలీ॥
కదలీఫలసారశ్చ గోరంటకరసస్తథా ।
పృథక్ ప్రస్థం సమాదాయ ఘృతప్రస్థం విపాచయేత్ ॥
మంజిష్ఠా కుష్ఠ తగరం జాతీ హ్రీబేర చందనం ।
ఏలా చ నాగకుసుమం యష్టి తక్కోలచోరకం ॥
ఉశీరం పర్పటం ముస్తా మృణాలం శారిబాద్వయం ।
సర్వం సంచూర్ణ్య కుడవం ఘృతార్ధం శర్కరాం క్షిపేత్ ॥
పిబేత్తదౌషధం మర్త్యః సోమరోగనివారణం ।
ప్రమేహం మూత్రకృచ్ఛ్రం చ హ్యంగదాహం చ నాశయేత్ ॥
కృశానాం పుష్టిజనకం రసాయనమిదం పరం ॥
(వై-చిం-ప్రమేహ.

కొబ్బరికాయలోని జలము 1 ప్రస్థము, పాలు 1 ప్రస్థము, బూడిద గుమ్మడికాయరసము 1 ప్రస్థము, పిల్లిపీచరవేళ్ళరసము 1 ప్రస్థము, పొన్నగంటియాకు రసము 1 ప్రస్థము, ఉసిరికపండ్లరసము 1 ప్రస్థము, అరటిదుంప రసము 1 ప్రస్థము, నేలతాడిగడ్డలరసము 1 ప్రస్థము, అరటిపండ్లరసము 1 ప్రస్థము, ములుగోరింటరసము 1 ప్రస్థము, ఘృతము 1 ప్రస్థము ఇటుల నొకపాత్రలో జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇది చల్లబడిన పిమ్మట నందు మంజిష్ఠ, చెంగల్వకోష్ఠు, గ్రంధితగరము, జాజికాయలు, కురువేరు, మంచిగంధము, ఏలకులు, నాగకేసరములు, అతిమధురము, తక్కోలములు, కచోరములు, వట్టివేరు, పర్పాటకము, తుంగముస్తలు, తామరతూండ్లు, తెల్లసుగంధిపాల, నల్లసుగంధిపాల వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి, ఈ చూర్ణమును, ½ ప్రస్థము చక్కెరచూర్ణమును జేర్చి, కవ్వముతో మథించి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది నారికేళరసాయన మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన సోమరోగము, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, అంగదాహము, కార్శ్యము ఇత్యాది శమించును. మిగుల రసాయనము.

438. నారికేళ ఘృతము

శ్లో॥ నారికేళజలం క్షీరం కూష్మాండం చ శతావరీ।
ఏకైకమాఢకం సమ్యక్ ఘృతప్రస్థే విపాచయేత్॥
జీవకర్షభకౌ యష్టి మృద్వీకా శీత శర్కరాః।
పిష్ట్వా కల్కం సమాలోడ్య శనైర్మృద్వగ్నినా పచేత్॥
అష్టౌ చ మూత్రకృచ్ఛ్రాణి సద్యఏవ వినాశయేత్।
... ...॥
నారికేళఘృతం నామ్నా శుక్రవర్ధన ముత్తమం॥
(వై-చిం-మూత్రకృచ్ఛ్ర)

కొబ్బరికాయలోని జలము 4 ప్రస్థములు, పాలు 4 ప్రస్థములు, బూడిదగుమ్మడికాయలోని జలము 4 ప్రస్థములు, పిల్లిపీచరవేళ్ళరసము 4 ప్రస్థములు, ఘృతము 1 ప్రస్థము ఇటుల నొకపాత్రలో జేర్చవలెను. మరియు, జీవకము, ఋషభకము, అతిమధురము, ద్రాక్ష, వట్టివేరు, చక్కెర వీనిని

ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా నూరి ఈ కల్కమును గూడ నందు చేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇట్టుల సిద్ధము చేయబడినట్టిది నారికేళఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన మూత్రకృచ్ఛ్రము, అంగదాహము, శిరోదాహము, పిత్తప్రకోపము, అసృగ్దరము, యోనిరోగము, క్షయము, ఇత్యాది శమించును. విశేషముగ శుక్రధాతువు వృద్ధియగును.

(114) నింబః - వేపచెట్టు,

439. నింబాది ఘృతము

(వా-వాతరోగ.)

Note—: గుగ్గులు అను ద్రవ్యముక్రింద దెలిపిన పంచతిక్తఘృతగుగ్గులు అనుయోగముయొక్కయు, ఈ నింబాదిఘృతయోగము యొక్కయు ద్రవ్య గ్రహణమునందును, నిర్మాణవిధానమునందును, ఫలశ్రుతి మున్నగు వానియందును ఎట్టి వ్యత్యాసమును గ్రంథములందు గానరాదు. కావున ఈ రెండింటి నొకే యోగముగ దెలియవలెను.

440. పంచనింబాదిచూర్ణము

శ్లో॥ ఏకోఽంశః పంచనింబానాం ద్విగుణో వృద్ధదారుకః ।
సక్తుర్దశగుణో దేయః శర్కరామధురీకృతః ।
శీతేన వారిణాపీతం శూలం పిత్తకఫోచ్ఛ్రితం ।
నిహన్తి చూర్ణం సక్షౌద్రం అమ్లపిత్తం సుదారుణం ॥

(భై-ర.అమ్లపిత్త)

వేపచెట్టుయొక్క పట్ట, ఆకులు, పువ్వు, బీజము, వేరు ఈ ఐదు అంగములసముదాయము ఒకభాగము, వృద్ధదారుకబీజములు రెండుభాగములు వేయించిన యవపిష్టపుపిండి 10 భాగములు ఇట్టులగ్రహించి, ఆ దలి పిండిని విడచి మిగిలిన ద్రవ్యములను, మెత్తగా చూర్ణించి, వస్త్రగాలితము జేసి, పిమ్మట నీచూర్ణముతో నా పిండిని గలుపవలెను ఇందు కావలసినంత చక్కెరచూర్ణమునుగూడా జేర్చి బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇయ్యది

పంచనింబాది చూర్ణమనబడును. దీనిని అర తులము మోతాదు చొప్పున శీత జలముతో సేవించిన పిత్తకఫజశూల శమించును. తేనెతో గలిపి సేవించిన అమ్లపిత్తము శమించును.

441. పంచనింబచూర్ణము

శ్లో॥నింబస్య పత్రం మూలాని స త్వక్ పుష్పఫలానిచ।
చూర్ణితాని ఘృతక్షౌద్ర సంయుతాని దినే దినే॥
లిహ్యాత్ పిబేద్వా మూత్రేణ సంయుక్తా నుదకేనవా।
మదిరామలతోయేన పయసావా యథాబలం॥
... ... జయత్యే
తత్ పంచనింబం రసాయన మనుత్తమం॥ (భై-ర.కుష్ఠ)

వేపచెట్టుయొక్క ఆకులు, వేళ్లు, పట్ట, పువ్వు, గింజలు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను, ఇటుల సిద్ధము జేయబడినట్టిది పంచనింబచూర్ణమనబడును దీనిని అరతులము మోతాదు చొప్పున ఘృతముతోగలిపి గాని, తేనెతోగలిపి గాని గోమూత్రముతో గాని కేవలము జలముతో గాని, కల్లుతేటతో గాని పాలతో గాని సేవించవలెను. ఇందువలన సమస్తకుష్ఠములు, విసర్పము, అర్శస్సు, నాడీవ్రణము, దుష్టవ్రణము, శామిల. పిత్తజవ్యాధులు, కఫజవ్యాధులు, రక్తవ్యాధులు ఇయ్యవి శమించును.

442. బృహత్పంచనింబచూర్ణము

శ్లో॥పుష్పకాలేచ పుష్పాణి ఫలకాలే ఫలానిచ।
సంచూర్ణ్య పిచుమర్దస్య త్వక్ మూలాని దలానిచ॥
ద్విరంశాని సమాహృత్య భాగికాని ప్రకల్పయేత్।
త్రిఫలా త్ర్యూషణం బ్రాహ్మీ శ్వ దంష్ట్రారుష్కరాగ్నికః॥
విడంగసార వారాహీ లోహచూర్ణా మృతాః సమాః।
హరిద్రాద్వయావల్గుజ వ్యాధిఘాతాః సశర్కరాః॥
కుష్ఠేంద్రయవ పాఠాశ్చకృత్వా చూర్ణం సుసంయుతం।
ఖదిరాసన నింబానాం ఘనక్వాథేన భావయేత్॥
సప్తధా పంచనింబంచ మార్కవస్వర సేనచ।

స్నిగ్ధశుద్ధతనుర్ధీమాన్ గోలయేచ్ఛుభేదినే॥
మధునాతిక్తహవిషా ఖదిరాసనవారిణా।
సేవ్యముష్ణాంబునా వాపి కోల వృద్ధ్యా పలంపిబేత్॥
... ...॥ (భై-గ.కుష్ఠ)

పుష్పకాలమునందు, ఫలకాలమునందును వేపచెట్టుయొక్క పుష్పములను, గింజలను, పట్టను, వేళ్లను, ఆకులను రెండు రెండు భాగములు చొప్పున గ్రహించవలెను. త్రిఫలములు (ప్రత్యేకముగ), త్రికటుకములు (ప్రత్యేకముగ), సరస్వతియాకు, వట్లేరు కాయలు, నల్లజీడిగింజలు, చిత్రమూలము, వాయువిడంగములు, నేలతాటిగడ్డలు, లోహభస్మ, తిప్పతీగె, పసపు, మ్రాను పసపు, బావంచాలు, రేలపట్ట, చక్కెర, చంగల్వకోష్ఠు, కొండిశపాలవిత్తులు, చిరుబొద్ది వీనిని ఒక్కొక్క భాగము చొప్పున గ్రహించవలెను. పిమ్మట నిందలి లోహభస్మను విడచి మిగిలిన ద్రవ్యముల నెల్ల మెత్తగా చూర్ణించి వస్త్రగాళితముజేసి అందు లోహభస్మను గలిపి యీ చూర్ణమును చండ్రకషాయముతో నేడు మారులును, వేగిస కషాయముతో నేడుమారులును, వేపచెక్క కషాయముతో నేడుమారులును, గుంటకలగరాకు రసముతో నేడుమారులును భావనజేసి బాగుగా నెండించి, చూర్ణముజేసి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది బృహత్పంచనింబ చూర్ణమనబడును. దీనిని అర తులము మొదలు 1 పలము వరకు మోతాదు చొప్పున స్నేహశోధన కర్మలను జేసి కొనిన పిమ్మట తేనెతో జేర్చిగాని, తిక్తక ఘృతముతో జేర్చిగాని, చండ్రకషాయముతోగాని, వేగిస కషాయముతోగాని, కేవలము ఉష్ణజలముతోగాని సేవించవలెను. ఇందువలన విచర్చిక, ఉదుంబరకుష్ఠము, పుండరీకకుష్ఠము, కపాలకుష్ఠము, దద్రుకుష్ఠము, కిటిమకుష్ఠము, అలసకుష్ఠము, శతారుకుష్ఠము, విస్ఫోటము, విసర్పము, పామ, కిలాసము, భగందరము, శ్లీపదము, వాతరక్తము, నాడీవ్రణము, శిరోరోగము, ప్రమేహము, ప్రదరము, జంగమవిషము, స్థావరవిషము, స్థౌల్యము, ఉదరము, కార్శ్యము ఇవియెల్లశమించును. మిగుల రసాయనము.

443 నింబపత్రాది లేపము.

శ్లో॥ నింబపత్రం తిలా దన్తి త్రివృత్ సైంధవ మాక్షికం।
దుష్టవ్రణ ప్రశమనో లేపః శోధన కేవరః॥

(భై-ర-వ్రణ)

వేపాకులు, నల్లనువ్వులు, దంతీమూలము, తెగడవేరు, సైంధవలవణము, వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఈ చూర్ణమును తేనెతో గలిపి వ్రణములకు లేపనము జేసిన వ్రణశోధన మగును. దుష్టవ్రణము శమించును.

(115) నీలదూర్వా - పచ్చగరికె.

444. దూర్వాది తైలము

శ్లో॥ దూర్వా భవ్యఫలం మాషః కులుత్థో వంశపత్రికా।
జలసల్లధివో కర్ణమోరటో ఖుసమంజరీ ॥
దండోత్పలస్య మూలం చ నిఃక్వాథ్యాష్ట గుణే అంభసి ॥
తత్పాద శేషితం తైలం తుల్యం కృత్వా విపాచయేత్ ।
తత్తైలం ప్రతిమర్శేణ అహవాఖ్యం గదం జయేత్ ॥

(భై-ర-జ్వర.)

గరికెవేళ్ళు, నక్కెరకాయలు, మినుములు, ఉలవలు, వెదురాకు, స్థలవాయింట, జలవాయింట, ఉత్తరేణు, సహదేవీమూలము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి వీని కెలిమిదింతలు నీళ్లలో వేసి, నాల్గవభాగము మిగులు నట్లు కషాయము గాచవలెను. ఈ కషాయమునందు సమముగా తిలతైలమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది దూర్వాది తైల మనబడును. దీనితో నస్యము జేసిన నాసాజ్వరము శమించును.

445. దూర్వాది ఘృతము

శ్లో॥ దూర్వా సోత్పలకింజల్కా మంజిష్ఠా సైలవాలుకా।
సితా సితముశీరం చ ముస్తం చందన పద్మకే ॥
విపచేత్కార్షికై రేతైః సర్పిరాజం సుఖాగ్నినా ।
తండులాంబుత్వజా క్షీరం దత్వా చైవ చతుర్గుణం ॥
తత్పానం వమతో రక్తం నావనం నాసికాగతే ।
... ... ॥

(భై-ర-రక్తపిత్త.)

గరికవేళ్ళు, కలువపువ్వులలోని కింజల్కములు, మంజిష్ఠ, కూతుబిడము, తెల్లవట్టివేరు, నల్లవట్టివేరు, తుంగముస్తలు, మంచిగంధము, పద్మకాష్ఠము వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి, జలముతో నూరి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కమును, 1 ప్రస్థము మేక నెయ్యిని, 4 ప్రస్థములు బియ్యపుకడుగును, 4 ప్రస్థములు మేకపాలను ఒక పాత్రలో బోసి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది దూర్వాదిఘృత మనబడును. రక్తపిత్తమునందు రక్తము ముఖమునుండి స్రవించిన యెడల 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. నాసికనుండి స్రవించినచో నస్యమును, కర్ణమునుండి స్రవించిన కర్ణపూరణమును, నేత్రములనుండి స్రవించిన తర్పణమును, మేఢ్రము పాయువు మున్నగు స్రోతస్సుల నుండి స్రవించిన వస్తికర్మను, రోమకూపములనుండి స్రవించిన అభ్యంగమును ఈ ఘృతముతో నాచరించిన అవియెల్ల శమించును.

446. దూర్వాది క్వాథము

శ్లో॥ దూర్వా కసేరు పూతీకకుంభీకప్లవ శైవలం।
జలేన క్వథితం పీతం శుక్రమేహ హరంపరం॥

(గ-ని-ప్రమేహ.)

గరికవేళ్లు, పెద్దతుంగముస్తలు, నక్కెరకాయలు, పాదిరివేళ్లు, తుంగముస్తలు, నాచు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలిచి గొట్టి కషాయవిధి ననుసరించి పాకము జేసి కషాయమును సిద్ధము జేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన శుక్రమేహము శమించును.

(116) నీలినీ - నీలిచెట్టు.

447. నీలిన్యాది ఘృతము

శ్లో॥ నీలినీం త్రిఫలాం రాస్నాం బలాం కటుకరోహిణీం।
పచే ద్విడంగం వ్యాఘ్రీంచ పాలికాని జలాఢకే॥
రసే ऽష్టభాగ శేషేతు ఘృతప్రస్థం విపాచయేత్।
దధ్నః ప్రస్థేన సంయోజ్య సుధాక్షీర పలేనచ।
తతో ఘృతఫలం దద్యాద్వ్యాగూమండ మిశ్రితం।

జీర్ణేసమ్యగ్విరిక్తంచ భోజయేద్రసభోజనం ॥
గుల్మకుష్ఠోదరవ్యంగ శోఫపాండ్వామయ జ్వరాన్ ।
శ్విత్రం ప్లీహాన మున్మాదం హన్త్యేతన్నీలినీఘృతం ॥

(వా-గుల్మ.)

నీలిచెట్టువేళ్ళు, త్రిఫలములు (ప్రత్యేకముగ), సన్నరాష్ట్రము, చిట్టాముట్టి, కటుకరోహిణి, వాయువిడంగములు, వాకుడు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి, 4 ప్రస్థముల జలమునందువేసి $\frac{1}{2}$ ప్రస్థము మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నిందు 1 ప్రస్థము ఘృతమును, 1 ప్రస్థము పెరుగును, 1 పలము జేపాలమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది నీలిన్యాదిఘృతమనబడును. దీనిని విరేచనార్థము 1 పలము మోతాదు చొప్పున తేటగంజితో గలిపి సేవించవలెను. బాగుగ శోధనమైనపిమ్మట మాంసరసముతో జేర్చి ఆహారము దీసికొనవలెను. ఇందువలన గుల్మము, కుష్ఠము, ఉదరము, వ్యంగము, శోఫ, పాండు, జ్వరము, శ్విత్రము, ప్లీహవృద్ధి, ఉన్మాదము ఇవ్యాదిశమించును.

448. నీలికాది తైలము

శ్లో॥ నీలికా కేతకీ కందం భృంగరాజః కురంటకః ।
తథారుణస్య పుష్పాణి బీజకా కుసుమాన్యపి ॥
కృష్ణా స్త్రిలాశ్చ తగరం సమూలం కమలం తథా ।
అయోరజః ప్రియంగుశ్చ దాడిమత్వ గ్గుడూచికా ॥
త్రిఫలా పద్మ పంకశ్చ కల్కైరేభిః పృథక్ పృథక్ ।
కర్షమాత్రం పచేత్తైలం త్రిఫలాక్వాథ సంయుతః ॥
భృంగరాజరసే నైవ సిద్ధం కేశసిరీ కృతం ।
అకాలపలితం హన్తి దారుణం చోపజిహ్వికాం ॥

(శార్ఙ్గ-మ-అ-9.)

నీలియాకులు, మొగలివేళ్ళు, గుంటకలగరాకు, గోరింటపువ్వులు, మద్దిపువ్వులు, వేగిసపువ్వులు, నల్లనువ్వులు, గ్రంథితగరము, పద్మము (సమూలముగ) ఇనుపరజను, ప్రేంఖణపువ్వు, దానిమ్మకాయబెరడు, తిప్పతీగె, త్రిఫలములు (ప్రత్యేకముగ), తామరదుంపక్రింది బురద వీనిని ప్రత్యేకముగ 1 తులము

చొప్పునగ్రహించి, మెత్తగా నూరి కల్కము సిద్ధము జేయవలెను. పిమ్మట నొకపాత్రలో నీ కల్కమును 1 ప్రస్థము, తిలతైలమును 4 ప్రస్థములు, త్రిఫలా కషాయమును 4 ప్రస్థములు, గుంటకలగరాకు రసమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది నీలికాది తైల మనబడును. దీనిని నస్యాభ్యంగరూపమున నుపయోగించవలెను ఇందు వలన కేశములకు స్థిరత్వ మేర్పడును. పలితము నశించును. పాపజింహ్వాక శమించును

(117) పద్మకం - పద్మకాష్ఠము.

449. పద్మకాది లేహ్యము

శ్లో॥ పద్మకం త్రిఫలాం వ్యోషం విడంగం సురదారు చ ।
బలాం రాస్నాం చ తుల్యాని సూక్ష్మచూర్ణాని కారయేత్ ॥
సర్వైరేభిః సమం చూర్ణైః పృథక్ క్షౌద్రం ఘృతం సితాం ।
విమథ్య లేహయేల్లేహం సర్వకాస హరం శివం ॥

(చ-కాస.)

పద్మకాష్ఠము, త్రిఫలములు (ప్రత్యేకముగ), త్రికటుకములు (ప్రత్యేకముగ), వాయువిడంగములు, దేవదారు, చిట్టాముట్టి, సన్నరాష్ట్రము వీనన్నిటి సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను పిమ్మట నీ చూర్ణమునకు సమముగా తేనెను, ఘృతమును, చక్కెర చూర్ణమును జేర్చి అన్నింటిని కలిపి మెత్తగా లేహ్యమువలె మథించి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది పద్మకాదిలేహ్య మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన సమస్త కాసలును శమించును.

450. పద్మకాదిగణ కషాయము

(వా-సూ-అ.15.)

పద్మకాదిగణ ద్రవ్యములు * నీ సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి కషాయమును సిద్ధము జేయవలెను దీనిని

* పద్మకాదిగణము—ఔషధవిజ్ఞానమున 5 వ అధ్యాయమునందు జూడనగును.

1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన స్తన్యము వృద్ధి యగును. ధాతుపుష్టి, బృంహణము, జీవనము, సద్యశ్శుక్రమును గలుగును. పిత్తము శమించును.

(118) పనసః - పనసచెట్టు.

దీనిని గురించి ప్రత్యేకముగ యోగములు గానరావు.

(119) పరూషకం - చిట్టీత.

451. పరూషకాది ఘృతము

శ్లో॥ త్రాయన్తికా త్వామలకీ ద్రాక్షా కాకోలీ శతావరీః।
కసేరుకా కషాయేణ కల్కైరేభిః పచేద్ఘృతం॥
దత్వా పరూషక ద్రాక్షా కాశ్మర్యేక్షురసాన్ సమాన్।
పృథక్ప్రకార్యాః స్వరసా స్తథా క్షీరం చతుర్గుణం।
ఏతత్ప్రాయోగికం సర్పిః పారూషక మితిస్మృతం।
వాతరక్తే క్షతే క్షీణే వీసర్పే పైత్తికే జ్వరే॥　(చ- వాతరక్త.)

కలుకొరినుగ, నేలయుసిరిక, కాకోళి, క్షీరకాకోళి, పిల్లిపీచరగడ్డలు, వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి జలముతో నూరి కల్కము సిద్ధము జేయవలెను. పిమ్మట నొక పాత్రలో నీ కల్కమును 1 ప్రస్థము, ఘృతమును 1 ప్రస్థము, చిట్టీతపండ్ల రసమును 1 ప్రస్థము, ద్రాక్షపండ్ల రసమును 1 ప్రస్థము, పెద్దగుమ్ముడిపండ్ల రసమును 1 ప్రస్థము, చెరకురసమును 1 ప్రస్థము, నేలగుమ్ముడిగడ్డల రసమును 1 ప్రస్థము, పెద్దతుంగముస్తల కషాయమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది పరూషకాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున అభ్యసింపవలెను. ఇందువలన వాతరక్తము, ఉరఃక్షతము, విసర్పము, పిత్తజ్వరము, ఇయ్యవి శమించును.

452. పరూషకాది కషాయము

(వా-సూ-అ_15)

పరూషకాది గణద్రవ్యముల * ను సమాంశములుగ గ్రహించి, కషాయవిధి ననుసరించి కషాయము సిద్ధము చేయవలెను. దీనిని 1 పలము మోతాదు

---

* పరూషకాదిగణము — ఔషధవిజ్ఞానమున 5 వ అధ్యాయమునందు జూడనగును.

చొప్పున సేవించిన వాతము, తృష్ణ, మూత్రదోషము ఇయ్యవి శమించును.

120) పర్పాటకః - పర్పాటకము.

453. పర్పటాద్యరిష్టము

శ్లో॥ పర్పటక తులామేకాం చతుర్ద్రోణ జలేపచేత్ ।
క్వాథే పాదావశేషేచ శీతే పలశతద్వయం ॥
దద్యాద్గుడస్య ధాతక్యాః పలషోడశికా మతా ॥
గుడూచీ ముస్తకం దార్వీ దారు వ్యాఘ్రీ దురాలభా ।
చవ్యం చిత్రకమూలంచ త్రికటు క్రిమినాశనః ।
సర్వాణ్యేతాని సంచూర్ణ్య పలాంశేన వినిక్షిపేత్ ॥
స్థాపయిత్వా తతో భాండే మాసాదూర్ధ్వం పిబేదముం ।
పాండుగుల్మోదరాష్ఠీలాః కామలాంచ హలీమకం ॥
ప్లీహానం యకృతం శోథం సర్వాంచ విషమజ్వరం ।
ఏషో ఽరిష్టో నిహన్త్యాశు వృక్షమింద్రాశనిర్యథా ॥

(భై-ర-పాండుకామిలాది.)

పర్పాటకము 100 పలము గ్రహించి, నలియగొట్టి 64 పాసముల జలమును అందువేసి 16 పాసములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయము నొక భాండములో జేర్చి అందు 200 పలములు బెల్లమును గలుపవలెను. మరియు నందు 16 పలములు ఆరెపువ్వులు, తిప్పతీగ, తుంగముస్తలు, మానుపసపు, దేవదారు, వాకుడు, దురదగొండివేళ్ళు, చవ్యము, చిత్రమూలము త్రికటుకములు, (ప్రత్యేకముగ). వాయువిడంగములు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, ఈచూర్ణమునుగూడ చేర్చి, బాగుగా కలియగలిపి అరిష్టవిధానమున బంధించి, యొక మాస మటులనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది పర్పటాద్యరిష్ట మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన పాండు, గుల్మము, ఉదరము, అష్ఠీల, కామిల, హలీమకము, ప్లీహావృద్ధి, యకృద్వృద్ధి, శోథ, విషమజ్వరము ఇయ్యవి శమించును.

454. పర్పటాది కషాయము

శ్లో॥ ఏకః పర్పటకః శ్రేష్ఠః పిత్తజ్వరవినాశనః।
కిం పునర్యది యుజ్యేత చందనోశీర నాగరైః॥

(చ. ద. పిత్తజ్వర)

పర్పాటకమును నలియగొట్టి, కేవల మీయొక్క ద్రవ్యముతో గాని, దీనిని రక్తచందనమును, వట్టివేరును, శుంఠిని సమాంశములుగ గ్రహించి, నలియగొట్టి యీ ద్రవ్యసముదాయముతో గాని కషాయవిధి ననుసరించి కషాయమును సిద్ధము జేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన పిత్తజ్వరము శమించును.

(121) పలాశః - మోదుగచెట్టు

455. క్రిమిముద్గర రసము

శ్లో॥ క్రిమేణవృద్ధం రసగంధకౌ జమోదా విడంగం విషముష్టికా చ।
పలాశబీజం చ విచూర్ణ మస్య నిష్కప్రమాణం మధునావలీఢం॥
పిబేత్కషాయం ఘనజం తదూర్ధ్వం రసోఽయముక్తః క్రిమి
ముద్గరాఖ్యః।
క్రిమీన్ నిహన్తి క్రిమిజాంశ్చరోగాన్ సందీపయత్యగ్ని
మయం త్రిరాత్రాత్॥

(భై-ర. క్రిమిరోగ.)

శుద్ధిజేసిన పాదరసము 1 భాగము, శుద్ధిజేసిన గంధకము 2 భాగములు, ఓమము 3 భాగములు, వాయువిడంగాలు 4 భాగములు, శుద్ధిజేసిన విషముష్టి బీజములు 5 భాగములు, మోదుగమాడలు 6 భాగములు ఇటుల గ్రహించి, తొలుత రసగంధకములను కజ్జలిగానూరి అందు మిగిలిన ద్రవ్యముల మృదుచూర్ణమును జేర్చి చక్కగా కలియనూరవలెను. ఇది చూర్ణరూపముననే యుండును. ఇటుల సిద్ధము జేయబడినట్టిది క్రిమిముద్గరరసమనబడును. దీనిని 10 యవలు మొదలు 45 యవల వరకు మోతాదు చొప్పున తేనెతో గలిపి సేవించుచు ముస్తాకషాయమును అనుపానముగా దీసుకొనవలెను. ఇందు

వలన క్రిములు, క్రిములవలన శ్లేష్మము వికారములును శమించును. జాఠరాగ్ని వృద్ధిబొందును.

456. పలాశాది లేపము

శ్లో॥ పలాశోదుంబర ఫలం తిలతైలసమన్వితం।
మధునా యోని మాలిప్య గాఢీకరణ ముత్తమం॥
(భై-ర.యోనిరోగ.)

మోదుగ మాడలు, అత్తికాయలు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి అందు తగుమాత్రముగ తిలతైలమును, తేనెను జేర్చి వెన్నవలె నూరి యుంచవలెను. దీనిని శిథిలమైన యోనికి లేపనము జేసిన శీఘ్ర గాఢీకరణమగును.

457. కింశుకాదిగణము

శ్లో॥ కింశుకః కాశ్మరీ బిల్వ మగ్నిమంథ స్త్రికంటకః।
శ్యోనాకః శాలపర్ణీ చ సింహపుచ్ఛీద్వయం స్థిరా॥
పాటలా కంటకారీ చ బృహతీ బిల్వ ఏవచ।
కింశుకాదిగణో హ్యేష దోషత్రయ హరో మతః।
(ర-సా-సం.)

మోదుగవేళ్ళు, పెద్దగుమ్మిడివేళ్లు, శుంఠి, నెల్లివేళ్లు, పల్లేరుకాయలు, పెద్దమ్రానువేళ్ళు, కోలపొన్న, ముయ్యాకుపొన్న, అడవికోలపొన్న, అడవి ముయ్యాకుపొన్న, పాదిరివేళ్లు, వాకుడు, పెద్దములకవేళ్లు, మారేడువేళ్లు, వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. దీనిని 1/4 తులము మోతాదు చొప్పున సేవించిన త్రిదోషములు శమించును.
(122) ప్రసారిణీ - గొంతెమశామరు.

458. ప్రసారిణీ తైలము

శ్లో॥ ప్రసారిణీ తులాక్వాథే తైలప్రస్థ పయః సమం।
ద్విమేదా మిశి మంజిష్ఠా కుష్ఠ రాస్నా వచందనైః॥

జీవకర్షభ కాకోలీయుగలా మరదారుభిః।
కల్కైస్తైలం పచేత్సర్వ మారుతామయ నాశనం॥

(శా-వాతరోగ.)

గొం తెలకోమరును సమూలముగా 100 పలములు గ్రహించి మెత్తగా కచ్చాగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు కాచ వలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము తిలతైలమును, 1 ప్రస్థము ఆవుపాలను, మేద, మహామేద, సోపు, మంజిష్ఠ, చంగల్వకోష్ఠు, కస్తురిపసుపు(?), ఎర్రచందనము, జీవకము, ఋషభకము, కాకోలి, క్షీరకాకోలి, దేవదారు వీనిని ప్రత్యేకముగా 2 తులములు చొప్పున గ్రహించి, మెత్తగా దంచి జలముతో నూరి సిద్ధము జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైల పాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది ప్రసారిణీతైల మనబడును. దీనిని పానవస్త్యాభ్యంజన రూపమున నుపయోగించిన సమస్త వాతవ్యాధులును శమించును.

459. కుబ్జప్రసారిణీ తైలము

శ్లో॥ ప్రసారిణీ శతం క్షుణ్ణం పచేత్తోయా ర్మణేఘటే।
పాదశేషే సమం తైలం దధి దద్యాత్ సకాంజికం॥
ద్విగుణంచ పయో దత్వా కల్కాన్ ద్విపలికాం స్తథా।
చిత్రకం పిప్పలీమూలం మధుకం సైంధవం బలాం॥
శతపుష్పాం దేవదారు రాస్నాం వారణపిప్పలీం।
ప్రసారణ్యాశ్చ మూలాని మాంసీ భల్లాత కానిచ॥
పచేన్మృద్వగ్నినా తైలం వాతశ్లేష్మామయాన్ జయేత్।
అశీతిం నరనారీస్థాన్ వాతరోగాన్ వ్యపోహతి॥
కుబ్జస్తిమిత పంగుత్వం గృధ్రసీ ఖుడకార్దితం।
హనుపృష్ఠ శిరోగ్రీవా స్తంభం చాశు నియచ్ఛతి॥

(చ-ది-వాతరోగ.)

గొం తెమ గోమరును(సమూలముగ) 100 పలములు గ్రహించి, మెత్తగా కచ్చాగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు

గాచి వడియగట్టవలెను. పిమ్మట నీకషాయమునందు 4 ప్రస్థములు తిలతైలమును, 4 ప్రస్థముల పెరుగుమీదితేటను, 4 ప్రస్థములు కాంజికమును, 8 ప్రస్థమును పాలును జేర్చవలెను. చిత్రమూలము 2 పలములు, మోడి 2 పలములు, అతిమధురములు 2 పలములు, సైంధవలవణము 2 పలములు, చిట్టాముట్టి 2 పలములు, శతపుష్పి 2 పలములు, దేవదారు 2 పలములు, సన్నరాష్ట్రము 2 పలములు, గజపిప్పలి 2 పలములు, గొంతెమకోరు 2 పలములు, జటామాంసి 2 పలములు, నల్లజీడిగింజలు 2 పలములు, ఇటుల గ్రహించి, మెత్తగా దంచి, జలముతో నూరి సిద్ధముజేసిన వీని కల్కమును గూడ నందు జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది కుబ్జప్రసారిణీ తైలమనబడును. దీనిని పానవస్త్యాభ్యంగ రూపమున నుపయోగించిన సమస్త వాతశ్లేష్మ వ్యాధులు శమించును. అందు విశేషముగ కుబ్జవాతము, స్తిమితవాతము, ఖంజవాతము, గృధ్రసీ. వాతము, ఖుడవాతము, అర్దితవాతము, హనుస్తంభము, పృష్ఠస్తంభము, శిరస్తంభము, గ్రీవాస్తంభము ఇవి యెల్ల శమించును.

460. త్రిశతీప్రసారిణీ తైలము

శ్లో॥ సమూలపత్రశాఖాశ్చ జాతసారాం ప్రసారిణీం।
కుట్టయిత్వా పలశతం దశమూలశతం తథా ॥
అశ్వగంధా పలశతం కటాహే సమధిక్షిపేత్ ।
వారిద్రోణే పృథక్కృత్వా పాదశేషేఽవతారితం ॥
కషాయసమమాత్రంతు తైలత్రిప్రదాపయేత్ ।
దధ్నస్తథాఢకం దత్వా ద్విగుణం చామ్లకాంజికాత్ ॥
చతుర్ద్రోణేన పయసా జీవనీయైః పలోన్మితైః।
శృంగబేరపలాత్ పంచ త్రింశత్ భల్లాతకాని చ ॥
ద్వేపలే పిప్పలీమూలాత్ చిత్రకాచ్చపలద్వయం।
యవక్షార పలేద్వేచ సైంధవస్య పలద్వయం ॥
సౌవర్చలపలే ద్వే చ మంజిష్ఠాయాః పలద్వయం ॥
ప్రసారిణీ పలేద్వే చ మధుకస్య పలద్వయం ॥
సర్వాణ్యేతాని సంహృత్య శనైర్మృద్వగ్నినా పచేత్ ।
ఏతదభ్యంజనే శ్రేష్ఠం వస్తికర్మ నిరూహణే॥

పానే నస్యే చ దాతవ్యం నక్వచిత్ ప్రతిహన్యతే।
అశీతిం వాతజాన్ రోగాన్ చత్వారింశచ్చ పైత్తికాన్ ॥
వింశతిం శ్లేష్మికాంశ్చైవ సర్వానేతాన్ వ్యపోహతి।
... ...
ఏతదుపయుజ్యమానః ప్రసన్నవర్ణేంద్రియో భవతి ॥

(భై-ర.వాతరోగ.)

గొంతెమగొమరు సమూలముగ 100పలములు గ్రహించి, మెత్తగానలియ గొట్టి 16ప్రస్థముల జలమునందువేసి 4ప్రస్థములు మిగులు వరకుగాచి వడియగట్ట వలెను. ఇటులనే దశమూలములు 100పII లు, పెన్నేరుగడ్డ 100పIIలు,గ్రహించి ప్రత్యేక ప్రత్యేకముగ 4 ప్రస్థముల కషాయములను సిద్ధము జేసి, యీ మూడింటి నొకపాత్రలో బోసి అందు 12 ప్రస్థముల తిలతైలమును, 4 ప్రస్థములు పెరుగుమీది తేటను, 24 ప్రస్థములు పులికడుగును, 64 ప్రస్థములు పాలను జేర్పవలెను. జీవనీయగణద్రవ్యములు (ప్రత్యేకముగ) 1 పలములు, శొంఠి 5 పలము, నల్లజీడిగింజలు 30 పలములు, మోడి 2 పలములు, చిత్రమూలము 2 పలములు, యవక్షారము 2 పలములు, సైంధవలవణము 2 పలములు, సౌవర్చలవణము 2 పలములు, మంజిష్ఠ2 పలములు, గొంతెమగొమరు 2 పలములు, అతిమధురము 2 పలములు ఇటుల గ్రహించి, వీనిని మెత్తగా దంచి, జలముతో నూరి సిద్ధముజేసిన కల్కమును గూడ పైవానిలో జేర్చి, మందాగ్నిచే తైలపాకముజేసి వడియకట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది త్రిశతీ ప్రసారిణీ తైలమనబడును. దీనిని పాననస్యాభ్యం జనవస్తి రూపమున నుప యోగించవలెను. ఇందువలన 80 వాతవ్యాధులును, 40 పిత్తవ్యాధులును, 20 శ్లేష్మవ్యాధులును, శమించును. మరియు, విశేషముగ గృధ్రసీవాతము, అస్థిభంగము, అగ్నిమాంద్యము, అరుచి, అపస్మారము, ఉన్మాదము, భ్రమ, మందగమనము, త్వగ్గతవాతము, శిరోవాతము, సంధివాతము, జానువాతము, పాదవాతము, పృష్ఠవాతము, పక్షాఘాతము, సర్వాంగవాతము, వాతగుల్మము, వంధ్యాత్వము ఇవియెల్లశమించును. మరియు, మిగులరసాయనము, వర్ణమును, ఇంద్రియ ప్రసాదనమును గలిగించును.

461. సప్తశతిక ప్రసారిణీ తైలము

శ్లో॥ సమూలపత్రా ముత్పాట్య శరత్కాలే ప్రసారిణీం ।
శతం గ్రాహ్యం సహచరాత్ శతావర్యాః శతం తథా ॥
బలాత్మగుప్తాశ్వగంధా కేతకీనాం శతం శతం ।
పచేచ్చతుర్గుణే తోయే ద్రవైస్తైలాఢకం భిషక్ ॥
మస్తు మాంసరసం చుక్రం పయశ్చాఢక మాత్రికం ।
దధ్యాఢకసమాయుక్తం పాచయేన్మృదునాగ్నినా ॥
ద్రవ్యాణాం తు ప్రదాతవ్యా మాత్రా చార్ధపలాంశికా ।
తగరం మదనం కుష్ఠం కేసరం ముస్తకం త్వచం ।
రాస్నా సైంధవ పిప్పల్యో మాంసీ మంజిష్ఠ యష్టికాః ।
తథా మేదా మహామేదా జీవకర్షభకౌ పునః ॥
శతపుష్పా వ్యాఘ్రనఖం శుంఠి దేవాహ్వమేవ చ ।
కాకోలీ క్షీరకాకోలీ వచా భల్లాతకం తథా ॥
పేషయిత్వా సమానేతాన్ సాధనీయా ప్రసారిణీ ।
నాతిపక్వం న వా హీనం సిద్ధం పూతం నిధాపయేత్ ॥
యత్ర యత్ర ప్రదాతవ్యా తన్మే నిగదతః శృణు ।
కుబ్జానా మథ పంగూనాం వామనానాం తథైవ చ ॥
... ...
వస్తౌ పానే తథాభ్యంగే నస్యే చైవ ప్రయోజయేత్ ।
ప్రయుక్తం శమయత్యాశు వాతజాన్ వివిధాన్ గదాన్ ॥

(భై-ర-వాతవ్యా

గొంతెపగొమరు (సమూలముగ) 100 పలములు, ములుగోరింట వే 100 పలములు, పిల్లిపీచరవేళ్లు 100 పలములు, చిట్టాముట్టి 100 పలములు, మురదగొండివిత్తులు 100 పలములు, పెన్నేరుగడ్డ 100 పలములు, మొగ యూడలు 100 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి ప్రత్యే ప్రత్యేకముగ 25 ప్రస్థముల జలమునందువేసి నాలవభాగము మిగులువర గాచవలెను. పిమ్మట నీ కషాయముల నేడింటి నేకముజేసి యందు 4 ప్ర ములు తిలతైలమును, 4 ప్రస్థములు పెరుగుమీది తేటను, 4 ప్రస్థములు మాం కషాయమును, 4 ప్రస్థములు కాంజికమును, 4 ప్రస్థములు పాలను, 4 ప్ర

ములు పెరుగును జేర్చవలెను. గ్రంథితగరము, మ్రింగకాయలు, చెంగల్వకోష్టు, నాగకేసరాలు, తుంగముస్తలు, లవంగపట్ట, సన్నరాష్ట్రము, సైంధవలవణము, పిప్పళ్ళు, గజపిప్పలి, జటామాంసి, మంజిష్ఠ, అతిమధురము, మేదా, మహామేద, జీవకము, ఋషభకము, శతపుష్పి, నఖించిప్పలు, శుంఠి, దేవదారు, కాకోళి, క్షీరకాకోళి, వస, నల్లజీడిగింజలు, ఇవన్నియు ఒక్కొక్కటి పలము చొప్పున గ్రహించి, వీనిని మెత్తగా దంచి, జలముతో నూరి సిద్ధము జేసిన వీని కల్కమును గూడ జేర్చి మృదాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇట్లు సిద్ధము జేయబడినది సప్తశతిక ప్రసారిణీ తైల మనబడును. దీనిని పాననస్యాభ్యంగ వస్తిరూపమున నుపయోగించవలెను. ఇందువలన కుబ్జవాతము, పంగువాతము, వామనవాతము, శుష్కాంగవాతము, అస్థిభగ్నము, సంధిభగ్నము, వాతరక్తము, చిత్తవిభ్రంశము, క్షీణశుక్రము మున్నగు వాతవికారములెల్ల శమించును. మిగుల వాజీకర మగును.

462. ఏకాదశశతిక మహాప్రసారిణీ తైలము

శ్లో॥ శాఖామూలదలైః ప్రసారిణీతులాః తిస్రః కురంటీతులే।
భిన్నాయాశ్చ తులే తులే రుబుకతో రాస్నా శిరీషాత్తులాం॥
దేవాహ్వాచ్చ సకేతకాత్ ఘటశతే నిఃక్వాథ్య శుంభాంశికే।
తోయే తైలఘటం తుషాంబు కలశౌ దత్వాఢకం మస్తునః॥
శుక్తాచ్ఛాగరసాదధేనురసతః క్షీరాచ్చ దత్వాఢకం।
స్పృక్కా కర్కటజీవకాద్యవికషా కాకోలికా కచ్ఛురాః॥
మూర్త్మైన్మలా ఘనసారకుందుసరలా కాశ్మీరమాంసీనఖైః।
కాలీయోత్పలపద్మకాహ్వయనిశా కక్కోలకగ్రంథికైః॥
చాంపేయాభయచోచ పూగకటుకా జాతీఫలాభీరుభిః।
శ్రీవాసా మరదారు చందన వచా శైలేయ సింధూద్భవైః॥
తైలాంభోదకటంభరాంఘ్రినలికా వృశ్చీరకచోరకైః।
కస్తూరీ దశమూల కేతక నతధ్యామాశ్వగంధాంబుభిః॥
కాంభీతార్క్ష్యజశల్లకీ ఫలలఘుశ్యామాశతాహ్వామయై।
స్థూలాతత్రిఫలాబ్జకేసరమహాశ్యామా లవంగాన్వితైః।

సహోష్ణైస్త్రిపలైర్గృహీయసి పచేన్మందేనపాత్రే ఽగ్నినా।
పానాభ్యంజన వస్తినస్య విధినా తన్మారుతం నాశయేత్॥
... ...

(ఖైరవాతరోగ.)

గోంతెమగోమరు (సమూలము)300 పలములు, ములుగోరింటవేళ్లు200 పలములు, తిప్పతీగె 200 పలములు, ఆముదపువేరు 200 పలములు, సన్నరాష్ట్రము 50పలములు,దిరిశెనచక్క-50ప॥లు, దేవదారు50ప॥లు, మొగలియూడలు 50పలములు ఇటులగ్రహించి, మెత్తగా నలియగొట్టి 1600 ప్రస్థముల జలమునందువేసి 32 ప్రస్థములు మిగులువరకు కాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయములో 16 ప్రస్థములు తిలతైలమును, 32 ప్రస్థములు కాంజికమును, 4 ప్రస్థములు పెరుగుమీది తేటను, 4 ప్రస్థములు శుక్తమును, 4 ప్రస్థములు మేకమాంసముయొక్క కషాయమును, 4 ప్రస్థములు చెరకురసమును, 4 ప్రస్థములు పాలను జేర్చవలెను. మరియు, స్పృక్కయను గంధద్రవ్యము, కర్కాటకశృంగి, జీవకాది గణద్రవ్యములు (ప్రత్యేకముగ), మంజిష్ఠ, కాకోళి, దురదగొండివిత్తులు, చిన్నయేలకులు, పచ్చకర్పూరము, సాంబ్రాణి, సరళదేవదారు, పెగ్గుమ్మిడివేళ్లు, జటామాంసి, నఖంచిప్పలు, కృష్ణాగరు, నల్లకలువదుంపలు, పద్మకాష్ఠము, పసపు, తక్కోలాలు, మోడి, సంపెంగమొగ్గలు, వట్టివేరు, లవంగిపట్ట, పోకగాయలు, కటుకరోహిణి, జాజికాయలు, పిల్లిపీచరగడ్డలు, దేవదారునిర్యాసము, దేవదారు, మంచిగంధము, వస, రాతిపువ్వు, సైంధవలవణము, శిలాజతు, తుంగముస్తలు, పెదమ్రానువేళ్ళు, పవడపుతీగె, తెలుకొండిచెట్టు, కచోరములు, కస్తూరి దశమూలములు (ప్రత్యేకముగ), మొగలియూడలు, గ్రంథితగరము, మాచిపత్రి, పెన్నేరుగడ్డ, కురువేరు, రేణుకలు, రసాంజనము, అందుగుకాయలు, అగరుకట్టె, తెగడవేరు, శతపుష్ప, చంగల్వకోష్ఠు, నల్లజీడిగింజలు, త్రిఫలములు (ప్రత్యేకముగ), పద్మకేసరములు, తెల్లతెగడవేరు, లవంగములు, త్రికటుకములు (ప్రత్యేకముగ) దీనిని ప్రత్యేకముగ 3 పలములు చొప్పున గ్రహించి, ఇందలి పచ్చకర్పూరమును కస్తూరిని విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా దంచి జలముతో నూరి సిద్ధము జేసిన కల్కమునుగూడ పైవానితో జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇది కొంచెము చల్లబడు సమయమున పచ్చకర్పూర చూర్ణమును,

కెసిన్నాదీని యిందు బాగుగా కలియ గలిపి దృఢముగ మూసియుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది ఏకాదశశతిక మహాప్రసారిణీ తైలమనబడును. దీనిని పాన నస్యాభ్యంజన వస్తిరూపమున నుపయోగింపవలెను. ఇందువలన సర్వాంగవాతము, అర్ధాంగవాతము, ఏకాంగవాతము, సంధిగతవాతము, అస్థిగతవాతము, మజ్జాగతవాతము శ్లేష్మజవ్యాధులు, పిత్తజవ్యాధులు, వంధ్యాత్వము, అస్థిభగ్నము మున్నగునవి శమించును. మరియు, బృంహణము, ధాతుస్థైర్యకరము, రసాయనము.

463. అష్టాదశశతిక ప్రసారిణీ తైలము

శ్లో॥ సమూలదలశాఖాయాః ప్రసారణ్యాః శతత్రయం।
శతమేకం శతావర్యాః అశ్వగంధాశతం తథా॥
కేతకీనాం శతంచైకం దశమూలాచ్ఛతం శతం।
శతం వాట్యాలకస్యాపి శతం సహాచరస్య చ॥
జలద్రోణశతం దత్వా శతాభాగావశేషితం।
తత్తేన కషాయేణ కషాయద్విగుణేన చ॥
సుపక్వేతే నారనాళేన దధిమస్త్వాఢకేన చ।
క్షీరతు ల్యేతు నిర్వ్యాసం ఛాగమాంస రసాఢకైః।
తైలద్రోణం సమాయుక్తం దృఢే పాత్రే నిధాపయేత్।
ద్రవ్యాణి యాని పేష్యాణి తాని వక్ష్యామ్యతః పరం॥
భల్లాతకం నతం శుంఠీ పిప్పలీ చిత్రకం శఠీ।
వచా స్పృక్కా ప్రసారిణ్యా పిప్పల్యా మూలమేవ చ॥
దేవదారుశతాహ్వా చ సూక్ష్మైలా త్వచవాలకం।
కుంకుమం మదమంజిష్టా తురుష్కం నఖికాగురు॥
కర్పూరం కుందురు నిశా లవంగం ధ్యామచందనం।
కక్కోలం నలికా ముస్తం కాలీయోత్పలపత్రికం॥
శఠీ హరేణుశైలేయం శ్రీవాసం చ సకేతకం।
త్రిఫలా కచ్చురాభీరు సరళం పద్మకేసరం॥
ప్రియంగూశీరనలదం జీవకాద్యం పునర్నవా।
దశమూల్య శ్వగంధే చ నాగపుష్పం రాసాంజనం॥

కటుకా జాతిపూగానాం ఫలాని శల్లకీరసం ।
భాగాన్ త్రిపలికాన్ దద్యా శనైర్మృద్వగ్నినా పచేత్ ॥
విస్తీర్ణే సుదృఢే పాత్రే ప్రాచ్యేషా తు ప్రసారిణీ ।
ప్రయోగః షడ్విధశ్చాత్ర రోగార్తానాం విధీయతే ॥
అభ్యంగాత్ త్వగ్గతం హన్తి పానాత్ కోష్ఠగతం తథా ।
భోజనాత్ సూక్ష్మనాడీస్థాన్ నస్యాదూర్ధ్వగతం తథా ॥
పక్వాశయగతే బస్తిర్నిరూహః సర్వగామికే ।
... ... ॥

(భై-ర. వాతరోగ.)

గొంతెమగొమరు (సమూలము) 300 పలములు, పిల్లిపీచరగడ్డలు 100 పలములు, పెన్నేరుగడ్డ 100 పలములు, ముగలియాడలు 100 పలములు. దశమూలములు 100 పలములు (ప్రత్యేకముగ), చిట్టాముట్టి 100 పలములు, ములుగోరింట వేళ్లు 100 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 1600 ప్రస్థముల జలమునందు వేసి 100 ప్రస్థములు మిగులు వరకు గాచవలెను. పిమ్మట నీ కషాయమునందు 200 ప్రస్థములు కాంజికమును, 4 ప్రస్థములు పెరుగుమీది తేటను, 4 ప్రస్థములు పాలను, 4 ప్రస్థములు శుక్తమును, 4 ప్రస్థములు చెరుకురసమును, 4 ప్రస్థములు మేకమాంసముయొక్క కషాయమును, 16 ప్రస్థములు తిలతైలమును చేర్చవలెను. మరియు, నల్లజీడిగింజలు, గ్రంథితగరము, శుంఠి, పిప్పళ్లు, చిత్రమూలము, కచోరాలు, వస, స్పృక్కయను గంధద్రవ్యము, గొంతెమగొమరువేళ్లు, మోడి, దేవదారు, శతపుష్పి, చిన్నఏలకులు, లవంగిపట్ట, కురువేరు, కుంకుమపువ్వు, కస్తూరి, మంజిష్ఠ, తురుష్కనిర్యాసము, నఖంచిప్పలు, అగరు, పచ్చకర్పూరము, సాంబ్రాణి, పసుపు, లవంగము, మాచిపత్రి, మంచిగంధము, తక్కోలము, పవడపుతీగె, తుంగముస్తలు, మ్రానుపసుపు, నల్లకలువదుంపలు, ఆకుపత్రి, పెద్దకచోరాలు, రేణుకలు, జాతిపువ్వు, దేవదారు నిర్యాసము, ముగలియాడలు, త్రిఫలములు (ప్రత్యేకముగ), మురదగొండివిత్తులు, పిల్లిపీచరగడ్డలు, సరళదేవదారు, పద్మకేసరము, ప్రేంఖణము, వట్టివేరు, పెదవట్టివేరు, జీవకాది గణద్రవ్యములు (ప్రత్యేకముగ), తెల్లగలిజేరువేళ్ళు, దశమూలములు, (ప్రత్యేకముగ) పెన్నేరుగడ్డ, నాగకేసరాలు, రసాంజనము, కటుకరోహిణి, జాజికాయలు, పోక

కాయలు, అందుగుబంక వీనిని ప్రత్యేకముగ 3 పలములు చొప్పున గ్రహించి ఇందే పచ్చకర్పూరము, కస్తూరి, కుంకుమపువ్వు వీనిని విడచి, మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి జలముతో నూరి సిద్ధము జేయబడిన కల్కమును గూడ నందు జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇది కొంచెము చల్లబడుచున్నప్పుడు పచ్చకర్పూర చూర్ణమును, కస్తూరిని, కుంకుమపువ్వు చూర్ణమును జేర్చి బాగుగా కలియగలిపి దృఢముగ మూసి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది యష్టాదశశతిక ప్రసారిణీ తైల మనబడును. దీనిని పానవస్త్యభ్యంజనాది రూపమున నుపయోగింపవలెను. అందు అభ్యంగము జేసిన త్వగ్గతములగు వాతవ్యాధులును, పానము జేసిన కోష్ఠగతములగు వాతవ్యాధులును, ఆహారముతో గూడ జేర్చి సేవించిన సూక్ష్మనాడుల నాశ్రయించిన వాతవ్యాధులును, నస్యము జేసిన జత్రూర్ధ్వగతవాతవ్యాధులను అనువాసనవస్తి జేసిన పక్వాశయగత వ్యాధులును, నిరూహవస్తి జేసిన సర్వదేహగత వ్యాధులును శమించును. మరియు, నిది మిగుల రసాయనము.

464. మహారాజప్రసారిణీ తైలము

శ్లో॥ శతత్రయం ప్రసారిణ్యాః శ్వే చ పీతసహాచరాత్ ।
అశ్వగంధైరండబలావరీ రాస్నా పునర్నవాః ॥
కేతకీ దశమూలం చ పృథక్ త్వక్ పారిభద్రతః ।
ప్రత్యేక మేషాం తు తులా తులార్ధం కిలిమాత్తథా ॥
తులార్ధం స్యాచ్ఛిరీషాచ్చ లాక్షాయాః పంచవింశతిః ॥
పలాని లోధ్రాచ్చ తథా సర్వమేకత్ర సాధయేత్ ।
జలశుంచాఢకశతే సపాదే తత్ర శేషయేత్ ।
ద్రోణద్వయం కాంజికస్య షడ్వింశత్యాఢకాన్వితం ॥
క్షీరదధ్నోః పృథక్ ప్రస్థాః దశమస్త్వాఢకం తథా ।
ఇక్షోరసాఢకా చాపి ఛాగమాంసతులాత్రయే ॥
జలేపంచచత్వారింశత్ ప్రస్థే పక్వే తు వేషయేత్ ।
సప్తదశరసప్రస్థాన్ మంజిష్ఠాక్వాథ ఏవ చ ॥
గుడవో నాఢకోన్మానో దద్యైరేభిస్తు సాధయేత్ ।
సుశుద్ధం తిలతైలస్య ద్రోణం ప్రస్థేన సంయుతం ॥

ఆద్య ఏభిర్ద్రవైః పాకః కల్కో భల్లాతకం కణా ।
నాగరం మరిచం చైవ ప్రత్యేకం షట్పలోన్మితం ॥
పథ్యాక్షధాత్ర్యః సరళం శతాహ్వా కర్కటో వచా ।
చోరపుష్పీ శఠీ ముస్తద్వయం పద్మం చ సోత్పలం ॥
పిప్పలీమూల మంజిష్ఠా సాశ్వగంధా పునర్నవా ।
దశమూలం సముదితం చక్రముద్గౌ రసాంజనం ॥
గంధతృణం హరిద్రా చ జీవనీయోగణస్తథా ।
ఏషాం ద్విపలికైర్భాగైః ఆద్యఃపాకో విధీయతే ॥
దేవపుష్పీ బోలపత్రం శల్లకీరస శైలజే ।
ప్రియంగూశీరమధురీ మాంసీదారు బలా చలా ॥
శ్రీవాసో నలికాఖోటేః సూక్ష్మైలా కుందురున్మురా
దమనం రేణుకా స్పృక్కా మరువం చ పలత్రయం ।
నఖీత్రయం చ త్వక్పత్రీ పామురా పూతిచంపకం ॥
ప్రత్యేకం గంధతోయేన ద్వితీయః పాక ఇష్యతే ।
(గ్రంధోదకం తు త్వక్పత్రీ పత్ర కోశీరముస్తకం ।
ప్రత్యేకం సరళామూలం పలాని పంచవింశతిః ॥
కుష్ఠార్ధభాగోఽత్ర జలప్రస్థాస్తు పంచవింశతిః ।
అర్ధావశిష్టాః కర్తవ్యాః పాకే గంధాంబుకర్మణి ॥)
గంధాంబు చందనాంబుభ్యాం తృతీయః పాక ఇష్యతే ।
కల్కోఽత్ర కేసరం కుష్ఠం త్వక్ కాలీయక కుంకుమం ॥
భద్రశ్రియం గ్రంధిపర్ణం లతా కస్తూరికా తథా ।
లవంగాగరుకక్కోలజాతీకోశఫలాని చ ॥
ఏలా లవంగంహల్లీ చ ప్రత్యేకం త్రిపలోన్మితం ।
కస్తూరీ షట్పలా చంద్రాత్ పలం సార్ధంచ గృహ్యతే ॥
వేధనార్థం పునశ్చంద్రమదౌ దేయౌ తథోన్మితౌ ।
మహాప్రసారణీ సేయం రాజభోగ్యా ప్రకీర్తితా ।
గుణాన్ ప్రసారిణీనాం తు వహత్యేషా బలోత్తమా ॥

(భై. ర. వాతరోగ.)

గొంతెమగోమరు (సమూలము) 300 పలములు, ములుగోరింట 200 పలములు, పెన్నేరుగడ్డ 100 పలములు, ఆముదపువేరు 100పలములు, చిట్టాముట్టి

100పలములు, తెల్లగలిజేరువేరు 100 మొగలియూడలు పలు, 100 పలములు, దశమూలములు (ప్రత్యేకముగ) 100 పలములు, వేపచెక్క 100 పలములు- దేవదారు 50 పలములు, దిరిశనపట్ట 50 పలములు, లక్క 25 పలములు. లొద్దుగపట్ట 25 పలములు ఇటుల గ్రహించి, వీనిని మెత్తగా నలియగొట్టి 2500 ప్రస్థముల జలమునందువేసి, 332 ప్రస్థములు మిగులువరకు కాచవలెను. పిమ్మట నీ కషాయమునందు 26 ప్రస్థముల కాంజికమును, 10 ప్రస్థముల పాలను, 10 ప్రస్థముల పెరుగును, 4 ప్రస్థములు పెరుగుమీదితేటను, 8 ప్రస్థములు చెరకురసమును, 17 ప్రస్థముల మాంసరసమును (మేకమాంసము 300 పలములు గ్రహించి 45 ప్రస్థముల జలమునందువేసి 17 ప్రస్థములు మిగులువరకు కాచిన మాంసకషాయమును, 15 ప్రస్థములు మంజిష్ఠకషాయమును, 17 ప్రస్థమును తిలతైలమును జేర్పవలెను. మరియు, నల్లజీడిగింజలు, పిప్పళ్లు, శుంఠి, మిరియాలు వీనిని ప్రత్యేకముగ 6 పలముల చొప్పునను, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికపప్పు, సరళదేవదారు, శతపుష్పి, కర్కాటకశృంగి, వస, మాచిపత్రి, కచోరాలు, పెదతుంగముస్తలు, చిన్నతుంగముస్తలు, పద్మకందము, నల్లకలువదుంపలు, మోడి, మంజిష్ఠ, పెన్నేరుగడ్డ, తెల్లగలిజేరువేరు, దశమూలములు, తగిరశవిత్తులు, రసాంజనము, గంధతృణము, పసపు, జీవనీయగణద్రవ్యములు (ప్రత్యేకముగ) వీనిని ప్రత్యేకముగ 2 పలములచొప్పునను గ్రహించి వీని నన్నింటిని మెత్తగా చూర్ణించి సిద్ధము జేసిన కల్కమును గూడ పై దానితో జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేసిన ఇయ్యది మొదటిపాకము పూర్తిజేసి నట్లగును. పిమ్మట నీ తైలమును పాత్రలో బోసి అందు 12½ ప్రస్థములు గంధోదకము (గంధోదక విధానము—లవంగపట్ట, పచ్చాకు, ఆకుపత్రి, వట్టివేరు, తుంగముస్తలు, తెగడవేరు వీనిని ప్రత్యేకముగ 25 పలములు చొప్పునను, చంగల్వకోష్ఠు 12½ పలములను గ్రహించి, వీనినెల్ల మెత్తగా నలియగొట్టి 25 ప్రస్థముల జలమునందువేసి 12½ ప్రస్థములు మిగులువరకు గాచిన యియ్యది గంధోదక మనబడును.) దేవపుష్పి, బోలపత్రము, అందుగునిర్యాసము, శిలాజతు, ప్రేంఖణపువ్వు, వట్టివేరు, సోపు, జటామాంసి, దేవదారు, చిట్టాముట్టి, సిల్హకమను గ్రంథద్రవ్యము, దేవదారునిర్యాసము, పవడపుతీగె, గవ్వపలుకు, సాంబ్రాణి, చిన్నయేలకులు, సాంబ్రాణి, మురయను గ్రంథద్రవ్యము, మూడు విధములగు నఖంచిప్పలు, లవంగపట్ట, ఆకుపత్రి, తిప్పతీగె, గంధ

మార్జారబీజము (పునుగు), సంపెంగమొగ్గలు, దమనము, రేణుకలు, స్పృక్క, ప్రి
యంగు గ్రంథిపర్ణము, మరువము వీనిని ప్రత్యేకముగ 3 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా నూరి సిద్ధముజేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైల పాకము జేసి వడియగట్టవలెను. ఇట్లు జేసిన యియ్యది ద్వితీయపాకము పూర్తి జేసిన ట్లగును. అటుపిమ్మట నీ తైలమును తిరిగి పాత్రలో బోసి అందు 12½ ప్రస్థములు పైని జెప్పిన గంధోదకమును, 12½ ప్రస్థములు చందనకషాయమును, నాగకేసరము, చంగల్వకోష్ఠు, లవంగపట్ట, మాంసిపసుపు, కుంకుమపువ్వు, మంచిగంధము, మాచిపత్రి, లతాకస్తూరి, లవంగము, కృష్ణాగరు, తక్కోలము, జాపత్రి, జాజికాయ, ఏలకులు, లవంగపట్ట (పెద్దది) వీనిని ప్రత్యేకముగ 3 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా నూరి సిద్ధము జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను ఇట్లు జేయుట వలన తృతీయపాకము పూర్తిజేసిన ట్లగును అనగా - నీ తైలమును పైని జెప్పిన విధానమున మూడు మారులు పాకము జేయవలెనని భావము. అటుల మూడవపాకాంతమున అయ్యది కొంచెము చల్లబడుసమయమున 6 పలములు కస్తూరిని, 1½ పలము పచ్చకర్పూరమును మెత్తగా చూర్ణించి అందు కలుపవలెను. అనగా - నొక ఖల్వమున కస్తూరి పచ్చకర్పూరమును మెత్తగా నూరి కొద్దిగా పై తైలము నందు జేర్చి బాగుగా మర్దించి, దీనిని పై తైల మొత్తములో జేర్చి, కలియగలిపి దృఢముగా మూసి యుంచవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టిది మహారాజప్రసారిణీ తైల మనబడును. దీనిని వాతవ్యాధులందు ఇతరప్రసారిణీ తైలములవలెనే యుపయోగింపవలెను. ఇది మిక్కిలి శ్రేష్ఠమైన గుణములను గలిగియుండును.

(123) ప్లక్షః - జువ్విచెట్టు.

దీనినిగురించి ప్రత్యేకయోగములు గానరావు.

(124) పాటలా - పాదిరిచెట్టు.

465. పాటలా పుష్పాది క్వాథము

శ్లో॥ పాటలీకుసుమం యష్టిః పద్మ కోశీరచందనం।
ధాత్రీ ద్రాక్షాయుతః క్వాథః హ్యాస్యదాహనివారకః॥

(వై-చిం.జ్వర)

పాదిరిపువ్వులు, అతిమధురము, పద్మకాష్ఠము, వట్టివేరు, చందనము, ఉసిరిపప్పు, చంగల్వకోష్టు వీనిని సమభాగములుగ గ్రహించి కషాయవిధి ననుసరించి సిద్ధము జేయబడిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన అన్తర్దాహ జ్వరము శమించును.

466. పాటలాద్యంజనము

శ్లో॥ పాటల్యర్జునశ్రీపర్ణీ ధాతకీ ధాత్రిబిల్వతః ।
పుష్పాణ్యథ బృహత్యోశ్చ బింబీ లోటాచ్చ తుల్యశః ॥
సమంజిష్ఠాని మధునా పిష్టానిక్షురసేన వా ।
రక్తాభిష్యన్దశాన్త్యర్థం ఏతదంజనమిష్యతే ॥

(సు-ఉ. నేత్ర౧౨.)

పాదిరిపువ్వులు, మద్దిపువ్వులు, పెద్దగుమ్మడిపువ్వులు, ఆరెపువ్వు, ఉసిరిక పువ్వులు, మారేడుపువ్వులు, వాకుడుపువ్వులు, పెద్దములక పువ్వులు, తెల్లలొద్దుగపట్ట, మంజిష్ఠ వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి, తేనెతోగాని, చెరకురసముతోగాని వెన్నవలె నూరి రసక్రియసిద్ధము జేయవలెను. దీనిని యథోక్త విధానమున నేత్రములకంజనమువేసిన రక్తాభిష్యందము శమించును.

(125) పాఠా - విషబొద్ది లేక, చిరుబొద్ది.

467. పుష్యానుగ (పాఠాది) చూర్ణము

శ్లో॥ పాఠా జంబ్వామ్రయోర్మధ్యం శిలోద్భేదం రసాంజనం।
అంబష్ఠా శాల్మలీ శ్లేష్మం సమంగాం వత్సకత్వచం ॥
బాహ్లీకాతివిషే బిల్వం ముస్తం లోధ్రం సగైరికం।
కట్వంగం మరిచం శుంఠీం మృద్వీకాం రక్తచందనం ॥
కట్ఫలం వత్సకానన్తా ధాతకీ మధుకార్జునం ।
పుష్యేణోద్ధృత్య తుల్యాని సూక్ష్మచూర్ణాని కారయేత్ ॥

తానిక్షౌద్రేణ సంయోజ్య పిబేత్తండులవారిణా ।
అర్శస్సు చాతిసారేషు రక్తం యచ్చోపవేశ్యతే ॥
దోషాగన్తుకృతా యే చ బాలానాం తాంశ్చ నాశయేత్ ॥
యోనిదోషం రజోదోషం శ్వేతం నీలం సపీతకం ॥
స్త్రీణాం శ్యావారుణం యచ్చ ప్రసహ్య వినివర్తయేత్ ।
చూర్ణం పుష్యానుగం నామ హితమాత్రేయపూజితం ॥

(చ-యోనిరోగ.)

చిరుబొద్ది, నేరేడుగింజలు, మామిడిజీడి, శిలాజతు, రసాంజనము, చిరుబొద్ది, బూరుగుబంక, మంజిష్ఠ, కొడిశపాలపట్ట, కుంకుమపువ్వు, అతివస, మారేడువేరు, తుంగముస్తలు, లొద్దుపట్ట, కావిరాయి, పెద్దమానువేరు, మిరియాలు, శుంఠి, ద్రాక్ష, రక్తచందనము, కాయఫలచెక్క, కొడిశపాల గింజలు, నల్లసుగంధిపాల, ఆరెపువ్వు, అతిమధురము, మద్దిచెక్క వీనిని పుష్యమి నక్షత్రమున సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇటుల సిద్ధమైనది 'పుష్యానుగ చూర్ణమనబడును, దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున తేనెతో గలిపి బియ్యపు కడుగుతో సేవించవలెను. ఇందువలన అర్శస్సు అతీసారము, రక్తాతిసారము, బాలుర అతీసారము, యోనిదోషము, శ్వేత నీల పీతవర్ణములుగల రజోదోషము మున్నగునవి వెంటనే శమించును.

468. పాఠాది చూర్ణము

శ్లో॥ పాఠా దార్వీ త్వక్కుష్ఠ ముస్తా సమంగా తిక్తా పీతాంగా
రోధ్ర తేజోవతీనాం ।
చూర్ణః సక్షౌద్రో దన్తమాంసార్తికండూ పాకస్రావాణాం
నాశనో ఘర్షకేన ॥

(వా-ఉ.ముఖరోగ.)

చిరుబొద్ది, మానుపసుపుపైనుండు త్వక్కు, చంగల్వకోష్ఠు, తుంగ ముస్తలు, మంజిష్ఠ, కటుకరోహిణి, పీతరోహిణి, లొద్దుగపట్ట; మాల్కాంగుని వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము

జేయవలెను. దీనిని తేనెతో గలిపి దన్తములకు ప్రతిసారణము జేయవలెను. ఇందువలన దంతశూల, దంతకండు, దన్తమాంసపాకము, కన్త్రపాకము ఇవ్యాధి శమించును.

469. పాఠాదిగణక్వాథము

(చ-సూ.అ4.)

పాఠాదిగణద్రవ్యము * లను సమాంశములుగ గ్రహించి కషాయవిధి ననుసరించి పాకము జేయవలెను. దీనిని 1 పలముమోతాదు చొప్పున సేవించిన స్తన్యము శుద్ధిపడును.

470. పాఠాదికషాయము

శ్లో॥ పాఠా ముశీరం సోదీచ్యం పిబేద్వా జ్వరశాన్తయే।
జ్వరఘ్నా దీపనాశ్చైతే కషాయా దోషపాచనః।
తృష్ణారుచిప్రశమనాః ముఖవైరస్యనాశనాః॥

(చ-జ్వర.)

చిరుబొద్ది, వట్టివేరు, కురువేరు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 రెట్లు జలమునందుజేర్చి 8-వ భాగము మిగులునట్లు గాచవలెను. ఇయ్యది పాఠాదికషాయ మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన దోషపాచనమగును. జాఠరాగ్ని వృద్ధి బొందును. జ్వరము, అరుచి, తృష్ణ, ముఖవైరస్యము ఇవి శమించును.

471. పాఠాద్యచూర్ణము

శ్లో॥ పాఠా బిల్వానలయోషజంబూ దాడిమధాతకీ।
కటుకా తివిషా ముస్తదార్వీ భూనింబవత్సకైః॥
సర్వైరేతైస్సమం చూర్ణం కీటజం తండులాంబునా।
సక్షౌద్రం చ పిబేచ్ఛర్ది జ్వరాతిసారశూలవాన్॥
తృడ్దాహ గ్రహణీదోషా ఽరోచకానలసారజిత్॥

(చ-ద-గ్రహణి.)

---

* పాఠాదిగణము - ఔషధవిజ్ఞానమున 3 వ అధ్యాయమునందలి స్తన్యశోధనవర్గమును చూడనగును.

చిరుబొద్ది, మారేడుపిండెలు, చిత్రమూలము, త్రికటుకములు, (ప్రత్యేకముగ), నేరేడుచెక్క, దానిమ్మపండుమీదితోలు, ఆరెపువ్వు, కటుకరోహిణి, అతివస, తుంగముస్తలు, మానిపసుపు, నేలవేము, కొడిశపాలగింజలు వీని సమాంశములుగ గ్రహించి, వీటి యన్నింటి మొత్తమునకు సమానముగ కొడిశపాలపట్టను గూడ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది పాఠాద్యచూర్ణ మనబడును. దీని ¼ తులము మోతాదు చొప్పున తేనెతో గలిపి సేవించి తండులోదకము పానము జేయవలెను. ఇందువలన ఛర్ది, జ్వరాతిసారము, శూల, తృష్ణ, దాహము, గ్రహణి, అరుచి, అగ్నిమాంద్యము ఇయ్యవి శమించును.

472. పాఠాది తైలము

శ్లో॥ పాఠా ద్విరజనీ మూర్వా పిప్పలీ జాతిపల్లవైః।
దన్త్యా చ తైలం సంసిద్ధం నస్యం సంపక్వపీనసం ॥

(భై-ర-నాసారోగ.

చిరుబొద్ది, పసుపు, మానుపసుపు, చాగదుంప, పిప్పళ్ళు, జాజి, చిగురాకులు, నాగదన్తిమూలము వీనిని ప్రత్యేకముగ 3 తులములు చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కమును, 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థముల జలమును జేర్చి మందాగ్ని తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇయ్యది పాఠాది తైల మనబడును. దీనితో నస్యముజేసిన పీనసరోగము శమించును.

473. పాఠాది ఘృతము

శ్లో॥ పాఠా గైరిక మోచదాడిమమహానింబప్రియంగ్వంబుదైః।
ధాత్ర్యౌదుంబరచందనాగరువిషా లోధ్రాంబుజంబ్వస్థిభిః

హ్రీబేరైర్ముసలీమృణాలకటుకీకందాన్వితైస్సాధయేత్ ।
సక్షీరం తు జపారసే ఘృతమిదం స్త్రీణాం మహాశోణితం ॥

(బ-రా-అసృగ్దర

చిరుబొద్ది, కావిరాయి, బూరుగుబంక, దానిమ్మకాయ తోలు, పెద్ద ఏలక్కి, శ్రీగంధపుపువ్వు, తుంగముస్తలు, ద్రాక్ష, జాజిపత్రి, మంచిగంధము, కృష్ణాగరు, అతివస, లొద్దుగపట్ట, కురువేరు, నేలవేముగింజలు, బోడతరము, నేల [illegible], తామరతూండ్లు, అరటిదుంప వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా దంచి, కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట ఈ కల్కము నొక పాత్రలో వేసి అందు 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు [illegible] పుష్పముల రసమును, 4 ప్రస్థములు పాలను జేర్చి మందాగ్నిచే ఘృత పాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది పారిభద్రాది ఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన అసృగ్దరము శమించును.

(1) పారిభద్రః – బాడిదచెట్టు.

474. పారిభద్రాది హరిద్రాది ఖండము

శ్లో॥ స్వరసం పారిభద్రస్య ప్రస్థమాదాయ యత్నతః ।
తదర్ధాచ్చ సితాం దత్వా ఘృతం కుడవ సమ్మితం ॥
పునర్నవం రజనీచూర్ణం దత్వా పాకం సమాచరేత్ ।
[illegible] ప్రతిలేపః స్యాత్ తదైషాం చూర్ణమాక్షిపేత్ ॥
చిత్రకం త్రిఫలా ముస్తం విడంగం కృష్ణజీరకం ।
యవానీ [illegible] సిద్ధార్థం నిర్గుండీఫలమేవ చ ॥
పాఠా విడంగకం చైవ శారిబాద్వ్యయమానకా ।
పలాశబీజం త్ర్యూషం చ త్రివృద్దంతీ సరేణుకా ॥
అతివిషం [illegible] రాజీ చ ప్రత్యేకం తు ద్వికార్షికం ।
తతో మహాపౌష్టికం భక్షేత్ తోయం చానుపిబేన్నరః ॥
క్రిమీంశ్చ వింశతివిధాన్ నాశయేన్నాత్ర సంశయః ।
... ... ॥
ప్రాణినాం హితకామో హి ప్రాహ నాగార్జునో మునిః ॥

(భై-ర.క్రిమి.)

బాడిదచెక్క రసము 1 ప్రస్థము, చక్కెర 1/2 ప్రస్థము, ఘృతము 4 పలములు, పసుపుచూర్ణము 1/2 ప్రస్థము ఇవుల నొకపాత్రలో జేర్చి

మందాగ్నిచే లేహ్యాపాకము జేయవలెను. ఇందు చిత్రమూలము, త్రిఫలములు, తుంగముస్తలు, వాయువిడంగాలు, నల్లజీలకర్ర, ఓమము, అడవియోమము, తెల్లావాలు, వావిలిగింజలు, చిరుబొద్ది, వాయువిడంగములు, తెల్లసుగంధిపాల, నల్లసుగంధిపాల, అడ్డసరపువేళ్లు, మోదుగమాడలు, త్రికటుకములు, తెగడవేరు, నాగదన్తీమూలము, రేణుకలు, వేపగింజలు, బావంచాలు వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము జేసి కలుపవలెను. పిమ్మట పాత్రను క్రిందకు దింపి మరియొకసారి బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది పారిభద్రాది హరిద్రాఖండ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన క్రిమిరోగము, కుష్ఠము, దుష్టవ్రణము, నాడీవ్రణము, భగందరము, శీతపిత్తము, విద్రధి, దద్రువు, చర్మదలము, అజీర్ణము, కామిల, గుల్మము, శ్వయధు ఇత్యాది శమించును. బలము పుష్టియు గలుగును.

475. పారిభద్రాది లేహము

శ్లో॥ పలాశబీజం ద్విపలంచ యోజ్యం తథేంద్రబీజం క్రిమిశత్రుచూర్ణం
లవంగమేలాగజపిప్పలీ చ త్వక్పత్రశుంఠీ మరిచాని టంకం ॥
శుభాకణే చిత్రకముస్తకే చ బిడంతథా సైంధవసూక్ష్మచూర్ణం।
రేణూకధాత్రీఫలశైలజం చ హరీతకీ నాక్షఫలం జలం చ ॥
లోహాభ్రవంగానిసుచూర్ణితాని ప్రత్యేకమేషాం పిచుభాగయోజ్యా
మందారపత్రస్వరసస్య ప్రస్థం శరావమేకం సురభీజలస్య ॥
ఏకత్ర సర్వం పరిపాచయేచ్చ పలద్వయం మాక్షికమేవ దద్యాత్
తతో౽క్షమాత్రం ప్రపిబేన్నరో వై క్రిమీన్ నిహన్యా
త్క్రిమిశూలముగ్రం
మందానలం హన్తి తథా వమిం చ కాసం తథా శ్వాసమరోచకం

(భై-ర-క్రిమిరో.

మోదుగమాడలు 2 పలములు, కోడిశపాలగింజలు 2 పలములు, వా
విడంగచూర్ణము 2 పలములు, లవంగములు, ఏలకులు, గజపిప్పలి, లవంగప
ఆకుపత్రి, శుంఠి, మిరియాలు, టంకణక్షారము, వంశలోచన, పిప్పళ్లు,

మూలము, తుంగముస్తలు, బిడాలవణము, సైంధవలవణము, రేణుకలు, ఉసిరిక పప్పు, శిలాజతు, కరక్కాయలు, తానికాయలు, కురువేరు, లోహభస్మ, అభ్రకభస్మ, వంగభస్మ, ఇవన్నియు ఒక్కొక్కటి ఒక్కొక్క తులము చొప్పున గ్రహించి, ఇందలి భస్మలను విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేసి యిందు భస్మలను గలిపి యుంచవలెను. పిమ్మట నొక పాత్రలో 1 ప్రస్థము బాడిదపాకురసమును, 1 శరావము గోమూత్రమును బోసి అందు పై చూర్ణమును గలిపి మందాగ్నిచే రసక్రియా పాకము జేయవలెను. పిమ్మట నయ్యది చల్లబడినప్పుడు అందు 2 పలములు తేనె జేర్చి బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది పారిభద్రావలేహ మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన క్రిమిరోగము, క్రిమిజశూల, అగ్నిమాంద్యము, ఛర్ది, కాస, శ్వాస, అరుచి ఇయ్యవి శమించును.

(127). పిప్పలీ - పిప్పళ్ళు.

476. పిప్పల్యాది ఘృతము

శ్లో॥ పిప్పలీ పిప్పలీమూలం ధాన్యకా దాడిమైర్ఘృతం।
దధ్నాచ సాధితం వాత శకృన్మూత్ర విబంధహృత్ ॥

(వా-అర్శ.)

పిప్పళ్లు, మోడి, ధనియాలు, దానిమ్మగింజలు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి పిడచను జేసిన కల్కమును, 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు పెరుగుమీది తేటను గలిపి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన మలమూత్రవాతముల కనులోమనము గలిగి అర్శోవ్యాధి శమించును.

477. శ్రేయస్యాది ఘృతము

శ్లో॥ శ్రేయసీ శర్కరా ద్రాక్షా జీవకర్షభకోత్పలైః।
బలా ఖర్జూర కాకోలీ మేదాయుగ్మైశ్చ సాధితం॥
సక్షీరం మాహిషం సర్పిః పిత్తస్యాద్రోగనాశనం॥

(వా- హృద్రోగ.)

గజపిప్పలి, చక్కెర, ద్రాక్ష, జీవకము, ఋషభకము, నల్లకలువ దుంపలు, చిట్టాముట్టి, ఖర్జూరపుకాయలు, కాకోలి. మేద, మహామేద వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి, మెత్తగా దంచి, సిద్ధము చేసిన కల్కమును, 1 ప్రస్థము గేదెనెయ్యిని, 4 ప్రస్థములు పాలను గలిపి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన పిత్తజహృద్రోగము శమించును.

478 పిప్పల్యాది క్షారము

శ్లో॥ పిప్పలీం తిందుకం హింగు నాగరం హస్తిపిప్పలీం ।
భల్లాతకం శిగ్రుఫలం త్రిఫలాం కటురోహిణీం ॥
దేవదారు హరిద్రే ద్వే సరలాతివిషే వచాం ।
కుష్ఠం ముస్తం తథా పంచలవణాని ప్రకల్పయేచ్చ ॥
దధిసర్పిర్వసా మజ్జ తైలయుక్తాని దాహయేత్ ।
అన్నాదూర్ధ్వమితః క్షారాత్ బిడాలకపదం పిబేత్ ॥
మదిరా దధిమండోష్ణజలారిష్ట సురాసవైః ॥

(చ. చి. అ.)

పిప్పళ్లు, తిందుకఫలము, ఇంగువ, శొంఠి, గజపిప్పలి, నల్లజీడిగింజలు, మునగవిత్తులు, త్రిఫలములు (ప్రత్యేకముగ), కటుకరోహిణి, దేవదారు, పసుపు, మ్రానుపసుపు, సరళదేవదారు, అతివస, వస, చంగల్వకోష్టు, తుంగముస్తలు, పావ ముసిలవణము, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, కాచలవణము, వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి కావలసినంత పెరుగును, ఘృతమును, వసను, మజ్జను, తైలమును గ్రహించి వీనిచే నాద్రవ్య చూర్ణమును తడిపి, ముద్దజేసి యొకభాండములో నుంచవలెను. పిమ్మట నాభాండమును శరావముచే బంధించి, పొయ్యిపైనుంచి గాఢాగ్నిచే భాండము యొక్క అడుగుభాగము అగ్నివర్ణమును పొందువరకు పాకము జేయవలెను. స్వాంగశీతలమైన నందు దగ్ధమైయున్న క్షారమును గ్రహించి మెత్తగా చూర్ణించి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది పిప్పల్యాది క్షారమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున భోజనానంతరము మదిర

ముతోగాని, పెరుగుమీది తేటతోగాని, ఉష్ణజలముతోగాని, అరిష్టముతో గాని, కల్లుతోగాని, ఆసవముతోగాని సేవించవలెను. ఇందువలన హృద్రోగము, శ్వయథువు, గుల్మము, ప్లీహాభివృద్ధి, అర్శస్సు, ఉదరము, విషూచిక, ఉదావర్తము, వాతాష్ఠీల ఇత్యాది శమించును.

479. పిప్పల్యాద్యాసవము

శ్లో॥ పిప్పలీ మరిచం చవ్యం హరిద్రా చిత్రకో ఘనః ।
విడంగం క్రముకో లోధ్రః పాఠా ధాత్ర్యేలవాలుకం ॥
ఉశీరం చందనం కుష్ఠం లవంగం తగరం తథా ।
మాంసీ త్వగేలా పత్రం చ ప్రియంగుం నాగకేసరం ॥
ఏషామర్ధపలాన్ భాగాన్ సూక్ష్మచూర్ణీకృతాన్ శుభాన్ ।
జలద్రోణద్వయే క్షిప్త్వా దద్యాద్గుడతులా త్రయం ॥
పలాని దశ ధాతక్యా ద్రాక్షా షష్టిపలా భవేత్ ।
ఏతాన్యేకత్ర సంయోజ్య మృద్భాండే వినిక్షిపేత్ ।
జ్ఞాత్వా రసగతం సర్వం పాయయేదగ్న్యపేక్షయా ।
క్షయం గుల్మోదరం ... ...
... ... పిప్పల్యాద్యాసవస్త్వయం ॥

(భై-ర. గ్రహణీ)

పిప్పళ్లు, మిరియాలు, చవ్యము, పసుపు, చిత్రమూలము, తుంగముస్తలు, వాయువిడంగములు, పోకకాయలు, లొద్దుగపట్ట, చిరుబొద్ది, ఉసిరికపప్పు, కూతురుబుడము, వట్టివేరు, మంచిగంధము, చంగల్వకోష్టు, లవంగాలు, గ్రంథి తగరము, జటామాంసి, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, ప్రేంఖణము, నాగకేసరాలు వీనిని ప్రత్యేకముగ 1/2 పలము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించవలెను. పిమ్మట నొక భాండములో 32 ప్రస్థములు జలము బోసి అందు 300 పలములు బెల్లమును జేర్చి బాగుగా కలుపవలెను. అటుపిమ్మట గింజలుదీసి శుభ్రపరచిన ద్రాక్ష 60 పలములును, పైని సిద్ధపరచిన చూర్ణమును, ఆరెప్రువ్వు 10 పలములును జేర్చి, అన్నింటిని బాగుగా కలియగలిపి ఆసవవిధానమున బంధించి ఒక నెలదినము లటులనే యుంచవలెను. తరువాత వేరొక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము

చేయబడినట్టిది పిప్పల్యాద్యాసవ మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదుగ త్రాగుచుండవలెను. ఇందువలన క్షయము, గుల్మము, ఉదరము, కార్శ్యము, గ్రహణి, పాండు, అర్శస్సు ఇత్యాది శమించును.

480. బృహత్పిప్పలీ ఖండము

శ్లో॥ పిప్పల్యాః కుడవం చూర్ణం ఘృతస్య కుడవద్వయం ।
పలషోడశికం ఖండాత్ రసే వర్యాః పలాష్టకే ॥
పలషోడశికేచైవ ఆమలక్యారసస్యచ ।
క్షీరే ప్రస్థద్వయే సాధ్యం లేహీభూతే తతః క్షిపేత్ ॥
త్రిజాతకా భయా జాజీ ధన్యాకం ముస్తకం శుభా ।
ధాత్రీ చ కార్షికం చూర్ణం కర్షార్ధం చాపి జీరకం ॥
కుష్ఠం నాగరకం నాగం సిద్ధశీతేవ చూర్ణితం ।
జాతిఫలం సమరిచం మధునశ్చ పలత్రయం ॥
ఉపయుంజ్యాత్తతో ధీమాన్ అమ్లపిత్తనివృత్తయే ।
........................పిప్పలీఖండ సంజ్ఞితం ॥

(భై-ర-అమ్లపిత్త.)

పిప్పలీచూర్ణము 4 పలములు, ఘృతము 8 పలములు, కలకండ 16 పలములు, పిల్లిపీచరవేళ్లరసము 8 పలములు, ఉసిరికపండ్లరసము 16 పలములు, పాలు 2 ప్రస్థములు ఇటుల నొక పాత్రలో జేర్చి మందాగ్నిచే లేహ్యపాకము జేయవలెను. పిమ్మట లవంగపట్ట 1 తులము, ఏలకులు 1 తులము, ఆకుపత్రి 1 తులము, కరక్కాయలు 1 తులము, నల్లజీలకర్ర 1 తులము, ధనియాలు 1 తులము, తుంగముస్తలు 1 తులము, వెదురుప్పు 1 తులము, ఉసిరికపప్పు 1 తులము, జీలకర్ర అరతులము, చెంగల్వకోష్టు అరతులము, శొంఠి అరతులము, నాగకేసరాలు అరతులము, జాజికాయలు అరతులము, మిరియాలు అరతులము వీని నన్నింటిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితముజేసి, పైలేహ్యపాకమున గలిపి పాత్రను క్రిందకు దింపవలెను. చల్లబడిన పిమ్మట నందు 3 పలములు తేనెజేర్చి బాగుగా కలియగలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది బృహత్పిప్పలీఖండ మనబడును. దీనిని 1 తులము మోతాదు

చొప్పున సేవించవలెను. ఇందువలన అమ్లపిత్తము, శూల, అరుచి, హృల్లాసము, భ్రమ, అగ్నిమాంద్యము, శ్వాస, కాస, క్షయము ఇవ్వన్నియు శమించును. హృదయమునకు మిగుల హితకరము.

481. పిప్పలాద్య తైలము

శ్లో॥ పిప్పలీ మధుకం బిల్వం శతాహ్వాం మదనం వచాం।
కుష్ఠం శఠీం పుష్కరాఖ్యం చిత్రకం దేవదారు చ॥
పిష్ట్వా తైలం విపక్తవ్యం ద్విగుణ క్షీరసంయుతం।
అర్శసాం మూఢవాతానాం తత్ శ్రేష్ఠ మనువాసనం॥
... ...॥

(భై-ర.అర్శ)

పిప్పళ్లు, అతిమధురము, మారేడువేరు, శతపుష్పి, మంగకాయ, వస, చెంగల్వకోష్టు, కచోరాలు, పుష్కరమూలము, చిత్రమూలము, దేవదారు వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి మెత్తగా దంచి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీకల్కమును, 1 ప్రస్థము తిలతైలమును, 2 ప్రస్థములు పాలను, 2 ప్రస్థములు జలమును ఒక పాత్రలోజేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. దీనిని అనువాసన వస్తికి ఉపయోగించవలెను. ఇందువలన అర్శస్సు, మూత్రాఘాతము, మూత్రకృచ్ఛ్రము, గుదభ్రంశము, శూల, ప్రవాహిక, వంక్షణ కటిశూలలు, వాతవర్చోవిబంధము, ఇవ్వన్నియు శమించును.

482. పిప్పల్యాద్య చూర్ణము

శ్లో॥ పిప్పలీ త్రిఫలా దారు నాగరం సపునర్నవం।
భాగైర్ద్విపలికైరేషాం తత్సమం వృద్ధదారుకం॥
కాంజికేన పిబేచ్చూర్ణం కర్ష మాత్రం ప్రమాణతః।
జీర్ణే చ పరిహారం స్యాత్ భోజనం సర్వకామికం॥
శ్లీపదం వాతరోగాంశ్చ హన్యాత్ ప్లీహాన మేవ చ।
అగ్నిం చ కురుతే ఘోరం భస్మకం చ నియచ్ఛతి॥

(భై-ర-శ్లీపద.)

పిప్పళ్లు, త్రిఫలములు, (ప్రత్యేకముగ) దేవదారు, శుంఠి, తెల్లగలిజేరు వేరు, వీనిని ప్రత్యేకముగ 2 పలముల చొప్పున గ్రహించవలెను. వృద్ధదారుక బీజములను 14 పలములను గ్రహించవలెను. వీటి నన్నింటిని కలిపి మెత్తగా దంచి వస్త్రగాళితము చేయవలెను ఈ చూర్ణమును 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన శ్లీపదము, వాతరోగము, ప్లీహావృద్ధి, మందాగ్నియు శమించును. జాఠరాగ్ని వృద్ధిబొందును.

483. కృష్ణాది మోదకము

శ్లో॥ కృష్ణా చిత్రక దంతీనాం కర్షమర్ధపలం పలం।
వింశతిశ్చ హరీతక్యా గుడస్య తు పలద్వయం ॥
మధునా మోదకం ఖాదన్ శ్లీపదం హంతి దుస్తరం ॥

(భై-ర- శ్లీపద)

పిప్పళ్లు 1 తులము, చిత్రమూలము 2 తులములు, నాగదంతిమూలము 1 పలము, కరక్కాయలు 20, ఇటుల గ్రహించి వీనిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నొక ఖల్వములో 2 పలముల బెల్లమును వేసి మెత్తగా నూరి అందు పై చూర్ణమును కొంచెము కొంచెముగా జేర్చుచు కలియ నూరవలెను. అటుపిమ్మట తగుమాత్రముగా తేనెను జేర్చి బాగుగా మర్దించి 1 తులము పరిమితిని మోదకములను జేయవలెను. ఒక్కొక్క మోదకము నే ప్రతినిత్యము సేవించుచుండిన శ్లీపదము శమించును.

484. పిప్పల్యాది కషాయము

శ్లో॥ పిప్పలీ శారిబా ద్రాక్షా శతపుష్పా హరేణుభిః।
కృతః కషాయః సగుడో హన్యాత్పవనజం జ్వరం ॥

(చ-ద- జ్వర)

పిప్పళ్లు, సుగంధిపాల, ద్రాక్ష, శతపుష్పి, రేణుకలు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి పాకము చేయవలెను. పిమ్మట నీ కషాయమును 1 పలము మోతాదు చొప్పున కొంచెము బెల్లము జేర్చి సేవించిన వాతజ్వరము శమించును.

485 భాస్కరలవణము (పిప్పల్యాది)

శ్లో॥ పిప్పలీ పిప్పలీమూలం ధాన్యకం కృష్ణజీరకం ।
సైంధవం చ బిడంచైవ పత్రింతాలీస కేసరం ॥
ఏషాం ద్విపలికాన్ భాగాన్ పంచ సౌవర్చలస్య చ ।
మరిచా జాజి శుంఠీనాం ఏకైకస్య పలం పలం ॥
త్వగేలా చార్ధభాగేన సాముద్రాత్ కుడవద్వయం ।
దాడిమాత్ కుడవం చైవ ద్వే పలే చామ్లవేతసాత్ ॥
ఏతచ్చూర్ణీకృతం శ్లక్ష్ణం గంధాఢ్యమమృతోపమం ।
లవణం భాస్కరం నామ భాస్కరేణ వినిర్మితం ॥
జగతస్తు హితార్థాయ వాతశ్లేష్మామయాపహం ।
వాతగుల్మం నిహన్త్యాశు వాతశూలాని యాని చ ॥
తక్రమస్తు సురాసీధు తక్ర కాంజిక యోజితం ।
జాంగలానాం చ మాంసేన రసేన విశదేన చ ॥
మందాగ్నే రశ్నతో నిత్యం భవేదాశ్వేవపావకః ॥
...   .

(భై-ర-అగ్నిమాంద్య.)

పిప్పళ్లు 2 పలములు, మోడి 2 పలములు, ధనియాలు 2 పలములు, నల్లజీలకర్ర 2 పలములు, సైంధవలవణము 2 పలములు, బిడాలవణము 2 పలములు, ఆకుపత్రి 2 పలములు, తాలిసపత్రి 2 పలములు, నాగకేసరములు 2 పలములు, సౌవర్చలవణము 5 పలములు, మిరియాలు 1 పలము, జీలకర్ర 1 పలము, శుంఠి 1 పలము, లవంగపట్ట అరపలము, ఏలకులు అరపలము, సముద్రలవణము 8 పలములు, దానిమ్మకాయబెరడు 4 పలములు, పుల్లప్రబ్బలి 2 పలములు ఇటుల గ్రహించి మెత్తగా దంచి వస్త్రగాలితము చేయవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది భాస్కరలవణ మనబడును. దీనిని ¼ తులము మోతాదు చొప్పున మజ్జిగతేటతో గాని, కల్లుతో గాని, సీధువుతో గాని, పుల్లని మజ్జిగతో గాని, జాంగలమాంసరసములతో గాని సేవించవలెను. ఇందువలన వాతజగుల్మము, వాతజశూల, అగ్నిమాంద్యము

అర్శస్సు, గ్రహణి, కుష్ఠము, భగందరము, హృద్రోగము, ఆమదోషము, స్రోతోవిబంధము, ప్లీహవృద్ధి, అశ్మరి, శ్వాస, కాస, ఉదరము, క్రిమి, మూత్రశర్కర, పాండురోగము మున్నగు వ్యాధులెల్ల శమించును.

486. పిప్పలీమూలాది చూర్ణము

శ్లో॥ సమూలాం పిప్పలీం క్షారౌ ద్వౌ పంచలవణాని చ।
మాతులుంగాభయా రాస్నా శఠీ మరిచ నాగరం॥
కృత్వా సమాంశం తచ్చూర్ణం పిబేత్ప్రాతః సుఖాంబునా।
శ్లైష్మికే గ్రహణీ దోషే బలవర్ణాగ్ని వర్ధనం॥

(చ-గ్రహణి.)

మోడి, పిప్పళ్లు, యవక్షారము, సర్జక్షారము, బిడాలవణము, సైంధవ లవణము, సాముద్రిలవణము, సౌవర్చలవణము, కాచలవణము, మాదీఫలకేసరములు, కరక్కాయలు, సన్నరాష్ట్రము, కచూరాలు, మిరియాలు, శుంఠి వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున ప్రతియుదయమునను ఉష్ణోదకముతో సేవించవలెను. ఇందువలన శ్లేష్మజ గ్రహణి శమించును. బలము, వర్ణము, జాఠరాగ్నియు వృద్ధిబొందును.

487. పిప్పలీమూలాద్యరిష్టము

శ్లో॥ సమూలా పిప్పలీ శృంగీ బృహతీ వ్యాఘ్ర భేదకః।
పాటలా దేవకాష్ఠం చ శ్వదంష్ట్రా వ్యాభయా తథా॥
ఏకైకాత్ షోడశపలం కోలానామాఢకం తథా।
దన్తీ చిత్రక మూలానాం పంచవింశ పలం పృథక్॥
చతుర్గుణే జలద్రోణే పచే దష్టావశేషితం।
శీతం సమావపేద్భాండే ప్రలిప్తే మధుసర్పిషా॥
ఖండస్య ద్వే శతే శుద్ధే తద్వల్లోహం సమావపేత్।
పత్రీకృతం తిలోత్సేధ సూక్ష్మచూర్ణాన్యమూని చ॥
ప్రియంగుం పిప్పలీ రోధ్రం మృద్వీకాం సైలవాలుకం।
క్రిముకం శతపుష్పాం చ నింబం తేజోవతీ మపి॥

పాటలా దేవదారుం చ ఖదిరస్య చతుః పలం ।
క్షౌద్ర ప్రస్థద్వయం చాపి సమాసిచ్య ఘటే శుభే ॥
సౌమ్యే పుష్యే తథా హస్తే రోహిణ్యా ముత్తరాసు చ ।
దశరాత్రస్థితః పేయోఽరిష్ట ఆత్రేయపూజితః ॥
అశ్విభ్యాం కథితం పూర్వం రసాయనమిదం శుభం ।
యథాగ్నిబలమాత్రాం తు పిబేదస్య హితాశనః ॥
... ... ॥ (గ-ని.యక్ష్మ).

మోడి 16 పలములు, పిప్పళ్లు 16 పలములు, కర్కాటకశృంగి 16 పలములు, పెద్దములకవేరు 16 పలములు, పాషాణభేదివేరు 16 పలములు, కలిగొట్టువేరు 16 పలములు, దేవదారు 16 పలములు, పల్లేరుకాయలు 16 పలములు, కరక్కాయలు 16 పలములు, రేగుపండ్లు 4 ప్రస్థములు, నాగదన్తీమూలము 25 పలములు, చిత్రమూలము 25 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి, 64 ప్రస్థముల జలమునందువేసి 32 ప్రస్థములు మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. చల్లబడిన పిమ్మట మధుఘృతములచే పూయబడిన భాండమునందు ఆ కషాయమును బోసి అందు 200 పలములు కలకండను కలియగలిపి యుంచవలెను. అటుపిమ్మట ప్రేంఖణము 1 పలము, పిప్పళ్లు 1 పలము, లొద్దుగపట్ట 1 పలము, ద్రాక్ష 1 పలము కూతురుబుడమ 1 పలము, పోకకాయలు 1 పలము, శతపుష్పి 1 పలము, వేపచెక్క 1 పలము, మాల్కంగునివిత్తులు 1 పలము, దేవదారు 1 పలము, చంద్రసారము 4 పలములు వీని నెల్ల మెత్తగా చూర్ణించి, ఈ చూర్ణమును, 200 పలములు లోహచూర్ణమును, 2 ప్రస్థములు తేనెను పై భాండములో చేర్చి బాగుగా కలియగలిపి అరిష్టవిధానమున బంధించి 10 దినము లట్లులనే యుంచవలెను. పిమ్మట దీనిని వేరొక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది పిప్పలీమూలాద్యరిష్ట మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన క్షయము, కాసము, జ్వరము, ప్లీహాభివృద్ధి, కుష్ఠము, గుల్మము, అగ్నిమాంద్యము, శ్విత్రకుష్ఠము, అశ్మరి, ఉదర్దము, విద్రధి, అంత్రవృద్ధి, పాండువు, ఉదరము, శుక్రదోషము, స్తన్యదోషము, నాడీవ్రణము, పిటిక, భూతాపస్మారము ఇయ్యవి శమించును. మిగుల రసాయనము.

488. చవ్యాది ఘృతము

శ్లో॥ చవికా త్రిఫలా భార్గీ దశమూలైః సచిత్రకైః ।
కులత్థ పిప్పలీమూల పాఠా కోలయవైర్జలే ॥
శృతైర్నాగరదుఃస్పర్శా పిప్పలీ శఠి పౌష్కరైః ।
పిష్టైః కర్కటశృంగ్యా చ సమైః సర్పిర్విపాచయేత్ ॥
సిద్ధేఽస్మిం చూర్ణితౌ క్షారౌ ద్వౌ పంచలవణాని చ ।
దత్త్వా యుక్త్యా పిబేన్మాత్రాం క్షయకాస నిపీడితః ॥

(వా-కాస.)

చవ్యము, త్రిఫలములు, గంటుభారంగి, దశమూలములు, చిత్రమూలము, ఉలవలు, మోడి, చిరుబొద్ది, రేగుపండ్లు, యవలు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి 4 ప్రస్థములు మిగులునటుల గాచి వడియగట్టవలెను. పిమ్మట ఈ కషాయమునందు 1 ప్రస్థము ఘృతమును, శుంఠి, దురదగొండివేళ్ళు, పిప్పళ్ళు, కచూరాలు, పుష్కరమూలము, కర్కాటకశృంగి వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా దంచి జలముతో నూరి పిండము జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇది చల్లబడిన పిమ్మట తగుమాత్రముగా యవక్షారమును, సర్జక్షారమును, పంచలవణములను చూర్ణించి యిందు కలిపి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది చవ్యాది ఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన కఫజ క్షయకాస శమించును.

(128) ప్రియాలః - చారచెట్టు.

489. ప్రియాలాది ఘృతము

గ॥ ప్రియాల శాకాంగక్వాథ నింబ సప్తపర్ణ చిత్రక మరీచ వచా కుష్ఠ సిద్ధం శ్లేష్మవృద్ధినాం ॥

(సు-కుష్ఠ.)

చారపప్పు, మద్దిచెక్క, గలయాకులు, వేపచెక్క, ఏడాకులపొన్న చెక్క, చిత్రమూలము, మిరియాలు, వస, చంగల్వకోష్టు వీనిని ప్రత్యేకముగ

2 తులముల చొప్పున గ్రహించి మెత్తగా దంచి సిద్ధముజేసిన కల్కమును, 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రసములు జలమును గలిపి మందాగ్నిచే ఘృత పాకము జేసి వడియఁగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన కఫజకుష్ఠము శమించును.

(129) ప్రియంగుః - ప్రేంఖిణము.

490. ప్రియంగ్వాది తైలము

శ్లో॥ ప్రియంగు మధుకాం బష్ఠా ధాతక్యుత్పల పర్ణిభిః।
మంజిష్ఠా లోధ్ర లాక్షాభిః కపిత్థస్య రసేన చ॥
పచే త్తైలం తదా స్రావం నిగృహ్ణా త్యాశు పూరణాత్॥

(వా-చ-కర్ణరోగ.)

ప్రేంఖిణపువ్వు, అతిమధురము, చిరుబొద్ది, ఆరెపువ్వు, సుగంధిపాల, మంజిష్ఠ, లొద్దుగపట్ట, లక్క వీనిని ప్రత్యేకముగ 3 తులములు చొప్పున గ్రహించి, మెత్తగా దంచి సిద్ధము జేసిన కల్కమును, 1 ప్రస్థము తిలతైల మును, 4 ప్రసములు వెలగాకుల రసమును ఒకటిగా గలిపి మందాగ్నిచే తైల పాకము జేసి వడియగట్టవలెను. ఈ తైలమును కర్ణపూరణము జేసిన కర్ణ స్రావము శమించును.

491. ప్రియంగ్వాది చూర్ణము

శ్లో॥ ప్రియంగు త్రిఫలా లోధ్రం సక్షౌద్రం ప్రతిసారణం॥

(శా-ఉ- ముఖరోగ.)

ప్రేంఖిణపువ్వు, త్రిఫలాలు, లొద్దుగపట్ట వీనిని సమభాగములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. దీనిని తేనెతో గలిపి ప్రతిసారణము జేసిన ముఖరోగములు శమించును.

492. రెండవ ప్రియంగ్వాది తైలము

శ్లో॥ ప్రియంగూత్పలయష్ట్యాహ్వ ఫలత్రికరసాంజనైః।
చందనద్వయ మంజిష్ఠా శతాహ్వా సర్జ సైంధవైః॥

ముస్తమోచరసానన్తా పాయసీ బిల్వ వాలకైః ।
కల్కైః కరికణా కృష్ణా కాకోలీ యుగళై స్తథా ॥
గంధద్రవ్యైశ్చ నిఖిలైః ఛాగీ క్షీరేణ మధునా ।
ద్రాక్షా క్వాథేన చ పచేత్ తైలం తిల సముద్భవం ॥
ప్రియంగ్వాద్యమిదం తైలం ప్రదరం యోనిజాన్ గదాన్ ।
గ్రహణీ మతిసారం చ హన్యాత్ గర్భస్య రక్షణం ॥

(భై-ర. ప్రదర.)

ప్రేంఖణపువ్వు, అతిమధురము, త్రిఫలము, రసాంజనము, మంచి గంధము, రక్తచందనము, మంజిష్ఠ, శతపుష్పి, సర్జరసము, సైంధవలవణము, తుంగముస్తలు, బూరుగబంక, నల్లసుగంధిపాల, కాకిదొండ, మారేడువేరు, కురువేరు, గజపిప్పలి, పిప్పళ్లు, కాకోలి, క్షీరకాకోలి వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి, కల్కమును సిద్ధము జేసి దీనితో 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు ద్రాక్షపండు కషాయమును, 1 ప్రస్థము మేకపాలను, 1 ప్రస్థము పెరుగుమీది తేటను జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇది కొంచెము చల్లబడుసమయమున సమస్త గంధద్రవ్యముల యొక్క పొడు చూర్ణమును తగు మాత్రముగా నీ తైలమునందు గలిపి దృఢముగా మూసియుంచవలెను దీనిని పానాభ్యంగ - ఉత్తరవస్తిరూపమున నుపయోగించవలెను. ఇందువలన ప్రదరము, యోనివ్యాధులు, గ్రహణి, అతిసారము ఇత్యాదులు శమించును. గర్భరక్షణమగును.

493. ప్రియంగ్వాది గణక్వాథము

ప్రియంగ్వాదిగణము * నందు జెప్పబడిన ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి కషాయవిధి ననుసరించి కషాయమును పాకము జేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన పక్వాతిసారము, పిత్తరోగములను శమించును. భిగ్నసంధానము జేయును. వ్రణరోపణము జేయును.

---

* ప్రియంగ్వాదిగణము - ఔషధవిజ్ఞానమున 5 వ అధ్యాయమున జూడదగును.

130) పుత్రజీవః - పుత్రజీవపు చెట్టు.

దీనిని గురించిన ప్రత్యేకయోగములు గానరావు.

(131) పూగః - పోక చెట్టు.

494. పూగఖండము.

శ్లో॥ ఛిన్నం పూగఫలం దృఢం పరిణతం పక్త్వా చ దుగ్ధాంబుభిః।
ప్రక్షాల్యాతపశోషితం వసుపలం గ్రాహ్యం తతశ్చూర్ణితాత్॥
తత్సర్పిః కుడవే విపచ్య హి పునర్ధాత్రీరసే ద్వ్యంజలౌ।
ద్వే ప్రస్థే పయసః ప్రదాయ విపచేన్మందం తులార్ధం సితాం॥
హేమాంభోధరచందనం త్రికటుకం ధాత్రీ ప్రియాలాస్థిజా।
మజ్జానా త్రిసుగంధ జీరకయుగం శృంగాటకం వంశజా॥
జాతీకోశఫలే లవంగ మిశి ధన్యాక కంకోలకం॥
నాకహూలీ తగరాంబు వీరణశిఫాభృంగాశ్వగంధే తథా॥
సర్వం ద్వ్యక్షమితం విచూర్ణ్య విధినా పాకే తు మందే తతః।
ప్రక్షిప్యాథ విఘట్టయేన్ముహురిదం దర్వ్యా వితాన్య క్షణాత్।
సిద్ధం వీక్ష్య విధారయేదవహితః స్నిగ్ధేఽథ మృద్భాజనే॥
ఖాదేత్ప్రాతరిదం జ్వరామయహరం వృష్యం బుధః కార్షికం॥
శూలాజీర్ణ గుదప్రవాహరుధిరం దుష్టామ్లపిత్తం జయేత్॥
... ...
ఏతత్ పూగరసాయనం ప్రవరముత్ విణ్మూత్రసంగాపహం॥

(బ-రా-జ్వర.)

పోకపండ్లను (బాగుగా పండినవానిని) గ్రహించి, ముక్కలుగా గోసి నీళ్ళు గలిపిన పాలలో జేర్చి మెత్తగా నుడకబెట్టి పరిశుద్ధమగు జలముతో కడిగి ఎండబెట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడిన పోకపండ్ల ముక్కలను 8 పలములు గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నొక పాత్రలో నీ చూర్ణమును, 4 పలములు పిల్లిపీచర వేళ్ళ రసమును, 4 పలములు ఉసిరికపండ్ల రసమును, 2 ప్రస్థములు పాలను, 50 పలములు చక్కెరను జేర్చి మందాగ్నిచే లేహ్యపాకము జేయవలెను. నాగకేసరములు, తుంగ

ముస్తలు, మంచిగంధము, త్రికటుకములు, ఉసిరికగింజలలోని పప్పు, తాం-
పప్పు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, జీలకర్ర, నల్లజీలకర్ర, పెద్దతుంగ-
ముస్తలు, వెదురుప్పు, జాపత్రి, జాజికాయ, లవంగాలు, ధనియాలు, తక్కోల-
ములు, దుంపరాష్ట్రము, గ్రంథితగరము, కురువేరు, పెద్దపట్టివేరు, గుంటకలగర,
పెన్నేరు వీనిని ప్రత్యేకము 2 తులములు చొప్పున గ్రహించి మెత్తగ
చూర్ణించి వస్త్రగాళితము జేసి, ఈ చూర్ణము పైపాకము సిద్ధపడిన వెంటనే
అందు జేర్చి బాగుగా కలియగలిపి పాత్రను క్రిందకు దింపి చల్లారబెట్టవలెను.
పిమ్మట దీనిని స్నిగ్ధభాండమునందు గ్రహించి భద్రపరచవలెను. ఇటుల సిద్ధ-
జేయబడినట్టిది పూగఖండ మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున
ప్రతి యుదయమునను సేవించవలెను. ఇందువలన శూల, అజీర్ణము, అతి-
సారము, రక్తాతిసారము, జ్వరము, అమ్లపిత్తము, రాజయక్ష్మ, తృష్ణ, ఛర్ది,
మూర్ఛ, పాండు, మలమూత్రబంధము ఇయ్యవి శమించును. వంధ్యాత్వము
పోవును. అగ్నిదీపనము గలుగును. బలము, వర్ణమును గలుగును. సద్యశ్శుక్రము
జేయును. నేత్రములకు హితము.

495. క్రముకాది రసాయనము

పైని తెలిపిన పూగఖండ యోగమునకును ఈ యోగమునకును ద్రవ్య
గ్రహణములోగాని, నిర్మాణవిధానములోగాని, ఫలశ్రుతిలోగాని ఎట్టి భేద-
మును గ్రంథములందు గానరాదు. కాన యీ రెండింటి నొకే యోగముగా
తెలియనగును.

(132) బదరీ - రేగుచెట్టు.

496. కోలాది చూర్ణము

శ్లో॥ చతుర్ణాం ప్రస్థమ్లానాం త్ర్యూషణాచ్చ పలత్రయం।
లవణానాం చ చత్వారి శర్కరాయాః పలాష్టకం॥
తచ్చూర్ణం శాకసూపాన్న రాగాదిష్వవచారయేత్।
కాసాజీర్ణారుచిశ్వాస హృత్పార్శ్వామయ శూలనుత్॥

(శా-గ్రహణీ

ముస్తలు, మంచిగంధము, త్రికటుకములు, ఉసిరికగింజలలోని పప్పు, తా పప్పు, లవంగపట్ట, ఏంకులు, ఆకుపత్రి, జీలకర్ర, నల్లజీలకర్ర, పెద్దతుం ముస్తలు, వెదురుప్పు, జాపత్రి, జాజికాయ, లవంగాలు, ధనియాలు, తక్కో ములు, దుంపరాష్ట్రము, గ్రంథితగరము, కురువేరు, పెద్దపట్టివేరు, గుంటకలగ, పెన్నేరు వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి మెత్తగ చూర్ణించి వస్త్రగాళితము జేసి, ఈ చూర్ణము పైపాకము సిద్ధమైన వెంటనే అందు జేర్చి బాగుగా కలియగలిపి పాత్రను క్రిందకు దింపి చల్లారబెట్టవలెను. పిమ్మట దీనిని స్నిగ్ధభాండమునందు గ్రహించి భద్రపరచవలెను. ఇటుల సిద్ధ జేయబడినట్టిది పూగఖండ మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున ప్రతి యుదయమునను సేవించవలెను. ఇందువలన శూల, అజీర్ణము, అ సారము, రక్తాతిసారము, జ్వరము, అమ్లపిత్తము, రాజయక్ష్మ, తృష్ణ, ఛర్ది, మూర్ఛ, పాండు, మలమూత్రబంధము ఇయ్యవి శమించును. వంధ్యాత్వము బోవును. అగ్నిదీపనము గలుగును. బలము, వర్ణమును గలుగును. సద్యశ్శుక్రమును జేయును. నేత్రములకు హితము.

495. క్రముకాది రసాయనము

పైని తెలిపిన పూగఖండ యోగమునకును ఈ యోగమునకును ద్రవ్య గ్రహణములోగాని, నిర్మాణవిధానములోగాని, ఫలశ్రుతిలోగాని ఎట్టి భేద మును గ్రంథములందు గానరాదు. గాన యీ రెండింటి నొకే యోగముగా దెలియనగును.

(132) బదరీ - రేగుచెట్టు.

496. కోలాది చూర్ణము

శ్లో॥ చతుర్ణాం ప్రస్థమాన్తానాం తూర్యపణాచ్చ పలత్రయం।
లవణానాం చ చత్వారి శర్కరాయాః పలాష్టకం॥
తచ్చూర్ణం శాకసూపాన్నరాగాదిష్వవచారయేత్।
కాసాజీర్ణారుచిశ్వాస హృత్పార్శ్వామయ శూలనుత్॥

(శా-గ్రహణీ

మాలకొండివేరు వీనిని ప్రత్యేకముగ 1½ పలము చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 2 ప్రస్థములు మిగులు వరకు కషాయము గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము ఘృతమును, 2 ప్రస్థములు పాలును, నేలయుసిరిక, కచూరాలు, ద్రాక్ష, పుష్కరమూలము, మేద, ఉసిరికపప్పు వీటిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి పిడము జేసిన వీని కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడిన దీని బలాది ఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన జ్వరము, క్షయము, కాసము, శిరశ్శూల, పార్శ్వశూల, అంసతాపము ఇత్యాదులు శమించును.

499. బలాతైలము.

శ్లో॥ బలాశతం ఛిన్నరుహాపాదం రాస్నాష్టభాగికం ।
జలాఢకశతే పక్త్వా శతభాగస్థితే రసే ।
దధిమస్త్విక్షునిర్యాసశుక్తైస్తైలాఢకం సమైః ।
పచేత్స్వజపయోఽర్ధాంశం కల్కైరేభిః పలోన్మితైః ॥
శఠీ సరళదార్వేలా మంజిష్ఠాగురుచందనైః ।
పద్మకాతిబలా ముస్తా శూర్పపర్ణీ హరేణుభిః ॥
యష్ట్యాహ్వసురసవ్యాఘ్రనఖర్షభకజీవకైః ।
పలాశరసకస్తూరీ నలికా జాతికోశకైః ॥
స్పృక్కా కుంకుమశైలేయ జాతికా కట్ఫలాంబుభిః ।
త్వక్కుందురుకకర్పూరతురుష్కశ్రీనివాసకైః ॥
లవంగనఖకంకోలకుష్ఠమాంసీ ప్రియంగుభిః ।
స్థౌణేయతగరధ్యామ వచామదనకప్లవైః ॥
సనాగకేసరైః సిద్ధే దద్యాచ్చాత్రావతారితే ।
పత్రకల్కం తతః పూతం విధినా తత్ప్రయోజితం ॥
కాసశ్వాసజ్వరచ్ఛర్దిమూర్ఛాగుల్మక్షతక్షయాన్ ।
ప్లీహశోషమపస్మారమలక్ష్మీం చ ప్రణాశయేత్ ॥
బలాతైలమిదం శ్రేష్ఠం వాతవ్యాధి వినాశనం ॥

(వా-శాస్త్రతోగ.)

చిట్టాముట్టి 100 పలములు, తిప్పతీగె 25 పలములు, సన్నరాష్ట్రము 12½ పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 400 ప్రస్థముల జలమునందువేసి 100 ప్రస్థములు మిగులువరకు కాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 4 ప్రస్థములు తిలతైలమును, 4 ప్రస్థములు పెరుగుమీగడ తేటను, 4 ప్రస్థములు చెరుకురసమును, 4 ప్రస్థములు కాంజికమును, 2 ప్రస్థములు మేకపాలను జేర్చవలెను. మరియు, కచూరాలు, సరళదేవదారు, ఏలకులు, మంజిష్ఠ, కృష్ణాగరు, మంచిగంధము, పద్మకాష్ఠము, అతిబల, తుంగముస్తలు, అడవిపెసర, రేణుకలు, అతిమధురము, తులసి, వ్యాఘ్రనఖము, ఋషభకము, జీవకము, మోదుగబంక, కస్తూరి, నీలివేళ్లు, జాపత్రి, స్పృక్క యను గంధద్రవ్యము, కుంకుమపువ్వు. శిలాజతు, జాజికాయలు, కాయఫల చెక్క, వసువేరు, లవంగపట్ట, సాంబ్రాణి, పచ్చకర్పూరము, గవ్వపలుకు సాంబ్రాణి, గోరింటపువ్వు, లవంగాలు, నఖుంచిప్పలు, తక్కోలము, నాగిల్ల కోష్ఠు, జటామాంసి, శంఖురము, మాచిపత్రి, గ్రంథితగరము, దమనము, వస, ప్రియంగు కాయలు, పెద్దతుంగముస్తలు, నాగకేసరములు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, ఇందలి కస్తూరిని, కుంకుమపువ్వును, పచ్చకర్పూరమును విడచి, మిగిలిన వానిని మెత్తగా దంచి, కల్కము జేసి దీనిని గూడ పైదానిలో జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఈ తైలము కోష్ణముగ నున్నప్పుడు కస్తూరి మున్నగు ద్రవ్యములను ఖల్వములో నీ తైలసహాయమున మెత్తగా నూరి దీని నంతను సిద్ధమైన తైలమునందు జేర్చి బాగుగా కలియగలిపి ప్రత్యేకముగా మూసి యుంచవలెను ఇటుల సిద్ధము జేయ బడినట్టిది బలాతైల మనబడును. దీనిని పానాభ్యంగ నస్యవస్త్యాది రూపమున నుపయోగించవలెను. ఇందువలన సమస్త వాతవ్యాధులును, కాసము, శ్వాసము, జ్వరము, ఛర్ది, మూర్ఛ, గుల్మము, క్షతక్షయము, ప్లీహావృద్ధి, శోష, అపస్మారము ఇత్యాది శమించును.

500. నాగబలా ఘృతము

శ్లో॥ పాదశేషం జలద్రోణే పచేన్నాగబలాతులాం।
తేన క్వాథేన తుల్యాంశం ఘృతం క్షీరేణ పాచయేత్ ॥
పలార్ధికై శ్చాతిబలా బలా యష్టీ పునర్నవైః।
ప్రపౌండరీక కాశ్మర్యప్రియాలకపికచ్ఛుభిః ॥

అశ్వగంధా సితా భీరు మేదాయుగ్మత్రికంటకైః ।
కాకోలీ క్షీరకాకోలీ క్షీరశుక్లాద్విజీరకైః ॥
ఏతన్నాగబలాసర్పిః పిత్తరక్తక్షతక్షయాన్ ॥
... ... ।

(వా-కొ.స.)

నాగబలామూలము 100 పలములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి 4 ప్రస్థములు మిగులువరకు కాచి వడియగట్టవలెను. పిమ్మట నీకషాయమునందు 4 ప్రస్థములు ఘృతమును, 4 ప్రస్థములు పాలను జేర్చవలెను. పిమ్మట, అతిబల, చిట్టాముట్టి, అతిమధురము, తెల్లగలిజేరువేరు, పుండరీకపుష్పము, పెగుమ్మడి, చాగపస్పు, దురదగొండివిత్తులు, పెన్నేరుగడ్డ, చక్కెర, పిల్లిపీచరవేళ్లు, మేద, మహామేద, పల్లేరుకాయలు, కాకోలి, క్షీరకాకోలి, జీవన్తికందము, జీలకర్ర, నల్లజీలకర్ర వీనిని ప్రత్యేకముగ 1/2 పలము చొప్పున గ్రహించి మెత్తగా నలియగొట్టి, సిద్ధముజేసిన నీ కల్కమును గూడ పైపాత్రలో జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇట్టుల సిద్ధము జేయబడినట్టిది నాగబలాఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన రక్తపిత్తము, క్షతక్షయము, తృష్ణ, భ్రమ, దాహము, ఇయ్యవి శమించును. పలిపలితములు రాకుండయుండును బలము, పుష్టి, ఆయుర్వృద్ధి, ఓజోవృద్ధి, శుక్రవృద్ధియు గలుగును.

501 మహాబలాతైలము

శ్లో॥ బలామూలకషాయస్య దశమూలీకృతస్య చ ।
యవకోలకులత్థానాం క్వాథస్య పయసస్తథా ॥
అష్టావష్టౌ శుభా భాగాః తైలాదేకస్తదేకతః ।
పచేదారోప్య మధురం గణం సైంధవసంయుతం ॥
శ్గా గురుసర్జరసం సరళం దేవదారు చ ।
మంజిష్ఠాం చందనం కుష్ఠం ఏలాం కాలానుసారకం ॥
మాంసీం శైలేయకం పత్రం తగరం శారిబాం వచాం ।
శతావరీమశ్వగంధాం శతపుష్పాం పునర్నవాం ॥

తత్సాధుసిద్ధం సౌవర్ణే రాజతే మృణ్మయేఽపి వా।
ప్రక్షిప్య కలశే సమ్యక్ ఆస్త్య గుప్త్వా నిధాపయేత్॥
యథాబలమతో మాత్రాం సూతికాయై ప్రదాపయేత్॥
... ...॥

(భై-ర-వాతరోగ.)

చిట్టాముట్టివేరు కషాయము 8 ప్రస్థములు, దశమూలకషాయము 8 ప్రస్థములు, యవలు, రేగుపండు, ఉలవలు, వీనిని సమభాగముచే కాచబడిన కషాయము 8 ప్రస్థములు, పాలు 8 ప్రస్థములు, తిలతైలము 1 ప్రస్థము ఇటుల నొక పాత్రిలో బోసి, అందు మధురరసద్రవ్యములు అనగా - జీవకము, ఋషభకము, మేద, మహామేద, కాకోలి, క్షీరకాకోలి, అతిమధురము, అడవిమినుము, అడవిపెసర, జీవన్తి అను ద్రవ్యములు, సైంధవలవణము, కృష్ణాగరు, సర్జరసము, సరళదేవదారు, మంజిష్ఠ, మంచిగంధము, చంగల్వకోష్ఠు, ఏలకులు, మాని పసుపు, జటామాంసి, శిలాజతు, ఆకుపత్రి, గ్రంథితగరము, సుగంధిపాల, వస, పిల్లిపీచగవేళ్లు, పెన్నేరు, శతపుష్పి, తెల్లగలిజేరువేరు వీటిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా నలియగొట్టి సిద్ధము జేసిన నీని కల్కమును గూడ జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది మహాబలాతైలమనబడును. దీనిని యథాబలముగ పాన నస్య - అభ్యంజన వస్తిరూపమున నుపయోగించవలెను. ఇందువలన సమస్తమైన వాతవ్యాధులును, సూతికావ్యాధియు, మర్మాద్యభిఘాతమును, అస్థిధాతుక్షైణ్యము, క్షీణశుక్రము, గర్భాశయవికారము, ఆక్షేపకము, హిక్క, కాసము, అధిమంథము, గుల్మము, శ్వాస, అన్త్రవృద్ధి, మున్నగు వ్యాధులు శమించును.

502. బలారిష్టము

శ్లో॥ బలాశ్వగంధయోర్ద్రాహ్యాం పృథక్ పలశతం శుభం,
చతుర్ద్రోణే జలే పక్త్వా ద్రోణమేవావశేషయేత్॥
శీతే తస్మిన్ రసే పూతే క్షిపేద్గుడతులాత్రయం।
ధాతకీం షోడశపలాం పయస్యాం ద్విపలాంశికాం॥

పంచాంగులపలస్యార్ధ్యం రాస్నామేలాం ప్రసారిణీం ।
దేవపుష్పముశీరం చ శ్వదంష్ట్రాం చ పలాంశికాం ॥
మాసం భాండే స్థితస్త్వేష బలారిష్టో మహాఫలః ।
హన్యాద్గాఢాన్ వాతజాన్ రోగాన్ బలపుష్ట్యగ్నివర్ధనః ॥
(భై. ర. వాతరోగ)

పిట్టాముట్టివేరు 100 పలములు, అశ్వగంధ 100 పలములు ఇటుల గ్రహించి మెత్తగా నలియగొట్టి వీనిని 64 ప్రస్థముల జలమునందువేసి 16 ప్రస్థములు మిగులువరకు కాచవలెను. చల్లబడిన పిమ్మట నీకషాయము నొకభాండము లోనికి వడియగట్టి అందు 300 పలములు బెల్లమును జేర్చి బాగుగా కలియ గలుపవలెను. పిమ్మటనందు 16 పలములు ఆరెపుష్పములు, జీవన్తి 2 పలములు, ఆముదపువేరు 2 పలములు, సన్నరాష్ట్రము 1 పలము, ఏలకులు 1 పలము, గొంతెమగొమరు (సమూలము) 1 పలము, లవంగాలు 1 పలము, వట్టివేరు 1 పలము, పల్లేరుకాయలు 1 పలము ఇటుల గ్రహించి మెత్తగా చూర్ణించి, యీ చూర్ణమును పైభాండములో జేర్చి యన్నింటిని బాగుగా కలియగలిపి అరిష్ట విధానమున బంధించి యొక మాసపర్యంతము నుంచవలెను. పిమ్మట దీనిని వేరొకపాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది బలారిష్టమనబడును. దీని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించిన దారుణమగు వాతవ్యాధులెల్ల శమించును. బలము, పుష్టియు గలుగును. జాఠరాగ్ని వృద్ధిపొందును.

503. నాగబలా తైలము

శ్లో॥ శుద్ధాం పచేన్నాగబలాతులాం తు విస్రావ్య తైలాఢకః స్మృత దద్యాత్ ।
అజాపయస్తుల్య విమిశ్రితం తు నతస్య యష్టీమధుకస్య కల్కం ॥
పృథక్ పచేత్పంచపలం విపక్వం తద్వాతరక్తం శమయత్యుదీర్ణం ।
వస్తిప్రదానాదిహ సప్తరాత్రాత్ప్రీతం దశాహాత్ప్రకరోత్యరోగం ॥
(చ. ద. వాతరక్త.)

నాగబలామూలము 100 పలములు గ్రహించి మెత్తగాదంచి 16 ప్రస్థములు జలమునందువేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచవలెను. పిమ్మట నీకషాయమును వేరొక పాత్రలోనికి వడియగట్టి అందు 4 ప్రస్థములు తిలతైలమును, 4 ప్రస్థములు మేకపాలను, గ్రంధితగరము 4 పలములు, అతిమధురము 5 పలములు వీనిని మెత్తగా దంచి సిద్ధముజేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడునట్టిది నాగబలాతైల మనబడును. దీనిని అభ్యంగము జేసినను, పానము జేసినను వాతరక్తము శీఘ్రముగా శమించును.

(134) బ్రాహ్మీ - సరస్వతియాకు.

504. బ్రాహ్మీఘృతము

శ్లో॥ ద్వౌ ప్రస్థౌ స్వరసాత్ బ్రాహ్మ్యా ఘృతప్రస్థం చ సాధితం।
వ్యోషశ్యామా త్రివృద్దన్తీ శంఖపుష్పీ నృపద్రుమైః॥
సప్తలాకృమిహారైః కల్కైరక్షసమ్మితైః।
పలవృద్ధ్యా ప్రయుంజీత పరం మాత్రా చతుష్పలం॥
ఉన్మాదకుష్ఠాపస్మారహరం వంధ్యాసుతప్రదం।
వాక్స్వరస్మృతిమేధాకృత్ ధన్యం బ్రాహ్మీఘృతం స్మృతం॥
(వా-శా-ఉన్మాద.)

సరస్వతియాకు స్వరసము 2 ప్రస్థములు, ఘృతము 1 ప్రస్థము, త్రికటుకములు (ప్రత్యేకముగ), నల్లతెగడ, తెల్లతెగడ, నాగదన్తిమూలము, దింటెన వేరు, శేలపట్టు, ఏడాకులపొన్నచెక్క, వాయువిడంగాలు వీనిని ప్రత్యేకము 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి సిద్ధము జేసిన కల్కము ఈ మూడింటి నేకముజేసి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది బ్రాహ్మీఘృత మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున ప్రారంభించి ఒక్కొక్క పలము చొప్పున హెచ్చించుచు 4 పలములు హెచ్చు మోతాదున సేవించవలెనని గ్రంథమునందు జెప్పబడినది. కాని, సామాన్యముగ 1 తులము మోతాదు చొప్పున సేవించుట హితముగా నుండును. ఇందువలన

ఉన్మాదము, కుష్ఠము, అపస్మారము ఇత్యాది శమించును. వంధ్యాత్వము హరించును. వాక్పటుత్వము, స్మరణశక్తి, మేధాశక్తి ఇత్యాది వృద్ధిపొందును.

౫౦౫. సారస్వతారిష్టము

శ్లో॥ సమూలపత్రశాఖాయాః బ్రాహ్మ్యాః బ్రాహ్మ్యముహూర్తకే ।
గృహీత్వా వింశతిపలం ప్రస్యగోగే శతావరీ ॥
విదారికాభయోశీరాణ్యార్ద్రకం చ తథా మిశిః ।
పంచ పంచ పలాన్యేషాం జలద్రోణే పచేద్భిషక్ ॥
పాదావశేషే విస్రావ్య రసం వస్త్రేణ గాలయేత్ ।
మాక్షికస్య దశపలం సితాయాః పంచవింశతిః ।
ధాతకీ పంచపలికా రేణుకా త్రివృతా కణా ।
దేవపుష్పం వచా కుష్ఠం వాజిగంధా విభీతకీ ॥
అమృతైలా విడంగం త్వక్ ప్రత్యేకం కర్షసమ్మితం ।
క్వాథే తస్మిన్ సమస్తాని సమాక్షిప్య ప్రయత్నతః ॥
స్వర్ణకుంభే నిదధ్యాద్వా నవే మృద్భాజనేఽపి వా ।
స్వర్ణపత్రమపత్రం చ క్షిప్త్వాస్మిన్ కర్షసమ్మితం ॥
మాసాజ్జాతరసం దృష్ట్వా హేమపత్రే క్షయంగతే ।
మాసేన చ పరిస్రావ్య స్థాపయేద్ఘృతభాజనే ॥
సారస్వతాభిధోఽరిష్టః ఏషోఽమృతసమః పురా ।
శిష్యాణాముపకారార్థం ధన్వంతరి వినిర్మితః ॥
ఆయుర్వీర్యం ధృతిం మేధాం బలం కాంతిం వివర్ధయేత్ ।
... ... ॥

(భై-ర-రసాయన.)

సరస్వతియాకు (సమూలము) 20 పలములు, పిల్లిపీచరశ్వేగడ్డ 5 పలములు, నేలగుమ్మిడి 5 పలములు, కరక్కాయలు 5 పలములు, వట్టివేరు 5 పలములు, అల్లము 5 పలములు, సోపు 5 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలగ్గొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి 4 ప్రస్థములు మిగులువరకు కాచవలెను. పిమ్మట నొక భాండములోనికి కషాయమును వడియగట్టి అందు 25 పల

పలుచని చక్కెరగ జేర్చి బాగుగా కలుపవలెను. ఆటుపిమ్మట 10 పలములు తేనెను 5 పలములు ఆవునెయ్యిని, రేణుకలు, తెగడవేరు, పిప్పళ్లు, లవంగాలు, వస, చెంగల్వకోష్టు, పెన్నేరు, తానికాయ, తిప్పతీగె, ఏలకులు, వాయువిడంగాలు, లవంగపట్ట వీనిని ప్రత్యేకముగ 2 తులము చొప్పున గ్రహించి మెత్తగా దంచి, ఈ చూర్ణమును, 1 తులము మిక్కిలి పలుచగ సాగగొట్టి సూక్ష్మముగా కత్తిరించబడిన బంగారురేకులను అందు జేర్చి అన్నింటిని బాగుగా కలియగలిపి అరిష్ట విధానమున బంధించి యొకమాసమటులనే యుంచవలెను. పిమ్మట వర్ణపత్రిమంతయు ద్రావకములో కలిసిపోయినట్లు తెలిసికొని వేరొక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది సారస్వతారిష్టమనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన ఆయువు, వీర్యము, ధృతి, మేధ, బలము, కాంతియును వృద్ధి బొందును. వాక్శుద్ధి గలుగును. హృద్యము, రసాయనము, ఓజస్యము, స్మృతికరము, రజోదోషము, శుక్రదోషము మొన్నగునవి శమించును.

(135) బిల్వః - మారేడుచెట్టు.

506. బిల్వాది తైలము

శ్లో॥ బిల్వం రాస్నాం యవాన్ కోలం దేవదారుం పునర్నవాం ।
కులుత్థాన్ పంచమూలం చ పక్త్వా తస్మిన్ పచేజ్జలే ॥
తైలం తన్నావనే పానే వస్తౌ చ వినియోజయేత్ ॥

(వా-హృద్రోగ.)

మారేడువేరు, సన్నరాష్ట్రము, యవలు, రేగుపండ్లు, దేవదారు, తెల్లగలిజేరువేరు, ఉలవలు, ముయ్యాకుపొన్న, కోలపొన్న, పెద్దములక, వాకుడు, పల్లేరుకాయలు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులునటుల కాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము తిలతైలమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఈ తైలమును పానవస్య వస్తిరూపముగ నుపయోగించిన హృద్రోగము శమించును.

507. బిల్వతైలము

శ్లో॥ తులార్ధం శుష్కబిల్వస్య తులార్ధం దశమూలతః ।
జలద్రోణే విపక్తవ్యం చతుర్భాగావశేషితం ॥
ఆర్ద్రకస్య రసప్రస్థం ఆరనాలం తథైవ చ ।
తైలప్రస్థం సమాదాయ క్షీరప్రస్థం తథైవ చ ॥
ధాతకీ బిల్వకుష్ఠం చ శఠీ రాస్నా పునర్నవా ।
త్రికటుః పిప్పలీమూలం చిత్రకం గజపిప్పలీ ॥
దేవదారు వచా కుష్ఠం మోచకం కటురోహిణీ ।
తేజపత్రాజమోదే చ జీవనీయగణస్తథా ॥
ఏషామర్ధపలాన్ భాగాన్ పాచయేన్మృదునాగ్నినా ।
ఏతద్ధి బిల్వతైలాఖ్యం మందాగ్నీనాం ప్రశస్యతే ॥
గ్రహణీం వివిధాం హన్తి చాతీసారమరోచకం ।
... ...
బిల్వతైలమితఖ్యాతమాత్రేయేణ వినిర్మితం ॥ (భై-ర.గ్రహణి.)

ఎండిన మారేడు కాయలు 50 పలములు, దశమూలములు 50 పలములు ఇటుల గ్రహించి మెత్తగా నలియగొట్టి 64 ప్రస్థముల జలమునందు వేసి 16 ప్రస్థములు మిగులువరకు కాచి వడియగట్టవలెను. పిమ్మట ఆ కషాయమును నొక పాత్రలో బోసి అందు 1 ప్రస్థము అల్లపురసమును, 1 ప్రస్థము కాంజికమును, 1 ప్రస్థము తిలతైలమును, 1 ప్రస్థము పాలను చేర్చవలెను. మరియు ఆరెపువ్వు, మారేడు కాయలు, చంగల్వకోష్టు, కచ్చూరాలు, సన్నరాష్ట్రము, తెల్లగలిజేరువేరు, త్రికటుకములు (ప్రత్యేకముగ), మోడి, చిత్రమూలము, గజపిప్పళి, దేవదారు, వస, చంగల్వకోష్టు, బూరుగబంక, కటుకరోహిణి, ఆకుపత్రి, ఓమము, జీవనీయగణద్రవ్యములు (ప్రత్యేకముగ) వీనిని ప్రత్యేకముగ 1/2 పలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కమును సిద్ధము జేసి, దీనిగూడ తైలపాత్రలో జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది బిల్వతైలమనబడును దీనిని పానాది రూపముల నుపయోగించవలెను. ఇందువలన అగ్నిమాంద్యము, గ్రహణి, అతి

సారము, అరుచి, సంగ్రహగ్రహణి, అర్శస్సు, శ్లీపదము, అంత్రవృద్ధి, శోథ, జ్వరము, శ్వాస, కాస, గుల్మము, పాండు, మక్కల్లశూల, సూతికారోగము, మూఢగర్భము, శిరోరోగము, యోనిరోగము, శుక్రదోషము, మూఢవాతము, వంధ్యాత్వము ఇత్యాది శమించును.

508. బిల్వాది చూర్ణము

శ్లో॥ మూలం బిల్వకపిత్థయో రరలుకస్యాగ్నే ర్బృహత్యో ర్ద్వయోః ।
శ్యామా పూతికరంజ శిగ్రుతరో స్త్వక్ శ్వేతధారుష్కరం ॥
కృష్ణా గ్రంథిక చవ్య పంచలవణక్షారాజమోదాన్వితం ।
పీతం కాంజిక కోష్ణతోయమథితం చూర్ణీకృతం బ్రధ్నజిత్ ॥
(భై. ర. వృద్ధి.)

మారేడువేరు, వెలగవేరు, పెద్దమ్రానువేరు, చిత్రమూలము, వాకుడువేరు, పెద్దములకవేరు, తెగడవేరు, పూతీకరంజ (కానుగ) వేరు, మునగవేరు, శుంఠి, నల్లజీడిగింజలు, పిప్పళ్ళు, మోడి, చవ్యము, సాముద్రలవణము, సైంధవలవణము, బిడాలవణము, కాచలవణము, సౌవర్చలవణము, యవక్షారము, ఓమము వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఇయ్యది బిల్వాదిచూర్ణ మనబడును. దీనిని ఆతురము మోతాదుచొప్పున కాంజికముతోగాని, ఉష్ణజలముతోగాని సేవించిన బ్రధ్నరోగము శమించును.

509. బిల్వాంజనము

శ్లో॥ బిల్వపత్రరసః పూతః సైంధవాజ్యసమన్వితః ।
శుల్బే వరాటికాఘృష్టో ధూపితో గోమయాగ్నినా ॥
పయసాలోడితశ్చాక్ష్ణోః పూరణాత్ శోథశూలనుత్ ।
అభిష్యందేఽధిమంథే చ స్రావే రక్తే చ శస్యతే ॥
(భై. ర. నేత్రరోగ)

మారేడాకులరసమును వడియగట్టి ¼ తులము పరిమితిని రాగిపాత్రలో వేసి అందు 2 గురిగింజల పరిమితి సైంధవలవణచూర్ణమును, 4 బిందువుల

పరిమితిని ఘృతమును జేర్చి దీని నంతను గట్టిపడువరకు ఒక గవ్వతో రుద్ది అది గట్టిపడిన పిమ్మట దానిని రాగిపాత్రకు లోభాగమంతను పట్టించి, ఎండిన గోమయచూర్ణమును బొగ్గునిప్పులపైగా వేసి అందుండి వచ్చు పొగతో నా యౌషధద్రవ్యమునకు ధూపము వేయవలెను ఇటుల జేయుటవలన నది యాతయును కొంచెము కాలమున కారిపోవును. పిమ్మట నా యౌషధమును గ్రహించి స్తన్యముతో గలిపి మెత్తగా నూరి నేత్రముల కంజనము వేయవలెను ఇటుల జేసిన అభిష్యందము, అధిమంథము, నేత్రస్రావము మొదలగు వానిలో నేర్పడు శోథయు, శూలయు శమించును.

510. బిల్వాది లేహ్యము

శ్లో॥ త్రింశత్పలం బిల్వమూలం అర్ధకంభాంభసా పచేత్ ।
అష్టభాగావశేషే ఽస్మిన్ కషాయమవతారయేత్ ॥
త్రింశత్పలం గుడం దత్త్వా కించిత్పక్వం చ కారయేత్ ।
త్రిపలం శృంగిబేరస్య మరీచస్య చతుష్పలం ॥
పిప్పల్యాః కుడవార్ధం చ చవికాయాః పలపంచకం ।
ముష్టిం తాలీసపత్రస్య ముష్ట్యర్ధం కేసరస్య చ ॥
ద్విపలం పిప్పలీమూలం చిత్రకస్య పలం తథా ।
పృథక్ త్రిజాతకం చైవ కర్షం జీ పలద్వయం ॥
చూర్ణం తస్మిన్ వినిక్షిప్య యుక్త్యా పుష్పరసం క్షిపేత్ ।
ఏతద్బిల్వాదికం లేహ్యం సర్వచ్ఛర్దినివారణం ॥
హృద్రోగకామిలాగుల్మగ్రహణ్యరుచిపీనసః ।
హిక్కాకాసకృమిశ్వాసప్లీహశోషాంగరామయాన్ ।
అర్శాంసిపాండురోగం చ హన్యాద్బల్యే నిషేవితః ॥
(బ-రా-షి.)

మారేడువేరు 30 ఫలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి 1 ... వాముల జలమునందువేసి 2 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టి పిమ్మట నీ కషాయమున 30 పలములు గుడమును జేర్చి లేహ్యపాకము వచ్చువరకు గాచవలెను. శుంఠి 3 పలములు, మిరియాలు 4 పలములు, పిప్పళ్ళు 2 కుడ... చవ్యము 1 పలము, తాలిసపత్రి 1 పలము, నాగకేసరములు ½ ...

2 పలములు, చిత్రమూలము 1 పలము. లవంగపట్ట 1 పలము, ఏలకులు ము, ఆకుపత్రి 1 పలము, జీలకర్ర 2 పలములు, ఇటుల గ్రహించి గా చూర్ణించి వస్త్రగాళితము జేసి ఈ చూర్ణమును పై పాకములో బాగుగా కలియబెట్టి పాత్రలు క్రిందకు దింపవలెను. ఇది చల్లబడినప్పు కావలసినంత తేనెను జేర్చి మరియొక సారి బాగుగా కలియగలిపి భద్ర లెను. ఇటుల సిద్ధము జేయబడునట్టిది బిల్వాదిలేహ్య మనబడును. దీనిని ను పూటాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్త ఛర్దులును, రోగము, కామిల, గుల్మము, గ్రహణి, అరుచి, పీనసము, హిక్కా ము, క్రిమి, శ్వాస, ప్లీహాభివృద్ధి, ఆనాహము, గరవిషము, అర్శస్సు, సరోగము ఇయ్యవి శమించును.

511. బిల్వాది కషాయము

శ్లో॥ బిల్వాది పంచమూలస్య క్వాథస్స్యా ద్వాతికేజ్వరే ॥

(చ-ద-జ్వర.)

మారేడువేరు, తక్కిలివేరు, పెద్దమ్రానువేరు, పాదిరివేరు, పెద్దగుమ్మిడి వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి కషాయవిధి రించి కషాయమును సిద్ధము జేయవలెను. దీనిని 1 పలము పూటాదు ప్పున సేవించిన వాతజ్వరము శమించును.

512. బిల్వాది గుటిక

శ్లో॥ బిల్వస్య మూలం సురసస్య పుష్పం ఫలంచ కరంజస్య నతంసు కాహ్వాం।
ఫలత్రికం వ్యోష నిశాద్వయంచ బస్తస్య మూత్రేణ సుసూక్ష్మపిష్టం॥
భుజంగలూతోందురవృశ్చికాద్యై ర్విషూచికాజీర్ణ గరజ్వరైశ్చ।
ఆర్తాన్నరాన్ భూతవిధర్షితాంశ్చ స్వాస్థీకరోత్యం జనపాననస్యైః॥

(సహస్రయోగగుటికాప్రకరణము.)

మారేడువేరు, తులసిపెన్ను, గానుగవిత్తులు, గ్రంధితగరము, దేవదారు, ములు, త్రికటుకములు, పసుపు, మ్రానుపసుపు, వీనిని సమాంశములుగ

గ్రహించి మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితముజేసి ఈ చూర్ణమును ఖల్వమునందుంచవలెను. పిమ్మట దీనిని మేకమూత్రముతో చక్కగా నూరి రేగు యవల పరిమితిని గుటికలుజేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇటుల సిద్ధముచేయబడినట్టిది బిల్వాదిగుటిక యనబడును. దీనిని అంజనపాన నస్యరూపముగ నుపయోగించవలెను. ఇందువలన స్థావరజంగమవిషములు, విషూచిక, అజీర్ణము, గరవిషము, జ్వరము, అపస్మారము ఇత్యాది శమించును.

(136) బృహతీ - పెద్దములక.

513. బృహత్యాదివర్తి

శ్లో॥ బృహత్యేరండమూలత్వక్ శిగ్రోః పుష్పం ససైంధవం ।
అజాక్షీరేణ పిష్టం స్యాత్ వర్తిః వాతాక్షిరోగనుత్ ॥

(చ-త్రిమర్మీయ.)

పెద్దములకవేరు పైనుండు త్వక్కు, ఆముదపువేరు పైనుండుత్వక్కు, మునగపువ్వు, సైంధవలవణము వీనిని సమాంశములుగ గ్రహించి మేకపాలతో మెత్తగా నూరి వర్తిజేసి ఛాయాశుష్కము జేయవలెను. దీనిని అరుగదీసి నేత్రముల కంజనము వేసిన వాతజనేత్రరోగములు శమించును.

514. కంటకారీఘృతము

శ్లో॥ సమూలఫలపత్రాయాః కంటకార్యారసాఢకే ।
ఘృతప్రస్థం బలావ్యోష విడంగశఠిదాడిమైః ॥
సౌవర్చలయవక్షార మూలామలకపౌష్కరైః ।
వృశ్చీవబృహతీపథ్యాయవానీ చిత్రకర్ధిభిః ॥
మృద్వీకా చవ్యవర్షాభూ దురాలంభామవేతసైః ।
శృంగీతామలకీ భార్గీ రాస్నా గోక్షురకైః పచేత్ ॥
కల్కైః తత్సర్వకాసేషు శ్వాసహిధ్మాసుచేష్యతే ॥

(వా-కా-స.)

వాకుడు సమూలముగా గ్రహించి మెత్తగా దంచి రసమును గ్రహించవలెను. ఇట్టి రసము 4 ప్రస్థములు ఒక పాత్రలో బోసి అందు 1 ప్రస్థము

ఘృతమును, చిట్టాముట్టి, త్రికటుకములు (ప్రత్యేకముగ), వాయువిడంగములు, కచూరాలు, దానిమ్మపండుపైని త్వక్కు, సౌవర్చలవణము, యవక్షారము, ముల్లంగి, ఉసిరికపప్పు, పుష్కరమూలము, తేలుకొండిచెట్టు, పెద్దములకవేరు, కరక్కాయలు, ఓమము, చిత్రమూలము, బుద్ధి, ద్రాక్ష, చవ్యము, గజ్జెరువేరు, దురదగొండివేళ్లు, పుల్లపబ్బలి, కర్కాటకశృంగి, నేలయుసిరిక, గంటుభారంగి, సన్నరాష్ట్రము, పల్లేరుకాయలు వీనిని ప్రత్యేకముగా 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కము సిద్ధముజేసి ఈ కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇయ్యది కంటకారీఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన సమస్త కాసలును, శ్వాసలును, హిక్కలును శమించును.

515. కంటకారీలేహ్యము

శ్లో॥ పచేద్వ్యాఘ్రీతులాం క్షుణ్ణాం వహేఽపామాఢకస్థితే।
క్షిపేత్పూతే తు సంచూర్ణ్య వ్యోషరాస్నామృతాగ్నికాః ॥
శృంగీ భార్గీ ఘనగ్రంథిధన్వయాసాన్ పలాంశకాన్।
సర్పిషః షోడశపలం చత్వారింశత్పలాని చ ॥
మత్స్యండికాయాః శుద్ధాయాః పునశ్చ తదధిశ్రయేత్।
దర్వీలేపిని శీతే చ పృథక్ ద్వికుడవమ్ క్షిపేత్ ॥
పిప్పలీనాం తవక్షీర్యా మాక్షికస్యానవస్య చ।
లేహోఽయం గుల్మహృద్రోగదుర్నామశ్వాసకాసజిత్ ॥(వా-కాస.)

కంటకారి (సమూలము) 100 పలములు గ్రహించి మెత్తగా దంచి 64 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులు వరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయము నొక పాత్రయందు బోసి అందు త్రికటుకములు (ప్రత్యేకముగ), సన్నరాష్ట్రము, తిప్పతీగె, చిత్రమూలము, కర్కాటకశృంగి, గంటుభారంగి, తుంగముస్తలు, మోడి, దురదగొండివేళ్లు వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము చేసి ఈ చూర్ణమును, 40 పలములు కలకండను జేర్చి మందాగ్నిచే లేహ్యపాకము చేయవలెను. ఇది చల్లబడిన పిమ్మట దీనియందు 8 పలములు పిప్పలీచూర్ణమును, 8 పలములు వెదురుప్పు చూర్ణమును, 8 పలములు ప్రాతతేనెను జేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇయ్యది కంటకారీలేహ్యమన

బడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన కాసము, శ్వాస, గుల్మము, హృద్రోగము, అర్శస్సు ఇయ్యవి శమించును.

516. వ్యాఘ్రీ హరీతకీ

శ్లో॥ సమూలపుష్పచ్ఛదకంటకార్యాస్తులాం జలద్రోణపరిప్లుతాం చ।
హరీతకీనాం చ శతం నిదధ్యాత్ విపాచ్య సమ్యక్ చరణావశేషం॥
గుడస్య దత్వా శతమేవ మగ్నౌ విపక్వముత్తార్య తతః సుశీతే,
కటుత్రికం చ ద్విపలప్రమాణం పలాని షట్ ప్రక్షిపగస్య తత్ర॥
క్షిపేచ్చతుర్జాతపలం యథాగ్ని ప్రయుజ్యమానో విధినావలేహః॥
వాతాత్మకం పిత్తకఫోద్భవం చ ద్విదోషకాసానపి చ త్రిదోషం॥
... ...
భృగూపదిష్టం హి రసాయనం స్యాత్॥ (భై-ర-కాస.)

వాకుడును (సమూలముగ) 100 పలములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేయవలెను. ప్రశస్తమైన 100 కరక్కాయలు నొక గుడ్డలో వదులుగా మూటగట్టి దీనిని గూడ పై జలములో జేర్చి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమును వేరొక పాత్రిలో బోసి అందు 100 పలములు బెల్లమును జేర్చవలెను. మరియు పై కషాయమున పక్వము జేయబడిన కరక్కాయలను గ్రహించి, యందలి బీజములను దొలగించి మిగిలిన మజ్జనుగూడ పై పాత్రిలో జేర్చి మందాగ్నిచే లేహ్యపాకము జేసి యా పాత్రిను క్రిందకు దింపవలెను. అది చల్లబడిన పిమ్మట నందు 2 పలములు త్రికటుకచూర్ణమును, 6 పలములు తేనెను, 1 పలము చాతుర్జాతకచూర్ణమును జేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది వ్యాఘ్రీహరీతకీ యనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన కాస. క్షతకాస, పీనసము, శ్వాస, ఉరఃక్షతము, రాజయక్ష్మ యివి శమించును. రసాయనము.

517. వార్తాకు గుటిక

శ్లో॥ చతుష్పలం స్నుహీకాండాత్ త్రిపలం లవణత్రయాత్,
వార్తాకుకుడవశ్చార్కాదష్టౌ ద్వే చిత్రకాత్ పలే॥
దగ్ధాని వార్తాకరసే గుటికా భోజనోత్తరాః।

భుక్తం భుక్తం పచత్యాశు కాసశ్వాసార్శసాం హితాః,
విషూచికాం ప్రతిశ్యాయహృద్రోగఘ్నాశ్చ తా మతాః॥

(భై-ర-గ్రహణి.)

జెముడుకాడలు 4 పలములు, బిడాలవణము 1 పలము, సౌవర్చలవణము 1 పలము, సైంధవలవణము 1 పలము, వంగవేరు 4 పలములు, జిల్లేడుపేరు 8 పలములు, చిత్రమూలము 2 పలములు ఇటుల గ్రహించి మెత్తగా నలియగొట్టి వీటి నొక కుండలో వేసి అంతర్ధూమపాకముచే భస్మముగావింపవలెను. పిమ్మట స్వాంగశీతలమున నా భస్మను ఖల్వములో వేసి వంగవేరు రసమును బోసి చక్కగా మర్దించి 5 యవల పరిమితిని గుటికలుజేసి యారబెట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది వార్తాకుగుటిక యనబడును. దీనిని ఒక్కొక్క గుటిక నే మోతాదు చొప్పున భోజనమునకు పిమ్మట సేవించవలెను. ఇందువలన కాస, శ్వాస, అర్శస్సు, విషూచిక, ప్రతిశ్యాయము, హృద్రోగము ఇయ్యవి శమించును. భుజించిన యాహారము వెంటనే పక్వమగును. అగ్నిదీపనము గలుగును.

518. రెండవ కంటకారీ ఘృతము

శ్లో॥ వ్యాఘ్రీస్వరసవిపక్వం రాస్నావాట్యాలగోక్షురవ్యోషైః।
సర్పిః స్వరోపఘాతం హన్యాత్ కాసం చ పంచవిధం॥

(చ-ద-స్వరభేద.)

వాకుడు (సమూలము) రసము 4 ప్రస్థములు, ఘృతము 1 ప్రస్థము వీటి నొక పాత్రలో బోసి, అందు సన్నరాష్ట్రము 1 పలము, చిట్టాముట్టి 1 పలము, పల్లేరుకాయలు 1 పలము, త్రికటుకములు (ప్రత్యేకముగ) 1 పలము వీనిని కల్కముజేసి యా కల్కమును గూడ నా పాత్రలో జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇయ్యది కంటకారీఘృతమనును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన స్వరభేదము, కాస వ్యాధి శమించును.

519. కంటకార్యాది కషాయము

శ్లో॥ కంటకార్యమృతా భార్గీ నాగరేంద్రయవాసకం,
భూనింబం చందనం ముస్తం పటోలం కటురోహిణీ॥

కషాయం పాయయేదేతత్పిత్తశ్లేష్మజ్వరాపహం ।
దాహతృష్ణారుచిచ్ఛర్దికాసహృత్పార్శ్వశూలనుత్ ॥ (చ-ద-జ్వ.)

వాకుడు (సమూలము), తిప్పతీగె, గంటుభారంగి, శుంఠి, కొడిశపాల విత్తులు, దూలగోండివేళ్లు, నేలవేము, రక్తచందనము, తుంగముస్తలు, చేదుపొట్ల, కటుకరోహిణి వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి పాకము జేయవలెను. పిమ్మట నీ కషాయమును వడియగట్టి 1 పలము మోతాదు చొప్పున సేవించిన పిత్తశ్లేష్మజ్వరము, దాహము, తృష్ణ, అరుచి, ఛర్ది, కాసము, హృత్శూల, పార్శ్వశూల యివ్యాని శమించును.

520 బృహత్యాదిగణ కషాయము

శ్లో॥ బృహత్యౌ పుష్కరం భార్గీ శఠీ శృంగీ దురాలభా ।
వత్సకస్య చ బీజాని పటోలం కటురోహిణీ ॥
బృహత్యాదిర్గణః ప్రోక్తః సన్నిపాతజ్వరాపహః ।
కాసాదిషు చ సర్వేషు దేయస్సోపద్రవేషు చ ॥ (చ-ద-జ్వ.)

వాకుడు (సమూలము) పెద్దములకవేరు, పుష్కరమూలము, గంటుభారంగి, కర్కాటకశృంగి, దురదగోండివేళ్లు, కొడిశపాలగింజలు, చేదుపొట్ల, కటుకరోహిణి యివ్యాది బృహత్యాదిగణద్రవ్యము లనబడును వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి వీనితో కషాయవిధి ననుసరించి సిద్ధము జేయబడిన కషాయము బృహత్యాదిగణకషాయ మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన సన్నిపాతజ్వరము శమించును. ఇందువలన సన్నిపాతజ్వరమునందు బుట్టిన కాసము మున్నగు సమస్త ఉపద్రవములును శమించును.

(157) బంధూకః - మంకెనచెట్టు.
దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.
(138) భార్గీ - గంటుభారంగి.

521. భార్గ్యాది కషాయము

శ్లో॥ భార్గ్యబ్దపర్పటకధాన్యయవాసవిశ్వ ।
భూనింబకుష్ఠకణాసింహ్యామృతాకషాయః ।

జీర్ణజ్వరం సతతసంతతకం నిహన్యాదన్యే।
ద్వ్యాహ్నికం సతృతీయక చతుర్థకం చ ॥ (భై-ర-జ్వర.)

గంటుభారంగి, తుంగముస్తలు, పర్పాటకము, ధనియాలు, దురదగొండి వేళ్ళు, శుం ఠి, నేలవేము, చంగల్వకోష్ఠు, పిప్పళ్ళు, వాకుడు (సమూలము) తిప్పతీగె వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి పాకముజేసి, ఈ కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన జీర్ణజ్వరము, సమస్త విషమజ్వరములును శమించును.

522. బృహద్భార్గ్యాది కషాయము

శ్లో॥ భార్గీపథ్యాకటుః కుష్ఠం పర్పటం ముస్తకం కణా,
అమృతాదశమూలం చ నాగరం క్వాథయేద్భిషక్ ।
హన్తి ధాతుగతం సర్వం బహిస్థం శీతసంయుతం ।
... ...
ఏష భార్గ్యాదికో నామ సర్వ జ్వరహరః పరః ॥ (భై-ర-జ్వర.)

గంటుభారంగి, కరక్కాయలు, కటుకరోహిణి, చంగల్వకోష్ఠు, పర్పాటకము, తుంగముస్తలు, పిప్పళ్ళు, తిప్పతీగె, దశమూలములు, శుంఠి ఈ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి పాకము జేయవలెను. ఇయ్యది బృహద్భార్గ్యాది కషాయ మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్త విషమజ్వరములు, అగ్నిమాంద్యము, అరుచి, ప్లీహావృద్ధి, యకృద్వృద్ధి, గుల్మము, శోఫ మున్నగునవి శమించును.

523. భార్గీ గుడము

శ్లో॥ శతం సంగృహ్య భార్గ్యాస్తు దశమూల్యాస్తథా శతం।
శతం హరీతకీనాం చ పచేత్తోయే చతుర్గుణే ॥
పాదావశేషే తస్మింస్తు రసే వస్త్రపరిస్రుతే,
ఆలోడ్య చ తులాం పూతాం గుడస్య త్క్షభయాం తతః ॥
పునః పచేన్మృదావగ్నౌ యావల్లేహత్వమాగతం।
శీతేచ మధునశ్చాత్ర షట్పలాని ప్రదాపయేత్ ॥

త్రికటు త్రిసుగంధిం చ పలికాని పృథక్ పృథక్ ।
ద్వే ద్వే యవక్షారం సంచూర్ణ్య ప్రక్షిపేత్తతః ॥
భక్షయేదభయామేకాం లేహస్యార్ధపలం లిహేత్ ।
శ్వాసం సుదారుణం హన్తి కాసం పంచవిధం తథా ।
స్వరవర్ణప్రదో హ్యేష జఠరాగ్నేశ్చ దీపనః ॥

(భై-ర-శ్వాస.)

గంటుభారంగి 100 పలములు, దశమూలములు 100 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు జేయవలెను. 100 కరక్కాయలను గ్రహించి వీని నొక గుడ్డలో వదులుగా మూటగట్టి దీనిని పై వానితో జేర్చి 4 ప్రస్థములు కషాయము మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమును, 100 పలములు బెల్లమును, గింజలు దీసి శుద్ధిపరచిన పై కరక్కాయలను వేరొక పాత్రలో జేర్చి మందాగ్నిచే లేహ్యపాకము జేయవలెను. ఇది చల్లబడిన పిమ్మట నందు 6 పలములు తేనెను, త్రికటుకము (ప్రత్యేకముగ) 1 పలము, సుగంధత్రయము (ప్రత్యేకముగ) 1 పలము, యవక్షారము 2 తులములు వీనిని మెత్తగా చూర్ణించి, వస్త్రగాలితము జేసి, ఈ చూర్ణమును జేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది భార్గీగుడ మనబడును. దీనిని ఒక్కొక్క కరక్కాయతో జేర్చి 2 తులములు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన శ్వాస, కాస, ఇయ్యవి శమించును. స్వరము, వర్ణము, అగ్నిదీపనము ఇయ్యవి గలుగును.

(139) భూమిఖర్జూరికా - పొట్టిఖర్జూరము.

524. ఖర్జూరాది లేహ్యము

శ్లో॥ ఖర్జూరం పిప్పలీ ద్రాక్షా పథ్యా శృంగీ దురాలభా ।
... ...
శ్లో॥ కార్ధ్విహితా నేత్రాంల్లిహ్యాన్నా మధుసర్పిషా ।
కాసశ్వాసాపహాః స్వర్యాః పార్శ్వశూలాపహాస్తథా ॥

(వ-రాజయక్ష్మ.)

ఖర్జూరపుకాయలు, పిప్పళ్లు, దాక్ష, కరక్కాయలు, కర్కాటక శృంగి, దుందగొండి వేళ్ళు వీనిని సమాంశములుగా గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణమునకు తగినంత తేనెను, నెయ్యిని చేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇయ్యది ఖర్జూరాది లేహ్యమనబడును దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన రాజయక్ష్మ రోగికి గలుగు కాస, శ్వాస, స్వరభంగము, పార్శ్వశూల ఇయ్యవి శమించును.

525. ఖర్జూరాది ఘృతము

శ్లో॥ ఘృతం ఖర్జూరమృద్వీకా మధుకైః సపరూషకైః।
స పిప్పలీకం వైస్వర్యకాస శ్వాస జ్వరాపహం॥ (వా-రాజయక్ష్మ)

ఖర్జూరపుకాయలు, దాక్ష, అతిమధురము, చిట్టితపళ్లు, పిప్పళ్లు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, కల్కముజేసి దీనితో 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు జలమును జేర్చి మందాగ్నిచే ఘృత పాకము జేసి వడియగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన రాజయక్ష్మ రోగికి గలుగు జ్వరము, కాసము, స్వరభంగము, శ్వాస ఇయ్యవి శమించును.

526. ఖర్జూరాది క్వాథము

శ్లో॥ సక్షౌద్రో రక్తమేహజిత్।
క్వాథః ఖర్జూరకాశ్మర్యతిందుకాస్థ్యమృతాకృతః॥
(గ-ని-ప్రమేహ.)

ఖర్జూరపుకాయలు, పెద్దగుమ్మడిపండ్లు, విషతిందుకబీజములు, తిప్పతీగె వీనిని సమాంశములను గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి క్వాథము జేయవలెను. ఈ కషాయమును 1 పలము మోతాదు చొప్పున పానము చేసిన రక్తమేహము శమించును.

527. ఖర్జూరాది చూర్ణము

శ్లో॥ ఖర్జూరామలబీజాని పిప్పలీ చ శిలాజతు।
ఏలా మధుకపాషాణచందనోర్వారుబీజకం॥

ధాన్యకం శర్కరాయుక్తం పాతవ్యం యష్టివారిణా ।
అంగదాహం లింగదాహం గుదజం క్షీణశుక్రజం ॥
... ... (బ.రా.తృష్ణా.)

ఖర్జూరపుకాయలు, ఉశీరికపప్పు, పిప్పళ్ళు, శిలాజిత్తు, ఏలకులు, అతిమధురము, పాషాణభేది, రక్తచందనము, దోసగింజలు, ధనియాలు, చక్కెర వీనిని సమాంశములుగ గ్రహించి, చూర్ణవిధి ననుసరించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది ఖర్జూరాదిచూర్ణ మనబడును. దీనిని పావుతులము మోతాదు చొప్పున అతిమధుర కషాయముతో సేవించవలెను. ఇందువలన అంగదాహము, లింగదాహము, మూత్రరోగము, శుక్రరోగము ఇయ్యవి శమించును. వృష్యము, బల్యము.

528. ఖర్జూరాది రసాయనము

శ్లో॥ ఖర్జూరప్రస్థయుగ్మం చ తత్సమం శర్కరాం క్షిపేత్ ।
గోక్షీరం ప్రస్థయుగ్మం చ శారిబాద్వయ మేవచ ॥
వ్యోషం త్రిజాతకం మాంసీ త్రిఫలా ధాన్యకం మిశీ,
కచ్చూరం రేణుకా ముస్తా చందనద్వయ భార్ఙ్గికం ॥
తక్కోలమింద్రయవకం వరాళీ కృష్ణజీరకం ।
ఉశీరం వాలకం కుష్ఠం కపిత్థద్రాక్షకుంకుమం ।
కార్పాసబీజసారం చ ఫలం జాత్యాస్సపత్రికం ।
ఏకైకం పలయుగ్మం చ సూక్ష్మచూర్ణం తు కారయేత్ ॥
భ్రామరం ప్రస్థయుగ్మం చ గోఘృతం ప్రస్థమేవచ ।
లేహ్యపాకవిశేషేణ పాచయేదేతదుత్తమం ॥
సేవయేద్బుద్ధిమాంశ్చైవ మాసం మాసత్రయం తు వా ।
రక్తపైత్యం చామ్లపైత్యం శిరోభ్రమణపైత్యకం ॥
... ...
సర్వభూతహితం గోప్యం ఖర్జూరాదిరసాయనం ॥

(వై-చిం-పిత్తరోగ)

ఖర్జూరపుకాయలు 2 ప్రస్థములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 8 ప్రస్థముల జలమునందు వేసి 2 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టి

వలెను. పిమ్మట నీ కషాయమునందు 2 ప్రస్థముల చక్కెరను, 2 ప్రస్థములు ఆవుపాలను జేర్చి లేహ్యపాకము జేయవలెను. తెల్లసుగంధిపాల, నల్లసుగంధిపాల, త్రికటుకములు (ప్రత్యేకముగ), త్రిజాతకములు (ప్రత్యేకముగ) జటామాంసి, త్రిఫలములు (ప్రత్యేకముగ), ధనియాలు, సోపు, ఖర్జూరాలు, రేణుకలు, తుంగముస్తలు, మంచిగంధము, రక్తచందనము, గంటుభారంగి, తక్కోలాలు, కొడిశపాలవిత్తులు, లవంగములు, నల్లజీలకర్ర, వట్టివేరు, కురువేరు, చంగల్వకోష్టు, వెలగగుజ్జు, ద్రాక్షపండ్లు, కుంకుమపువ్వు, ప్రత్తిగింజలలోని పప్పు, జాజికాయలు, జాపత్రి వీనిని ప్రత్యేకముగ 2 పలములు చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితముజేసి ఈ చూర్ణమును 1 ప్రస్థము ఆవునెయ్యిని పైపాకములో జేర్చి బాగుగా కలిపి చల్లగ జెట్టవలెను. పిమ్మట నందు 2 ప్రస్థముల తేనెను జేర్చి మరియొక సారి బాగుగా కలియ గలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది ఖర్జూరాది రసాయన మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన రక్తపిత్తము, అమ్లపిత్తము, శిరోభ్రమణము, పిటికలు, స్ఫోటకము, జ్వరము, క్షయ, ఉన్మాదము, అగ్నిమాంద్యము, అరుచి, దాహము, తృష్ణ, కంఠశోష ఇత్యాది శమించును.

(140) భూర్జపత్రః - భుజపత్రిచెట్టు.

529. భూర్జగ్రంథ్యాది లేపము

శ్లో॥ గ్రంథిశ్చ భౌర్జో లశునః శిరీషః సలోమశో గుగ్గులుకృష్ణగంధే।
... ...
ఇత్యర్ధరూపైః విహితాః షడేతే గోపిత్తపీతాః పునరేవ పిష్టాః।
సిద్ధాః పరం సర్షపతైలయుక్తాః చూర్ణప్రదేహాః భిషజా
ప్రయోజ్యాః॥ ... ... (చ-సూ-అ-3)

భుజపత్రిగ్రంథి, వెల్లుల్లి, దిరిశెనవేరుపట్ట, కాసీసము, గుగ్గిలము, కృష్ణాగరు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణమును ఖల్వమునందుంచి అందు కావలసినంత గోపిత్తమును బోసి చక్కగా మర్దించి తిరిగి చూర్ణముజేయవలెను. ఈ చూర్ణమును తిరిగి ఆవనూనెతో నూరి లేపనయోగ్యముగా సిద్ధము జేయవలెను. ఇయ్యది భూర్జగ్రంథ్యాదిలేపన మనబడును. దీనిని బాహ్యముగ నుపయోగించ

కలెను ఇందువలన కుష్ఠము, కిలాసము, ఇంద్రలుప్తము, భగందరము, అర్శస్సు, అపచి, కంతు ఇయ్యవి శమించును.

(141) భృంగరాజః - గుంటకలగర.

530. భృంగరాజతైలము

శ్లో॥ భృంగరాజరసప్రస్థే యష్టీమధుపలేన ।
తైలస్య కుడవం పక్వం సద్యో దృష్టిం ప్రసాదయేత్ ॥
నస్యాద్వలీపలితఘ్నం మాసేనైతన్న సంశయః ।
... ...
(భై-ర-నేత్రరోగ.)

గుంటకలగరాకురసము 1 ప్రస్థము, అతిమధురకల్కము 1 పలము, తిలతైలము 4 పలములు ఇటుల గ్రహించి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది భృంగరాజతైల మనబడును. దీనిని నస్యాభ్యంగ రూపమున నుపయోగించిన వలీపలితములు నశించును. దృష్టిప్రసాదనమగును.

531. మహాభృంగరాజతైలము

శ్లో॥ అనూపదేశసంభూతం గృహీత్వా మార్కవం శుభం ।
సుధౌతం జర్జరీకృత్య స్వరసం తస్య చాహరేత్ ॥
చతుర్గుణేన తేనైవ తైలప్రస్థం విపాచయేత్ ।
క్షీరపిష్టైరిమైర్ద్రవ్యైః సంయోజ్యమతిమాన్ భిషక్ ॥
మంజిష్ఠా పద్మకం లోధ్రం చందనం గైరికం బలా ।
రజన్యౌ కేసరం చైవ ప్రియంగుర్మధుయష్టికా ॥
ప్రపౌండరీకం గోపీ చ పలికాన్యత్ర దాపయేత్ ॥
సమ్యక్ పక్వం తతో జ్ఞాత్వా శుభే భాండే నిధాపయేత్ ॥
కేశపాతే శిరోదుష్టే మన్యాస్తంభే గలగ్రహే ।
... ... (భై-ర-క్షుద్రరోగ)

ప్రశస్తమగు అనూపదేశసంబంధమైన గుంటకలగరాకును గ్రహించి, శుభ్రపరచి, మెత్తగా నలియగొట్టి అందుండి స్వరసమును గ్రహించవలెను.

స్వరసము 4 ప్రస్థములు, తిలతైలము 1 ప్రస్థము, మంజిష్ఠ, పద్మకాష్ఠము, లొద్దుగపట్ట, సుంచిగంధము, కావిరాయి, చిట్టాముట్టి, పసపు, మానుపసపు, నాగకేసరాలు, పేంఖిణిపువ్వు, అతిమధురము, పుండరీకపుష్పము, సుగంధిపాల వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి మెత్తగాదంచి, పాలతో వెన్నవలె నూరి సిద్ధము చేయబడిన ఈ కల్కము నొకటిగా జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇయ్యది మహాభృంగరాజతైలమనబడును. దీనిని నస్యాభ్యంగరూపముగ నుపయోగించిన కేశపాతము, మన్యాస్తంభము, గలగ్రహము, శిరోరోగము, కర్ణరోగము, నేత్రరోగము, ఖాలిత్యము, ఇంద్రలుప్తము ఇవి శమించును. కేశములు వృద్ధిబొందును.

532. భృంగరాజ ఘృతము

శ్లో॥ భృంగరాజరసే పక్వం శిఖిపిత్తేన కల్కితం ।
ఘృతం నస్యేన పలితం హన్యాత్సప్తాహయోగతః ॥

(భై-ర-క్షుద్రరోగ.)

గుంటకలగరాకురసము 4 ప్రస్థములు, ఘృతము 1 ప్రస్థము, నెమలిపిత్త కల్కము పావు ప్రస్థము ఇటుల గ్రహించి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. దీనిని ఏడుదినములు నస్యముజేసిన పలితము నశించును.

533. భృంగరాజాది చూర్ణము

శ్లో॥ భృంగరాజరసే ప్రస్థే సాధితం మరిచాంచలిం ।
అభయా పిప్పలీ భార్గీ సైంధవం పుష్కరాహ్వయం ॥
అక్షప్రమాణకం చూర్ణం మిశ్రయిత్వా మధుప్లుతం ।
భక్షయేత్ప్రాతరుత్థాయ భ్రంశపిత్తం నియచ్ఛతి ॥

(బ-రా-పిత్తరోగ.)

గుంటకలగరాకురసము 1 ప్రస్థము గ్రహించి అందు 4 పలములు మిరియాలు జేర్చి భావన జేయవలెను. పిమ్మట నీ మిరియాలతో కరక్కాయలు 1 తులము, పిప్పళ్లు 1 తులము, గంటుభారంగి 1 తులము, సైంధవలవణము 1 తులము, పుష్కరమూలము 1 తులము ఇటుల నీ ద్రవ్యములను జేర్చి మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేయవలెను. దీనిని పావుతులము మోతాదు చొప్పున తేనెతో గలిపి సేవించిన పిత్తవ్యాధి శమించును.

534. భృంగరాజాది గుటిక

శ్లో॥ భృంగరాజస్య పత్రం తు చూర్ణితం మధునాసహ ।
గోళకం ధారయేద్వక్త్రే కంఠజిహ్వాం విశోధయేత్ ॥
(బ-రా-శ్లేష్మరోగ.)

గుంటకలగరాకును బాగుగా ఎండించి మెత్తగా చూర్ణించవలెను. పిమ్మట దీనిని ఖల్వమునందుంచి తేనెతో మర్దించి రేగువల పరిమితిని గుటికలు జేయవలెను ఒక్కొక్క గుటికను ముఖమునందు ధరించి మెల్లి మెల్లిగా స్వరసమును మ్రింగుచుండినచో జిహ్వాశోధన మగును.

(142) మదనః - మ్రింగకాయ.

535. మదనాది చూర్ణము

శ్లో॥ మదనాలాబుబీజాని పిప్పలీం సనిదిగ్ధికాం ।
సంచూర్ణ్య ప్రధమేనాడ్యా విశత్యేతద్యథా గుదం ॥
... ...
సద్యశ్శర్కరా వేతో రోగా వస్మృతసమ్మతా॥(సు-ఉ-ఉదావర్త.)

మ్రింగకాయలు, చేదుసొరకాయగింజలు, పిప్పళ్ళు, వాకుడు (సమూలము) వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఇయ్యది మదనాదిచూర్ణ మనబడును. నాడీయంత్రము ద్వారా ఈ చూర్ణమును గుదములోనికి ప్రధమనము జేసిన ఉదావర్తము శమించును.

536. మదనఫలాది లేపము

శ్లో॥ మదనఫలమధుకర్పూరపూరితం కామినీజనస్య ।
చిరగళితయౌవనస్య చ వరాంగమతిగాఢసుకుమారం ॥
(వై-ర-యోనిరోగ.)

మ్రింగకాయలు, పచ్చకర్పూరము వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి తేనెతో వెన్నవలె నూరి ముద్దజేయవలెను. దీనిని యోని యందు లేపనము జేసిన యోనికి మార్దవము గలుగును. యోని గాఢీకరణ మగును.

537. మదనఫలాదివర్తి

శ్లో॥ గోమూత్రపిష్టైర్మదనఫలరామఠదన్తీకైశ్చ కణకుష్ఠసైంధవ
బిడైశ్చ గుడప్రగాఢైః। ఆగారధూమసహితై
రితి వస్త్రలేపాద్వర్తిర్గుదే గ్రథితవిడ్వాతికామయఘ్నః ॥
(భై. రా. - ఉదర.)

మంగకాయలు, ఇంగువ, నాగదంతీమూలము, కుష్ఠము, సైంధవలవణము, బిడాలవణము, బెల్లము, కరిమాపు వీనిని సమాంశములుగ గ్రహించి గోమూత్రముతో నూరి యొక వస్త్రఖండమునకు లేపనము జేసి దానిని వర్తిగ చుట్టవలెను. దీనిని గుదమార్గమున ప్రవేశపెట్టిన మలబంధము శమించును.

(143) మధూకం - ఇప్పచెట్టు.

538. పుష్పాసవము

శ్లో॥ ద్రోణం మధూకపుష్పాణాం విడఙ్గం చ తతోఽర్ధతః ।
చిత్రకస్య తతోఽర్ధం చ తథా భల్లాతకాఢకం ॥
మంజిష్ఠాష్టపలం చైవ జలద్రోణత్రయే పచేత్ ।
ద్రోణశేషం శృతం శీతం మధ్వర్ధేన సంయుతం ॥
ఏలామృణాలాగరుభిశ్చందనేన చ రూక్షితే ।
కుంభే మాసం స్థితం జాతమాసవం తం ప్రయోజయేత్ ॥
గ్రహణీం దీపయత్యేష బృంహణః పిత్తరక్తనుత్ ।
శోథకుష్ఠకిలాసానాం ప్రమేహాణాం చ నాశనః ॥ (శా-గ్రహణీ)

ఇప్పపువ్వు 16 ప్రస్థములు, వాయువిడంగములు 8 ప్రస్థములు, చిత్రమూలము 4 ప్రస్థములు, నల్లజీడిగింజలు 4 ప్రస్థములు, మంజిష్ఠ 8 పలములు ఇటుల గ్రహించి మెత్తగ నలియగొట్టి, 48 ప్రస్థముల జలమునందు వేసి 16 ప్రస్థములు మిగులువరకు గాచవలెను. చల్లబడిన పిమ్మట నీకషాయమును ఏలకులు, తామరతూండ్లు, కృష్ణాగరు, మంచిగంధము, వీనిని మెత్తగా జలముతో నూరి ఒక భాండమునకు లోభాగమున బూసి, ఆ పెట్టి అందు వడియగట్టవలెను. పిమ్మట నందు 2 ప్రస్థములు తేనెజేర్చి బాగుగా కలిపి అరిష్టవిధానమున బంధించి యొకమాసముటులనే యుంచవలెను. పిమ్మట దీనిని

చేరోక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడి నట్టిది పుష్పాసవ మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించిన గ్రహణి, శోష, క్షయము, కిలాసము, ప్రమేహము, రక్తపిత్తము ఇత్యాది శమించును. మిగుల బృంహణము.

(144) మయూరశిఖా - నెమలిజుట్టు మొక్క.

దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(145) మరిచం - మిరియము.

539. మరిచాది చూర్ణము

శ్లో॥ మరిచం కుంచికాంబష్ఠా వృక్షామ్లాః కుడవాః పృథక్ ।
పలానిదశ చామ్లస్య వేతసస్య పలార్ధకం ॥
సౌవర్చలం బిడం పాక్యం యవక్షారః ససైంధవః ।
శటీపుష్కరమూలాని హింసు హింగుశివాటికా ॥
తత్సర్వమేకతః సూక్ష్మం చూర్ణం కృత్వా ప్రయోజయేత్ ।
హితం వాతాభిభూతాయాం గ్రహణ్యామరుచౌ తథా ॥

(చ-గ్రహణీ.)

మిరియాలు 4 పలములు, నల్లజీలకర్ర 4 పలములు, చిరుబొద్ది 4 పలములు, చింతపండు 4 పలములు, పుల్లప్రబ్బలి 10 పలములు, సౌవర్చలవణము $\frac{1}{2}$ పలము, బిడాలవణము $\frac{1}{2}$ పలము, సర్జక్షారము $\frac{1}{2}$ పలము, యవక్షారము $\frac{1}{2}$ పలము, సైంధవలవణము $\frac{1}{2}$ పలము, కచోరాలు $\frac{1}{2}$ పలము, పుష్కరమూలము అరపలము, భర్జితమైన ఇంగువ అరపలము, హింగుపత్రి (ఇంగువ భేదము) అరపలము ఇటుల గ్రహించి వీని నన్నిటిని గలిపి మెత్తగాచూర్ణించి వస్త్రగాలితము చేయవలెను. ఇయ్యది మరీచాదిచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{8}$ తులము మోతాదు చొప్పున సేవించిన వాతజగ్రహణియు, అరుచియు శమించును.

54. గుగ్గులు మరీచాది లేపచూర్ణము

గుగ్గులు అను ద్రవ్యముక్రింద వివరించిన గుగ్గుల్వాది చూర్ణమను యోగమువలెను, ఈ యోగమునకును ద్రవ్యగ్రహణములో గాని, నిర్మాణ

విధానములో గాని, ఫలశ్రుతిలో గాని యెట్టి వ్యత్యాసమును లేదుగాన ఈ రెండు యోగముల నొకటిగనే గుర్తించవలెను. (వా.కుష్ఠ.)

541. మరీచాద్య ఘృతము

శ్లో॥ మరిచం పిప్పలీమూలం నాగరం పిప్పలీ తథా ।
భల్లాతకం యమానీ చ విడంగం హస్తిపిప్పలీ ॥
హింగు సౌవర్చలం చైవ బిడసైంధవ చవ్యకః ।
సాముద్రం సయవక్షారం చిత్రకో వచయా సహ ॥
ఏతైరర్ధపలైర్భాగైః ఘృతప్రస్థం విపాచయేత్ ।
దశమూలీరసే సిద్ధం పయసా ద్విగుణేన చ ॥
మందాగ్నీనాం హితం శ్రేష్ఠం గ్రహణీదోషనాశనం ।
...   .   (భై-ర-గ్రహణి.)

మిరియాలు, మోడి, శుంఠి, పిప్పళ్లు, నల్లజీడిగింజలు, ఓమము, వాయువిడంగాలు, గజపిప్పలి, ఇంగువ (భరితము), సౌవర్చలవణము, బిడాలవణము, సైంధవలవణము, చవ్యము, సాముద్రలవణము, యవక్షారము, చిత్రమూలము, వస వీనిని ప్రత్యేకముగ అరపలము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కమును, 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు దశమూలకషాయమును, 2 ప్రస్థములు పాలను ఒక పాత్రలో జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది మరీచాద్యఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన అగ్నిమాంద్యము, గ్రహణి, విష్టంభము, ఆమదోషము, ప్లీహాభివృద్ధి, కాస, శ్వాస, క్షయము, అర్శస్సు, భగందరము ఇయ్యవి శమించును.

542. మరిచాద్య తైలము

శ్లో॥ మరిచాలశిలాబ్దార్కపయోఽశ్వారిజటాత్రివృత్ ।
శకృద్రసవిశాలా రుక్ నిశాయుగ్గారుచందనైః ॥
కటుతైలాత్ పచేత్ప్రస్థం ద్వ్యక్షైర్విషపలాన్వితైః ।
సగోమూత్రైస్తదభ్యంగాత్ దద్రుశ్విత్రవినాశనం ।
సర్వేష్వపి చ కుష్ఠేషు తైలమేతత్ ప్రశస్యతే ॥   (భై-ర-కుష్ఠ.)

మిరియాలు, తాలకము, మణిశిల, తుంగముస్తలు, గన్నేరువేరు, తెగడ, పాపరవేరు, చంగల్వకోష్టు, పసపు, మ్రానుపసుపు, దేవదారు, మంచి గంధము వీటిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి అందు 1 పలము వత్సనాభిని జేర్చి మెత్తగా దంచి ఈ చూర్ణమును 2 తులముల జిల్లేడు పాలతోను, 2 తులములు గోమయ రసముతోను నూరి ముద్ద జేయవలెను. పిమ్మట ఈ కల్కమును, 1 ప్రస్థము ఆవనూనెను, 4 ప్రస్థములు గోమూత్రమును ఒక పాత్రలో జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది మరీచాద్యతైల మనబడును. దీనిని అభ్యంగము జేసిన దద్రువులు, శ్విత్రవ్రణము మున్నగు సమస్త కుష్ఠములను శమించును.

543. బృహన్మరిచాద్య తైలము

శ్లో॥ మరిచం త్రివృతా దన్తీ క్షీరమార్కం శకృద్రసః।
దేవదారు హరిద్రే ద్వే మాంసీ కుష్ఠం స చందనం॥
విశాలాకరవీరం చ హరితాలం మనశ్శిలా।
చిత్రకో లాంగలాఖ్యా చ విడంగం చక్రమర్దకం॥
శిరీషం కుటజో నింబః సప్తపర్ణః స్నుహామృతా।
శంపాకో నక్తమాలోఽబ్దం ఖదిరం పిప్పలీ వచా॥
జ్యోతిష్మతీ చ పలికా విషస్య ద్విపలం భవేత్।
ఆఢకం కటుతైలస్య గోమూత్రం చ చతుర్గుణం॥
మృత్పాత్రే లోహపాత్రే వా శనైర్మృద్వగ్నినా పచేత్।
పక్వం తైలవరం హ్యేతత్ మ్రక్షయేత్ కుష్ఠకాన్ వ్రణాన్॥
పామా విచర్చికా దద్రుకండూవిస్ఫోటకాని చ॥
... ... (భై-ర-కుష్ఠ)

మిరియాలు, తెగడ, నాగదంతివేళ్లను, దేవదారు, పసపు, మ్రానుపసుపు, జటామాంసి, చంగల్వకోష్టు, మంచిగంధము, పాపరవేరు, గన్నేరు వేరు, తాళకము, మణిశిల, చిత్రమూలము, పొత్తిదుంప, వాయువిడంగములు, తగిరిశవిత్తులు, దిరిసెనవేరు, కొండిశపాలపట్ట, వేపచెక్క, ఏడాకులపొన్న చెట్టు వేరు, జెముడు వేరు, తిప్పతీగె, రేలఆకులు, గానుగవిత్తులు, తుంగముస్తలు, చండ్రచెక్క, పిప్పళ్లు, వస, మాల్కంగునీ విత్తులు వీనిని ప్రత్యేకముగా

1 పలము చొప్పున గ్రహించి, ఇందు 2 పలములు వత్సనాభిని జేర్చి యన్నింటిని మెత్తగా దంచి అందు 1 పలము జిల్లేడుపాలను, 1 పలము గోమయ స్వరసమును జేర్చి మెత్తగా నూరి ముద్ద జేయవలెను. పిమ్మట నీ కల్కమును, 4 ప్రస్థములు ఆవనూనెను, 16 ప్రస్థములు గోమూత్రమును ఒక పాత్రలో జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది బృహన్మరిచాద్యతైల మనబడును. దీనిని అభ్యంగము జేసిన పామ, విచర్చిక, దద్రు కుష్ఠము, కండూ, విస్ఫోటము, వలి, పలితము, ఛాయ, నీలిక, వ్యంగము మున్నగు త్వగ్వికారములు శమించును. చర్మమునకు సౌకుమార్యము గలుగును. సర్వదుష్టవ్రణములు శమించును.

(146) మంజిష్ఠా - మంజిష్ఠ.

544. మంజిష్ఠాది ఘృతము

శ్లో॥ సమంగా ధాతకీ లోధ్రకుటన్నటబలాహ్వయైః।
మహాసహా క్షుద్రసహా క్షుద్రబిల్వశలాటుభిః ॥
సకార్పాసీఫలైస్తోయే సాధితైః సాధితం ఘృతం।
క్షీరమస్తుయుతం హన్తి శీఘ్రం దన్తోద్భవోద్భవాన్ ॥
వివిధానామయానేతద్వృద్ధకాశ్యపనిర్మితం ॥ (హా-ఉ-బాలరోగ.)

మంజిష్ఠ, ఆరెపువ్వు, లొద్దుగపట్ట, మాత్రునుపప్పు, చిట్టాముట్టి, ఎర్రగులాబీపువ్వులు, చామంతిపువ్వులు, మారేడుపిందెలు, ప్రత్తికాయలు వీని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు కషాయము గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము ఘృతమును, 2 ప్రస్థములు పాలను, 2 ప్రస్థములు పెరుగుమీద తేటను జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. దీనిని 1/16 తులము మోతాదు చొప్పున బాలురకు ప్రాశనము జేయించిన దన్తములు జనించునప్పుడు గలుగు వ్యాధులెల్ల శమించును.

545. మంజిష్ఠాది తైలము

శ్లో॥ మంజిష్ఠాం చందనం మూర్వాం పిష్ట్వా తైలం విపాచయేత్ ।
సర్వేషామగ్నిదగ్ధానాం ఏతద్రోపణమిష్యతే॥ (భై-ర-సద్యోవ్రణ)

మంజిష్ఠ, మంచిగంధము, చాగదుంప వీనిని ప్రత్యేకముగ 2 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా దంచి, కల్కమును సిద్ధముజేసి దీనితో 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు జలమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను ఈ తైలమును అగ్నిదగ్ధవ్రణములకు అభ్యంగము జేసిన రోపణమగును.

546 రెండవ మంజిష్ఠాది తైలము

శ్లో॥ మంజిష్ఠామధుకం లాక్షా మాతులుంగం సయష్టికం।
కర్షప్రమాణైరేతైస్తు తైలస్య కుడపం తథా॥
అజం పయస్తద్ద్విగుణం శనైర్మృద్వగ్నినా పచేత్।
నీలికా పిడికా వ్యంగానభ్యంగాదేవ నాశయేత్॥

... ... (భై-ర-క్షుద్రరోగ.)

మంజిష్ఠ, అతిమధురము, లక్క, మాదీఫలపువేరు, వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున (ఇందలి మధుయష్టి రెండు మారులు పఠింపబడుటచే దీనిని ద్విగుణముగా గ్రహించవలెనని తెలియవలెను.) గ్రహించి మెత్తగా చూర్ణించి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కమును, 4 పలములు తిలతైలమును, 8 పలములు మేకపాలను ఒక పాత్రలో జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది మంజిష్ఠాదితైల మనబడును. దీనిని అభ్యంగము జేసిన నీలిక, పిటికలు, వలి, పలితము ఇయ్యవి శమించి ముఖము పద్మమువంటి కాంతిగలది యగును.

547. మంజిష్ఠాది కషాయము

శ్లో॥ మంజిష్ఠా పిచుమంద చందన ఘనచ్ఛిన్నా గవాక్షీవిషా।
త్రాయన్తీ త్రివృతా సనద్వ్యగజనీ ధూనింబపాఠావృషైః।
గాయత్రీ త్రిఫలా పటోలకటుకా కీటద్విషత్వక్సృటైః।
ఉగ్రాఽపలుజయాసవత్సకయుతైః క్వాథం విదధ్యాద్భిషక్॥
కండూమండలపుండరీక కిటిభైః ... ...
ప్రాప్తైర్వ్యసనం తు మహాకషాయమచిరాత్స్వైర్జై కామరూపాన్వితాః॥

(గ-ని-కుష్ఠ)

మంజిష్ఠ, వేపచెక్క, ఎర్రచందనము, తుంగముస్తలు, తిప్పతీగె, చేదుపుచ్చవేరు, అతివస, కలుకొరినుగ, తెగడ, వేగిసపట్ట, పసపు, మానిపసపు, నేలవేము, చిరుబొద్ది, అడ్డసరపువేళ్లు, చండ్రసారము, త్రిఫలములు, చేదుపొట్ల, కటుకరోహిణి, వాయువిడంగములు, పర్పాటకము, వస, జొవంచాలు, దుసరిగొండివేళ్ళు, కొడిశపాలపట్ట వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి, పాకము జేయవలెను ఇటుల సిద్ధము జేయబడినట్టిది మహాసుంజిష్ఠాదికషాయ మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్త కుష్ఠములును శమించును. శరీరమునకు మంచి వర్ణము కలుగును.

(147) మాతులుంగః _ మాదీఫలము.

548. మాతులుంగాది చూర్ణము

శ్లో॥ మాతులుంగశఠీ రాస్నా కటుత్రియహరీతకీ।
స్వర్జికా యావశూకాఖ్యౌ క్షారౌ పంచపటూని చ॥
సుఖాంబుపీతం తచ్చూర్ణం బలవర్ణాగ్నివర్ధనం॥ (వా_గ్రహణి.)

మాదీఫలములోని కేసరములు (ఎండినవి), కచూరాలు, సన్నరాష్ట్రము, త్రికటుకములు, కరక్కాయలు, సర్జక్షారము, యవక్షారము, బిడాలవణము, సైంధవలవణము, సౌవర్చలవణము, సాముద్రలవణము, కాచలవణము వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇయ్యది మాతులుంగాదిచూర్ణ మనబడును. దీనిని అరతులము మోతాదు చొప్పున గోరువెచ్చని నీళ్ళతో పానము జేసిన బలము, జఠరాగ్ని, వర్ణము ఇయ్యవి వృద్ధిపొందును.

549, బీజపూరాది ఘృతము

శ్లో॥ బీజపూరకమేరండం రాస్నాం గోక్షురకం బలాం।
పృథక్ పంచపలాన్ భాగాన్ యవప్రసమాయుతాన్॥
వారిద్రోణేన సంసాధ్యం యావత్పాదావశేషితం।
ఘృతప్రస్థం పచేత్తేన కల్కం దత్వాఽక్షసమ్మితం॥
తుంబురుణ్యభయా వ్యోషం హింగు సౌవర్చలం బిడం।
సైంధవం యావశూకం చ సర్జికాయుష్మవేతసం॥

పుష్కరం దాడిమం చైవ వృక్షామ్లం జీరకద్వయం ।
మస్తుప్రస్థద్వయం కృత్వా సర్వం మృద్వగ్నినా పచేత్ ॥
ఘృతమేతత్ప్రశంసంతి శూలం హంతి త్రిదోషజం ।
వాతశూలం యకృచ్ఛూలం గుల్మప్లీహోపహం పరం ॥
హృచ్ఛూలం పార్శ్వశూలం చ దేహశూలం చ నాశయేత్ ।
బలవర్ణకరం హృద్యం అగ్నిసందీపనం పరం ॥ (భై-ర-శూల.)

మాదీఫల వేళ్లు 5 పలములు, ఆముదపువేరు 5 పలములు, గన్నరాష్ట్రము 5 పలములు, పల్లేరుకాయలు 5 పలములు, చిట్టాముట్టి 5 పలములు, యావలు 1 ప్రస్థము ఇటుల గ్రహించి వీనిని నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీకషాయమునందు 1 ప్రస్థము ఘృతమును, ధనియాలు, కరక్కాయలు, త్రికటుకములు (ప్రత్యేకముగ), వేగించిన ఇంగువ, సౌవర్చలవణము, బిడాలవణము, సైంధవ లవణము, యవక్షారము, సర్జక్షారము, పుల్లప్రబ్బలి, పుష్కరమూలము, దానిమ్మ బెరడు, చింతపండు, జీలకర్ర నల్లజీలకర్ర వీనిని ప్రత్యేకముగ 1తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి సిద్ధము జేసిన కల్కమును, 2 ప్రస్థములు పెరుగుమీఁది తేటను జేర్చి, మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది బీజపూరాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన శూల, యకృచ్ఛూల, గుల్మము, ప్లీహవృద్ధి, హృచ్ఛూల, పార్శ్వశూల ఇత్యాది శమించును. హృదయమునకు హితమగును. బలము, వర్ణము గలుగును. జాఠరాగ్ని వృద్ధిబొందును.

580. మాతులుంగ రసాయనము

(ఆ-ఆ-ఫా-డో రో.)

మాదీఫలమును చిన్న చిన్న ముక్కలుగా గోసి వీనిని 12 పౌనులను నిమ్మకాయలను ముక్కలుగా గోసి వీనిని 3 పౌనులును, అల్లము 3 పౌనులను గ్రహించి వీనినన్నింటిని కొద్దిగా నలియగొట్టి 72 పౌనుల నీటిలో వేసి 18 పౌనుల జలము మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీకషాయమునందు 18 పౌనుల చక్కెర జేర్చి తీగెపాకముగా గాచి, చల్లారిన పిమ్మట భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది మాతులుంగరసాయనములేక మాదీఫలరసాయనము అని వ్యవహరింపబడును. దీనిని అర ఔడలు

1 ఔన్సు వరకు గల పరిమితిని సేవించిన గర్భిణికి గలుగు అరుచి, ఛర్ది, పాండుమున్నగు వికారములు శమించును. గర్భము చక్కగా వృద్ధిపొందును. జాఠరాగ్ని వృద్ధియగును. శూల శమించును.

(148) మాధవీ - మాధవీలత.

దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(149) మారిషః - తోటకూర.

551. తండులీయాది తైలము

శ్లో॥ తండులీయకమూలాని ఫలముంకోలజం తథా ।
అహింస్రాకేందుకౌన్మూలం సరళం దేవదారు చ ॥
లశునం శృంగబేరం చ తథావంశావలేఖనం ।
కల్కై రేషాంతథా మైళ్ళ పచేత్స్నేహం చతుర్విధం ।
వేదనాయాః ప్రశాన్త్యర్థం హితం తత్కర్ణపూరణం ॥

(ను-శ-కర్ణరోగ.)

చిర్రికూరవేళ్లు, ఊడుగపండ్లు, అదొండవేరు, విషముష్టికాయ, సరళ దేవదారు, వెల్లుల్లి, అల్లము, వెదురుబద్దలు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగ నలియగొట్టి కల్కమును సిద్ధము చేయవలెను. పిమ్మట నొక పాత్రలో పుల్లనిపెరుగు 128 పలములును, పుల్లని గుజ్జిగ 128 పలములును, నురయను మద్యవిశేషము 128 పలములును, పులినీళ్ళు 128 పలములును, మాదీఫలరసము 128 పలములును, ఘృతము 8 పలములును, తిలతైలము 8 పలములును, వస 8 పలములును, మజ్జ 8 పలములును, పైని సిద్ధముజేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇయ్యది తండులీయాదితైల మనబడును. దీనిని కర్ణపూరణము జేసిన వెంటనే కర్ణశూల శమించును

552. తండులీయక ఘృతము

శ్లో॥ తండులీయకమూలేన సిద్ధం పానే హితం ఘృతం ॥

(వా-ఉ-మూషికాదివిష.)

చిరిసూరవేరుకల్కము 1 భాగము, ఘృతము 4 భాగములు, జలము 16 భాగములు ఇటుల కలిపి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన మూషికాదివిషము శమించును.

(150) మాషః - మినుము.

553 మాషాది వాజీకర ఘృతము

శ్లో॥ మాషాణామాత్మగుప్తాయాః బీజానామాఢకం నవం ।
జీవకర్షభకౌ వీరాం మేదామృద్ధిం శతావరీం ॥
మధుకం చాశ్వగంధాం చ సాధయేత్కుడవోన్మితాం ।
రసే తస్మిన్ ఘృతప్రస్థం గవ్యం దశగుణం పయః ॥
విదారీణాం రసప్రస్థం ప్రస్థమిక్షురసస్య చ ।
దత్వా మృద్వగ్నినా సాధ్యం సిద్ధం సర్పిర్నిధాపయేత్ ॥
శర్కరాయాస్తుగాక్షీర్యాః క్షౌద్రస్య చ పృథక్ పృథక్ ।
భాగాశ్చతుష్పలాస్తత్ర పిప్పల్యాశ్చాపకేత్పలం ॥
పలం ప్రాతస్తతో లీఢ్వా తతోఽన్నముపయోజయేత్ ।
య ఇచ్ఛేదక్షయం శుక్రం శేఫసశ్చోత్తమం బలం ॥ (చ-వాజీకర.)

మినుములు (క్రొత్తవి) 4 ప్రస్థములు, దూలగొండివిత్తులు 4 ప్రస్థములు, జీవకము 4 పలములు, ఋషభకము 4 పలములు, చిన్నపిల్లితేగలు 4 పలములు, మేద 4 పలములు, ఋద్ధి 4 పలములు, పెద్దపిల్లితేగలు 4 పలములు, అతిమధురము 4 పలములు, పెన్నేరు 4 పలములు, ఇటుల గ్రహించి, వీనిని నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు కాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము గవ్యఘృతమును, 10 ప్రస్థములు ఆవుపాలును, 1 ప్రస్థము నేలగుమ్మడిరసమును, 1 ప్రస్థము చెరకురసమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇది చల్లబడినపిమ్మట నందు 4 పలములు చక్కెరచూర్ణమును, 4 పలములు వంశలోచనాచూర్ణమును, 4 పలములు తేనెను, 1 పలము పిప్పళ్ళచూర్ణమును జేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది మాషాదివాజీకరఘృత మనబడును దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన అధికముగా శుక్రవృద్ధియు, కామోద్దీపనమును గలుగును.

554. బృహన్మాష తైలము

శ్లో॥ మాషక్వాథే బలాక్వాథే రాస్నాయా దశమూలజే।
యవకోలకులత్థానాం ఛాగమాంసభవే పృథక్॥
ప్రస్థే తైలస్య చ ప్రస్థం క్షీరం దత్వా చతుర్గుణం।
రాస్నాత్మగుప్తా సింధూత్థ శతాహ్వైరండమస్తకైః॥
జీవనీయబలావ్యోషైః పచేత్తుల్యైర్భిషక్।
హస్తకంపే శిరఃకంపే బాహుశోషే అపబాహుకే॥
బాధిర్యే కర్ణశూలే చ కర్ణనాదే చ దారుణే।
విశ్వాచ్యామర్దితే కుబ్జే గృధ్రస్యామపతానకే॥
వస్త్యభ్యంజనపానేషు నావనే చ ప్రయోజయేత్।
మాషతైలమిదం శ్రేష్ఠం ఊర్ధ్వజత్రుగదాపహం॥
క్వాథప్రస్థాః షడేవాత్ర విభక్త్యా తేన దర్శితాః॥

(భై-ర-వాతవ్యాధి.)

మినుములకషాయము 1 ప్రస్థము, చిట్టాముట్టికషాయము 1 ప్రస్థము, సన్నరాష్ట్రికషాయము 1 ప్రస్థము, దశమూలకషాయము 1 ప్రస్థము, యవలు, రేగుపండ్లు, ఉలవలు వీని సాముదాయకకషాయము 1 ప్రస్థము, మేకమాంసకషాయము 1 ప్రస్థము, తిలతైలము 1 ప్రస్థము, పాలు 4 ప్రస్థములు ఇటుల నొకపాత్రలో జేర్చి, అందు సన్నరాష్ట్రము, దూలగొండివిత్తులు, సైంధవలవణము, శతపుష్పి, ఆముదపువేరు, తుంగముస్తలు, జీవనీయగణద్రవ్యములు * (ప్రత్యేకముగ), చిట్టాముట్టి, త్రికటుకములు, (ప్రత్యేకముగ) వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా దంచి కల్కమును సిద్ధముజేసి ఈ కల్కమును గూడ జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది బృహన్మాషతైల మనబడును దీనిని పాన-అభ్యంజన-నస్య-వస్తిరూపమున నుపయోగించవలెను ఇందువలన హస్తకంపము, శిరఃకంపము, బాహుశోష, అపబాహుకము, బాధిర్యము, కర్ణశూల, కర్ణనాదము, విశ్వాచి, అర్దితము, కుబ్జవాతము, గృధ్రసి, అపతానకము మున్నగు సమస్త వాతవ్యాధులును శమించును. ఇది జత్రూర్ధ్వగత వ్యాధులలో మిగుల శ్రేష్ఠము

---

* జీవనీయగణద్రవ్యములు - ఔషధవిజ్ఞానమున (ఆయుర్వేదపరిభాష) 5వ అధ్యాయము నందలి వాగ్భటోక్తగణములను జూడనగును.

555. స్వల్పమాష తైలము

శ్లో॥ మాషప్రస్థం సమావాప్య పచేత్సమ్యగ్జలాఢకే ।
పాదశేషే ఘనే తస్మిన్ క్షీరం దద్యాచ్చతుర్గుణం ॥
ప్రస్థం చ తిలతైలస్య కల్కం దత్వా శుసమ్మితం ।
జీవనీయాని యాన్యష్టౌ శతపుష్పాం ససైంధవాం ॥
రాస్నాత్మగుప్తా మధుకం బలావ్యోష త్రికంటకం ॥
పక్షాఘాతే ఽర్దితే వాతే కర్ణశూలే చ దారుణే ।
మందశ్రుతౌ చాశ్రవణే తిమిరే చ త్రిదోషజే ।

... ...

మాషతైలమిదం శ్రేష్ఠం ఊర్ధ్వజత్రుగతాపహం॥ (భై-ర-వాతవ్యాధి)

మినుములు 1 ప్రస్థము గ్రహించి 4 ప్రస్థముల జలములో వేసి 1 ప్రస్థము మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు పాలును, జీవనీయద్రవ్యములు, శతపుష్పి, సైంధవలవణము, సన్నరాష్ట్రము, దురదగొండివిత్తులు, అతిమధురము, చిట్రాముట్టి, త్రికటుకములు, పల్లేరుకాయలు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి, సిద్ధము జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది స్వల్పమాషతైలమన బడును. దీనిని పానాభ్యంజన వస్తిరూపమున నుపయోగించవలెను. ఇందువలన పక్షవధ, అర్దితవాతము, కర్ణశూల, మందశ్రుతి, బాధిర్యము, తిమిరము, బాహుకంపము, శిరఃకంపము, విశూచిక, అపబాహుకము, కలాయఖంజమమున్నగు వాతవ్యాధులు శమించును. ఇది జత్రూర్ధ్వగత వ్యాధులలో మిగుల శ్రేష్ఠము.

(151) ముచుకుందః - లోలుగు.

దీనిని గురించిన ప్రత్యేకయోగములు గానరావు.

(152) ముద్గః - పెసర.

556. ముద్గార్ద్రి వటకము

శ్లో॥ ముద్గపిష్టే వికచితాన్ వటాన్ తైలేన పాచితాన్ ।
హస్తేన చూర్ణయేత్సమ్యక్ తస్మింశ్చూర్ణే వినిక్షిపేత్ ॥

భృష్టం హింగ్వార్ద్రకం సూక్ష్మం మరిచం జీరకం తథా
నింబూరసం యవానీం చ యుక్త్యా సర్వం విమిశ్రయేత్ ॥

ముద్గపిష్టింప చేత్పశ్చాత్ స్థాల్యాం తస్యారకోపరి ।
తస్యాస్తు గోలకం కుర్యాత్ తన్మధ్యే పూరణం క్షిపేత్ ॥
తైలే తాన్ గోలకాన్ పక్త్వా క్వథికాయాం నిమజ్జయేత్ ।
గోలకాః పాచితాః ప్రోక్తాస్తే త్వార్ద్రికవటా అపి ॥

ముద్గార్ద్రికవటా రుచ్యాః లఘవో బలకారకాః ।
దీపనాస్తర్పణా పథ్యాస్త్రిషు దోషేషు పూజితాః ॥ (భా-ప్ర)

పెసరపిండిని నీళ్లలోతడిపి చిన్న చిన్న వటకములుగా జేసి తైలమునం దెఱ్ఱని వర్ణము వచ్చువరకు భర్జనము జేయవలెను. పిమ్మట వీనిని చేతితో మెత్తగా నలిపి, పొడిజేసి అందు తగు మాత్రముగా వేయించిన యింగువ చూర్ణమును, చిన్న చిన్న అల్లపుముక్కలను, మిరియాల చూర్ణమును, జీలకర్రను, ఓమమును జేర్చి నిమ్మపండ్లరసముతో తడిపి వీటినన్నింటిని నొక ముద్దగా జేయవలెను. తిరిగి పెసరపిండిని జలముతో కొంచెము పలచగా కలిపి పెనముపై అట్లవలె పరచి తైలసహాయమున పక్వము జేయవలెను. తరువాత సిద్ధము జేయబడిన ముద్గవటకాది పిష్టమునుండి కొంచెము కొంచెముగా గ్రహించి, అట్టుల సిద్ధమైన ఒక్కొక్క అట్టుపైనునుంచి, దీనిచే నా పిష్టము కప్పబడి యుండునట్లు మడిచి, పెద్ద పెద్ద వటకములవలె తయారు జేయవలెను. పిమ్మట వీనిని తిరిగి తైలమునందు ఎఱ్ఱని వర్ణము వచ్చువరకు పాకము జేసి సంస్కరించిన తక్రమునందు మునిగియుండునట్లుంచవలెను. ఈ విధముగ సిద్ధము జేయబడినట్టిది ముద్గార్ద్రికవటక మనబడును. ఇయ్యది మిగుల లఘు గుణము గలిగి బలమును గలిగించును. రుచిని బుట్టించును. జాఠరాగ్నిని వృద్ధి బొందించును. తృప్తిని కలిగించును. త్రిదోషములను శమింపజేయును

(153) ముద్గపర్ణి - కారుపెసర, మాషపర్ణి - కారుమినుము.

557. ముద్గపర్ణ్యాది క్వాథము

శ్లో॥ ముద్గపర్ణీ మాషపర్ణీ త్రివృద్దారగ్వధశ్శటీ ।
వృద్ధదారుకబీజం చ నీలిన్యేలా హరీతకీ ॥

క్వాథమానన్నా దేవపుష్పమిత్యేషాం సాధు సాధితః ।
క్వాథో హ్యస్మాత్ ప్రమేహోత్థాః పిడకాః క్షిప్రమేవహి ॥
(భై-ర-ప్రమేహపిటిక.)

కారుపెసర (సమూలము), కారుమినుము (సమూలము), తెల్లతెగడ, కేలపట్టు, కచూరాలు, వృద్ధదారుబీజములు, నీలినిమూలము, ఏలకులు, కరక్కాయలు, నల్లతెగడ, తెల్లసుగంధిపాల, లవంగాలు వీనిని సమాంశములుగ గ్రహించి కషాయవిధి ననుసరించి పాకము జేసి కషాయమును సిద్ధము జేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన ప్రమేహపిటకలు వెంటనే శమించును.

558. ముద్గపర్ణ్యాది కషాయము

శ్లో॥ ఆరణ్యముద్గజలదకేశాహ్వమృతనాగరం ।
ద్విబలా జీరకం క్వాథం పిబేత్పైత్త్యజ్వరాపహం ॥ (వై-చిం-జ్వర.)

కారుపెసర (అడవిపెసర సమూలము), తుంగముస్తలు, కురువేరు, తిప్పతీగె, శుంఠి, చిట్టాముట్టి, పేరాముట్టి, జీలకర్ర వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి, పాకముజేసి 1 పలము మోతాదు చొప్పున సేవించిన ఈ కషాయము పిత్తజ్వరమును శమింపజేయును.

(154) ముసలీకందః- నేలతాటిగడ్డ.

559. ముసల్యాది కషాయము

శ్లో॥ ముసలీ ఖదిరామలకీ త్రికంటక జంబూత్వగ్వరీ క్వాథః ।
అస్థిస్రావం ప్రదరం ప్రవాహికాస్రపిత్తమాశు నాశయతి ధ్రువం॥
(బ-రా-అసృగ్దర.)

నేలతాడిగడ్డలు, చండ్రచెక్క, ఉసిరికపప్పు, పల్లేరుకాయలు, నేరేడుచెక్క, పిల్లిపీచరవేళ్ళు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి, పాకము జేసిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన అస్థిస్రావము, ప్రదరము, ప్రవాహిక, రక్తపిత్తము ఇయ్యవి శమించును.

560. ముసలీకందాది చూర్ణము

శ్లో॥ ముసలీకందచూర్ణం తు గుడూచీసత్త్వసంయుతం ।
వానరీగోక్షురాభ్యాం చ శాల్మలీ శర్కరాయుతైః ।
ఆలోడ్య ఘృతదుగ్ధేన పాయయేత్కామవర్ధనం ॥ (శార్ఙ్గ-36.)

నేలతాడిగడ్డలు, తిప్పసత్తు, దురదగొండివిత్తులు, పల్లేరుకాయలు, బూరుగబెళ్ళు, ఉసిరికపప్పు, చక్కెర, వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. దీనిని 1/4 తులము మోతాదు చొప్పున ఘృతముతో గలిపి సేవించి పాలను పానము జేయవలెను. ఇందువలన హెచ్చుగ కామోద్దీపన మగును.

(155) ముస్తకం - తుంగముస్తె.

561. ఘనాదిశృతశీత కషాయము

శ్లో॥ ఘనచందనశుంఠ్యంబు పర్పటోశీరసాధితం ।
శీతం తేభ్యో హితం తోయం పాచనం తృడ్జ్వరాపహం॥(వా-జ్వర.)

తుంగముస్తలు, ఎఱ్ఱచందనము, శుంఠి, కురువేరు, పర్పాటకము, వట్టివేరు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా దంచి పానీయకషాయవిధి ననుసరించి పాకము జేసి సేవించిన జ్వరమునందుగలుగు తృష్ణ శమించును. ఆమము పక్వమగును, జ్వరము శమించును.

562. ముస్తకాదివటి

శ్లో॥ అబ్దాత్ పలద్వయం చూర్ణం కణాకర్పూరహింగుతః ।
పలం పలం గృహీత్వా తు మర్దయిత్వా వటీం చరేత్ ॥
వల్లద్వయమితాం ఖాదేత్ కర్పూరాంబు సువాసితాం ।
అతీసారమజీర్ణం చ విషూచీం ఘోరరూపిణీం ॥
... ... (భై-ర-అగ్నిమాంద్య.)

తుంగముస్తలచూర్ణము 2 పలములు, పిప్పళ్ళచూర్ణము 1 పలము, పౌరతికర్పూరము 1 పలము, పొంగించినఇంగువ 1 పలము ఇటుల గ్రహించి కర్పూరముగలిపినజలముతో గాని, తుంగముస్తలకషాయముతో గాని చక్కగా

మర్దించి రెండువల్లముల పరిమితిని మాత్రలు జేసి ఛాయాశుష్కము జేయు వలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది ముస్తకాదివటి యనబడును. దీని ఒక్కొక్క మాత్రచొప్పున సేవించవలెను. ఇందువలన అతీసారము, అజీర్ణము, విషూచి, అరుచి, అగ్నిమాంద్యము, గ్రహణి, కాసము ఇత్యాది శమించును.

563. ముస్తకారిష్టము

శ్లో॥ ముస్తకస్య తులాద్వంద్వం చతుర్ద్రోణే జలే పచేత్ ।
పాదశేషే రసే తస్మిన్ క్షిపేన్మధ తులాత్రయం ॥
ధాతకీం షోడశపలాం యమానీం విశ్వభేషజం ।
మరిచం దేవపుష్పం చ మేథీం వహ్నించ జీరకం ॥
పలయుగ్మమితం క్షిప్త్వా రుద్ధభాండే నిధాపయేత్ ।
సంస్థాప్య మాసమాత్రం తు తతః సంస్రావయేద్భిషక్ ॥
అజీర్ణమగ్నిమాంద్యం చ విషూచీ మపి దారుణాం ।
గ్రహణీం వివిధాంహన్తి నాత్రకార్యా విచారణా ॥

(భై-ర-అగ్నిమాంద్య.)

తుంగముస్తలు 200 పలములు గ్రహించి, నలియగొట్టి 64 ప్రస్థముల జలమునందు వేసి 16 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయము నొక భాండములో బోసి అందు 300 పలములు బెల్లమును గలిపి 16 పలములు ఆరెపువ్వును, ఓమము, శుంఠి, మిరియాలు, లవంగాలు, మెంతులు, చిత్రమూలము, జీలకర్ర వీనిని ప్రత్యేకముగ 2 పలములు చొప్పున గ్రహించి మెత్తగా దంచి ఈ చూర్ణమును జేర్చి యన్నింటిని బాగుగా కలియ గలిపి అరిష్టవిధానమున బంధించి, యొకమాస మటులనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది ముస్తకారిష్ట మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అజీర్ణము, అగ్నిమాంద్యము, విషూచి, గ్రహణి యిత్యాది శమించును.

564. ముస్తకాదిగణ కషాయము

శ్లో॥ ముస్తా పర్పటకోశీర దేవదారు మహౌషధం ।
త్రిఫలా ధన్వయాసశ్చ నీలీ కంపిల్లకం త్రివృత్ ॥

కిరాతతిక్తకం పాఠా బలా కటుకరోహిణీ।
మధుకం పిప్పలీమూలం ముస్తాద్యో గణ ఉచ్యతే॥
అష్టాదశాంగముదితం ఏతద్వా సన్నిపాతనుత్।
పిత్తోత్తరే సన్నిపాతే హితం చోక్తం మనీషిభిః॥
మన్యాస్తంభే హ్యురోఘాతే ఉరఃపార్శ్వ శిరోగ్రహే॥
(చ-ద-సన్నిపాత.)

తుంగముస్తలు, పర్పాటకము, వట్టివేరు, దేవదారు, శుంఠి, త్రిఫలములు, ఉరదగొండివేళ్లు, నీలివేళ్లు, కంపిల్లకము, తెగడ, నేలవేము, చిరుబొద్ది, చిట్టాముట్టి, కటుకరోహిణి, అతిమధురము, కోడి యివి యన్నియు గలసి ముస్తాది గణ మనబడును. ఈ ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి, నలియగొట్టి కషాయవిధి ననుసరించి పాకముజేసిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన పిత్తోత్తర సన్నిపాతజ్వరము, మన్యాస్తంభము, ఉరఃక్షతము, ఉరోగ్రహము, పార్శ్వగ్రహము, శిరోగ్రహము ఇయ్యవి శమించును.

(156) మూర్వా - చాగ.

565. మూర్వాది చూర్ణము

శ్లో॥ మూర్వా వ్యోష వరా కోల జంబూత్వక్ దారుసర్షపాః।
సపాఠా మధునా లీఢాః స్తన్యదోషహరాః పరం॥
(వా-ఉ బాలరోగ.)

చాగదుంప, త్రికటుకములు, త్రిఫలములు, రేగుకాయలు, నేరేడుచెక్క, దేవదారు, తెల్లావాలు, చిరుబొద్ది వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేయవలెను దీనిని అంతులను మోతాదు చొప్పున తేనెతో సేవించిన స్తన్యదోషము శమించును. (ఈ చూర్ణమును శిశువుయొక్క తల్లిగాని,దాదిగాని సేవింపవలెనని యిట తెలియవలెను.)

566 మూర్వాది ఘృతము

శ్లో॥ మూర్వా తిక్తా నిశాయాస కృష్ణా చందన పర్పటైః।
త్రాయంతీ వత్స భూనింబ పటోలాంబుద దారుభిః॥

అక్షమాత్రైః ఘృతప్రస్థం సిద్ధం క్షీరం చతుర్గుణం
పాండుతా జ్వర విస్ఫోటశోథార్శో రక్తపిత్తనుత్ ॥

(భై-ర-పాండు.)

చాగదుంప, కటుకరోహిణి, వసపు, దురదగొండివేళ్ళు, పిప్పళ్ళు, చందనము, పర్పాటకము, కలుకాస్రునగ, కొడిశపాలపట్ట, నేలవేము, చేదుపొట్ల, తుంగముస్తలు, దేవదారు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగాచూర్ణించి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కమును 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు పాలును ఒకటిగాజేర్చి, మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయఁబడినది మూర్వాది ఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన పాండు, జ్వరము, విస్ఫోటము, శోఫ, అర్శస్సు, రక్తపిత్తము ఇవ్యాధి శమించును.

(157) మూలకం - ముల్లంగి.

567, మూలకాదిక్షార తైలము

శ్లో॥ శుష్కమూలక శుంఠీనాం క్షారో హింగు మహౌషధం ।
శతపుష్పా వచా కుష్ఠం దారు శిగ్రు రసాంజనం ॥
సౌవర్చల యవక్షార స్వర్జికౌద్భిదసైంధవం ।
భూర్జగ్రంథిర్బిడం ముస్తం మధుశూక్తం చతుర్గుణం ॥
మాతులుంగరసశ్చైవ కదల్యారస ఏవ చ ।
సర్వైరేతైర్యథోద్దిష్టైః క్షారతైలం విపాచయేత్ ॥
బాధిర్యం కర్ణనాదశ్చ పూయస్రావశ్చ దారుణః ।
క్రిమయః కర్ణశూలం చ పూరణాదస్య నశ్యతి ॥ (చ-త్రిమర్మీయ.)

ఎండిన ముల్లంగిముక్కలను గాల్చి సిద్ధముజేసిన క్షారము, ఇంగువ, శుంఠి, శతపుష్పి, వస, చెంగల్వకోష్ఠు, దేవదారు, మునగవేరు, రసాంజనము, సౌవర్చలవణము, యవక్షారము, సర్జక్షారము, ఔద్భిదలవణము, సైంధవలవణము భుజపత్రిచెట్టు కణుపులు, బిడాలవణము, తుంగముస్తలు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కమును, 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు మధు

శూక్తము * ను, 1 ప్రస్థము మాడీఫలరసమును, 1 ప్రస్థము ఆంటిదుంప రసమును ఒక పాత్రలో జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇట్టుల సిద్ధము జేయబడినట్టిది మూలకక్షారతైలమనబడును. దీనిని కర్ణము నందు పూరణముజేసిన బాధిర్యము, కర్ణనాదము, పూయస్రావము, క్రిమికర్ణము, కర్ణశూల యివి యెల్ల శమించును.

568 బృహత్ శుష్కమూలాది తైలము

శ్లో॥ మూలకం దశమూలం చ కణామూలం పునర్నవా।
ప్రత్యేకం కంసమాహృత్య వారిద్రోణాష్టగుణే పచేత్ ॥
తేన పాదావశేషేణ తైలస్యార్ధాఢకం పచేత్।
దాపయేత్తైలతుల్యం చ గోమూత్రం కుశలో భిషక్ ॥
మూలకం చామృతా శుంఠీ పటోలం చ హంసా బలా।
పాఠా పునర్నవా మూలం వాలోశీరం చ శిగ్రుజం ॥
నిర్గుండీంద్రాశనం శ్యామా కరంజం వాసకం తథా।
కణా హరీత చైవ వచా పుష్కరమూలకం ॥
రాస్నా విడంగం చవ్యం చ ద్వేహరిద్రే చ ధాన్యకం।
ద్విక్షారం సైంధవం చైవ దేవదారు స పద్మకం ॥
శఠీ కటుకణా బిల్వం మంజిష్ఠా చ తతః క్రమాత్।
ప్రత్యేకార్ధపలం చైషాం పేషయిత్వా వినిక్షిపేత్ ॥
అభ్యంగేనాస్య తైలస్య యే గుణాస్తాం స్తతః శృణు।
నానాశోధావినశ్యన్తి వాతపిత్తకఫోద్భవాః ॥ (భై-ర-శోథ.)

ఎండుముల్లంగిదుంపలు 1 ప్రస్థము, దశమూలములు 1 ప్రస్థము, మోడి 1 ప్రస్థము, తెల్లగలిజేరువేరు 1 ప్రస్థము ఇవియుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 32 ప్రస్థముల జలమునందు వేసి 8 ప్రస్థములు మిగులునట్లు గాచి వడియగట్టవలెను. పిమ్మట ఈ కషాయమున 2 ప్రస్థములు తిలతైలమును,

* మాధుశూక్తము - ఒక భాండమున అమ్లరసమును బోసి అందు బెల్లము, శుంఠి, తేనె గలిపి ఆసవవిధానమున బంధించి ధాన్యరాశియందు మూడు దినములుంచి వడియగట్టవలెను. ఇయ్యది మధుశుక్తమని చెప్పబడును.

2 ప్రస్థములు గోమూత్రమును, ఎండుముల్లంగిముక్కలు, తిప్పతీగె, శుంఠి, చేదుపొట్ల, సోడి, చిట్టాముట్టి, చిరుబొద్ది, తెల్లగలిజేరువేరు, కురువేరు, పత్రి వేరు, మునగపట్ట, వావిలాకు, కొండిశపాలగింజలు, తెగడ, గానుగపట్ట, అడ్డసరపువేరు, పిప్పళ్లు, కరక్కాయలు, వస, పుష్కరమూలము, సన్నరాష్ట్రము, వాయువిడంగాలు, చవ్యము, పసుపు, మానుపసుపు, ధనియాలు, సజ్జక్షారము, యవక్షారము, సైంధవలవణము, దేవదారు, పద్మకాష్ఠము, కచోరాలు, గజపిప్పలి, మారేడువేరు, మంజిష్ఠ వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి, సరియగునట్టి సిద్ధము జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైల పాకము జేసి వడియగట్టవలెను. దీనిని అభ్యంగము జేసిన సమస్త శోథములు శమించును.

3. వ, భాగము

(158) మేథికా - మెంతులు.

569. మేథీమోదకము

శ్లో॥ త్రికటు త్రిఫలా ముస్తా జీరకద్వయ ధాన్యకం ।
కట్ఫలం పౌష్కరం శృంగీ యమానీ సైంధవం విషం ॥
తాలీస కేసరం పత్రం త్వగేలా చ ఫలం తథా ।
జాతీకోశ లవంగం చ మురా కర్పూర చందనం ॥
యావన్త్యేతాని చూర్ణాని తావదేవ తు మేథికా ।
సంచూర్ణ్య మోదకః కార్యః పురాతనగుడేన చ ॥
ఘృతేన మధునా కించిత్ ఖాదే దగ్నిబలం ప్రతి ।
అగ్నిం చ కురుతే దీప్తం సామే మేదే మహౌషధం ॥
బలవర్ణకరో హృద్యః సంగ్రహ గ్రహణీ హరః ॥
ప్రమేహాన్ వింశతిం హన్తి మూత్రాఘాతాం స్తథాశ్మరీం ।
పాండురోగం తథా కాసం యక్ష్మాణం హన్తి కామలాం ।
స్తనౌ చ పతితౌ గాఢౌ స్యాతాం తాలఫలోపమౌ ॥
దృష్టి ప్రసాదనశ్చైవ నారీణాం చైవపుత్రదః ।
భాషితః కామదేవేన మేథీమోదకసంజ్ఞకః ॥ (భై-ర-గ్రహణీ ;)

త్రికటుకములు, త్రిఫలములు, తుంగముస్తలు, జీలకర్ర, నల్లజీలకర్ర, ధనియాలు, కాయఫలచెక్క, పుష్కరమూలము, కర్కాటకశృంగి, ఓమము,

సైంధవలవణము, బిడాలవణము, తాలిసపత్రి, నాగకేసరాలు, ఆకుపత్రి, లవంగపట్ట, ఏలకులు, జాజికాయలు, జాపత్రి, లవంగాలు మఱియును గంధద్రవ్యము, పచ్చకర్పూరము, కుంచిగంధము వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఈ చూర్ణమొత్తమునకు సమముగ మెంతులను గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట ఈ రెండు చూర్ణముల నేకము జేసి అందు తగుమాత్రముగ పాతబెల్లమును, ఘృతమును, తేనెను జేర్చి వీని నన్నింటిని ఒక రోటిలో కలియనూరించి తులముపరిమాణమున మోదకములను జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది మేథీమోదక మనబడును. దీనిని ఒక్కొక్క మోదకము చొప్పున సేవించవలెను. ఇందువలన జాఠరాగ్ని వృద్ధిపొందును. బలమును, వర్ణమును గలుగును. ప్రమేహము, మూత్రాఘాతము, అశ్మరి, పాండువు, కాసము, రాజయక్ష్మ, కామిల, గ్రహణి యిత్యాది శమించును. వంధ్యాత్వము నశించును. స్తనములకు దృఢత్వము గలుగును దృష్టి ప్రసాదనమగును.

570. మేథీపాకము

శ్లో॥ మేథీకాయాః పలాన్యష్టౌ శుంఠ్యా అష్టపలాని చ ।
తయోశ్చూర్ణం పటేపూతం దుగ్ధే వృద్ధ్యగ్నినా పచేత్ ॥
దుగ్ధాఢకయుతం గవ్యం ఘృతమష్టపలం క్షిపేత్ ॥
తత్రావ ద్విపచేద్యావన్న వేదతి ఘనం పయః ॥
పునః పచేత్ శనైస్తత్ర దత్వాఢకమితాం సితాం ।
తతః పాకే సువిజ్ఞాతే జ్వాలనాదవతారయేత్ ॥
మరిచం పిప్పలీ శుంఠీ కణామూలం సచిత్రకం ।
యవానీ జీరకౌ ధాన్యం కారవీ శతపుష్పికా ॥
జాతీఫలం శఠీ త్వక్చ పత్రకం భద్రముస్తకం ।
గృహీయాత్పలమేతేషాం సర్వేషాం చ పృథక్ పృథక్ ॥
షడక్షం నాగరం తత్ర మరిచం చ షడక్షకం ।
ఏషాం చూర్ణం పరిక్షిప్య సర్వం సమ్మిశ్ర్య రక్షయేత్ ॥
ఏతత్తు భేషజం ప్రోక్తం మేథికాపాకసంజ్ఞితం ।
భక్షయేత్పలమాత్రం తు యథాచాగ్నిబలం తథా ॥
ఆమవాతం నిహన్త్యేతత్ సర్వాంశ్చ పవనామయాన్ ।

జ్వరాంశ్చ విషమాన్ హన్తి పాండురోగం సకామలం ॥
హన్త్యున్మాదమపస్మారం ప్రమేహాన్ వాతశోణితం ।
అమ్లపిత్తం శిరఃపీడాం నాసారోగం దృగామయాన్ ॥
ప్రదరం సూతికారోగం హన్యాదేతన్న సంశయః ।
వపుషః పుష్టికృద్బల్యం వీర్యవృద్ధికరం పరం॥ (వై-చిం-ఆమవాత.)

మెంతులు 8 పలములు, శుంఠి 8 పలములు వీనిని మెత్తగా దంచి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నొక పాత్రలో 4 ప్రస్థములు ఆవు పాలను, 8 పలములు నెయ్యిని, పై చూర్ణములను జేర్చి మందాగ్నిచే నవియెల్ల గట్టిపడువరకు పాకము జేయవలెను. అటుపిమ్మట నందు 4 ప్రస్థముల చక్కెర జేర్చి మందాగ్నిచే లేహ్యపాకముజేసి పాత్రను అగ్నిపై నుండి క్రిందకు దింపవలెను. మిరియాలు, పిప్పళ్లు, శుంఠి, మోడి, చిత్రమూలము, ఓమము, జీలకర్ర, ధనియాలు, నల్లజీలకర్ర, శతపుష్పి, జాజికాయలు, కచూరాలు, లవంగపట్ట, ఆకుపత్రి, పెద్దతుంగముస్తలు, వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము జేసి ఈ చూర్ణమును 6 తులముల శుంఠి చూర్ణమును, 6 తులముల మిరియాల చూర్ణమును పై పాకములో జేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టిది మేథీపాక మనబడును. దీనిని 1 పలము మోతాదు చొప్పున గాని, అగ్నిబలము ననుసరించి కల్పించిన మోతాదు చొప్పున గాని సేవించవలెను. ఇందువలన ఆమవాతము, వాతరోగము, విషమజ్వరము, పాండువు, కామిల, ఉన్మాదము, అపస్మారము, ప్రమేహము, వాతరక్తము, అమ్లపిత్తము, శిరోరోగము, నాసారోగము, నేత్రరోగము, ప్రదరము, సూతికారోగము ఇవ్వన్నియు శమించును. బలమును, పుష్టియు గలుగును.

(159) మేదా - మేదయను కందము.

571. ద్విమేదాది లేహ్యము

శ్లో॥ ఉభే మేదే తుగాక్షీరీ పిప్పలీ సితశర్కరా ।
ఘృతక్షౌద్రం చ లేహోఽయం కాసం జయతి పైత్తికం॥ (గ-ని-కాస.)

మేద, మహామేద, వెదురుప్పు, పిప్పళ్లు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించవలెను. ఈ చూర్ణ మొత్తమునకు ద్విగుణముగ నుండునట్లు

చక్కెరను గ్రహించి దీనిని లేహ్యపాకము జేసి అందు పైచూర్ణమును, తగు మాత్రముగ ఘృతమును జేర్చి బాగుగా కలిపి చల్లార బెట్టవలెను. పిమ్మట తగినంత తేనెజేర్చి తిరిగి కలియగలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయ బడినట్టిది ద్విమేదాదిలేహ్య మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన పిత్తజకాస శమించును.

(160) మేషశృంగీ – ఒద్దిచెట్టు.

572. మేషశృంగ్యాది వర్తి

శ్లో॥ దృష్టేరథ ప్రసాదార్థం అంజనం శృణు మే శుభే।
మేషశృంగస్య పుష్పాణి శిరీష ధవయోరపి॥
మాలత్యాశ్చాపి పుష్పాణి ముక్తా వైదూర్య మేవ చ।
అజాక్షీరేణ సంపిష్య తామ్రే సప్తాహమావపేత్॥
ప్రణిధాయ తు తద్వర్తిః యోజయే దంజనే భిషక్॥

(క్షై.ర.–నేత్రరోగ.)

ఒద్దిచెట్టుపువ్వులు, దిరిశెనపువ్వులు, మాలతీపువ్వులు, మంచిముత్యములు, వైడూర్యమణి వీనిని సమాంశములుగ గ్రహించి మేకపాలతో వెన్నవలెనూరి ఈ కల్కమును తామ్రపాత్రలో నేడుదినము లుంచి, తిరిగి దీనిని మర్దించి సన్నని వర్తులవలె జేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇటుల సిద్ధము జేయ బడునట్టిది మేషశృంగ్యాదివర్తి యనబడును. దీనిని జలముతో నరుగదీసి నేత్రముల కంజనము వేసిన దృష్టి ప్రసాదనమగును.

(161) మోక్షకః – మొక్కపుచెట్టు.

573. ముష్కకాది కషాయము

ముష్కకాదిగణద్రవ్యముల * ను సమాంశములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి కషాయవిధి ననుసరించి పాకముజేసిన కషాయమును 1 పలము

* ముష్కకాదిగణము – ఔషధవిజ్ఞానమున (ఆయుర్వేద పరిభాష) 5 వ అధ్యాయమునందలి వాగ్భటోక్తగణములను జూడనగును.

మోతాదు చొప్పున సేవించిన కఫము, గుల్మము, ప్రమేహము, అశ్మరి, పాండువు, మేదోవృద్ధి, అగ్నిమాంద్యము, శుక్రదోషము ఇత్యాది శమించును.

(162) యవః - యవధాన్యము.

574. యవపటోల కషాయము

శ్లో॥ పటోలం యవసంక్వాథో మధునా మధురీకృతః।
తీవ్రపిత్తజ్వరాముద్ధీ పానాత్ తృడ్దాహనాశనః॥ (వ-ద-జ్వర.)

చేదుపొట్ల, యవలు వీనిని సమాంశములుగ గ్రహించి, నలియగొట్టి కషాయవిధి ననుసరించి, పాకము జేసిన కషాయమునందు కొద్దిగ తేనెగలిపి 1 పలము మోతాదు చొప్పున సేవించిన తీవ్రమగుతృష్ణ, దాహము వీనితో గూడిన పిత్తజ్వరము శమించును.

(163) యవానికా - ఓమము.

575. యవాన్యాది చూర్ణము

శ్లో॥ యవానీ తింతిడీకామ్ల వేతసౌషధ దాడిమం।
కృత్వా కోలం చ కర్షాంశం సితాయాశ్చ చతుష్పలం॥
ధాన్య సౌవర్చలాజాజీ వరాంగం చార్ధకార్షికం।
పిప్పలీనాం శతం చైకం ద్వే శతే మరిచస్య చ॥
చూర్ణమేతత్పరం రుచ్యం గ్రాహి హృద్యం హినస్తి చ।
విబంధం కాసహృత్పార్శ్వ ప్లీహార్శో గ్రహణీ గదాన్॥

ఓమము, 1 తులము, చింతపండు 1 తులము, పుల్లప్రబ్బలి 1 తులము, శుంఠి 1 తులము, దానిమ్మబెరడు 1 తులము, రేగుపండ్లు 1 తులము, చక్కెర 4 పలములు, ధనియాలు ½ తులము, సౌవర్చలవణము ½ తులము, జీలకర్ర ½ తులము, లవంగపట్ట, ½ తులము, పిప్పళ్ళు 100 తులములు, మిరియాలు 200 తులములు ఇటుల గ్రహించి, మెత్తగ చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఇయ్యది యవాన్యాదిచూర్ణ మనబడును. దీనిని 10 యవల మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన మలనిరోధన మగును. హృదయమునకు హిత మేర్పడును. కాసము, ప్లీహావృద్ధి, అర్శోరోగము, గ్రహణి యిత్యాది శమించును.

576. అజమోదాది వటకము

శ్లో॥ అజమోదామరిచపిప్పలీవిడంగసురదారుచిత్రకశతాహ్వాః ।
సైంధవపిప్పలీమూలం భాగా నవకస్య పలికాః స్యుః ॥
శుంఠీదశపలికా స్యాత్ పలాని తావన్తి వృద్ధదారస్య ।
పథ్యాః పంచపలాని చ సర్వాణ్యేకత్ర సంచూర్ణ్య ॥
సమగుడవటకానదతః చూర్ణం వాప్యుష్ణవారిణా పిబతః ।
నశ్యన్త్యామానిలజాః సర్వే రోగాః సుకష్టాశ్చ ॥
...   .   (భై-ర-ఆమవాత)

అడవియోమము 1 పలము, మిరియాలు 1 పలము, పిప్పళ్ళు 1 పలము, వాయువిడంగాలు 1 పలము, దేవదారు 1 పలము, చిత్రమూలము 1 పలము, శతపుష్పి 1 పలము, సైంధవలవణము 1 పలము, మోడి 1 పలము, శుంఠి 10 పలములు, వృద్ధదారుకబీజములు 10 పలములు, కరక్కాయలు 5 పలములు ఇటుల గ్రహించి, మెత్తగ చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణమునకు సమముగ బెల్లమును జేర్చి ఈ రెంటిని చక్కగా మర్దించి పావుతులము ప్రమాణమున వటకములను జేసి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది అజమోదాదివటక మనబడును. ఒక్కొక్క వటకమును ఉష్ణోదకముతో సేవించిన ఆమవాతము, విషూచిక, తూనివాతము, హృద్రోగము, గృధ్రసీవాతము, సంధిశోథ మున్నగునవి శమించును.

577. పారశీక యవానికాది చూర్ణము

శ్లో॥ పారశీకయవానికా ఘనకణా శృంగీ విడంగారుణా ।
చూర్ణం శ్లక్ష్ణతరం విలీఢమపి తత్ క్షౌద్రేణ సంయోజితం ।
కాసం నాశయతి జ్వరం చ జయతి ప్రోద్భూతిసారం జయేత్ ।
ఛర్దిం అర్దయతి క్రిమిం తు నియతం శోషప్రమున్మూలయేత్ ॥
(భై ర-క్రిమి.)

ఖురాసానిఓమము, తుంగముస్తలు, పిప్పళ్ళు, కర్కాటకశృంగి, వాయువిడంగాలు, అతివస వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగ చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది పారశీక

మహానింబాది చూర్ణ మనబడును. దీనిని పావుతులము మోతాదు చొప్పున తేనెతో గలిపి సేవించిన క్రిమిరోగము, కాసము, జ్వరము, అతిసారము, ఛర్ది యివ్యాధి శమించును.

(164) యష్టిమధు అతిమధురము.

578. మధుపర్ణి తైలము (శతపాకము)

శ్లో॥ శతేన యష్టిమధుకాత్ సాధ్యం దశగుణం పయః ।
తస్మింస్తైలం చతుర్ద్రోణే మధుకస్య పలేన తు ॥
సిద్ధం జేయం విషోన్మాదవాతాసృక్శ్వాసకాసనుత్ ।
హృత్పాండురోగవీసర్పకామలాదాహనాశనం ॥ (చ-వాతరక్త.)

అతిమధురము 100 పలములు గ్రహించి, మెత్తగ నలియగొట్టి 1000 పలముల క్షీరమునందు (సుమారు 64 ప్రస్థముల క్షీరమునందు) వేసి పాలశవంతు మిగులువరకుగాచి వడియగట్టవలెను. పిమ్మట నీక్షీరకషాయమునందు 16 ప్రసముల తైలమును, 1 పలము అతిమధుర కల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయుబడినది మధుపర్ణీ తైల మనబడును. (ఇందు నూరు పలముల అతిమధురమును కషాయార్థమై గ్రహించుటవలన శతపాక మనుచున్నట్లు గ్రహించవలెను.) దీనిని నస్యాభ్యంగ రూపమున నుపయోగించిన వాతరక్తము విషము, ఉన్మాదము, శ్వాస, కాస, హృద్రోగము, పాండువు, విసర్పము, కామిల, దాహము ఇవ్యాధి శమించును.

579. మధుకాది ఘృతము

శ్లో॥ మధుకోత్పలరోధ్రాంబు సమంగా బిల్వచందనం ।
చవికాతివిషా ముస్తం పాఠాక్షారోయవాగ్రజః ॥
దార్వీత్వఙ్నాగరం మాంసీ చిత్రకో దేవదారుచ ।
చాంగేరీస్వరసే సర్పిః సాధితం తైస్త్రిదోషజిత్ ॥
అర్శోఽతీసారగ్రహణీ పాండురోగజ్వరారుచౌ ।
మూత్రకృచ్ఛ్రే గుదభ్రంశే వస్త్యానాహే ప్రవాహణే ॥

(వా-అర్శస్సు.)

అతిమధురము, నల్లకలువదుంప, లొద్దుగపట్ట, కురువేరు, మంజిష్ఠ, మారేడుపిందెలు, మంచిగంధము, చవ్యము, అతివస, తుంగముస్తలు, చిరుబొద్ది, యవక్షారము, మ్రానుపసుపు, శుంఠి, జటామాంసి, చిత్రమూలము, దేవదారు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగ నలియగొట్టి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కమును, 1 ప్రసము ఘృతమును, 4 ప్రస్థములు పులిచింతలియాకు స్వరసమును ఒకటిగా జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది మధుకాదిఘృతమనబడును. దీని 1 తులము మోతాదు చొప్పున సేవించిన అగ్నిమన్న, అతీసారము, గ్రహణి, పాండురోగము, జ్వరము, అరుచి, మూత్రకృచ్ఛ్రము, గుదభ్రంశము, వస్త్యానాహము, ప్రవాహిక యిత్యాది శమించును.

580. మధుకాద్యవ లేహము

శ్లో॥ మధుకం చందనం లాక్షా గర్తోత్పలరసాంజనం।
మళవీరణయోర్మూలం బలా వాసకయా స్తథా॥
కోలమజ్జాంబుదం బిల్వం పిచ్ఛా దార్వీ చ ధాతకీ॥
అశోకవల్కలం ద్రాక్షా జపాకుసుమసుస్ఫుటం॥
ఆమ్రజంబూకిసలయం కోమలం నలినీదలం।
శతమూలీ విదారీ చ రజతం లోహమభ్రకం॥
ఏషాం కోలమితం చూర్ణం ద్విగుణా సితశర్కరా।
షరీరసప్యప్రస్థార్ధే పచేన్మందేన వహ్నినా॥
ఘనీభూతే క్షిపేచ్చూర్ణం శీతీభూతే పలంమధు।
మధుకాద్యవలేహోఽయం మహాదేవేన భాషితః॥
దుస్తరం ప్రదరం హన్తి నానావర్ణం సవేదనం॥
... ... (భై-ర-ప్రదర.)

అతిమధురము, చందనము, లక్క, ఎర్రకలువదుంప, రసాంజనము, దర్భవేళ్లు, పెద్ద వట్టివేరు, చిట్టాముట్టి, ఆడసరపువేరు, రేగుగింజలు, మరువేరు, మారేడువేరు, బూరుగబంక, మ్రానుపసపు, ఆరెపువ్వు, అశోకపట్ట, ద్రాక్ష, మందారపువ్వుమొగ్గలు, మామిడిచిగుళ్లు, నేరేడుచిగుళ్ళు, లేతతామరాకులు, పిల్లిపీచరగడ్డలు, నేలగుమ్మిడి, రజితభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ వీనిని

ప్రత్యేకముగ ½ తులము చొప్పున గ్రహించి, ఇందలి భస్మములను విడిచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేసి, అందు భస్మములను గలిపి యుంచవలెను. పిమ్మట నీ చూర్ణ సముదాయమునకు ద్విగుణముగా చక్కెరను గ్రహించి, అందు అర్ధప్రస్థము పిల్లిపీచరగడ్డల రసమును బోసి లేహ్యపాకము సిద్ధము జేయవలెను. ఈ పాకమునందు పైచూర్ణమును గలిపి, అందు చల్లబడిన పిమ్మట 1 పలము తేనెను జేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టి మధుకాద్యవలేహ మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన ప్రదరము, యోనిశూల, కుక్షిశూల, వస్తిశూల, రక్తాతిసారము, రక్తార్శస్సు, రక్తపిత్తము, మూత్రరోగము, దాహము, మోహము, ఛర్ది, భ్రమ యియ్యవి శమించును.

(165) యూథికా - నంద్యావర్తము.
దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(166) రాజాదనః - పాలచెట్టు.
దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(167) రాస్నా - సన్నరాష్ట్రము.

581. రాస్నాది తైలము

శ్లో॥ రాస్నాశిరీషయష్ట్యాహ్వశుంఠీసహచరామృతాః ।
శ్యోనాకదారుశంపాకహయగంధాత్రికంటకాః ॥
ఏషాం దశపలాన్ భాగాన్ కషాయముపకల్పయేత్ ।
తతస్తేన కషాయేణ సర్వగంధైశ్చ కార్షికైః ॥
దధ్యారనాలమాషాంబుమూలకేక్షురసైః శుభైః ।
పృథక్ ప్రస్థోన్మితైః సార్ధం తైలప్రస్థం విపాచయేత్ ॥
ప్లీహపార్శ్వగ్రహశ్వాసకాసమారుతరోగనుత్ ।
రాస్నాతైలమితిఖ్యాతం వర్ణాయుర్బలవర్ధనం ॥ (చ-వాతరోగ.)

సన్నరాష్ట్రము, దిరిశెనవేరు, అతిమధురము, శుంఠి, ములుగోరింటవేరు, తిప్పతీగె, పెదమ్రానుచెక్క, రేలచెక్క, పెన్నేరు, పల్లేరు వీటిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగ నలియగొట్టి 16 ప్రస్థముల

జలమునందు జేర్చి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము తిలతైలమును, 1 ప్రస్థము పెరుగుమీఁది తేటయు, 1 ప్రస్థము ఆరనాళమును, 1 ప్రస్థము మాషకాంజికమును, 1 ప్రస్థము ముళ్ళవంగిదుంపల రసమును, 1 ప్రస్థము చెరకురసమును జేర్చవలెను. మరియు ఒక్కొక్క తులము చొప్పున గ్రహింపబడిన సమస్త గంధద్రవ్యముల కల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను ఇయ్యది రాస్నాది తైల మనబడును దీనిని పానాభ్యంగరూపమున నుపయోగించిన ప్లీహాభివృద్ధి, పార్శ్వగ్రహము, శ్వాస, కాస, వాతవ్యాధి యిత్యాదుల శమించును వర్ణము, బలము, ఆయుస్సును వృద్ధి యగును.

582. రాస్నాది ఘృతము

శ్లో॥ ద్రోణేఽపాం సాధయేద్రాస్నా దశమూలశతావరీః ।
పలోన్మితా ద్వికుడవం కులత్థం బదరం యవం ॥
తులార్ధం ఛాగమాంసస్య తేన సాధ్యం ఘృతాఢకం ।
సమక్షీరం పలాంశైశ్చ జీవనీయైః సమీత్క్యతత్ ॥
షడ్భియుక్తం వాతరోగేషు పానవావనవస్తిభిః ।
పంచకాసాన్ శిరఃకంపం యోనివంక్షణవేదనాం ॥
సర్వాంగైకాంగరోగాంశ్చ సప్లీహోర్ధ్వానిలాన్ జయేత్ ॥

(వా-కౌ స.)

సన్నరాష్ట్రము 1 పలము, దశమూలములు 1 పలము, పిల్లిపీచరగడ్డలు 1 పలము, ఉలవలు 8 పలములు, రేగుపండ్లు 8 పండ్లు, యవలు 8 పలములు, మేకమాంసము 50 పలములు ఇటుల గ్రహించి, 16 ప్రస్థముల జలములో వేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను పిమ్మట నీ కషాయము నందు 4 ప్రస్థములు ఘృతమును, 4 ప్రస్థములు పాలును, జీవనీయాదిద్రవ్యములను ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, సిద్ధము జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది రాస్నాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన వాతరోగము, కాస, శిరఃకంపము, యోనిశూల, వంక్షణశూల, ప్లీహావృద్ధి యివి యెల్ల శమించును.

583 రాస్నాసప్తక క్వాథము

శ్లో॥ రాస్నామృతాఽగ్వధదేవదారుత్రికంటకైరండపునర్నవానాం।
క్వాథం పిబేన్నాగరచూర్ణమిశ్రం జంఘోరుపార్శ్వత్రికపృష్ఠశూలీ॥
(భై-ర-ఆమ-వాత.)

సన్నరాష్ట్రిగా, తిప్పతీగె, రేలచెక్క, దేవదారు, పల్లేరు, ఆముదపు వేరు, తెల్లగలిజేరువేరు వీనిని సమాంశములుగ గ్రహించి, కషాయవిధి ననుసరించి సిద్ధము జేసిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున కొద్దిగ శుంఠి చూర్ణముతో జేర్చి సేవించిన జంఘాశూల, ఊరుశూల, పార్శ్వశూల, త్రికశూల, పృష్ఠశూల మున్నగు వాతవికారములు, ఆమవాతమునుశమించును.

584 నాకుల్యాది క్వాథము

శ్లో॥ సువహా నీలినిర్గుండీ త్రిబలా ద్విస్థిరావచా।
నాగరం పద్మకక్వాథో హంత్యాగ్విషమశీతలం॥ (వై-చిం-జ్వర.)

దుంపరాష్ట్రము, నీలివేరు, వావిలాకు, చిట్టాముట్టి, అతిబల, మహాబల, కోలపొన్న, నయ్యాపుపొన్న, వస, శుంఠి, పద్మకాష్ఠము వీనిని సమాంశములుగ గ్రహించి కషాయవిధి ననుసరించి సిద్ధము జేసిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన విషమజ్వరము శమించును.

(168) రేణుకా - రేణుకలు.

585. హరేణుకాద్యంజనము

శ్లో॥ ఆమ్రజంబూద్భవం పుష్పం తద్రసేన హరేణుకాం।
పిష్ట్వా క్షౌద్రాజ్యసంయుక్తం క్రియోజ్యమథవాంజనం॥
................దినరాత్ర్యంధయోర్హితం॥ (సు-ఉ-నేత్రరోగ.)

మామిడిపువ్వు, నేరేడపువ్వు వీనినుండి స్వరసమును గ్రహించి, వీని మొత్తములో నాలవవంతుండునట్లు రేణుకల చూర్ణమునందు గలిపి రసక్రియగా పాకము జేయవలెను. పిమ్మట నిందు తగుమాత్రముగా తేనెను, ఘృతమును గలిపి చక్కగా మర్దించి భద్రపరవలెను. ఇట్లు సిద్ధము జేయబడి

నట్టిది హారేణుకాద్యంజన మనబడును. దీనిని నేత్రములకు అంజనము చేసిన దివాంధ్యము, రాత్ర్యాంధ్యమును శమించును.

586. రేణుకాది చూర్ణము

శ్లో॥ రేణుకాం లోధ్రసంమిశ్రాం లక్ష్మణాం పద్మయోజితాం ।
గర్భదాం క్షీరసర్పిర్భ్యాం పిబేద్వృక్షవటాంకురాన్ ॥
(గ-ని-వంధ్యారోగ.)

రేణుకలు, లొద్దుగపట్ట, లక్ష్మణామూలము, తెల్లమర్రియూడలు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగ చూర్ణించి వస్త్రగాలితము జేసి పావు తులము మోతాదు చొప్పున ఘృతముతో జేర్చి సేవించి పాలను పానము జేయుచుండిన గర్భధారణశక్తి గలుగును.

(169) రోహీతకః - ములుమోదుగ చెట్టు.

587. రోహీతక ఘృతము

శ్లో॥ రోహీతకత్వచః కృత్వా పలానాం పంచవింశతిం ।
కోలద్విప్రస్థసంయుక్తం కషాయముపకల్పయేత్ ॥
పాలికైః పంచకోలైస్తు తైః సమస్తైశ్చ తుల్యయా ।
రోహీతకత్వచా పిష్టైః ఘృతప్రస్థం విపాచయేత్ ॥
... ... (వా-ఉదర.)

ములుమోదుగపట్ట 25 పలములు, రేగుపండ్లు 2 ప్రస్థములు వీనిని మెత్తగ దంచి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము ఘృతమును, పిప్పళ్లు 1 పలము, మోడి 1 పలము, చవ్యము 1 పలము, చిత్రమూలము 1 పలము, శుంఠి 1 పలము, కగక్కాయలబెరడు 5 పలములు వీని నెల్ల మెత్తగా దంచి సిద్ధము జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టిది రోహీతకఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన ప్లీహోదరము, గుల్మము, అర్శస్సు, కృమి, కామిల ఇత్యాది శమించును.

588. మహారోహీతక ఘృతము

శ్లో॥ రోహీతకాత్పలశతం క్షోదయేద్బదరాఢకం ।
సాధయిత్వా జలద్రోణే చతుర్భాగావశేషితం ॥
ఘృతప్రస్థం సమం ఛాగక్షీరం చతుర్గుణం ।
తస్మిన్ దద్యాదిమాన్ కల్కాన్ సర్వాంస్తానక్షసమ్మితాన్ ।
వ్యోషం ఫలత్రికం హింగుయమానీ తుంబురుం బిడం ।
అజాజీ కృష్ణలవణం దాడిమం దేవదారు చ ॥
పునర్నవా విశాలా చ యవక్షారం సపౌష్కరం ।
విడంగం చిత్రకం చైవ హపుషా చవికా వచా ॥
ఏభిర్ఘృతం విపక్వన్తు స్థాపయేద్భాజనే శుభే ।
పాయయేత్ త్రిపలాం మాత్రాం వ్యాధిం బలమవేక్ష్య చ ॥
రసకేనాథ యూషేణ పయసా వాపి భోజయేత్ ।
ఉపయుక్తే ఘృతేత్వస్మిన్ వ్యాధీన్ హన్యాదిమాన్ బహూన్ ।
యకృత్ప్లీహోదరం చైవ ప్లీహశూలం యకృత్తథా ।
... ...
మహారోహీతకం నామ ప్లీహానం హన్తి దారుణం ॥

(భై-ర-ప్లీహ-యకృత్)

ములు మోదుగపట్ట 100 పలములు, రేగుపండ్లు 4 శరావములు వీని మెత్తగ నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు జేర్చి 4 ప్రస్థములు మిగులు వరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నా కషాయమునందు 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు మేకపాలును, త్రికటుకములు, త్రిఫలములు, ఇంగువ, ఓమము, ధనియాలు, బిడాలవణము, అడవిఓమము, సౌవర్చలవణము, దానిమ్మబెరడు, దేవదారు, తెల్లగలిజేరువేరు, పాపరవేరు, యవక్షారము, పుష్కరమూలము, వాయువిడంగాలు, చిత్రమూలము, బోడతరము, చవ్యము, వస వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగ చూర్ణించి, సిద్ధము జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్ట వలెను. ఇట్టుల సిద్ధము జేయబడినట్టిది మహారోహీతకఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున మాంసరసముతో గాని, పెసరకట్టుతో గాని, పాలతో గాని సేవించవలెను. ఇందువలన యకృద్వృద్ధి, ప్లీహావృద్ధి, ప్లీహశూల,

యకృచ్ఛూల, కుక్షిశూల, హృదయశూల, పార్శ్వశూల, అరుచి, విబంధము, పాండురోగము, కామిల, ఛర్ది, అతీసారము, తంద్రి, జ్వరము ఇవ్యాధి శమించును. ఇవ్యాధి విశేషముగ ప్లీహవృద్ధిని శమింపజేయును.

589. రోహీతకారిష్టము

శ్లో॥ రోహీతకతులామేకాం చతుర్ద్రోణే జలే పచేత్ ।
పాదశేషే రసే పూతే శీతే పలశతద్వయం ॥
దద్యాద్గుడస్య ధాతక్యాః పలషోడశికా మతా ।
పంచకోలం త్రిజాతం చ త్రిఫలాం చ వినిక్షిపేత్ ॥
చూర్ణయిత్వా పలాంశేన తతో భాండే నిధాపయేత్ ।
మాసాదూర్ధ్వం చ పిబతాం సర్వోదరరుజాం జయేత్ ॥
ప్లీహగుల్మోదరాష్ఠీలాగ్రహణ్యర్శాంసి కామలాం ।
కుష్ఠశోథారుచిహరో రోహీతారిష్టసంజ్ఞితః ॥ (భై-ర-యకృత్ప్లీహ.)

ములు పోడుగపట్ట 100 పలములు గ్రహించి 64 ప్రస్థముల జలమునందు జేర్చి 16 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. చల్లబడినపిమ్మట దీని నొక భాండములో బోసి అందు 200 పలములు బెల్లమును గలుపవలెను. పిమ్మట 16 పలములు ఆరెపువ్వును, పంచకోలములు (ప్రత్యేకముగ) 1 పలము, త్రిజాతకములు (ప్రత్యేకముగ) 1 పలము, త్రిఫలాలు (ప్రత్యేకముగ) 1 పలము, వీనినెల్ల చూర్ణించి, ఈ చూర్ణము అందు జేర్చి బాగుగా కలియగలిపి, అరిష్టవిధానమున బంధించి యొకమాస పుటులనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రిలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది రోహీతకారిష్ట మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదుచొప్పున సేవించిన, ఉదరము, ప్లీహవృద్ధి, యకృద్వృద్ధి, గుల్మము, శూల, అష్ఠీల, గ్రహణి, అర్శస్సు, కామిల, కుష్ఠము. శోథ, అరుచి యివ్యాధి శమించును.

590. రోహీతకాది చూర్ణము

శ్లో॥ రోహీతకం యవక్షారో భూనింబః కటురోహిణీ ।
ముస్తకం నరసారం చ పిరా విశ్వం సుచూర్ణితం ॥
మాషమాత్రం తతః ఖాదేచ్ఛీతతోయానుపానతః ।
యకృద్రోగం నిహన్త్యాశు భాస్కరస్తిమిరం యథా ॥
(భై-ర-యకృత్ప్లీహ.)

ములుమోదుగపట్ట, యవక్షారము, నేలవేము, కటుకరోహిణి, తుంగముస్తలు, నవాసారము, పిల్లిపీచరవేళ్ళు, శుంఠి వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. దీనిని 10 గ్రైనుల మోతాదు చొప్పున శీతలజలానుపానముతో సేవించిన యకృద్వృద్ధియు, ప్లీహవృద్ధియు శమించును.

(170) లజ్జాలుః - ముణుగుతామరలేక, అత్తపత్తి.

591. లజ్జాల్వాది చూర్ణము

శ్లో॥ లజ్జాలు ధాతకీపుష్పముత్పలం మధులోధ్రకం ।
ఋతుస్నాతస్త్రియాపీతం గర్భపాతం నివారయేత్ ॥
(బ-రా-వంధ్యారోగ.)

అత్తపత్తి (సమూలము), ఆరెపువ్వు, నల్లకలువదుంప, అతిమధురము, లొద్దుగపట్ట వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్ర గాళితము జేసి ఈ చూర్ణమును $\frac{1}{2}$ తులము మోతాదు చొప్పున పాలతో సేవించిన గర్భపాతవికారము శమించును.

592. అలంబుషాది చూర్ణము

శ్లో॥ అలంబుషా గోక్షురకౌ త్రిఫలా నాగరామృతాః ।
యథోత్తరం భాగవృద్ధ్యా శ్యామాచూర్ణం చ తత్సమం ॥
పిబేన్మస్తు సురాం తక్ర కాంజికోష్ణోదకేన వా ।
ఆమవాతం జయత్యాశు.................... ॥
అలంబుషాదికం చూర్ణం రోగానీక వినాశనం ॥ (భా-ప్ర-ఆమవాత.)

అత్తపత్తి 1 తులము, పల్లేరు 2 తులములు, త్రిఫలములు (ప్రత్యేకముగ) 3 తులములు, శుంఠి 4 తులములు, తిప్పతీగె 5 తులములు, తెగడవేరు 21 తులములు ఇటుల గ్రహించి మెత్తగ చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. దీనిని $\frac{1}{2}$ తులము మోతాదు చొప్పున పెరుగుమీది తేటతో గాని, సుర్యముతో గాని, కాంజికముతో గాని, వేడినీళ్ళతో గాని సేవించిన ఆమవాతము, వాతరక్తము, సంధిశూల, జ్వరము, అరుచి మున్నగు రోగములు శమించును.

(171) లవంగం - లవంగము.

593. లవంగాదివటి

శ్లో॥ లవంగశుంఠీమరిచాని భృష్టసౌభాగ్యచూర్ణాని సమాని కృత్వా।
భావ్యాన్యపామార్గఫలత్రికవారా ప్రభూతపూంసాదికజాదకాయ॥
(భై-ర-అగ్నిమాంద్య.)

లవంగాలు, శుంఠి, మిరియాలు, పొంగించిన వెలిగారము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగ చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట ఉత్తరేణు కషాయముతోను, చిత్రమూలకషాయముతోను చక్కగా మర్దించి గురిగింజ పరిమితిని మాత్రలు జేసి ఛాయాశుష్కము జేయవలెను. ఒక్కొక్క మాత్రనే సేవించుచుండిన సమస్తమైన ఆహారము అతి శీఘ్రముగా జీర్ణమగును.

594. లవంగాది మోదకము

శ్లో॥ లవంగం పిప్పలీ శుంఠీ మరిచం జీరకద్వయం।
కేసరం తగరం చైవ ఏలా జాతీఫలం తుగా॥
కట్ఫలం తేజపత్రం చ పద్మబీజం సచందనం।
కక్కోలమగురుశ్చైవ ఉశీరం చాభ్రకం తథా॥
కర్పూరం జాతికోశం చ ముస్తం మాంసీయవస్తథా।
ధాన్యకం శతపుష్పా చ లవంగం సర్వతుల్యకం॥
సర్వచూర్ణద్విగుణితాం శర్కరాం వినియోజయేత్।
సర్వరోగం నిహన్త్యాశు అమ్లపిత్తం సుదారుణం॥
అగ్నిమాంద్యమజీర్ణం చ.......................।
అశ్విభ్యాం నిర్మితం హన్తి లవంగాద్యమిదం శుభం॥
(భై-ర-అగ్నిమాంద్య.)

పిప్పళ్ళు, శుంఠి, మిరియాలు, జీలకర్ర, నల్లజీలకర్ర, నాగకేసరములు, గంధితగరము, ఏలకులు, జాజికాయలు, వెదురుప్పు, కాయపలచెక్క, ఆకుపత్రి, పద్మబీజము, మంచిగంధము, తక్కోలాలు, కృష్ణాగరు, వట్టివేరు, అభ్రకభస్మ, పచ్చకర్పూరము, జాపత్రి, తుంగముస్తలు, జటామాంసి, యవలు, ధనియాలు, శతపుష్పి, ఇవన్నియును ఒక్కొక్కటి ఒక్కొక్క తులముచొప్పును లవంగాలు 25 తులములు ఇటుల గ్రహించి ఇందలి యభ్రకభస్మను విడచి

మిగిలిన దానిని మెత్తగా దంచి వస్త్రగాళితము చేసి అందు అభ్రకభస్మము కలిపి యుంచవలెను. పిమ్మట 100 తులముల చక్కెరను గుటికాపాకము చేసి అందు పై చూర్ణమును కలిపి 5 మాసల పరిమితిని మోదకములను చేసి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది లవంగాదిమోదక మనబడును. దీనిని ఒక్కొక్క మోదకము చొప్పున సేవించవలెను. ఇందువలన అమ్లపిత్తము, అగ్నిమాంద్యము, అజీర్ణము, కామిల, పాండు, గ్రహణి, అతిసారము ఇయ్యవి శమించును. శుక్రము, బలము ఇయ్యవి వృద్ధిబొందును.

595. స్వల్ప లవంగాది చూర్ణము

శ్లో॥ లవంగాతివిషా ముస్తం బిల్వం పాఠా చ శాల్మలీ।
జీరకం ధాతకీపుష్పం లోధ్రేంద్రయవనాలకం॥
ధాన్యం సర్జరసం శృంగీ పిప్పలీ విశ్వభేషజం।
సమంగా యావశూకం చ సైంధవం సరసాంజనం॥
ఏతాని సమభాగాని శ్లక్ష్ణ చూర్ణాని కారయేత్।
శమయేదగ్నిమాంద్యం చ సంగ్రహగ్రహణీంజయేత్॥
... ... (వై-ర-గ్రహణీ

లవంగాలు, అతివస, తుంగముస్తలు, మారేడుకాయలు, చిరుబొద్ది, బూరుగబంక, జీలకర్ర, అరెపువ్వు, లొద్దుగపట్ట, కొడిశపాలగింజలు, కురువేరు, ధనియాలు, సర్జరసము, కర్కాటకశృంగి, పిప్పళ్లు, శుంఠి, మంజిష్ఠ, యవక్షారము, సైంధవలవణము, రసాంజనము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. ఇయ్యది స్వల్ప లవంగాది చూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అగ్నిమాంద్యము, గ్రహణి, అతిసారము, శోథ, పాండు, కామిల, అష్ఠీలిక, కాసము, శ్వాస, జ్వరము, ఛర్ది, హృల్లాసము, అమ్లపిత్తము, శూల ఇయ్యవి శమించును.

596. బృహల్లవంగాది చూర్ణము

శ్లో॥ లవంగాతివిషా ముస్తం పిప్పలీమరిచాని చ।
సైంధవం హపుషా ధాన్యం కట్ఫలం పుష్కరం తథా॥

జాతీకోశఫలాజాజీసౌవర్చలరసాంజనం ।
ధాతకీ మోచకం పాఠా పత్రం తాలీసకేసరం ॥
చిత్రకం చ బిడం చైవ తుంబురుర్బిల్వమేవ చ ।
త్వగేలా పిప్పలీమూల మజమోదా యమానికా ॥
సమంగా వత్సకం శుంఠీ దాడిమం యావశూకజం ॥
నింబం సర్జరసం క్షారం సాముద్రం టంకణం తథా ।
హ్రీబేరం కుటజం చైవ జంబ్వామ్రం కటురోహిణీ ।
అభ్రకం పుటితం లోహం శుద్ధగంధకపారదం ॥
ఏతానిసమభాగాని శ్లక్ష్ణచూర్ణాని కారయేత్ ।
మధునావా లిహేచ్చూర్ణం పిబేత్తండులవారిణా ॥
సర్వదోషహరంచైవ గ్రహణీం హన్తిదుస్తరాం ।
... ...
ఉదరం ప్లీదరం చైవ లవంగాద్యమిదం శుభం ॥ (భై-ర-గ్రహణీ.)

లవంగాలు, అతివస, తుంగముస్తలు, పిప్పళ్లు, మిరియాలు, సైంధవ లవణము, జోడతరము, ధనియాలు, జాయఫలచెక్క, పుష్కరమూలము, జాపత్రి, జాజికాయలు, జీలకర్ర, సౌవర్చలవణము, రసాంజనము, ఆరెపువ్వు, బూరుగుబంక, చిరుబొద్ది, ఆకుపత్రి, తాలీసపత్రి, నాగకేసరాలు, చిత్రమూలము, బిడాలవణము, ధనియాలు, మారేడుపిందెలు, లవంగపట్ట, ఏలకులు, మోడి, అడవివోమము, ఓమము, మంజిష్ఠ, కొడిశపాలగింజలు, శుంఠి, దానిమ్మబెరడు, యవక్షారము, వేపచెక్క, సర్జరసము, సర్జక్షారము, సాముద్రలవణము, టంకణము, కురువేరు, కొడిశపాలపట్ట, నేరేడుచెక్క, మామిడిచెక్క, కటుకరోహిణి, అభ్రకభస్మ, లోహభస్మ, శోధితగంధకము, శోధితపాదరసము వీనిని సమభాగములుగ గ్రహించి, అందు తొలుత రసగంధకములను కజ్జలిగా నూరి యుంచవలెను. పిమ్మట భస్మలను విడచి, మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము జేసి ఈ చూర్ణమును పైకజ్జలితో జేర్చవలెను. ఇందు భస్మలను గూడ జేర్చి యన్నింటిని కలియునట్లు యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది బృహల్లవంగాదిచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున తేనెతో జేర్చి తండులోదకానుపానముతో సేవించవలెను. ఇందువలన సమస్త గ్రహణీవ్యాధులును, అతిసారమును, జ్వరము, అరుచి, అగ్నిమాంద్యము, కాసము, శ్వాస, ఛర్ది, అమ్లపిత్తము,

హిక్క, ప్రమేహము, హలీమకము, పాండురోగము, విష్టంభము, అగ్న్యస్న ప్లీహము, గుల్మము, ఉదరము, ఆనాహము, శోఫ, పీనసము, ఆమవాతము, సంగ్రహగ్రహణి, ప్రవాహము మున్నగు వ్యాధులెల్ల శమించును.

597. వరాఙ్గాది లేహ్యము

శ్లో॥ వరాఙ్గం వింశతి పలం పంచకోలం చ తత్సమం ।
మరిచం వింశతిపలం జ్యోతిష్మత్యాశ్చతుష్పలం ॥
చతుష్షష్టిపలం తేషాం చతుర్ద్రోణే జలే క్షిపేత్ ।
చతుర్భాగావశేషే తు కషాయే వస్త్రగాళితే ॥
గుడస్య వింశతిపలం శనైర్మృద్వగ్నినా పచేత్ ।
సమ్యక్పాకేఽథ సంజాతే శృంగ్యాదీన్ ప్రతివాపయేత్ ॥
మధుప్రస్థం సమాలోడ్య ధాన్యమధ్యే నిధాపయేత్ ।
ఏతత్ప్రాశనమాత్రేణ కాసశ్వాసాన్ జయేన్నరః ॥
క్షయం క్షయకృతాన్ వ్యాధీన్ జ్వరం ఘాతగ్రహం తథా ।
అర్ధమాసప్రయోగేణ రాజయక్ష్మా ప్రధావతి ॥
ఉదరాగ్నిరయం తేన బడబాగ్నిసమో భవేత్ ।
మాంగల్యం బల్యమాయుష్యం సప్తధాతుబలప్రదం॥ (వై-చిం-క్షయ.)

లవంగాలు 20 పలములు, పంచకోలములు 20 పలములు, మిరియాలు 20 పలములు, మాల్కంగునివిత్తులు 4 పలములు ఇటుల గ్రహించి, మెత్తగ నలియగొట్టి 64 ప్రస్థముల జలమునందు వేసి 16 ప్రస్థములు మిగులువరకు కాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమున 20 పలములు బెల్లమును జేర్చి లేహ్యపాకము జేసి, అందు శృంగ్యాదిద్రవ్యముల చూర్ణమును (కర్కాటకశృంగి, త్రికటుకములు (ప్రత్యేకముగ), చవ్యము, మోడి, చిత్రమూలము, త్రిఫలములు (ప్రత్యేకముగ), చాతుర్జాతకములు (ప్రత్యేకముగ), తాలీసపత్రి, లవంగాలు, సైంధవలవణము, వస, ఓమము, జీలకర్ర వీనిని ప్రత్యేకముగ 3 తులములు చొప్పున గ్రహించి, మెత్తగ దంచి వస్త్రగాళితము జేయవలెను.) కలిపి పాత్రను క్రిందకు దింపవలెను. చల్లబడిన పిమ్మట నందు 1 ప్రస్థము తేనె జేర్చి బాగుగా కలియ కలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది వరాఙ్గాదిలేహ్యమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున

సేవించిన శ్వాస, కాస, క్షయ, జ్వరము, భూతగ్రహము, ఉదరము, అగ్నిమాంద్యము ఇయ్యవి శమించును. బలమును, ఆయువును వృద్ధి బొందును.

172) లశునః - వెల్లుల్లి.

598. లశునాది ఘృతము

శ్లో॥ లశునస్యాపనీతస్య తులార్ధం నిస్తుషీకృతం ।
తదర్ధం దశమూలస్య ద్వ్యబ్ధకేఽపాం విపాచయేత్ ।
పాదశేషే ఘృతప్రస్థం లశునస్య రసం తథా ।
కోలమూలకవృక్షామ్లమాతులుంగార్ద్రకై రసైః ॥
దాడిమాంబుసురామస్తుకాంజికామ్లైస్తదర్ధికైః ।
సాధయేత్ త్రిఫలాదారులవణవ్యోషదీప్యకైః ॥
యమానీచవ్యహింగ్వమ్లవేతసైశ్చ పలార్ధికైః ।
సిద్ధమేతత్పిబేచ్ఛూలగుల్మార్శోజఠరాపహం ॥
బ్రధ్నపాండ్వామయప్లీహయోనిదోషజ్వరకృమీన్ ।
వాతశ్లేష్మామయాన్ సర్వానున్మాదాంశ్చాపకర్షతి ॥ (చ-ఉన్మాద)

వెల్లుల్లిపాయలు (పైతోలు తీసి శుభ్రపరచినట్టిది) 50 పలములు, దశమూలములు 25 పలములు వీనిని నలియగొట్టి 8 ప్రస్థముల జలమునందు వేసి 2 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము ఘృతమును, 1 ప్రస్థము వెల్లుల్లిరసమును, ½ ప్రస్థము రేగుపండ్లరసమును, ½ ప్రస్థము ముల్లంగిదుంపలరసమును, ½ ప్రస్థము చింతపండ్లరసమును, ½ ప్రస్థము మాదీఫలరసమును, అరప్రస్థము అల్లపురసమును, అరప్రస్థము దానిమ్మపండ్లరసమును, అరప్రస్థము మద్యమును, అరప్రస్థము పెరుగుమీఁదతేటను, అరప్రస్థము కాంజికమును, త్రిఫలములు (ప్రత్యేకముగ), దేవదారు, సైంధవలవణము, త్రికటుకములు (ప్రత్యేకముగ), జీలకర్ర, ఓమము, చవ్యము, ఇంగువ, పుల్లప్రబ్బలి వీనిని (ప్రత్యేకముగ) అరపలము చొప్పునను గ్రహించి సిద్ధముజేసిన కల్కమును జేర్చి, మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది లశునాదిఘృత మనబడును. దీనిని 1 తులము చొప్పున సేవించిన ఉన్మాదము, విషమజ్వరము, అపస్మారము, శూల,

గుల్మము, అర్శస్సు, ఉదరము, అగ్నిమాంద్యము, పాండువు, ప్లీహము, శోష దోషము, జ్వరము, క్రిమి ఇత్యాదుల శమించును.

599. రసోన పిండము

శ్లో॥ పలమర్ధపలం చైవ రసోనస్య సుకుట్టితమ్ ।
హింగుజీరకసింధూత్థ సౌవర్చలకటుత్రికైః ॥
చూర్ణితైర్మాషకోన్మానైః అవచూర్ణ్య విలోడితం ।
యథాగ్ని భక్షితం ప్రాతః రుబుక్వాథానుపానతః ॥
దినే దినే ప్రయోక్తవ్యం మాసమేకం నిరంతరం ।
వాతరోగం నిహన్త్యాశు అర్దితం సాపతంత్రకం ॥
... ... (భై-ర-వాతవ్యా.)

శుభ్రపరచిన వెల్లుల్లిపాయలను ఒకటిన్నర పలము గ్రహించి మెత్తగా దంచి కల్కముపలె సిద్ధము చేయవలెను. పిమ్మట భర్జితహింగు (పొంగించిన ఇంగువ), జీలకర్ర, సైంధవలవణము, సౌవర్చలవణము, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు వీనిని ప్రత్యేకముగ 10 గ్రాముల చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేసి ఈ చూర్ణమును పై కల్కముతో చేర్చి మెత్తగా నూరి ముద్దజేసి యుంచవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టిది రసోన పిండ మనబడును. ఇందుండి 10 గ్రాముల మోతాదు చొప్పున ఆముదపువేళ్ళ కషాయముతో నొక మాసము సేవించవలెను. ఇందువలన అర్దితవాతము, అపతానకము, ఏకాంగవాతము, సర్వాంగవాతము, ఊరుస్తంభవాతము, గృధ్రసీవాతము, కటివాతము, పృష్ఠవాతము మున్నగు సమస్త వాతవ్యాధులు, ఉదరమును శమించును.

600. మహారసోన పిండము

శ్లో॥ రసోనపలశతం క్షుణ్ణం తదర్ధం నిస్తుషా త్తిలాత్ ।
ప్రాతః గవ్యస్య తక్రస్య పిష్ట్వా చైతాని సంక్షిపేత్ ॥
త్రికటు ధాన్యకం చవ్యం చిత్రకం గజపిప్పలీ ।
అజమోదా త్వగేలా చ గ్రంథికం చ పలాంశికం ॥

శర్కరాయాః పలాన్యష్టౌ పలాశం మరిచస్య చ ।
కుష్ఠాజాజ్యోశ్చ చత్వారి మధునః కుడవం తథా ॥
ఆర్ద్రకస్య చ చత్వారి సర్పిషోఽష్టౌ పలాని చ ।
తిలతైలస్య తావన్తి శుక్తకస్యాపి వింశతిః ॥
సిద్ధార్థకస్య చత్వారి రాజికాయాస్తథైవ చ ।
కర్షప్రమాణం దాతవ్యం హింగు లవణపంచకం ॥
ఏకీకృత్య దృఢే కుంభే ధాన్యరాశౌ నిధాపయేత్ ।
ద్వాదశాహాత్ సముద్ధృత్య ప్రాతః ఖాద్యం యథాబలం ॥
సురాం సౌవీరకం సీధుం క్షీరం చాను పిబేన్నరః ।
జీర్ణే మద్యేప్సితం భోజ్యం దధిపిష్టాన్నవర్జితం ॥
ఏకమాస ప్రయోగేణ సర్వాన్ వ్యాధీన్ వ్యపోహతి ।
అశీతిం వాతజాన్ రోగాన్ చత్వారింశచ్చ పైత్తికాన్ ॥
... ...
మహాసోనపిండోఽయమామవాతకులాన్తకః ॥ (వై-ర-ఆమవాత.)

శుభ్రపరచిన వెల్లుల్లిపాయలు 100 పలములు, పొట్టుదీసి శుభ్రపరచిన నువ్వులు 50 పలములు వీనిని మెత్తగ నలియగొట్టి యొక భాండములో నుంచి అందు 4 ప్రస్థముల ఆవుమజ్జిగను పోసి కలిపి యుంచవలెను. పిమ్మట త్రికటుకములు, ధనియాలు, చవ్యము, చిత్రమూలము, గజపిప్పలి, ఆశవిసోయాము, లవంగపట్ట, ఏలకులు, మోడి వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించవలెను. మరియు, మిరియాలు 1 పలము, చంగల్వకోష్టు 4 పలములు, నల్లజీలకర్ర 4 పలము, తెల్లావాలు 4 పలములు, ఎర్రావాలు 4 పలములు, వేగించినయింగువ 1 తులములు, బిడాలవణము 1 తులము, సైంధవలవణము 1 తులము, సౌవర్చలవణము 1 తులము, సాముద్రలవణము 1 తులము, కాచలవణము 1 తులము వీనిని గూడ మెత్తగ చూర్ణించవలెను. పై భాండమునందు ఈ చూర్ణములను, 8 పలములు చక్కెరను, 4 పలములు అల్లపుముక్కలను, 8 పలములు ఘృతమును, 8 పలములు తిలతైలమును, 4 పలములు తేనెను, 20 పలములు కాంజికమును జేర్చి యన్నింటిని బాగుగా కలియగలిపి తీక్ష్ణమగు నెండలో నా పాత్రనుంచి మూడుదినము లెండించిన పిమ్మట దానిని జాగ్రత్తగా మూసి ధాన్యరాశియందు 12 దినములు గప్పి యుంచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది మహాసోనపిండ మనబడును.

కలిసి 20 గ్రాములు మోతాదు చొప్పున మద్యముతో గాని, సౌవీరముతో గాని, సీధువుతో గాని, పాలతో గాని యొక మాసము సేవించవలెను ఇది జీర్ణమైనట్లు తెలిసికొని పెరుగును, పిష్టాన్నమును త్యజించి మిగిలినవాని నెల్ల ఆహారమునందు చేర్చుకొని యథేష్టముగ భుజించవలెను. ఇందువలన సమస్త వాతవ్యాధులు, అర్శస్సు, గుల్మము, ప్రమేహము, కుష్ఠము, క్షయ, శోఫ, యోనిశూల, అస్థిభంగము, అనువాతము, ఇత్యాది శమించును. ఇత్యాది ఆమవాతమునందు మిగుల శ్రేష్ఠము. మరియు నిందువలన ఆయువు, బలము వృద్ధి బొందును. నేత్రములకు, హృదయమునకు హితమగును.

601. లశునాది తైలము

శ్లో॥ లశునామలకం తాలం పిష్ట్వా తైలే చతుర్గుణే।
తైలాచ్చతుర్గుణం క్షీరం పాచ్యం తైలావశేషకం ॥
తత్తైలం పూరయేత్కర్ణే బాధిర్యం పరినాశయేత్॥(భై-ర-కర్ణరోగ)

వెల్లుల్లిపాయలు 1 పలము, ఉసిరికపప్పు 1 పలము, తాళకము 1 పలము వీనిని మెత్తగా నూరి కల్కమును సిద్ధముజేసి, దీనిని 12 పలములు తిలతైలమును, 48 పలములు మేకపాలను జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను దీనిని కర్ణపూరణము జేసిన బాధిర్యము శమించును.
(173) లక్ష్మణా - లక్ష్మణాపంజియను కందము.

602. లక్ష్మణా లౌహము

శ్లో॥ లక్ష్మణాయాః పలశతం క్వాథయిత్వా యథావిధి।
క్వాథే పూతే పునః పక్వే ఘనీభూతే చ నిక్షిపేత్ ॥
అశోకం కుశమూలం చ మధూకం మధుకం బలాం ।
పాఠాం బిల్వం పలోన్మానం లౌహం సర్వసమం తథా।
లక్ష్మణాలౌహనామేదం భేషజం స్త్రీగదాపహం ।
జగతాముపకారాయ దస్రాభ్యాం పరినిర్మితం॥(భై-ర-యోనిరోగ)

లక్ష్మణాకందము 100 పలములు గ్రహించి, మెత్తగదంచి 16 ప్రస్థముల జలమునందుజేర్చి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను,

క కషాయమును తిరిగి గట్టిపడువరకు గాచి, అశోకపట్ట 1 పలము, …లము 1 పలము, ఇప్పపువ్వు 1 పలము, అతిమధురము 1 పలము, 1 పలము, చిరుబొద్ది 1 పలము, మారేడువేళ్ళు 1 పలము వీనెల్ల చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణమును …పైపాకమునందు జేర్చి బాగుగా కలియ కలిపి చల్లార తరువాత దీనిని మెత్తగా చూర్ణించి భద్రపరచవలెను. ఇటుల …బడినట్టిది లక్ష్మణాలేహ మనబడును. దీనిని 10 గ్రైనుల చొప్పున తేనెతో జేర్చి సేవించిన గర్భపరిపక్వమగును. యోనిరోగ …ంచును.

603. లక్ష్మణారిష్టము

లక్ష్మణాయాః పలశతం చతుర్ద్రోణజలే పచేత్ ।
పాదశేషే కషాయేఽస్మిన్ క్షిపేద్గుడతులాద్వయం ॥
ధాతకీం షోడశపలాం ముస్తకం మధుకం బలా ।
ఫలత్రియం నిశాద్వంద్వం జీరకం చందనద్వయం ॥
అజమోదాం యమానీం చ బిల్వం చ పలమానతః ॥
పాదాంశచూర్ణం తు సిద్ధోఽయం అరిష్టః స్త్రీగదాంతకృత్ ॥

(భై-ర-స్త్రీరోగ.)

…క్ష్మణాకందము 100 పలములు గ్రహించి, మెత్తగ నలియగొట్టి …ల జలమునందువేసి 16 ప్రస్థములు మిగులునట్లు గాచి వడియగట్టి …బడిన పిమ్మట నీకషాయమును నొక భాండములో బోసి, అందు … బెల్లమును కలిపి, 16 పలములు ఆరెపువ్వును, తుంగముస్తలు, …, చిట్టాముట్టి, త్రిఫలములు (ప్రత్యేకముగ), పసుపు, మానిపసు …, మంచిగంధము, ఎఱ్ఱచందనము, అడవియోమము, ఓమము, … వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగ … చూర్ణమును జేర్చి, అరిష్టవిధానమున సంధానము జేసి యొక … నెల యుంచవలెను. పిమ్మట వడియగట్టి వేరొక పాత్రలో భద్రప… ఇటుల సిద్ధము జేయబడినట్టిది లక్ష్మణారిష్ట మనబడును. దీనిని మొ…తాదు చొప్పున సేవించిన స్త్రీరోగములెల్ల శమించును.

(174) లోధ్రః - లొద్దుగ.

604. లోధ్రాదిగణ క్వాథము

(శా-సూ-అ-15.)

లోధ్రాదిగణము * నందు జెప్పబడిన ద్రవ్యములను సమాశభాగములుగ గ్రహించి మెత్తగ నలియగొట్టి కషాయవిధి ననుసరించి కషాయమును పాకము జేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన యోనిదోషము - మేదస్సు, కఫము ఇయ్యవి శమించును మలబంధమగును. వర్ణముగలుగును.

605. లోధ్రాసవము

శ్లో॥ లోధ్రమూర్వా శఠీ వేల్లభార్గీ నతనఖప్లవాః ।
కలింగపుష్కరక్రముక కిరాతంగ్వతివిషాగ్నికాః ॥
ద్వే విశాలే చతుర్జాతం ఘనారింబం కటురోహిణీం ।
యవానిం పౌష్కరం పాఠాం గ్రంథిం చవ్యం ఫలత్రయం ॥
కర్షాంశమంబునః లశే పాదశేషే సుశ్రితే హి మే ॥
ద్వే ప్రస్థే మాక్షికాత్ క్షిప్త్వా గత్మేకే పక్షముత్థితం ।
లోధ్రాసవోఽయం మేహార్శః శ్విత్రప్లాపుచిక్రిమీన్ ॥
పాండుత్వం గ్రహణీదోషం స్థూలతాం చ నియచ్ఛతి ॥

(శా-ప్రమేహ.)

లొద్దుగపట్ట, చాగదుంప, కమారాలు, వాయువిడంగాలు, గంటుభారంగి, గ్రంథితగరము, నఖంచిప్పలు, తుంగముస్తలు, కొడిశపాలగింజలు, చంగల్వకోష్టు, పోకకాయలు, పేరింఖణపువ్వు, అతివస, చిత్రమూలము, చిన్నపాపరవేళ్లు, పెద్దపాపరవేళ్లు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, నేలవేము, కటుకరోహిణి, ఓమము, పుష్కరమూలము, చిరుబొద్ది, మోడి, చవ్యము, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికపప్పు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు జేర్చి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. చల్లబడిన పిమ్మట ఈ కషాయము నొక భాండమునందు పోసి, అందు 2 ప్రస్థముల తేనె-

* లోధ్రాదిగణము — ఔషధవిజ్ఞానమున (ఆయుర్వేద పరిభాష) 5-వ అధ్యాయమునందు జెప్పబడిన వాగ్భటోక్తగణములను జూడవలెను.

కలిపి అరిష్టవిధానమున బంధించి 15 దినములుండ నుంచవలెను. పిమ్మట వేరొక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధముజేయబడినదానికి లోధ్రాసవ మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించిన ప్రమేహము, అర్శస్సు, శ్వేతకుష్ఠము, అరుచి, క్రిములు, పాండువు, గ్రహణి, స్థౌల్యము ఇత్యాదివి శమించును.

606. తిల్వక ఘృతము

శ్లో॥ పలాష్టకం తిల్వకతో వరాయాః ప్రస్థం పలాంశైః సుకుమారమూలైః।
స్నుగ్దంతిశంపాకత్రివృత్తాం ఘృతేఽఢకం పక్త్వా పచేత్పాదశృతేన తేన।
దధ్నా సహాత్రే యవశూకాత్త్రిబిల్వైః కర్షైః ప్రసిద్ధం హని
తత్సేవ్యమానం।
గుల్మాన్ వాతాన్ ఏకసర్వాంగసంస్థాన్ యోనివ్యాపద్గుల్మ
వర్ధ్మోదరం చ ॥ (మా-వాతరోగము.)

లొద్దుగపట్ట 8 పలములు, త్రిఫలములు 1 ప్రస్థము, బృహత్పంచమూలములు (ప్రత్యేకముగ) 1 పలము, ఆముదపువేరు 1 పలము, నాకుడు (పమూలము) 1 పలము, తెగడవేరు 1 పలము వీనిని మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు జేర్చి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము ఘృతమును, 8 ప్రస్థములు పెరుగును, 3 పలములు యవక్షార చూర్ణమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది తిల్వకఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన ఏకాంగవాతము, సర్వాంగవాతము, యోనివ్యాపత్తులు, గుల్మము, వర్ధ్మరోగము, ఉదరము ఇత్యాదివి శమించును.

607. లోధ్రాది కషాయము

శ్లో॥ లోధ్రోత్పలామృతాపద్మశారిబాణాం సశర్కరః।
క్వాథః పిత్తజ్వరం హన్యాత్ ॥ (చ-ద-జ్వర.)

లొద్దుగపట్ట, నల్లకలువపువ్వులు, తిప్పతీగె, పద్మకందము, సుగంధిపాల వీనిని సమాంశములుగ గ్రహించి, నలియగొట్టి కషాయవిధి ననుసరించి కషాయము పాకముజేయవలెను. దీని 1 పలము మోతాదు చొప్పున కొద్దిగ చక్కెర జేర్చి సేవించిన పిత్తజ్వరము శమించును.

608. రెండవ రోధ్రాది కషాయము

శ్లో॥ లోధ్రముస్తాభయం తుల్యం కట్ఫలం చ నాగైస్సహా ।
క్వాథయిత్వ పిబేచ్చాను మధునా మధుమేహజిత్ ॥
(బ-రా-ప్రమేహ)

లొద్దుగపట్ట, తుంగముస్తలు, కరక్కాయలు, కాయఫలచెక్క వీనిని సమాంశములుగ గ్రహించి, నలియగొట్టి కషాయవిధి ననుసరించి కషాయమును పాకము జేయవలెను. వీనిని 1 పలము మోతాదు చొప్పున తేనెతో జేర్చి సేవించిన మధుమేహము శమించును.

(175) వకులః - పొగడచెట్టు.

609. వకులాది తైలము

శ్లో॥ వకులస్య ఫలం లోధ్రం వజ్రివల్లీ కురంటకం ।
చతురంగుళబబ్బూలవాజికర్ణారిమారకం ॥
ఏషాం కషాయకల్కాభ్యాం తైలం పక్వం ముఖేధృతం ।
స్థైర్యం కరోతి చలతాం దన్తానాం నావనేన చ॥ (భై-ర-ముఖరోగ)

పొగడకాయలు, లొద్దుగపట్ట, నల్లేరు, గోరింటవేరు, ఆముదపువేరు, తుమ్మచెక్క, సర్జవృక్షపుపట్ట, నలతుమ్మపట్ట, వేగిసచెక్క వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు జేర్చి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయము నందు 1 ప్రస్థము తిలతైలమును, పై కషాయద్రవ్యములను తిరిగి ప్రత్యేకముగ ½ పలము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి సిద్ధముజేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది వకులాదితైలమనబడును దీనిని నస్యము జేసినను, గండూషము జేసినను దన్తమూలకు బలమును, చలదన్తములకు స్థిరత్వమును గలుగును.

(176) వచా - వస.

610. వచాది ఘృతము

శ్లో॥ వచామృతా శఠీ పథ్యా శంఖినీ బేల్లనాగరైః ।
అపామార్గేణ చ ఘృతం సాధితం పూర్వవద్గుణైః ॥
(సర్పిర్వాగ్జన్మదాస్యచ్ఛతివహ్నికృత్) ॥ (వా ఉ-బా. రోగ.

వస, తిప్పతీగె, కచోరాలు, కరక్కాయలు, దిరిసెనవేరు, వాయువిడంగాలు, శుంఠి, ఉత్తరేణివేరు వీనిని ప్రత్యేకముగా 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా దంచి, కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీకల్కముతో 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థముల మేకపాలను జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది వచాదిఘృతమనబడును. దీనిని $\frac{1}{8}$ తులము మోతాదు చొప్పున బాలునకు ప్రాశనము చేయించిన వాగ్వృద్ధియు, బుద్ధిశక్తియు, స్మరణశక్తియు గలుగును. జాతరాగ్ని వృద్ధిబొందును.

611. వచాది చూర్ణము

శ్లో॥ వచా హరీతకీ హింగుసైంధవం చామ్లవేతసం ।
యవక్షారం యవానీం చ పిబేచ్చూర్ణేన వారిణా ॥
ఏతద్ధి గుల్మనిచయం సశూలం పవనగ్రహం ।
భినత్తి వస్తురాత్రేణ వహ్నేర్వృద్ధిం కరోతి చ ॥ (భై-ర-గుల్మ.)

వస, కరక్కాయలు, పొంగించినయింగువ, సైంధవలవణము, పుల్లచిర్రిబిల్లి, యవక్షారము, ఓమము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున వేడినీళ్ళతో సేవించిన గుల్మము, శూలయు, శమింగును.

612. వచాద్యవలేహము

శ్లో॥ వచోపకుంచికా జాజీ కృష్ణావృషభసైంధవం ।
అజమోదాయవక్షారచిత్రకం శర్కరాన్వితం ॥
పిష్ట్వా ప్రసన్నయాలోడ్య ఖాదేత్తద్ఘృతమూర్ఛితం ।
యోనిపార్శ్వార్తిహృద్రోగగుల్మార్శోవినివృత్తయే ॥
(బ-రా-అసృగ్దర.)

వస, నల్లజీలకర్ర, జీలకర్ర, పిప్పళ్లు, అడ్డసరపువేళ్లు, సైంధవలవణము, అజమోదము, యవక్షారము, చిత్రమూలము వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీచూర్ణమునకు సమముగా చక్కెరను జేర్చి, అందు ఘృతమును కావలసినంత గలిపి చక్కగా

మర్దించి యవక్షారమునంతె ఇద్దము చేసి యుంచవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున కల్లుమీది తేటతో సేవించవలెను. ఇందువలన యోనిశూలలు, పార్శ్వశూలలు, హృద్రోగము, గుల్మము, అర్శస్సు ఇయ్యవి శమించును.

613. మధుస్నుహీ రసాయనము

శ్లో॥ ఫలత్రయం కటుత్రయం సురయోజయమేద్వివ ।
గ్రంథి భార్గీం యవానియుగ్మవహ్ని జీరకం తథా ॥
రాస్నా శౌండిచవ్యధాన్యకృష్ణజీరకం ।
మాంసికుష్ఠవజ్రికేశ్యశారిబావరాహకం ॥
అశ్వగంధిసంయుతం పృథక్చ కర్షసంయుతం ।
మధుస్నుహీ చ తత్సమాసశర్కరాసమాత్రికం ॥
గోఘృతం సుపక్వకం రసాయనం మనోహరం ॥
మేహశైత్యవాతకుష్ఠగుల్మశూలహారకం ।
సత్త్వధాతువర్ధనం సుదీపనం యశస్కరం ।
పూజ్యపాదనిర్మితం రసాయనం సుపూజితం ॥ (వై-చి-పరిమేహ)

త్రిఫలములు, త్రికటుకములు, త్రిజాతకములు, ఓమము, అడవిఓమము, చిత్రమూలము, తెల్లజీలకర్ర, సన్నరాష్ట్రము, గంటుభారంగి, పిప్పళ్లు, చవ్యము, ధనియాలు, నల్లజీలకర్ర, జటామాంసి, చెంగల్వకోష్టు, వట్టివేళ్లు, సుగంధిపాల, నేలతాడిగడ్డలు, పెన్నేరు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున, ఈ ద్రవ్యసముదాయముయొక్క మొత్తమునకు సమానముగ ఫిరంగిచెక్కను గ్రహించి వీని నన్నింటిని మెత్తగ చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణముల మొత్తమునకు ద్విగుణముగా సుందనట్లు చక్కెరను గ్రహించి, లేహ్యపాకముజేసి అందు పై చూర్ణమును గలిపి పాత్రయందుంచవలెను. పిమ్మట నందు తగమాత్రముగ ఘృతమును జేర్చి చల్లార బెట్టవలెను. తరువాత తగినంత తేనెజేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టిది మధుస్నుహీరసాయనమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన పరిమేహము, పిత్తవికారములు, వాతవ్యాధులు, కుష్ఠము, గుల్మము, శూల యివ్వి శమించును ధాతుపోషకమగును. జాఠరాగ్ని వృద్ధిబొందును.

614. మహాఘరంగ్యాది రసాయనము

శ్లో॥ త్రింశత్పలం వృద్ధదారు పాఠా త్రిశతం తథా ।
హింస్రాద్వయం చిత్రమూలమింగుదీమూలకం తథా ।
మరీచ కాంచన్యమూలం చ శరపుంఖీ చ పూతికా ।
అశ్వగంధా చ వరుణా ప్రత్యేకం పలషోడశం॥
అష్టగుణకం కృత్వా జలమాదాయ నిక్షిపేత్ ।
శనైర్మృద్వగ్నినా సమ్యక్ పాచయేత్సప్తరాత్రికం॥
చతుర్భాగవశేషే తు కషాయే తు పరిస్రుతే ।
పురాణస్య గుడస్యాపి తులాం కల్కాని దాపయేత్ ॥
కషాయద్రవ్యమూలాని చూర్ణీకృత్య ప్రయత్నతః ।
ప్రత్యేకం ద్విపలం గ్రాహ్యం త్రింశద్భల్లాతబీజకం ॥
ఘరంగ్యష్టపలం చైవ పాఠార్యాశ్చ చతుష్పలం ।
కటుత్రయం చ ఖదిరం రాస్నా కోష్ఠవిడంగకం ॥
దీప్యద్వయం జాతిపత్రీ తత్ఫలం త్రుటికేసరం ।
శృంగాటకణమాంసీనాం ప్రత్యేకంపలమాత్రికం॥
గంధం చాష్టఫలం చైవ చూర్ణీకృత్య యథావిధి ॥
యోజయేద్రససిందూరమష్టనిష్కప్రమాణకం ॥
క్షౌద్రం తులార్ధకం చైవ తదర్ధం ఘృతమేవ చ ।
లేహ్యపాకం తథా కృత్వా సుపక్వమపి కారయేత్ ॥
విష్వక్సేనం సమభ్యర్చ్య ధన్వంతరిమథార్చయేత్ ।

... ...

ప్రత్యహం ప్రాతరుత్థాయ భక్షయేత్కర్షమాత్రకం ।
తదర్ధం చైవ సాయాహ్నే సేవయేన్మండలం క్రమాత్ ॥
మేహావిద్రానినశ్యాంతి మహారోగాణి సర్వశః ।

... ...

ఘరంగ్యాదిసా మేదమశ్విభ్యాం నిర్మితం పురా॥ (వై-చిం.(ప్రమే: ౬.)

వృద్ధదారు బీజములు 30 పలములు, ఎర్రవాలుకపుచెక్క 300 పలములు, తెల్లవుప్పికెళ్లు 16 పలములు, నల్లవుప్పివేళ్లు 16 పలములు, చిత్రమూలము 16 పలములు, గాజువేళ్లు 16 పలములు, అగ్నిచేందాపువేళ్ళు 16 పలములు, వెపలివేళ్లు 16 పలములు, పూతికాంజాయాలము 16 పలములు పెన్నేరుగడ్డ 16 పలములు, తెలిమిరిచెక్క 16 పలములు, ఇట్టుల గ్రహించి, మెత్తగ నలగగొట్టి 240 ప్రస్థముల జలమునందు జేర్చి 60 ప్రస్థములు మిగులువరకుగాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 100 పలములు పాతబెల్లమును జేర్చి పాకము జేయవలెను. మరియు, నీ కషాయమునకు చెప్పబడిన ద్రవ్యములను ప్రత్యేకముగ 2 పలములచొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించవలెను. నల్లజీడిగింజలు 30 పలములు, ఘాంగచెక్క 8 పలములు, ఎర్రవాలుకపుచెక్క 4 పలములు, త్రికటుకములు (ప్రత్యేకముగ) 1 పలము, చండ్రచెక్క 1 పలము, సన్నరాష్ట్రము 1 పలము, చంగల్వకోష్టు 1 పలము, వాయువిడంగాలు 1 పలము, ఓమము 1 పలము, అడవియోమము 1 పలము, జాపత్రి 1 పలము, జాజికాయలు 1 పలము, ఏలకులు 1 పలము, నాగకేసరాలు 1 పలము, గంటుభారంగి 1 పలము, వెలిగారము 1 పలము, జటామాంసి 1 పలము, శుద్ధిజేసిన గంధకము 8 పలములు వీనినికూడ మెత్తగా చూర్ణించవలెను. ఈ చూర్ణము లన్నింటిని వస్త్రగాళితముజేసి పైపాత్రలో జేర్చి మందాగ్నిచే లేహ్యపాకముజేసి పాత్రను క్రిందికి దింపవలెను. అందు 25 పలములు నెయ్యిజేర్చి చల్లారబెట్టవలెను. పిమ్మట 2 తులములు రససిందూరచూర్ణమును, 50 పలములు తేనెనుజేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇట్టుల సిద్ధము జేయబడినట్టిది మహాఘరంగ్యాదిరసాయన మనబడును. దీనిని ప్రతిరోజున ఉదయము 1 తులము మోతాదు చొప్పునను, సాయంకాలము ½ తులము మోతాదు చొప్పునను ఒక మండలకాలము సేవించవలెను. ఇందువలన ప్రమేహవ్రణములు, ప్రమేహములు, భగందరము, కాస, శ్వాస, అరుచి, సర్వవ్రణములు ఇవ్వన్ని శమించును.

(177) వజ్రవల్లీ - నల్లేరు.

దీనిని గురించిన ప్రత్యేకయోగములు గానరావు.

178, పుట - మర్రిచెట్టు.

615 న్యగ్రోధాది లేహము

శ్లో॥ న్యగ్రోధోదుంబరాశ్వత్థప్లక్షాణాం త్వచమాహరేత్ ।
అహోరాత్రం జలే తస్మిన్ ఘృతం లేహాంభసా పచేత్ ॥
తదర్ధశర్కరాయుక్తం లేహయేత్ క్షౌద్రపాదికం ।
అధో వా యదివా చోర్ధ్వం యస్యాసృక్తం ప్రవర్తతే ॥

(వా-అతీసార.)

మర్రియూడలను, అత్తిచెట్టువేళ్ళను, రావిచెట్టువేళ్ళను సమభాగములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి ఈ మొత్తమునకు నాలుగురెట్లుండునట్లు శుద్ధజలమును గ్రహించి అందు వేసి యొక అహోరాత్రి మట్టునే యుంచవలెను. పిమ్మట వడియగట్టి అందు నాల్గవభాగము ఉండునట్లు ఘృతమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇది చల్లబడినపిమ్మట దీనికి అర్ధభాగ ముండునట్లు చక్కెరను, నాలవభాగ ముండునట్లు తేనెను అందు చేర్చి, కవ్వముచే మథించి లేహమువలె నుండునట్లు సిద్ధము జేయవలెను. ఇయ్యది న్యగ్రోధాదిలేహ మనబడును. దీనిని 1 తులము మోతాదు ప్రొద్దున సేవించిన రక్తాతిసారము, రక్తపిత్తమును శమించును.

616. న్యగ్రోధాది కషాయము

న్యగ్రోధాది గణద్రవ్యముల * ను సమాంశములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి కషాయవిధి ననుసరించి కషాయమును సిద్ధము జేయవలెను. దీనిని 1 పలము మోతాదు ప్రొద్దున సేవించిన ప్రమేహము, రక్తపిత్తము, దాహము, మేదోవృద్ధి, యోనిదోషము శమించును. మలనిరోధమగును. భగ్నసంధాన మగును. వ్రణరోపణమగును.

---

* న్యగ్రోధాదిగణము—ఔషధవిజ్ఞానమున (ఆయుర్వేద పరిభాష) 4 వ అధ్యాయమునందలి సుశ్రుతోక్తగణములను జూడవలెను.

617. న్యగ్రోధాది ఘృతము

శ్లో॥ న్యగ్రోధాశ్వత్థ పార్థా మృతవృష కటుకా ప్లక్ష జంబూ ప్రియాలాః।
శ్యోనాకోదుంబరాఖ్యా మధుకతరుబలా వేతసం కేందు నీపౌ॥
రోహీతం పీతసాలం విధివిహితమ్మృతం సర్వమేషాం తరూణాం।
ప్రత్యేకం వల్కలం తద్యుగపలమఖిలం క్షోదయిత్వా భిషగ్భిః॥
క్వాథం ద్రోణాంభసా తత్ దృఢవిమలకటాహేऽపి పాదావశేషః
సర్పిః ప్రస్థం తు పాచ్యం పచనకుశలినా మందమందానలేన॥
ప్రస్థం ధాత్రీరసానాం విధివిహితజలప్రస్థమేకం చ శాలేః।
దత్వా తస్మిన్ తు కల్కం మధుకమపి తథా పుష్పఖర్జూరదార్వ్యౌ॥
జీవన్తీ కాశ్మరీణాం ఫలమపియుగళం క్షీరకాకోళీయుగ్మం॥
రక్తాఖ్యం చందనం యత్తగరమమలం చాంజనం శారిబా చ।
న్యగ్రోధాద్యం ఘృతం హ్యేతత్ దేహం ప్రాప్యామృతాయతే।
దుస్తరం ప్రదరం హన్తి నీలం రక్తం సితాసితం॥
... ... (భై-ర-ప్రదర.)

మఱ్ఱిపట్ట, రావిపట్ట, మేడిపట్ట, తిప్పతీగె, అడ్డసరపువేళ్లు, కటుకరోహిణి, జువ్విపట్ట, నేరేడుపట్ట, చారవృక్షపుపట్ట, పెద్దమ్రానుచెక్క, అత్తిపట్ట, అతిమధురము, చిట్టాముట్టి, ప్రబ్బలిపట్ట, విషముష్టిచెక్క, కడిమిపట్ట, ములుమోదుగపట్ట, సర్జవృక్షపుచెక్క వీనిని ప్రత్యేకముగ 2 పలములు చొప్పున గ్రహించి, మెత్తగ నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయము నందు 1 ప్రస్థము ఘృతమును, 1 ప్రస్థము ఉసిరికపండ్లరసమును, 1 ప్రస్థము శాలిధాన్యకషాయమును, అతిమధురము, ఇప్పపువ్వు, ఖర్జూరపుకాయలు, మ్రానుపసపు, జీవన్తి, పెగ్గుమ్మిడిపండ్లు, కాకోళి, క్షీరకాకోళి, ఎఱ్ఱచందనము, మంచిగంధము, రసాంజనము, సుగంధిపాల వీనిని ప్రత్యేకముగ ½ తులములు చొప్పున గ్రహించి, మెత్తగ దంచి సిద్ధము జేసిన కల్కమునుజేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయుబడినట్టిది న్యగ్రోధాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన నానావర్ణప్రదరము, యోనిశూల, కుక్షిశూల, వస్తిశూల,

అంగదాహము, యోనిదాహము, దృష్టిమాంద్యము, అశ్రుపాతము, తిమిరము, ఆధ్మానము, ఆనాహము, శూల, అమ్లపిత్తము, ఇయ్యవి శమించును. దృష్టి ప్రసాదనమగును. బలము, వర్ణము, జాఠరాగ్ని ఇవి వృద్ధిపొందును.

618. న్యగ్రోధాది చూర్ణము

శ్లో॥ న్యగ్రోధోదుంబరాశ్వత్థప్లక్షశాకాగ్నిమంథాః సమం।
ఆమ్రః కపిత్థో జంబూశ్చ ప్రియాలః కకుభో ధవః॥
మధూకం మధుకం లోధ్రం వరుణః పారిభద్రకః।
పలాశో మేషశృంగీ చ దన్తీ చిత్రక మాఢకీ॥
కరంజ త్రిఫలా శక్రం భల్లాతకఫలాని చ।
ఏతాని సమభాగాని సూక్ష్మచూర్ణాని కారయేత్॥
న్యగ్రోధాద్యమిదం చూర్ణం మధునా సహ లేహయేత్।
ఫలత్రయరసం చాను పిబేన్మూత్రం విశుధ్యతి॥
అనేన వింశతిర్మేహా మూత్రకృచ్ఛ్రాణి యాని చ।
ప్రశమం యాన్తి యోగేన పిటకాశ్చ న జాయతే॥
(గ-ని-ప్రమేహ.)

మఱ్ఱిపట్ట, అత్తిపట్ట, రావిపట్ట, పెద్దమానుచెక్క, రేలపట్ట, మామిడిచెక్క, వెలగచెక్క, నేరేడుచెక్క, చారవృక్షపుచెక్క, మద్దిచెక్క, ధవ వృక్షపుచెక్క, ఇప్పచెక్క, అతిమధురము, లొద్దుగపట్ట, ఉలిమిరిపట్ట, బాడిదచెక్క, మోదుగచెక్క, దుష్టపుతీగె, నాగదన్తీమూలము, చిత్రమూలము, కందివేరు, గానుగవేరు, త్రిఫలములు, కొడిశపాలవిత్తులు, నల్లజీడిగింజలు వీనిని సమభాగములుగ గ్రహించి, మెత్తగ చూర్ణించి వస్త్రగాలితము జేయవలెను. ఇయ్యది న్యగ్రోధాదిచూర్ణ మనబడును. దీనిని ½ తులము మోతాదు చొప్పున త్రిఫలాకషాయముతో సేవించిన ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, ప్రమేహపిటిక ఇయ్యవి శమించును. మూత్రమును శోధించును.

619. వటప్రరోహాది క్వాథము

శ్లో॥ వటప్రరోహాః కేశాంబు మహానీలీ జయా నిశా।
శుంఠీ విభీతకఫలం క్వాథో వాతజ్వరాపహః॥ (వై-చిం-జ్వ.)

మరిచ్చియాకులు, కురువేరు, నీలివేళ్లు, నెల్లివేళ్లు, పసపు, శుంఠి, తానికాయలు వీనిని సమాంశములుగ గ్రహించి, నలియగొట్టి కషాయవిధి ననుసరించి కషాయమును పాకము జేయవలెను. దీనిని 1 పలము మోతాదు చొప్పున సేవించిన వాతజ్వరము శమించును

(179) వరుణః - ఉలిమిరిచెట్టు.

620. వరుణాది ఘృతము

శ్లో॥ వరుణాదిస్సమీరఘ్నో వేలా హరేణుకా।
గుగ్గులుర్మరిచం కుష్ఠం చిత్రకః సురాహ్వయః ।
తైః కల్కైస్తైః కృతాం వాతమూషకాదిగణేన చ ।
భినత్తి కఫజామాశు సాధితం ఘృతమశ్మరీం॥ (వా-మూత్రకృచ్ఛ్రయు.)

వరుణాదిగణద్రవ్యములు, వాతహరములగు వీరతరాదిగణద్రవ్యములు, విదార్యాదిగణద్రవ్యములు, * ఏలకులు, రేణుకలు, గుగ్గిలము, మిరియాలు, చంగల్వకోష్ఠు, చిత్రమూలము, దేవదారు, ఊషకాదిగణద్రవ్యములు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగ నలియగొట్టి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట దీనితో 3 ప్రస్థముల ఘృతమును, 12 ప్రస్థముల జలమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది వరుణాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన అశ్మరి శమించును.

621. వరుణాది తైలము

శ్లో॥ వరుణార్కకపిత్థామ్రజంబూపల్లవసాధితం।
పూతికర్ణాపహం తైలం ....॥ (భై-ర-కర్ణరోగ.)

ఉలిమిరిచెట్టు, జిల్లేడు, వెలగచెట్టు, మామిడిచెట్టు, నేరేడుచెట్టు వీనిచిగుళ్లను సమభాగములుగ గ్రహించి, కల్కమును సిద్ధముజేసి, దీనితో తైల పరిభాషానుసారముగ తిలతైలమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. దీనితో కర్ణపూరణము జేసిన పూతికర్ణము శమించును.

---

* వరుణాదిగణము, వీరతరాదిగణము, విదార్యాదిగణము, ఊషకాదిగణము—ఔషధవిజ్ఞానమున (ఆయుర్వేదపరిభాష) 5 వ యధ్యాయమున చెప్పబడిన వాగ్భటోక్తగణములను జూడనగును.

(180) వంశః – వెదురుచెట్టు.

622. వంశపత్రాదివర్తి

శ్లో॥ వంశత్వగార్ద్రాణి ఉశీరమలకం కపిత్థం కటుత్రికం హైమవతీ సకుష్ఠా।
కరంజబీజం తగరం శిరీషపుష్పం చ గోపిత్తయుతం నిహన్తి।
విషాణిలూతోందురు పన్నగానాం..............॥ (సు-కల్ప-అ-5.)

పచ్చివెదురుపైపంచుత్వక్కు, ఉశీరికపప్పు, వెలగాకులు, త్రికటుక ములు, వస, చంగల్వకోష్ఠు, గానుగవిత్తులు, గ్రంథితగరము, దిరిశెనపువ్వు లనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగ చూర్ణించవలెను. పిమ్మట నీ చూర్ణ మును గోపిత్తముతో చక్కగా మర్దించి చిన్న చిన్న వర్తులుగా జేసి ఛాయా శుష్కము జేయవలెను ఇటుల సిద్ధము జేయబడినట్టిది వంశపత్రాదివర్తి యన బడును. దీనిని నీళ్ళతో నరుగదీసి నేత్రములలో కంజనము వేసిన, పైన లేపనము జేసినను లూత, ఎలుక, పాము, ఇత్యాదులు వీని విషవికారములెల్ల శమిం చును. నాభికి లేపనము జేసిన మలబంధము, మూత్రసంగము, వాతసంగము, గర్భసంగము ఇయ్యవి శమించును. నేత్రములకంజనము వేసిన కాచము, అర్మ, వర్త్మరోగము మున్నగు నేత్రరోగములు శమించును.

623. వేణుపత్రాది కషాయము

శ్లో॥ వేణుపత్రోశీరముస్తాః కేశిదాడిమవాలుకం।
క్వాథో నాగరమిశ్రస్తు రక్తపిత్తనిబర్హణః॥ (బ-రా-పిత్తరోగ.)

వెదురాకు, వట్టివేరు, తుంగముస్తలు, కుసుమకేసరు, దానిమ్మబెరడు, కురువేరుబుడము, శుంఠి, వీనిని సమాంశములుగ గ్రహించి, నలియగొట్టి కషాయ విధి ననుసరించి సిద్ధము జేసిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన రక్తపిత్తము శమించును.

(181) వాకుచీ – బావంచాలు.

623 అవల్గుజాదివర్తి

శ్లో॥ అవల్గుజం బీజమగ్ర్యం సదీజం కాకాహ్వనోదుంబరీయా చ లాక్షా।
లోహం చూర్ణం మాగధీతార్క్ష్యశైలం తుల్యాః కార్యాః
కృష్ణవర్ణాస్తిలాశ్చ





వర్తిం కృత్వా తాం గవాం పిత్తపిష్టాం లేపః కార్యః।
శ్విత్రిణాం శ్విత్రహారీ॥ (సు-కుష్ఠ.)

ప్రశస్తమగు బావంచాలు, స్వర్ణమాక్షికము, బ్రహ్మమేడికాయలు, లక్క, లోహచూర్ణము, పిప్పళ్ళు, రసాంజనము వీనిని సమాంశముగ గ్రహించి; వీని మొత్తమునకు సమముగా నుండునట్లు నల్లనువ్వులను గూడ గ్రహించి వీని నన్నింటిని మెత్తగ చూర్ణించవలెను. పిమ్మట నీ చూర్ణమును గోపిత్తముతో చక్కగా నూరి వర్తిగాజేసి యారబెట్టవలెను. ఇయ్యది అవల్గుజాదివర్తి యనబడును. దీనిని జలముతో నరుగదీసి లేపనము జేసిన శ్విత్రకుష్ఠము శమించును.

624. వాకుచ్యాది చూర్ణము

శ్లో॥ శశాంకలేఖా సవిడంగసారా సపిప్పలీకా సహుతాశమూలా।
సాయోమలా సామలకా సతైలా కుష్ఠాని కృచ్ఛ్రాణి నిహన్తి లీఢా॥
(వా-కుష్ఠ.)

బావంచాలు, విడంగమూలము, పిప్పళ్లు, చిత్రమూలము, మండూరము, ఉసిరికపప్పు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. దీనిని పావుతులము మోతాదు చొప్పున తిలతైలముతో జేర్చి సేవించిన కుష్ఠవ్యాధి శమించును.

625. వాకుచ్యాది లేపము

శ్లో॥ కుడవో వాకుచీబీజాత్ హరితాలపలాన్వితః।
గవాం మూత్రేణ సంపిష్య లేపనాత్ శ్విత్రనాశనం॥ (భై-ర-కుష్ఠ.)

బావంచాలు 4 పలములు, తాళకము 1 పలము వీనిని మెత్తగా చూర్ణించి గోమూత్రముతో చక్కగా మర్దించి ముద్దజేయవలెను. దీనిని లేపనము జేసిన శ్విత్రకుష్ఠము శమించును.

626. సోమరాజీ తైలము

శ్లో॥ సోమరాజీ హరిద్రే ద్వే సర్షపాః కుష్ఠమేవ చ॥
కరంజైడగజబీజం పత్రాణ్యారగ్వధస్య చ ॥
విపచేత్సార్షపం తైలం నాడీదుష్టవ్రణాపహం ॥
అనేనాశు ప్రశామ్యంతి కుష్ఠాన్యష్టాదశైవ తు ॥
... ... (భై-ర-కుష్ఠ.)

బావంచాలు, పసుపు, మానిపసుపు, తెల్లావాలు, చంగల్వకోష్ఠు, గానుగవిత్తులు, తగిరిశవిత్తులు, రేలాకులు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కమును సిద్ధము చేయవలెను. పిమ్మట ఈ కల్కముతో 1 ప్రస్థము ఆవనూనెను, 4 ప్రస్థములు జలమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టిది సోమరాజీతైల మనబడును. దీనిని అభ్యంగము జేసిన నాడీవ్రణము, దుష్టవ్రణము, కుష్ఠములు, నీలిక, పిటికలు, వ్యంగము, వాతరక్తము, కండూ, కచ్ఛువు, దద్రువు, పామ (గజ్జి) ఇయ్యవి శమించును.

627. బృహత్సోమరాజీ తైలము

శ్లో॥ సోమరాజీ తులాక్వాథే తథా దద్రుహనస్య చ ।
గోమూత్రస్య తథా ప్రస్థే కల్కం దత్వా విచక్షణః ॥
విపచేత్కార్షికైర్భాగైః ప్రస్థం తైలం తు సార్షపం।
చిత్రకం లాంగలాఖ్యా చ నాగరం కుష్ఠమేవచ ॥
హరిద్రా రక్తమాలం చ హరితాలం మనశ్శిలా ।
ఆస్ఫోతార్కకరవీరం సప్తపర్ణం చ గోమయం ॥
ఖదిరో నింబపత్రం చ మరిచం కాసమర్దకం ।
ఏతాని శ్లక్ష్ణపిష్టాని కల్కం దత్వా విచక్షణః ॥
హంతి సర్వాణి కుష్ఠాని క్రిమిదుష్టవ్రణాని చ ।
... ... (భై-ర-కుష్ఠ

బావంచాలు 100 పలములు గ్రహించి మెత్తగా నలి కొట్టి 16 తూముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులునట్టు గాచి వడియగట్టి

[illegible] కషాయమును కూడ సిద్ధము చేయవలెను. [illegible] 4 పడిగములు గోమూత్రమును, 1 పడిగము [illegible] చిత్రమూలము, [illegible] శుంఠి, [illegible] పసుపు, [illegible] మానుపసుపు, [illegible] ఎండిన గోమయము, [illegible] ప్రత్యేకము 1 తులము [illegible] సిద్ధము చేసిన కల్కమును కూడ [illegible] పాత్రలో పెట్టి [illegible] చేయవలెను. ఇటుల సిద్ధము చేయబడిన తైలము బృహత్ [illegible] తైల మనబడును. దీనిని అభ్యంగము చేసిన కుష్ఠము, క్రిమి, దుష్టవ్రణము, కిటిభము, వ్రణము, గాత్రవైవర్ణ్యము, పామ, [illegible], సిధ్మము మొదలగు త్వగ్రోగములెల్ల శమించును.

628 చంద్రప్రభావటి

శ్లో॥ చంద్రప్రభా వచా ముస్తా భూనింబామృత దారుకః।
హరిద్రాతివిషా దార్వీ పిప్పలీమూల చిత్రకాః॥
త్రివృద్దంతీ పత్రకం చ త్వగేలా వంశలోచనా।
ప్రత్యేకం శాణమాత్రాణి కుర్యాదేతాని బుద్ధిమాన్॥
ధాన్యకం త్రిఫలా చవ్యం విడంగం గజపిప్పలీ।
సువర్ణమాక్షికం వ్యోషం ద్వౌ క్షారౌ లవణత్రయం॥
ఏతాని శాణమాత్రాణి సంగృహ్ణీయాత్ పృథక్ పృథక్।
ద్వికర్షం హతలోహం స్యాచ్చతుష్కర్షా సితా భవేత్॥
శిలాజత్వష్టకర్షం స్యాదష్టౌ కర్షాశ్చ గుగ్గులోః।
విధినా యోజితైరేతైః కర్తవ్యా గుటికా శుభా॥
చంద్రప్రభేతి విఖ్యాతా సర్వరోగప్రణాశినీ
నిహన్తి వింశతిం మేహాన్ కృచ్ఛ్రాణ్యష్టవిధం తథా॥
... ... (శా.-ప్రమేహ.)

బావంచాలు, వస, తుంగముస్తలు, నేలవేము, దేవదారు, పసుపు, అతివస, మానుపసుపు, మోడి, చిత్రమూలము, తెగడవేరు, నాగదంతీమూలము, పత్రి, లవంగపట్ట, ఏలకులు, వెదురుప్పు, ధనియాలు, త్రిఫలములు

(ప్రత్యేకముగ) 1 తులము, వస్యకు, వాయువిడంగాలు, గజపిప్పలి, స్వర్ణమాక్షికభస్మ, త్రికటుకములు (ప్రత్యేకముగ) 1 తులము, సర్జక్షారము, యవక్షారము, బిడాలవణము, సైంధవలవణము, సౌవర్చలవణము, ఇవన్నియు ఒక్కొక్కటి ఒక్కొక తులము చొప్పున, లోహభస్మ 2 తులములు, చక్కెర 4 తులములు, గోమూత్రశిలాజతు 8 తులములు, శోధితగుగ్గులు 8 తులములు ఇటుల గ్రహించి ఇందలి భస్మలను, గుగ్గులును, చక్కెరను విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేయవలెను. పిమ్మట చక్కెరను ప్రత్యేకముగా చూర్ణించి, ఈ చూర్ణమును, పైద్రవ్యములచూర్ణమును, భస్మలను, గుగ్గులును ఖల్వములో జేర్చి హంసోదకముతో 3 దినములు చక్కగా మర్దించి 5 యవల పరిమితిని మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినటిది చంద్రప్రభావటి యనబడును. దీనిని ఒక్కొక్క మాత్రనే సేవించవలెను. ఇందువలన ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, అశ్మరి, అంత్రవృద్ధి, పాండు, కామిల, హలీమకము, కాస, శ్వాస, కుష్ఠము, అగ్నిమాంద్యము, అరోచకము ఇయ్యవి శమించును. మరియు నిద్యావి మిగుల రసాయనము, బల్యము, వృష్యముఅగును.

629. వాకుచ్యాది చూర్ణము

శ్లో॥ శతకోగాలితంమూత్రం భావయేత్తేన వాకుచీం।
ఫలద్వయం శారిబా చ తథా కృష్ణతిలాన్వితం॥
కైడర్యం శంఖపుష్పీ చ సమభాగం విచూర్ణయేత్,
ఉష్ణోదకేపి చేచ్చూర్ణం మలబద్ధం వినాశయేత్॥(బ-రా-వాతరోగ)

బావంచాలు 2 పలములు, సుగంధిపాల 2 పలములు, నల్లనువ్వులు 2 పలములు, పెద్దమ్రానుచెక్క 2 పలములు, దింతెన వేరు 2 పలములు, ఇటుల గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేయవలెను. పిమ్మట నూఱుమార్లు వడియగట్టిన గోమూత్రముతో పైచూర్ణమును భావనజేసి యెండబెట్టి తిరిగి చూర్ణించవలెను. దీనిని ½ తులము మోతాదు చొప్పున ఉష్ణోదకముతో సేవించిన మలబంధము శమించును.

(182) వారాహీకందః - వారాహీకందము.

దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(183) వాస్తూకం - చక్రవర్తికూర.
దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(184) విడంగము - వాయువిడంగములు.

630. విడంగావలేహము

గ॥ విడంగ తండులచూర్ణానామాఢకం ఆఢకం పిప్పలీతండులానాం అధ్యర్ధాఢకం సితోపలాయాః సర్పిస్తైలమధ్వాఢకైః షడ్భిరేకీకృతం స్వనే భాజనస్థం ప్రావృషి భస్మరాశావితి స్థాప్యం సమానం పూర్వేణ యోగవచా ॥
(చ-రసాయన.)

వాయువిడంగముల చూర్ణము 4 ప్రస్థములు, పిప్పలీతండులముల చూర్ణము 4 ప్రస్థములు, కలకండచూర్ణము 6 ప్రస్థములు, ఘృతము 8 ప్రస్థములు, తైలము 8 ప్రస్థములు, తేనె 8 ప్రస్థములు ఇటుల గ్రహించి వీని నొక భాండమునందుజేర్చి బాగుగా లేహ్యమువలె కలియగలిపి పైన దృఢముగా మూసి, ప్రావృట్కాలమున తత్కాలాంతమువరకు భస్మరాశియందు [illegible]యుంచవలెను. పిమ్మట నీ లేహ్యమును వేరొక పాత్రిలోనికి గ్రహించి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది విడంగావలేహ మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవింపవలెను. ఇందువలన జరామృత్యువులు జయింపబడి దీర్ఘకాలము జీవించగలుగును.

631. విడంగసారాది లేహము (మాణిభద్రగుడము)

శ్లో॥ విడంగసారామలకాభయానాం పలత్రయం త్రిణి పలాని కుంభాత్ ।
గుడస్య చ ద్వాదశమాసమేవ జితాత్మనాం హన్త్యుపయుజ్యమానః ॥
కుష్ఠం శ్విత్రం శ్వాసకాసోదరార్శో.................
..........భిక్షోః ప్రోక్తో మాణిభద్రః కిలేమం ॥ (వా.కు.)

వాయువిడంగాలచూర్ణము 1 పలము, ఉసిరికాయల చూర్ణము 1 పలము, కరక్కాయల చూర్ణము 1 పలము, త్రివృచ్చూర్ణము 3 పలములు, బెల్లము 12ప. ఇటుల గ్రహించి, బెల్లమును ముందుగా లేహ్యపాకము జేసి అందు పై చూర్ణములను గలిపి, వేరొక పాత్రిలోనికి గ్రహించి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయ

బడినట్టిది విడంగసారామృతలేహము లేక, మాణిభద్రగుడము అని చెప్పబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున 1 మాసము సేవింపవలెను. ఇందువలన కుష్ఠరోగము, శ్విత్రము, శ్వాస, కాస, ఉదరము, అర్శస్సు, ప్రమేహము, ప్లీహవృద్ధి, గ్రంధి, క్రిమి, గుల్మము మున్నగు వ్యాధులు శమించును.

632. విడంగాద్య తైలము

శ్లో॥ తులామానం విడంగస్య సోమవల్క్యాః పలం శతం।
జలద్రోణే విపక్తవ్యం చతుర్భాగావశేషితం॥
ఏతత్క్వాథే పచేత్తైలం ద్వాత్రింశత్పలమానకం।
విడంగో వారుణీ వహ్నిః లాంగలీ చ ప్రసారిణీ॥
దాసీ కురంటకశ్చైవ కట్ఫలత్ర్యూషణం వరా।
రాస్నా చైరండమూలం చ ప్రత్యేకం శుక్తిసమ్మితం॥
కల్కం దీయతే తత్ర శనైర్మృద్వగ్నినా పచేత్॥
కోఠకండూజ్వరానాహ......................
.........విడంగాద్యమిదం తైలం నాశయేన్నాత్ర సంశయః॥
(భై-ర-క్రిమిరోగ)

వాయువిడంగములు 100 పలములు, బావంచాలు 100 పలములు, వీనిని మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందువేసి, 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమున 32 పలములు తిలతైలమును, వాయువిడంగములు, చేదుపుచ్చకాయలు, చిత్రమూలము, పొత్తిదుంప, గొంతెమగోరు, మందారపువ్వు, గోరింటపువ్వు, కాయఫలచెక్క, త్రికటుకములు, త్రిఫలములు, సన్నరాష్ట్రము, ఆముదపువేరు వీనిని ప్రత్యేకముగ 2 తులముల చొప్పున గ్రహించి, మెత్తగా దంచి, పిష్టముజేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇట్టుల సిద్ధము జేయబడినట్టిది విడంగాద్య తైల మనబడును. దీనిని అభ్యంగముజేసిన క్రిములు, కోఠములు, కండు, జ్వరము, ఆనాహము, హృల్లాసము, అరుచి, పీనసము, గ్రహణి, పాండు, మూర్ఛ యియ్యవి శమించును.

633. విడంగఘృతము

శ్లో॥ త్రిఫలాయాః త్రయః ప్రస్థాః విడంగప్రస్థ ఏవ చ।
దీపనం దశమూలం చ లంభితః సముపాహరేత్॥

పాదశేషే జలద్రోణే శృతే సర్పిర్విపాచయేత్ ।
ప్రస్థోన్మితం సింధుయుతం తత్పరం క్రిమినాశనం ॥
(భై-ర-క్రిమిరోగ.)

త్రిఫలములు 3 ప్రస్థములు, వాయువిడంగాలు 1 ప్రస్థము, పంచకోలములు 1 ప్రస్థము, దశమూలములు 1 ప్రస్థము, ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమున 1 ప్రస్థము ఘృతమును, 1 ప్రస్థము సైంధవలవణచూర్ణమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇయ్యది విడంగఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున చక్కెరతో జేర్చి సేవించిన క్రిమిరోగము శమించును.

634. విడంగారిష్టము

శ్లో॥ విడంగం గ్రంథికం రాస్నా కుటజత్వక్ ఫలానిచ ।
పాఠైలవాలుకం ధాత్రీ భాగాన్ పంచపలాన్ పృథక్ ॥
అష్టద్రోణే ఽంభసః పక్త్వా కుర్యాత్ ద్రోణావశేషితం ।
పూతే శీతే క్షిపేత్తత్ర క్షౌద్రం పలశతత్రయం ॥
ధాతక్యా వింశతిపలం త్రిజాతం ద్విపలం తథా ।
ప్రియంగు కాంచనారాణాం సలోధ్రాణాం పలం పలం ॥
వ్యోషస్య చ పలాన్యష్టౌ చూర్ణం కృత్వా ప్రదాపయేత్ ।
ఘృతభాండే వినిక్షిప్య మాసమేకం విధారయేత్ ॥
తతః పిబేత్ యథాగ్నిం తు జయేద్విద్రధి ముత్తమం ।
ఊరుస్తంభాశ్మరీమేహాన్ ప్రత్యష్ఠీలాం భగందరాన్ ॥
గండమాలాం హనుస్తంభం విడంగారిష్ట సంజ్ఞకః ॥
(భై-ర-వ్రణరోగ.)

వాయువిడంగములు, మోడి, సన్నరాష్ట్రము, కొడిశపాలపట్ట, కొడిశపాలగింజలు, చిరుబొద్ది, కూతురుబుడమ, ఉసిరికపప్పు వీనిని ప్రత్యేకముగ 5 పలములు చొప్పున గ్రహించి మెత్తగా నలియగొట్టి 128 ప్రస్థములజలము నందువేసి 16 ప్రస్థములు మిగులువరకు గాచవలెను. పిమ్మట నీ కషాయము నొక భాండములోనికి వడియగట్టి అది చల్లబడిన పిమ్మట నందు 300 పలములు

చేసెను. 20 పలములు ఆరెవపుప్పొడి, త్రిజాతకములు 2 పలములు, పొంగఖార పుప్పొడి 1 పలము, కొండమామిడిపట్ట 1 పలము, లొద్దుగపట్ట 1 పలము, త్రికటుకములు 8 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా దంచి, ఈ చూర్ణమును జేర్చి బాగుగా కలియగలిపి అరిష్టవిధానమున బంధించి యొక నూర దినములనే యుంచవలెను. పిమ్మట వేరొక పాత్రిలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినదిది విడంగారిష్ట మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన వాతవ్యాధి, ఊరుస్తంభము, అశ్మరి, ప్రమేహము, ప్రత్యష్ఠీల, భగందరము, గండమాల, హనుస్తంభము ఇత్యాది శమించును.

౬౩౫. విడంగాది తైలము

శ్లో॥ విడంగమరిచార్కేషు నాగరే చిత్రకే తథా।
భద్రదార్వేల కాహ్వే చ సర్వేషు లవణేషు చ॥
తైలం పక్వం పిబేద్వాపి శ్లీపదానాం నివృత్తయే॥ (భై-ర-శ్లీపద.)

వాయువిడంగములు, మిరియాలు, జిల్లేడుచేరు, శొంఠి, చిత్రమూలము, దేవదారు, ఏలకులు, బిడాలవణము, సైంధవలవణము, సౌవర్చలవణము, కాచలవణము, సాముద్రలవణము ఇవనిని ప్రత్యేకముగా ½ పలము చొప్పున గ్రహించి మెత్తగా దంచి కల్కముచేసి సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కముతో 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు జలమును జేర్చి [illegible]గ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడి[illegible] గాది తైల మనబడును. దీనిని పానమభ్యంగ రూపమున [illegible] శ్లీపదము శమించును.

౬౩౬. విడంగాది లోహము

శ్లో॥ వజ్రిమాండ్వాదిలోహానాం గ్రాహ్యం పంచపలం శుభం।
మార్దం మృతాభ్రకస్యాపి లోహాగం పారదం తథా॥
త్రిగుణా త్రిఫలా గ్రాహ్యా లోహాద్భాగాత్ షోడశైర్జలైః।
పక్త్వాష్టభాగశేషం తు గ్రాహ్యం క్వాథజలం తతః॥
తేన లోహాభ్రమూర్ణం చ పునః పాచ్యం సమం ఘృతం।
శతావర్యా రసం చైవ క్షీరం చ ద్విగుణం రసాత్॥

లోహమయ్యా పచేద్ద్రవ్యైః పాత్రే చాయసి తామ్రకే।
పచేత్పాక విధిజ్ఞస్తు వహ్నినా మృదునా శనైః॥
సిద్ధే చ ప్రక్షిపేదేతాన్ విడంగాది యథోచితాన్।
విడంగం నాగరం ధాన్యం గుడూచీ పత్రజీరకం॥
ఏలాబీజం మరిచం పిప్పలీ హస్తిపిప్పలీ।
త్రివృతా త్రిఫలావన్తి [illegible] చైరంషకం తథా॥
చవికా గ్రంధికం చిత్రం ముస్తకం వృద్ధదారకం।
సర్వేషాం చూర్ణమేతేషాం లోహాభ్రకసమం భవేత్॥
ఆమవాత గజేంద్రస్య కేసరీ విధినిర్మితః।
అనూవాతం చ శోథం చాప్యగ్నిమాంద్యం హలీమకం॥

(భై. ర. ఆమవాత)

లోహభస్మ 5 పలములు, అభ్రకభస్మ $2\frac{1}{2}$ పలములు, శోధితపారదము $2\frac{1}{2}$ పలములు, త్రిఫలములు 22 పలములు ఇట్టుల గ్రహించి, తొలుత లోహాభ్రపారదములను జక్కగా కలియనూరి యుంచవలెను. పిమ్మట త్రిఫలములను నలియగొట్టి 22 ప్రస్థముల జలమునందు జేర్చి 2 ప్రస్థముల 12 పలముల జలము మిగులువరకు గాచి వడియగట్టవలెను. ఈ కషాయము నొక రాగి పాత్రయందు బోసి అందు లోహాదులను జేర్చవలెను. మరియు నందు $1\frac{1}{2}$ పలముల ఘృతమును, $7\frac{1}{2}$ పలములు పిల్లితేగలరసమును, 15 పలములు పాలను జేర్చి మందాగ్నిచే రసక్రియగా లోహపాత్రతో కలుపుచు పాకము జేయవలెను. పాక[illegible]ము దెలిసికొని అందు, వాయువిడంగములు, శొంఠి, ధని[illegible] జీలకర్ర, మోదుగమాడలు, మిరియాలు, పిప్పళ్లు, [illegible] వేరు, త్రిఫలములు, నాగదంతిమూలము, ఏలకులు, [illegible] వ్యము, మోడి, చిత్రమూలము, తుంగముస్తెలు, వృద్ధదారుబీజములు వీనిని ప్రత్యేకముగ $1\frac{1}{2}$ తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితముజేసి ఈ చూర్ణము జేర్చి బాగుగా కలియగలిపి పాత్రను క్రిందికి దింపవలెను. ఇది చల్లబడిన పిమ్మట మెత్తగా చూర్ణించి భద్రపరచవలెను. ఇట్టుల సిద్ధము జేయబడినట్టిది విడంగాదిలోహ మనబడును. దీనిని 5 మొదలు 10 యవలవరకు మోతాదు చొప్పున తేనెతో సేవించిన ఆమవాతము, శోథ, అగ్నిమాంద్యము, హలీమకము ఇత్యాదివి శమించును. ఇయ్యది ఆమవాతమునకు మిక్కిలి శ్రేష్ఠమైనది.

637. విడంగాది గుటిక

శ్లో॥ విడంగభల్లాతక వాకుచీనాం స్యాద్గ్రంథికానాగరహరీతకీనాం।
పలాంగలీకృష్ణ తిలోపమానాం గుడేన పిండీ వినిహన్తి కుష్ఠం॥
(గ-ని-కుష్ఠ.)

వాయువిడంగములు, నల్లజీడిగింజలు, బావంచాలు, చిత్రమూలము, నేలతాడిగడ్డలు, పొత్తిదుంప, నల్లనువ్వులు, నాగదంతీమూలము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణమునకు సమముగ బెల్లమును గ్రహించి ఈ రెంటిని గలిపి మెత్తగా మర్దించి, 5 యవల పరిమితి గుటికలు జేయవలెను. ఇయ్యది విడంగాదిగుటిక యనబడును. దీనిని ఒక్కొక్క గుటిక చొప్పున సేవించిన కుష్ఠరోగము శమించును.

638. విడంగాది చూర్ణము

శ్లో॥ విడంగం నాగరం రాస్నా పిప్పలీహింగు సైంధవం।
భార్గీ క్షారశ్చ తచ్చూర్ణం పిబేద్వా ఘృతమాత్రయా॥
సకఫే ఽనిలజే కాసే శ్వాసహిధ్మా హతాగ్నిషు॥ (వా-కాస.)

వాయువిడంగములు, శుంఠి, సన్నరాష్ట్రము, పిప్పళ్లు, [illegible] ఇంగువ, సైంధవలవణము, గంటుభారంగి, యవక్షారము వీనిని సమాంశ[illegible] గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఈ చూర్ణము $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున సేవించిన కఫానుబంధముగల వాతకాసము శ్వాస, హిధ్మ, అగ్నిమాంద్యము ఇయ్యవి శమించును.

(185) విదారీ - నేలగుమ్ముడు.

639. విదార్యాది వృష్యగుటిక

శ్లో॥ ఘృతపాత్రం శతగుణే విదారీస్వరసే పచేత్।
సిద్ధం పునః శతగుణే గవ్యే పయసి సాధయేత్॥
శర్కరాయాస్తుగాక్షీర్యాః క్షౌద్రస్యేక్షురసస్య చ।

పిప్పల్యాః సా జటాయాశ్చ భాగైః పాదాంశికైర్యుతం ॥
గులికాః కారయేద్వైద్యో యథాస్థూల ముదుంబరం ।
తాసాం ప్రయోగాత్ పురుషః కులింగ ఇవ హృష్యతి ॥
(చ-వాజీకరణ

ఘృతము 4 ప్రస్థములను గ్రహించి 400 ప్రస్థముల నేలగుమ్మడి స్వరసముతో జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. పిమ్మట నీ ఘృతమును, 400 ప్రస్థముల ఆవుపాలను, 1 ప్రస్థము చక్కెరను, 1 ప్రస్థము తేనె, ...వారగమును, 1 ప్రస్థము నీరుగొబ్బివిత్తుల చూర్ణమును, 1 ప్రస్థము పిప్పలీ చూర్ణమును, 1 ప్రస్థము పెద్దదూలగొండివిత్తుల చూర్ణమును ఒకటిగా కలిపి మందాగ్నిచే గట్టిపడువరకు పాకము జేయవలెను. పాకము కొంచెము చల్లబడు సమయమున అత్తికాయ ప్రమాణమున గుటికలుగా జేసి యారబెట్టవలెను. పిమ్మట నీ గుటికలను 1 ప్రస్థము నేతిలో వేసి యారబెట్టవలెను. ఇవ్వి వృష్యగుటిక యనబడును దీనిని ఒక్కొక్కటిగా సేవించిన మిక్కిలి వృష్యమగును

640 విదార్యాది క్వాథము

(వా-సు.అ.15)

విదార్యాదిగణమున * చెప్పబడిన ద్రవ్యములను సమాంశములుగ ..., మెత్తగా నలిచి గొట్టి కషాయవిధి ననుసరించి, సిద్ధము జేయబడిన ...కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన హృద్యము, బృంహణీయము, ... అగును. వాతపిత్తములు, శోష, గుల్మము, అంగమర్దము, ఊర్ధ్వశ్వాస, ... కాసవ్యాధి శమించును.

641. విదార్యాది తైలము

శ్లో॥ తతో విదారీ యష్ట్యాహ్వ శృంగాటక కశేరుభిః ।
తైలం దశగుణక్షీరం సిద్ధం నస్యేతు పూజితం॥ (భైర-శిరోరోగ

---

* విదార్యాదిగణము— ఔషధవిజ్ఞానమున (ఆయుర్వేద పరిభాష) 5 వ అధ్యాయమున చెప్పబడిన వాగ్భటోక్తగణములను జూడదగును.

నేలగుమ్మిడి, అతిమధురము, పెద్దతుంగముస్తలు, సుగంధముస్తలు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కముతో 1 ప్రస్థము తిలతైలమును, 10 ప్రస్థములు పాలను జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది విదార్యాది తైల మనబడును. దీని నస్యము జేసిన క్రమముగా శీఘ్ర మేర్పడును.

(180) విభీతకః - తానికాయ.

642. విభీతకాది గుటిక

శ్లో॥ విభీతకాయోమలనాగరాణాం చూర్ణం తిలానాం చ గుడస్య ముఖ్యః ॥
తక్రానుపానో వటకః ప్రయుక్తః క్షిణోతి ఘోరానపి పాండురోగాన్ ॥ (వం-సే-పాండు.)

తానికాయలు, శుద్ధమండూరము, శుంఠి, నల్లనువ్వులు వీనిని సమాంశము లుగ గ్రహించి మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణ మొత్తమునకు సమముగా గుడము (బెల్లము)ను గ్రహించి, ఈ రెంటిని ఖల్వమునందుంచి మెత్తగా కలియనూరి 5 యవల పరిమితిని గుటికలను జేయవలెను. దీనిని ఒక్కొక్క గుటిక చొ సేవించిన సమ[illegible]లును శమించును.

643. విభీతకాది క్వాథము

శ్లో॥ విభీతకశివా ధాత్రీ పటోలారిష్టవాసకైః ।
క్వాథో గుగ్గులునా పేయః శోథపాకాక్షిశూలహా ॥
పిల్లం చ సవ్రణం శుక్రం రాగాదీంశ్చాపి నాశయేత్ ॥
(భై-ర-నేత్రరోగ.)

తానికాయలు, కరక్కాయలు, ఉసిరికపప్పు, చేదుపొట్లు, వేపచెక్క, అడ్డసరపువేరు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి కషాయ విధి ననుసరించి సిద్ధము జేసిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున

వ యెనల పరిమితిగ శుద్ధగుగ్గులువంటని జేర్చి పానము చేసిన అక్షిశోథ, అక్షిపాకము, పిల్లము, పర్వణీక్రిమి, నేత్రరోగము మున్నగు నేత్రరోగములను శమించును.

644. విభీతక్యాది తైలము

శ్లో॥ విభీతకఫలం మస్తం హరితాలం మనశ్శిలా ।
ఏభిస్తైలం విపక్తవ్యం బాలానాం పూతికర్ణకే ॥ (భై-ర-బాలరోగ.)

తానికాయలు 1 పలము, చంగల్వకోష్ఠు 1 పలము, తాళకము 1 పలము, మణిశిల 1 పలము, వీనిని మెత్తగా చూర్ణించవలెను. పిమ్మట వీని కల్కమును సిద్ధపరచి, దీనితో ½ ప్రస్థము తిలతైలమును, 2 ప్రస్థములు జలమును జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఈ తైలమును కర్ణపూరణము జేసిన, చిన్నపిల్లలకు గలుగు పూతికర్ణము శమించును.

645. విభీతకాది కషాయము

శ్లో॥ విభీతోవ్యాఘ్రీమూలశ్చ కటుకా త్రిఫలా నిశా ।
క్వాథో హన్తి తృషాం దాహం జ్వరం చ విషమం ద్రుతం॥
(గ-ని-జ్వర.)

[illegible]కాయలు, రేలగుజ్జు, కటుకరోహిణి, త్రిఫలములు, పసుపు వీనిని [illegible] గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి [illegible] కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన తృష్ణ, దాహము [illegible] కూడిన విషమజ్వరము శీఘ్రముగ శమించును.

646. అక్షబీజాదివర్తి

శ్లో॥ అక్షబీజ మరిచామలకత్వక్ తుత్థయష్టిమధుకైః సమభాగైః ।
వర్తయః సువిహితాః జలపిష్టా నాశయన్తి తిమిరాణ్యచిరేణ ॥
(గ-ని-నేత్రరోగ.)

తానికాయగింజలోనిపప్పు, తెల్లమిరియాలు, ఉసిరికపప్పు, మైలతుత్థము, అతిమధురము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి

జలముతో నూరి నన్నని వర్తులను జేయవలెను. ఇయ్యాది అక్షుభీజాదివర్తి యను బడును దీనిని జలముతో నరుగదీసి నేత్రముల కంజనము జేసిన తిమిరరోగము శమించును.

647. విభీతకాది చూర్ణము

శ్లో॥ విభీతక కణాశుంఠీ సైంధవం తత్సమం సమం।
గోమూత్రేణ పిబేన్నిష్కం స్వరభంగ ప్రశాంతయే ॥
(బ రా_ క_ స్వ్రరో.)

తానికాయలు పిప్పళ్లు, శొంఠి, సైంధవలవణము వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగ చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఈ చూర్ణమును ¼ తులము మోతాదు చొప్పున గోమూత్రముతో సేవించిన స్వరభంగము శమించును.

648 విభీతకావ లేహము

శ్లో॥ అజస్య మూత్రస్య శతం పలానాం శతం పలానాం చ కలిద్రుమస్య।
పక్వం సమధ్వాశునిహన్తి కాసం శ్వాసం చ తద్వత్ప్రబలం బలాసం
(యో_ర_కాస.)

తానికాయలచూర్ణము 100 పలములు, నూరు పలముల మేకమూత్రములో వేసి రసక్రియగా మందాగ్నిచే పాకము చేయవలెను. ... బడిన పిమ్మట కావలసినంత తేనెజేర్చి అవలేహ్యమువలె కలిపి భద్ర... దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన కాస, శ్వాస, ... కఫజవ్యాధులును శమించును.

(187) విష్ణుకాంతా _ విష్ణుకాంతము.

649. విష్ణుకాంతాది క్వాథము

శ్లో॥ విష్ణుకాంతా సహాదేవీ శుంఠీ భూనింబశారిబా,
మధుపిప్పలి సంయుక్తః క్వాథః శీతజ్వరాపహః॥ (వై_చిం_జ్వర.)

విష్ణుకాంత, సహాదేవి, శుంఠి, నేలవేము, సుగంధిపాల వీనిని సమాంశములుగ గ్రహించి, నలియగొట్టి కషాయవిధి ననుసరించి సిద్ధము జేయబడిన

కషాయమును 1 పలము మోతాదు చొప్పున కొంచెము తేనె, పిప్పలిచూర్ణము తో జేర్చి సేవించిన శీతజ్వరము శమించును.

(188) వృద్ధదారుకః - సముద్రపాల.

650. వృద్ధదారుక సమచూర్ణము

శ్లో॥ త్రికటు త్రిఫలాచవ్యం దార్వీ వరుణగోక్షురం ॥
అలంబుషాం గుడూచీం చ సమభాగాని చూర్ణయేత్ ॥
సర్వేషాం చూర్ణమాహృత్య వృద్ధదారస్య తత్సమం ।
కాంజికేన చ తత్పేయం అక్షమాత్రం యథావిధి ॥
జీర్ణేచ పరిహారం స్యాత్ భోజనం సర్వకామికం ।
నాశయేత్ శ్లీపదం స్థౌల్య మామవాతం చ దారుణం ॥
గుల్మకుష్ఠానలహరం వాతశ్లేష్మ జ్వరాపహం ॥ (భై-ర-శ్లీపద.)

త్రికటుకములు, త్రిఫలములు, చవ్యము, మానుపసపు, ఉలిమిరిచెక్క, పల్లేరుకాయలు, లజ్జాళు, తిప్పతీగె వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించవలెను. వృద్ధదారుక బీజములను 12 పలములు గ్రహించవలెను. పిమ్మట వీని నన్నింటిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇటుల జేయబడినది వృదదారుక సమచూర్ణ మనబడును. దీనిని 1 తులము [illegible] ప్పున కాంజికముతో సేవించవలెను. ఇందువలన శ్లీపదము, [illegible] ఆమవాతము, గుల్మము, కుష్ఠము, వాతశ్లేష్మజ్వరము ఇయ్యవి [illegible]

[illegible] - ప్రబ్బలిచెట్టు

651. నిచులాది లేపము

శ్లో॥ నిచులః కటభీముస్తం దేవదారు మహౌషధం ।
వచా దన్తీ చ మూర్వా చ లేపః కోష్ఠార్తి శోఫహా॥ (వా. ఉ-ముఖరోగ).

నీటిప్రబ్బలి వేరు, ముండ్లదిరిశెన చెక్క, తుంగముస్తలు, దేవదారు, శుంఠి, వస, నాగదన్తిమూలము, చాగదుంప వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. దీనిని జలముతో గలిపి

ఉడికించి గోరువెచ్చగా నున్నప్పుడు లేపనము జేయవలెను. ఇందువలన కంఠ రోగములలో గలుగు శోఫ, శూల ఇయ్యవి శమించును.

(190) శణః - జనుము.

652. శణాది లేపము

శ్లో॥ శణాతసీమూలకశిగ్రుబీజైః పియాలమజ్జామధుయష్టికైశ్చ ।
కోలాంబ్లతా శిగ్రుపునర్నవాభ్యాం గజాదిపామార్గరసోనకుష్ఠైః ॥
వికంకతైః వృశ్చికతిల్వకైశ్చ సురామ్లపిష్టైః అసకృత్ప్రదిహ్యాత్ ॥

(గ-ని-గలగండాది.)

జనపవిత్తులు, అవిశిగింజలు, ముల్లంగిగింజలు, మునగవిత్తులు, కల్లులోని మడ్డి, చారపప్పు, నువ్వులు, రేగుగింజలు, తిప్పతీగ, మునగపట్ట, గలిజేరువేరు, జల్లేడువేరు, గజపిప్పలి, మర్రింగకాయలు, చంగల్వకోష్ఠు, చిరుబొద్ది, కొడిశపాలపట్ట, లొద్దుగపట్ట వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించవలెను. దీనిని పులిసిన కల్లుతో నూరి లేపనము జేసిన వాతజగలగండ శమించును.

191) శతపత్రి - చామంతి.

దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

192) శతపుష్పా - సదాపవిత్తులు.

653. శతపుష్పాద్య ఘృతము

శ్లో॥ శతపుష్పా మృతాదారు చందనం రజనీద్వయం ।
జీరకే ద్వేవచానాగ త్రిఫలా గుగ్గులుత్వచం ॥
మాంసీ సమష్టపత్రైలా రాస్నా శృంగీ చ చిత్రకం ।
క్రిమిఘ్న మశ్వగంధా చ శైలేయం కటురోహిణీ ॥
సైంధవం తగరం కుష్ఠం జాతీఫల బిసైః సమైః ।
ఏతైశ్చ కార్షికైః కల్కైః ఘృతప్రస్థం విపాచయేత్ ॥
వృషముండితికైరండ బిల్వపత్రిభవో రసః ।
కంటకార్యాస్తథాప్రస్థం క్షీరప్రస్థం వినిక్షిపేత్ ॥

సిద్ధమేతత్ ఘృతం పీతం అన్త్రవృద్ధిం వ్యపోహతి ।
వాతవృద్ధిం పిత్తవృద్ధిం మేదోవృద్ధిం తథాపివా ॥
మూత్రవృద్ధిం శ్లీపదం చ యకృత్ప్లీహానమేవచ ।
శతపుష్పాద్యమేతద్ధి ఘృతం హన్తి న సంశయః ॥ (భై-ర-వృద్ధి.

శతపుష్పి, తిప్పతీగ, దేవదారు, మంచిగంధము, పసుపు, మ్రానుపసుపు, జీలకర్ర, నల్లజీలకర్ర, వస, నాగకేసరములు, త్రిఫలములు, గుగ్గిలము, లవంగపట్ట, జటామాంసి, చెంగల్వకోష్టు, ఆకుపత్రి, ఏలకులు, సన్నరాష్ట్రము, కర్కాటకశృంగి, చిత్రమూలము, వాయువిడంగాలు, తైన్నేరు, రాతిపువ్వు, కటుకరోహిణి, సైంధవలవణము, గ్రంథితగరము, చంగల్వకోష్టు, జాజికాయలు, తామరతూండ్లు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కముతో 1 ప్రస్థము ఘృతమును, 1 ప్రస్థము అడ్డసరపాకుల రసమును, 1 ప్రస్థము బోడతరపు రసమును, 1 ప్రస్థము ఆముదపాకుల రసమును, 1 ప్రస్థము మారేడాకుల రసమును, 1 ప్రస్థము వాకుడు స్వరసమును, 1 ప్రస్థము పాలను జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినదియే శతపుష్పాద్యఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన అన్త్రవృద్ధి, వాతపిత్తజవృద్ధులు, మేదోవృద్ధి, మూత్రజవృద్ధి, శ్లీపదము, ప్లీహాభివృద్ధి, యకృద్వృద్ధి ఇత్యాదులు శమించును.

654. శతపుష్పాది కషాయము

[illegible] శతపుష్పా వచాకుష్ఠం దేవదారు హరేణుకా ।
[illegible] బుర్యాణి నలదం ముస్తం చైవాప్సు సాధయేత్ ॥
[illegible]క్షౌద్రేణ సితయావాపి యుక్తః క్వాథో ఽనిలాత్మకే ॥

(గ-ని-జ్వర.)

శతపుష్పి, వస, చెంగల్వకోష్టు, దేవదారు, రేణుకలు, ధనియాలు, వట్టివేరు, తుంగముస్తలు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి కషాయవిధి ననుసరించి సిద్ధము జేసిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున కొద్దిగ తేనెతోగాని, చక్కెరతోగాని జేర్చి సేవించిన వాతజ్వరము శమించును.

) శతావరీ - పిల్లిపీచర.

55. బృహచ్ఛతావరీ ఘృతము

శ్లో॥ శతావరీ మూలతులా శ్చతస్రః సంప్రపీడయేత్ ।
రసేన క్షీరతుల్యేన పచేత్తేన ఘృతాఢకం ॥
జీవనీయైః శతావర్యా మృద్వీకాభిః పరూషకైః ।
పిష్టైః ప్రియాలై శ్చాక్షాంశైః ద్వియష్టిమధుకైర్భిషక్ ।
సిద్ధే శీతే చ మధునః పిప్పల్యాశ్చ పలాష్టకం ।
సితాదశపలోన్మిశ్రం లిహ్యాత్ పాణితలం తతః ॥
యోన్యసృక్ శుక్రదోషఘ్నం వృష్యం పుంసవనం చ తత్ ।
క్షతం క్షయం రక్తపిత్తం కాసం శ్వాసం హలీమకం ॥
కామలాం వాతరక్తం చ వీసర్పం హృచ్ఛిరోగ్రహం ।
ఉన్మాదార త్యపస్మారాన్ వాతపిత్తాత్మకాన్ జయేత్ ॥

(చ-యోనివ్యాపత్తు)

పిల్లిపీచరవేళ్లు 400 పలములు గ్రహించి మెత్తగా దంచి, అందుండి రసమును గ్రహించవలెను. పిమ్మట నీ రసపరిమితికి సమముగ పాలను, సమములు ఘృతమును చేర్చవలెను. అందు, జీవనీయ గణద్రవ్య...), పిల్లిపీచరవేళ్లు, ద్రాక్ష, చిట్రేగపండ్లు, చారపప్పు, రె... ంధములు (స్థలజము, జలజము) వీనిని ప్రత్యేకముగ 1 తుల... ంచి, మెత్తగ దంచి సిద్ధము చేసిన కల్కమును గూడ చేర్చి... పాకము జేసి వడియగట్టవలెను. ఇది చల్లబడిన పిమ్మట నం... ను, 8 పలములు పిప్పలిచూర్ణమును, 10 పలములు చక్కెర చూర్ణమును బాగుగా కల్కముతో చిలికి కలియగలుపవలెను. ఇటుల సిద్ధము జేయబడి బృహచ్ఛతావరీఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవవలెను. ఇందువలన యోనిరోగము, రక్తదోషము, శుక్రదోషము, క్షత... ము, క్షయము, రక్తపిత్తము, కాస, శ్వాస, హలీమకము, కామిల, వాతరక్తము, విసర్పము, హృద్రోగము, శిరోరోగము, ఉన్మాదము, అపస్మారము... శమించును; సద్యశ్శుక్రమును జేయును.

656. శతావరీ ఘృతము

శ్లో॥ శతావరీ మూలకల్కం ఘృతప్రస్థం పయస్సమం ।
పచేన్మృద్వగ్నినా సమ్యక్ క్షీరం దత్వా చతుర్గుణం ॥
నాశయేదమ్లపిత్తం చ వాతపిత్తోద్భవాన్ గదాన్ ।
రక్తపిత్తం తృషాం మూర్ఛాం శ్వాసం సంతాపమేవచ ॥
(భై-ర-అమ్లపి)

పిల్లిపీచరవేళ్ళ కల్కము 8 పలములు, ఘృతము 1 ప్రస్థము, జలము 1 ప్రస్థము, పాలు 4 ప్రస్థములు ఇటుల గ్రహించి, వీని నన్నింటి నొక పాత్రలో జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన అమ్లపిత్తము, రక్తపిత్తము, తృష్ణ, మూర్ఛ, దాహము, శ్వాస ఇయ్యవి శమించును.

657. శతమూల్యాది లోహము

శ్లో॥ శతమూలీ సితాధాన్య నాగకేసర చందనైః ।
త్రికత్రయతిలైర్యుక్తం లోహం సర్వగదాపహం ॥
తృష్ణా దాహజ్వరచ్ఛర్ది రక్తపిత్త హరంపరం ॥ (భై-ర-రక్తపిత్త.)

పిల్లిపీచరవేళ్లు, చక్కెర, ధనియాలు, నాగకేసరాలు, మంచిగంధము, త్రికటుక [illegible]ములు, త్రిజాతకములు, నల్లనువ్వులు వీనిని సమభాగములుగ గ్రహించి, [illegible]ర్ణించి వస్త్రగాలితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణమెుత్తము [illegible] లోహభస్మను గలిపి భద్రపరచవలెను. ఇయ్యది శతమూల్యాది [illegible]మను. దీనిని 5 యవల మోతాదు చొప్పున తేనెతో సేవించవలెను. [illegible] తృష్ణ, దాహము, జ్వరము, ఛర్ది, రక్తపిత్తము ఇయ్యవి శమించును.

658 శతావరీ మండూరము

శ్లో॥ సంశోధ్య చూర్ణితం కృత్వా మండూరస్య పలాష్టకం ।
శతావరీ రసస్యాష్టౌ దధ్నశ్చ పయసస్తథా ॥
పలాన్యాదాయ చత్వారి తథాగవ్యస్య సర్పిషః ।
విపచేత్సర్వమేకత్వం యావత్పిండత్వ మాగతం ॥

సిద్ధం తు భక్షయేన్మధ్యే భోజనస్యాగ్రతో ఽపివా।
వాతాత్మకం పిత్తభవం శూలం చ పరిణామజం ॥
నిహన్త్యే వ నియోగో ఽయం మండూరస్య నసంశయః ॥
(భై-ర-శూల.)

బాగుగ శుద్ధిచేసిన మండూరచూర్ణము 8 పలములు, పిల్లపీచరవేళ్ళ రసము 8 పలములు, పెరుగు 8 పలములు, పాలు 8 పలములు, ఆవునెయ్యి 4 పలములు ఇటుల వీనినెల్ల నొకటిగా నొక పాత్రలో జేర్చి మందాగ్నిచే నవి యెల్ల గట్టిపడువరకు పాకముజేసి, చల్లబడిన పిమ్మట మృదువుగా చూర్ణించి భద్రపరచవలెను. ఇయ్యది శతావరీమండూర మనబడును. దీనిని [illegible] యవల మోతాదు చొప్పున భోజనమునకు మధ్యగాని, అంతమునందుగాని సేవించిన వాతపిత్తజశూల, పరిణామశూల ఇత్యాదులు శమించును.

659. బృహచ్ఛతావరీ మండూరము

శ్లో॥ మండూరస్యాతితప్తస్య వరాక్వాథ ప్లుతస్య చ।
చూర్ణీకృత పలాన్యష్టౌ శతమూలీ రసస్యచ ॥
దధ్నశ్చ పయసశ్చాష్టౌ వామలక్యా రసస్యచ।
చతుః పలం ఘృతస్యాపి శాణమాత్రం వినిక్షిపేత్ ॥
సిద్ధే ప్రత్యేక మేతేషాం అజాజీ ధాన్యముస్తకం।
త్రిజాతకం కణాపథ్యా చోపయుక్తం నిహన్తి చ ॥
శూలం దోషత్రయోద్భూతం అమ్లపిత్తం చ దారుణం ॥
అరుచిం చ వమించైవ కాసం శ్వాసం చ నాశయేత్ ॥

త్రిఫలాకషాయమున బాగుగా శోధించిన మండూరచూర్ణము 8 పలములు, పిల్లిపీచరవేళ్ళరసము 8 పలములు, పెరుగు 8 పలములు, పాలు 8 పలములు, ఉసిరికపండ్లరసము 8 పలములు, నెయ్యి 4 పలములు ఇటుల గ్రహించి మందాగ్నిచే నవియెల్ల గట్టిపడువరకు పాకము జేయవలెను. పిమ్మట నందు ఓమము, ధనియాలు, తుంగముస్తలు, త్రిజాతకములు, పిప్పళ్లు, కరక్కాయలు వీనిని ప్రత్యేకముగ $\frac{1}{4}$ తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేసి, ఈ చూర్ణమును జేర్చి బాగుగా కలియగలిపి చల్లారబెట్టి

వలెను. పిమ్మట మెత్తగా చూర్ణించి భద్రపరచవలెను. ఇయ్యది బృహచ్ఛతావరీ మండూరమనబడును. దీనిని రెండు యవల మోతాదు చొప్పున సేవించిన త్రిదోషజ శూలా, అమ్లపిత్తము, అరుచి, ఛర్ది, కాసము, శ్వాస ఇయ్యవి శమించును.

660. బృహచ్ఛతావరీ మోదకము

శ్లో॥ శతావరీశ్వదంష్ట్రా చ బలాచాతి బలాతథా।
మర్కటీక్షురబీజం చ విదారీకందజం రజః॥
ఏతాని సమభాగాని పలికాని విచూర్ణయేత్।
తస్మాచ్చతుర్గుణం దేయం త్రైలోక్య విజయారజః॥
ఏతదేకీకృతం యావత్ తదర్ధం మాహిషం పయః।
తావన్మాత్రేణ దాతవ్యః శతావర్యా రసస్తథా॥
విదార్యాః స్వరసప్రస్థం సితాపల శతద్వయం।
గాలయిత్వా సితాం చైవ పాత్రే తామ్రమయే శుభే॥
పాచయేత్ పాకవిద్వైద్యో మోదకం పరమం హితం।
చూర్ణితం త్రిఫలాదన్తీ త్రిజాతం సైంధవం శటీ॥
ధాన్యకం వాలకం ముస్తం కస్తూరీగోస్తనీతుగా।
జాతీకోశఫలం మాంసీ పత్రం వాకేంద్రగ్రంథికం।
శతపుష్పా చ వీదారుప్రియంగుస లవంగకం।
సరళం శైలజం కుంభం జాతీపుష్పం యవానికా॥
[illegible]ఫలం కేసరం మేథీమధుగం సురదారు చ।
[illegible]క్షీ తాలీసపత్రం చ ఖర్జూరో రసగంధకా॥
[illegible]చందనం తగరం క్షారం ప్రత్యేకం కర్షసమ్మితం।
[illegible]లోడ్య త్రిసుగంధేన కర్పూరేణాధివాసయేత్॥
[illegible]చనే రాజతే పాత్రే స్థాప్యమే తద్భిషగ్వరైః।
కర్షప్రమాణం కర్తవ్యం క్షీరం చానుపిబేత్ పలం॥
ప్రాతర్భోజనకాలే వా భక్షయేత్తు విచక్షణః।
వచకుత్రిక్షయస్తస్య భజతే ప్రమదాశతం॥

... ... (భై-ర-వాజీకరణం.)

పిల్లిపీచరవేళ్ళు, పల్లేరుగాయలు, చిట్టాముట్టి, అతిబల, పెద్దదూలగొండి విత్తులు, నీరుగొబ్బివిత్తులు, నేలగుమ్మడిగడ్డ, వీనిని ప్రత్యేకముగ 1 పలము

గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. గంజాయియాకు 28 పలములు గ్రహించి పైవిధముగనే చూర్ణించి ఈ రెండు చూర్ణముల మొత్తములో సగముండునట్లు అనగా 17½ పలములను, 17½ పల్లు పిల్లిపీచర వేళ్ళ రసమును, 1 ప్రస్థము నేలగుమ్మడి గడ్డను, 200 పలములు చక్కెరను గ్రహించి, అన్నింటిని గలిపి మందాగ్నిపాకము జేయవలెను. పాకసమయమున త్రికటుకములు, త్రిఫలములు, మూలము, త్రిజాతములు, సైంధవలవణము, కచూరాలు, ధనియాలు, తుంగముస్తలు, దాక్ష, వెదురుప్పు, జాపత్రి, జాజికాయలు, ంసి, ఆకుపత్రి, పచ్చాకు, మోడి, శతపుష్పి, చవ్యము, దేవదారుము, లవంగము, నగిశదారు, శిలాజతు, శుద్ధగుగ్గులు, నాగపువ్వులు, కాయఫలచెక్క, నాగకేసరాలు, మెంతులు, అతిమధురము, కేవనారు, తాళిసపత్రి, ఖర్జూరపుకాయలు, శుద్ధపాదరసము, శుద్ధగంధకము, ధము, గ్రంథితగరము, యవక్షారము. వీనిని ప్రత్యేకముగ 1 తులము గ్రహించి, ఇందలి రసగంధకములను విడచి మిగిలిన వానిని మెత్తగా వస్త్రగాళితము జేయవలెను. ఇందు రసగంధకములను ఖజ్జలిగా కజ్జలిని 1 తులము కస్తూరిని గలిపి ఈ చూర్ణము నంతను పైపాకము లిపి పాత్రను క్రిందకు దింపవలెను. ఇది కొంచెము చల్లబడు సమయ కులము ప్రమాణమున మోదకములను జేసి యారబెట్టవలెను. పిమ్మట న పాత్రలో లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, పచ్చకర్పూరము వీనిని తులము చొప్పున గ్రహించి మెత్తగా … మును జల్లి అందుపై మోదకముల నుంచి వానిపై తిరిగి … నే జల్లి, ద్వారము మూసి యుంచవలెను. ఇట్టుల నిదము … శతావరీ … ఒడును. దీనిని ఒక్కొక్క … సేవింపుచు కొద్ది … వెంటనే పానము జేయు … న శుక్రక్షయము, …, కాస, క్షయము, వాతగుల్మము, ప్రమేహము, శోథ, అగ్నిమాంద్యము … ఇవన్నియు శమించును. మిగుల వాజీ ము. కాంతి, ఓజస్సును వృద్ధియగును.

661. శతావరీ తైలము

శ్లో॥ శతావరీ బలా ముస్తం పద్మాక …
అశ్వగంధాశ్వదంష్ట్రా చ బిల్వః కాశః కుశంటకః॥

ఏతాన్ సార్ధపలాన్ భాగాన్ కల్పయేత్ప్రవిపాచయేత్ ।
చతుర్గుణేన నీరేణ పాదశేషం శృతం నయేత్ ॥
నియోజ్య తైలప్రస్థే చ క్షీరప్రస్థం వినిక్షిపేత్ ।
శతావరీ రసప్రస్థం జలప్రస్థం చ యోజయేత్ ॥
శతావరీ దేవదారు మాంసీ తగర చందనం ।
శతపుష్పా బలా కుష్ఠం మేదా శైలేయ ముత్పలం ॥
ఋద్ధిర్మేదా చ మధుకం కాకోలీ జీవక స్తథా ।
ఏషాం కర్షసమైః కల్కైః తైలం గోమయవహ్నినా ॥
పచేత్తేన చ తైలేన స్త్రీషు నిత్యం వృషాయతే ।

... ...

శతావరీ తైలమిదం కృష్ణాత్రేయేణ భాషితం ॥ (వై-చిం-వాతరోగ.)

పిల్లిపీచర వేళ్ళు, చిట్టాముట్టి, మహాబల, కోలపొన్న, మాయ్యాకు పొన్న, ఆముదపు వేరు, పెన్నేరుగడ్డ, పల్లేరుకాయలు, మాగేడు వేరు, రెల్లు వేరు, గోరింటవేరు వీనిని ప్రత్యేకముగ 1½ పలము చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి 4 ప్రస్థముల జలమునందు జేర్చి 1 ప్రస్థము మిగులునట్లు [illegible] పిమ్మట నీకషాయమును 1 ప్రస్థము తిలతైలమును, [illegible] పాలను, 1 ప్రస్థము పిల్లిపీచర వేళ్ళ రసమును, 1 ప్రస్థము జలమును [illegible] పిల్లిపీచర వేళ్ళు, దేవదారు, జటామాంసి, గంధితగరము, [illegible] శతపుష్పి, చిట్టాముట్టి, చంగల్వకోష్ఠు, ఏలకులు, శిలాజతు, [illegible] ఋద్ధి, మేదా, అతిమధురము, కాకోలి, జీవకము వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కము జేసిన కల్కము నాకూడ జేర్చి పిడకల నిప్పులపై తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇట్టుల సిద్ధము జేయబడినట్టిది శతావరీ తైల మనబడును. దీనిని అభ్యంగము చేసిన యోనిశూలము, కటిశూలము, కామిల, పాండు, గలవిద్రధి, గృధ్రసీవాతము, ప్లీహావృద్ధి, శోష, పరిణామశూలము, దండాపతానకము, వాతరక్తము, అపస్మారము, ఆధ్మానము, రక్తపిత్తము, వంధ్యాత్వము ఇయ్యవి శమించును. సద్యశ్శుక్రము కలుగును. మిగుల వాజీకరణ మగును.

(194) శరపుంఖా - వెంపలిచెట్టు.

662. శరపుంఖమూలాది ఖాద్యము

శ్లో॥ మూలస్య శరపుంఖాయాః కర్షం ధత్తూరకార్షికం।
తండులోదకకల్కాభ్యాం పేషయేం తం పుత్త్రైః స్వహా॥
తస్మిన్ తస్య పత్త్రైస్తు సంవేష్ట్య పూపకం పచేత్।
ఖాదేద్భోజనకాలే తమలర్క విషదూషితః॥
తతోఽలర్క్యా వికారాంస్తు తస్మిన్ జీర్ణే ప్రదర్శయేత్।
వికారాః శిశిరే యాప్యాః స్నేహో వాం నివర్జ్జతే॥ (సు-కల్ప.అ-7.)

వెంపలివేరు 1 తులము, ఉమ్మెత్తవేరు తులము ఇవుల గ్రహించి, దీనిని మెత్తగా దంచి, వీనితో తగుమాత్రము బియ్యమును జేర్చి బియ్యపు కడుగుతో అన్నింటిని మెత్తగా నూరి చేయవలెను. పిమ్మట నీ పిష్టమును అప్పుడు తెచ్చిన దీని వేరు ఉమ్మెత్తాకులతో చుట్టబెట్టి గొంగలిపువ్వాల మధ్య నుంచి దీనిని బాగుగా పక్వము జేయవలెను. దీనిని పిచ్చికుక్క కరచినవానిచే భోజనకాలమున తినిపించవలెను. ఇది జీర్ణమగు సమయమున అతనికి పిచ్చి కుక్కవలె చేష్టలు చేయును ఇవి మనలకు గలుగు వికారములను శాలవరితముగు గృహమున రోగిని కూర్చుండబెట్టి తగు శీతలోపచారములు చేయు చుండవలెను

N. B:— పిచ్చికుక్కవిషము ప్రస్ఫుటముగా స్వయముగా మానినదనియు, అటుల స్వయముగా పరీక్షించుటకు అవకాశము ఉండుటలేదు. రోగికి మరణము నిశ్చయముగా గలుగుననియు, అటుల పరీక్షించుటకు వీలుండదు. నే యిట్టి భక్ష్యములను గల్పించి తనయొక్క స్వయముగా విషము పరీక్షించుచున్నట్లు చేసి తద్విషవికారములను తగినట్లుగా శమింపజేయుటకు నటుల పరీక్షాపూర్వకముగ అట్టి కాలమునందు భక్ష్యమును తినిపించిన అట్టి వికారములు బాటపండవను మనో అంతవరకు దని పించును పూర్ణముగ పిచ్చికుక్క విషము శమింపజేయవలెనని గ్రంథము నందు చెప్పబడియున్నది. కావున ఈ యోగము పిచ్చికుక్క విషమును పరీక్షింపజేయునది యనియు దెలియవలెను.

(195) శల్లకి - అందుగ చెట్టు.

దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(196) శంఖపుష్పి - దింటెన.

663. శంఖపుష్పీ రసాయనము (ఘృతము)

శ్లో॥ నలదం కటుకారోహిణీ పయస్యా మధుకం చందనశారివోగ్రగంధాః ।
త్రిఫలా కటుత్రయం హరిద్రే ద్వే పటోలం లవణం చ తైస్సుపిష్టైః ॥
త్రిగుణేన రసేన శంఖపుష్ప్యాః స పయస్కం ఘృతనల్వణం విపక్వం ।
ఉపయుజ్య భవేజ్జడోఽపి వాగ్మీ శ్రుతధారీ ప్రతిభానవానరోగః ॥
(వా-శా-రసాయనం.)

వట్టివేరు, కటుకరోహిణి, జీవన్తి, అతిమధురము, మంచిగంధము, సుగంధిపాల, వస, త్రిఫలములు, త్రికటుకములు, పసుపు, మ్రానుపసుపు, చేదుపొట్ల, సైంధవలవణము వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగ దంచి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కమును, 16 ప్రస్థముల ఘృతమును, 48 ప్రస్థముల దింటెన (సమూల) స్వరసమును, 16 ప్రస్థముల పాలను ఒక పాత్రలో జేర్చి, మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. దీనిని ప్రతి నిత్యమును 1 తులము మోతాదు చొప్పున రసాయనవిధి ననుసరించి సేవించిన వాగ్విశుద్ధి, శ్రుతధారణము, ప్రతిభయును గలిగి జరావ్యాధులు శమించును.

664. శంఖపుష్పీ తైలము

శంఖపుష్పీ మహానింబ వాసానామర్జునస్య చ ।
...రసే వారణాశేన లాక్షాతోయేన సుస్మనా ॥
...శ్చ దాడిమీదారు నిశాయుగ ఫలత్రికైః ।
చందనోశీరవాలైశ్చ శ్రీఖండమధుకాంబుదైః ॥
శ్యామా శైవాల శేఫాలీ రక్తోత్పల రసాంజనైః ।
గంధద్రవ్యైశ్చ నిఖిలైః పచేత్తైలం తిలోద్భవం ॥
ప్రయోగాదస్య నశ్యన్తి బాలానామఖిలాగదాః ।
..........సజ్జేదం శంఖపుష్పీ తైలం భువనమంగళం ॥
(భై-ర-బాలరో.

దింటెనస్వరసము 1 ప్రస్థము, పెద్దవేపచెక్కకషాయము 1 ప్రస్థము, అడ్డసరపురసము 1 ప్రస్థము, మద్దిచెక్కకషాయము 1 ప్రస్థము, పులికసుగు 1 ప్రస్థము, లాక్షాస్వరసము 1 ప్రస్థము, పెరుగుమీగడితేట 1 ప్రస్థము, తిల తైలము 1 ప్రస్థము ఇటుల నొక పాత్రలో జేర్చవలెను. మరియు, దానిమ్మ బెరడు, దేవదారు, వసపు, మ్రానుపసపు, త్రిఫలములు, ఎర్రచందనము, వట్టివేరు, కురువేరు, మంచిగంధము, అతిమధురము, తుంగముస్తలు, తెల్లచెకేరు, నాచు, వావిలివేరు, ఎర్రకలువదుంపలు, రసాంజనము, యితర గంధద్రవ్యములు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా నూరి, సిద్ధము జేసిన కల్కమును గూడ పై పాత్రలో జేర్చి మందాగ్నిచే తైలపాకము వచ్చి వడియకట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది శంఖపుష్పీతైల మనబడును. దీనిని బాలుర కభ్యంగము జేసిన బాలరోగములెల్ల శమించును. మరియు. పిల్లలకు కాంతియు, మేధయు, పుష్టియు గలుగును.

(197) శాకవృక్షః - టేకుచెట్టు.

దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(198) శాలపర్ణి - ముయ్యాకుపొన్న.

665. శాలిపర్ణ్యాది క్వాథము

శ్లో॥ శాలిపర్ణీ బలా ద్రాక్షా గుడూచీ శారిబా తథా ।
అసాం క్వాథం పిబేత్కోష్ణం తీవ్రవాతజ్వరచ్ఛిదం ॥

ముయ్యాకుపొన్న, చిట్టాముట్టి, ద్రాక్ష, తిప్పతీగ, సుగంధిపాల సమాంశములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి కషాయము సిద్ధము జేసిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన తీవ్రమైన వాతజ్వరము శమించును.

666. కలస్యాది ఘృతము

శ్లో॥ కలశీ బృహతీ ద్రాక్షా త్రాయన్తీ నిదిగ్ధికా గోక్షురైః ।
బలా పర్పటకాంభోద శాలిపర్ణీ యవాసకైః ॥

పక్వమూత్ర్యాధి తైలే ... కల్కైః ... సమన్వితం ।
... ... ॥
... గుణా ... క్తం ... జీర్ణజ్వర ...
శిరః పార్శ్వ ... కాస ... క్షయం ... ॥ (సహ. ...)

కొలపొన్న, వాకుడు, ద్రాక్ష, కలుకొన్న, వేప ..., చిట్టాముట్టి, పర్పాటకము, తుంగముస్తెలు, ... వేరు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా నలగ్గొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులునంత వరకు కాచి వడియగట్టవలెను. ఈ కషాయము 1 ప్రస్థము, ఘృతము 2 ప్రస్థములు, ... నేలవుసిరిక, గంటుభారంగి, మేదా, ... ద్రవ్యములను పిండి ప్రత్యేకము 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగ దంచి సిద్ధము చేసిన కల్కమును చేర్చి ... ఘృతపాకము చేసి వడియగట్టవలెను. ఇయ్యది కలశాదిఘృత మనబడును. దీనిని 1 తులము ... చొప్పున సేవించిన జీర్ణజ్వరము, శిరశ్శూల, పార్శ్వశూలలు, కాస, క్షయము ఇయ్యవి శమించును. (...)

(199) శాల్మలీ - బూరుగచెట్టు.

(67) శాల్మలీ ఘృతము

శాల్మలీ క్వాథసంయుక్తం ... ఛాగీపయోన్వితం ।
... ... రాస్నాం ముసలీం విశ్వభేషజం ॥
... ... ।
... ... పాతేత్ర ... ॥
... ... ॥
క్లైబ్యం ధాతుక్షయం ... కాసం ... ॥
(... ర. ...)

బూరుగచెక్క కషాయము 4 ప్రస్థములు, మేకపాలు 4 ప్రస్థములు, ఘృతము 1 ప్రస్థము, ... దుగడ్డ, పిల్లిపీచరగడ్డ, సన్నరాష్ట్రము, నేలతాటి ..., ... అతిమధురము, ద్రాక్ష వీనిని ప్రత్యేకముగ ... చొప్పున గ్రహించి, మెత్తగా దంచి సిద్ధము చేసిన కల్కము

నాల్గింటి నొక పాత్రంలో జేర్చి మంద్రాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది శాల్మలీఘృత మ్మనబడును. దీనిని [illegible] తులమ్ము మోతాదు చొప్పున సేవించిన ప్రమేహమ్ము, శుక్రమేహమ్ము, క్లైబ్యమ్ము, ధాతుక్షయమ్ము, శోష, కాస ఇత్యాదివి శమించును.

రెండవ సిద్ధశాల్మలీ కల్పము.

శ్లో॥ ముస్తా, కర్పూర [illegible] ధాత్రీ [illegible] వా ।
సమభాగం [illegible] గంధక [illegible] ॥
తదర్ధం పారదం శుద్ధం కజ్జలీకృత్య నిక్షిపేత్ ।
శ్వేతశాల్మలి తోయేన సప్తధా భావయేత్తతః
మాహిషేణ చ దుగ్ధేన తచ్చూర్ణం భావయేత్పునః ।
శుష్కం తచ్చూర్ణయేత్ యత్నాత్ లేహయేన్మధుసర్పిషా ॥
ఆనేన శతివర్షోఽపి శతధా రమతే స్త్రియా ।
[illegible] మేకం [illegible] దుగ్ధమాత్రేణ పానకం ॥
([illegible])

నేలగుమ్మడిగడ్డ 1 పలము, నేలతాడిగడ్డ 1 పలము, [illegible] 1 పలము, తెల్లగలిజేరువేరు 1 పలము, శుద్ధగంధకము 2 పలము [illegible] ము 6 పలములు ఇట్టుల గ్రహించి, యిందలి రసగంధకమ్ముల [illegible] మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము [illegible] పిమ్మట రసగంధకములను కజ్జలిజేసి దీని [illegible] పై చూర్ణమును జేర్చి బాగుగా కలియనూరవలెను. ఈ చూర్ణమును తెల్లబూరుగ చెక్క కషాయముతో నేడు మారులును, గేదెపాలతో నేడు మారులును భావన జేసి, బాగుగా నెండించి, తిరిగి మెత్తగా చూర్ణించి భద్రపరచవలెను. ఈ చూర్ణము ¼ తులము మోతాదు చొప్పున మధుఘృతములతో గలిపి సేవించి [illegible] పానము జేయుచు నుండవలెను. ఇందువలన జరావ్యాధులు నశించి చిరకాలము రమించు శక్తి కలుగును.

(200) శారివణీ - బోడతరము.

669. శారివణ్యాది ఘృతము

శ్లో॥ శారివణీ క్షీరకాకోలీ క్షీరిణీ జీవకైః సమైః ।
సిద్ధపర్ణ్యష్టకైః సర్పిః స క్షీరం వాతరక్తనుత్ ॥ (వా-వాతరక్త.)

బోడతరము, క్షీరకాకోళి, మనుబాల, జీవకము, శెల్లావాలు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కమును సిద్ధము చేయవలెను. పిమ్మట నీ కల్కముతో 1 ప్రస్థము ఘృతమును, 2 ప్రస్థములు క్షీరమును, 2 ప్రస్థములు జలమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇట్టిది శారివణ్యాదిఘృత మనబడును. దీనిని 1 తులమును మోతాదు చొప్పున సేవించిన వాతరక్తము శమించును.

(201) శిగ్రుః - మునగ చెట్టు.

670. శిగ్రుక్వాథము

శ్లో॥ పీతః ప్లీహోదరం హన్యాత్ పిప్పలీమరిచాన్వితః ।
అమ్లవేతస సంయుక్తః శిగ్రుక్వాథః స సైంధవః ॥ (గ-ని-ఉదర.)

మునగచెక్కను 1 పలము గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయ విధి ననుసరించి సిద్ధము జేయబడిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున కొద్దిగ పిప్పళ్లు, మిరియాలు, పుల్లబ్రిబ్బలి, సైంధవలవణము వీని చూర్ణమును జేర్చి పానము జేయవలెను. ఇందువలన ప్లీహోదరము శమించును.

671. శిగ్రుత్వగాది లేపము

శిగ్రుత్వక్ష్వేత మూలార్క దార్వ్యశ్వగంధ మూలకైః ।
గోమూత్రయుక్తైః శ్వయథుః ప్రశామ్యేత్ కఫాధికః ॥

(గ-ని-శోథ.)

మునగపట్ట, గానుగపట్ట, జిల్లేడువేరు, మ్రానుపసుపు, పెన్నేరు వీని సమాంశముగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము చేయవలెను. ఈ చూర్ణమును గోమూత్రములో గలిపి లేపనము జేసిన కఫజశోథము శమించును.

(202) శిరీషః - దిరిశెన చెట్టు.

672. శిరీషాద్యమృత ఘృతము

శ్లో॥ శిరీషత్వక్ త్రికటుకం త్రిఫలాం చందనోత్పలే,
ద్వేబలే సారివా స్ఫోతా మూర్వా నింబ పాటలాః ॥
బంధుజీవాఢకీ మూర్వా వాసా సురస పత్రకాన్ ।
పాఠాం కోలాశ్మగంధాగ్ర్యమూల యష్ట్యాహ్వాపద్మకాన్ ॥
విశాలాం బృహతీం లాక్షాం కోవిదారం శతావరీం ।
కటభీదన్త్యపామార్గాన్ కృష్ణపర్ణీం రసాంజనం ॥
శ్వేతభండాశ్వఖుర్కా కుష్ఠదారు ప్రియంగుకాన్ ।
విదారీం మధుకాత్ సారం కరంజస్య ఫలత్వచౌ ॥
రజన్యౌ లోధ్రమక్షాంశైః పిష్ట్వా సాధ్యం ఘృతాఢకం ।
తుల్యాంబు ఛాగగోమూత్రి త్ర్యాఢకే తద్విషాపహం ॥
... ...
నామ్నేదమమృతం సర్వవిషాణాం స్యాత్ ఘృతోత్తమః ॥ (చ. విష)

దిరిశెనచెక్క, త్రికటుకములు, త్రిఫలములు, మంచిగంధము, నల్లకలువదుంప, చిట్టాముట్టి, మహాబల, సుగంధిపాల, విష్ణుక్రాంత, ఆందుగుచెక్క, వేపచెక్క, పాదిరివేరు, మంకెన్నపువ్వు, కందిక్షేరు, చాగదుంప, ఆడ్డసరపు వేరు, తులసి, కొండిశపాలపట్ట, చిరుబొద్ది, ఊడుగవేరు, పెన్నే[illegible] వేరు, అతిమధురం, పద్మకాష్ఠము, చేదుపుచ్చవేరు, పెద్దముల[illegible] పప్పు, కాంచనారపట్ట, పిల్లిపీచరవేళ్లు, మండ్లదిరిశెనచెక్క, [illegible] మూలము, ఉత్తరేణువేరు, కోలపొన్న, రసాంజనము, తె[illegible] నీరుగొబ్బి, చంగల్వకోష్ఠు, దేవదారు, ప్రేంఖణపువ్వు, [illegible] ఇప్పచేవ, గానుగవిత్తులు, గానుగపట్ట, పసపు, మ్రానుపసపు, లొద్దుగపట్ట వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కముతో 4 ప్రస్థములు ఘృతమును, 4 ప్రస్థములు జలమును, 12 ప్రస్థములు మేకమూత్రమును, 12 ప్రస్థములు గోమూత్రమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది యమృతఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన సమస్త విషములు, అపస్మారము,

క్షయము, ఉన్మాదము, మూత్రగ్రహదోషము, గరోదరము, పాండు, గుల్మము, క్రిమి, ప్లీహవృద్ధి, ఊరుస్తంభము, కామిల, హనుగ్రహము, స్కంధగ్రహము వ్యాధులు శమించును.

673. శిరీషబీజాది చూర్ణము

శ్లో॥ శిరీషబీజ మరిచ పిప్పలీ సైంధవైరపి।
శుక్రఘ్నం చూర్ణం శ్రేష్ఠం ....॥ (భై-ర-నేత్రరోగ.)

దిరిసెన గింజలు, తెల్లమిరియాలు, పిప్పళ్ళు, సైంధవ లవణము వీనిని సమ భాగములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. దీనిని తేనెతో గలిపి నేత్రమునందు ప్రతిసారణము చేసిన శుక్రరోగము శమించును.

674. శిరీషారిష్టము

శ్లో॥ పచేత్తులార్ధం ద్విద్రోణే శిరీషస్య జలే సుధీః।
పాదశేషే కషాయే౽స్మిన్ క్షిపేద్గుడ తులాద్వయం॥
కృష్ణా ప్రియంగు సూక్ష్మైలా నీలినీ నాగకేసరం।
రజన్యౌ పలమానేన దద్యాత్సత్రి చ నాగరం॥
మాసాదూర్ధ్వం జాతరసం యథామాత్రం ప్రయోజయేత్।
శిరీషారిష్ట మిత్యేతం విషవ్యాధివినాశనం॥ (భై-ర-విష.)

దిరిసెన చెక్క 50 పలములు గ్రహించి మెత్తగా నలియగొట్టి 32 ప్రస్థముల నీటియందు వేసి 8 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట ఆ కషాయమును నొక భాండములో బోసి అందు 200 పలములు బెల్లమును కలుపవలెను. పిమ్మట పిప్పళ్లు, ప్రేంఖణపువ్వు, చంగల్వకోష్టు, ఏలకులు, నీలిమూలము, నాగకేసరములు, పసపు, మ్రానుపసపు, శుంఠి వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి ఈ చూర్ణమును పై భాండములో చేర్చి, బాగుగా కలియగలిపి అరిష్టవిధానమున బంధించి యొక మాసపర్యంతము నుంచవలెను. పిమ్మట దీనిని వేరొక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇట్టుల సిద్ధము చేయబడినట్టి శిరీషారిష్ట

పూతబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించిన సమస్త విషవికారములను శమించును.

203) శింశిపా - ఇరుగుడుచెట్టు.

దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

204) శృంగీ - కర్కాటకశృంగి.

675. శృంగ్యాది ఘృతము

శ్లో॥ శృంగీ మధూలికా భార్గీ పిప్పలీ దేవదారుభిః ।
అశ్వగంధా ద్వికాకోలీ రాస్నర్షభక జీవకైః ॥
శూర్పపర్ణీ విడంగైశ్చ కల్కైస్తైః సాధితం ఘృతం ।
శకోత్తమాంగ సర్వ్యాహా పుష్యతః పరం॥ (వా-ఉ-బాలరోగ.)

కర్కాటకశృంగి, అతిమధురము, గంటుభారంగి, పిప్పళ్లు. దేవదారు, పెన్నేరుగడ్డ, కాకోలి, క్షీరకాకోలి, సన్నరాష్ట్రము, ఋషభకము, జీవకము, అడవిపెసర, వాయువిడంగములు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కము సిద్ధము జేయవలెను. పిమ్మట ఈ కల్కముతో 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థముల చెవులపిల్లి శిరస్సునందలి మాంసముతో కాచబడిన కషాయమును జేర్చి, మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. దీనిని $\frac{1}{8}$ తులము మోతాదు చొప్పున [illegible] చిన్నపిల్లల కిచ్చిన యెడల పుష్టి గలుగును.

676. శృంగీగుడ ఘృతము

శ్లో॥ కంటకారీద్వయం వాసా మృతా పంచపలం పృథక్
శతావర్యాః పంచదశ భార్గ్యా దశపలాని చ ॥
గోక్షురం పిప్పలీమూలం పృథక్ పలసమన్వితం ।
పాఠాంగా త్రిఫలం చైవ చతుర్గుణ జలే పచేత్ ॥
చతుర్భాగావశిష్టం తు కషాయ మవతారయేత్ ।
పురాతన గుడస్యాత్ర త్రి పలాని దశ దాపయేత్ ॥
ఘృతస్య పంచ దత్వా చ దత్వా దశపలం పయః ।
సర్వమేకీకృతం పక్త్వా చూర్ణమేషాం వినిక్షిపేత్ ॥

శృంగీ ద్వితోలకం జాతీఫలం గత్రిం త్రితోలకం ।
చతుస్తోలం లవంగం చ తుగాక్షీరీ పృథక్ పృథక్ ॥
గుడత్వగేలే చ తథా తోలకద్వయమానికే,
కుష్ఠంతోల చతుష్కం చ శుంఠ్యాస్తోలక సప్తకం ॥
పిప్పల్యాః పలమేకం చ తాళీశం తోలకత్రయం ।
జాతీకోశం తోలకైకం శీతే చ మధునః పలం ॥
తతః ఖాద్యా చ కర్షైకం అనుపానవిధిం శృణు।
కాష్ఠ మార్జారికా చూర్ణం మరిచం తచ్చతుర్గుణం ॥
ఏకీకృత్య వటీం యత్నాత్ కుర్యాన్మాష మితాం భిషక్ ।
తాసామేకాం చర్వయిత్వా పిబేదనుజలం కియత్ ॥
శృంగీ గుడఘృతం నామ సర్వరోగహరం పరం ।
అపివైద్య శతైస్త్యక్తం శ్వాసం హన్తి సుదారుణం ॥
... ... (భై-ర-హిక్కా-శ్వాస.)

వాసదము (సమూలము) 5 పలములు, పెద్దములకవేరు 5 పలములు, తెల్లిపేచరివేళ్లు 15 పలములు, గంటుభారంగి 10 పలములు, పల్లేరుకాయలు 1 పలము, మోడి 1 పలము, పాదిరివేళ్లు 3 పలములు ఇటుల గ్రహించి, వీని [illegible]యగొట్టి 10 ప్రస్థముల జలమునందు జేర్చి 2½ ప్రస్థములు మిగులు [illegible] వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 10 పలముల [illegible]మును, 5 పలములు ఘృతమును, 10 పలములు పాలను జేర్చి [illegible] గుడపాకము జేయవలెను. పిమ్మట ని పాకమునందు కర్కాటక [illegible]ములు, జాజికాయలు 3 తులములు, ఆకుపత్రి 3 తులములు, లవంగాలు 4 తులములు, వెదురుప్పు 4 తులములు, లవంగపట్ట 2 తులములు, ఏలకులు 2 తులములు, చంగల్వకోష్టు 4 తులములు, శుంఠి 7 తులములు, పిప్పళ్ళు 1 పలము, తాళిసపత్రి 3 తులములు, జాపత్రి 1 తులము ఇటుల గ్రహించి, వీనినెల్ల మెత్తగా చూర్ణించి వస్త్రగాళితముజేసి ఈ చూర్ణమును జేర్చి బాగుగా కలియగలిపి చల్లారబెట్టవలెను. అటుపిమ్మట 1 పలము తేనె నందు జేర్చి బాగుగా కలియగలిపి భద్రపరుపవలెను. ఇటుల సిద్ధము జేయబడిన శృంగీగుడఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవింప

వలెను. ఇందుకు అనుపానము — కాచ్చిన గోక్షీరము 1 భాగము, పటిక యాలపొడి 4 భాగములు ఈ రెండింటిని కలిపి మెత్తగా నూరి 1 [illegible] గింజల పరిమాణముగల గుటికలను చేసి ఒక్కొక్క [illegible] [illegible] కొత్తి జలపానము జేయుచుండవలెను. ఇందువలన శ్వాస, కాస, [illegible] [illegible] సయము, స్వరభంగము, అరుచి ఇత్యాది శమించును. ఇది శ్వాసరోగము [illegible] మిక్కిలి శ్రేష్ఠము.

677. కర్కటాది చూర్ణము

శ్లో॥ కర్కటశృంగీ విషా శుంఠీ ధాతకీ బిల్వబాలకం।
ముస్తా మంజిష్ఠా చ కోలస్య మధునా సహ లేహయేత్॥
[illegible]ం........................॥ (భై.ర.-బాలరోగ.)

కర్కటకశృంగి, అతివస, శొంఠి, ఆరెపువ్వు, మారేడుకండెలు, కురువేరు, తుంగముస్తలు, తొగరిజెలు ఇవి సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇత్యాది కర్కటాదిచూర్ణ మగును. దీనిని 10 గ్రాముల మోతాదు చొప్పున తేనెతో కలిపి యివ్విన చిన్నపిల్లలకు జనించు జ్వరము, అతిసారము, [illegible], ఛర్ది, రక్తస్రావము, కాస, శ్వాస ఇత్యాది శమించును.

678. కుళీరాది కషాయము

శ్లో॥ కుళీర-మధుకం ధాన్యమేలా చోశీరకోలకం।
వరా బిల్వయుతం క్వాథం హిక్కా ఛర్దినివారణం॥
(బ-రా-శ్లేష్మరోగ.)

కర్కాటకశృంగి, అతిమధురము, ధనియాలు, ఏలకులు, వట్టివేళ్ళు, తక్కోలములు, త్రిఫలములు, మారేడుపెంకు ఇవి సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలిచి కషాయవిధి ననుసరించి సిద్ధము చేయబడిన కషాయము 1 పలము మోతాదు చొప్పున సేవించిన హిక్కయు, ఛర్దియు శమించును.

(205) శ్లేష్మాతకః - నక్కెరిచెట్టు.

679. బహువారాది లేపము

శ్లో॥ బహువారస్య బీజం చ పిష్టం తచ్చార్ద్రికైస్సహ ।
కురంటం నాశయేచ్ఛీఘ్రం లేపనాన్నాత్ర సంశయః ॥
(క్షే-ర-వృద్ధిరోగ.)

నక్కెరకాయలోని గింజలను మెత్తగా చూర్ణించి, అల్లపురసముతో నూరి ముద్దచేయవలెను. దీనిని అండములను లేపనము జేసిన కురంటకమను వృద్ధిరోగము శమించును

(206) పునర్నవా - గలిజేరు.

680. పునర్నవాద్య ఘృతము

శ్లో॥ పునర్నవే ద్వే చ బలే పాఠే దన్తీం గుడూచీ మథ చిత్రకం చ।
నిదిగ్ధికాం చ త్రిఫలాని పక్త్వా ద్రోణావశేషే సలిలే తతస్తు॥
పూత్వా రసం ద్వే చ గుడాత్ పురాణాత్ తులే మధుప్రస్థ
యుతం సుశీతం।
మాసం నిదధ్యాత్ ఘృతభాజనస్థం పల్లే యవానాం పరతస్తు మాసాత్॥
[illegible] కృతైర్ద్విపలాంశికైః [illegible] త్వక్పత్రమేలా మరిచాంబులోధ్రైః।
[illegible] ధాన్వితం క్షౌద్రఘృత, పదగే జీర్ణే పిబేత్ వ్యాధిబలం సమీక్ష్య॥
[illegible] హత్వా దురోగం శ్వయథుం ప్రవృద్ధం ప్లీహాజ్వరారోచక
[illegible] మేహగుల్మాన్॥ ... ... (చ-శ్వయథు.)

[illegible] గలిజేరు వేరు, ఎఱ్ఱగలిజేరు వేరు, చిట్టాముట్టి, పేరాముట్టి, చిరుబొద్ది, నాగదన్తిమూలము, త్రిప్పతీగ, చిత్రమూలము, వాకుడు వీనిని ప్రత్యేకముగ 3 పలములు చొప్పున గ్రహించి, మెత్తగ నలియగొట్టి 64 ప్రస్థముల జలమునందుజేర్చి 16 ప్రస్థములు మిగులువరకు కషాయము గాచవలెను. ఇట్లు చల్లబడిన పిమ్మట మధుఘృతములచే పూయబడిన యొక భాండములోనికి వడియగట్టి అందు 200 పలముల పాతబెల్లమును గలుపవలెను. అందు ఆకుపత్రి, లవంగపట్ట, మిరియాలు శుద్ధలోహచూర్ణము వీనిని ప్రత్యేకముగ [illegible] పలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి ఈ చూర్ణమును, 1 ప్రస్థము

తేనెను జేర్చి బాగుగా కలియగలిపి అరిష్టవిధానమున బంధించి, యవరాశిలో నీ భాండమునుంచి కప్పి యొక మాస మట్లనే యుంచవలెను. పిమ్మట దీనిని వేరొక పాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము చేయబడి నట్టిది పునర్నవాద్యరిష్ట మనబడును. దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన హృద్రోగము, పాండువు, శ్వయథువు, ప్లీహోదరము, జ్వరము, అరుచి, ప్రమేహము, గుల్మము, భగందరము, అర్శము, కాస, శ్వాస, గ్రహణి, కుష్ఠము, కండు, శాఖావాతము, మలబంధము, హిక్క, కిలాసము, హలీమకము ఇయ్యవి శమించును.

681. పునర్నవా మండూరము

శ్లో॥ పునర్నవా త్రివృద్వ్యోష విడంగం దారుచిత్రకం ।
కుష్ఠం హరిద్రే త్రిఫలా దంతీ చవ్య కళింగకాః ॥
పిప్పలీ పిప్పలీమూలం ముస్తం చేతి పలోన్మితం ।
మండూరం ద్విగుణం చూర్ణాత్ గోమూత్రే ఽష్టగుణే పచేత్ ॥
కోలవద్గుటికాః కృత్వా తక్రేణాలోడ్య తా పిబేత్ ।
తాః పాండురోగాన్ ....॥ (చ-సం.)

తెల్లగలిజేరువేరు, తెగడవేరు, త్రికటుకములు, వాయువిడంగములు, దేవదారు, చిత్రమూలము, చంగల్వకోష్ఠు, పసుపు, మ్రానుపసుపు, [illegible] మూలము, చవ్యము, కొడిశపాలవిత్తులు, పిప్పళ్ళు, మోడి, [illegible] వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి మెత్తగా [illegible] వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట ఈ చూర్ణ మొత్తమునకు [illegible] అనగా—24 పలములు శుద్ధమండూర చూర్ణమును జేర్చి, వీని[illegible] బానలోనుంచి అందు 8 ప్రస్థములు గోమూత్రమును పోసి మెల్ల మెల్లగ కలుపుచు నదియంతయు గట్టిపడువరకును మందాగ్నిచే పాకమును జేయవలెను. అది కొంచెము వేడిగ నున్నప్పుడే రేగుగింజంత పరిమితిని గుటికలుగ జేసి యారబెట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది పునర్నవా మండూర మనబడును. దీనిని ఒకొక్క గుటిక చొప్పున తక్రానుపానముతో సేవించవలెను. ఇందువలన పాండువు, ప్లీహవృద్ధి, అర్శస్సు, విషమజ్వరము, శ్వయథువు, గ్రహణి, కుష్ఠము, క్రిమి యియ్యవి శమించును.

682 పునర్నవాద్య తైలము

శ్లో॥ పునర్నవా పలశతం జలద్రోణే విపాచయేత్ ।
తేన పాదావశేషేణ తైలప్రస్థం విపాచయేత్ ॥
త్రికటు త్రిఫలా శృంగీ ధాన్యకం కట్ఫలం వచా ।
[illegible] దేవదారు [illegible] ॥
మంజిష్ఠా పునర్నవా మూలం [illegible] తథా ।
[illegible] ॥
ఏషాం చ కార్షికం కల్కం [illegible] ।
[illegible]...... .... ॥
తైలం పౌనర్నవం నామ [illegible] ॥
(భై. ర. పాండు కామిలాది.)

తెల్లగలిజేరువేరు 100 పలములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16ప్రస్థముల జలమునందువేసి 4ప్రస్థములు మిగులునట్లుగా వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము తిలతైలమును, త్రికటుకములు, త్రిఫలములు, కర్కాటకశృంగి, ధనియాలు, కాయఫలచెక్క, కచోరాలు, [illegible], [illegible], దేవదారు, రేణుకలు, [illegible], తెల్లగలిజేరు వేరు, [illegible], నల్లజీలకర్ర, ఏలకులు, లవంగపట్ట, [illegible], [illegible], [illegible] వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా [illegible] జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియ[illegible] ఇయ్యది పునర్నవాతైల మనబడును. దీనిని పానాభ్యంగములు [illegible] కామిల, పాండు, హలీమకము, [illegible] రక్తపిత్తము, ప్రమేహము, కాస, శ్వాస, భగందరము, ప్లీహవృద్ధి, ఉదరము, జ్వరము, ఇవ్వియి నివారించును. శరీరమునకు కాంతి గలుగును. జఠరాగ్ని వృద్ధిబొందును.

683. పునర్నవా కషాయము

శ్లో॥ పునర్నవా నింబ పటోల శుంఠీ తిక్తామృతా దార్వ్యభయాకషాయః ।
సర్వాంగశోథోదర కాస శూల శ్వాసాన్వితం పాండుగదం నిహంతి ॥
(భై. ర. శోథ.)

తెల్లగలిజేరువేరు, వేపచెక్క, చేదుపొట్ల, శుంఠి, కటుకరోహిణి, తిప్పతీగె, మానుపసుపు (ఇచట కొందరు దార్వ్యభయా, అని చదివి దేవదారు నుపయోగింతు రున్నారు.) కరక్కాయలు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి సిద్ధము జేసిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన సర్వాంగశోఫ, ఉదరము, పార్శ్వశూల, శ్వాస, పాండు ఇత్యాది శమించును.

684. పునర్నవాది గుగ్గులు

శ్లో॥ పునర్నవా దార్వ్యభయా గుడూచీం పిబేత్సమూత్రాం
మహిషాక్షయుక్తాం।
త్వగ్దోషశోథోదరపాండురోగస్థౌల్యప్రసేకోర్ధ్వకఫామయేషు॥
(భై.ర.శోథ.)

తెల్లగలిజేరువేరు, మానుపసుపు, దేవదారు, కరక్కాయలు, తిప్పతీగె వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణ మొత్తమునకు సమముగ శుద్ధమహిషాక్షుగుగ్గులును జేర్చి, మెత్తగా మర్దించి 6 గ్రైనుల పరిమితిని గుటికలను జేయవలెను. ఇవ్వియే పునర్నవాదిగుగ్గు లనబడును. దీనిని ఒకొక్క గుటిక చొప్పున గోమూత్రముతో సేవించిన శోఫ, త్వగ్దోషము, ఉదరము, పాండు స్థౌల్యము, ప్రసేకము ఇత్యాది శమించును.

685. పునర్నవాది లేహ్యము

శ్లో॥ పునర్నవామృతాదారుదశమూలరసాఢకే।
ఆర్ద్రకస్వరసప్రస్థే గుడస్య చ తులాం పచేత్॥
తత్సిద్ధం వ్యోషపత్రైలాత్వక్పుష్పైః కార్షికైః పృథక్।
చూర్ణీకృతైః క్షిపేత్ శీతే మధునః కుడవం లిహేత్॥
లేహః పౌనర్నవో నామ శోథశూలనిషూదనః।
కాసశ్వాసారుచి హరో బలవర్ణాగ్నివర్ధనః॥ (భై.ర.శోథ.)

తెల్లగలిజేరువేరు, తిప్పతీగె, దేవదారు, దశమూలములు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, 16 ప్రస్థములు జలమునందు వేసి

4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను పిమ్మట నీ కషాయమున 1 ప్రస్థము అల్లపురసమును, 100 పలములు బెల్లమును జేర్చి మందాగ్నిచే లేహ్యపాకము జేయవలెను. త్రికటుకములు, అనుపత్రి, ఏలకులు, లవంగపట్ట, చవ్యము వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేసిన ఈ చూర్ణమును పై పాకమునందు జేర్చి బాగుగా కలియబెట్టి పాత్రను క్రిందకు దింపవలెను. చల్లబడిన పిమ్మట నందు 4 పలములు తేనె గలిపి భద్రపరచవలెను. ఇట్లు సిద్ధము జేయబడినదానికి పునర్నవాదిలేహ్య మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన శోథ,శూల, కాస, శ్వాస, అరుచి ఇయ్యావి శమించును. బలము, వర్ణము గలుగును. జాఠరాగ్ని వృద్ధిబొందును

686. పునర్నవాది ఘృతము

శ్లో॥ పునర్నవా తులాం గృహ్యా జలద్రోణే విపాచయేత్ ।
చతుర్భాగావశేషేణ ఘృతప్రస్థం విపాచయేత్ ॥
భూనింబ విజయాం శుఠీ శోథఘ్న్యమరదారుభిః ।
కాసం శ్వాసం జ్వరం హన్తి శోథం చాపి సుదారుణం ॥
(భై - శోథ.)

[illegible]లిజేరువేరు 100 పలములు గ్రహించి, మెత్తగా [illegible] జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి [illegible] [illegible]ట నీ కషాయమున 1 ప్రస్థము ఘృతమును, నేలవేము, [illegible] [illegible] తి, తెల్లగలిజేరువేరు, దేవదారు వీనిని ప్రత్యేకముగ 1 పలము [illegible] చి, మెత్తగా దంచి పిండిము జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది పునర్నవాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన శోథ, కాస, శ్వాస, జ్వరము ఇయ్యావి శమించును

687. సుకుమార రసాయనము (పునర్నవాది)

శ్లో॥ పచేత్పునర్నవతులాం తథా దశపలాః పృథక్ ।
దశమూలపయస్యాశ్వగంధైరండశతావరీః ॥

ద్విపంచభిః కాశ్మర్యమూలపౌటలికాన్వితైః ।
వహేఽపామష్టభాగే స్థితే త్రింశత్పలం గుడాత్ ॥
ప్రస్థమేరండతైలస్య ద్వౌ ఘృతాత్పయసస్తథా ।
ఆవపేత్ ద్విపలాంశం చ కృష్ణా తన్మూలసైంధవం ॥
యష్టీమధుకమృద్వీకా యవానీ నాగరాణి చ ।
తత్సిద్ధం సుకుమారాఖ్యం సుకుమారం రసాయనం ॥
(వా-చి-వృద్ధి.)

...　　...　　...　　...

తెల్లగలిజేరువేరు 100 పలములు, దశమూలములు 10 పలములు, జీవన్తి 10 పలములు, పెన్నేరుగడ్డ 10 పలములు, ఆముదపువేరు 10 పలములు, పిల్లిపీచరవేళ్లు 10 పలములు, చిన్నదర్భవేళ్లు 10 పలములు, పెద్దదర్భవేళ్ళు 10 పలములు, బర్హాన్సువేళ్ళు 10 పలములు, రెల్లువేళ్ళు 10 పలములు, చెరుకువేళ్లు 10 పలములు, కిక్కిసవేళ్లు 10 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 64 ప్రస్థముల జలమునందు వేసి 8 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 30 పలముల బెల్లమును, 1 ప్రస్థము ఏరండతైలమును, 2 ప్రస్థములు ఘృతమును, 2 ప్రస్థములు పాలను జేర్చవలెను. మరియు, పిప్పళ్లు, మోడి, సైంధవలవణము, అతిమధురము, ద్రాక్ష, ఓమము, శుంఠి వీనిని ప్రత్యేకముగ 2 పలముల చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్రగాళితము జేసి, ఈ చూర్ణమును [illegible] జేర్చి మందాగ్నిచే అవలేహపాకమును జేసి, దింపి చల్లార్చి [illegible] సిద్ధము జేయవలెను. దీనిని సుకుమార రసాయనమనబడును. దీనిని [illegible] మోతాదు చొప్పున సేవించవలెను. ఇందువలన వర్ధ్మరోగము [illegible] గుల్మము, అర్శస్సు, యోనిశూల, మేఢ్రశూల, వాతవికారము [illegible] ఉదరము, ఖుడవాతము, ప్లీహావృద్ధి, విబంధము ఇవ్వన్నియు శమించును. యోని దోషమును శోధించి వంధ్యాత్వమును బోగొట్టును.

(207) సప్తపర్ణః - ఏడాకులపొన్న.

88. సప్తచ్ఛదాది క్వాథము

శ్లో॥ సప్తచ్ఛదోశీరపటోలముస్తహరీతకీతిక్తకరోహిణీభిః ।
యష్ట్యాహ్వరాజద్రుమచందనైశ్చ క్వాథః పిబేత్ పాకహరం
ముఖస్య॥
(భై-ర-ముఖరోగ.)

ఏడాకులపాల చెక్క, వట్టివేరు, చేదుపొట్ల, తుంగముస్తలు, కరక్కాయలు, కటుకరోహిణి, అతిమధురము, కేలచెక్క, రక్తచందనము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి సిద్ధము జేయబడిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున పానము జేసిన ముఖపాకము (నోటిపూత) శమించును.

689. సప్తచ్ఛదాది తైలము

శ్లో॥ సప్తచ్ఛదస్య వాసాయాః పిచుమర్దస్య చాంభసా।
తైలప్రస్థం పచేత్కల్కైస్త్రిశా దార్వీఫలత్రికైః॥
వ్యోషేంద్రయవమంజిష్ఠాఖదిరక్షారసైంధవైః।
గోమూత్రస్యాఢకం దత్వా శనైర్మృదునాగ్నినా॥
పద్మినీకంటకం చిప్పం కదరం వ్యంగనీలికే।
జాలగర్దభకం చైతత్ త్వగ్దోషాంశ్చ వినాశయేత్॥ (భై-ర-క్షుద్రరోగ.)

ఏడాకులపాల చెక్క, అడ్డసరపు వేళ్లు, వేపచెక్క వీనిని ప్రత్యేకము 10 పలముల చొప్పున గ్రహించి, మెత్తగా నలియగొట్టి, 16 ప్రస్థముల జలమందు వేసి, 4 ప్రస్థములు మిగులు వరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము తిలతైలమును, 4 ప్రస్థములు గోమూత్రమును. పసుపు, మానుపసుపు, త్రిఫలములు, త్రికటుకములు, కొడిశపాలవిత్తులు, మంజిష్ఠ, చండ్రచెక్క, యవక్షారము, సైంధవలవణము వీనిని ప్రత్యేకము [illegible] చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి సిద్ధము జేసిన కల్క[illegible]పాత్రిలో జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. [illegible]చ్ఛదాదితైల మనబడును. దీనిని అభ్యంగము జేసిన పద్మినికంట[illegible]గము (గోరుచుట్టు), కదరము, వ్యంగము, నీలిక, జాలగర్దభము, త్వగ్దోషములును శమించును.

(208) సర్షపః - ఎర్రావాలు.

690. సర్షపాది ధూపము

శ్లో॥ సర్షపా నింబపత్రాణి మూలమశ్వఖురా వచా।
భూర్జపత్రం ఘృతం ధూపః సర్వగ్రహనివారణః॥
(వా-ఉ-బాలరోగ.)

ఎర్రినాలు, వేపాకులు, వేపవేరు, విష్ణుక్రాంత, వస, భుజపత్రియాకు, వీనిని సమాంశముగ గ్రహించి, మెత్తగా చూర్ణించవలెను. పిమ్మట ఆ చూర్ణమును ఘృతముతో తడిపి బొగ్గునిప్పులపై వేసిన అందుండి ధూమము వచ్చును. ఆ ధూమమును రోగికి తగులునట్లు జేసినచో చిన్నపిల్లలకు జనించిన గ్రహవికారములెల్ల శమించును

691. సిద్ధార్థక ఘృతము

శ్లో॥ సిద్ధార్థకా వచా హింగు ప్రియంగు రజనీద్వయం।
మంజిష్ఠా శ్వేతకటభీ వచా శ్వేతాద్రికర్ణికా॥
నింబస్య పత్ర బీజం తు నక్తమాలశిరీషయోః।
సురాహ్వం త్ర్యూషణం సర్పిః గోమూత్రే త్రైశ్చతుర్గుణే॥
సిద్ధం సిద్ధార్థకం నామ పానే నస్యే చ యోజితం।
గ్రహాన్ సర్వాన్ నిహన్త్యాశు విశేషాదసురాన్ గ్రహాన్॥
... ... (వా-ఉ-భూత.)

తెల్లావాలు, వస, ఇంగువ, ప్రేంఖణము, పసుపు, మానుపసపు, మంజిష్ఠ, తెల్లగురివెందవేళ్లు, వస, తెల్లవిష్ణుక్రాంత, వేపాకులు. గానుగవిత్తులు, దిరిసెన గింజలు, దేవదారు, త్రికటుకములు వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట నీ కల్కముతో 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థముల [illegible] మును జేర్చి మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. [illegible] జేయబడినట్టిది సిద్ధార్థక ఘృత మనబడును. దీనిని ½ తులము మోతా[illegible] సేవించవలెను. మరియు దీనిని నస్యరూపముగ గూడ నుపయో[illegible] ఇందువలన సర్వగ్రహదోషములు, విషము, ఉన్మాదము, [illegible]ము, అపస్మారము ఇవ్వన్నియు శమించును.

692. సిద్ధార్థకాది గుటిక

శ్లో॥ సిద్ధార్థకవ్యోషవచాశ్వగంధానిశాద్వయం హింగు పలాండుకందం।
బీజం కరంజాత్ కుసుమం శిరీషాత్ ఫలం చ వల్కాశ్చ కపిత్థవృక్షాత్॥
సమాంశిమంథం సనతం సకుష్ఠం స్యోనాకమూలం కిణిహీ సితా చ।

బస్తస్య మూత్రేణ విభావితం తత్ పిత్తేన గవ్యేన గుడాన్ ... ధ్యాత్ ॥

దుష్టవ్రణోన్మాదతమోనిశాంధాన్ ....

.... తే సాధయంత్యంజనతస్త్వలేపైః ॥ (వా-చి-భూత)

తెల్లావాలు, త్రికటుకములు, ఇస, వెన్నెరుగడ్డ, పసుపు, మానుపసుపు, ఇంగువ, నీరుల్లిపాయలు, గానుగవిత్తులు, దిరిసెనపువ్వు, వెలగకాయలోనిగుజ్జు, వెలగపట్ట, సైంధవలవణము, గంధితగరము, చంగల్వకోష్ఠు, పెద్దమానుపేరు, గిలిగిచ్చబీజములు, చక్కెర వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము చేయవలెను. పిమ్మట నీ చూర్ణమును మేకమూత్రముతో ఒకరోజు నూరి మర్దన జేయవలెను. తరువాత గోపిత్తముతో నూరి 5 గ్రేనుల పరిమితిని గుటికలు జేసి ఛాయాశుష్కము జేయవలెను ఇట్లు సిద్ధము జేయబడినట్టిది సిద్ధార్థకాదిగుటిక యనబడును. దీనిని ఒకొక్క గుటికను మెత్తగా నరగదీసి అంజన-నస్య-లేప రూపమున నుపయోగించవలెను ఇందువలన దుష్టవ్రణము, ఉన్మాదము, తిమిరము, రాత్ర్యంధము, బద్ధోదరము, జలమగ్నజవికారము, విషదగ్ధక్షతజవ్రణము, సర్పవిషము ఇవి యెల్ల శమించును.

(209) సింధువారః - వావిలిచెట్టు.



693. నిర్గుండ్యాది తైలము

...సమూలపత్రాం నిర్గుండీం పీడయిత్వా రసేన తు ।
తేన సిద్ధం సమం తైలం నాడీవ్రణవిశోధనం ॥
...ం పామాపచీనాం తు పానాభ్యంజనతావనస్యైః ।
వివిధేషు చ రోగేషు తథా సర్వవ్రణేషు చ ॥ (శై-గ-నాడీవ్ర ౧౧.)

వావిలిని సమూలపత్రముగ గ్రహించి, మెత్తగా దంచి స్వరసము తీయవలెను. పిమ్మట నీ స్వరసమునకు సమముగా తిలతైలమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను దీనిని పానాభ్యంజన నస్య రూపమున నుపయోగించిన నాడీవ్రణము, పామ, అపచి మున్నగు సమస్త వ్రణములును శమించును.

(210) సువర్చలా - సూర్యకాంతపుచెట్టు.

694. సూర్యావర్తాది మహానీల తైలము

శ్లో॥ ఆదిత్యవర్ణ్యా మూలాని కృష్ణసైరేయకస్య చ ।
సురసస్య చ పత్రాణి ఫలం కృష్ణశణస్య చ ॥
మార్కవః కాకమాచీ చ మధుకం దేవదారు చ ।
పృథగ్దశపలాంశాని పిప్పల్యస్త్రిఫలాఞ్జనం ॥
ప్రపౌండరీకం మంజిష్ఠా లోధ్రం కృష్ణాగరూత్పలం ।
ఆమ్రాస్థి కర్దమః కృష్ణః మృణాలం రక్తచందనం ॥
నీలీ భల్లాతకాస్థీని కాసీసం మదయన్తికా ।
సోమరాజ్యసనః శస్త్రం కృష్ణౌ పిండీతచిత్రకౌ ॥
పుష్కరార్జునకాశ్మర్యామ్రజమ్బూఫలాని చ ।
పృథక్ పంచపలాంశాని తైః పిష్టైరాఢకం పచేత్ ॥
వైభీతకస్య తైలస్య ధాత్రీరసచతుర్గుణం ।
కుర్యాదాదిత్యపాకం వా యావచ్ఛుష్కో భవేద్రసః ॥
లోహపాత్రే తతః పూతం సంశుద్ధముపయోజయేత్ ।
పానే నస్యక్రియాయాం చ శిరోభ్యంగే తథైవ చ ॥
ఏతచ్చక్షుష్యమాయుష్యం శిరసః సర్వరోగనుత్ ।
మహానీలమితిఖ్యాతం పలితఘ్నమనుత్తమం ॥ (చ-చిస్థా.యా.)

సూర్యకాంతపుచెట్టు వేళ్లు, నల్లగోరింటవేళ్ళు, తులసియాకు[illegible] పాసలు, గుంటగలగరాకు, కామంచియాకులు, అతిమధురము, దేవ[illegible] ప్రత్యేకముగ 10 పలములు చొప్పున గ్రహించవలెను. పిప్పళ్లు, [illegible] రసాంజనము, పుండరీకపుష్పము, మంజిష్ఠ, లొద్దుగపట్ట, కృష్ణాగ[illegible] లువ దుంప, మామిడిజీడి, నల్లబంకమన్ను, తామరతూడు, రక్తచందనము, నీలీ పత్రము, నల్లజీడిగింజలు, అన్నభేది, మాలతీపువ్వులు, బావంచాలు, వేగిసపట్ట, లోహచూర్ణము, . నల్లముంగకాయలు, నల్లచిత్రమూలపుఆకులు, పుష్కరమూలము, మద్దిచెక్క, పెద్దగుమ్మడివేరు, మామిడిపండు, నేరేడుపండ్లు వీనిని ప్రత్యేకముగ 5 పలములు చొప్పున గ్రహించవలెను. పిమ్మట వీనినన్నింటిని మెత్తగా నలియగొట్టి కల్కమును సిద్ధము చేయవలెను. దీని నొక లోహపు పాత్రయందుంచి, అందు 4 ప్రస్థములు తానికాయగింజలనుండి తీసిన తైల

మును, 16 ప్రస్థముల ఆవుపాలను చేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. తరువాత యీ తైలపాత్రను శ్రీగంధసహితముగ సంస్కరించి దగ్రాంశుమతియు నగరుపొడుము సెంటులోనైన నుంచి వడియగట్టవలెను. ఇట్టుల సిద్ధము చేయబడినట్టిది మహానీల తైల మనబడును. దీనిని పానవస్య-శిరోభ్యంగముల కుపయోగించవలెను. ఇందువలన శిరోరోగములును, పలితమును బోవును నేత్రములకు మిగుల హితకరము.

625. సూర్యావర్తాది బృహత్కింకిణీ తైలము

శ్లో॥ కింకిణీప్రస్థమేకం చ ప్రస్థం సహాచరస్య చ।
కృష్ణధుస్తూరకప్రస్థం ప్రస్థం చ సింధువారకం॥
పచేద్ద్రోణం జలం దత్వా పాదశేషం సముద్ధరేత్।
తైలప్రస్థం విపక్తవ్యం ద్రవ్యాణ్యేతాని దాపయేత్॥
యష్టీ కణా పయోదం చ గ్రంథికం పద్మమేవ చ।
సముద్రాన్తా తథా శృంగీ కింకిణీబీజసోమకం॥
రాస్నా మధురికా ఝంటీ మాలాప్రియంగమేవ చ।
విషమాధుకమంజిష్ఠావల్కలం శిగ్రుసంభవం॥
ఏషాం కర్షద్వయం చైవ పిష్ట్వా చాత్ర సమావపేత్।
నిహన్తి పూతికర్ణం చ.................... (భై-ర-శిరోరోగ.)

సూర్యకాంతపుచెట్టు (సహూలము) 1 ప్రస్థము, గోరింటవేళ్లు 1 ప్రస్థము, నల్లయుమ్మెత్తాకులు 1 ప్రస్థము, వావిలాకులు 1 ప్రస్థము ఇట్టుల గ్రహించి, చిలియగొట్టి 16 ప్రస్థములు జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులునట్లు కాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 1 ప్రస్థము తిల తైలమును, అతిమధురము, పిప్పళ్లు, తుంగముస్తలు, కచోరాలు, చంగల్వకోష్టు, దూలగొండివేళ్ళు, కర్కాటకశృంగి, సూర్యకాంతపుబీజములు, నల్లయుమ్మెత్తగింజలు, సన్నరాష్ట్రము, చాగదుంప, గోరింటవేరు, ఈశ్వరివేరు, విషమాధుకమను ద్రవ్యవిశేషము, మంజిష్ఠ, మునగపట్ట వీనిని ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి, మెత్తగా దంచి సిద్ధము జేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇత్యాది బృహత్కింకిణీ తైల మనబడును. దీనిని పూరణాభ్యంజన రూపమున ప్రయోగించిన పూతి

కర్ణము, కర్ణస్రావము, కర్ణకండూ, కర్ణనాదము, కర్ణశోథ, బాధిర్యము, శిరో రోగము, నేత్రరోగము, మన్యాస్తంభము, గలగ్రహము ఇత్యాది శమించును.

(211) సూరణః - కంద.

696. బృహచ్ఛూరణ మోదకము

శ్లో॥ సూరణషోడశభాగా వహ్నేరష్టౌ మహౌషధస్యాతః ।
అర్ధేన భాగయుక్తం మరిచస్య తతోఽపి చార్ధేన త్రిఫలా
కణా సమూలా తాలీసారుష్కర కృమిఘ్నానాం ।
భాగా మహౌషధసమా దహనాంశా తాలమూలీ చ ॥
భాగాః సూరణతుల్యా దాతవ్యా వృద్ధదారకస్యాపి ।
భృంగైలే మరిచాంశే సర్వాణ్యేకత్ర సంచూర్ణ్య ॥
ద్విగుణేన గుడేన యుతః సేవ్యోఽయం మోదకః ప్రకామధ్నైః ।
గురు వృష్యభోజ్యరహితైస్త్వేతచ్ఛేషూపద్రవం కుర్యాత్ ॥
భస్మకమనేనజనితం పూర్వమగస్త్యస్య ప్రయోగరాజేన ।
భీమస్య మారుతేరపి యేన తౌ మహాశనౌ జాతౌ ॥
అగ్నిబలవృద్ధిహేతుర్న్న కేవలం సూరణో మహావీర్యః ।
ప్రభవతి శస్త్రక్షారాగ్నిభిర్వినా హ్యర్శసాం భేషః ॥
... ... (భై-ర-అర్శస్సు.)

కందగడ్డ (పైని తోలుదీసి శుభ్రపరచినట్టిది) 16 భాగములు, [illegible] మూలము 8 భాగములు, శుంఠి 4 భాగములు, మిరియాలు 2 భా[illegible] త్రిఫలములు (ప్రత్యేకముగ) 4 భాగములు, పిప్పళ్లు 4 భాగములు, [illegible] 4 భాగములు, తాలీశపత్రి 4 భాగములు, నల్లజీడిగింజలు 4 [illegible], వాయువిడంగాలు 4 భాగములు, నేలతాడిగడ్డలు 8 భాగములు, వృద్ధదారుక బీజములు 16 భాగములు, లవంగపట్ట 2 భాగములు, ఏలకులు 2 భాగములు ఇటుల గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణ మొత్తమునకు ద్విగుణముగా బెల్లమును గ్రహించి, ఈ రెండంటిని గలిపి మెత్తగా భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది బృహచ్ఛూరణమోదక మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున సేవించవలెను దీనిని సేవించునప్పుడు గురుగుణము గలిగినట్టియు, వృష్యమైనట్టియు ఆహా[illegible]

మును భుజింపవలెను. లేనిచో భస్మకాగ్ని మున్నగు నుపద్రవములు జనించును. ఇందువలన శస్త్రక్షారాది ప్రయోగము లేకయే అర్శోవ్యాధి సంప్రాప్తముగ శమించును. మరియు, జాఠరాగ్ని వృద్ధిపొందును. శోఫ, శ్లీపదము, గరోదగము, గ్రహణి, వాతజహిక్క, శ్వాస కాస, రాజయక్ష్మ, ప్రమేహము, ప్లీహవృద్ధి యివి యెల్ల శమించును. వలీపలితములు గూడ శమించును. మేధాశక్తియు, శుక్రవృద్ధియు గలుగును.

697. స్వల్పసూరణ మోదకము

శ్లో॥ మరిచ మహౌషధ చిత్రక సూరణభాగా యథోత్తరం ద్విగుణాః
సర్వసమో గుడభాగః సేవ్యోఽయం మోదకః సిద్ధఫలః॥
జ్వలనం జ్వలయతి జాఠరమున్మూలయతి గుల్మశూలగదాన్।
నిశ్శేషయతి శ్లీపదమునశ్యమర్శాంసి నాశయత్యాశు॥
(భై-గ-అర్శస్సు.)

మిరియాలు 1 భాగము, శొంఠి 2 భాగములు, చిత్రమూలము 4 భాగములు, కందదుంప (తోలుదీసి శుభ్రపరచినది) 8 భాగములు ఇటుల గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణమొత్తమునకు సమముగ బెల్లమును జేర్చి, మెత్తగా నూరి భద్రపరచవలెను. ఇయ్యది స[illegible]ణమోదక మనబడును దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున [illegible]సి. ఇందువలన జాఠరాగ్ని వృద్ధిపొందును. ఉదరము, గుల్మము, [illegible]పదము, అర్శస్సు ఇయ్యవి శమించును. అర్శోవ్యాధి కిది మిగుల [illegible]

(212) సైరేయకః - గోరింట.

698. సహచరాది తైలము

శ్లో॥ సమూలశాఖస్య సహాచరస్య తులాం సమేతాం దశమూలతశ్చ।
పలాని పంచాశదభీరుతశ్చ పాదావశేషం విపచేద్వహేఽపాం॥
తత్ర సేవ్య నఖకుష్ఠహిమైలాస్పృక్ ప్రియంగు నలికాంబు శిలాజైః॥
లోహితానలద లోహసురాహ్వైః కోటవా మిశితురుష్కనఖైశ్చ॥

తుల్యం క్షీరం పాకే తైలపాత్రం సిద్ధం కృత్వా ... హన్తి వాతాన్

కంపాక్షేప స్తంభశోషాదియుక్తాన్ గుల్మోన్మాదా పీనసా
యోనిరోగాన్ ॥
(...)

తెల్లగోరింట (సమూలము) 100 పలములు, దశమూలములు 50 పలములు, పిల్లిపీచరవేళ్లు 50 పలములు వీని నెల్ల మెత్తగా నలియగొట్టి 64 ప్రస్థముల జలమునందువేసి 16 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమునందు 4 ప్రస్థములు తిలతైలమును, 4 ప్రస్థములు పాలను, వట్టివేరు, నఖంచిప్పలు, చంగల్వకోష్టు, పచ్చకర్పూరము, ఏలకులు, స్పృక్క యను గంధద్రవ్యము, పేరింఖిణపువ్వు, వడపత్రిక, ... వేరు, గోమూత్రం శిలాజతు, రక్తచందనము, తెల్లవట్టివేరు, కృష్ణాగరు, దేవదారు, గుగ్గులు, లోద్ర, సాంబ్రాణి, గ్రంధితగరము వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి సిద్ధము జేసిన కల్కమును జేర్చి, మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది సహచరాది తైల మన బడును. దీనిని పానాభ్యంగరూపమున నుపయోగించిన కంపవాతము, ఆక్షేపక వాతము, ఊరుస్తంభము, శుష్కవాతము, గుల్మము, ఉన్మాదము, పీనసము, యోనిరోగము ఇయ్యవి శమించును.

699. దాస్యాది (నీల సైరేయక) కషాయము:-

శ్లో॥ దాసీ దారు కలింగలోహితలతా శ్యామాకపాఠా...
శు శ్యోశీరకిరాతమంజకణా త్రాయంతికా వహ్నికైః
వజ్రీ ధాన్యక నాగరాబ్ధ సరలైః శిగ్ర్వంబునింబాశివా వా...
పర్పటపర్ణమూలకటుకా వస్త్రామృతా పుష్కరైః
ధాతుపం విషమం ....
రోగోఽయం మునిభిః పురా నిగదితో జీర్ణజ్వరే మస్తకే ।
(వై-...)

నల్లగోరింటవేళ్లు, దేవదారు, కొడిశపాలవిత్తులు, మంజిష్ట, నల్లతెగడ వేరు, చిరుబొద్ది, కచోరాలు, శుంఠి, వట్టివేరు, నేలవేము, గజపిప్పలి, కరక ... , పద్మకాష్ఠము, చెముడువేరు, ధనియాలు, ... , ... స్తౌ,

నగళ్ళదారు, మునగపట్ట, మరువేరు, పెద్దములక, కరక్కాయలు, వాకుడు, పర్పాటకము, దర్భమూలము, కటుకరోహిణి, సుగంధిపాల, తిప్పతీగె, పుష్కరమూలము, వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి, సిద్ధము జేయబడిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన ధాతుగతజ్వరము, విషమజ్వరము, సన్నిపాతజ్వరము, కామశోకాదిజజ్వరము, ఛర్ది ఇవ్వన్నియు శమించును.

700. సైరేయకాది క్వాథము

శ్లో॥ సహాచర ముస్తగుడూచీ భార్గీత్కటవిశ్వవాలకక్వథితం ।
పేయమిదం మధుమిశ్రం సద్యో జ్వరశూలనుత్ సూతాయాః ॥
(భై. ర-సూతిక.)

తెల్లగోరింటవేరు, తుంగముస్తెలు, తిప్పతీగె, గోతెనుగోసరు (సమూలము), శుంఠి, మరువేరు, వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధి ననుసరించి సిద్ధము జేయబడిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున పానము జేసిన సూతికా జ్వరము వెంటనే శమించును.

701, సహాచర ఘృతము

శ్లో॥ సహాచరతులాక్వాథే క్వాథే చ దశమూలజే ।
[illegible]షస్య కషాయే చ ఘృతప్రస్థం విపాచయేత్ ॥
[illegible] దత్వా పంచకోలం క్రిమిఘ్నం పటుపంచకం ।
[illegible]దమరత్రియం వృశ్చికాళీం సింధూరగమపి గైరికం ॥
[illegible]్యాదేతత్ ఘృతం న్యచ్ఛం నీలికాం తిలకాలకం ।
[illegible]వేష్టకం పాదదారీం చ ముఖదూషికాం ॥ (భై-ర-క్షుద్రరోగ.)

తెల్లగోరింటవేళ్ళ కషాయము 6¼ ప్రస్థములు, దశమూలకషాయము 6¼ ప్రస్థములు, దిరిసెనచెక్క కషాయము 6¼ ప్రస్థములు, ఘృతము 1 ప్రస్థము, పంచకోలములు, వాయువిడంగములు, లవణపంచకము, క్షారత్రయము, తేలుకొండిచెట్టు, గిరిసింధూరము, కావిరాయి వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి సిద్ధము జేసిన కల్కమును వీని నన్నింటిని నొక పాత్రలో జేర్చి, మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టి,

వలెను. ఇట్టుల సిద్ధము జేయబడినట్టిది సహాచరఘృత మనబడును. దీనిని అభ్యంగము జేసిన త్వచ్ఛము, నీలిక, వ్యంగము, తిలకాలకము, అంగులీవేష్టకము, పాదదారి, ముఖదూషిక ఇవ్వన్నియు శమించును.

(213) స్యోనాకః — పెద్దమాను.
దీనిని గురించిన ప్రత్యేక యోగములు గానరావు.

(214) హారిద్రా — పసుపు.

702. పారిభద్రాద్ది హారిద్రా ఖండము

శ్లో॥ స్వరసం పారిభద్రస్య ప్రస్థమాదాయ యత్నతః।
తదర్ధాం చ సితా దత్వా ఘృతం కుడవసమ్మితం ॥
ప్రస్థార్ధం రజనీచూర్ణం దత్వా పాకం సమాచరేత్।
యదా దర్వీ ప్రలేపః స్యాత్ తదైషాం చూర్ణమాక్షిపేత్ ॥
చిత్రకం త్రిఫలా ముస్తం విడంగం కృష్ణజీరకం।
యమానీద్వయసిద్ధార్థం నిర్గుండీఫలమేవచ ॥
పాఠా విడంగకం చైవ పారిబాద్యయ వాసకా।
పలాశబీజం వ్యోషం చ త్రివృద్దన్తీ సరేణుకా ॥
అశ్వగన్ధం సోమరాజీ చ ప్రత్యేకం తు ద్వికార్షికం।
తతో మాషాష్టకం భక్షేత్ తోయం చానుపిబేన్నరః ॥
క్రిమీంశ్చ వింశతివిధాన్ నాశయేన్నాత్ర సంశయః
... ...
హారిద్రా ఖండనామాయం సర్వవ్యాధినిషూదనః।
ప్రాణినాం హితకామో హి ప్రాహ నాగార్జునో ము[illegible]
(భై-ర-క్రిమిరోగ.)

వాడిదచెక్క స్వరసము 1 ప్రస్థము, చక్కెర ½ ప్రస్థము, ఘృతము పలములు, పసుపుచూర్ణము ½ ప్రస్థము, ఇట్టుల గ్రహించి, వీని నన్నింటిని నొక పాత్రలో జేర్చి, మందాగ్నిచే పాకము జేయవలెను. ఈ పాకము చిక్కబడి దర్వీకంటుకొను సమయమునందు, చిత్రమూలము, త్రిఫలములు, తుంగ ముస్తలు, వాయువిడంగాలు, నల్లజీలకర్ర, ఓమము, అజమోదము, తెల్లావాలు, వావిలివిత్తులు, చిరుబొద్ది, వాయువిడంగాలు, తెల్లసుగంధిపాల

నల్లసుగంధిపాల, అడ్డసరపువేరు, మోదుగమాడలు, త్రికటుకము
తెగడవేరు, నాగదంతీమూలము, రేణుకలు, వేపగింజలు, బావంచాలు !
ప్రత్యేకముగ 2 తులములు చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, వ
గాళితము జేసి ఈ చూర్ణమును జేర్చి బాగుగా కలియగలిపి పాత్రిను క్రిం
దింపవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది హారిద్రాఖండ మనబడును. ఓ
½ తులము మోతాదు చొప్పున సేవించుచు శీతజలమును పానము జే
చుండవలెను. ఇందువలన క్రిములు, దుష్టవ్రణము, నాడీవ్రణము, కుష్ఠ
భగందరము, శీతపిత్తము, విద్రధి, దద్రువు, చర్మదలము, అజీర్ణము, శో
గుల్మము, శ్వయథు ఇయ్యవి శమించును. బలము, పుష్టియు గలుగును.

703. నిశాద్యతైలము

శ్లో॥ నిశార్కక్షీర సింధ్వగ్ని పురాశ్వహానవత్సకైః।
సిద్ధమభ్యంజనే తైలం భగందరవినాశనం॥ (భై-ర. భగంద

పసుపు, జిల్లేడుపాలు, సైంధవలవణము, చిత్రమూలము, గుగ్గులు, గన్నే
వేళ్లు, కొడిశపాలపట్ట వీనిని ప్రత్యేకముగ 3 తులములు చొప్పున గ్రహిం
యిందలి యర్కక్షీరమును విడచి మిగిలిన ద్రవ్యములను మెత్తగా దం
పిమ్మట జిల్లేడుపాలను గూడ కలిపి కల్కమును సిద్ధము జేయవలెన
ఒక [illegible]రత్రియం కల్కమును, 1 ప్రస్థము తైలమును, 4 ప్రస్థములు జలము
జేర్చి [illegible]దేతత్ తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది నిశాద్యతై
మనబడు [illegible]వేష్టకం ప్యంగము జేసిన భగందరవ్రణము శమించును.

704. హారిద్రాదిగణ కషాయము

(వా-సూ-అ-15.

హారిద్రాదిగణమున జెప్పబడిన ద్రవ్యములను సమాంశములు గ్రహించి,
మెత్తగ నలియగొట్టి కషాయవిధి ననుసరించి, సిద్ధము జేయబడిన కషాయమును
1 పలము మోతాదు చొప్పున సేవించిన దోషపాక మగును. కఫము, ఆమాతీ
సారము, మేదోవృద్ధి, అఢ్యవాతము, స్తన్యదోషము ఇయ్యవి శమించును.

705. దార్వ్యాది తైలము

శ్లో॥ దార్వ్యాశ్చ దశమూలస్య క్వాథేన మధుకస్య చ।
కదల్యాః స్వరసేనాపి పచేత్తైలం తిలోద్భవం॥
కల్కైః కుష్ఠవచాశిగ్రు శతపుష్పా రసాంజనైః।
దేవదారు యవక్షార స్వర్జికాబిడసైంధవైః॥
కర్ణశూలం కర్ణనాదం బాధిర్యం పూతికర్ణకం।
కర్ణక్ష్వేడం జంతుకర్ణం కర్ణపాకం చ దారుణం॥
... ...
తైలం దార్వ్యాదికం హన్తి కర్ణస్రావం తథైవ చ॥
(భై-ర-కర్ణరోగ.)

మ్రానుపసపు కషాయము 1 ప్రస్థము, దశమూలకషాయము 1 ప్రస్థము, అతిమధురకషాయము 1 ప్రస్థము, అరటిదుంప స్వరసము 1 ప్రస్థము, తిల తైలము 1 ప్రస్థము ఇటుల నొక పాత్రలో జేర్చి, చంగల్వకోష్టు, వస, మునగ పట్ట, శతపుష్పి, రసాంజనము, దేవదారు, యవక్షారము, సర్జక్షారము, బిడా లవణము, సైంధవలవణము వీనిని ప్రత్యేకముగ ½ పలము చొప్పున గ్రహించి మెత్తగా దంచి సిద్ధము జేసిన కల్కమును గూడ నందు గలిపి, మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది దార్వ్యాది తైల మనబడును. దీనిని కర్ణపూరణము జేసిన కర్ణశూల, కర్ణనాదము, బాధిర్యము, పూతికర్ణము, కర్ణక్ష్వేడము, క్రిమికర్ణము, కర్ణపాకము, కర్ణ... కర్ణప్రతినాహము, కర్ణశోఫ, కర్ణస్రావము ఇయ్యవి శమించును.

(215) హరీతకీ - కరక్కాయ.

706. కంసహరీతకి

శ్లో॥ ద్విపంచమూలస్య పచేత్కషాయే కంసే ఽభయానాం చ శతం గుడస్య।
లేహే సుసిద్ధే ఽథ వినీయ చూర్ణం వ్యోషం త్రిసౌగంధ్య ముపాస్థితే చ॥

ప్రస్థార్ధమాత్రం మధునః సుశీతే కించిచ్చ చూర్ణాదపి
యావశూకాత్ ।
ఏకాభయాం ప్రాశ్య తతశ్చ లేహాచ్ఛుక్తిం నిహన్తి శ్వయథుం
ప్రవృద్ధం ॥
... ... (చ-శ్వయథు.)

బృహత్పంచమూలములు, లఘుపంచమూలములు (దశమూలములు), వీనియొక్క కషాయమును 4 ప్రస్థములు సిద్ధము జేసి, అందు 100 కరక్కాయలను, 100 పలములు బెల్లమును జేర్చి మందాగ్నిచే లేహ్యపాకము జేయవలెను. పాకసమయమున త్రికటుకచూర్ణము 4 పలములును, త్రిసుగంధ (లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి) చూర్ణము 2 పలములును, యవక్షారచూర్ణము 1 తులమును అందు జేర్చి బాగుగా కలియగలిపి పాత్రను క్రిందకు దింపవలెను. చల్లబడిన పిమ్మట వడు ½ ప్రస్థము తేనెను గలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది కంసహరీతకి యనబడును. ఇందుండి ఒక్కొక్క కరక్కాయను, ½ పలము మోతాదు చొప్పున లేహ్యమును సేవించుచుండవలెను. ఇందువలన శ్వయథు, శ్వాస, జ్వరము, అరుచి, ప్రమేహము, హిక్క, ప్లీహవృద్ధి, ఉపగము, పాండువు, కార్శ్యము, ఆమవాతము, వాతరక్తము, అమ్లపిత్తము, వైస్వర్యము, మూత్రదోషము, శుక్రదోషము ఇత్యాది శమించును.

707. ఫలారిష్టము



...హరీతకీఫలప్రస్థం ప్రస్థమామలకస్య చ ।
...శాలాయాదధిత్థస్య పాఠా చిత్రకమూలయోః ॥
...ద్వే ఫలే సమాపోథ్య ద్విద్రోణే సాధయేదపాం ।
పాదావశేషే పూతే చ రసే తస్మిన్ ప్రదాపయేత్ ॥
గుడస్యైకాం తులాం వైద్యః తత్ స్థాప్యం ఘృతభాజనే ।
పక్షస్థితం పిబేదేనం గ్రహణ్యర్శో వికారవాన్ ॥
.................ఫలారిష్టో వ్యపోహతి ।
అగ్నిసందీపనో హ్యేషకృష్ణాత్రేయేణ భాషితః ॥ (చ-అర్శ.)

కరక్కాయలు 1 ప్రస్థము, ఉసిరికపప్పు 1 ప్రస్థము, చేదుపుచ్చవేళ్ళు 2 పలములు, వెలగవేళ్లు 2 పలములు, చిరుబొద్ది 2 పలములు, చిత్రమూలము

2 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 32 ప్రస్థముల జలము నందుజేర్చి 8 ప్రస్థములు మిగులువరకు గాచవలెను. ఇది చల్లబడిన [illegible] నీ కషాయము నొక ఘృత లిప్తభాండములో బోసి, అందు 100 పలముల బెల్లమును గలిపి, అరిష్టవిధానమున బంధించి 15 దినము లటులనే యుంచ వలెను. పిమ్మట దీనిని వేరొక పాత్రిలోనికి వడియగట్టి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది ఫలారిష్టమనబడును. దీనిని 1 ఔన్సు [illegible] చొప్పున సేవించవలెను. ఇందువలన అర్శస్సు, గ్రహణి, [illegible] పాండువు, ప్లీహావృద్ధి, కామిల, విషమజ్వరము, మలబంధ[illegible], [illegible] శ్వము, వాతవిబంధము, అగ్నిమాంద్యము, కాస, గుల్మము, [illegible] ఇత్యాదులు శమించును. జాఠరాగ్ని మిగుల వృద్ధిబొందును.

708. అగస్త్య హరీతకి

శ్లో॥ దశమూలీం స్వయంగుప్తాం శంఖపుష్పీం శఠీం బలాం।
హస్తిపిప్పల్యపామార్గపిప్పలీమూలచిత్రకాత్ ॥
భార్గీం పుష్కరమూలం చ ద్విపలాంశాన్ యవాఢకం।
హరీతకీశతం చైకం జలే పంచాఢకే పచేత్ ॥
యవైః స్విన్నైః కషాయం తం పూతం తచ్చాభయాశతం।
పచేద్గుడతులాం దత్వా కుడవం చ పృథక్ ఘృతాత్ ॥
తైలాత్సపిప్పలీచూర్ణాత్ సిద్ధశీతే చ మాక్షికాత్ ।
లేహ్యాద్ద్వే చాభయే నిత్యమతః ఖాదేద్రసాయనాత్ ॥
తద్వలీపలితం హన్తి వర్ణాయుర్బలవర్ధనం।
పంచకాసాన్ .... ॥
అగస్త్యవిహితం శ్రేష్ఠం రసాయనమిదం శుభం ॥

దశమూలములు 2 పలములు, దురదగొండివేళ్లు 2 పలములు, [illegible] వేళ్ళు 2 పలములు, కచూరాలు 2 పలములు, చిట్టాముట్టి 2 పలములు, [illegible] పిప్పలి 2 పలములు, ఉత్తరేణు 2 పలములు, మోడి 2 పలములు, [illegible] మూలము 2 పలములు గంటుభారంగి 2 పలములు, పుష్కరమూలము [illegible] మూలము 2 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 20 ప్రస్థముల జలము[illegible] ములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 20 ప్రస్థముల యవలను, 100 కరక్కాయలను జేర్చవలెను. మరియు నందు 4 ప్రస్థముల

జేర్చి, ఇంకలి యవధాన్యము మెత్తగా నుడుకువరకు పాకముజేసి, కరక్కాయలను వేరుపరచి, కషాయమును వడియగట్టవలెను. పిమ్మట నీ కషాయమున ఆ యుడికిన కరక్కాయలను, 100 పలములు బెల్లమును, 4 పలములు ఘృతమును, 4 పలములు తైలమును జేర్చి, లేహ్యపాకము జేయవలెను. పాకము సిద్ధమైనప్పుడందు 4 పలములు పిప్పళ్ళచూర్ణమును గలిపి పాత్రను క్రిందకు దింపవలెను. చల్లబడిన పిమ్మట 4 పలముల తేనె గలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది యగస్త్యహరీతకి యనబడును. ఇందుండి 2 కరక్కాయలను, 1 తులము మోతాదు చొప్పున లేహ్యమును సేవించవలెను. ఇందువలన కాసము, క్షయము, శ్వాస, హిక్క, విషమజ్వరము, అర్శస్సు, గ్రహణి, హృద్రోగము, అరుచి ఇయ్యవి శమించును. మిగుల రసాయనమగును.

709. పథ్యాది చూర్ణము

శ్లో॥ పథ్యా కుస్తుంబరీ ముస్తా శుంఠీ కట్ఫలపర్పటం ।
సకట్ఫలవచా భార్గీ దేవాహ్వం మధు హింగుమత్ ॥
కఫవాతజ్వరేష్వేవకుక్షిహృత్పార్శ్వవేదనాః ।
కంఠామయాస్యశ్వయథుకాసశ్వాసాన్నియచ్ఛతి ॥ (వా-జ్వ.)

కరక్కాయలు, ధనియాలు, తుంగముస్తలు, శుంఠి, కాచుంచికసువు, వే[illegible]టకము, కాయఫలచెక్క, వస, గంటుభారంగి, దేవదారు, భద్రిత [illegible] ఇవి సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళి త[illegible]లెను. ఇయ్యది పథ్యాదిచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మో[illegible]ప్పున తేనెతో సేవించిన వాతకఫజ్వరములందు జనించు కుక్షిశూల, హృదయశూల, పార్శ్వశూల, గళరోగము, ముఖశోథ, కాసము, శ్వాసము ఇయ్యవి శమించును.

710. హరీతకీ ఘృతము

శ్లో॥ హరీతకీసూక్ష్మరజః ప్రస్థయుక్తం ఘృతాఢకం ।
అగ్నౌ విలాప్య మథితం ఖజేన యవపల్లకే ॥
విధాపయేత్తతో మాసాత్ సముద్ధృతం గాళితం పచేత్ ॥

హరీతకీనాం క్వాథేన దధ్నా చామ్లేన సంయుతం ॥
ఉదరం గరమష్ఠీలాం ఆనాహం గుల్మవిద్రధిం ।
హన్త్యేతత్ కుష్ఠమున్మాదమపస్మారం చ పానతః ॥ (వా-ఉదర.)

కరక్కాయల మృదుచూర్ణము 1 ప్రస్థమును 4 ప్రస్థముల ఘృతమునందు జేర్చి, యా ఘృతము నగ్నిసంయోగమున కరగునట్లు జేసి, కవ్వముతో చిలికి, యా పాత్రను దృఢముగ బంధించి యవలరాశిలో 1 మాసము కప్పియుంచవలెను. పిమ్మట నా ఘృతమును వడియగట్టి అందు 16 ప్రస్థములు కరక్కాయల కషాయమును, 16 ప్రస్థములు పుల్లనిపెరుగును జేర్చి మందాగ్నిపై ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది హరీతకీ ఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన ఉదరము, గరదోషము, అష్ఠీలిక, ఆనాహము, గుల్మము, విద్రధి, కుష్ఠము, ఉన్మాదము, అపస్మారము ఇయ్యవి శమించును.

711. అభయావటి

శ్లో॥ అభయామరిచం కృష్ణా టంకణం చ సమాంశికం ।
సర్వచూర్ణసమం భాగం దద్యాత్ కానకజం ఫలం ॥
స్నుహీక్షీరేణ సంకుర్యాత్ వటీం స్విన్నకలాయవత్ ।
వటీద్వయం శివామేకాం పిష్ట్వా తండులవారిణా ॥
ఉష్ణాద్భి రేచయేదేషా శీతే స్వాస్థ్యముపైతి చ ।
వాతోదరే ప్రశస్తోఽయం సర్వాజీర్ణం వ్యపోహతి ॥
కామలాం పాండురోగం చ తథైవ కుంభకామలాం ॥ ([illegible])

కరక్కాయలు, మిరియాలు, పిప్పళ్లు, పొంగించిన వెలిగారము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణమొత్తమునకు సమముగా శుద్ధనేపాలబీజములను జేర్చి, ఖల్వమునం దుంచి జెముడుపాలతో చక్కగా నూరి 3 గ్రైనుల పరిమితిని గుటికలను జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది యభయావటి యన బడును. ఇందుండి రెండు గుటికలను, 1 కరక్కాయను గలిపి, ఖల్వమునందు బియ్యపుకడుగుతో నూరి ముద్దజేసి బియ్యపుకడుగుతోనే సేవించవలెను. ఇందు

వలన విరేచనములగును. ఉష్ణజలము పానముజేసిన విరేచనము అధికముగా నగును. శీతలజలమును పానముజేసిన వెంటనే విరేచనములగుట నిలిచిపోవును. మరియు, నియ్యది వాతోదరమున మిగుల శ్రేష్ఠము. అజీర్ణము, కామిల, పాండు, కుంభకామిల ఇయ్యవి గూడ శమించును.

712. హారీతకీ ఖండము

శ్లో॥ త్రిఫలాబ్దం చతుర్జాతం యమానీ కటుకత్రయం ।
ధాన్యం మధురికాచైవ శతపుష్పా లవంగకం ॥
ప్రత్యేకం కార్షికం గ్రాహ్యం త్రివృతాస్వర్ణపత్రికా ।
పలద్వంద్వం ప్రమాణేన సర్వతుల్యా హరీతకీ ॥
యావన్త్యేతాని చూర్ణాని సితా తద్ద్విగుణా మతా ।
వస్త్రపూతాని విధానేన క్షీరేణోష్ణేన సంపిబేత్ ॥
హన్త్యమ్లపిత్తం శూలం చ వడర్శాంస్యనిలామయం ।
కోష్ఠవాతం కటీశూలమానాహమపి దారుణం ॥ (భై-ర-శూల.)

త్రిఫలములు, తుంగముస్తలు, చాతుర్జాతకములు, ఓమము, త్రికటుకములు, ధనియాలు, చాగదుంప, శతపుష్పా, లవంగాలు వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పునను, తెగడవేరు, సునాముఖి వీనిని ప్రత్యేకముగ 2 పలముల చొప్పునను గ్రహించవలెను. మరియు, 8 పలములు కరక్కాయలను, గ్రహించి, వీని నన్నింటిని మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. [illegible] పలములు చక్కెరను గ్రహించి, లేహ్యపాకవిధానమున పాకము [illegible] పై చూర్ణమును జేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. [illegible]రీతకీ ఖండ మనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున [illegible] ఆవుపాలతో సేవించవలెను. ఇందువలన అమ్లపిత్తము, శూల, అర్శస్సు, వాతరోగము, కటీశూల, ఆనాహము ఇయ్యవి శమించును.

713. చిత్రక హారీతకీ

శ్లో॥ చిత్రకస్యామలక్యాశ్చ గుడూచ్యా దశమూలకం ।
శతం శతం రసం దత్వా పథ్యాచూర్ణాఢకం గుడాత్ ॥
శతం పచేత్ ఘనీభూతే పలాన్యాదశకం క్షిపేత్ ।

ప్లక్షపత్రిజాతయోః క్షారాత్ పలార్ధమపరేఽహని ।
ప్రస్థార్ధం మధునో దత్వా యథాగ్ని వ్యాద్యాదియంత్రిణః ।
వృద్ధయేఽగ్నేః .... ॥

(వై-ర-నాసారోగ.)

చిత్రమూలకషాయము 6¼ ప్రస్థములు, ఉసిరికకాయల కషాయము 6¼ ప్రస్థములు, తిప్పతీగ కషాయము 6¼ ప్రస్థములు, దశమూలకషాయము 6¼ ప్రస్థములు ఇటుల నొకపాత్రలో జేర్చి అందు 4 ప్రస్థముల కరక్కాయల చూర్ణమును, అరువాపు ప్రస్థములు బెల్లమును గలిపి లేహ్యపాకము చేయవలెను. పాకసమయమున అందు త్రికటుకచూర్ణము 6 పలములును, త్రిజాతక చూర్ణము 6 పలములును, యవక్షారచూర్ణము ½ పలమును జేర్చి కలియత్రిప్పి పాత్రను క్రిందకు దింపవలెను మరునాడు ½ ప్రస్థము తేనెను గూడ దానిలో జేర్చి, బాగుగా కలియగలిపి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టి చిత్రకహరీతకి యనబడును దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన పీనసము, క్షయము, కాసము, క్రిమి, గుల్మము, ఉదావర్తము, అర్శస్సు, శ్వాస, ఇత్యాది శమించును. జాఠరాగ్ని వృద్ధిబొందును.

714. హరీతక్యాదివర్తి

శ్లో॥ హరీతకీ హరిద్రా చ పిప్పలీలవణాని చ ।
కండూతిమిరజిద్వర్తిర్న క్వచిత్ప్రతిహన్యతే ॥ (వై-ర-నే[illegible])

కరక్కాయలు, పసుపు, పిప్పళ్ళు, సైంధవలవణము వీనిని సమ[illegible] గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవ[illegible] చూర్ణమును ఖల్వమునందుంచి జలముతో జక్కగా నూరి చిన్న చిన్న వర్తులవలె జేసి ఛాయాశుష్కము జేయవలెను. దీనిని జలముతో నరగదీసి నేత్రములకంజనము వేసిన నేత్రకండువును, తిమిరమును శమించును. ఇది సర్వ నేత్రరోగములందును హితమగును.

715. శివామోదకము

శ్లో॥ శివా తామలకీ మూర్వా శతపుష్పా నిశాద్వయం ।
ఆత్మగుప్తా బలా బిల్వం దేవపుష్పం-శతావరీ ॥

మురా మధురికా మాంసీ నిశాగీ విశ్వభేషజం ।
అనన్తా ఽమలకీ శ్యామాభార్గీ కరికణా కణా ॥
శాఖురాతం చతుర్జ్బీజం చందనం గజ్జపంచకం ।
ముసలీ వాజిగంధా చ బీజం గోక్షురసంభవం ॥
సర్వాణ్యేతాని తుల్యాని ద్రాక్షా సర్వసమా మతా ।
సితా ద్రాక్షా సమా చైతేభ్యేతాని మధునా సహ ॥
గుర్ల్వమోదకాన్ కృత్వా మాషకప్రమితాన్ భిషక్ ।
ఏకైకమేషాం పయసా ప్రాతః ప్రాతః ప్రయోజయేత్ ॥
బాలానాం సర్వరోగఘ్నం పుష్టికృద్బలవర్ధనం ।
పరం వహ్నికరం మేధ్యం ఆయుష్యం గ్రహదోషహృత్ ॥
భగవత్యై సముదితం శివాయై లోకమంగళా ।
ఏతన్మోదకమీశేన యుగే భగవతా కృతే ॥ (వై-గ-బాలరోగ)

కక్కొలియాలు 1 తులము, నేలయుసిరిక 1 తులము, నాగ[illegible] 1 తులము, శతపుష్పి 1 తులము, పసుపు 1 తులము, మ్రానుపసుపు 1 తులము, [illegible]గొండివిత్తులు 1 తులము, చిట్రాముట్టి 1 తులము, నాగకేసరి [illegible] 1 తులము, లవంగాలు 1 తులము, పిల్లిపీచరవేళ్ళు 1 తులము, [illegible] 1 తులము, ఇప్పపువ్వు 1 తులము, జటామాంసి 1 తులము, [illegible]నిమ్మడిగడ్డ 1 తులము, శొంఠి 1 తులము, సుగంధిపాల 1 తులము, [illegible] గంటుభారంగి 1 తులము, గజపిప్పలి 1 తులము, [illegible] లవంగపట్ట 1 తులము, ఏలకులు 1 తులము, అతసత్రి 1 తులము, [illegible]లు 1 తులము, మెంతులు 1 తులము, చలవమిరియాలు 1 తులము, [illegible] 1 తులము, ఓమము 1 తులము, మంచిగంధము 1 తులము, [illegible] చందనము 1 తులము, నేలతాడిగడ్డలు 1 తులము, పెన్నేరుగడ్డ 1 తులము, పల్లేరుకాయలు 1 తులము ఇటుల గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాలితము చేయవలెను. పిమ్మట 34 తులములు ద్రాక్షపండ్లను గ్రహించి, గింజలు తీసి శుభ్రపరచి [illegible] ఖల్వమునందు మెత్తగా నూరి [illegible] పైచూర్ణమును, 34 తులముల చక్కెరచూర్ణమును జేర్చి, కావలసినంత తేనెను గూడ చేర్చి [illegible] చక్కగా మర్దించి 5 గ్రైనుల పరిమితిని గుటికలను చేసి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము చేయబడినట్టిది శివామోదక మనబడును. ప్రయోగ [illegible]

ఒక్కొక్క గుటిక చొప్పున క్షీరానుపానముతో బాలురచే సేవింపజేయవలెను. ఇందువలన బాలురకు సమస్త వ్యాధులును శమించును. పుష్టి, బలము, ఆయు[illegible], బుద్ధిశక్తి ఇత్యాది వృద్ధిబొందును. సమస్త గ్రహబాధలును శమించును.

716. అభయాది మోదకము

శ్లో॥ అభయా పిప్పలీమూలం మరిచం నాగరం తథా ।
త్వక్పత్రం పిప్పలీ ముస్తం విడంగామలకాని చ ॥
కర్షః ప్రత్యేకమేషాం తు దన్త్యాః కర్షత్రయం తథా ।
షట్కర్షాశ్చ సితాయాస్తు ద్విపలం త్రివృతో భవేత్ ॥
సర్వం సంచూర్ణితం కృత్వా మధునా మోదకం కృతం ।
ఖాదేత్ప్రాతస్తనం చైకం శీతం చానుపిబేజ్జలం ॥
తావద్విరిచ్యతే జన్తుః యావదుష్ణం న సేవ్యతే ।
... ...
యోజితోఽయం నిహన్త్యాశు అభయాద్యో హి మోదకః ॥
(చ.ద.-విరేచనాధికార.)

కరక్కాయలు 1 తులము, మోడి 1 తులము, మిరియాలు 1 తులము, శుంఠి 1 తులము, లవంగపట్ట 1 తులము, ఆకుపత్రి 1 తులము, పిప్పళ్లు 1 తులము, తుంగముస్తలు 1 తులము, వాయువిడంగాలు 1 తులము, ఉసిరిక పెచ్చు 1 తులము, శుద్ధదన్తీబీజములు 3 తులములు, చక్కెర 6 తులములు, తెగడవేరు 8 తులములు ఇటుల గ్రహించి, వీని నన్నింటిని మెత్తగా చూర్ణించి, ఖల్వమునందుంచి తగు మాత్రముగ తేనెచేర్చి, చక్కగా మర్దించి [illegible] పరిమితిని గుటికలు జేసి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయఁబడినది అభయాదిమోదక మనబడును. దీనిని ఒక్కొక్క గుటిక చొప్పున [illegible] హారమై శీతలజలానుపానముతో సేవించవలెను. ఉష్ణజలము [illegible] జేయు వరకు ఇందువలన విరేచనము లగుచునే యుండును. మరియు దీనివలన [illegible]ము, అజీర్ణము, కామిల, శోఫ, మలబంధము ఇత్యాది శమించును.

(216) హంసపద్ధీ - హంసపాది.

717. హంసపాదీ తైలము

శ్లో॥ హంసపాద్యరిష్టపత్రం జాతీపత్రం తిలో గణైః ।
తత్క్వాథైశ్చ పచేత్తైలం నాడీవ్రణవిరోహణం ॥ ([illegible])

హంసపాదిస్వరసము, వేపాకులస్వరసము, జాజి మల్లెయాకులస్వరసము వీనిని ఒక్కొక్క భాగము చొప్పున గ్రహించి, యొక పాత్రిలో బోయవలెను. పిమ్మట నీ స్వరసముల మొత్తము పరిమితిలో నాల్గవభాగ ముండునట్లు తిల తైలమును, తిలతైలములో నాల్గవభాగ ముండునట్లు హంసపాది మున్నగు వాని కల్కమును అందు జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది హంసపాదీతైల మనబడును. దీనిని అభ్యంజనము జేసిన నాడీవ్రణము శమించును.

(217) హింగు - ఇంగువ.

718. హింగ్వాది గుటిక

శ్లో॥ హింగు త్రికటుకం పాఠాం హపుషామభయాం శఠీం।
అజమోదాజగంధే చ తింతిడీకామ్లవేతసౌ॥
దాడిమం పుష్కరం ధాన్యమజాజీం చిత్రకం వచాం।
ద్వౌ క్షారౌ లవణే ద్వే చ చవ్యం చైకత్ర చూర్ణయేత్॥
... ...
భావితం మాతులుంగస్య చూర్ణమేతద్రసేన వా।
బహుశో గుళికాః కార్యాః కార్ముకాః స్యుః తతో ఽధికం॥
(చ-గుల్మ)

పొంగించిన ఇంగువ, త్రికటుకము, చిరుబొద్ది, బోడితరము, కరక్కాయలు, కచూరాలు, అడవియోమము, వాయింట, చింతపండు, పుల్లప్రబ్బలి, దానిమ్మకాయబెరడు, పుష్కరమూలము, ధనియాలు, జీలకర్ర, పుష్కరమూలము, వస, యవక్షారము, సర్జక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, చవ్యము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణమును మాదీఫలరసముతో నిడువది యొక్క దినములు మర్దించి ౯ యవల పరిమితిని గుటికలను జేసి ఛాయాశుష్కముగావించి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది హింగ్వాదిగుటికయనబడును. దీనిని ఒక్కొక్క గుటిక చొప్పున భోజనమునకు పూర్వము మద్యముతో గాని, ఉష్ణజలముతో గాని సేవించవలెను. ఇందువలన వాతకఫజ

గుల్మము, ఆనాహము, మూత్రకృచ్ఛ్రము, శూల, అర్శస్సు, రోహిణీరోగము, గ్రహణి, ప్లీహాభివృద్ధి, పాండు, అరుచి, ఉరోవిబంధము, శ్వాస, కాస, హిక్క, గళగ్రహము ఇయ్యవి శమించును.

719. హింగ్వాది చూర్ణము

శ్లో॥ హింగూగ్రావిడ శుంఠ్య జాజీవిజయా ।
వాట్యాభి ధానామర్యై శ్చూర్ణః ॥
కుంభీనికుంభీమూలసహితైర్భాగోత్తరం వర్ధితైః ।
పీతః కోష్ణజలేన కోష్ఠజరుజో గుల్మోదరా దీనయం॥
శార్దూలం ప్రసభం ప్రమథ్య హరతివ్యాధీన్ మృగౌఘానివ ॥
(వా-గుల్మ.)

పొంగించిన ఇంగువ 1 భాగము, వస 2 భాగములు, బిడాలవణము 3 భాగములు, శుంఠి 4 భాగములు, జీలకర్ర 5 భాగములు, కరక్కాయలు 6 భాగములు, పుష్కరమూలము 7 భాగములు, చెంగల్వకోష్ఠు 8 భాగములు, తెగడవేరు 9 భాగములు, నాగదంతీమూలము 10 భాగములు ఇటుల గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడి నట్టిది హింగ్వాదిచూర్ణ మనబడును. దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున వేడినీళ్ళతో సేవించిన కోష్ఠశూల, గుల్మము, ఉదరము మున్నగు వ్యాధులు శమించును.

720. హింగ్వష్టక చూర్ణము

శ్లో॥ త్రికటుక మజమోదా సైంధవం జీరకే ద్వే ।
సమధరణధృతానామష్టమో హింగుభాగః ॥
ప్రథమకబళభోజ్యః సర్పిషా చూర్ణకోఽయం ।
జనయతి భృశమగ్నిం వాతగుల్మం నిహంతి ॥ (వా-గుల్మ.)

శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, ఓమము, సైంధవలవణము, జీలకర్ర, నల్లజీలకర్ర, పొంగించిన ఇంగువ వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రగాళితము జేయవలెను. ఇయ్యది హింగ్వష్టకచూర్ణ మనబడును.

కీనిని పావుతులము మోతాదు చొప్పున భోజనమునందు ప్రథమ కబళముతో జేర్చి, నెయ్యి గలిపి సేవించిన జాఠరాగ్ని అధికముగా వృద్ధియగును. వాతగుల్మము శమించును.

721. హింగు త్రిగుణ తైలము

శ్లో॥ హింగు త్రిగుణం సైంధవమస్మాత్ త్రిగుణం తు తైలమేరండం ।
తత్ త్రిగుణ రసోనరసం గుల్మోదరవర్ధ్మ శూలఘ్నం ॥ (వా-గుల్మ.)

ఇంగువ 1 భాగము, సైంధవలవణము 3 భాగములు, ఏరండతైలము 9 భాగములు, వెల్లుల్లిపాయలస్వరసము 27 భాగములు ఇటుల నొక పాత్రలో జేర్చి (ఇందు వెల్లుల్లిపాయలనుండి స్వరసమునకు బదులు కషాయమును గ్రహించుట సులభము. మరియు ఇంగువను ఒక రాత్రి తగుమాత్రముగా జలములో నూరబెట్టి మరునాడు చక్కగా పిసికి, వడియగట్టి యా ద్రవమును గ్రహించుట యుక్తము సైంధవలవణమును మెత్తగా చూర్ణించి చేర్చుకొనవలెను). మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది హింగుత్రిగుణ తైల మనబడును. దీనిని ½ తులము మోతాదు చొప్పున పానము జేసిన గుల్మము, ఉదరము, అన్త్రవృద్ధి, శూల ఇయ్యవి శమించును. మరియు కర్ణపూరణము జేసిన కర్ణశూల, కర్ణపూయము మున్నగునవి శమించును. దీనిని నాడీవ్రణమునందభ్యంగము జేసిన వ్రణశోధన మగును. వస్తిరూపమున గూడ దీనిని ప్రయోగింపవచ్చును.

722. హింగ్వాది క్షారము

శ్లో॥ హింగు తిక్తా వచా మాద్రీ పాఠేంద్రయవగోక్షురం ।
పంచకోలం చ కర్ణాంశం పలాంశం పటుపంచకం ॥
ఘృతతైలద్వికుడవే దధ్నః ప్రస్థద్వయే చ తత్ ।
ఆపోద్య క్వాథయేద్వగ్నౌ మృద్వావనుగతే రసే ॥
అన్తర్ధూమం తతో దగ్ధ్వా చూర్ణీకృత్య ఘృతాప్లుతం ।
పిబేత్పాణితలం తస్మిన్ జీర్ణే స్యాన్మధురాశనః ॥
వాతశ్లేష్మామయాన్ సర్వాన్ హన్యాద్విషగరాంశ్చ సః ॥
(వా-గ్రహణీ.)

ఇంగువ 1 తులము, కటుకరోహిణి 1 తులము, వస 1 తులము, అతివస 1 తులము, చిరుబొద్ది 1 తులము, కొడిశపాలగింజలు 1 తులము, పల్లేరుకాయలు 1 తులము, పిప్పళ్ళు 1 తులము, మోడి 1 తులము, చవ్యము 1 తులము, చిత్రమూలము 1 తులము, శుంఠి 1 తులము, సాముద్రలవణము 1 పలము, సైంధవలవణము 1 పలము, కాచలవణము 1 పలము, బిడాలవణము 1 పలము, సౌవర్చలవణము 1 పలము ఇటుల గ్రహించి, మెత్తగా చూర్ణించవలెను. పిమ్మట నందు 4 పలముల ఘృతమును, 4 పలముల తైలమును జేర్చి బాగుగా కలిపి ముద్దజేయవలెను ఒక భాండమునందు 2 ప్రస్థముల పెరుగును బోసి అందు పైముద్దను జేర్చి మందాగ్నిచే [illegible] నిగిరిపోవునట్లు పాకము జేయవలెను పిమ్మట [illegible] దానముతో గప్పి, దృఢముగా బంధించి తిరిగి మందాగ్నిచే పాకము జేయవలెను. ఇందువలన నా యౌషధద్రవ్యమంతయు మసిరూపమున దగ్ధమగును. స్వాంగశీతలమున నందలి దగ్ధద్రవ్యమును గ్రహించి, మెత్తగా చూర్ణించి భద్రపరచవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది హింగ్వాదక్షారమనబడును. దీనిని 15 గ్రైనుల మోతాదు చొప్పున ఘృతముతో జేర్చి సేవించవలెను ఇది జీర్ణమైనట్లు తెలిసికొని మధురప్రాయముగ ఆహారమును భుజించవలెను. ఇందువలన వాతకఫజ గ్రహణియు, విషము, గరము ఇత్యాది శమించును.

723. హింగ్వాది తైలము

శ్లో॥ హింగు తుంబురుశుంఠీభిః సాధ్యం తైలం తు సార్షపం।
కర్ణశూలే ప్రధానం తు పూరణం హితముచ్యతే॥ (భై-ర-కర్ణరోగ)

ఇంగువ, ధనియాలు, శుంఠి వీటిని ప్రత్యేకముగ 2 పలములు చొప్పున గ్రహించి, మెత్తగాదంచి కల్కమును సిద్ధము జేయవలెను పిమ్మట నీ కల్కముతో 1 ప్రస్థము ఆవనూనెను, 4 ప్రస్థములు జలమును జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇత్యాది హింగ్వాదితైలమనబడును. దీనిని కర్ణపూరణముజేసిన కర్ణశూల శమించును.

(218) హ్రీబేరం - కురువేరు.

724. హ్రీబేరాది ఘృతము

శ్లో॥ హ్రీబేరముత్పలం లోధ్రం సమంగా చవ్యచందనం।
పాఠాసాతివిషా బిల్వం ధాతకీ దేవదారు చ॥

దార్వీ త్వక్ నాగరం మాంసీ ముస్తం క్షారౌ యవాగ్రజః ।
చిత్రకః శ్వేతి పేష్యాణి చాంగేరీస్వరసే ఘృతం ॥
ఐకధ్యం సాధయేత్సర్వం తత్సర్పిః పరమౌషధం ।
అర్శోఽతిసారగ్రహణీపాండురోగే జ్వరేఽరుచౌ ॥
... ... (చ-అర్శస్సు.)

కురువేరు, నల్లకలువదుంపలు, లొద్దుగపట్ట, మంజిష్ఠ, చవ్యము, మంచి గంధము, చిరుబొద్ది, అతివస, మారేడుకాయలు, ఆరెపువ్వు, దేవదారు, మ్రానుపసపుపైనిపట్ట, శుంఠి, జటామాంసి, తుంగముస్తలు, యవక్షారము, చిత్రమూలము వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట దీనితో 4 ప్రస్థముల పులిచెంచలియాకుస్వరసమును, 1 ప్రస్థము ఘృతమును జేర్చి, మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది హ్రీబేరాదిఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించిన అర్శస్సు, అతిసారము, గ్రహణి, పాండు, జ్వరము, అరుచి, మూత్రకృచ్ఛ్రము, గుదభ్రంశము ఇయ్యవి శమించును.

725. హ్రీబేరాది యోగము

శ్లో॥ హ్రీబేరశైలం శతగోపకన్యా ముస్తా శమీ చందనటింటుకాని ।
శైవాలనీలోత్పలచక్రియష్టి త్వగ్రాతులీపద్మకరాతమధ్యం ॥
... ...
పిత్తకఫానిలలూతాః పానాంజనవస్యలేపసేకేన ।
అగదవరావృత్తస్థాః కుమతీరివ వారయంత్యేతే ॥ (వా-కీటలూతాది.)

కురువేరు, అతిబల, సుగంధిపాల, తుంగముస్తలు, జమ్మిపట్ట, రక్తచందనము, పెద్దమ్రానువేరు, నాచు, నల్లకలువదుంపలు, గ్రంథితగరము, అతిమధురము, లవంగపట్ట, దుంపరాష్ట్రము, పద్మకాష్ఠము, ముంగకాయలోనిగుజ్జు, వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా దంచి కషాయవిధి ననుసరించి సిద్ధము జేసిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించవలెను. మరియు ఈ ద్రవ్యములను జలముతో మెత్తగా నూరి నేత్రముల కంజనము వేయవలెను.

ఆ కల్కమునుండి స్వరసమును దీసి నస్యము జేయువలెను. మరియు నీ కల్కముతో లేపనము జేయవలెను. ఇట్టి ప్రయోగమువల్ల సమస్త లూతావిషమును శమించును.

726. హ్రీబేరాది తైలము

శ్లో॥ హ్రీబేరం నలదం లోధ్రం పద్మకోశీరపత్రకం ।
నాగపుష్పం చ బిల్వం చ భద్రముస్తా తథా శఠీ ॥
చందనం చైవ పాఠా చ కుటజస్య ఫలత్వచం ।
త్రిఫలా శృంగబేరం చ భూతవాసత్వచస్తథా ॥
ఆమ్రాస్థి జంబుసారాస్థిమూలం చోత్పలస్య చ ॥
ఏతేషాం కార్షికై ర్భాగై స్తైలప్రస్థం విపాచయేత్ ॥
లాక్షారసాఢకం చైవ క్షీరం స్నేహసమం భవేత్ ।
రక్తపిత్తం చ త్రివిధం నాశయేదవికల్పతః ॥
కాసం పంచవిధం హన్తి తథా శ్వాసమురఃక్షతం ।
హ్రీబేరాద్యమిదం తైలం బలవర్ణాగ్నివర్ధనం।
శ్రీమద్గహననాథేన నిర్మితం విశ్వమంగళం॥ (భై-ర-రక్తపిత్త.)

కురువేరు, తెల్లవట్టివేరు, లొద్దుగపట్ట, పద్మకాష్ఠము, వట్టివేరు, ఆకుపత్రి, నాగకేసరాలు, మారేడువేరు, భద్రముస్తలు, కచూరాలు, మంచిగంధము, చిరుబొద్ది, కొడిశపాలగింజలు, కొడిశపాలపట్ట, త్రిఫలములు, శుంఠి, తానికాయచెట్టుయొక్కపట్ట, మామిడిజీడి, నేరేడుగింజలలోనిపప్పు, ఎర్రకలువదుంప వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట దీనితో 1 ప్రసము తిలతైలమును, 4 ప్రస్థములు లక్కనుండిదీసిన రసమును, 1 ప్రస్థము పాలును జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది హ్రీబేరాది తైల మనబడును దీనిని నస్యాభ్యంగరూపమున నుపయోగించిన రక్తపిత్తము, కాస, శ్వాస, ఉరఃక్షతము ఇయ్యవి శమించును. బలము, వర్ణము, అగ్నియు వృద్ధిబొందును.

727. హ్రీబేరాది క్వాథము

శ్లో॥ హ్రీబేరారలురక్తచందన బలాధన్యాక వత్సాదనీ।
ముస్తోశీరయవాసపర్పటవిషా క్వాథం పిబేద్గర్భిణీ ।
నానావర్ణరుజాతిసారకగదే రక్తస్రుతౌ వా జ్వరే।
యోగోఽయం మునిభిః పురా నిగదితః సూతామయేషూత్తమః॥

(భై-ర-గర్భిణీరోగ.)

కురువేరు, పెద్దమానుపేరు, రక్తచందనము, చిట్టాముట్టి, ధనియాలు, తిప్పతీగె, తుంగముస్తలు, వట్టివేరు, దుగదగొండిచెట్లు, పర్పాటకము, అతివస వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగ నలియగొట్టి కషాయవిధి ననుసరించి పాకము జేయబడిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన గర్భిణీస్త్రీకి జనించు గ్రహణి, అతిసారము, రక్తాతిసారము, జ్వరము మున్నగు సమస్త వ్యాధులును శమించును.

728. హ్రీబేరాది కషాయము

శ్లో॥ హ్రీబేరాతివిషా ముస్తా బిల్వధాన్యకనాగరైః।
పిబేత్పిచ్ఛావిబంధఘ్నం శూలదోషామపాచనం॥
సరక్తం హన్త్యతీసారం సజ్వరం వాథ విజ్వరం॥

(చ-ద-జ్వరాతిసార.)

కురువేరు, అతివస, తుంగముస్తలు, మారేడువేరు, ధనియాలు, శుంఠి, వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా దంచి, కషాయవిధి ననుసరించి సిద్ధము జేసిన కషాయమును 1 పలము మోతాదు చొప్పున సేవించిన అతీసారమునందు పిచ్ఛముతో గూడిన విబంధము శమించును శూలయు, రక్తాతిసారము, జ్వరముతో గూడిన అతిసారము, జ్వరములేనట్టి అతిసారము ఇవి యెల్ల శమించును. ఆమపాచనముగును.

(219) క్షీరిణీ = పాలకూర.

729. దుగ్ధికాది ఘృతము

శ్లో॥ దుగ్ధికా కంటకారీభ్యాం సిద్ధం సర్పిః ప్రశస్యతే॥ (వా-అర్శస్సు.)

పాలకూరస్వరసము 2 ప్రస్థములు, వాకుడుస్వరసము 2 ప్రస్థములు, ఘృతము 1 ప్రస్థము, పాలకూర వాకుడులయొక్క కల్కము ¼ ప్రస్థము ఇటుల నొక పాత్రలో జేర్చి, మందాగ్నిచే ఘృతపాకము జేసి వడియగట్టవలెను. ఇయ్యది దుగ్ధికాదిఘృత మనబడును. దీనిని 1 తులము మోతాదు సేవించిన రక్తార్శస్సు శమించును.

730. పయస్యాది లేపము

శ్లో॥ పయస్యా శారిబా పత్రమంజిష్ఠా మధుకైరపి।
అజాక్షీరాన్వితైర్లేపః సుఖోష్ణః పథ్య ఉచ్యతే॥ (భై-ర-నేత్రరోగ.)

పాలకూర, సుగంధిపాల, ఆకుపత్రి, మంజిష్ఠ, అతిమధురము వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా దంచి వస్త్రగాళితము జేయవలెను. ఈ చూర్ణమును మేకపాలతో మెత్తగా నూరి, వెచ్చజేసి సుఖోష్ణముగ ముఖమున కంతటను లేపనము జేయవలెను. ఇందువలన నేత్రములందుగలిగిన శూల, రక్తిమ ఇయ్యవి శమించును.

ఔషధయోగ విజ్ఞానము

స మా ప్త ము

ఔషధ యోగ విజ్ఞానము

అనుబంధము

పారిభాషిక విషయములు

(1) మాన పరిభాష

ఈ గ్రంథమునందు దెలుపబడిన యోగములలో 1 కర్షమన 1 తులమనియు, 1 పలమన 4 తులములనియు, 1 ప్రస్థమన సుమారు 2 పౌనులనియు, 1 తుల యన 100 పలములనియు దెలియవలెను. మిగిలిన తూనిక పరిమాణములను, కొలత పరిమాణములను ఔషధవిజ్ఞానమునుండి గ్రహింపనగును.

మరియు, నందు ప్రస్థ పరిమాణమునుండి భార పరిమాణమువరకు చెప్పబడిన తూనికలలోను, కొలతలలోను ఆర్ద్రద్రవ్యములను, ద్రవద్రవ్యములను జెప్పియున్నచో నట్టి ద్రవ్యముల నట్టి పరిమాణములందు ద్విగుణముగా (రెట్టింపు) జేర్చుకొనవలెనని తెలియవలెను. అయితే ఆసవములయొక్కయు, అరిష్టములయొక్కయు నిర్మాణములలో యోగములందు జెప్పిన పరిమితిలోనే యా ద్రవద్రవ్యములను గ్రహించి వానిని సిద్ధము జేసినప్పు డయ్యవి యమ్లరసమును బొందక మిగుల మధురాది రసవంతములుగ నున్నట్లును, ద్విగుణముగ గ్రహింపబడిన ద్రవద్రవ్యముతో సిద్ధము జేసినప్పు డయ్యవి యమ్లరసమును గలిగి యున్నట్లును మా యనుభవమున దెలిసికొనబడినది. కావున నీ ద్రవద్రవ్య గ్రహణములో వారి వారి స్వానుభవమునుబట్టి యనుసరించుట యుక్తమగును.

(2) ద్రవ్య పరిభాష

శుష్కార్ద్ర ద్రవద్రవ్యగ్రహణమున నియమము.

యోగములందు జెప్పబడిన శుష్కద్రవ్యముల నుక్తపరిమితిలోనే గ్రహించవలెను, ద్రవద్రవ్యములను ప్రస్థపరిమితినుండి యుక్తపరిమితికి ద్విగుణముగా గ్రహించవలెను. ఆర్ద్రద్రవ్యములను గూడ నుక్తపరిమితికి ద్విగుణముగానే జేర్చుకొను చుండవలెను.

నూతన — పురాతన ద్రవ్యములు

ప్రతి యోగమునందు చెప్పబడిన ద్రవ్యములను నూతనమైనవానినే హించవలెను. అందు వాయువిడంగములు, పిప్పళ్ళు, బెల్లము, ధనియాలు, ము, తేనె వీనిని మాత్రము మిగుల ప్రాతబడినవానినిగా గ్రహించి ్రకొనవలెను.

పచ్చిగ గ్రహింపదగు ద్రవ్యములు

అడ్డసరము, కొండిశపాల, గుమ్మిడికాయ, పిల్లిపీచర, తిప్పతీగె, గోరింట, దిప్పచెట్టువేరు, ఉల్లిపాయలు, ఖర్జూరపుపండు, తామరతూండ్లు, కామంచి పు, లఘుపంచమూలములు, బృహత్పంచమూలములు, తృణపంచమూల ం, మాంసము, అల్లము, సుగంధిపాల, కురువేరు, తుంగముస్తలు, వట్టివేరు, కుంపలు వీనిని పచ్చిగ నున్నప్పుడే గ్రహించి యోగములందు జేర్చ వలెను. ఇతరద్రవ్యముల నన్నింటిని ఎండినవానినిగ దెలిసి, అట్టి వానిని గ్రహించి యోగములందు జేర్చుకొనవలెను.

త్వక్కును దొలగించి గ్రహింపదగు ద్రవ్యములు

శుంఠి, తిప్పతీగె, పిల్లిపీచర, నిమ్మకాయలు, బృహత్పంచమూలములు, ప్ర ఈ ద్రవ్యములను వానిపైనుండు త్వక్కును తొలగించి యోగములందు ్చవలెను.

ద్రవ్యగ్రహణమునకు యుక్తకాలము

చెట్లయొక్క వేళ్ళను శిశిరఋతువునందును, ఆకులను గ్రీష్మఋతువునందును, లను వర్షఋతువునందును, గడ్డలను వసంతఋతువునందును, క్షీరములను శర తువునందును గ్రహించవలెను. పుష్పములను, ఫలములను ఆయా యే యే వున జనించునో వాని నా యా కాలములందే గ్రహించుచుండవలెను. యు సారవంతములగు నోషధులను శరదృతువునందును, వమనవిరేచనకర్మల యోగింపబడు వానిని వర్షఋతువునను కడపటను గ్రహించవలెను.

ద్రవ్యములకు గుణహీనకాల నిరూపణము

నెయ్యి, బెల్లము, తేనె, ధనియాలు, పిప్పళ్లు, వాయువిడంగాలు ఇయ్యవి యొక సంవత్సరకాలము పాతబడినచో గుణవంతములుగా నుండును. మిగిలిన ద్రవ్యములు ఒక సంవత్సరకాలము దాటినచో నవియెల్ల గుణహీనము లగును. గంధద్రవ్యములు వానియందుండు గంధము నశించిన వెంటనే యయ్యవి గుణహీనములని దెలియవలెను. కాని లవంగము మున్నగు తీక్ష్ణగంధద్రవ్యము లందలి గంధము ఒక సంవత్సరమైనను నశించదు. మరియు ఫలములు, ఆకులు మున్నగునవి సంవత్సరము దాటినచో నయ్యవి గుణహీనములగును. కొయ్యలు, తామరతూండ్లు మున్నగునవి రెండు సంవత్సరములైనచో నిస్సారములగును. వేళ్ళను మూడు సంవత్సరములకు బిమ్మట నుపయోగింపరాదు. పారము లైదు సంవత్సరము లైనచో గుణరహితము లగును.

అభావప్రతినిధి ద్రవ్యములు

యోగములందు జెప్పబడిన ద్రవ్యములలో గొన్ని లభ్యములు గానిచో వానితో సమానమైన గుణములు గల వేరు ద్రవ్యములను గ్రహించి జేర్చు కొనవచ్చును. అట్టి ద్రవ్యములు అభావప్రతినిధు లనబడును.

అభావద్రవ్యము		ప్రతినిధిద్రవ్యము
చిత్రమూలము	...	నేపాళపువేరు లేక ఉత్తరేణు క్షారము
పెద్దదూలగొండి	...	చిన్నదూలగొండి
గ్రంథితగరము	...	చంగల్వకోష్ఠు
చాగదరేప	...	గిలిగిచ్చవేరుపట్ట
తేలుకొండిచెట్టు	...	మెట్టతామరదుంప
తెల్లములక	...	ముళ్ళంగి
బొగడపువ్వు	...	ఎర్రకలువ లేక నల్లకలువ లేక తామరపువ్వు
నల్లకలువ	...	తెల్లకలువ
జాపత్రి	...	లవంగము

జిల్లేడాకులు మొదలగు వానిపాలు	...	జిల్లేడాకులు మొదలగువాని స్వరసము
పుష్కరమూలము పొత్తిదుంప, మాచిపత్రి	...	చెంగల్వకోష్ఠు
చవ్యము, గజపిప్పలి	...	మోడి
బావంచాలు	...	తగిరిశవిత్తులు
మ్రానుపసపు	...	పసపు
రసాంజనము	...	మ్రానుపసపు
సౌరాష్ట్రమృత్తిక	...	పటిక
తాలీసపత్రి	...	నేలయుసిరిక
గంటుభారంగి	...	తాలీసపత్రి లేక వాకుడువేరు
సౌవర్చలవణము	...	కాచలవణము
యష్టిమధుకము	...	ఆరెపువ్వు
పుల్లప్రిబ్బలి	...	పులిచింత
ద్రాక్షపండు	...	పెగ్గుమ్మిడిపండు
ద్రాక్షపండు పెగ్గుమ్మిడిపండు	...	మంకెనపువ్వు
నఖించిప్పలు	...	లవంగము
కస్తూరి	...	తక్కోలములు
తక్కోలములు	...	జాపత్రి
పచ్చకర్పూరము	...	మంచి పరిమళముగల తుంగ ముస్తలు లేక మాచిపత్రి
కుంకుమపువ్వు	...	క్రొత్తపసుంభపుష్పము
తెల్లచందనము	...	పచ్చకర్పూరము
పచ్చకర్పూరము తెల్లచందనము	...	రక్తచందనము
రక్తచందనము	...	క్రొత్తవట్టివేరు
అతివస	...	తుంగముస్తలు
కరక్కాయ	...	ఉసిరికకాయ
నాగకేసరము	...	పద్మకేసరము

మేద, మహామేద	...	పిల్లితేగలు
జీవకము, ఋషభకము	...	నేలగుమ్మడిగడ్డ
కాకోళి, క్షీరకాకోళి	...	పెన్నేరుగడ్డ
ఋద్ధి, వృద్ధి	...	నేలతాడిగడ్డలు
వారాహీకందము	...	చర్మకారాలుకము
వలజీడిగింజలు	...	చిత్రమూలము
చేరపవేళ్ళు	...	కాకివెదురువేళ్లు
బంగారము	...	స్వర్ణమాక్షికము
వెండి	...	రజతమాక్షికము
స్వర్ణభస్మము, రజతభస్మము	...	కాంతలోహభస్మము
కాంతలోహభస్మము	...	తీక్ష్ణలోహము
మౌక్తికము	...	ముత్యపుచిప్పలు
తేనె	...	పాతబెల్లము
కలకండ	...	తెల్లచక్కెర
పాలు	...	పెసరకట్టు లేక చిరు[illegible]గలకట్టు
లోహము	...	మండూరము
కోలపొన్న	...	ముయ్యాకుపొన్న
సాముద్రిలవణము, సైంధవ లవణము	...	బిడాలవణము
కొడిశపాల	...	నేలతాడిగడ్డ
సన్నరాష్ట్రము	...	బదనిక
జీలకర్ర	...	ధనియాలు
ప్రాతబెల్లము	...	తీక్ష్ణమైన ఎండలో నా[illegible] యామము లెండ బెట్టిన క్రొత్త[illegible]

అభావప్రతినిధి ద్రవ్యగ్రహణమున నియమము

అభావప్రతినిధి ద్రవ్యములు కూడ లభించనిచో వానితో సమాన గుణవీర్య విపాకాదులను గలిగిన యితర ద్రవ్యములను గూడ గ్రహించి యోగములందు జేర్చుకొనవచ్చును. మరియు నీ దెలుపబడిన యభావప్రతి

ఘులు కేవలమూ సౌకర్యములందలి యప్రధాన ద్రవ్యాభావముననే గ్రహింప వలెను గాని ప్రధానద్రవ్యముల యభావమున నెట్టి ప్రతినిధి ద్రవ్యమును గ్రహింపగూడదని తెలియవలెను.

(౮) ఔషధనిర్మాణ పరిభాష

కషాయకల్పనా భేదములు

పంచభూతాత్మకమగు ద్రవ్యసామాన్యము మధురము, ఆమ్లము, లవణము, కటువు, తిక్తము, కషాయము అను ఆరు రసము లాశ్రయించి యుండును. అందు లవణము తప్ప మిగిలిన రసముల కాశ్రితములైన ద్రవ్యములలోనే కషాయములను గల్పింపవలెను. లవణరసమునకు కషాయకల్పన లేదు. ...ములు మధురాది రసాశ్రితములగు ద్రవ్యములతో గల్పింపబడునట్టి కషాయము ...దు విధములుగా నుండును. అయ్యవి స్వరసము, కల్కము, లేక చూర్ణము, క్వాథము, శీతకషాయము, ఫాంటకషాయము అని వ్యవహరింపబడును.

స్వరసకల్పన

పచ్చిగనుండు ద్రవ్యములను రోటిలో మెత్తగా దంచి, గుడ్డలో వేసి పిండగా వచ్చిన ద్రవము స్వరస మనబడును.

కల్కకల్పన

పచ్చిగనుండు ద్రవ్యములనైనను, ఎండిన ద్రవ్యములను జలముతో జేర్చి యైనను మెత్తగా నూరి ముద్దజేసిన యయ్యది కల్కమని జెప్పబడును.

చూర్ణకల్పన

ఎండిన ద్రవ్యములను మెత్తగా దంచి వస్త్రగాళితము జేయబడినట్టిది చూర్ణ మనబడును. ఇట్టి యోగములలో ఇంగువ చెప్పబడినచో దానిని ముందుగా ఘృతసంయోగమున దోరగా భర్జనజేసి, పిమ్మట మిగిలిన ద్రవ్యములతో జేర్చి చూర్ణించవలెను. లవణములు, చక్కెర చెప్పబడి యున్నచో వానిని ప్రత్యేకముగా చూర్ణించి కలుపుకొనవలెను.

క్వాథ కల్పన

ఎండిన ద్రవ్యముల నొక భాగమును గ్రహించి, నలియగొట్టి పదియారు భాగముల జలమునందు వేసి, యెనిమిదవభాగము జలము మిగులువరకు గాచిన యయ్యది క్వాథ మనబడును. ఇట్టి కషాయములు ఔపానార్థమై యుపయోగింప దగినవని తెలియవలెను.

రెండవ పద్ధతి

ఎండిన ద్రవ్యముల నొక భాగమున గ్రహించి, నలియగొట్టి నాలుగు భాగముల జలమునందు వేసి, నాలవభాగము జలము మిగులువరకు గాచిన యియ్యదికూడ క్వాథమనియే చెప్పబడును. అయితే యిట్టి కషాయములు ఘృతతైలాదుల పాకార్థమై యుపయోగింపదగినవిగా నుండునని గ్రహింపవలెను.

శీతకషాయ కల్పన

ఎండిన ద్రవ్యముల నొక భాగమున గ్రహించి, నలియగొట్టి యారు భాగముల జలములో వేసి, పైని మూతమూసి, యొకరాత్రి యటుల నేయుంచి, మరునాడు వడియగట్టబడినట్టి ద్రవము హిమ లేక, శీతకషాయ మనబడును

ఫాంటకషాయ కల్పన

ఎండిన ద్రవ్యముల నొక భాగము గ్రహించి, నలియగొట్టి నాలుగు భాగముల బాగుగా మరగిన జలమునందు వేసి, కొంచెము కాలమైన పిదప వడియగట్టబడిన ద్రవము ఫాంటకషాయ మనబడుచుండును.

అవలేహ కల్పన

కాచి సిద్ధము జేయబడిన కషాయమును వడియగట్టిన పిమ్మట తిరిగి గట్టిపడువరకు (గరిటెజారుగా) గాచబడినట్టిది యావలేహ మనబడును. ఇదిరసక్రియయను నామములతో గూడ వ్యవహరింపబడుచుండును.

వటికా విధానము

చక్కెరనుగాని, బెల్లమునుగాని, గుగ్గులునుగాని లేహ్యపాకమువలె పక్వముజేసి యథాపథద్రవ్యముల చూర్ణమునందు గలిపి కొంచెము పెచ్చుగ నున్నప్పుడు గోళీలవలె జేయబడునట్టివి వటిక లనబడును. ఇందు చూర్ణమునకు చక్కెర నాలుగురెట్లును, బెల్లము రెండురెట్లును, గుగ్గులు సమానముగను నుండునట్లు జేర్చుకొనవలెను. తేనెతో మర్దించి చేయబడు వటికాయోగములలో తేనెను చూర్ణమునకు సమముగా గ్రహించవలెను.

చక్కెర మున్నగువాని పాకములందు చూర్ణప్రక్షేపణ నియమము

చక్కెర మున్నగు పాకములందు చేర్చదగిన చూర్ణము అధికప్రమాణమున నున్నచో వాని పాకములు నశించునప్పు డా చూర్ణములనందు కలుపుకొనవలెను. తక్కువ ప్రమాణములో నున్నట్టి చూర్ణములను వాని పాకాంతమున గలుపుకొనవలెను.

చిన్న చిన్న మాత్రలు జేయు విధానము

ఆయా యోగములందు జెప్పబడిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి ఉక్తకషాయములతో గాని, స్వరసములతో గాని ఖల్వమునందు చక్కగా మర్దించి ఆవాలు, గురిగింజలు మున్నగువాని పరిమితిని మాత్రలు జేసుకొనవలెను. యోగములందు మాత్రలపరిమితి జెప్పబడకున్నచో సాధారణముగా గురిగింజ ప్రమాణమున మాత్రలను జేయవలెను. కషాయాదులు జెప్పబడకున్నచో జలముతో మర్దించి పై విధముగా మాత్రలను జేసుకొనవలెను.

భావనా విధానము

భావన చేయదగిన చూర్ణాదులు చక్కగా తడిసియునంత పరిమితిని ద్రవ ద్రవములను గ్రహించి వీనిచే నట్టి వానిని తడిపి రాత్రికాలమున యూరబెట్టి, పగటిపూట నీడలో నెండించవలెను. తిరిగి రాత్రికాలమున వానిని ద్రవ ద్రవ్యముచే తడిపియుంచి మరునాడు ఎండబెట్టుచుండవలెను. ఇటుల జేయ

బడు సంస్కారము భావన యనఁబడును. దీనిని ఏడు దినములు చేయవలెను. కషాయములతో జేయునెడల ద్రావ్యద్రవ్యమునకు సమముగ క్వాథ్యద్రవ్యమును గ్రహించి ఎనిమిదిరెట్లు జలములో వేసి యెనిమిదవభాగము మిగులునట్లు కాచి యట్టి కషాయములతో భావన జేయవలెను.

ఆసవారిష్టములు

జలాది ద్రవద్రవ్యములను భాండములలో బోసి, అందు ఔషధద్రవ్యముల చూర్ణమును, బెల్లము, చక్కెర, తేనె మున్నగు సంధాన ద్రవ్యములను, ఆరెపువ్వును గలిపి, యా భాండముల ముఖములను గాలి సోకకుండునట్లు బంధించి, యొక మాసమైనను, ఒక పక్షమైనను అటులనే యుంచి, తరువాత వడియగట్టబడినట్టి ద్రవములు, ఆసవములు, అరిష్టములు అని వ్యవహరింపఁ బడును.

ఆసవారిష్ట భేదములు

అగ్నితప్తములుగాని జలము మున్నగు ద్రవద్రవ్యములతో వైషధులు సిద్ధము జేయబడినట్టివి యాసవములనియు, నగ్నితప్తములైన ద్రవద్రవ్యములతో సిద్ధము జేయబడినట్టివి యరిష్టములనియు నెరుగవలెను.

అనుక్తపరిమాణమున ఆసవారిష్ట కల్పన

ఆసవారిష్ట యోగములందు పరిమాణమును జెప్పకున్నచో ద్రవద్రవ్యము నొక ద్రోణమును, బెల్లమును నూరు పలములను, తేనెను ఏబదిపలములను, చూర్ణమును పది పలములను గ్రహించి యుక్తవిధానమున వానిని సిద్ధము జేయవలెను.

స్నేహకల్పన

జలము, కషాయము, స్వరసము, పాలు, పెరుగు, మాంసరసము, మూత్రము మున్నగు ద్రవద్రవ్యములతో తిలతైలము, సర్షపతైలము మున్నగు తైలములను గాని, ఘృతమును గాని, వసను గాని, మజ్జను గాని జేర్చి, ఔషధద్రవ్యముల కల్కముల సహాయముతో నా తైలాదులు మిగులునట్లు పక్వము జేసి వడియగట్టబడినట్టివి స్నేహము లనబడును.

ఘృతతైలపాక భేదములు

యథోక్తవిధానమున ఘృతయోగమును పక్వము చేయునప్పుడు ఆరంభములో నురుగు కానుపించి క్రమముగా పాకము సమీపించినకొలదియు తగ్గుచు పాకావసానమున నయ్యది పూర్తిగా నశించిపోవును. తైలమును పాకము చేయునప్పుడు పాకమగుట కారంభించి నప్పటినుండియు నురుగు కానుపించి, అది పాకావసానమువరకు క్రమముగా హెచ్చుచుండును ఘృతతైలపాకములం దిట్టి విశేషలక్షణములు గుర్తింపనగును.

స్నేహపాకమునకు సామాన్యపరిభాష

ఘృతపాకమును గాని, తైలమును గాని సిద్ధము జేయునప్పుడు అట్టి యోగములలో పరిమాణము జెప్పకున్నచో నొక భాగము స్నేహమును, నాలుగు భాగములు స్నేహేతర ద్రవద్రవ్యములను, ఈ స్నేహద్రవ్యములో నాల్గవభాగము కల్కమును జేర్చి వానిని సిద్ధము జేయవలెను.

ద్రవభేదముచే కల్కపరిమాణ భేదము

కేవలము జలముతో తైలమును బాకము జేయునెడల తైలములో నాల్గవవంతు కల్కమును, కషాయముతో బాకము జేయునెడల తైలములో నారవవంతు కల్కమును, స్వరసముతో బాకము జేయునెడల తైలములో నెనిమిదవవంతు కల్కమును జేర్చుకొనవలెను. పాలు, పెరుగు, మాంసరసము, మజ్జిగ వీనిలో నేయొక దానిచేనైన బాకము జేయునెడల తైలములో నెనిమిదవవంతు కల్కమును, తైలమునకు నాలుగురెట్లు జలమును జేర్చుకొనవలెను.

స్నేహపాకమున భిన్న భిన్న ద్రవద్రవ్య పరిమాణము

స్నేహపాకములో పాలు, పెరుగు, మాంసరసము మున్నగు ద్రవద్రవ్యము లైదింటికన్న హెచ్చుగ జెప్పబడి యున్నచో వానిని స్నేహద్రవ్యపరిమితికి సమముగనే గ్రహింపవలెను. అయ్యవి యైదింటికన్న తక్కువ సంఖ్యలో జెప్పబడినచో స్నేహపరిమితికి నాలుగురెట్లుండునట్లు వానిని గ్రహింపవలెను

అనుక్తకల్కాదులకు నియమము

యోగములందు కషాయమును మాత్రము జెప్పి, కల్కమును జెప్పకున్నచో కషాయమునకు జెప్పబడిన ద్రవ్యములనే కల్కముగా జేసి

యథోక్తపరిమాణమున దీనిని గూడ స్నేహపాకములందు జేర్చుకొనవలెను. పుష్పకల్కమును జేర్చునెడల దీనిని స్నేహములో నెనిమిదవవంతు యుండునట్లు జేర్చి, స్నేహమునకు నాలుగింతలు జలమును గలిపి పాకము జేయవలెను.

అనుక్తజలాది పరిమాణము

రోగములందు జెప్పబడిన ద్రవద్రవ్యములకును, కల్కములకును పరిమితి చెప్పబడకున్నచో కల్కమునకు నాలుగింతలు స్నేహమును, స్నేహమునకు నాలుగింతలు ద్రవద్రవ్యమును జేర్చుకొనవలెను. మరియు, గంధద్రవ్యములను జేర్చునెడల దీనిని కల్కద్రవ్యముల మొత్తములో సగభాగమును నుండునట్లు గ్రహించవలెను. క్షీరములోనే స్నేహమును పక్వము జేయునెడల, క్షీరమును స్నేహమునకు నాలుగింతలుండునట్లును, ఇతర ద్రవ్యములతో క్షీరముగూడ జెప్పబడి యున్నచో దీనిని స్నేహద్రవ్యమునకు సమముగ నుండునట్లును జేర్చుకొనవలెను.

స్నేహములందు కల్కమును, గంధద్రవ్యములను జేర్చుటలో నియమము

తైలపాకములో తొలుత కల్కమును జేర్చి, పాకమును పూర్తిజేసి వడియగట్టిన పిమ్మట నందు కుంకుమపువ్వు, పచ్చకర్పూరము, కస్తూరి మున్నగు సుగంధద్రవ్యములను చూర్ణించి, కలిపి, పైని మూతమూసి యుంచవలెను.

స్నేహాదిపాకములందు పాకనియమము

ఘృతము, తైలము, గుడము మున్నగువాని పాకములను త్వరపడి యొకే దినమున పూర్తి గావింపగూడదు. అటుల జేసినచో వానియం దౌషధవీర్యము సంపూర్ణముగ సంక్రమింపనేరదు. కావున వానియందు జేర్చబడు కషాయాదులతోను, కల్కములతోను కొన్నినాళ్లు ఊరునట్లుజేసి అనగా మందాగ్నిచే నొక్కొక్క దినమున కొంచెము కొంచెముగా పక్వముజేసి, నిలిపియుంచు, నటుల కొన్ని దినములు గతించిన పిమ్మట నా పాకములను బూర్తిచేసిన యట్టి స్నేహాదులు మిగుల వీర్యవంతములుగ నుండును. కావున ఈ చెప్పిన రీతిని పాకములను గావించుట యుక్తమగును.

స్నేహపాకమును దెలియు నుపాయములు

తైలమును బాకము జేయునప్పుడు పాకావసానమున విశేషముగ నురుగును, మంచిగంధమును గానుపించును. ఘృతపాకావసానమున నురుగుతగ్గి పైఁథముగనే సుగంధము గానుపించును. మరియు, వీనిలో కల్కమును కొంచెముగా దీసి వేళ్ళతో నదిమినప్పుడు అయ్యది వర్తివలె నగును. స్నేహమును కొంచెముగా నిప్పులపై నుంచినచో చిటచిటయను శబ్దమున్ను, పొగయును లేక వెంటనే మండిపోవును. ఇట్టి లక్షణములను బట్టి స్నేహములు పక్వము లైనట్లు గుర్తించవలెను.

త్రివిధ తైలపాకములు

స్నేహపాకము, మృదుపాకమనియు, మధ్యపాకమనియు, ఖరపాకమనియు మూడు విధములు. అందలి స్నేహపాకములోని కల్కమును దీసి వేళ్ళతో నదిమినప్పుడు కొంచెము దగ్గరను చూపట్టెనేని అనగా—వేళ్ళ కంటుకొనినచో నయ్యది మృదుపాకమనియు, దగ్గరను కొంచెమైనను లేక మృదువుగా నుండెనేని అనగా—వేళ్ళ కంటుకొనక యుండినచో నయ్యది మధ్యపాకమనియు, వేళ్ళకు కఠినముగా దోచెనేని అనగా పొడి పొడిగా నైనచో నయ్యది ఖరపాకమనియును దెలియనగును.

త్రివిధతైలపాకముల ప్రయోజనము

మృదుపాకమున సిద్ధము జేయబడిన స్నేహములు నస్యకర్మలకును, మధ్యపాకములో సిద్ధము జేయబడిన స్నేహములు పానాదిసర్వకర్మలకును, ఖరపాకములో సిద్ధము జేయబడిన స్నేహములు అభ్యంగనకర్మకును నుపయోగింపవలసి యుండును. కావున ఈ చెప్పబడిన భిన్నభిన్న ప్రయోజనముల కనువగునట్లు స్నేహముల నటుల పాకములతో సిద్ధము జేసుకొనవలెను.

లేహ్యపాకములు

బెల్లమును గాని, చక్కెరను గాని, లేహ్యపాకము జేయునప్పుడు అది చిక్కబడిన కొలదియు పాత్రనుండి విశేషముగా పైకి పొంగుచుండును. మంచి సుగంధము గోచరించును. వ్రేళ్ళతో నదిమినప్పుడు చిక్కనితీగవలె సాగును. దర్వితో కొంచెము దీసి జలములో వేసినప్పుడు అయ్యది నీటితో

చేరక అడుగునకు మునిగిపోయి యొకచో ముద్దవలె నిలుచును. అట్టి ముద్దను దీని వేళ్ళతో నదిమినప్పుడు వ్రేళ్ళ నంటుకొనక అందు వ్రేళ్ళరేఖ లేర్పడును. ఇట్టియెడ వాని పాకములు సిద్ధములైనట్లు దెలిసికొనవలెను.

గుగ్గులు పాకము

దీని పాకలక్షణము గుడాదులకు వలెనే గుర్తించవలెను. అయితే గుగ్గులుపాకములో వ్రేళ్ళతో నదిమినప్పుడు అయ్యది వత్తివలె సాగును.

పానక పాకము

స్వరసములతో గాని, కషాయములతో గాని పానకములను సిద్ధము జేయునప్పుడు ఆ ద్రవద్రవ్య పరిమితికి సమానముగ చక్కెరను జేర్చి, మందాగ్నిచే పాకము జేయుచు నది కొంచెము తేనెవలె చిక్కబడి వ్రేళ్ళతో నొక్కినప్పుడు సన్నని తంతువులవలె సాగిన పానకపాకము సిద్ధమైనట్లు దెలిసికొనవలెను.

ఔషధనిర్మాణమునకు ద్రవ్యాదిగ్రహణమున నియమము

ఔషధయోగములను సిద్ధపరచుటకు ఆ యా యోగములలో సామాన్యముగ పాత్రయని మాత్రము చెప్పి యున్నచో అందుకు మృణ్మయపాత్రను గ్రహించవలెను. యోగద్రవ్యములలో ఉత్పలమని జెప్పినచో నల్లకలువను, శకృద్రసమని చెప్పినచో ఆవుపేడరసమును, చందనమని చెప్పినచో రక్తచందనమును, సర్షపమని చెప్పినచో తెల్లావాలను, లవణమని చెప్పినచో సైంధవలవణమును, మూత్రము, క్షీరము, ఘృతము అని చెప్పియున్నచో గోమూత్రమును, గోక్షీరమును, గోఘృతమును గ్రహించవలెను. అయితే యిందలి చందనమును గురించిన విశేషనియమమును గూడ పాటించవలెను. అందు చూర్ణము, లేహ్యము, ఆసవము, అరిష్టము, స్నేహము అనువాని యోగములందలి చందనమునకు శ్వేతచందనమును, కషాయము, లేపము అనువాని యోగములందలి చందనమునకు రక్తచందనమును గ్రహింపవలెను. మరియు, యోగములందు ద్రవద్రవ్యము చెప్పకున్నచో జలమును, పరిమాణమును జెప్పకున్నచో సమభాగముగను, ద్రవ్యాంగములను నిర్దేశించనిచో మూలములను గ్రహింపవలెను. మరియు నొకే ద్రవ్యము రెండుమార్లు పఠింపబడినచో దానిని ద్విగుణముగా జేర్చుకొనవలెను.

ఔషధ గుణహీన కాలము

స్నేహములను జేర్చి సిద్ధము జేయబడిన లేహ్యములు ఒక సంవత్సరము దాటినచో నయ్యవి నిర్వీర్యములగును. తైలములు మున్నగు స్నేహౌషధములు నాలుగు మాసములకు పిమ్మటను, ఘృతములు ఒక సంవత్సరమునకు పిమ్మటను గుణహీనములగును. చూర్ణములు రెండు మాసములు దాటినచో వాని నుపయోగింపరాదు. మాత్రలు సంవత్సరకాలము దాటిన యయ్యవి నిరుపయోగములగును.

కాలాతీతమున గుణవంతములగు ఔషధములు

ఆసవములు, అరిష్టములు, బంగారు మున్నగు ధాతువులతో జేయబడిన భస్మలు, రసములు ఇయ్యవి యెంత పురాణములైన అంత గుణవంతములగును.

(4) ఔషధప్రయోగ పరిభాష

ఔషధ సేవనకు యుక్తకాలము

ఆహారమును భుజించునట్టి కాలము, ఆహారమును భుజించుటకు పూర్వక్షణకాలము, భోజనమధ్యకాలము, ఆహారమును నమిలి మ్రింగుచున్నట్టి కాలము, భోజనమైన వెంటనే ఉత్తరక్షణకాలము, భోజనమునకు ముందును తరువాతను యుండునట్టి యుభయకాలము, రెండు భోజనకాలములకు మధ్యమమగునట్టి కాలము, అన్నమును ముద్దజేసి భుజించు కాలము, భుజించునట్టి రెండుముద్దలకు మధ్యనుండు కాలము, పలుమార్లు అను నీ పది కాలములను ఔషధసేవనకు యుక్తములైన కాలములుగా దెలియనగును. అందు బలిష్ఠునకు మహావ్యాధి గలిగినచో భోజనము చేయునట్టి కాలమున నౌషధమును సేవింపవలెను. సాధారణముగ సమస్త వ్యాధులందును ఆహారమును భుజించుటకు పూర్వక్షణకాలమున నౌషధసేవన హితముగా నుండును. మధ్యశరీరము నాశ్రయించిన వ్యాధులలో భోజనమధ్యకాలము ఔషధసేవనకు యోగ్యమగును. మరియు నీ వ్యాధులలోనే రెండు భోజనకాలములకు మధ్యగా నుండునట్టి కాలము

కూడ నౌషధసేవనకు హితమగును. సుకుమారులకు, బాలురకు, ఔషధద్వే షులకు ఆహారమును నమిలి మ్రింగుచుండునట్టి కాల మౌషధసేవనకు సుకరమై యుండును. అనగా నట్టి వారలచే నౌషధమును అన్నముతో గూడ మ్రింగించవలె నని భావము. మెడక్రొంకుల యూర్ధ్వమున జనించినట్టి వ్యాధులలో ఆహారమును భుజించునట్టి ఉత్తరక్షణకాలమున ఔషధమును సేవించుట యుక్తము. ద్బంధము గలవారలును, అగ్నిదీప్తి గలవారలును, బలహీనులును భోజనమునకు ముందును, తరువాతను నగు ఉభయకాలములలో నౌషధమును సేవించిన హితమగును. జాఠరాగ్ని మందగించినట్టి వారలకును, బాహ్యవ్యాధుల యందాసక్తి గలవారలకును ప్రతి ముద్దలోను ఔషధమును జేర్చి సేవించుట హితమగును. శుష్కము, ప్రమేహము ఈ వ్యాధులచే పీడింపబడు వారు భోజనము చేయునప్పుడు ముద్దముద్దకు మధ్యనుండు కాలమున నౌషధమును సేవించుట యోగ్యమగును. తృష్ణ, ఛర్ది, శ్వాస, కాస, హిక్క ఈ వ్యాధులలో పలుమార్లు ఔషధమును సేవించవలెను.

స్నేహ కర్మ

ఘృతము, తైలము మున్నగు నిజస్నేహములను గాని, సంస్కరింపబడినట్టి స్నేహములను గాని యథోక్తపరిమితిని పానము జేయించుటయు, బాహ్యముగ నభ్యంగాది రూపమున శరీరమునకు బ్రయోగించుటయును స్నేహకర్మ మనబడును.

స్వేద కర్మ

శరీరమునందలి సూక్ష్మసూక్ష్మ స్రోతస్సుల ముఖములను వికసింప జేయుటకును, వానికి మార్దవము గలిగించుటకును ఆగ్నేయ-అనాగ్నేయ ఉపకరణముల సహాయమున స్వేదమును బయటికి వెడలింప జేయునట్టి క్రియ స్వేదకర్మ యనబడును.

వమనకర్మ

ఆమాశయమునందలి దోషమును ముఖముద్వారా బయటకు శోధించుటకై యట్టి యౌషధమును పానము జేయించుట వమనకర్మ యనబడును.

విరేచనకర్మ

సర్వశరీరమునందును కేంద్రీకృతమై యున్న దోషములను గుదమార్గమున శోధించుటకై యట్టి యౌషధమును పానము జేయించుట విరేచనకర్మ యనబడును.

వస్తికర్మ

నాభికి క్రిందుగానుండు ఆశయములలోని దోషములను శోధించుటకై జంతువుల వస్తువులను ద్రవౌషధములచే నింపి తన్నాళముల గుదామార్గమున శరీరములోనికి ప్రవేశపెట్టుట వస్తికర్మ యనబడును.

నస్యకర్మ

శిరస్సునందలి దోషమును నాసికద్వారా బయటకు శోధించుటకై నాసికయందే ఔషధమును పీల్పించుట నస్యకర్మ యనబడును.

ధూమపానము

ఔషధద్రవ్యములను మెత్తగా నూరి వత్తులవలె జేసి, అగ్నిసంయోగమున వానినుండి వచ్చు పొగను నాసికద్వారా పీల్పించుట ధూమపానమనబడును.

గండూషకవలములు

నోటిని కదుపుటకు వీలులేనందున్నట్లు నోటినిండ కషాయాది ద్రవౌషధములను యథోక్త కాలమునకు ధరించియుండి ప్రక్షాళించుట గండూష మన

బడును. నోటిని కదుపుటకు వీలగునట్లు ధరించియుండి పుక్కిలించుట కవళ మనబడును.

ఆ లే ప న ము

ఔషధద్రవ్యములను మెత్తగా వెన్నవలె నూరి, సెక, అటులకాంచు నట్లు పక్వము జేసి దానితో బాధగల శరీరభాగమున పట్టువేయుట ఆలేపన మనబడును.

క ర్ణ పూ ర ణ ము

స్వరసాది నిజద్రవద్రవ్యములను గాని, సంస్కరింపబడిన స్నేహములను గాని బిందురూపమున చెవులలో నింపుట కర్ణపూరణ మనబడును.

ఆ శ్చో త న ము

ద్రవరూపౌషధములను బిందురూపమున కంటికొలికెలో జారవిడచుట ఆశ్చోతన మనబడును.

అ ం జ న ము

ఔషధములచే కంటిలో కలికము వేయుట అంజన మనబడును.

అ ను బ ం ధ ము

స మా ప్త ము

ఔషధయోగ విజ్ఞానము

—:o:—

అకారాదిసూచిక

ఊ

ఏ

ఒ

ఓ

ఔ

క

ఘ

చ

ద

ధ

న

ఫ

బ

భ

మ

య

ర

శ

స

హ

క్ష

ఔషధయోగ విజ్ఞానమున అకారాది సూచిక సమాప్తము.

